శ్రీరస్తు

దశావతారచరిత్రము

		ప్రతి 1-కి రూ.	అ
కవికర్ణరసాయనము, (మాంధాతృచరిత్ర)	...	1	8
కాశీఖండము, క్రొత్తకూర్పు	...	1	8
గోపీనాథరామాయణము, 2 సంపుటములు	...	10	0
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగము, క్రొత్తకూర్పు	...	1	8
చిత్రభారతము, చరిగొండ ధర్మనగారిది	...	1	8
చెన్నబసవపురాణము, పాపకవికృతము	...	1	4
ఛందోదర్పణము (అనంతునిఛందము)	...	1	0
జైమినీభారతము, అశ్వమేధపర్వము	...	1	4
దశకుమారచరిత్రము, పద్యము కేతనకవి	...	1	8
దశావతారచరిత్ర, చక్కనిక్రొత్తకూర్పు	...	3	0
ధ్రువోపాఖ్యానము, సటీక, భాగవతములోనిది	...	0	10
నరసభూపాలీయము, అట్టబైండు	...	1	0
నలచరిత్ర, ద్విపద, చక్రపురి రాఘవాచార్యప్రణీతము	...	1	4
నిర్వచనోత్తరరామాయణము, తిక్కనామాత్యప్రణీతము	...	1	0
పంచతంత్రము, నారాయణకవిది	...	1	0
,, క్యాలికోబైండు	...	1	6
,, వేంకటనాథరాజకవికృతము	...	1	4
,, క్యాలికోబైండు	...	1	10
పారిజాతాపహరణము, చిన్నసైజు, క్రొత్తకూర్పు	...	0	12
,, సాంధ్రటీకాతాత్పర్యము	...	3	0
బ్రహ్మోత్తరఖండము, క్రొత్తకూర్పు, శ్రీధరమల్లె వేంకటరామకవి	...	1	8
బసవపురాణము, పిడపర్తి సోమనాథకవి	...	2	8
భాస్కరరామాయణము, చక్కనిక్రొత్తకూర్పు	...	6	0
మనుచరిత్ర, సటీక, వావిళ్ల రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాగితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగ ముద్రితము	...	4	0
మార్కండేయపురాణము, మారనకృతము	...	2	8
భక్తిరసశతకసంపుటము I 20 శతకములు	...	3	0
,, II ,,	...	3	0
,, III ,,	...	3	0
నీతిశతకసంపుటము I ,,	...	3	0

శ్రీరస్తు.

దశావతారచరిత్రము

ధరణీదేవుల రామయమంత్రికృతము.

రామా అండ్ కో.,
పబ్లిషర్సు, బుక్ సెల్లర్సు అండ్ స్టేషనర్సు
మెయిన్ రోడ్, గుంటూరు.

చెన్నపురి:
వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే
ప్రకటితము.

All Rights Reserved.

1926.

Printed at

THE "VAVILLA,,PRESS

MADRAS—1926.

1650

H·77

13

పీఠిక.

ఈగ్రంథమును రచించిన కవి ధరణీదేవుల రామయమంత్రి. నియోగిబ్రాహ్మణుఁడు. ఈతనితాత తిమ్మయమంత్రి. తండ్రి నాగయమంత్రి. తల్లి ఫణియమ్మ. ఈ గ్రంథమునందు శ్రీమహావిష్ణుని దశావతారములును గూర్చినకథ చెప్పఁబడినది. పదియవతారముల కథను బదియాశ్వాసములలో నిమిడ్చినాఁడు. రామావతారకథ రెం డాశ్వాసములక్రిందను, బుద్ధకల్క్యవతారముల రెంటికథను నొక్కయాశ్వాసముక్రిందనుఁ జెప్పినాఁడు. రామావతారకథవంటి పెద్దదియైనను బలరామావతారకథను రెండాశ్వాసములక్రింద రచియింపలేదు గాని, కృష్ణచరిత్రమును రెండవభాగముగా విభజించినట్లున్నది. ఈగ్రంథము మగదల కృష్ణమంత్రి కంకితము చేసినాఁడు. ఈకృష్ణమంత్రి నెల్లూరిమండలములోని ప్రళయకావేరిపట్టణములో గతశతాబ్దాంతమం దొలాందావారికి ద్విభాషిగా నుండెనని యాంధ్రకవులచరిత్రమునఁ దెలియవచ్చుచున్నది. గత శతాబ్దాంతమనఁగా, నాంధ్రకవులచరిత్రమే 19-వ శతాబ్దాంతమందు రచియింపఁబడి యుండుటచేత 18-వ శతాబ్దాంత మనుకొనవలయును. మఱియుఁ బుష్పగిరి తిమ్మన్న, కంకంటి పాపరాజులు రామయమంత్రికి సమకాలికులైనట్లు తెల్పుచు వారివిషయము 1790 ప్రాంతముననని కవులచరిత్రము వ్రాయుటకూడ దీని కాధారము.

ఈరామమంత్రి సంస్కృతప్రాకృతాద్యష్టభాషలు నేర్చినవాఁడు. అట్టివానికిఁ దెనుఁగుకవిత్వము లెక్కలోనిదిగాదు. పూర్వకవులు సంస్కృతముతోపాటు స్వభాషను గూడఁ గృషి చేయుచుండెడివారు. పెద్దపెద్ద పండితులయొద్దఁ గాశి మొదలగుతావుల: జదువుకొనివచ్చి (సంస్కృతమును) యింటికడ మాతృభాషను బరిశ్రమచేయువారు కావచ్చును. కవులు చేయు గురుస్తుతి సంస్కృతవిద్యాభ్యాసము చేయించిన గురువులస్తుతియనియే తలఁపవచ్చును. ఈవిషయ మింతకంటె నిక్కడ నప్రస్తుతము. ఈకవి సంస్కృతమును దెనుఁగును చక్కఁగా గ్రంథమం దంతటను వాడినాఁడు. సంస్కృతవాక్యములను దెనుఁగుపద్యములనడుమ "అద్యభవే త్తవ సర్వమంగళావాప్తిః"అటంచు నీరీతిగాను జేర్చును. పాణౌకృతి,నాభౌసరోజుఁడు, దంభూతవామాంగుఁడు- మొదలగుపదములఁ బ్రయోగించెను. తెనుఁగునను గూడ నపూర్వపదప్రయోగము గావించినాఁడు కాని యందందు,"అదేమే వైరినెన్నైవు, నవ్వేరెవరైన, ఇంట్లోవారికి దుఃఖించ" ఇట్టి వ్యాకరణవిరుద్ధపదములు కలవు. లోకో

క్తులు జాతీయములు చక్కగా వాడినాఁడు. "ముక్కునగవ్వగుట్టి నిను ముందుగ నీడిచి-అబలలము మూఁడుమాటల నాలుతప్పులు." ఇట్టిసహజములును, "ఆయం భోదమ్ములఁ జూచి చెర్వుజలమాహ్యంతంబుఁ జల్లింతురే" ఇట్టి స్వతంత్రములు నగు లోకోక్తులను బ్రయోగించినాఁడు. పాఠకులకు విదితము కాఁగలవని యిట విస్తరింపలేదు. సంస్కృతాంధ్రముల రెంట నీతని కవిత్వము, వర్ణనలు, కల్పనలు, మృదుమధురములు రసానుగుణములునుగా నుండును. స్వభావవర్ణముల కీతఁడు పెట్టినది పేరు. యమకములు, నంత్రనియమములు, గర్భకవిత్వము, బంధకవిత్వముఁ జక్కగ నభ్యసించినవాఁడు. స్తుతిసమయములలోఁ బలువురచేఁ బలువితముల నాయారీతి గర్భబంధకవిత్వముం జెప్పించినాఁడు. పాఠకులు చిత్తగింతురు గాక! అదితిచేఁ బ్రాకృత సీసపద్యముతో విష్ణుస్తుతి చేయించి, స్త్రీకావున నేమో ఇట్లప్రాకృతగుణాతీతయగు నదితి ప్రాకృతగుణాతీతుని (బ్రాకృతమున) వర్ణించినట్లు నుడివినాఁడు. ఆంజనేయునిచే శ్రీరాముని ఉత్పలమాలికలో మంజుభాషిణి యను వృత్తముంగూర్చి స్తుతిచేయించి రామునిచే నాతనికవిత్వమునకు మెప్పించి సీతచే ముత్యాలహారము నిప్పించినాఁడు. ఈతఁడే పక్షపాతము నసూయయులేని కవి. తానొక ప్రభువునొద్దఁ గవిత్వముచెప్పి జాంబూనదాంబరమణిభూషణాదులం గొనుకవి తనవంటి కవులకును ప్రభు సంస్థానములలోఁ జెప్పి యిప్పించిననేగదా కీర్తికలుగును. ఇక్కవి తెనుఁగుప్రాకృతము సంస్కృతముపదములే కాక అన్నగళు (అఱవము) చికరాయపట్టము (కన్నడము) సాహెబూ (హిందుస్తానీ) పదములనుగూడ వాడినాఁడు.

శృంగారవర్ణనములకుఁ గడఁగెనా యీతని కొండలుతెలియదనుట సాహసము కాఁగూడదు. బాలురగు రామలక్ష్మణులయొద్ద విశ్వామిత్రునిచేత నహల్యచరిత్రమును బచ్చిపచ్చిగా వర్ణింపించినాఁడు. ఇంద్రునిచేష్టలు మానవసామాన్యముగా నున్న వనిపించినాఁడు. కృష్ణుఁడు, గోపికలు, వీరలవిషయము చెప్ప నక్కఱయేలేదు. ఏవిషయముననుగూడ శృంగారించి చెప్పఁజూచును. అదితి స్త్రీ, యీమె చేసిన విష్ణుస్తుతిలోఁ గూడ "ళచ్ఛిత్థణాహేయలలిఅహత్థపయోఅ" (లక్ష్మీస్తనాధేయ లలిత హస్తపయోజ) అనిపించినాఁడు. కొన్నితావులఁ జెప్పవలసినవిషయము తగ్గించి వర్ణనలు విస్తరించినాఁడు. కవులనఁగా వర్ణించువారేకాని స్థలము, సమయము, తదుచితముగూడ నాలోచించుచుండవలయును. ఇందేకాదు, ఈ విషయము సర్వసామాన్యముగాఁ గథనుమాత్రమే తెల్పవలసిన పురాణములలోఁ

గూడఁ బూర్వులిట్లే సమయోచితముచూడకుండ వర్ణించియున్నారు. రామపరశు రాముల సంభాషణము చాలఁ దగ్గించినాఁడు. బుద్ధినిబోధలు క్రొత్తవి యంతగా లేవు. ఇట్టులే పాఠకులు చదివిన నాయాస్థానముల విశదము కాఁగలదు.

ఈగ్రంథమును బ్రకటించుటకు బహుప్రతులలో సరిచూడవలసి వచ్చినది.

1. ఆంధ్రసాహిత్యపరిషత్తులోని పేఁచుకాగితముల ప్రతి - ఇది నలనామ సం॥ మాఘ బ ౧౦ జయవారమున దుగ్గిరాల చినసుబ్బయ్యగారి కుమారుఁడు నరసింహముగారు బందరు ఖోజ్జిల్లిపేఁటలో నివసించు భూమకరు సీనయ్యగారను శ్రీనివాసరావుగారి ప్రతినిజూచి వ్రాసినది. (2) పరిషత్తులోని తాళపత్రప్రతి-అఱవదేశపుది. కోరప్పటి వేంకటరామయ్యగా రిచ్చినది. ఈరెంటిలో నక్కడక్కడఁ గొన్ని భాగములు లేవు.

2. దొరతనమువారి ఓరియంటల్ లైబ్రరిలోఁ గొన్నిటీకలు గొన్నిమూలమాత్రములును గలవు. అందును రెండుతాళపత్రప్రతులు పూర్తిగానున్నవి. తక్కినవి యసంపూర్ణప్రతులు. టీకలలో మూఁడునాలుగాశ్వాసములకు టీకలు లేవు. పంచమాశ్వాసములోని ప్రాకృతసీసము వ్రాయకుండ విడిచిపెట్టఁబడియెను. ఒక కాగితము మూలములోనే యాపద్యమువిడిచి స్థలముమాత్రము వదలినారు. పూర్ణగ్రంథములలోఁ బాఠభేదములు ననర్థములు వ్రాఁతతప్పులు మెండుగానున్నవి.

ఈ దశావతారచరిత్రమును బుప్పగిరితిమ్మన్న రచియించెననువాడుక గలదు గాని రచనసుబట్టి యిది తిమ్మన్నకవిత్వముగాఁ దోఁపదనియు నట్లు వదంతిపుట్టుటకుఁ గారణము కనఁబడదనియు రా॥ బ॥ వీరేశలింగము పంతులుగారు వ్రాసినారు.

ఈపుస్తకమునఁ జాలఁభాగము చక్కఁజేసి ముద్రించినారము. అయినను లోపము లింక నుండవచ్చును. ఆలోపములను బాఠకులుదెల్పిన రెండవసారి ముద్రించునపుడు తప్పక సవరించెదము. పాఠకబృందము మేము శీఘ్రకాలములో ద్వితీయముద్రణము గావించున ట్లాశీర్వదించునుగాక!

తండయార్పేట,
చెన్నపురి. 6-2-1926.

ఇట్లు,
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

వి ష య సూ చి క.

		పుట.
	పీఠిక	1
	కథాప్రారంభము	14
1.	మత్స్యావతార కథ	18
2.	కూర్మావతార కథ	41
3.	వరాహావతార కథ	94
4.	నరసింహావతార కథ	121
5.	వామనావతార కథ	154
6.	భృగురామావతార కథ	175
7.	శ్రీరామావతార కథ	196
8.	బలరామావతార కథ	261
	కృష్ణావతార కథ	279
9.	బౌద్ధావతార కథ	313
10.	కల్క్యావతార కథ	328

శ్రీ ర స్తు.

ద శా వ తా ర చ రి త్ర ము.

పీ ఠి క.

శ్రీకరమత్స్యకూర్మకిటి సింహవటూత్తమరామబుద్ధక
ల్క్యాకృతుల న్వచోమరధరార్భకవాసవసంశ్రవార్కకా
మాంకుముదాప్తభృజ్జయకృతావనుఁ డై తగువేంకటేశుఁ డెం
తేఁ గృపఁ బద్మనాభసచివేశ్వరుకృష్ణసుధీంద్రుఁ బ్రోవుతన్. 1

ఉ. పాణితవాణి పంకరుహపాణి రమాఘనవేణి నిత్యక
ల్యాణము పచ్చతోరణములం దగి తామరతంపరై కవి
ప్రాణపదంబు తా మగడలాన్వయకృష్ణ సుధీంద్రచంద్రక
ల్యాణమణీగృహంబున నిరంతరము న్వసియించుఁగావుతన్. 2

శా. అంతర్వాణులు రీణు లంచను నపఖ్యాతి న్నివారించెఁ గా
సంతోషంబున వస్తువాహనము లశ్రాంతంబుఁ దా నిచ్చి మా
కిం తేచాలు నటంచు సంతసముతో నింపొందు నాభారతీ
కాంతుం డీవుతఁ గృష్ణమంత్రమణి కాకల్పంబు దీర్ఘాయువున్. 3

మ. తతయుక్తిజ్ఞ ఘనశబ్దము ల్వోలయ నర్థవ్యంజకప్రక్రియల్
తతి నానద్ధతనించఁ దత్తదుచితాలంకారము ల్మీఱ శ్రీ
పతిచారిత్రము సర్వగోచరతచే భాసిల్లఁగా భారతీ
సతి యస్మద్రసనాగ్రరంగమున లాస్యప్రౌఢిఁ బాటింపుతన్. 4

ఉ. సప్తఋషీంద్రు లెల్ల బుధజాలము మెచ్చఁగఁ బార్వతీచకో
రాప్తముఖీవివాహమున 'సద్య భవే త్తవ సర్వమంగళా
వాప్తి' యటంచుఁ బల్కఁ బరహాసము పూను శివుండు సత్కృపై
కాప్తతఁ బద్మనాభసచివాగ్రణికృష్ణసుధీంద్రుఁ బ్రోవుతన్. 5

మ. తనగంభీరతచేత నిర్జలతఁ జెందం జేసి వారాశి డాఁ
గినమైనాకునిఁ బైటవైవక జగద్గేయప్రదానంబు వా
హినుల న్నించె నటంచు సమ్ముదముతో నింపొందు శైలేంద్రనం
దన యిచ్చుం దయఁ బద్మనాభఘను కృష్ణస్వామి కైశ్వర్యముల్ 6

మ. తళుకుంబంగరుమేను వజ్రమయమౌ దంతంబు హస్తంబునం
దళుకున్ముత్తెపుమోదకంబు దగ శృంగారంబుగాఁ జేసి ని
చ్చలుఁ బూజించుటచేఁ బ్రసన్నుఁడయి నిష్ప్రత్యూహసంసిద్ధిచే
వెలయించు న్గృతి నేకదంతుఁడు గృపావేశంబుతో నెప్పుడున్. 7

మ. భవతేజంబునఁ బుట్టి రామభజనాపారీణుఁ డై పద్మసం
భవసామ్రాజ్యరమాధురంధరతకై భాసిల్లియు న్నిత్యస
త్త్వవిశేషస్థితి సర్వరోధివిషయధ్వాంతార్కబింబాకృతిన్
భువిలో మంతున కెక్కి నట్టి హనుమంతుం గొల్తు నిష్టాప్తికిన్. 8

మ. ఘనశబ్దేభ ముదీర్ణవర్ణమణిప్రేంఖద్ఘాటిఘోటంబు చం
కనదర్థం బతిహృద్యపద్యభటసంఘాతంబు లోకైకరం
జనశృంగారవధూక మైనకవితాసామ్రాజ్య మేలంగ నే
ర్చినవిద్వత్కవిరాజరాజుల వచశ్శ్రీ నెంచి ప్రార్థించెదన్. 9

మ. పదలాలిత్యము లేమి ఖంజులును శబ్దజ్ఞానవిజ్ఞానసం
పద లేమిన్ బధిరు ల్పదార్థములఁ గాన్పన్ లేమి జాత్యంధులు
న్మృదుత న్వేఁడిన నుత్తరం బొసఁగలేమి న్మూఁగలౌ వారి దు
ర్మద మేమాత్ర మదేల తాదృశకవిమ్మన్యు ల్వివాదార్హులే. 10

సీ. శ్లేషాదిపదములు చెలువుసూపఁగఁ బదవాక్యార్థదోషము ల్వర్జములుగ
విమలకైశిక్యాదివృత్తులు దనర వైదర్భ్యాదిరీతులు దళుకునెఱప
సరసరత్యాదికస్థాయిభావములు శృంగారాదిరసములక్రమము మెఱయ
భావవిభావానుభావసాత్త్వికభావసంచారిభావము ల్మించుగులుక
తే. విలసదుపమాద్యలంక్రియ ల్వింతఁ దెలుప
లలితముగఁ బాకములు సేయ లక్ష్యశయ్యఁ
గవిత రచియింపనేర్చు సత్కవికిఁ గాకఁ
గాకవుల కేది లోకవిఖ్యాతకీర్తి. 11

వ. అనిక్రమంబున విశిష్టేష్టదేవతానమస్కృతియు సుకృతిజనపురస్కృతియు దుష్కృతితిరస్కృతియుం గావించి చమత్కృతి మత్కృతి నిర్నిమిషాయత్తచిత్తంబుతో నున్న యవసరంబున. 12

సీ. తనదుకీర్తిసరోజధామకు భువనజాతమ్ములు భువనజాతములు గాఁగఁ
దనప్రతాపాగ్ని కుద్ధతనృపాలపతంగమండలంబు పతంగమండలముగఁ

దనదయాశరథిరత్నమునకు మార్గణౌఘంబులు మార్గణౌఘములు గాఁగఁ
దనదుయౌవనవసంతవిజృంభణమునకుఁ గలకంఠికలు గలకంఠికలుగఁ
తే. బ్రబలుమగదలపద్మనాభప్రధాన, పూర్వజన్మసహస్రసంపూర్ణరచిత
పుణ్యపరిపాకఫలరూపబుద్ధిశాలి, మహితగుణపాళి కృష్ణయామాత్యమౌళి. 13

వ. వెండియు నఖండనవఖండధరణీమండలభరణప్రచండమనీషాదండితపుండరీకకుండలీంద్రుండును నిజకటాక్షవీక్షాయత్తచిత్తనిర్వర్తితప్రతివసంతయాగకుండలీంద్రుండును, మహోదారధీరతావధీరితసుధారతాధారతాపాత్రగోత్రుండును గాశ్యపగోత్రుండును, సగణితరమణీయగుణమణిస్యూతిక్రియానుగుణాయతానవద్యవిద్యానిషద్యాయుతవిద్వత్తావికల్పితహృద్యవేద్యగద్యపద్యసూత్రుండును నాపస్తంబసూత్రుండును, నప్రతిమానప్రతీకబలవిజితసార్వభౌముండును మగదలసార్వభౌముండును, నిర్వేలవిభవవిజితపవిత్రుండును నార్వేలకులపవిత్రుండును, సకలజనస్తుత్యపాతివ్రత్యనిత్యాంతరంగమాంబాప్రతిబింబరంగమాంబామనఃపద్మపద్మబాంధవపద్మనాభప్రధానవతంసనందనుండును దద్జ్ఞానవరతవినుతజ్ఞాననసనందనుండును, సతతసత్కీర్తిపరాయణాదినారాయణాదిసోదరుండును కృపాతామరసోదరుండును నగుకృష్ణమంత్రిచంద్రుం డొకానొకనాఁడు కొలువుశృంగారంబై యతిశీతలక్షమాతలోదరీహృదయతలనిదర్శనాయమానమానితయామినీకాంతాకాంతకాంతకాంతవేదికాంతరంబును, నక్షీణయశోహర్యక్షసముత్పాటితానీతహరిదంతదంతావళదంతకీర్ణజపదంతపాంచాలికాసమంచితకాంచనస్తంభసహస్రసంభావితంబును, జామర కళాచికాకనకభృంగారతాలవృంతహాటకవీటికాపేటికాదిధారివధూటికాకోటికాప్రతిబింబాడంబరసచిత్రవిచిత్రనీరంధ్రమణిప్రభాసీరంధ్రకుడ్యభాగంబును, నన్యరాజన్యకన్యకాహస్తకమ్రతరసాంబ్రాణిధూపధూమస్తోమశ్యామభూమాభిరామభ్రమరలలామప్రకామకామప్రదామోదమేదురజలజాతకేతకీసౌగంధికబంధురితవితానప్రతానంబును, జటులతరస్ఫటికపటలప్రకటితసోపానరుచితరంగితాభంగురగంగాతరంగిణీతరంగాంతరంగరంగజ్జలసారంగశృంగారపారంగత మౌక్తికముక్తాభప్రభాసమానోభయపార్శ్వంబును, నూతనతానమానగాయనీగానద్రవమాణవలభీవలభిదుపలజలబిందుసందోహసందేహదోహళతదంతదంతురతంతన్యమానచంచచ్చంచలాచంచలచామీకరచలదళాంచలసమంచితముక్తామణితోరణంబును, రణాంగణభయానక జయానకాగణ్యధాణంధణ్యాకర్ణనోదీర్ణకర్ణనిత్రస్తలీనమత్సమస్తదేశాధినాథవక్షస్థ్సలీవిన్యస్తనిస్తులకస్తూరికాలేపనానురూపముక్తారంగవల్లికాటోపప్రదీపితప్రతిబింబితరూపాజీవికాంభోజనయనానాతకుంభకుంభకుచకుంభికుంభవిజృంభమాణతారావతారతారతారహారమనోహరప్రాంగణంబును, బద్మాప్తరుచిపద్మాచ్ఛాద్మపద్మపద్మరాగసరాగవిటంకానురాగహారాఘారాపారదృశ్వాపారపారావతారావఖ్యాతంబును నగుకొ

లువుకూటంబునం బొడవు కెంపుసొంపునింపువిను కెంపునుడికింపువిడి కెంపురవచెక్క-
డంపుకడవన్నె పసిఁడిగద్దియనధివసించి, కరివేల్పుముద్దియ చెలంగుముద్దియ యాట
పట్టువిరిగద్దియపైఁ బెద్దగొలువుండు తెఱఁగంటిపెద్దతో నుద్దియై, ప్రచండతరమా
ర్తండమండలంబున నిండుకొలువుండు పుండరీకనయనుని గండుమిగిలి చింతామ
ణిభద్రపీఠంబున సుఖాసీనుం డగునాఖండలు మెండు కొల్లలాడి ధాతుపుంజంబు
కెంజిగి రంజిల్లు నుదయగిరినుదయించుపరిపూర్ణపూర్ణిమాచంద్రబింబంబుడంబరం
బు విడంబించుచు నోలగంబై పొడగనుపాండ్యతుండీరచోళనేపాళగౌళకర్ణాట
కరహాటభోటాదిదేశాధినాథులప్రధానులయెడ బహుమానంబును, బైగోవర
క్కంగుపారసిమక్కామలాకాదినానాంతర్ద్వీపధరణీపతు లంపినపట్టంపుటేనుం
గులు, పట్టుచుట్టలుఁ, బచ్చకప్పురంబు మొదలగుపరిమళంబులుఁ, బడమటిపన్నీ
రుచెంబులుఁ, బంచవర్ణపుఁజిలుకలుఁ, బటీరతరుఖండంబులు, స్ఫటికపుగిండ్లు,
పగడపుఁగోళ్ళపట్టెమంచంబులు, పఱపుగలకుంకుమపుపఱపులు, పసిఁడిప్రతి
మలంబోలు పరిచారికాజనంబులు మొదలుగాఁగలుగుకానుకలు గన్గొనుపట్లం
బరాకును, వందిమాగధపఠ్యమానబిరుదగద్యపద్యాకర్ణనంబున సలజ్జావలోకనం
బును, బాంధవజనంబులయెడ వినయంబును మిత్రులపై ననురాగంబును, భేదా
భేదంబులు వాదించువిద్వజ్జనంబులకెల్ల ననుకూలంబుగా నేకోత్తరం బొసంగు
నెడఁ బాండిత్యంబును, బ్రకృతిపురుషవివేకంబు ప్రసంగించుసాంఖ్యసంఖ్యావత్ప్రి
సంగంబున నంగీకారంబును, యోగశాస్త్రంబుల ననుభవంబును, దర్కకర్క
శోక్తుల దరస్మితంబును, గణాదేశ్వర ప్రతిష్ఠాపనంబున సమాదరంబును, నిరీ
శ్వరకర్మవాదుల మంగళాచరణాదిప్రసంగంబున సర్వేశ్వరత్వంబు సాధించు
మేధావిశేషంబును, నానాదిగంతాగతకవీశ్వరఘటిత నిజనామాంకితబిరుదా
వళీచక్రవాళభోగావళీత్యాగఘోషణాయతుగానోదాహరణతారావళీశత
కాదికవితారచనావిశేషంబుల రసజ్ఞతయుం, బ్రవీణవైణికవీణాశ్రవణానురాగ
రాగమేళలయస్ఫురితశిరఃకంపనానువాదంబున నానందంబును, మానికపుఁగం
బంబుల దండనుండు చికిలిదంతంపుబొమ్మలూడిగంపుఁజక్కెరబొమ్మ లని యో
సరిలు ద్వీపాంతరజనంబుల ముగుదతనంబునకు నగుతమచక్కనినగవు చొక్కపుఁ
జీనిచక్కెరని సొక్కి మెక్కనుంకించుచు తెక్కలార్చు కేళికాశుకంబుల కుతుకం
బుగ సుధామధురాధరబింబంబులఁ గూడికొను వారవిలాసినులవిలాసంబు లవ
లోకించునెడ నుల్లాసంబునుం జెలువొందం గొలువున్న యవసరంబున. 14

క. నను సంస్కృతాంధ్రభాషా,వినుతు దినైకప్రబంధవిరచనదక్షుం
గనుఁగొని యిట్లని పలికె, స్వనయంబు నయంబు హెచ్చ విబుధులు మెచ్చన్.

సీ. శ్రీరామకరుణారసారూఢసంస్కృతప్రాకృతాద్యష్టభాషాకవిత్వ
తత్త్వసంవేదివి ధరణిదేవుల తిమ్మయామాత్యపౌత్రుండ వన్నదాన

క. సోముఁడుగావున గౌరీ, భామినిఁ జేకొనియె ననుచుఁ బ్రజ లెన్నఁగ నా
సోమామాత్యశిఖామణి, ప్రేమంబున గౌరమాంబఁ బెండిలి యయ్యెన్. 23

క. గౌరమ సుగుణావళి బా, గౌరమ మహిమమహిళ నగుక్షమాస్వైత యయ్యెన్
గౌరమనోహరకీర్తులు, గ్లౌరమ హసియింపఁగా జగన్నుతలీలన్. 24

తే. గౌరియందుఁ గుమారునిఁ గనియె సోముఁ, డౌర యచ్చెరు వని జనులనఁగ సోమ
మంత్రి గౌరమయందుఁ గుమారుఁగనియెఁ, దిమ్మనామాత్యచంద్రు సుధీఫణీంద్రు.

శా. ఏమే జాహ్నవి యేమి రాఘవ యదేమే వైరి నెన్నేవు నీ
వేమీ నాసవతిం [1]గణించెద వదేమీ నీవు కాళిందివా
యా మే నేటికిఁ దెల్లనాయె జలధింద్రా తిమ్మమంత్రీశ్వర
శ్రీమత్కీర్తులు గ్రమ్మఁగా నసిన నాశ్లేషించు హర్షంబునన్. 26

క. తిమ్మనమంత్రీంద్రుఁడు లక్ష్మమను వరియించి కనియె నాశ్రితజలరు
ట్సమ్మోదనచాతుర్యు, నిమ్మాన్యదయాప్రచారు వేంకటధీరున్. 27

చ. మగదలతిమ్మధీరునికుమారుని వేంకటమంత్రి నెన్నఁ బ
న్నగపతి శక్తుఁ డౌనె తదనాగతకల్పితదానవాహినీ
లగనసమృద్ధసస్యఫలలాభములన్ సకలప్రజావ్రజం
బగణితభోగమొంద [2]వృతలోఁ జెలువు ల్దొరవు ల్ప్రవర్షముల్. 28

సీ. అగ్రహారంబుల నలరించె ధారుణీరమణీకుచాగ్రహారములు గాఁగ
దానము లొనరించె ధరణి నిర్జరభూరిదారిద్ర్యహరణ [3]నిదానములుగ
నర్థులఁ బోషించె ననమానచీనిచీనాంబరదానకృతార్థులుగను
బంధుల రక్షించె సింధుబంధసుతాదృగంతబంధురకృపాబంధులుగను
తే. మంత్రిమాత్రుండె మానినీమానమథన, మదనసమమూర్తి హరిదంతమధురకీర్తి
[4]వినతనృపపాళి మర్దితవిమతపాళి, మహితరుచిహేళి వేంకటామాత్యమౌళి. 29

క. పద్మాధరణుల నేలిన, పద్మాక్షునిలీల [5]వెలసె భాసురతేజ
స్సద్మము వేంకటధీమణి, పద్మాంబిక వేంకటాంబ భార్యలుగాఁగన్. 30

తే. ఔర వేంకటవిభుద్వితీయద్వితీయ, యద్వితీయగుణస్ఫూర్తి నతిశయించి
యద్వితీయేందుహసియించు నలికరేఖ, వశమె యావేంకటాంబచెల్వంబుఁ బొగడ.

సీ. విబుధేంద్రమాతయై ప్రబలె నాయదితి దాఁ గశ్యపుసంగతి [6]గాంచుటెట్టు
లతిసువర్ణాఢ్యత నందె నాభారతీపతి హయంబులఁ బట్టఁ బనుపుటెట్లు
స్నేహంబు గలిగె నాక్షితిభృత్కుమారి యీశ్వరుతల జడగట్ట నరయుటెట్లు
విభవంబుఁ జెందె నాఋభురాజగేహిని గనుమూయ నెడలేక మనుటయెట్లు

---

1 గణించితివి యేమీ. 2 వితతా. 3 విధాన. 4 విజిత. 5 మెఱసె. 6 'గాంచుడెట్లు; పనుపుడెట్లు' అనియు కలదు.

ముఖ్యనానాదానముదిత భూసురచంద్ర నాగప్రధానేంద్రనందనుఁడవు
పణియమాంబాగర్భపాథోధిచంద్రుఁడ వాత్మవిద్రఘునాయకాద్యనుజుఁడ

తే. వాఁడవు గాన వేఁడెద నందముగను
గృష్ణునిదశావతారము ల్గృతి యొనర్చి
యంకితముసేయు మాకుఁ బ్రఖ్యాతి నీకు
మహితగుణసాంద్ర రామయామాత్యచంద్ర. 16

వ. అని కనకాంబరాభరణగ్రామబహుగ్రామసమేతంబుగాఁ గర్పూరతాంబూలంబు సమర్పించినం గైకొని కౌతుకతరంగితాంతరంగంబుతోఁ గృతినాయకుని వంశావతారం బభివర్ణించెద. 17

సీ. శ్రీకరవేదాంతసిద్ధాంతవైఖరీపారదృశ్వులు పరబ్రహ్మ మనియు
సృష్టిప్రధానప్రకృతితత్త్వవిజ్ఞానపరులైనసాంఖ్యులు పురుషుఁ డనియుఁ
గ్రతుముఖ్యనిర్మలకర్మప్రవర్తనహితులు మీమాంసకు లీశుఁ డనియుఁ
బంచసంస్కారవద్భక్తిప్రపత్త్యుదంచితపాంచరాత్రులు శేషి యనియు

ఆ. మఱియు ధన్యులయిన మాధ్వు లంతర్యామి, యనియు నెట్టిదేవు నాశ్రయింతు
రట్టిదేవదేవుఁ డాదినారాయణుఁ, డఖిలజనముఁ బ్రోచు నాదరమున. 18

తే. [1]భువనజాతాశ్రయం బౌట భోగిశయను, నుదరతలమున నీరజ మొదవె దానఁ
గలిగె బ్రహ్మ రజోయుక్తిఁ గారణానుగుణము కార్యం బగుట యెట్లొకో గణింప.

తే. బ్రహ్మకు జనించెను మరీచి బ్రహ్మవర్చ, సకృతఘర్మమరీచిలోచనమరీచి
యతనికుదయించెఁ గశ్యపుఁ డనభివిదిత, గోత్రదాయకుఁ డయికులగోత్రధృతిని

శా. శ్రీమత్కాశ్యపగోత్రవారిధి జనించెం బూర్ణసోమాకృతిన్
సోమామాత్యుఁడు సత్కళావిలసనాస్తోకావలోకంబు శ్యా
మామోదంబుఁ గలప్రసక్తకమలోదారప్రచారంబు ని
త్యామందప్రమదాశ్రయద్బుధకుమారాసక్తియు న్మీఱఁగన్. 21

సీ. రసమంటె ననుచు నీరసముతోఁడఁ బుటంబు వేయ మేరువుఁ జేరె విశ్వకర్మ
రాయంచఁ దేనేమిరా యం చమర్షియై సాదితో వాదించె షణ్ముఖుండు
నారదకళను గన్నార దర్శింతురే యని తుంబురుని వేఁడె నమరవిభుఁడు
నలువదనంబులనలువొందుశివుఁ డెందుఁ గలిగె నంచు విరించిఁ గనిరి మునులు

తే. మహితమగదలసోమనామాత్యసోమ
రామణీయకయుతకీర్తిరామరుచిర
రుచినిచయ మెల్లదిక్కులఁ బ్రచుర మయిన
బ్రమసి తెలియంగఁజాలక ప్రౌఢు లయ్యు.

1 భువనజాతాస్పదం.

తే. మతము గాదిది విబుధేంద్రమాత యనిన
నతిసువర్ణాఢ్య యనిన స్నేహవతి యనిన
విభవవతి యన్న మగదలవేంకటాంబ
గాక యితరుల కెవ్వి యీగౌరవములు. 32

క. ఆవేంకటాంబగర్భసు, ధావార్ధి జనించి రమరధరణీరుహాసు
శ్రీవెలయఁగ నేగురుసుతు, లావిర్భావాదివితరణాన్వితు లగుచున్. 33

ఉ. తిమ్మన వీరరాఘవసుధీమణి కేశవమంత్రి దాతృతా
హమ్మతి పద్మనాభసచివాగ్రణి నారణశౌరి వారిలోఁ
దిమ్మన పాండితీగతి నుతింపఁగ శక్యమె భోగివల్లభుం
గిమ్మనఁడు వాదములకే చనుదెంచిన యుక్తిశక్తులన్. 34

సీ. సంగీతపుంభావశారద సాహిత్యతత్త్వాద్యతనకాళిదాసుఁ డతుల
వితరణైదంయుగీనతపనతనయుండు [1]భూతదయాదృతభూతలుండు
భక్తిప్రహృష్టనాభౌసరోజుఁడు శాశ్వతైశ్వర్యపాణౌకృతాద్రిసుతుఁడు
దిక్కూలముద్రుజదేదివర్ఘనకీర్తిరజాగ్రవ్యాపంతపశౌర్యశాలి

తే. వీరవేంకటపతిరాయవిభువతంస, భావితోభయచామరభద్రదంతి
దంతపల్యంకికాదిసన్మానఘనుఁడు, ధీమరున్మంత్రి మగదలతిమ్మమంత్రి. 35

ఉ. తిమ్మనమట్ల తేనియలు తేరఁగఁ బల్కఁగ నేర్చు బంధుజా
తిమ్మనఁజూచుఁ బ్రోచు నతిథిప్రకరమ్ములఁ గైటభాభియా
తి మ్మనసారఁ గొల్చునతిధీరత వేంకటమంత్రిపుత్రుఁడౌ
తిమ్మనమంత్రి పాటిజగతీస్థలిలోపల మంత్రి గల్గనే. 36

తే. అట్టితిమ్మనమంత్రి వెంగాంబయందుఁ, గనియెఁ దిరువేంగళాంబనాఁ గన్యరత్నే
చెలువునను శ్రీనివాసార్యుచెట్టపట్టి, [2]కనియె నాదెప్ప రంగప్ప ననఘమతుల.

తే. వీరరాఘవమంత్రికి వీరరాఘవుండె సతిగాక ధర మానవుఁడు సరియె
శౌర్యగాంభీర్యసౌందర్యసౌకుమార్య, కార్యచాతుర్యధుర్యతౌదార్యములను.

మ. తరమే వేంకటమంత్రి కేశవుమహౌదారత్వ మెన్న స్థిరం
తరముం దానజలైకవర్షకఘనానందం బతం డొందఁగాఁ
బరమంత్రీశ్వరకీర్తిహంసికలు విభ్రాంతంబులై యేడకో
యరిగె న్మానసవాసముం గనక యత్యాశ్చర్య మౌనేకదా. 39

సీ. మాననీయనరేంద్రమంత్రాచరణవేళ ఫణినాయకుఁడు తడఁబడకయున్న
విబుధవల్లభసభావిద్యాప్రసంగతి గురుఁడు చార్వాకంబు గోరకున్న
నతిశయాళుతఁ గాంచునవసరంబున బ్రహ్మ యాగమపాళిఁ బోనాడకున్నఁ
దత్త్వవివేకచింతనవేళఁ బురవైరి సర్వజ్ఞగతిని గాంచకయె యున్న

---

1 భూసురత్రాకృతభూమితలుఁడు. 2 గనియె రంగప్ప నాదెప్ప.

తే. సాటి యనవచ్చు మగదలశాసనాంక, వేంకటామాత్యమకరాంకపంకరహిత
పంకజగృహజనకనిష్కలంకపూర్ణ, చంద్రునకుఁ బద్మనాభసుధీంద్రునకును. 40

సీ. ప్రతిఘటించిన నెంతబలవంతులను బటాపంచఁగాఁ దఱిమించుప్రౌఢిమంబు
నమ్మితి మన్న నెంతటిదరిద్రుల నైన శ్రీలచేఁ జెల్వొందఁజేయుకరుణ
మతభేద మన్నచో మతిమంతు లౌనన నైకమత్యము సేయునలఘుబుద్ధి
వలయునటన్న భూవరుల నెంగటఁ గార్య మెంతయైనను నిర్వహించునేర్పు
తే. విద్య వినయంబు తాదృశవిభవమునను, శాంతి యేపట్ల ధైర్యంబు సరసమృదుల
భాషణంబులు గల్గి వైభవముమీఱఁ, బ్రబలు మగదలపద్మనాభప్రభుండు. 41

సీ. మంత్రీశ్వరుఁడు గాన మౌళిపై వలగొన్న భాగీరథి యనంగఁ బాగ దనర
రామకథాసుధారసము బుగ్గలఁబోలి కట్టాణిగొప్పచౌకట్లు మెఱయఁ
గనకంబుఁ గెలుచునంగంబు తేజములీల నేకరంగికబాయి యింపుగులుకఁ
బైకొన్న యాదిమప్రభులకీర్తులరీతి వలిపెపై ఠాణిదువ్వలువ వెలయ
ఆ. గుణములనుబోలి వృత్తానుగుణము లయిన, కంఠమాలికముత్యాలకడియములును
మొదలుగాఁ గల భూషణంబులు వెలుంగఁ, బ్రబలు మగదలపద్మనాభప్రభుండు.

సీ. ఆపరిహాస్యంబుగా నన్యమతంబులయందు శంకఘటించునౌఘళంబు
నలరామకథల పాయసవిభాగంబుల నేకరీతిగ నిర్వహించుపటిమ
జీవకర్త్రాదిభావ మీశ్వరసమత్వము క్రమంబునఁ దెల్పు తత్త్వసరణి
ఘనభర్తృహరిశతకత్రయంబునఁ బ్రతిశ్లోకంబునను వింతఁజూపు సొబగు
తే. మఱియుఁ జాటువులందు రామాయణాది
బహువిధగ్రంథములయందుఁ బ్రాజ్ఞులెన్నఁ
బూర్వసిద్ధాంతపక్షము ల్వొనఁగఁ జేయు
భళిర మగదలపద్మనాభప్రభుండు. 43

సీ. దరముతోఁ దుహినకందరముతో గిరిశనూపురముతోఁ బచ్చకప్పురముతోడ
రసముతో ధవళసారసముతో శిపమహానసముతో నుషితమానసముతోడ
శరముతో మరుజాజిశరముతో ముత్తెలసరముతో దేవతాసరముతోడ
భవునితో నజతనూభవునితో రేవతీధవునితోఁ గుముదబాంధవునితోడ
తే. దోడునీడయి క్రీడించు వేడుకలరఁ, బ్రౌఢగావున మగదలపద్మనాభ
సచివమూర్ధన్యబహుదానజాయమాన, కీర్తికాంతాలలామ దిగ్విజయధామ.

చ. మగదలపద్మనాభునిసమస్తగుణవ్రజముం గణింపఁగా
నగణితమౌట నూరకగుణాకరుఁ డంటిని దొంటివారలున్
నగుణుఁడు పద్మనాభుఁ డని సన్నుతి సేయుటె కాని తద్బహు
ప్రగుణగుణంబులు న్వరుసఁ బాయక యన్నియు నెన్న నేర్చిరే. 45

తే. జలధిమధ్యస్థుఁ డాతఁడు జలధితీర, వాసియితఁ డనునొకమాటవాసి గాక
పద్మనాభుండు మగదలపద్మనాభుఁ, డఖిలలోకావనమున నన్యోన్యసములు. 46

ఉ. [1]కోసలరాజకన్యకయె కుంభినిలోపల వేంకటాంబయై
భాసిలఁ బద్మనాభుఁడయి ప్రాగ్రఘువీరుఁడు పుట్టెఁ గానిచో
మాసము తార లగ్నము సమస్తశుభగ్రహవీక్షణంబు లొం
డై సరివచ్చువేళ నుదయంబగునో విబుధాళిఁ బ్రోచునో. 47

మ. ధనదోదారుఁడు పద్మనాభసచివాధ్యక్షుండు పక్షంబుతో
ననఘాత్యుత్తమదొడ్లప్రత్తికులజుం డైనట్టిధర్మప్రథా
నునికాత్మాత్మకుం జనించి బుధరాణ్ణుత్యస్ఫురల్లక్షణా
వనియా రంగమఁ బెండ్లియాడె మహితైశ్వర్యం బవార్యంబుగన్. 48

సీ. పతిభక్తిచే నరుంధతి యుద్ది యనవచ్చుఁ దను వ్రేలఁజూపించికొనకయున్న
దాక్షిణ్యమున శైలతనయ జోడనవచ్చు నీశువిగ్రహమున నెనయకున్న
క్షాంతిచే ధారుణి సరి యనవచ్చు ధాతనుజేరి మొఱపెట్టుకొనకయున్న
మతిమహత్త్వమున భారతి సాటి యనవచ్చుఁ బ్రజలనోళ్లకు నెల్ల రాకయున్నఁ

తే. గాక యితరధరాతలకాంత లెనయె, యంచు జనులెంచ నంచితోదారసుగుణ
మణిగణంబుల కెల్లనై మనుముఖాబ్జ,రచితశశిబింబ మగదల రంగమాంబ. 49

సీ. ఏసాధ్వి [2]పెరటిలో నెలదోఁటఁగని వజ్రినందనవని నిందనం బొనర్చు
నేయంబ పెండ్లిండ్ల కిప్పింపఁగా బ్రహ్మచారులు కఱవైరి జగతిలోన
నేతల్లి వడ్డింప నింపుతో భుజియించు జనులకు మాతృవిస్మరణ మొదవు
నేయమ్మ దయఁ బాలువోయింపఁబురబాలురాయురారోగ్యభాగ్యములు గాంతు

తే. రట్టిలోకైకపావని యఖిలవిమల,గుణకలాపావని తటాకకోటిభాగ
సుప్రతిష్ఠితపావని క్షోణి వెలయు, రక్షితమహీసురకుటుంబ రంగమాంబ. 50

ఉ. శ్రీయలమేలుమంగవలెఁ జెన్నగు రంగమగర్భవార్ధిచం
ద్రాయితవేంకటేశసచివాగ్రణికృష్ణసుధీవరుండు నా
రాయణమంత్రిశేఖరుఁడు రామవిభుండును వేంకటేశుఁ డ
త్యాయతకీర్తిశాలు లుదయంబయి రాశ్రితకల్పశాఖులై. 51

సీ. శ్రీనరేశ్వరులకుఁ గోవెల లూరూరఁ గట్టించె నేమంత్రి ఘనత మెఱయ
నాకాశిసేతుమధ్యస్థపుణ్యస్థలుల్ సేవించె నేమంత్రి శివి వెలయ
ఖ్యాతి కెక్కఁగ దీర్ఘికాతటాకంబులు త్రవ్వించె నేమంత్రి తలుచుగాఁగ
సకలమార్గంబులఁ జల్లగా వనములు వేయించె నేమంత్రి వేక్కమీఱ

తే. నతఁడు చెలువొందు నన్నదానాదిసకల,దానవిద్యాపరాభూతధనవిభుండు

1. కోసలరాజనందనయె. 2 పెరిటియెలదోఁటఁ.

నూత్న దేదీప్యమానభానుప్రభుండు, నవ్యవిభవుండు నారాయణప్రభుండు. 5

సీ. అతనుండు మొదల హ్రస్వాకారుఁ డౌటచే జెలువంబునను సాటిసేయరాదు
గురుఁడును సర్వలఘుత్వ మొందుటఁజేసి యాయతమతి సాటిసేయరాదు
రవిఁగడపట వివర్ణంబుగాంచుటఁజేసి స్థిరతేజమున సాటిసేయరాదు
శారదాబ్దం బపశబ్దం బగుటఁజేసి చిరకీర్తితో సాటిసేయరాదు
తే. సాటియే నేటి యొకపాటిసచివకోటి, వైరిగిరిశతకోటికి వచనవిభవ
భవతులాకోటికి వితీర్ణిపాండితీని,రస్తచింతామణికి నాగనార్యమణికి. 5

మ. అగధీరుం డగునారనార్యుఁ డపురా యాసానబూదూరిలోఁ
దగవిశ్వేశ్వరు నన్నపూర్ణ నటచెంతం డుంచి విఘ్నేశ్వరు
న్నిగమస్తుత్యుని క్షేత్రపాలు మణికర్ణిం గల్గఁగాఁ జేసె విం
తగ సాధుల్పలదాత్రి భావనయకాదా యంచుఁ గీర్తింపఁగన్. 54

సీ. వనిలోన స్త్రీమాట విని యన్న కొకవంత దెచ్చినలక్ష్మణదేవుఁ దెగడి
తనవింటిబ్రద్దఁ దిట్టెనటంచు నగ్రజుదూషించినట్టి పార్థుని హసించి
యన్న పక్షమువారి నటుడించి తానొకపక్షమౌ పుండరీకాక్షు నవ్వి
మునుదా గురుద్రోహమునకు లోనై యగ్రభవునకుఁ జేర్చిన లవుసిఁదెగడి
తే. హర్ష మొసఁగుచు మాఱుమాటాడ వెఱచి
యన్న పక్షము దనపక్ష మై చెలంగ
బహుళసుకృతంబు లొనఁగూర్చి ప్రబలుఁ బద్మ
నాభననుజుండు నారాయణప్రభుండు. 55

శా. ఆనారాయణమంత్రిశేఖరుఁ డమిత్రాంభోదపాళీజగ
త్ప్రాణుండై కురుగోటిమాధవయకు న్రామక్కకుం బుత్రియై
తోనం దిమ్మయవీరరాఘవముఖుల్ దోఁబుట్టులై వర్తిలఁగ
శ్రీనారీమణిఁబోలు వెంకమ వరించె న్వేడుక ల్మించఁగన్. 56

తే. అసము వాసగంగ మఱియు రాయసము చెలవ
యార్యమౌళికి నారాయణమ్మ కాత్మ
జాతయైనట్టి నరసమ్మ సమతమించు
మమతవరియించె నారనామాత్య విభుఁడు. 57

సీ. తనయాశ్రితుల సంపదలఁజూచి ధనభర్త ధనవాంఛ శివుఁగూర్చి తపము సేయఁ
దనవిలాసము గనుంగొని సీటువెట్టెడు సూనాస్త్రురతియును చుక్కరనఁగఁ
దనదానజలవార్ధిఁ గనియుల్కెనయగస్త్యుఁ గడల బాపసు కెరడములాడఁ
దనవైభవమునుజూచినవారలింద్రుఁ డం చోరులతోఁ ఒన్ని దం బూనికొనఁగఁ
తే. ప్రబలు దేశాధినాథనబాబుసాహి,బూవితీర్ణ సువర్ణజాంబూనదాంబ
రాసమగ్రామబహుమానభాసమాన,నవ్యవిభుఁ డాదినారాయణప్రభుండు. 58

సీ. నీరాకరములెల్ల క్షీరాకరము లయ్యెఁ దటినులు గీర్వాణతటిను లయ్యె
ధేనువులెల్లను గామధేనువు లయ్యెను గ్రావకులు దెఱగంటి మావికు లయ్యె
నగములెల్లఁ దుషారనగము లయ్యెను బన్నగంబులు దొలిపన్నగంబు లయ్యె
మునులెల్ల నారదమును లైరి గగనవిహారులు భుజగేంద్రహారు లైరి
తే. యార మగదలవంశరత్నాకరాధినాథచంద్రాదినారాయణప్రధాన
చంద్రనిస్తంద్రతరకీర్తిసాంద్రరుచులు,మించి లోకత్రయంబాక్రమించుకతన.
తే. అనఘుఁ డయ్యాదినారాయణార్యమౌళి,ఘనుఁడు రాచూరివేంకటేంద్రునకుఁగోన
మకును సుతయైన తిమ్మాజమను వరించి,కనియె భాస్కరదాసాదితనుజమణుల.
ఉ. హాటకదాతయై మగదలాధిపకృష్ణునిదానవాహినీ
ఝాటముచేత నుబ్బుచును సర్వజనస్తవనీయతన్నిరా
ఘాటగభీరతాగుణము గాంచిన స్రుక్కుచునుండఁగాఁ జుమీ
పోటును బాటునంచు జనము ల్గణియించును వారిరాశికిన్. 61
తే. గరిమ నఱువదినాలుగుకళలఁబొసఁగి, యెసఁగు మగదలకృష్ణమంత్రీంద్రవదన
మునకుఁ బదియాఱుకళలచేఁ దనరునబ్జ,మండలముజోడె పాదాభ నుండుఁగాక.
సీ. అమరంగఁ దా నంబరము గప్పుకొనుకట్టు కవులకీయఁడు మేఘుఘనత యెంత
తాను రత్నోర్మికల్దాల్చు నెవ్వనికీఁడు పాథోధినాథుని ప్రభుత యెంత
గంధంబు గను నొసంగదు ద్విజ శ్రేణికిఁ గల్పవృక్షము కల్పకత్వ మెంత
సుమనోవతంసమౌచును బుణ్యజనుల కీ దనిమిషేంద్రమణిరాతన మదెంత
తే. భువిఁ జతుర్విధశృంగారములు సమిత్ర, బంధుకవిధీరజనముగాఁ బౌర్ధిమీఱఁ
బూను మగదల కృష్ణప్రధానభాను, నిరుపమౌదార్య లీల వర్ణించువేళ. 63
మ. తలపం గర్ణుఁ డపార్థదాతయె యపాత్రత్యాగిమూర్ధన్యుఁ డా
బలి వ్యర్థంబగు గల్పకంబుఫలియింప న్మేఘుఁడుం దారవో
తలమాత్రంబు ధనంబొసంగఁడు గదా తద్దానము ల్మెత్తునే
యలఘు ప్రౌఢిదుఁ బద్మనాభఘను కృష్ణామాత్యుఁ గీర్తింపుచోన్, 64
సీ. రాజరాజసుహృద్ధరాజరాజముఖీవిరాజరాజన్ముఖ ప్రభల నేలి
పారిజాతకపాదపారిజాతరిపుద్విపారిజాత[1]శ్రీలఁబ్రతిఘటించి
హరికాండగంగాలహరికాండజకులేంద్రహరికాండదీప్తుల నతకరించి
ఘనసారశారదఘనసారసజవాహఘనసారకాంతులఁ గడకుఁదఱిమి
తే. కలశజలనిధిహాలధరజలజతుహిన, విమలమలయజసురగజవిశదకమల
కుముదసముదయధవళిమరమణఁదాల్చి,యెసఁగె మగదలకృష్ణమంత్రీంద్రుకీర్తి.
సీ. తల్లిదండ్రులు ముకుందద్రోహు లంచును బాథోధిలోపలఁ బ్రభవమొంది
పాథోధిలోపలఁ బ్రభవింపఁ బంకజాతావాసయై క్షితి నవతరించి

1 శ్రీలనవఘళించి.

క్షితిజయై పతివివాసితయాట వలన వైదర్భభూవిభున కావిర్భవించి 52
వైదర్భియై మహీపరుల సన్నిధిని గోపాలకబాలకాపహృత యగుచు
తే. వెనుకఁ దపములచేఁ గొండవీటి సిద్ధిరాజఘనుకనకాంబగర్భమునఁ బొడమి
కృష్ణనిభుఁడైన మగదలకృష్ణవిభునిఁ జేరి కొదలేక తనరు లక్ష్మీమృగాక్షి. 66
తే. గుణసముద్రుండు గణుతింపఁ గొండవీటి, సిద్ధిరాజేంద్రుఁ డెల్ల నశీతకరుఁడు
లక్ష్మి లక్ష్మమ్మ సౌభాగ్యలక్షణములఁ, గృష్ణదేవుఁడు మగదల కృష్ణవిభుఁడు. 67
ఉ. నారదమౌని యేమిసురనాథ విశేషములేమి వింటిరో
సారసగర్భుచెంగటను శారద లేదఁట యెందు నిల్చెనో
యారసిచూడుఁడా మగదలాన్వయదుగ్ధపయోధిరాజమం
దారము కృష్ణమంత్రిరసనాస్థలి నిల్చెను యుక్తమే కదా. 68
సీ. శ్రీవిరాజితుఁడైన సిద్ధిరాజేంద్రుఁడు శ్రీకృష్ణదేవుని చెలువు గుల్క
ననిశంబు రుక్మిణియై మించుకనకాంబ భోజమహీరాజుపుత్త్రిఁ బోలఁ
గులరూపసౌభాగ్యగుణములఁ బెద్దయా కోనాంబ రతిదేవికోపుచూప
[1]నాశ్రితదోషాపహరుఁ డైనయెల్లన యనిరుద్ధవిఖ్యాతి ననుసరింప
తే. భామినీజనమోహనాంబకవిలాస, వైఖరులఁ గాంచి మన్మథువలెఁ జెలంగుఁ
గొండవీటికులాంభోధికువలహితుఁడు, మత్యహీశ్వరుఁ డెల్లనామాత్యవరుఁడు.
సీ. శ్రీరామచరణరాజీవకైంకర్యతత్పరరంజనుఁడు రామదాస ఘనుఁడు
దాక్షిణ్యనైపుణ్యరక్షితానేకసత్కవితంత్రి శంకరదాసుమంత్రి
యనవద్యహృద్యవిద్యాప్రౌఢిఁ బద్మగర్భనిభుండు బద్మనాభప్రభుండు
నలకూబరజయంతనలవసంతెలకాంతసాయకాకృతి రంగశాయిసుకృతి
తే. వివిధరాజద్గుణకదంబ వేంకటాంబ,నుత్యనయశాలి రఘుపత్యమాత్యహేళి
ధన్యజనమాన్య సీతాభిధానకన్య,జనన మొందిరి కృష్ణధీసచివమణికి. 70
సీ. దేవిదేవరఁ బోలికవిమై వర్థిల్లి తల్లిదండ్రియు సంతతంబుఁ బ్రోవ
శ్రీరామునను సరించిన లక్ష్మణునిభక్తి సమాజుండు సౌభ్రాత్ర సరణి నెఱప
హరినిఁ జెండనలక్ష్మి కరణి సధర్మిణి చిత్తానుగుణలీలఁ జెలువుచూప
జలధిసంతానంబునలువున నౌదార్యకలితమైపుత్త్రవర్గంబు మెలఁగ
తే. నల్లసౌభరినడవడి నైనహాని,కెనయెయంచు జగజ్జనంబెల్లఁ బొగడ
సిద్ధసంకల్పుఁడై సుఖశ్రీలఁ వెలయు, జిష్ణువిభవుండు మగదలకృష్ణవిభుఁడు. 71
సీ. చంద్రికపూవన్నె జిలుగురుమాలుపై జాతిమిన్నుల తురా చౌకళింప
నగుముద్దుమోమున మృగనాభి తిలకంబుగులుకుఁడాల్సిరులుముంగురుల నెరయఁ
పళుకుఁగిరీటిపచ్చలకు జోడై తేట నునుపాలకాయ యొంటులు పొసంగఁ
గవిఁకెంపుముత్యాలకంఠమాలికఁ గూడి నీలంపుదుమ్మెవ తాళి పెనయఁ

---

1 నాశ్రితదోషాకరుం డగుచిన్నయల్లన.

తే. గుందనపుఁదళ్కు సెఱవుఁ గంద మమరఁ
దగటుఁ జెఱుగులఁ జెంగావి సొగసుఁ జూపఁ
జిల్కు సామ్రాణి తేజీవజీరుఁ గేరు
కృష్ణమంత్రీంద్రు చెలువు వర్ణింపఁదరమె. 72

షష్ఠ్యంతములు.

క. ఈదృశగుణహారునకును, దాదృశనయమార్గసంతత విహారునకున్
స్త్రీదృఙ్నవమారునకున్, సౌదృగ్జనవినుతభక్త్యజకుమారునకున్. 73

క. ధీరునకుఁ గీర్తిఘటజల, ధీరునకు భుజప్రతాప ధృతసర్వవిరో
ధీరునకుఁ బాలితాఖిల, ధీరునకు సుధారసోన్నతీధీరునకున్. 74

క. సకలకలాపావనునకు, సుకవికలాపావనునకు శ్రుతిచాతుర్య
ప్రకలితధీరక్షునునకు[1], బ్రకటితధీరక్షునునకుఁ బద్మాక్షునకున్. 75

క. ధృతిబందీకృతనానా, క్షితిధరశంకావిధాయిశృంఖలితమదో
న్నతగజపూర్ణాంగణునకు, రతిరాజ సమానరూప రమ్యగుణునకున్. 76

క. చరణానతశరణాగత, భరణాంతతసత్సలత్వపాత్రునకు సదా
భరణాయితకరుణాయుత, తరుణాయత విమలకమల దళనేత్రునకున్. 77

క. మగదలకులధన్యునకున్, జగదేకవదాన్యునకు ద్వీపద్ధరణీభృ
ద్దిగధిపమూర్ధన్యునకున్, జగతీమాన్యునకు వినుతసౌజన్యునకున్. 78

క. భద్రశ్రీమిహికాదిమ, భద్రశ్రీపరకరాబ్జఫణిప బిడౌజో
భద్రశ్రీకంధరబల, భద్రశ్రీ నిధియశోవిభవభద్రునకున్. 79

క. ఇంద్రశిలాతంద్రకళా, సాంద్రవిలాసాఢ్యకనకసౌధోన్నతికిం
జంద్రమణీసంద్రఘృణీ, చంద్రతృణీకరణచంద్రశాలాతతికిన్. 80

క. మంత్రియుగంధరునకుఁ బర, [2]మంత్రికృతాంతునకు దివిజమంత్రి నిభునకున్
మంత్రిశరచ్చంద్రునకు, స్మంత్రిమృగేంద్రునకుఁ గృష్ణమంత్రీంద్రునకున్. 81

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నేరచియింపంబూనిన రసికజనకంఠాభరణశ్రీకృష్ణ దశావతారచరిత్రమహాప్రబంధపవిత్రముక్తాదామంబునకు విచిత్రకథాసూత్రం బెట్టిదనిన. 82

1 అకలంకయశోవిరాజితారాధ్యునకున్. 2 మంత్రిశిఖామణినకు.

దశావతారచరిత్రము.

కథాప్రారంభము.

శ్రీరమణాంగుష్ఠశిఖరీంద్రమథితావరణపయోధిజసుధారస మనంగ
భువనరక్షణసదాశివసిద్ధయోగీంద్రసంభృతసిద్ధరసం బనంగ
భూరిమేఘాళివిస్ఫుటపత్త్రపుష్కరాళిందపూరితమకరంద మనఁగ
ధరణీవధూమహీధరపయోధరభాగలక్షితక్షౌమచేలం బనంగఁ

తే. దనరు గంగాతరంగిణీతటమునందు, వెలయుఁ ద్రిభువనవిఖ్యాతవిభవవిజిత
దేవతాపురభోగవతీపురతు, మాపనానాపురము హస్తినాపురంబు. 83

శా. క్ష్మారామామణిహారవల్లు లన గంగాకుల్య లేపార ము
క్కారుంబంటుఁ బ్రశస్యసస్యములు రంగద్భీష్మసూతీరపా
నారూఢోత్తమసత్త్వహస్తిహయముఖ్యంబు ల్దగు న్జాహ్నవీ
తీరావాసపవిత్రులై ప్రజలు నెంతే మింతు రప్పోలుసన్. 84

ఉ. అప్పురిగొప్పయుప్పరిగలందు వసించిన ముగ్ధకాంత లీ
యొప్పెడిచందమామ కిది యొప్పునె తప్పని పైఁటకొంగులం
దప్పక రాచిచూచి తమునవ్వెడి ప్రౌఢలహాసకాంతులే
యప్పుడుఁగప్పు గప్పినఁ గృతార్థులమంచు హసింతు రెంతయున్. 85

చ. ఎలమి విమానమెక్కి చరియించుచు నంబర వీథిఁ దెచ్చుకో
లలుకను రంభవచ్చి పురమందలి మేడలపైఁడిబొమ్మలం
[1]గలసియటూరకున్నఁ గలఁక న్నలకూబరుఁ డేమి నేరమే
పలుకవె యంచు బొమ్మచెయివట్టిన రంభనగుం గిలాకిలన్. 86

చ. శతమఖువారణేంద్ర మతిశక్తి నిజాకృతిఁజూచి కొమ్మలక్షా
రతనపుఁగోటఁగ్రుమ్మినను రాలెదు కెంపు లగడ్తలోఁ బడం
జతనముమీఱ నెత్తి కడుసంతస మొప్పఁగ నెత్తిఁబన్నగ
ప్రతతులు దాల్చుఁగాక మఱి పాములకే డవి జాతిరత్నముల్. 87

ఉ. పట్టణమధ్యభాగపరభాగమణీమయమందిరంబులం
గట్టినటెక్కెపుందు వలు గాడఁగ బెజ్జముపుట్టెఁ దమ్మిపూఁ

---

1 గలుసుకయూరకున్నఁ.

జుట్టములోనఁ గాని యెడ శూరులు నాకముఁ జేరఁ బోవఁగాఁ
బుట్టుట యెట్లు తోఁచెవ పరిపూర్ణ దినేశ్వరమండలంబునన్. 88

చ. శుకముఖ్యద్విజకీర్ణ శత్పురవనక్ష్మోణీజపాళీఫల
ప్రకరస్యందిరసైకతుందిలితమై పాథోదబృందంబుధా
త్రికి వర్షించును గాక యున్న లవణాబ్ధి న్నీరముల్ గ్రోలివా
ర్షుకము ల్దియ్యనినీరముల్ గురియునే చోద్యంబుగా నెయ్యెడన్. 89

సీ. ఒకవటుండే చాలు నకలంకవేదశాస్త్రనిరూఢి బ్రహ్మ నధఃకరింప
నొకరాసుతుఁడె చాలు నుద్వేలశక్తి దిక్పాలురఁ గదిమి కప్పములుగొనఁగ
నొకవైశ్యసుతుఁడె చా లుడుసంపదలధనాధిపునాదిభిక్షుమైత్రికిని జొనుప
నొకశూద్రసుతుఁడె చా లుర్వీతలంబెల్ల బహుసస్యమయము గాఁ బయిరుసేయ
తే. నొకరథముసాలుఁ గనకాద్రి కొద్దు సూప
నొకగజము చాలు దిక్కరిప్రకర మెదుర
నొకహయముసాలు రవిహయాత్యుద్ధతిఁ గన
నొకభటుఁడె చాలు రుద్రుతో నొరయ నచట. 90

చ. ఎక్కుడు మోహదృష్టి రతినిచ్చఁ దలంపక వచ్చి వేఁడినం
జక్కనివాఁడు గాఁ డనుచుఁ జక్కెరవిల్తుని మెచ్చ రన్నచో
నక్కడి వారకామినుల యందము వారి విటాళిచందము
న్నిక్కము సన్నుతింప నలనీరజగర్భున కైన శక్యమే. 91

గీ. అప్పురంబున కధిపతి యై ధరిత్రి, పాలనమొనర్చు నేకాతపత్రముగను
భామినీజనమోహనపారదృశ్వ, మృదులతనుమేజయుఁడు జనమేజయుండు. 92

చ. ప్రతిదినముం బ్రభాతమునఁ బాఠకగీతుల వీతనిద్రుఁడై
క్షితిసురపాళితో నరిగి చెంతఁ బొసంగెడి గంగలో సమం
చితమతి నిత్యకృత్యము లశేషముఁ దీర్చి గాఁగపంకజ
ప్రతతులఁ బూజసేయు నరపాలుఁడు కృష్ణు నభీష్టదైవమున్. 93

తే. ఆమహీపతి యొకనాఁ డహర్ముఖంబు, నందు నెప్పటికరణి జాహ్నవిని నిత్య
కృత్యములుదీర్చి నగరికి నేగుదెంచి, కొలువుసింగారమై కంతుచెలువు మెఱసి.

సీ. నిండుఁగొల్వునను గూర్చుండ ధర్మజుతోడఁ గార్యము దెలిపెడిగౌరవంబు
దుర్యోధనాదు లాందోళమొందఁగ విశ్వరూపంబు సూపెడుప్రోఢతనము
సంగరంబున ధనంజయరణస్థాయియై ధవళాశ్వములఁ బట్టుదంట తనము
వైరాటిసూతికాద్వారంబునను జక్రహస్తుఁడై గాచిన యట్టి మహిమ
తే. తెలియ శ్రీకృష్ణమూర్తిఁ జింతించినట్టి, కొలువుకూటంబులోపల నలువుమీఱ
భద్రపీఠికఁ గొల్వుండెఁ బాండవాన్వ, యుండు జనమేజయక్షమాఖండలుండు.

వ. అయ్యవసరంబున, 96

శా. శ్రీశంపాయతలోచనారమణచారిత్రాపగాసంభవ
శ్రీశైలంబగుధాతురాగజటలున్ శృంగారనిష్యందనీ
కాశప్రక్రియ జన్నిదంబు లతివతుస్ఫూర్తిశోభిల్లఁగా
వైశంపాయనుఁ డేగుదేర భవనద్వారంబునం జూచుచున్. 97

క. దౌవారిక వరుఁ డొక్కఁడు, వేవేగ న్వచ్చి విన్నవించిన గురునిం
దేవేంద్రుఁ డెదుర్కొనుగతి, భూవరశాసనుఁడు వినయమున సత్వరుఁడై. 98

సీ. సౌవిదల్లులు చేరిసముఖా యనఁగ గద్దె డిగునంతలోన దుండీరుఁడిడిన
నెఱసించు చెండవన్నియ చెక్కడపు బొమ్మ చికిలిపంతంపు పాదుకలు దొడిగి
పాండ్యుఁ డడ్డముపట్టు పావడ మఱుఁగున లాటభూభర్త గాళాంజివ్రాన
గండూష మొనరించి కర్ణాటపతిచేతి పావడం దడియొత్తి పసిఁడిసరిగె

తే. చలువదుప్పటివలెవాటు వెలయ రాజ,సమున నెదురేగి యల్లంతసంయమీంద్రుఁ
గాంచి కైదండయును బాదుకలును వదలి,హర్ష భయభక్తివినయంబులతిశయిల్ల.

క. గోత్రప్రవరలు నొడువుచు, గోత్రేంద్రుఁ డురోవిలిప్తకుంకుమపంకా
చిత్రితధాత్రీతలుఁ డై, తత్రభవన్మానిరాట్పదంబుల కెరఁగెన్. 100

సీ. రాజితాష్టాంగవజ్రచ్ఛటాచకచకల్ పాదలిప్రక్షాళ నాంబువులు గాఁగ
గమనీయతరమౌక్తికశ్రేణిధళధళల్ నవకుందసుమపూజనంబు గాఁగ
నిర్దోషనీలమాణిక్యాలినిగనిగ ల్మంజుళధూపధూమములు గాఁగ
రమణీయతరపద్మరాగ ధగద్ధగ ల్నలువొందు నీరాజనంబు గాఁగ

తే. భ్రమరఘుంటారవాన్విత ప్రసవదామ, సుమరసం బుపహారమై సొంపునింప
మనుజపతికన్న మున్ను పన్మౌళిమౌళి, మానిమౌళికిఁ బూజావిధాన మొసఁగ.

చ. "శ్రీరస్తుక్షితినాథ తే" యని మునిశ్రేష్ఠుండు దీవింపఁగా
నారాజన్యుఁడు లేచి [1]సంభ్రమముతో నమ్మౌనిచూడామణి
న్నారాజన్మణిపీఠిపై నునిచి యర్ఘ్యం బాదియౌ పూజచే
నారాధించి ప్రహృష్టమౌనిఁ గని ధన్యం మన్యచిత్తంబునన్. 102

మ. వ్రతితిలకా భవత్పదపరాగము సోఁకఁ బవిత్రమయ్యె నా
యతనము మిమ్ముఁ గొల్వఁగఁ గృతార్థుఁడనైతి ఫలించె నింక నా
యతనము లెల్ల నాంతరతమోపహసూరులుగారె మీరు సం
తతశుభదాయకంబులు గదా మహదాగమనంబు లెయ్యెడన్. 103

మ. శతవర్షంబు లరోగదివ్యతనులై సామ్రాజ్యసంపన్నులై
సుతులం బౌత్రుల మిత్రులం గని కడున్ శుద్ధాత్ములై యంపనా
హతమౌ మోక్షము గాంచనేది సులభోపాయంబు నాకానతి
చ్చి తగన్ ధన్యునిఁ జేయు మీ చరణము ల్సేవింతు మౌనీశ్వరా. 104

---

1 సమ్మదముతో.

తే. అనినఁ జెలునవ్వు నవ్వి యమ్మునివరుండు, త్వారమణ యైహికాముష్మికంబు లింత
సులభములె యైన వినిపింతుఁ దెలివిగాఁగ, నప్రమత్తుఁడవై విను మాదరమున.
ఆ. మేదినీశ వినుము "నాదత్తముపతిష్ఠ, తే" యనంగఁ గర్మదృఢత లేక
యిహసుఖంబు గల్గునెట్లు "జ్ఞానాన్మోక్ష", మనఁగ నజ్ఞుఁ డెట్లులందు ముక్తి. 106
క. గుణజలనిధిగహనా "క, ర్మణోగతి" యనంగ సులభమాకర్మము దా
రుణము "శుకో ముక్తో" యని, గణుతింపఁగ నెటులు ముక్తిగల దన్యులకున్.
తే. కానఁ గర్మంబు లాత్మవిజ్ఞాన సరణి
దుర్లభములు విశేషించి దుష్టమైన
కలియుగమువేళ నెటువలెఁ గలుగు నైన
నొకయుపాయంబు దెల్పెద యుక్తముగను. 108
ఉ. కృష్ణదశావతారములు కేవలభక్తిని విన్న సజ్జనుల్
జిష్ణుసమానవైభవము జెంది యిహంబున నంతమీఁదటన్
వైష్ణవధామ మొందుదు రవశ్యము వశ్యము సుమ్ము రెంటికిన్
గృష్ణకులీన యన్న నృపకేసరి యెంతయు సంతసంబునన్. 109
తే. పద్మనాభుండు పాండవపక్షపాతి, యందు మిక్కిలి విజయునకనుఁగు గానఁ
దత్కథలె విందుఁ గృష్ణావతారపూర్వ, కముగ వినిపింపు మవతారకథల ననిన.
శా. శ్రీకల్యాణగుణంబుల న్నమతచేఁ జెన్నొందియు న్భక్తర
క్షాకౌశల్యముఁ దెల్ప ధర్మసుతు రాజ్యశ్రీయుతుం జేసి యెం
తే కుంతీసుతపక్షపాతి యనుకీర్తిస్ఫూర్తివర్తిల్లు నా
శ్రీకృష్ణుండు కృపాకటాక్షమున రక్షించు న్బుధవ్రాతమున్. 111
సీ. ధరణీశ కృష్ణావతారంబు మున్నుగా వినిపింపు మని దన్ను వేఁడినాఁడ
వవతారములలోన నాకృష్ణచరితంబు గణియింతు రందు నొక్కటిగ బుధులు
బలభద్రుచరితంబు దెలిపినపిమ్మట నుడివెదఁ దదనుజన్ముని చరితము
మానసం బలరార మత్స్యకూర్మవరాహనారసింహాద్యవతారకథలు
తే. వినుము క్రమమున వీనులవిందుగాఁగ, నీసమంచితభక్తివర్ణింప వశమె
తపముఫలియించె జన్మంబు ధన్యమయ్యె, గలిగె భాగ్యంబు శ్రీవిష్ణుకథలు దెలుప.
క. అని పులకాంకురములు మై, దనరఁగ మోదాశ్రులోలుఁడై దన్మయచిత్తం
బున నలరుచు వైశంపా, యనముని దెలుపంగఁ దొడఁగె నధిపతి వినఁగన్. 113

౧. మత్స్యావతారకథ.

గీ. పంటవాల్గంటి గబ్బిగుబ్బలఁ జెలంగు, తళ్కుజిగిచిల్కుపచ్చతాతాళిఁ బోలి
పచ్చగందని పైరుల నిచ్చ మెచ్చు, దెచ్చు పొచ్చుగ ద్రావిడదేశ మధిప. 114

క. ఆదేశము సురపురవిభ, వాదేశము నృపతివితతకైశ్వర్యకిత
శ్రీదేశము కలుషానిల, కాదేశము నెగడుఁ బొగడ నలవియె యెందున్. 115

సీ. సతతంబు నభ్రంకషంబులై కనుపట్టు ధాన్యరాసులఁ జూచి తలఁకియేమొ
జపతపస్స్వాధ్యాయచతురులై తగుమహీసురుల ధైర్యముఁ జూచి స్రుక్కియేమొ
పైఁటచాటెఱుఁగక ప్రబలుద్రావిడవధూకుచకుంభములఁ జూచి క్రొంకియేమొ
యభవుని యాజ్ఞ వింధ్యాద్రి మెట్టిన కుంభసంభవునాగతి జడిసియేమొ

తే. కాక భూపాలుచేవాలు కఱుకువాలు, కఠినశితకోటిశతకోటిఁ గాఁ దలంచె
నేమొ లేకున్న నచట మహీధరములు, పోఁక లంతైనఁ బొడసూపఁ బోకయున్నె.

ఉ. సాలములో యనందగురసాలములం బరిపాకలీలచే
రాలు మెఱుంగుముత్తియపురాలు ఖగంబులగుంపు దోలఁగా
యేలలుగంగ వానిఁగని యేలలువాడుదు రందు నధ్వగు
ల్వాళిగొనంగ శాలివనపాళికహాలికబాలికామణుల్. 117

ఉ. బాలరొ పుష్పమంజరులపై భ్రమరంబులు వ్రాలె నధ్వగా
వాలినచో నుపద్రవకరంబులు గావవి వాని మాన్పఁగా
నేలని నేర్పుమీఱ వచియింతురు పల్కులఁ దేనె లొల్కఁగా
హాలికబాలికామణు లుదంచితశాలివనాంతరంబులన్. 118

శా. శ్రీమత్తాదృశదేశవల్లభుఁడు లక్ష్మీనాథపాదాబ్జసే
వామాద్యద్భ్రమరంబ రాతినృపదివ్యద్భర్మకోటీరకో
టీముక్తాయిత వామపాదనఖకోటిజ్యోతి సత్యవ్రత
క్ష్మామానిన్యధినాథుఁ డొప్పు క్షితిరక్షాదక్షకౌక్షేయుఁడై. 119

సీ. తనప్రతాపము సముద్దండశాత్రవకోటి గడిసీమఁ దోరణకట్టికొనఁగఁ
దనకీర్తి బహుసముద్రద్వీపములు దాఁటి చక్రవాళాద్రిపైఁ జౌకళింపఁ

దనకటాక్షము దిగంతరయాచకశ్రేణి రూఢికెక్కంగఁ గుబేరులను జేయఁ
దనచేతి యష్టదిక్తటులేలు వేల్పు [1]రాజులపాగలం దురాచెల్వుఁ జూప
తే. నతఁడు చెలువొందుఁ బరకిరీటాగ్రఖచిత, పాకభిన్నీలమౌక్తికపద్మరాగ
షట్చరణచక్రచక్రాంగచక్రవాక, యుగపదాశ్రితపాదాబ్జయుగళుఁ డగుచు.

క. ఆసత్యవ్రతభూవర, శాసనుఁ డొకనాఁడు వేఁగుజామున ఘనగ
ర్జాసమసమధికవంది, శ్రీసూక్తుల మేలుకాంచి చిత్త మెలర్పన్. 121

క. హరి మదిఁ దలఁచుచుఁ బ్రాతః, కరణీయ చికీర్ష విబుధగణసంయుతుఁ డై
స్వరధిపనిభ వైభవభా, స్వరత న్ఘనవాహ మెక్కి చనఁ జన నెదుటన్. 122

క. హేళికులాగ్రణి యగునృప, మౌళి గనుంగొనియె ధరణిమహిళాసుమనో
మాలిక పోలికఁ దగుకృత, మాలిక యనునదిని మదిఁ బ్రమద ముదయింపన్.

క. కనుఁగొని హరి దిగి విబుధుల, రని కొనియాడుచును వింటిరా యీతటినిం
గనుఁగొను పుణ్యుఁడు మిక్కిలి, కనుఁగొను నెన్నుదుట నెన్నఁగాఁ దరమగునే.

క. కృతమాచరించు భూరిసు, కృతమానిన భాగ్యశాలికిం గలుగుం దు
ష్కృతమాలిక నడంపంగల, కృతమాలిక మునుఁగ దొరకునే యన్యులకున్.

తే. అనుచు ననుచు ముదంబున నంబుజాప్త, నిభవిభుఁడు మేదినీవిభుఁ డభిమతార్థ
దాయి తటినికిడిగ్గి హృత్తటిని భక్తి, పూర్ణతరముగ సంకల్పపూర్వకముగ. 126

క. మజ్జన మొనరించెను ధీ, మజ్జనుతు లెసఁగ నృపతిమహి మహితముగా
మజ్జననము గావింపు న, మజ్జననీ తటిని యని సమంజసభక్తిన్. 127

తే. మజ్జన మొనర్చి యిటులన మ్మనుజవిభుఁడు, కాల్యకరణీయములు దీర్చి గంధసింధు
రజవసైంధవపృథుహేమరథసుయోధు, లెలమి నెలవంక వలవంక బలసి కొలువ.

తే. నగరి కేతెంచె నిట్టు లన్వాహము తటినిఁ
గాల్యకరణీయములు దీర్పుకతన నతని
మదిని వైరాగ్య మొదవ సామ్రాజ్యతంత్ర
ములకుఁ దనమంత్రులనె స్వతంత్రులను జేసి. 129

క. కృతమాలికాతటంబున, క్షితిపతి సలిలాశియగుచుఁ జేసె న్దపమా
శతమఖముఖబర్హిర్ముఖు, లతివిస్మయమంద మాధవార్పితబుద్ధిన్. 130

క. ఒకనాఁ డుదయత్క్ష్మాభృ, న్మకుటస్ఫుటపద్మరాగమణినా దిననా
యకుఁ డలరనృపతి మురభం, జకునకు నర్ఘ్యంబొసంగు సమయమునందున్.

క. నునుగరులు దళుకుమీసలు, మినుమినుకను కన్నుదోయి మిహికంపనపుం
దనువుంగల యొకమీనము, దనయంజలిఁ దవుల నృపుఁ డుదకము న్విడిచెన్.

క. తనునటుల నీటఁ ద్రోచినఁ, గని మీనం బనియె రాజ కారుణికుఁడ వం
చును నిన్ను నమ్మిచేరితిఁ, జనునే నట్టేటఁ ద్రోయ శరణాగతులన్. 133

---

1 వేల్పుశ్రీలపాగలఁ దురాచెల్వు.

సీ. శ్రీరామచంద్రుఁడు చేపట్టఁడాయెనా శరణుఁజొచ్చిన విభీషణునిఁదొల్లి
శిబిచక్రవర్తి రక్షింపఁడే మునుదన్నుఁ జేరినపక్షి దాక్షిణ్యగరిమ
నచ్ఛభల్లముఁ బ్రోవఁడా తొల్లి బెబ్బులిపాలుగాకుండ నృపాలసుతుఁడుఁ
దనశరీర మొసంగి వనచరునొక్కని వయగావదే కపోతంబు దొల్లఁ

తే. గాన శరణాగతులఁ బ్రోచుకంటెఁ బుణ్య, మేదిమేదినిలోన నన్నేది యింక
నాదిరాజన్యకీర్తులఁ బ్రోది సేయు, ధర్మగుణసాంద్ర సత్యవ్రతక్షితీంద్ర. 134

క. సకలం బెఱిఁగినయాదిమ, శకులం బటులనిన రాజచంద్రునిచిత్తం
బకలంకమయ్యు నించుక, వికలముగా నిట్టులను సవిస్మయుఁ డగుచున్. 135

మ. శరణన్న న్విడ నిన్ను నేను శఫరీ సామాన్యబుద్ధిన్నిరా
దరతం దోఁచితి వేళగాము నిదియే తప్పంచు నీవెంచి ని
ష్ఠురతం బల్కితి పాడియే దెలుపుమిచ్చో నేభయంబయ్యె న
న్నరణొందం బనియేమి నావలన రక్షాసిద్ధి నీకెట్లగున్. 136

తే. అనుచుఁ బలికిన జనపతి ఘనుచు వేడ్కఁ
బెనుచువాలుగ మేలుగాఁగనుచు ననియు
నుదకమునఁ దత్తరింపుచు నున్న నన్నుఁ
జూచి భయమేమి యనుటగా చోద్యమయ్యె. 137

సీ. కూర్మికిఁ గూర్మి చేకులునె నోరికిఁజిక్క నెగడుమున్నెగడుపై నెగడుచుండ
మొసలికి మొసలియే దెసలఁ జేరఁగరాదు పాములబాములఁ బడుట కడిఁది
కర్కటిమర్కటిగాదె పట్టినచోటు గప్పలుగొప్పలుగలవు మ్రింగ
బకము లంబకము లెప్పటికి మాపైసిల్పు మీలముచ్చులు ముచ్చులేల విడుచుఁ

ఆ. గన్నతల్లి కన్నఁ గరుణలే దొకవేళఁ, బట్టిపట్టెఁ దివియుఁ బార్థివేంద్ర
గండకముల కిట్టిగండము ల్గలవిఁకే, మనఁగవచ్చు నెట్లు మనఁగవచ్చు. 138

తే. అటులుగాన నిరంతర ప్రాప్తశైత్య, తరళతరవారిధార సాదనలు సేయు
మీనుపిల్లలజన్మంబు మేలనంగఁ, బడునె పరికింప విషములో బ్రతుకు గాదె.

క. కాన నిరుపద్రవంబగు, చోననువిడిపించి తేని సులభముగాఁ జే
కొనగు నాచంద్రార్కం, బై నసుకృత మసిఁఫ నృపతి యతివత్సలుఁ డై. 140

తే. అధికనైష్ఠికవృత్తి మన్మథునిఁ గెలిచి, డాలుగైకొన్న జోళమండలవిభుండు
డాసి యన్నది యుదకమండలములోనఁ, బలుకు మీనంబుఁ దనకమండలము సేర్చి.

సీ. తనయాశ్రమమున కల్లనఁ దెచ్చి రాజర్షి వల్లభుఁ డాశ్రమ మెల్లఁదిఱి
సతతపయోధారసమకూర్చి భూమిలో నేటఁ బెంచినవారిఁ బూటబెంచె
తనుమాట నిజముగా నెనరుతోఁ బోషింప శిశుకమారాత్రిలోఁ జిత్రముగను
పెండుగా బలిసిభూమండలాఖండల కొండిక కుండికనుండఁగూడ

తే. చింతనిర్బంధమైనచో నెటులనోర్తు, నింక నొండొకవిరివియౌ నెడవసింపఁ
జేయు మెందైన నందైన చింతదీఱ, విశ్రమించెద నన్నుఁ బృథ్వీవరుండు. 142
ఆ. గండకంబు వేఱుకడ వసింపఁగఁజేయు, మన్నమాట గడవ కాక్షణంబ
కడువశంవదుండు గావున నొకగొప్ప, కడవలో వసింపఁగా నొనర్చె. 143
క. ఘటిఘటియించిన రెండవ, ఘటినే యండజము ఘటినిఁ గలయ బలిసియా
ఘటమున నుండుటకుందు, ర్ఘటమై యున్నది యటంచుఁ గడుదీనంబై. 144
ఆ. మీన మడుగుటయును మేదినీంద్రవతంస, మడుగులకును బ్రేమ మడుఁగుటీడుచు
నఖిలధీవరజన మడుగు గానఁగలేని, మడుగులోన నించి మహిమమించ. 145
మ. మడుగు న్నిండఁగనిండి గండకమనుజ్ఞ క్ష్మామండలాధీశ యి
క్కడ నుండం దరమే జడాశయము యోగ్యంబౌనె నావంటి యె
క్కుడురూపంబున మించువాని కిటఁ గైకోవయ్య విస్తారమౌ
కడ నిల్పం గదవయ్య యార్తజనరక్షాదక్షదీక్షానిధీ. 146
క. నావుడుఁ గడువిస్మయమున, భూవరుఁ డొండొకప్రదేశము మదిఁదలఁచుచు
న్నేవిధముల నిది యేతగు, నీవేళకటంచు నిశ్చయించి రయమునన్. 147
మ. అలరించె న్లవణాంబుధి న్మొదట నే యాకారశుద్ధోదకం
బులవార్ధి న్గడవైచె ధాత జడజోద్భూతుండురా యంచులో
కులు నిందింపఁ గలంగి యన్నలువదిక్కూలంకషోర్మిచ్ఛటల్
గలయం దజ్జలరాశిముందిడియెనాఁగా నొప్పు గాసారమున్. 148
తే. చేర్చి సుఖముండు మనిన రాజీవమనియె, సదయు రాజవతంసునిఁ సన్నుతింప
నల్ల రాజీవగర్భునకైనఁ దరమె, శ్రితనరాజీవ ద్రవిడధాత్రీకళత్ర. 149
క. అని పొగడుచు నొకదినమున, ననిమిషకులచక్రవర్తి యాకాసారం
బును నాక్రమించి వేఱొ, క్కనివాసముఁ జేర్చు స్వైరగతివిహారింపన్. 150
మ. అనిన న్నాఖవిభుఁ డొండుచో టగునె మీనావాస మింకం దగు
న్ఘనఘుంఘూనిలసంఘసంఘటితసంఘర్షాఖిలాశావిలం
ఘనజంఘాలతరంగరంగతలరంగత్పాండుడిండీరచం
దనసందీప్తవిలాసముద్రము సముద్రంబే యటంచు న్మదిన్. 151
క. జడరాశిం బడవైచిన, మిడుకుచు నప్పుడమితేని మీనంబనియె
న్గడనేఁటికి నేటికి దిగ, విడిచెదు నమ్మితిని గావవే దయమీఱన్. 152
ఆ. బాళిఁ జిలుకఁ బెంచి బాపురుగాసికి, నొప్పగించురీతి నుచిత మగునె
యిన్నినాళ్లుఁ బ్రోచి యిప్పుడు జలరాశి, మొసలివాతఁ ద్రోయ వసుమతీశ. 153
క. జలరాశిఁ దిమితిమింగిల, ములు నాఁదగుమీనసత్త్వములు వినలేదే
కులశైలసుతుఁడు జలచర, ములతో రావెడల నుమియుఁ బునుకలతోడన్.
క. తాదృశమీనంబులు న, న్నే దెసవసియింపనిచ్చు నిటుదిగవిడువం

గా దెసఁగినకారుణ్యము, నా దెసనుంపంగదయ్యనరనాథమణీ. 155

మ. అనిన న్నివ్వెఱఁగంది భూమిభుఁడు నాహా యిట్టిమీనంబులం
గనినామో వినినామొ యెందయిన లోకత్రాణపారీణుఁ డ
వ్వనజాతుం డిటువంటిరూపమున నేవల్దాఁ బ్రసాదింపఁగాఁ
జనుదేఁ బోలు నటంచు నించుక మది న్సందేహముం జెందుచున్. 156

మ. పలరా పెక్కెవుమీనవో సురలఁ బోషించు మీనంబవో
తెలియ న్వానికి నైన నీబలిమి సందేహంబు నేఁగొల్చు న
జ్జలజాతుండవొ ఫాలచక్షుఁడవొ సాక్షాద్బ్రహ్మవో తెల్పు మీ
వలవంత ల్వచరింప నేల కుహనావైసారిణగ్రామణీ.

క. అన నేనేమీనముగా, ననఘాత్మ స్వభావమీన మని యెన్నుము నీ
వనుమానము మానుము నను, జనుమానముతోడఁ బ్రోవు జాగేమిటికిన్.

తే. విపధిలోపలఁ జాలరి వేటకాండ్ర, వలకుఁ జిక్కిన గాలంబు వంచికొనిన
గారవెట్టిన నేరీతిఁ గడవనేర్తు, నాకు గతియెందుగలదె నా నరవరుండు. 159

తే. అనియె నీవు స్వభావమత్స్యంబ వైన, జాలరులు నిన్నుఁ బట్టంగఁజాల రెందు
నీయధీనంబు గాలంబు నీకు భయము, సేయనోపునె పరులకుఁ జేయునట్లు. 160

క. నీవలకుఁ జిక్కె లోకము, లీవల నీవలకుఁజిక్కు దేజలరాశి
న్నీవలకుం జిక్కుదుగా, కేవలనం గేవలంబె యీనీమహిమల్. 161

తే. పృథివి సంసారమన గారఁబెట్టఁజాలు, నీదుమాయావిలాసంబు నిఖిలజనుల
నందఱకు నీవగతిగాక యన్యుఁడొకఁడు, నీకుగతియానె సకలలోకైకనాథ.

క. యోజనలేటికి నీవ వ, యోజనయనమూర్తివే ప్రయోజనమున కీ
యోజ నటించెదు దినకొత, యోజనమాత్రంబు వెఱుఁగ నోపుదు చెపుమా.

శా. శ్రీనారీకుచకుంభికుంభయుగళాశ్లేషంబొ బ్రహ్మాదినా
నానాకేశనమస్క్రియాదరమొ వీణామౌనిలోకాగ్రణీ
గానాకర్ణనమో వధూనటనశృంగారావలోకంబొ యీ
మీనాకారము దాల్పనేమిపని స్వామీ నా కెఱింగింపవే. 164

సీ. కలిమిగుబ్బెతమిన్న గబ్బినిబ్బరపుబ్బుగుబ్బలో జక్కవగిబ్బజోడు
తెలిదమ్మివిరియింటి తెలిగంటికెంపువాతెఱసొంపొ పవడంపుతీవగుంపు
లెడఁదకాఁపురపు పుత్తడిబొమ్మనిడువాలు గన్నులో యీవాలుఁ గన్నులరయ
ననవింటిదంటఁగన్న మిటారినూగారు తీరులో యీనాచుతీవగుమురు

తే. ఏల భ్రమసితి వీవార్థి నేమిగంటి, తేలియాడెడు మీనంబు తెఱఁగుపూని
యూర తెలియకయంటిగా కయ్య నీమహత్త్వమెఱుఁగంగ శక్యమేయజునకైన.

క. నే నొక నెపమున నైనను, మానక సినుఁగొల్చినాఁడ మక్కువ నాపై
నూనుము "సఖ్యం సాప్తపదీనం" బని మున్ను విందు దీనశరణ్యా. 166

క. మునుపటిభవమున నేఁజే, సినపుణ్యమువలన మిమ్ము సేవింపఁగఁ గం
టిని మాయలేటి కింకిట, వినిపింపఁ గదయ్య నీదువృత్తాంతంబున్. 167

మ. అనినం గైతవమత్స్యమూర్తి [1]కరుణాయత్తైకచిత్తంబుమీ
ఱ ననున్మాధవర యాత్మతత్త్వము పరబ్రహ్మంబుగా నెమ్మనం
బునఁ జింతింపుము సంశయింప కిఁక నేమో యంచు నీచర్యకే
నను మోదించి యనుగ్రహించితి నభీష్టార్థంబు నీకయ్యెడున్. 168

సీ. వినుము సత్యవ్రత వినయగుణాన్విత భావికార్యము తేఁటపఱుతు నీవు
కనుఁగొనుచుండు మింకను నేఁడుమొదలుగా నేడుదినంబుల కిప్పయోధి
భువనముల్ త్రిభువనంబులను లోఁగొను నేలనన్న నానాఁటికి నబ్జభవుని
రేయైన నతఁడు నిద్రించుఁ గావున దాని కెడఁద భయంపడ కెనయ నప్పు
తే. డోషధీబీజరాసుల యోడనీకు, నంపుచున్నాఁడ నోడక యందుసప్త
ఋషులతోఁగూడి వసియింపు మెపుడునాదు, భక్తజనమున కెందునాపదలు లేవు.

తే. అనుచు నానతియిచ్చి మాయావిసార
మూర్తి యంతర్హితుండైన మ్రొక్కి నృపతి
యెంత దయగలవాఁడు సర్వేశ్వరుండొ
హో యటంచును నిష్ఠతో నుండు నంత. 170

సీ. ప్రథితసుమేధుఁడై పరగుసుమేధుండు విరజుఁడై శాంతిచే వెలయు విరజుఁ
డాభాహవిష్మంతుఁ డగుహవిష్మంతుండు నుత్తము డైనట్టి యుత్తముండు
వనజాక్షపదభక్తవనమధుండగు మధుం డఘపారదమహాగ్ని యైనయగ్ని
ద్వంద్వసహిష్ణుఁడై తగిన సహిష్ణుండు నన(దగు సప్తర్షు లమితహర్షు
తే. లగుచు వచ్చిరి లవణమహాంబురాశి, వేల దర్భశయానుఁడై విభుఖగేశ
యాను నతివేలభక్తిభాగనఘుజనస్ఫు, పాలు హరిఁగొల్చు ద్రవిడనృపాలుకడకు.

ఆ. అట్టు లరుగుదెంచి నట్టియయ్యతులకు, నతులగతుఁ మతులునతులు చేసి
యతివినీతి నున్న క్షితితలపతిధృతి, మతిని మెచ్చికొనుచు మౌను లనిరి. 172

క. శతవర్షంబుల నుండియు, క్షితి వర్షము లేని కతన శిథిలంబగు చో
నతివృష్టిమించె జలనిధి, గతి దృష్టించితివె ముజ్జగంబులు ముంచున్. 173

తే. ఇందు నెవ్వరిఁ గనుఁగొన మిజ్జగంబు, నందు నాశ్చర్యమయ్యెనో యవనినాథ
యేకతంబున వారాశి సైకతమున, నేకతంబున నున్నాఁడ వెఱుఁగఁ జెపుమ.

ఉ. నావిని తావినీతి జననాయకుఁ డిట్లను మౌనులార రా
జీవముకుందు మొన్న ననుఁ జిత్రముగా భ్రమియించి యంతటన్
భావికథ ల్వివిస్తరతఁ బల్కి పయోధి మునుంగకుండ నే
నావఘటింతు నీకు మునినాథులతో వసియింపు మత్తరిన్. 175

1 కరుణైకాయత్తచిత్తంబు.

తే. అంచు ననునించు వేడుక నానతిచ్చి, గోచర మగోచరంబైనఁ గొంతధైర్య
శాలివై యుంటిఁ దన్ని దర్శనముఁ గోరి, నేఁడు మీదర్శనమున నందియమునీతె.

మ. అనిన న్నంతనమూని మౌనిజను లాహా యింక నెట్లో కదా
వనధు ల్లుంపఁగఁ జాగె ముజ్జగము లేవంక న్వసింపంగవ
చ్చునటంచుం గడుఁద త్తఱించినతఱిం జోద్యంబుగా నీడకుం
జనుదెంచుం బరియించుఁ బల్కుటిఁ బరింపన్వచ్చు నిచ్చోన్నృపా. 177

క. అనిపలుకుచు నుండఁగ న, వ్వననిధిఘనఘోషమడర వలమానతరం
గనికాయంబులఁ బొదువఁగఁ, గనికాయంబదర లేచి గ్రక్కునవారల్. 178

సీ. పటుకీర్ణతరజటాపటలంబు ముడివీడి కన్నులకడ్డమై గప్పికొనఁగ
భయవేగసంచలత్పాణిపరిస్ఫుటస్ఫటికాక్షమాలిక ల్జాతిపడఁగఁ
గాషాయపటములు గటితటంబుల నూడి త్రొక్కుడుపాటుచేఁ దునియుచుండఁ
జాలినొందుచు నెత్తఁజాలక వచ్చుచో ఘనకమండలువు లక్కడనె చిక్క

తే. జడిమ నడుగులు దడఁబడ నుడుగ కూర్పు
లడర బడిబడి బడలిక లొడలఁ బొడమఁ
గడలికడనుండి మగిడి క్రేఁగంటి దృష్టి
యిడుచుఁ బొలుచు జడదారి యొడయ లపుడు. 179

శా. "అస్మాన్ పాహి భయాతురాం స్త్రి జగతీమాప్లావయద్వారిధి
ర్విస్తార్యా నఖలు త్వయాపయ మితో విష్ణో భవాన్ రక్షకః
తస్మాత్త్వాం శరణంగతా అగతికా ధావంత ఏతేభృశం
కస్మాదేవ ముపేక్షసే" యని మును ల్గార్పణ్య మేపారఁగన్. 180

తే. మొఱలు పెట్టుచు శరనిధి మఱలిమఱలి
కాంచుచో నిదె యోడవి కదియఁ జనుచుఁ
దెలియ వీక్షించి యదిగాదు జలముగ్రోలు
జలద మిది యని మదిలోన జలదరింప. 181

మహాస్రగ్ధర. కనిరా న్నృపాలుఁ డంత న్ఘనతరసముదగ్రస్వకీయాగ్రభిద్య
ద్వరుద్ధబ్రహ్మాండభాండావరణపరిపతద్వారిధారాళి శంకా
జనకాసంఖ్యాతసూత్రోజ్జ్వలదృఢగుణవృక్షచ్ఛటాకించిదాకం
పదోలాకృష్ణ భస్వత్పటకటపటలప్రస్యదం బైన నావన్. 182

క. కని యిట్లను మునులారా, కనుఁగొంటిరె దివ్యరత్నకమనీయంబై
కనకన వెలుఁగుచు నిదిగోఁ, గననయ్యెంగనకతరణి గరుడధ్వజమున్. 183

క. అనుచుంతలోన దరికిం, జనుదెంచిన యత్తఱిన్ ససంభ్రమముగ న
న్మనుజాథుఁ డెక్కి రొండొరు, లనువడిఁ జేయూఁతగా హళాహళిమీఱన్. 184

తే. ఎక్కి మనలనుఁ బరిసేర్ప నీశ్వరునికె, భారమప్పుడుగాన దరిసేర్చె నావ యనుచు
విడిచి కాషాయవస్త్రము బ్బెట్టువిసరు,గాలినెండించుకొనుచు నాకలమునందు.

సీ. కలధౌతసర్మితోజ్జ్వలశిరోగృహములు దీపితమాణిక్యదీపతతులు
రమణీయవైడూర్యరచితపర్యంకముల్ సౌవర్ణమణిమయజాలకములు
పృథులగోమేధికపీఠికాపేటిక లకలంకనవవజ్రముకురసమితి
మానితముక్తావితానవితాన మాయఃపుష్పరాగభద్రాసనములు
తే. విద్రుమస్తంభములు నీలవేదు లమర
గాంగజలపూర్ణ ఘనకాచఘటచయంబు
విత్తనము లోషధులుఁ బక్కువివిధవస్తు
జాలములు సూచిసూచి యాశ్చర్యమునను. 186

శా. ఓహో కంటిరె వారిరాశిసలిలం బుద్వేలమై శైలసం
దోహాగ్రంబులు దక్కఁ దక్కిన పురాదుల్ముంచె నందున్నృప
ర్వాహార్యాగ్రమె కాని కాన మితరం బాహా విమానస్వయం
గ్రాహగ్రాహము లెచ్చరించెనుభువఃక్రాంతిక్షి విజృంభించుచున్. 187

తే. తరణి మెఱుఁగారు గారుడధ్వజము గాంచి
కలఁగి పరువిడు చిలువపగ్గములు సడలి
పఱచుహయములసారథి పట్టలేమిఁ
దత్తరించుచునున్నది తరణిరథము. 188

తే. ఔర సకలంకమైనట్టి యబ్జమండ, లముసభృంగాబ్జమండలభ్రమ గడంగి
జలధిజలకరితుండంబు సాచి తివియు, నేమనఁగవచ్చు మత్తుల కెఱుక గలదె.

క. మహిజనులఁ బీడఁ బెట్టెడు, గ్రహములఁ బీడింపఁదొడఁగె గ్రాహము లివిగో
సహజ మగుసత్త్వసంపద, నహహా యాకారవృద్ధి నధికము లగుటన్. 190

తే. మాయురే తోయనిధిలోన మకరమీన, కర్కటకరాసులొండొండగగనమకర
మీనకర్కటరాసుల మించువేడ్కఁ, గౌఁగిలించె సజాతీయగౌరవమున. 191

తే. అదరిపాటున వారాశియుదుటు సూచి
మిగులభయమునఁ దమతమ మెఱుఁగుబోండ్లు
చేరి తముఁదామె కౌఁగిటఁ జేర్ప సౌఖ్య
వార్ధిఁదేలె మహర్లోకవాసి జనము. 192

తే. ఇదియుఁ గనుఁగొంటిరే చిత్ర మిట్టివేళ, భైరవభుజాగ్రశూలాగ్రభాసికాశి
కానఁగానయ్యె మోక్షలక్ష్మీనివాస, నాళసమ్మోహితారవిందమ్మురీతి. 193

శా. ఆశాలంఘనజాంఘికోజ్జ్వలతరంగాభంగనానాపయో
రాశివ్యాపృతవిష్టపత్రయచతుర్వక్త్రీయనక్తంబున

న్నాశంబొంచక తేజరిల్లె సకలౌన్నత్యంబు సూచించుచున్
గాశీపట్టణవైభవంబుఁ బొగడంగా శక్యమే యేరికిన్. 194

క. అని యొండొరులువచించుచుఁ, గనఁగ మహర్లోకమవధిగా నీచందం
బున ముజ్జగములు దనలోఁ, గొనుచు న్వారిఁ బోలు నయ్యకూపారమునన్.

సీ. వడి నీరువడిఁజిక్కువడి చక్రవాళాద్రి క్షణమాత్రమునఁ బ్రదక్షిణము సేయు
నతిరయస్ఫూర్తిచే నరుగుచో నాడాడ నగశృంగములు ఘణిల్లనఁగఁ దాఁకు
ఘనవర్తులావర్తగర్తభాగముల దిర్దిరను గుమ్మరసారెరీతిఁ దిరుగు
శతయోజనాయతోన్నతమహాపాఠీనసంఘసంఘటితఘర్షమున నదరు

తే. జలధి యుల్లోలకల్లోలములను దగిలి, యట్టె యెగయుచు డిగుచును బొట్టిపిట్ట
పగిది మెలఁగెడునావలోపల వసింప, భయపడుచునుండునంతలోపలనె యెదుట.

సీ. తనభయంకరవాల వినిపాత మమరేంద్రకరవాలహతి యంచుగిరులు వడఁకఁ
దనమస్తకోర్ధ్వరంధ్రవినిస్రుతాంబువు ల్పునరుత్పతద్గంగపోలుపు దెలుపఁ
దనవక్త్రబిలము సొచ్చినమహాతిమితిమింగిలతద్గిలంబు లంగిటను వెడలఁ
దనపార్శ్వభాగసంఘర్షణంబున ద్వీపకోటులు నుగ్గులై నీటఁ గలయఁ

తే. దనమహోద్దండనాసికాదండమునను, ఖండఖండంబులై యహిగ్రాహకమఠ
కర్కటీ నక్రముఖజంతు కాండ మగల,జలధివిహరించునొక్కమత్స్యంబుఁగనిరి.

చ. కని యిదియేమి యద్భుత మొకానొకనాఁడును జూడ మిట్టిజీ
వనచర మింక దీనిఘనవాలము సోఁకినయంతఁ దున్కలై
చను గిరులైన నీతరణిచందము సెన్నఁగనేల యంచు నె
మ్మనము గలంగి చూచుతఱి మానవనాథుఁడు వారి కిట్లనున్. 198

క. ఓహో భయపడ నేటికి, నూహించితి నాఁటియండజోత్తమ మిది సం
దేహింపకుండి మనకున్, సాహాయ్య మొనర్ప వచ్చె జలనిధి ననినన్. 199

తే. మౌనివరు లిట్టులనిరి యోమానవేంద్ర, నీవు సేసినభక్తి కెంతేని మెచ్చి
సకలవేదాంతములకుఁ గోచరముగాని,యాదితత్త్వంబుగోచరమయ్యెనిపుడు.

క. ననఁగూడి తుంగ దలకెై, క్కనవిధమున నిన్నుఁగూడి కేశవమూర్తి
న్గనుఁగొంటి మింక నీహరి, వినుతింపుమటన్న ధరణివిభుఁ డుత్సుకుఁడై. 201

క. చూచితిరే శ్రీహరిమా, యాచాతురి హేమమీనమై జలధిచల
ద్వీచీడోలాకేళీ, వైచిత్రిం జెలఁగుప్రాభవము మునులారా. 202

సీ. అంభోధివరుఁడు వియన్నదీకన్యక పైనించుముత్తెలప్రా లనంగ
వైమానికాంగనాసీమంతములఁబొల్చు సొగసవ్రంపుఁ జేరుచుక్క లనఁగ
గగనలక్ష్మీవేణికాభారమును మించునిగ్గు క్రొవ్విరిజాజిమొగ్గ లనఁగ
నభిమతవిజయయాత్రారంభమున దిశాలలనామణులు జల్లులాజ లనఁగఁ

తే. గంధిమధ్యాంబుచక్రచంక్రమణనిపుణ, కపటపాఠీనరాజజాగ్రన్మహోగ్ర
దీర్ఘవాలాగ్రవినిహతోత్క్షిప్యమాణ, లోలకల్లోలజలబిందుజాల మమరె. 203

సీ. అనిమిషేంద్రం బౌటన సురరోషరసార్తరక్తసహస్రనేత్రము లనంగఁ
దనగృహంబునకు వచ్చెనటంచు వరుణుండు పూజసేసిన పైఁడిపువ్వు లనఁగ
రత్నాకరాంతరభ్రమణవిస్ఫురణచే మైనంటి కనుపట్టు మణులనంగ
రాజీవనామవిభ్రాంతితో మైవ్రాలి కదలనిచక్రవాకము లనంగఁ
తే. బృథులశతకోటిశితకోటిశృంగసహితి, నెనయు జగడంబుపగడంపుతునుకలనఁగ
శాంబరీమత్స్యమూర్తిదేహంబునందుఁ, బొలుచురంగారుబంగారుపొడల బెడఁగు.

క. అని యనితరమతిఁ బొగడుచు, జనపతి వందన మొనర్ప జలజాక్షుఁడు మె
ల్లనఁ గ్రిందికిఁ జని నావం, దనమై ధరియించె భక్తతత్పరుఁ డగుచున్. 205

సీ. తనక్రేవఁ గనుపట్టు ధరణీధ్రములఁ గిట్టు సెలసి కొమ్మునఁ గొట్టుఁ దలఁగఁ బెట్టుఁ
బొడువఁగా నడలెంచు జడచరంబులఁ గాంచు నిడుదకోఱలఁ జించుఁ గడుపు వెంచు
వెనకబారులు దీర్చుఁ బెనుగ్రాహములనోర్చు ఘనవాలమల్లార్చుఁ గడఁకఁ జేర్చుఁ
బ్రక్కలయం దబ్బురంబుగాఁ బెల్లుబ్బుఁ దరగలఁ బడ గెబ్బు గరులఁ ద్రొబ్బుఁ
తే. గాయకాంతులఁ దిమిరనికాయములకుఁ, బగలు గావించుచును బట్టపగలు సేయు
సారమున మించు మాయావిసారమూర్తి, యించు వేడుక దరి ధరియించునపుడు.

సీ. భోగభాగాభోగభాగనర్ఘ్యచిరత్నరత్నదీప్తులు తమిస్రంబునోడియఁ
దారతారస్ఫారదారుణాపారభూత్కారము లేపములు గ్రక్కుచుండ
నీలజాలవిశాలనీలశోభావాల మృదునేత్రములు మిఱుమిట్లు గొల్ప
దండభృద్దోర్దండమండనాయితగదాదండచండోద్దండదంష్ట్ర లమర
తే. జగతిభారంబు సైరింపఁ జాలు టుడిగి, యంబుధిఁ దేలియాడు శేషాహి యనఁగ
ధవళతరదేహధగధగద్ధగలు మెఱయఁ, గదియ నేతెంచు నొకభుజంగంబుఁ గనిరి.

తే. కాంచి యిఁక నేమి సేయుద మంచు గరుడ
మంత్రము జపించుచుఁ జలించు మౌనివరుల
వెఱవ నేటికి నిదియును విష్ణుదేవు
ననుమతంబునఁ జనుదెంచె ననుచు లేచి. 208

తే. అనరేంద్రుఁడు భీషణాత్యంతదీర్ఘ, కాలసర్పంబు రజ్జువు గా ఘటించి
మీనశృంగంబునను నావ మెదలకుండ, గట్టిగాఁ గట్టివైచి యుత్కంఠ మెఱయ.

చ. కరములు మోడ్చి ఫాలఫలకంబునఁ జేర్చి విశాలలోచనాం
బురుహముల న్మరందములఁ బోలి ముదశ్రులు జాలువార సు
స్థిరతరభక్తి భూపతి నుతించె దినాంతనటన్మృగాంకశే
ఖరమకుటీతటీరటితగాంగ *కృపీటఘుమంఘుమార్భటిన్. 210

---

* ఝరారవగౌరవోక్షులన్.

సీ. జయవియన్మణిఘృణిస్థగితగాఢతమిస్ర జయచంద్రకిరణదంష్ట్రాసహస్ర
జయచంచలాతిచంచలదీర్ఘలాంగూల జయభయంకరముఖశ్మశ్రుజాల
జయమస్తకోత్పతత్సలిలసిక్తవిమాన జయసృష్టితృప్తప్రజావితాన
జయనిర్జరేంద్రవజ్రకఠోరతరశృంగ జయలక్షయోజనోచ్ఛ్రయశుభాంగ
తే. జయమహాచక్రచంక్రమాచరణదక్ష, జయతరంగవిలంఘనచటులపక్ష
జయవిగాహప్లవోద్దామసత్త్వధామ, జయహిరణ్మయపృథురోమసార్వభౌమ.
మ. తళుకుంజాయకడానిమైపొడలు నిద్దామీసలు న్వేయికో
ఱలుగాటంపుగరు ల్దగద్ధగితనేత్రంబు ల్మహేంద్రాయుధో
జ్జ్వలశృంగంబును దీర్ఘపుచ్ఛము మహాసత్త్వంబు హేమాద్రికిం
దులయౌ దేహము గల్గునిన్ను భజియింతు న్దంభమీనాధిపా. 212
తే. చంద్రుసైఁదోఁడు పూఁబోఁడి జళుకుఁదళుకు
వాలుగన్నుల బెళుకుల వైపు సూపు
వాలుఁగన్నుల వలపింపవలయు ననియొ
దేవమాయపుమీనవైతివి పయోధి. 213

నాగబంధము.

మ. సమధిక స్థైనప్రేమఁ దగ సాగరమధ్యములోన నాగబం
ధమున నటించు క్షేమజవనావకనత్కనకాంగధామవి
భ్రమఘనమీనమై మునులపాలన సల్పుచు వీఁకఁబూనవా
యమరఁగ నేము సాధునిగమాగమగమ్య నదీనజాసఖా. 214
మ. స్వవిధం బంతయుఁ గానలేక బహుళాజ్ఞానాంధకారంబు క
న్గవఁ బైకొన్నఁ బదార్థతత్త్వ మెఱుఁగంగాలేని మా కిట్టిచో
రవికోటిప్రతిభావిశేషముల నశ్రాంతంబు విశ్రాంతమౌ
భవదీయాకృతి చూపిప్రోవు కుహనాపాఠీనచూడామణీ. 215
క. మీనావతారమున న్నా, మీ నావఁదరింపఁజేసి తేజలరాశి
న్నే నిన్నుఁ బొగడఁ [1]గలనే, మీనమ ననుఁజేరిప్రోవుమీ నలినాక్షా. 216
మ. జడుఁ డజ్ఞానమున న్సుఖంబనుచు సంసారాంధకారంబునం
బడిదుఃఖంబుల వెంబడింబడి సుఖింపన్లేక వేసారి నీ
యడుగు ల్చిత్తములోఁ దలంచి నుతిసేయ న్నాని కారుణ్యపుం
గడగంటం దిలకించి ప్రోతువు జగత్కల్యాణసంధాయకా. 217
క. నే నెవ్వఁడ నాకీయ, జ్ఞానం బేమిటికి వచ్చెసంసృతిదుఃఖం
బేనాఁడు వాయు మోక్షం, బే నెన్నఁడు గాంతుఁ దెల్పవే కరుణాబ్ధీ. 218
క. నావిని సత్యవ్రతధా, త్రీవిభుఁ గరుణాకటాక్షదృష్టిం గని రా
జీవాయితపాండరరా, జీవాయతలోచనుఁడు వచించె మృదూక్తిన్. 219

---

1 గలనెయ, నేనుని ననుఁజేసి ప్రోవవే నలినాక్షా.

క. నేను న్నీవనుటయె య, జ్ఞానం బందునసె గలిగె సంసృతి యా య
జ్ఞానము దెగ నదియుం దెగు, జ్ఞానము సమకూరు మోక్షసౌఖ్యము దొరకున్.
క. విను మిది రజ్జువు ఫణిగా, వని తెలిసిన భయము నుడుగు నటువలె జీవుం
డనుగాను బ్రహ్మ మని తెలి, సిన నిర్భయుఁ డగుచు ముక్తిఁ జెందు నరేంద్రా.
క. విను బ్రహ్మానందము తెలి, సినవాఁ డెందులను భయముఁ జెందఁ డనంగా
వినవే శ్రుతివాక్యంబుల, ననఘా తత్ప్రీతిఁ జెందనర్హము గాదే. 222
సీ. బహుజన్మముల సాధుపరిచర్య చేసినఁ బుణ్యపురాణార్థముల నెఱుంగుఁ
బుణ్యపురాణార్థముల నెఱింగినయంత సత్కర్మ మెప్పుడు సలుపుచుండు
సత్కర్మ మెప్పుడు సలుపుచునుండిన మత్పాదభక్తి యాత్మను జనించు
మత్పాదభక్తి యాత్మను జనించినమాత్రఁ గొనసాగి జ్ఞానంబు కుదురుపడును
తే. జ్ఞానమునఁ బూర్వకర్మసంచయము లెల్లఁ
దీఱు నప్పటికర్మము ద్వేషహితుల
కగును బ్రారబ్ధ మనుభూతమగుచుఁ దెగిన
జనుఁడు కైవల్యసామ్రాజ్య సౌఖ్య మొందు. 223
తే. అని మఱియు సాంఖ్యయోగక్రియాదిబోధ
సాధకం బైన సపురాణసంహితాక్ర
మము సవిస్తరముగ సంశయములు దీఱ
యముల కెఱిఁగించుచున్న యయ్యవసరమున. 224
శా. అభ్రంబైన భుజాబలద్రఢిమ హాయగ్రీవుఁ డత్యంతసు
ప్తబ్రహ్మాస్య సమీరనిస్సృతములౌ తమ్ముం బ్రమోషించి య
య్యబ్రాశిం జొఱఁబారుచో శ్రుతులు హాహాకారము ల్మీఱఁగా
నబ్రహ్మణ్యము వెట్టినం గపటమత్స్యంబేగెఁ దద్రక్షకున్. 225
సీ. కమలజాతభవాండకర్పరం బొరయంగ మెఱుఁగుబంగరుచాయమేనిఁ బెంచు
బిరుదువజ్రపుగండపెండారమై మీఱుకొమ్మున శేషాహి గ్రుచ్చియెత్తు
దిక్కుంభికుంభము ల్వ్రీక్కలై ముక్తాఫలములు పైకెగయ వాలమునఁ గొట్టు
బడబానలము దపింపఁగఁ జేయు రూక్షవీక్షణముల విస్ఫులింగములు చాల్చు
తే. భావిమంథమహీధరభ్రమణరీతిఁ, దెలుపుపొలుపున గిరగిరఁ దిరుపుగట్టు
నబ్ధి నేకాంతలీలావిహారలోలుఁ, డైనహాటకకపటపాఠీన విభుఁడు. 226
క. అని తెలిపిన వైశంపా, యన శమథనలోక నిర్జరాధిపుతోడన్
జనమేజయవిభుఁ డనియె, న్వినయము రెట్టింప మిగుల విస్మితుఁ డగుచున్. 227
శా. ఓ వాచంయమిచంద్ర సంద్రములు నేఁ డొండైనవేళన్ హాయ
గ్రీవుం డెక్కడనుండె నేకరణిఁ జేరె న్సత్యలోకంబు రా

జీవోత్పన్నుఁ డెఱుంగకుండ నిగమస్తేయంబు గావించి వాఁ
డేవంక న్వసియించెఁ దెల్పఁగదవే యేతత్పురావృత్తమున్. 228
క. అన వైశంపాయనముని, విన విన నిం పొంద నిట్లు వినిపించె ఘనా
ఘనఘన రవగౌరవలం, ఘనజాంఘికనవరసార్థగంభీరోక్తిన్. 229
క. మును చాక్షుషమన్వంతర, మునను హయగ్రీవనామమునఁ దగుదనుజుం
దనుఁ డతిఘోరతపశ్చ, ర్యను హరు సంతుష్టుఁ జేసి యాహరుకరుణన్. 230
క. వనరాశి భువనమోహన, మను నగరం బొకటి దానవాధ్యక్షత్వం
బును నిర్జరవరజిత్వర, ఘనబాహుబలంబుఁ గాంచి కదనోన్ముఖుఁ డై. 231
క. రుషితుఁడుగా గిరి గుహాలం, దుషితత్త్వము గన్నసురల కుచితంబయ్యో
స్థుషితత్త్వము పదు విడు నని, విషపతియు మనోజవాఖ్య మించవహించెన్.
వ. ఇట్లు దురతిక్రమ నిర్వక్రదోర్విక్రమంబున శక్రాది సకలలోకపాలకులంబు
వికలంబుగావించి తదీయపదంబు లాక్రమించి వారలు దనపదంబులాశ్రయింప
భువనత్రయం బేకాతపత్రంబుగాఁ బాలించుచుండి యొక్కనాఁడు. 233
చ. హరిహయవహ్ని శౌరివనుజాప్పతి వాయు కుబేర శంకరుల్
నరసతగొల్వ మ్రొక్కులిడ స్వామి పరాకవధారు దేవ హా
చ్చరిక యటంచుఁ గంచుకులు సారెకు నూరెల నుగ్గడింపఁగా
నురుమణిపీఠి నిండుకొలువుండి నిశాచరనాథుఁ డిట్లనున్. 234
క. ధీరహితులఁ దనమంత్రులఁ, జేరంగాఁ బిలిచి యతివిజృంభితవర్షా
ప్రారంభాంభోధరగం, భీరవచోగుంభనంబు మించ వచించెన్. 235
తే. అఖిలదిక్పాలకాధిపత్యంబు మనకుఁ, జెల్లుచుండఁగ నిదియేమి క్షితిదివిజులు
యాగభాగంబు లర్పింప రంచు నొకని,శాచరునిఁ బంపవాఁడు యాజకులకడకు.
క. చని "యింద్రాయస్వాహా", యనుచుఁ బురోడాశమిచ్చు నవసరమున హా
తను జెయివట్టి యహా నిలు, మని గద్దించుచును బలికె నందఱువినఁగన్.
శా. సౌవర్ణాచలధైర్యకల్పితతపశ్చర్యాసహార్షీభవ
జ్జీవంజీవసువ్రాత్కశాధరవరశ్రీదర్పభీతామనా
క్స్వవాసాంజలితానమద్ధరిహయగ్రీవుం డనాఁగా హయ
గ్రీవుం డేలెడు ముజ్జగంబులు గనత్కీర్తిప్రతాపంబులన్. 238
సీ. జేజే యనుచు మ్రొక్కు జేజేలరాయఁడు వేఁడికోనని చూచు వేఁడివేల్పు
దండంబు ధరియించు దండపాణి తదాజ్ఞ దా నవుదలఁదాల్చు దానవుండు
చేతులు మొగిచి ప్రచేతుండు భజియించు గతి నీవె యని సదాగతి చరించు
ధర్మవంచు మనుష్యధర్ముఁడు ప్రార్థించు శంకచే శరణొందు శంకరుండు
తే. జలధిసార బారు హరియును జడధియగుచు, గట్టు మెట్టును బలితోలు గట్టుదంట
దెనఁ దొరలకెయిటువంటి దెసలు దొరలఁ,గలరె పరులింకనతనితోఁ గలనికెదుర.

క. ఓవిప్రులార వినుఁడీ, నావచనము నేఁటినుండి నన్నేలు హయ
గ్రీవునకు యాగభాగము, లీవలయు న్వహ్నిముఖుల కీవల దనినన్. 240

సీ. ఏమేమి తాఁగాక యింక నెవ్వరున్నారు యాగభాగంబుల కనెడువారుఁ
దన కేలవచ్చె నింతమదాంధకారంబు తనువొల్లఁ డేమొకో యనెడివారు
నలుకక దుర్భాషలాడెడి దూతజిహ్వ యెచ్చిల్లవలయుఁబో యనెడివార
లెంతవింతలు పుట్టె నిదియేమి హేతువో యంచుఁ జిత్తమునఁ జింతించువారు

తే. నొదిగి యేమనకూరక యుండువారు, లేమియుత్తర మంచు నూహించువారు
నగుసదస్యులలోఁ గొంద ఱార్యు లిట్టు, లనిరి సమయోచితంబుగా దనుజుఁజూచి.

తే. నీవు సెప్పినబుద్ధి యెంతేని లెస్స, కాదనఁగ రాదు మాకు లోకముల కెల్ల
నేత గాఁడెహయగ్రీవనిశిచరేంద్రుఁ, డైన నొకమాటగల దెట్టులనిన వినుము.

క. వేదోక్తవిధిని మేమా, యాదివిజుల కొఱకెయిత్తు మధ్వరభాగం
బేదిక్కున స్వాతంత్ర్యం, బేదీ మాకనిన దనుజుఁ డేగి రయమునన్. 243

శా. ఆవార్తల్వినిపింప దైత్యపతి రోషావేశముప్పొంగ నా
హా వేదంబుల యాగభాగము లమర్త్యశ్రేణికేకాని మా
కేవంకం బనిలేక యుండునటుగా నేర్పాటు గావించెఁ గా
నీ వేగంబ హరించి తచ్ఛ్రుతులు భగ్నీభూతము ల్సేసెదన్. 244

తే. అరయఁగాఁ గశ్యపబ్రహ్మ కగ్రమహిషు, లైన దితిపుత్రులము గాన నాదిదేవ
తలము మే మట్టిమాకు నధ్వరములందు, భాగములు లేమి దేమిపాపంబుగాదె.

తే. అహహ సత్రంపుఁగూటికి నమరవరులె, కాని మేమర్హులము గామె కాయటంచుఁ
[1]బరిహాసించుచు నత్యంతపరుషరోష, రసకషాయితనేత్రుఁ డై యసురవిభుఁడు.

ఆ. ఇంక నేఁడుమొదలు నెవ్వరు వేదముల్, [2]దలఁతు రట్టివారు దండ్యు లగుదు
రనుచుఁ జాటఁబంచె నఖిలలోకంబుల, దానవులకుఁ గలదె ధర్మచింత. 247

వ. అంత. 248

క. ఆవార్తలెల్ల నారదు, చే విని వీఁడెంత దుడుకు చేసె నటంచున్
భావంబు గలఁగ శుక్రుఁడు, [3]వేవేగ న్వచ్చె దైత్యవిభుసభఁ జేరన్. 249

క. వచ్చిన మునిపతితోఁ దన, ముచ్చట దనుజుండు దెల్ప మునిపతి దనలో
నచ్చెరువందుచు నిదియే, మిచ్ఛఁదలంచితివి దానవేశ్వర చెపుమా. 250

తే. అక్కటా స్వయంవ్యక్తము లైనశ్రుతుల
నౌనుగాదనఁ దగునె యయ్యజనకైన
సురలయందును ధర్మ మసురులయందుఁ
గలుషమునుగల్గ మీకు భాగములు గలవె 251

1 నపహాసించుచు నత్యంత హర్ష రోష. 2 దగఁ బఠించువారు. 3 వేవేగమకదలి దైత్యవిభు సభఁ జేరన్.

క. కలకాలము పరకాంతలఁ, గలయంబడుటలు హింసగలగుణ మయ్యెం
గలవే ధర్మంబులు మీ, కలకలహములం బెకాక యసురాధీశా. 252

తే. అనిన నాగ్రహమొనవ లోనడఁచి నెలవి, వారఁగానవ్వి దైతేయవీరుఁ డనియె
నెంతమాటానతిచ్చితి రేనెఱుంగ, నేసుధాంధులధర్మంబు లింతయేల. 253

సీ. అమరనాయకుఁ డహల్యాకాముకుఁడు గాఁడె శిఖి ఋషిస్త్రీల కాశింపలేదె
సతతంబుయముఁడు హింసకుఁబాలుపడఁడెరాక్షసులలో పలివాఁడు గాఁడెనిరృతి
మీనఖ్యంబు ఘటములో విడువఁడే వరుణుండు పవనుండు గన్నెలఁ బట్టలేదె
శివ కపరాధంబు సేయఁడే ధనదుండు భర్గుం డొనర్పఁడె బ్రహ్మహత్య
తే. హరియు భృగుపత్నిఁ జంపఁడే యజ్ఞుఁడు కూఁతుఁ
గలయఁడే శశి గురుకాంతఁ గలసికొనఁడె
యింక శుద్ధాత్ము లగువేల్పు లేరి వేలు
మఱచి మెఱుఁగింపుఁ జెఱఁగిన మౌనివర్య. 254

తే. తాము చేసినయవి యెల్ల ధర్మములఁట, మేము చేసిన దఘమఁట మేలుగాదె
యేకరణివచ్చె వారల కింతయగ్ర, గణ్యతయు మాకు నింత లాఘవము జగతి.

ఉ. ఎక్కడిధర్మ మేటిశ్రుతు లింకననేటికి నేను రాజనై
పెక్కువ ముజ్జగంబులు నభేద్యపరాక్రమలీల నేలన
న్నెక్కుడుభక్తితోఁ గొలువ నిచ్చెదఁ గోరినవారికోరిక
లొక్కిన నోర్తుఁగాని పరదైవముల న్భజియింప నోర్తునే. 256

తే. మీరు విచ్చేయుఁ డనుచు సమృద్ధరోష
మెసఁగ డిగ్గనలేచి యయ్యసురవిభుఁడు
నగరిలోనికిఁబోవ దానవగురుండు
నచ్యుతుఁడె దిక్కుఁబెట్టెడు ననుచుఁ జనియె. 257

సీ. మునివృత్తి "నో" మని ముక్కుపట్టి జపంబు చేయఁడొక్కరుఁ డేనిజిత్తశుద్ధి
"నన్న యేస్వాహా"యటంచు వేలిమి యందునొకఁడైన యాహుతి నొసఁగఁబోఁడు
"హరిరోహరి" యటంచు నాయాయిపుణ్యతీర్థంబుల నొకఁడైనఁ దానమాడఁ
డుపదేశమొనరింప రోగిఁ "దత్త్వమసి" యంచు సామవేదంబుల సరవినొడివి
తే. భూసురులలోన నింతేల భక్తివేళ, నైనఁ "జిత్రాయనమ" యని యన్న మిడర
దేమి చెలుపుదు నింక శ్రీరామరామ, తలఁప దోసంబు నాఁటిదుర్దశల తెఱఁగు.

తే. లేశమాత్రంబు ధర్మంబు లేనికతన, జను లనావృష్టి నతివృష్టి సమయ విలయ
సమయమగుటయుజలధులైక్యమును జెంద, భువనమోహనసురపుంగవుఁడు చేరి.

మత్తకోకిల. ఇంక నా కిది వేళయంచు ననేకసంగరరంగని
శ్శంకబాహుమహాస్సనాథుల సైన్యనాథులఁ బుత్త్రులం

పంకజాక్షులఁ గార్యదక్షుల బంధులం దగువారలం
గొంక కప్పురి సిల్పి దానవకుంజరుండు మదాంధుఁడై. 260

సీ. మందులముడిత్రాట మలఁచివేసినసిగఁ బొల్పుగానఁగనీని బొమిడికంబు
పరులకుఁ దాను గన్పడకుండ ఫాలభాగమునఁ బెట్టినయట్టి కావిబొట్టు
నెడవంకఁ బచ్చురాపిడివంకిఁ బొంకించి చారికట్టిన నీలిచాయపట్టి
వలకేలఁ బిడెము డాపలికేలఁ గేడెంబు నంగంబునందు వజ్రాంగిజోడు

తే. మీఱ మఱియును దైతేయచోరభటుఁడు
కుఱుచకన్నపుఁగత్తి సొక్కుపొడిబరణి
మూలికల్మణులాగ్వకట్టు మొదలుగాఁగఁ
జోరసంగ్రహణీయ వస్తువులు గొనుచు. 261

వ. ఇత్తెఱంగున నత్తురంగగ్రీవుం డుత్తరంగితోత్సాహసాహసంబులు మనంబునం బెనంగొన నభంగతిమిరభంగచంగన్మణిస్థగితగోపురం బగుపురంబు వెలువడి నలుగడలం గడలి విలోకించుచు నోకించుక గొంచక రసాతలత్రాయమాణ విరించి చంచలలోచనాకరాంచల సమంచితవిపంచికారవవంచనాచుంచుచంచత్తరంగాయమాన నాగకన్యకానన్యసాధారణానూన గానతానమానంబులకుం జొక్కుచు మయమాయాసియమితోపరిహరిత్పరిచ్ఛదవితానాయితతోయధిం జొచ్చి ఘనాఘనఘనాపఘనజవజాయమానపవమానదోధూయమాన జలచరవర్గం బగుబాహుద్వయద్వయసమార్గంబు పట్టిపోవుచు నాడాడ నభ్యవహారంబులకై విహారంబులు సలుపు విహారంబుల కరతలప్రహారంబులం జమున కుపహారంబులు సేయుచు వక్రంబు లగునక్రంబుల చక్రంబుల నాక్రమించి చక్కసేయుచుఁ గులాచలచక్రక్రమవక్రచంక్రమవిక్రమాభితః క్షుభితసర్వతోముఖత్వరిత సర్వతోముఖపరిపతజ్జలచరగ్రసనవ్యసనవ్యగ్రపరివృతాయమాన నానామహామీనాననంబులు సొచ్చి యుదరంబులు వ్రచ్చియు గాఢతరకంచుకవ్యూఢఘోరుస్తటి ఘణిల్లన మైనాకాదికులపర్వతంబులం దాఁకుచు నిజాంగలోకనభయపలాయమానమానుషీవితానంబు లనవసరపదవిలగ్నవిద్రుమలతావలయపతితజలమాణవకులంబు గనుంగొని హసించుచు నఖండగండతలమండనాయితపిచండిలమదప్రచండ సముద్దండంబులై యొండొండ భండనంబులు సల్పుచుఁ గాండవేదండకాండప్రకాండంబుల నడుమఁదూఱి హరిదంతదంతిదంతురితకాంతిమంతంబులగు తదీయదంతిదంతంబులం బెకల్చి పరుణాంభోజనయనా కుచకుంభవిజృంభమాణావష్టంభ సంరంభంబు లగుకుంభంబుల మౌక్తికంబు లెడల వ్రేయు నెడల జడసి పరువిడ బెడిదమగు ఘీంకారంబుల నంకురించిన శంకాతంకంబుల వడంకుచుఁ దమతమయంగనామణు లొసంగుహాటాలింగనంబుల నుప్పొంగు జలమానుషకుమారవర్గంబుల మ్రొక్కులు

గైకొంచు నెడనెడం ద్రోవకడ్డంబై మెలంగు జలభుజంగంబులం గనుంగొని దుశ్శకునంబని తలంచుచుం జేనొడిసి జిరజిరం ద్రిప్పివైచు నెడ ఫణామణులు చెదరి విస్ఫులింగంబులగములవలెం జూపట్టి యేపట్టున నిలువంజాలక మూలమూలలకరుగు మకరకర్కటకాదిజంతుసంతానంబుల కగుబడబానలసంతాపంబునకుం గొంత చింతించుచు భవిష్యత్కమఠధృతమందరవసుంధరాధరసూచకంబులగుచు గిరులక్రింద నందందం గ్రందుకొనుకూర్మంబులు గ్రుంగ శృంగంబుల మెట్టి లంఘించుచు ఘృతపరిప్లుతసముజ్జ్వలదౌర్వజ్వలనజ్వాలికా సంతాపశర్కరాయితేక్షురసవ్యంజనసమంజసంబు లగుదుగ్ధంబులు గ్రోలుచుం దనివిసాలక లవణరససంమిశ్రంబు లగుదధిఖండంబుల మెసంగుచు శుద్ధోదకంబుల గండూషించుచు హేలావధారిత హాలారసపానవేలావిలోలాయిత కాలానలకీలాకులసమాకులా ఘేలారుణశోభాలవాల విశాలలోచనగోళంబులు ద్రిప్పుచు సోలుచు జంబూప్లక్షాదిద్వీపవృక్ష ద్విత్రిమాత్రావశిష్టశాఖావలంబనంబునం గొంతవిశ్రాంతుండగుచు దివాకరమార్గంబు నిర్గమించి సుధాకరపథంబంటి తారాపథంబున కెగసి బుధాదిగ్రహంబుల నతిక్రమించి ధ్రువమండలంబు దండకుం జేరి మహర్లోకపథంబునం బయలుదేఱి * ప్రాప్తసంయుగవిలయ సమయసముత్తప్తసప్తసప్తదీప్తితప్తులగుచు నుపరిలోకంబులు వలసలుచేసి మరలి తమతమయగారంబులం జేరువారి నాలోకించుచు దాహాదివర్జితులై విరాజిలు వైరాజలోకంబగు జనర్లోకంబుం బ్రవేశించి యవ్వల శతానందనందనసనకసనందనాది మునిబృందానక మునిబృందసహస్రారవిందబంధుబంధురప్రభాదురవలోకం బగు తపోలోకం బస్తోకప్రయత్నంబునం గడచి యాకడం జనిచని. 262

సీ. కడవన్నెతళుకుబంగరుకోట కెంజాయ సంజకెంజిగిరంగు సవదరింపఁ
దోరంపు ముత్యాలతోరణంబులకాంతి చొక్కమౌ చుక్కలచెక్కు సూప
జేజేలరాతాల చెలువంపుగృహపాళి కటికిచీకటిగుంపు గరిమసింప
రాణించు జాతివజ్రాల మేడలడాలు పండువెన్నెలచెన్ను పరిఢవిల్ల
తే. వివిధ మాణిక్యదీపము ల్వెలుఁగుచుండ
స్మరరణశ్రాంత మిథునలోచనసరోరు
హములు ముకుళింప నైశధర్మముల నొందు
సత్యలోకంబు గనుఁగొనె దైత్యవిభుఁడు. 263

చ. కనుఁగొని విశ్వకర్మకరకౌశలిమెచ్చుచు రాజవీథులం
జనిచని ముందట న్వాలి హజారము వెల్వడి వచ్చుచున్న యా
సనకసనందనప్రముఖసంయములం గనిపెద్దకొల్వుదీ
ఱెనలువయంచునెంచినడురేయి నిశాంతము సొచ్చియచ్చటన్. 264

* ప్రాక్తనయుగవిలయ,

సీ. ఉపసృష్టి క్రమమెల్ల నొప్పించి బహుమానమంది వచ్చిన కర్దమాదిఋషుల
జనులకర్మశరీరసంఖ్యలెల్ల దినాంతకము వేసి లిఖియించు కరణికులను
దమతమయాధిపత్యములు దీరహజారమందుఁగాపున్న యింద్రాదిసురుల
వినికి వేళయటంచు వీణల తంత్రులు సారించుతుంబురునారదులను

తే. దానవరుసల పెంచు గంధర్వగాయ, కులను జతగూడునట్టువకోలమువారిఁ
గానెగట్టు వియచ్చరకంబుకంధ, రలను జూచుచుఁ గక్ష్యాంతరములు గడచి.

సీ. తోరంపుసాంబ్రాణిధూపధూమముగట్టు పగదాయబాబాలబారుదీర్ప
బంధురమురజధింధింధిమిధ్వానంబు బహుళగర్జావిజృంభణము నెఱప
వేలుపుమిన్నుల వివిధభూషణకాంతి శక్రచాపస్ఫూర్తి సవధరింపఁ
దిరువులగట్టు బిత్తరులమైఁదీఁగెలు క్రొక్కారుమెఱుఁగులకోపుఁ జూపఁ

తే. బుష్పవర్షంబు వడగండ్లపోలువు దెలుప
సారమృదుగీతికామృతాసార మెసఁగ
వర్షవేళను బోలు నవ్వానజభవుని
నాట్యశాలను దడసె దానవవిభుండు. 266

ఆ. అజుఁడు గొలువుదీరి యంతిపురంబున, కరుగుదనుక నొక్కయరుఁగుగప్పు
రాలత్రోపఁ గానరాకుండ డాఁగియా, వెనుక మెల్లన వలఁజనుచునెదుట. 267

తే. భానుపరిపూర్ణనీహారభానుచిత్ర, భానుభానుమహోజనిస్థానదృశ్య
మానమాణిక్యదేదీప్యమాన మైన, కేళికాగేహపాళి వీక్షించి కొనుచు. 268

సీ. శారికాకలకంఠసగుణనిర్గుణవాదనిర్ణయప్రవణవాణీశుకంబు
రథవియోజితమనోరథమనోజ్ఞవిహారహరివాహనరాజహంసకులము
నక్తాంతవికచహేమాంభోజవిహారమాణజ్ఞాతవిరహిరథాంగయుగము
భారతీగళరవాభ్యసనలీలాలోలకవకివకలరవకలరవంబు

తే. గురుకుచాహాసపుషితచకోరకంబు, గానవిద్రవమాణశృంగారసౌధ
చంద్రకాంతాంబుకణపాయిచాతకంబు,నగుచుఁ జెల్వొందు కేళీగృహంబునందు.

మ. తళుకుంజప్పరకోళ్లమంచమున నిద్రాజాజిపూసెజ్జపైఁ
బలుకుం జిల్కలకొల్కి రాచిలుక బాబాసాహిబూసెయ్యపుం
గలనన్ సౌఖ్యముగాంచి మైబడలఁగా గాటంపునిట్టూరుపు
లొల్వాలయ న్నిద్రితుఁడైన పద్మభవు నాలోకించి యాలోపలన్. 270

తే. అతుల మాణిక్యదీపము లార్పరామిఁ,
దనదు నెమ్మేనిచాయనత్తతిఁ శయించి
యున్నయుడిగెపుపూఁబోండ్లయొడలిమీఁదఁ
బాఱినియ్యక యొకయోరఁ జేరవచ్చి. 271

మ. అతులంబై తగు బ్రహ్మవర్చసము డాయన్రామిఁ బొంచున్నచో
నతివేలాయితనాసికానుషిరయాతాయాతనిశ్వాససమా
రుతసంక్షుబ్ధచతుర్ముఖంబులను మూర్తుల్దాల్చి వేదాళిని
స్రుతయైనన్ హరియించె దక్షిణమరక్షోభర్త విభ్రాంతుఁడై. 272

సీ. హీరకుట్టిమభూములిసుకనేలలటంచు గట్టిగానడుగులు పెట్ట వెఱచుఁ
బచ్చురాకట్నంబు పచ్చికపట్లసి వెడవెడ మునివ్రేళ్ల నడచిపోవు
నిలువుటద్దంబుల నీడలు పరికించి పరులంచుఁ జేకత్తిపదిలపఱుచుఁ
దానువచ్చినత్రోవ గానకతలబొప్పిగట్టఁగాఁ గుడ్యభాగములఁ దాఁకుఁ

తే. దడఁబడుచు నిద్రపోయెడి తలిరుఁబోండ్ల
పాదములమెట్టుఁ గాని మున్పంటిధైర్య
మూనలేఁడయ్యె వినుమెంతవానికైన
దొంగతన మున్న యప్పుడె దొడరుభయము. 273

మత్తకోకిల. అంత నొక్కక్రమంబునందనుజాధినాథుఁడు భారతీ
కాంతుకేళిగృహంబు వెల్వడి కంధిగర్భముఁ జేరఁబో
నెంతయున్మొఱవెట్టె వేదములీశ్వరా మముదేవతా
హంతచేఁ బడకుండఁబ్రోవవె యంచు బెట్టుగ భూవరా. 274

తే. అప్పు డచ్చెరువందుచు నంబురాశి, దరినినుండెడి సప్తర్షివరులిదేమి
యార్తనాదంబొ కపటమీనావతార, తేటతెల్లమిగా మాకుఁ దెల్పవలయు.

ఉ. నావుడు శాంబరీశఫరనాయకుఁ డిట్లను మౌనులార వా
ణీవిభుఁ డిప్డు మైమఱచి నిద్దురవోవఁగఁ జూచి యాహయ
గ్రీవుఁడు చోరవృత్తిని హరించి తముంగొనిపోవుచుండఁగాఁ
గావఁగ దిక్కులేమిఁ గడఁక న్మొఱవెట్టఁదొడంగె వేదముల్. 276

ఉ. కావున ముచ్చు రక్కసునిఁ గ్రక్కున నొక్కటనుక్కడంచి వే
దావళి నుద్ధరించి క్షణదాంతవినిద్రితుఁడైన బ్రహ్మకిఁ
బోవలెనంచు మించుజలముల్ బలముం గలముం బయోధి నెం
తేవడిమీఱడించి దురతిక్రమవేగపరాక్రమంబునన్. 277

మ. సమయాంభోనిధిఁజొచ్చి చండతరచంచద్వాల వల్గార్చుచున్
సమరోజ్జృంభితజంభశాసన భుజాస్తంభాగ్రదంభోళి దు
ర్దమశృంగంబున వేదచోరపురవప్రశ్రేణికల్ నుగ్గునూ
చముగాఁ దాఁకె సుధాశనాసహనయోషాగర్భనిర్భేది యై. 278

మ. అటులం దాఁకిన యంత దంతికరలూనాబ్జంబు చందంబునన్
స్ఫుటితంబైనపురంబు వేవెడలి రక్షోవీరు లీక్షించి యె
చ్చోటలే దిట్టికడానిచోఱ యిదిగొంచుంబోయి చేకొన్కగా

ఘటియింపఁగదె దైత్యనేత కని దోర్గర్వం బఖర్వంబుగన్. 279

తే. గాలములు వైచువా రదికాదటంచుఁ, బెనువలలు వేయువారవి పనికిరావ
టంచు వడిగా రచెక్కకై యరుగువారు, నైన యసురులకని యె నమ్మినమూర్తి.

ఉ. ధీవరులార గాలము తుదింబదిలంబుగ నెట్టిగ్రుచ్చి మీ
రీవగ వైచినంతగుల నేటికి నేఁటికి వింతమాంసముల్
గావలెనంచు వచ్చితిని గావున నేవలెనన్న మీహయ
గ్రీవుని గ్రుచ్చి వైవుఁడు హరింపుదు నంతటమిమ్ముఁ జేరుదున్. 281

ఉ. ఇంత ప్రయాస మేల చనుఁడిప్పుడ యంచును వారుసూడఁ దా
నింతయి యంతయై వెనుక నేనుఁగయంతయి కొండయంతయై
యెంతయుఁ బెద్దయై కడలి యెల్లెడ నిండి సహస్రయోజనా
క్రాంతతనూవిలాసమునఁ గన్పడఁ జూచి నిశాటసైనికుల్. 282

క. నరభక్ష్య మైనమీనము, నరభోజనభక్ష్య మౌననఁగఁ జిత్రం బే
పరికించెద మిట నేఁడా, సురపతి నినుదినుట నీవసురపతిఁ దినుటల్. 283

మ. పదరం గారణమేమి యంచు దనుజుల్బాహాబల ప్రౌఢిచేఁ
గదల న్మోఁదుచు నీఁ టెలం బొడుచుచున్ ఖడ్గంబులం జించుచుం
గదియ న్నగ్గాని మత్స్య మొక్క పరిశృంగం బట్టిటుం ద్రిప్పఁగా
నుదరంబుల్ శిరముల్ వెగంబడిరి దైత్యుల్వేనవే లొక్కటన్. 284

శా. ఆవార్తల్ హతశేషసైనికులచే నాలించి సేనాని దా
నీవేళంజని దానిఁ దెత్తునని వే యేతేరఁ దద్వాలలీ
లావిక్షిప్తమహానగాళిపయి వ్రాలం గూలె సైన్యంబుతో
దేవారాతివరూథినీవిభుఁడు మధ్యేరాజమార్గంబునన్. 285

వ. అంత. 286

శా. వాలోత్క్షిప్తగిరు ల్సురారిపురిపై వ్రాల న్విశీర్ణంబులై
రాలె న్గోపురముల్ గృహంబు లురిలెం బ్రాసాదముల్ నుగ్గులై
తూలె న్గోటలు మ్రగ్గె సౌధములు దోడ్తో ఛిన్నభిన్నంబులై
వ్రీలె న్మండపపంక్తు లొడ్డగిలె నావిర్భూత ఘోషంబునన్. 287

తే. వాని లోపల నొక్క పర్వతము వచ్చి, తానుగొలువున్న కేళిసౌధమునఁ బడినఁ
బగిలి పైఁ బడఁ జేతులఁబట్టి యవల, వైచి వెల్వడివచ్చి నిశాచరుండు, 288

తే. అగమురాఁ గారణం బేమి యనుచు మంత్రి
జనుల నడిగిన వారలు వినయమునను
దేవ యొక పెద్దచేప యీదీవిచేరి
విస్మయము సేయుచున్నది వివిధగతుల. 289

సీ. తిమితిమింగిలముఖ్య దీర్ఘమత్స్యంబులఁ గొమ్మునఁ గుదులుగాఁ గ్రుచ్చియెత్తు
వనసంతతికి మేతఁగొనివచ్చురీతి దిక్కరిశరీరంబుల గరులనాను
దృఢవాలమున గట్టులెగయంగఁ గొట్టుచుఁ గేళిమైఁ గందుక క్రీడ సలుపు
నుగ్రసత్త్వాహార ముపశమించుటకు నా బడబానలముఁగ్రోలి పాఱవిడుచు
తే. నాశరచ్ఛేవనముఁ దృణప్రాయముగను,జలుపు లేవింత యదియెకావలె నటన్న
గుటుకుమనకుండ బ్రహ్మాండకోటి మ్రింగి,సప్తజలధులుద్రావదే క్షణములోన.

క. అని మంత్రులు వినిపించిన, విని నవ్వుచు లేచి దైత్య విభుఁ డదియేదీ
కనుఁగొందముగా కని తను, దనుజులు గొలువంగ వార్ధితటగతుఁ డగుచున్.

మ. కనియె న్దానవసార్వభౌముఁ డెదుటం గల్పాంతపాథోధిరా
డనుగామీనము సాధులోకవిపదాయాసచ్ఛిదావ్యాజసం
జనితోద్యత్కరుణాధృతాయతతరీసప్తర్షిభూమీనము
న్ఘనదంష్ట్రాంగవిభాజితాయుతతమీకామీనము న్మీనమున్. 292

చ. కని యిదిమీనుగాదు లయకాలమహాబలనీయమానకాం
చనకుధరంబ యంచు మదిసందియమందుచుఁ గాలరుద్రశూ
లనిభసహస్రదంష్ట్రిలు జ్వాలద్బడబానలకీల లోలిలో
చనములు ధూమకేతుసదృశంబగు వాలము చూచి నివ్వెఱన్. 293

మ. ఇది మీనంబగునైన నేమి యసిచే నింతింతగాఁ ద్రుంతునో
కుదియంగొట్టుదునో గద న్నిశితమౌ కుంతంబునం గ్రుచ్చియె
త్తుదునో మీఁదికి నిప్పుడంచు మిగుల న్దుర్వారగర్వాంధుఁడై
కదియంజూచి మృషార్ఘుషాధిపుఁడు జాగ్రద్వాలమల్లార్చుచున్. 294

తే. శార్ఙ్గలీలావినిర్ముక్తశరముల రిపు, సేనఁగీలాలసిక్తంబు సేయుశౌరి
శార్ఙ్గలీలా వినుర్ముక్త శరముల రిపు, సేనఁగీలాలసిక్తంబు సేసె నపుడు. 295

ఉ. ఓరినిశాచరాధమ పయోరుహగర్భుఁడు నిద్రవోవఁగా
నూరక యేల తెచ్చితివి యుత్తమవేదము లందు నేమిచే
కూరెను నేఁడు నీకకట క్రోఁతికి మానికమేల గూలఁగాఁ
గారణముంటఁ జేసి చెడుకార్యముచేసితి వింతె యిమ్మెయిన్. 296

క. అనవిని నీవా యెవరో, యనియుంటిని మంచికార్యమాయెను నేఁ జే
సినపుణ్యంబునఁ గా నినుఁ, గనుఁగొనఁగాఁ గలిగె నింతకాలంబునకున్. 297

శా. నే నేదిక్కునఁజూతునో యనుచు నెంతేభీతి వారాశిలో
మీనంబై మిడుకంగఁ జొచ్చితి వయో మేలే హరీ దీనికిం
కే నేమందును డాఁగఁబోయినఁ దలారిల్లయ్యె నేఁ డేడకుం
బోనౌఁ జిక్కితి వంటయింటిశశమై బోనంపుఁ బెన్నూటికిన్. 298

చ. ఇదె కనుఁగొమ్మటంచు నిటలేక్షణరూక్షకటాక్షవీక్షలన్
గుదిగొని నిప్పు లుప్పతిల ఘోరతరభ్రుకుటీకరాళమై
వదనము భానుమండలము వైఖరి జేగురుఁజాయ మించఁగా
గదఁగొని త్రిప్పివైచె లయకాలమహోద్ధతి [1]తిరుమీఱఁగన్. 299

తే. ఆగదాదండ ముద్దండమగుచుఁ దాఁకి, తోఁకవెండ్రుక యైనను దులుపదయ్యె
నేమిచెప్పుదు బృహద్రోమనామధేయ,మపుడు సార్థకమయ్యె మత్స్యంబునందు.

వ. అంత. 301

మ. ఘనరోషంబున మీనమూర్తి నిజశృంగంబెత్తి తీరస్థుఁడై
మనుజాశిప్రభు నేయఁగాఁ దెగియె రంభాస్తంభముంబోలి త
త్తను వచ్చో నరుణోదయం బయినచందంబొప్ప రక్తౌఘము
ల్వనధిం దేలె వినిద్రతం దగెఁ జతుర్వక్త్రాబ్జము ల్బ్రహ్మకున్. 302

తే. నిదురమేల్కాంచి వేదము ల్నెమకి కానఁ, జాల కంభోజభవుఁ డబ్ధిఁ దేలియాడు
మీనమూర్తిఁ గనుంగొని మేనువొంగఁ, జేరి ప్రణమిల్లి సన్నుతిచేసె నిట్లు.

శా. శ్రీమీనాకృతయే నమోభగవతే సృష్ట్యాదిసంధాయినే
హైమాహార్యరుచే హృతానతశుచే సారావపాథోముచే
సాముద్రాంబువిహారిణే దితిజనుస్సంహారిణే హారిణే
స్వామి న్పాహి కృపాహి తే హితతరా సర్వేషు దేహీ శ్రుతీః. 304

మ. అని వర్ణించు సువర్ణగర్భునకు వేదాళిం బ్రసాదించి గ్ర
క్కునఁ ద్రైలోక్యము సృష్టిసేయుమని శ్రీకాంతుండు పంప న్హసా
దని వాణీశ్వరుఁ డాగమోక్తముగ సూర్యాచంద్రతార ల్దివం
బును భూమి న్నభము న్సృజించెను యథాపూర్వంబుగా నంతటన్. 305

క. అనఘుండగు సత్యవ్రతు, మనుపట్టముగట్టె శౌరి మన్ననఁ జతురా
ననుఁ డాతఁడె వైవస్వతుఁ, డనుపేరంగలిగి యిప్పుడలరె న్మిగులన్. 306

మ. మనుజాధీశ్వర యిందిరారమణు శ్రీమత్స్యావతారంబు భ
క్తిని విన్నట్టి కృతార్థు లుత్తమరమాదీర్ఘాయురారోగ్యము
ల్గని సత్యవ్రతసార్వభౌముని గతిం గల్పాంతరస్థాయికీ
ర్తిని జెన్నొందుదు రబ్జనాభకరుణాదృష్ట్యేకపాత్రంబులై. 307

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెల్ప విని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెలుపు మని యడుగుటయున్.

మ. తనయాగ్రేసర రామదాసవిలసత్సాహిత్య హృష్యన్మనో
వనజాశంకరదాస గానకలనా వైయాత్యవీణానువా

---

1 మీఱవైచినన్.

దనసమ్మోదన పద్మనాభ పరితోదారార్థశృంగారభే
లనపద్యాదరరంగశాయి మధురాలాపప్రియంభావుకా. 309

క. లక్ష్మాంబికామనోహర, లక్ష్మీకరుణాకటాక్ష లక్షణలీలా
లక్ష్మణవాణీవైభవ, లక్ష్మణపూర్వావతార లలితాకారా. 310

కవిరాజవిరాజితము. ధనపతితారణ దుర్మదతారణ దానయుతారణరంగహరా
ఘనగిరివారణ గర్జితవారణ గంధిలవారణ మధ్యపురా
యనఘవిచారణ హర్షితచారణ యంబుజచారణ కాంతిధురా
వినమితకారణ వీరసికారణ విక్రమకారణ ధైర్యధరా. 311

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట
భాషాకవిత్వసామ్రాజ్యధౌరేయ సకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగ
నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణమాచంద్ర రామమంత్రీంద్రప్రణీతం
బైనదశావతారచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

౧. మత్స్యావతారకథ సమాప్తము.

౨. కూర్మావతారకథ.

ద్వితీయాశ్వాసము.

శ్రీనారీమణికరుణాం
భోనిధిసంభవవిచిత్రభోగానంద
స్థానవిచక్షణ చంచ
న్మానాగుణకృష్ణ పద్మనాభునికృష్ణా. 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ
శేఖరున కిట్టు లను వ్యాసశిష్యమౌని
ధారుణీనాథ కూర్మావతార మింకను
దెలియఁ జెప్పెద వినుమని తెలుపఁ దొడఁగె. 2

తే. జగములు సృజింపఁ బోషింప సంహరింపఁ
జాలుమూర్తులఁ గని పెంపఁజాలినట్టి
యత్రి కనసూయకును సాటియైన మౌని
దంపతులు గల్గుదురు జగత్త్రయమునందు. 3

క. ఆదంపతులకు గిరిక, న్యాదయితాంశమునఁ బుత్త్రుఁ డనఁ బొడమి స్వతః
ప్రాదుర్భూతజ్ఞానుం, డై దుర్వాసస్తపోధనాగ్రణి వెలయున్. 4

క. కోమలపల్లవనిభవా, సోముని బరిపీతవసనసోముని సుషమా
సోమునిఁ బోలిన దుర్వా, సోముని నుతియింపఁ దరమె సోమునికైనన్. 5

క. ఆలీలాశివుఁ డాసం, దాలోలపయోధి మగ్నుఁ డై యెల్లపుడున్
బాలునివలె నున్మత్తుని, పోలికఁ జరియించుచుండు భువనములందున్. 6

క. అతఁ డొకనాఁడు సువర్ణ, క్షితిభృత్తట విహరణంబు సేయఁగ నత్యా
ద్భుతమై యొకవాసన రా, మతి నెంతయుఁ జెలఁగి భృంగమార్గోన్ముఖుఁ డై.

సీ. గంధర్వభామినీగానశ్రుతీభవత్కీచకనికషణోద్గీర్ణరవము
కపిధూతశాఖిశాఖాపతజ్జాంబవగ్రహయాళుమునికన్యకాజనంబు
లగ్నకాషాయకాలస్కంధమిషతటిత్ప్వద్విలోకననటద్బర్హిణంబు
శుకదష్టమాకందమకరందవాహినీతరణలీలాలోలహరిణకులము
తే. సతతమునిదత్తహవిరన్నజనితతుంద, భారసుత్రామపవమానదుర్బలఘనప్ర
కామబలవర్ధనోద్దామహోమధూమ, పావనం బగు నొక్కతపోవనంబు. 8

తే. కాంచి తత్రత్యమౌను లాకస్మికముగఁ
దనునిరీక్షించి యయ్యష్టతనునిఁ గన్న
కరణి భక్తియొనర్పఁ గ్రేఁగంటఁ గనుచు
వాసనాహేతు వరయుచు వచ్చి యెదుర. 9

సీ. చిన్నిప్రాయముదానిఁ జిన్నారిపొన్నారి యంచరానడలసోయగముదానిఁ
గోదముగుబ్బలదానిఁ గ్రొమ్మించుగ్రమ్మించు నెమ్మేనినిగనిగన్నిగలదాని
ముద్దుఁబల్కులదాని నిద్దంపుటద్దంపుమురిపంపుసోము నెమ్మోముదాని
రవలపావలదాని రంగారుబంగారుతమ్ములఁ గేరుహస్తములదానిఁ
తే. జెలువుగలదాని నెఱనీటు గులుకుదాని
సొగసుగలదాని బెళుకుకందోగలదాని
సొంపుగలదాని నొయ్యారమొలుకుదాని
నొక్కవిద్యాధరినిఁ గాంచె యోగివరుఁడు. 10

తే. అప్డు డాకయించుకేని యయ్యతివతంస
మాత్మఁ జలియింపఁ డీశ్వరాంశావతారుఁ
డీమహామహుఁ డంచు మోహింపఁజేయ
వెలఁచెఁ గాఁబోలు నవ్వేడవింటిజోదు. 11

సీ. అతనుజహావృత్తి నలరారుచెలికేలు దొరసినస్ఫటికాక్షసర మనంగఁ
బాణిపంకజమునఁ బ్రభవించి యొండొండ దిగజారుతళుకుము త్తెపుసరి యన
హాస్తాభిధానమోహమునశయంబున బ్రాలిననక్షత్రమాలిక యనఁ
గమనీయనవ్యశృంగారకరోర్మికాపరిపతజ్జలబిందుపాళి యనఁగ
తే. నఖరనిష్క్రాంతకాంతిసంతాన మనఁగ, మధుకరాకర్షి ఘుటికాసమాజ మనఁగ
హస్తగతకంతుభాగ్యవర్ణాళి యనఁగ, నలరుసంతానసూనమాల్యంబు గాంచి.

తే. మేలుగావలె బాల నీకేలిపూల, దండకనిచేరు మౌనిమార్తాండుఁ జూచి
దండనుండు వధూటి కైదండ వదలి, దండ మని కేలుమోడ్చి వేదండగమన. 13

క. కులుకువలిగబ్బిగుబ్బలఁ, జిలుగుంబయ్యెంటఁ జక్కఁ జేర్చుచుఁ బలికె
న్గలకంఠి బెళుకుకన్గ, తళుకులు వేఱొక్క కుసుమదామముగూర్పన్. 14

ఉ. ఓమునిసార్వభౌమ తపనోపమధామ గుణాభిరామ సు
త్రామముఖామరు ల్భవదుదంచితకీర్తులు సన్నుతింపఁగా
నేమును విందు మీపదము లెన్నఁడు నేఁ గనువిందుసేయ నే
డీమెయి సంభవించె ఫలియించెను గోరిక లెల్లఁ గొల్లగన్. 15

క. కావలసినఁ గైకొనుమా, పావన మగుఁగాక నాదుభవమదవీయం
జీవన మంచు మునీంద్రున, కావనిత ప్రసూనదామ మామోదమునన్. 16

క. ఇచ్చిన మచ్చికఁ బుచ్చుక, యచ్చెలి మెచ్చుచు మునీంద్రుఁ డౌఁదలఁ దాల్చెన్
జిచ్చుఱకనుదేవర వై, యచ్చరనదిఁ దాల్చుచెలువ మచ్చుపడంగన్. 17

తే. ఇటుల దాలిచి సంతుష్టహృదయుఁ డగుచు
మరలి కరమునఁ గైకొని మమతమీఱఁ
గన్నుఁగవ నొత్తికొనుచు వక్షంబుఁజేర్చి
కంఠమున వైచి యవల నుత్కంఠఁ జనుచు. 18

సీ. గంధర్వులగ్రభాగమున జోడనమించు ఘోటుల దుమికించుకొనుచు నడువ
వెనుదండ నుద్దండవేదండకాండము ల్మదమంథరయానసరణి నడువ
నిరువంక నకలంకవరరత్ననిర్మితహాటకరథకోటు లరుగుదేర
వెలిడాలు గ్రమ్మించు విచ్చుకత్తుల వేల్పుమూఁక లెల్లెడలఁ గ్రమ్ముకొని నడువ
తే. రంభనాట్యంబు మిగుల సంరంభ మెసఁగ, వెల్లయేనుఁగునెక్కి తీవెల్ల మెఱయ
వెలయువేడుక వాహ్యాళి వెడలివచ్చు, నమరనాయకుఁ గాంచి సంయమివరుండు.

తే. చేతి పూదండ పైని వైచిన సురేంద్రుఁ, డది కరంబునఁ గైకొని మదకరీంద్ర
కుంభమున నిల్పఁ జెలువయ్యె శంభుశైల, శృంగసంగతగంగాతరంగిణి యన. 20

తే. అంతఁ జంచలకుంభికుంభాగ్రనిహిత, పుష్పదామంబు దిగజాఱి భూమిఁ బడియె
దేవవిభురాజ్యగర్వితమోవినాశ, సూచకంబయి పడు తోఁకచుక్క యనఁగ. 21

వ. అంత. 22

క. శీకరమదధారాజల, శీకరభీకరము పొల్లసితమధుపాళీ
శ్రీకర మా కరమున గం, ధాకరమాల్యంబు దిగిచి యత్తతిఁ గడఁకన్. 23

తే. చరణములవ్రాలి కర్ణదేశముల సోలి
యాశ్రితాళులు మొఱవెట్ట నాలకింప
కలరుసరి రాచె మదకరి యంతెకాదె
యాశ్రితులయుక్తు లేల మదాంధులకును. 24

క. ఈమెయిఁ దా నిచ్చినసుమ, దామము సామజము దిగిచి ధరఁ బొరలింపం
గా ముని గనుఁగొని తొలుతం, గాముని హరియించుహరునిగతి నుగ్రుండై. 25

చ. కటతటముల్ చలింపఁ గడకన్నుల నిప్పుక లుప్పతిల్ల భ్రూ
కుటి నటియింప నెమ్మొగము కోటిరవిప్రతికోటిగాఁగ వి

స్ఫుటపటుఘూర్ణనిశ్వసనము ల్చలితంపుసెకల్విదిర్పఁగాఁ
గిటకిటఁబండ్లుగీటి పలికెం జటిధూర్జటి హుంకరించుచున్. 26

ఉ. కన్నులు బ్రహ్మ రెండొసఁగఁ గానఁగలేఁడని గౌతముండు దాఁ
గన్నులు వేయొసంగె నధికంబుగ నప్పు మదాంధకారసం
ఛన్నము గోటచేఁ దెలియఁజాలవు తన్మదకారణంబు నిం
క న్నినుఁగూడ నీయ కుపకారము చేసెనెఁ జూడు వాసవా. 27

ఉ. ఏమునవచ్చు నిన్నిఁక సురేశ్వర! నే సుమదామ మిచ్చినన్
స్వామి! మహాప్రసాదమని చయ్యన నంది ప్రమోదలక్ష్మి నె
మ్మోమువికాసమొంద నిజమూర్ధమునం ధరియింప కీగజ
గ్రామణి చేతికిచ్చి కనుగొంద నొనర్చితి ధౌర్త్య మెన్నఁగన్. 28

ఉ. ఇందునఁగాని మే మెఱుఁగమే భవదీయమహత్త్వ మోరిసం
క్రందన నన్ను నెవ్వనిఁగఁ గాంచితి విప్పుడు విప్రమాత్రుఁగా
డెందమునం దలంచితివొ చెప్పర మప్పని నన్ను విన్న గో
విందధృతాబ్జరోచిరరవిందభవాదులు దల్లడింపరే. 29

చ. ఎఱిఁగెదుగాక మాట లిఁక నేటికి నేఁటికి మాటిమాటికి
న్మఱచితె నామహత్త్వము సమస్తజగజ్జనగీయమానమై
మెఱయ వసిష్ఠముఖ్యులగు మిక్కిలిశాంతులరీతిఁ జూచితో
యఱిముఱివజ్రశుంఠవుగదా యవిదారణకారణాయుధా. 30

చ. అలుకవు బ్రహ్మహత్యకుఁ బరాంగనసంగతి కోటలేదు జ్ఞా
తులపగ నీకవశ్యకము దోసముసూడవు యజ్ఞవిఘ్నముల్
సలుపుటకై పరోన్నతికి సైఁపవు నీకు సురేంద్రపట్టముల్
నిలిపినధాత దూఱవలె నిన్ననేటికి గోత్రభేదనా. 31

సీ. అవిపక్షవిచ్ఛేదనాయత్తతరుఁడవీ వపిపక్షరక్షణోదారుఁ డతఁడు
పాకశిక్షణదక్షవవి వీవు సర్వతోముఖపాకపోషణోన్ముఖుఁ డతండు
ఘనశృంఖలాబంధకరణలోలుఁడ వీవు బహుఘనజీవనప్రదుఁ డతండు
పుణ్యజనద్వేషపూరితాత్ముఁడ వీవు పుణ్యజనావాసగణ్యుఁ డతఁడు
తే. సతతసత్త్వవిభాసి రాజసగుణాతి, దూరుఁ డబ్ధివననిధినిస్తుల్యుఁ డెందుఁ
దలఁపఁ దైత్రిలోక్యలక్ష్మి యాధన్యుఁ జేరు, నీకు నెయ్యది యటమీఁద నిర్జరేంద్ర.

క. భూసురులకు నవమానము, సేసిన నెటువంటివానిశ్రీయు వెఱయు నే
వాసవ మముఁబోఁటులకుం, జేసిన నందేమి చింతచేయఁగ నింకన్. 33

చ. అన విని గుండె జల్లన సురాధిపుఁ డభ్రముపల్లభంబు చ
య్యనడిగి వల్లెవాటుగ భుజాగ్రమునందగు మేలిజాళువా

జీనుఁగు మెఱుంగు బంగరువు చేల చెఱంగు కటీతటంబునం
బెనఁచి మునీంద్రుపాదములమీఁదట వ్రాలి వినీతి మీఱఁగన్. 34

క. స్వామీ నే మీదాసుఁడ, నామీఁదం గోప ముంప నాయమె కరుణా
కోమలకటాక్షవీక్షా, శ్రీ మెఱయఁగఁ బ్రోవు నతులు చేసెద మీకున్. 35

క. భవనిభ మీ రిపు డెన్నిన, యవగుణపుంజముల కెల్ల నాస్పద మగు నే
నవివేకి నౌదు నైనన్, భవదంఘ్రులు చేరినాఁడఁ బాలింప దయన్. 36

క. నేరిచిన నేరకున్నను, గూరుచుకొని రాఁ మీరె కోపించిన నె
వ్వారిఁక మాకు శరణ్యులు, కారుణ్యం బొప్పవయ్య కరుణావార్ధీ. 37

క. పెక్కువగల హరి యిటువలెఁ, బెక్కువగల వేఁడ మౌని పృథుహుంకార
మ్మెక్కువ గలఁజేయఁగ లో, మక్కువ గలయట్టు లనియె మఘవునితోడన్.

తే. విబుధనాయక నీ వెంత వేఁడికొనిన, నాకు దయరాదు శాంతి యెన్నఁడు నెఱుంగ
నట్టిమౌనులు వేఱె మమ్మటులు గనకు, కఠినచిత్తుని దుర్వాసుఁగా నెఱుంగు. 39

తే. గౌతమాదులు నిన్నొకఘనునిఁ జేసి, వినుతి సేసిన నీవును విఱ్ఱవీఁగి
యిటులు నవమతి చేసితి వింతె కాని, యెఱుఁగ లేవైతి మమ్ముల నించుకైన.

సీ. తనకుఁ బ్రత్యుత్థాన మొనరింపకుండిన క్షమియించుకొన బృహస్పతిని గాను
దనభార్య బలిమిఁ బట్టినఁ జూచుకొని తాళుకొన నే నలయుతథ్యమునిని గాను
దానంపిన త్రిశంకు ధరణి ద్రొబ్బంగఁ గాంచియును సైరింపఁ గౌశికుఁడఁ గాను
దనయాగమున నాయుధమును వైచిన తప్పుఁ బాటింపమికి గురుభ్రాతఁ గాను

తే. దనకళత్రంబు లోఁజేసికొనుట యెఱిఁగి
యమితనేత్రము లొసఁగ గౌతముఁడఁ గాను
వసుధ సత్క్షాంతిసారసర్వస్వ మగుచు
వెలయు దుర్వాసుఁగా నన్నుఁ దెలియు మింద్ర. 41

తే. ఊర్వశీనందనుఁడు మేనకోపభర్త, వేగ నీయిల్లు గాచి దీవించి యక్ష
తంబు లొసఁగెడివాఁడు నీతప్పు సైఁప, వలయుఁగా కేల సైరింపవలయు మాకు.

మ. కుటిలభ్రూకుటికంబుఁ గ్రోధదహనక్రూరజ్వలజ్జ్వాలికా
చటులాక్షంబు రదచ్ఛటాకిటకిటస్వానంబు శేషాహివి
స్ఫుటఫూత్కారకరాళనిశ్వసనసంపూర్ణంబు భూయోనట
త్కటమౌ మద్వదనంబు గన్గొనఁగ శక్యంబే పురారాతికిన్. 43

త్రైలోక్యరాజ్యసంపద, చాలా వశమయ్యె ననుచుఁ జర్చింపంగా
నేలా యిఁక క్షీరాంబుధి, పాలౌ నని చనియె మౌనిపాలకుఁ డధిపా. 44

తే. శాంతినిధి తండ్రి యనసూయ జనని యనుజుఁ
డమృతదీధితి యట్లయ్యు నౌగ్రవృత్తి

విడువలేఁడయ్యె దుర్వాసుఁ డడుగనేల
యంశఫలమే ప్రధానమా నఖిలమునకు. 45

క. దుర్వాసుఁ డిటులు శాపము, దుర్వారముగా నొసంగి తొలఁగిన నెంతే
నిర్వేదన మదిఁ బర్వఁగ, నుర్వీధరవైరి నిజపురోన్ముఖుఁ డగుచున్. 46

తే. అకట యొకతప్పు సైఁపక యతి శపించె
ముక్కుననె యుండుఁ గోపంబు మూర్ఖమునికి
నెఱిఁగి పూజింపలేనైతి నేను మున్నె
యింకఁ జింతింప నవ్వారె యెవ్వరేని. 47

సీ. ఊరకెయుండక యుబుసుపోకలకునై యేనేలవచ్చితి నిట్టిపనికి
వచ్చిననేరమే వలసినచోటికి నేను రా మాని రానేల యిటకు
వచ్చినవాఁడు దోవనెపోక పూవండ నేటికి నామీఁద నెగురవైచె
వైచిన నదిగొని వరభక్తిముడువక కరి కేలయిచ్చితిఁ గండక్రొవ్వి

తే. యంతమాత్రంబునకె మాని యలుగనేల, యింతలేసులు రానేల యేమి సేయ
నింక నెవ్వరి వేఁడుదు నేది దిక్కు, హావిధీ యెంతచేసితి వనుచు వగచి. 48

సీ. ఐరావతారోహమై రాదు తెలితేజి తెమ్మన్నఁ గానక తిరుగు సాది
సంగీతమేళ మచ్చరలఁ బిల్వఁడటన్న వెదకి లేరని వచ్చు వేత్రధరుని
నందనవనిఁ గల్పనగములు లేవని పలుకరించిన వనపాలకులను
గామధేనువు దొడ్డిఁ గాన మెందేగెనో యని విన్నవించు గోష్ఠాధిపతిని

తే. బృథులచింతామణీభద్రపీఠిఁ గొల్వు
చావడిని లేమిఁ దెల్పు సంచారికులను
బొక్కసము శూన్య మగుటకుఁ బొగులువారిఁ
గాంచి దేవేంద్రుఁడు విచారకలితుఁ డగుచు. 49

తే. చిన్నవోయినమోమునఁ జేరవచ్చి
దివిజపురి యెల్ల నేనుఁగుదిన్న వెలఁగ
పంటివలె రిత్తయగుచు [1] నప్పటికి నున్నఁ
గాంచి యతఁ డుండె నిఱుపేదకరణి నంత. 50

సీ. పనిగల్గి పిలువనంపినఁ జేరరారైరి దినముఁ గొల్వఁగ వచ్చుదిగధిపతులు
నెన్నఁటివలె సప్తఋషులు వేగినవచ్చి "విజయోస్తు" టంచు దీవింపరైరి
సంబళంబులొసంగి సంతరింపఁగలేమి విడిచి పోఁదొణంగె విబుధబలము
భ[illegible]ముక్తి నెప్పటి [2]మేరఁ దనయాజ్ఞఁ బాటింపదయ్యెను పౌరజనము

తే. మించి [illegible] దొడ్డసాగెను మిత్రకులము, గడలకేగిరి తగునాడిగములవారు
బయలుదేఱిన సుతుఁడు లోపలను సతియు, గాని యన్యులు లేరైరి ఖచరపతికి.

---

1 నప్పంటికున్న 2 వలెఁ

తే. మౌనిశాపనిద్రాఘజృంభణమువలన, [1] శ్రీకృపామృతవీక్షణసిద్ధిలేక
భువనములు క్షామ మొందిన నవనిజనులు, సత్త్వహీనతఁ గర్మము ల్సలుపరైరి.

వ. అది యెట్లంటేని యక్కాలంబున సవనప్రచారంబు శార్దూలంబుల దానంబు దంతావళంబుల ధర్మంబు ధానుష్కకరంబులఁ దపోనిరూఢి కాలంబున వ్రతంబు మధువ్రతంబుల సదాచారంబు సదాగతి నధ్యయనపాటవంబు కురంగంబుల ధారాశుద్ధి తురంగంబుల నష్టాంగయోగంబులు వజ్రంబులం గాని జనులందు నెందుఁ జెందమిఁ గ్రముకమాత్ర పురోడాశంబు నెఱుంగక యాసాసల నాఁకటం గుంది కంది పురందర ప్రముఖ బృన్దారకబృందంబులు వెన్నంటికొనిన యుదరంబులు గుంటలుపడినకన్నులు దిమ్మడుచుకర్ణంబులుం గలిగి యెల్లెడలం బరిభ్రమించుచుండి రయ్యవసరంబున. 53

తే. మయవిరోచనమాలిసుమాలిపాక, జంభతారకశుంభనిశుంభమహిష
నముచిముఖులగుదైత్యదానవులఁ గూడి, బలి సుపర్వులపై దండువెడలె నపుడు.

సీ. లిబ్బి నిబ్బరపుబ్బుగబ్బిగుబ్బెతమిన్న కలఁగి గొబ్బున నాథుఁ గౌఁగిలించె
బిట్టులిక్కి గట్టురాపట్టి దొట్టినభీతిఁ జెవులఁ జుట్టన వ్రేళ్లు చెఱివికొనియె
నుడువులననఁబోణి జడియకుమని వెన్ను నఱచు ప్రాణేశు ఱెచ్చవడిచూచె
దిగులొంది మూర్ఛనొందినశచీదేవికి శైత్యోపచారము ల్సలిపె వజ్రి

తే. కడమ కిన్నరగంధర్వఖచరసిద్ధ, సాధ్యవిద్యాధరాంగన ల్చకిత లగుచు
నేమి యైరొకో తెలియ దుద్దామభీమ, రణరణద్భేరిధణధణంధణల నపుడు.

సీ. ప్రతిసాగరంబులై భద్రేభకర్ణస్రవన్మదాంబువులు భువనములాన
ధాటీనిరాఘాటఘోటీఖురాగ్రభగ్న పరాగములు పరాగములఁబోలఁ
జక్రపదావక్రచక్రమార్గంబుల భోగవత్యాపగాంబువులు వెడల
సైనికాస్యాన్యోన్యసంఘర్షణస్ఫులింగంబు లంగారవర్షంబుగురియ

తే. భూరిజయభేరిభాంకారఘోరరావ, పూరితాపారగహ్వరోదారమేరు
ధారుణీధ్రంబు మొఱవెట్ట దారుణముగ, దండువిడిసె బలీంద్రుఁ డక్కొండదండ.

తే. అంతఁ దనసైనికుల దుర్గ మాక్రమింపఁ
బంపుటయు వారు చటులదోర్బలము మెఱయఁ
గొండప్రక్కల నుక్కళ ముందువేల్పు
తండములఁ జెండి యెక్కి యక్కొండయందు. 57

క. తెంపలు గలయడవులఁ దగి, లింప నిలింపాహితుల్ స్ఫులింగము లెగయం
జెంపెసఁగెఁ బావకుఁడు బలి, సంపూరితతేజమనఁ బ్రచండస్ఫూర్తిన్. 58

తే. ఇంతపాడ వెక్కి రని బలి కెఱుకపడక, వనుల దగిలించినట్టి యవ్వహ్నికీల
దెలియరాదయ్యెఁ గనకాద్రిదీప్తివలన, ధూమ మెసఁగెను దానవస్తోమరుచుల.

---

1 శ్రీకృపావీక్షణామృతసిద్ధి.

సీ. వెలవెలంబాఱుమోములులావులుసలింపఁ గదలెదిక్కులకు నై గరుడకులము
నిరవలంబంబునఁ దిరుగుచు వెఱ నోరు దెఱచుచుఁ జనియెఁ గిన్నరకులంబు
జోడనపేడి యచ్చోనిబ్బరపుఁబర్వనఁ దాఁటదొడఁగె గంధర్వకులము
వెఱచి వతానాకులస్ఫూర్తిఫణము ద్రిప్పి పాతాళమంటె నప్పన్నగతతి
తే. కౌశికాదులు పగలైనఁ గానలేక, కన్నుఁగవలందుఁ దిమిరంబు గప్పికొనినఁ
బఱచె నెల్లెడ బలిదుష్టబలము మించి, కాంచనక్షోణిధర మాక్రమించినపుడు.

వ. ఇవ్విధంబున బలి ప్రతాపతపనతప్తం బగుచు విగళితపౌరుషరసాసారం బగు స్వర్గకాసారంబున నిలువం జాలక నిఖిలానిమిషజాలకంబు సంచలించుచు జీవనప్రదుం డగుసరస్వతీరమణుం జేరంగోరి మేరూపరిభాగభాగనితరసాధారణామణిగణిలోకచ్ఛన్నవిలోకిలోకావలోకం బగుకమలభవులోకంబునకుం జని. 61

సీ. వెలిదమ్మిరేకుపొత్తుల చిన్నిపాపఁడు నలుమోముదమ్ముల వెలయుసామి
తళుకుబంగారుతెక్కలవారువముజోదు బ్రతుకుప్రొద్దులలెక్కవ్రాఁతకాఁడు
కడుపుబంగారుబొక్కసము నేసినదొర జీవసూత్రమున సృష్టించుజాణ
కెందమ్మిగద్దె యెక్కినవేలుపులపెద్ద పలుకుఁబూఁబోణికిఁ బ్రాణపదము
తే. దినముఁ జోరిడుగాయకుఁ గనినగేస్తు, కలిమిజవరాలు నోముకకన్నబిడ్డ
కంతుగాఁదిలితోడు లోకములతేఁడు, నలువ గొలువున్నకనకమండపముఁ జేరి.

క. అష్టదిగీశాదిసురల్, స్రష్టను సాష్టాంగ మెరఁగి స్వామీ! కరుణా
దృష్టిని దృష్టింపుము బలి, దుష్టావష్టంభ మెల్లఁ దొలఁగింపు వెసన్. 63

మణిగణనికరము. అని మఱియును వినయముదగ విబుధు
ల్వనరుహభవపదవనజయుగము పైఁ
గనకమకుటమణిగణనికరరుచుల్
పెనఁగొన నతి సలిపిన విధి గనుణన్. 64

తరళ. తరళభావముఁ జెందనేటికి దైత్యదానవకోటికిన్
సరళవైఖరి ముజ్జగంబులఁ జాలఁ బ్రోదియొనర్పఁగా
గరళకంధరుఁ డున్నవాఁ డికఁ గ్రక్కునన్ రజతాద్రికిం
దరలఁగావలె నంచుఁ జెప్పెఁ దమ్మిగద్దియ డిగ్గినన్. 65

సీ. ఒఱగంటమెఱుఁగెక్కనొఱయుముంగఁగలతెక్కఁ బొన్నంచుపక్కెరయుదుటుసూపఁ
దళుకుకారు మెఱుంగు దొలఁకుముక్కు మెఱుంగు పగడపునొసపరిజిగిచిగుర్ప
సంజకెంజిగి నేలు చరణయుగ్మముడాలు వలయాంపువింతచెల్వంబు సూప
ముక్కున నసియాడుముదురుతామరతూఁడు ముత్యాలకళ్లెంబుమురువు నెఱప
తే. గళుకుమెఱుచాయ లుభయభాగములయందుఁ
జిలికి జగజంపుజల్లులచెలువు నింప

మలయు రాయంచకొదమసామ్రాణి నొక్క
సాది దెచ్చినఁ జూచి ప్రసాది యగుచు. 66

మ. ఎలమి న్బంగరుతెక్కపక్కెరహుమాయీ తేజి దాటించుచు
న్నలుమోమయ్య హుటాహుటిం గదలెఁ జెంతం జేరి జేజేలరా
యలు సాహేబాయని హెచ్చరింప సుభటోద్యత్ఖడ్గకాంతిచ్ఛట
ల్వలిపెంపుం దెలిచల్వపావడలువైవ న్దుందుభుల్మ్రోయఁగన్. 67

శా. ఈలీల న్సురలెల్లరు న్గొలువ వాణీశుండు శీఘ్రంబుగాఁ
గైలాసంబున కేగి శంభునకుఁ దత్కార్యం బెఱింగించిన
న్వాలాక్షుం డొక కొంతసేపు మదిలో భావించి వైరోచని
న్దూలింపన్ హరి వేఁడఁబోదమని తోడ్తో సంభ్రమం బెచ్చఁగన్. 68

ఉ. గుబ్బలిపట్టిగబ్బివలిగుబ్బల జొబ్బిలుతావికుంకుమం
గబ్బికొనంగఁ జాలు నెదఁ గప్పిన బెబ్బులివన్నెపచ్చడం
బబ్బురమై తనర్పఁ బ్రమథావలి యుబ్బుచు వెంటనంటఁగా
గిబ్బవయాళితేజి దుమికించుచు వచ్చె మహేశుఁ డత్తఱిన్. 69

క. ఈరీతి సకలనిర్జర, వారము గొలుచుంగ భవుఁడు వారిజభవుఁడున్
క్షీరాంభోనిధితీరముఁ, జేరి నతుల్సలిపి నుతులు చేసిరి భక్తిన్. 70

సీ. ఎయ్యదిప్రకృతివిహీనమై సచ్చిదానందనిత్యప్రపూర్ణత వెలుంగు
స్వగతసజాతివిజాతీయభేదముల్ గాంచు నెయ్యది సర్వకాలమునను
జీవేశ్వరాఖ్యలఁ జెలఁగు నెయ్యది యవిద్యయు విద్యయు నుపాధియై తనర్చు
జ్ఞానంబు జ్ఞేయంబు జ్ఞాతయుఁ దానయై వర్తించు నెద్ది సర్వంబునందు
తే. నట్టివేదాంతవేద్య మాద్యంతరహిత, మమలయోగీంద్రనిష్ప్రపంచాభిధాన
లక్షలక్షిత మపవర్గలక్షణంబు, నైనబ్రహ్మంబు మూర్తమై యలరుఁ గాఁత. 71

సీ. ఎవ్వాఁడు 'తత్త్వమసీ'తి వేదాంతవాక్యంబు వాచ్యార్థమై యలరుచుండు
నెవ్వానికనుసన్న నీచరాచరములం బుట్టించు మాయ యద్భుతముగాఁగ
నెవ్వాఁడు వరయోగిహృదయాబ్జమునఁ బరంజ్యోతిస్స్వరూపుఁడై యొప్పుమిగులు
నెవ్వాఁడు లక్ష్మీసమేతుఁడై క్షీరాబ్ధి ఫణిరాజుశయ్యపైఁ బవ్వళించు
తే. నెవ్వఁ డఖిలజగత్త్రాణహేతుభూతుఁ, డెవ్వఁ డానతసజ్జనాభీష్టదాత
యెవ్వఁ డఖిలగుణాప్పర మెంచ నట్టి, శ్రీసుధానేత సాక్షాత్కరించుఁగాఁత.

వ. అని యివ్విధంబున నంభోజసంభవశంభుదంభోళిధరప్రభృతు లదంభగంభీరవ
చోనిగుంభనంబులం బొగడుచున్న సమయంబున. 73

సీ. దంతిమహాపద్మధనదత్తుఁ డగువాఁడు పద్మాప్తపత్త్రవిభ్రమమువాఁడు
కరగతశంఖచక్రవిజృంభణమువాఁడు మకరకుండలదీప్తి మలయువాఁడు

భావికచ్ఛపరూప భావకుం డగువాఁడు శ్రీముకుందాఖ్యచేఁ జెలంగువాఁడు
ఘనసారకుంద చందనకీర్తిగలవాఁడు నీలమేఘచ్ఛాయ నెగడువాఁడు
తే. శ్రీవరఖ్యాతిచే విలసిల్లువాఁడు, శ్రితనవనిధానరీతి వర్తిల్లువాఁడు
నఖిలలోకైకరక్షకుఁ డైనవాఁడు, హరికృపామయమూర్తి ప్రత్యక్షమయ్యె. 74
తే. ఇట్లు ప్రత్యక్షమయిన సర్వేశ్వరునకు, నుని సాష్టాంగమెఱఁగి బ్రహ్మాదిసురలు
నిర్భరానందమగ్నులై నిలిచియున్న, వారిఁ గనుఁగొని యాదానవారియనియె.
సీ. ఒకముఖంబున సృష్టియొడఁగూడదే విచారమున వచ్చితి వేమి కమలగర్భ
ధరణి క్షైక్షుం బెందు దొరకదాయెనె చిక్కి సగమైతి విదియేమి చంద్రమౌళి
వేయిభంగులను గావించెదాలోచన క్రమము స్వాస్థ్యములేదె ఖచరనాథ
వెసలనొందినయట్టి తీరుగానఁగవచ్చెఁ బలుకాడరేమి దిక్పాలురార
తే. పెక్కువగ లొందెద వదేమి బిసరుహాస్త, చిన్నవోయెద వదియేమి శీతకిరణ
యితరసుమనస్సులార మీరిటులువాడి, యుండ నేటికి నామోద ముడిగి యనిన.
తే. అంబురుహగర్భుఁ డనియె లోకైకనాథ, సహజమే సృష్టి యేమియు సాగనీక
బలి నిలింపులనెల్లఁ బంపంగఁ దొడఁగెఁ, గించిదవశిష్టమయ్యె స్వర్గికుల మనిన.
క. ధననాయకసఖుఁ డిట్లను,వనజోదరక్షైక్ష మేది నస్సుధాస్థలిలో
జనమెల్లబలిరుపాభా, జనమయ్యె న్నిక్క మనిన శక్రుం డనియెన్. 78
తే. స్వాస్థ్యమెయ్యది జలజాక్ష శక్తిమెఱసి, నాఁడె స్వర్గంబు గైకొనినాఁడు బలియె
యెన్నిభంగులఁ దలఁచిన నేమి గలదు, స్వామివారికృపాకటాక్షంబు లేక. 79
తే. అనినఁ దక్కినదేవత లనిరి భక్తి, జైత్రగతిమించు వైరి మాజాతికెల్లు
గలుగు నామోద మింకేటు ఘనుఁడవైన, నీకృపామృతవర్షంబు లేక శౌరి. 80
తే. అనిన విని వానిజోదరుఁ డాదరమునఁ, గలిమిబలిమిని నీకు లోకములయందు
నీడుజోడును లేదుగా యింద్ర యేల, పలుకనోడితి వన వజ్రపాణి పలికె. 81
క. సర్వేశ్వర వినిపించెద, సర్వము విన నవధరింపు సంపదలెల్లన్
దుర్వారతరదురాగ్రహ, దుర్వాసశ్శాపమునను దోయధిఁ జేరెన్. 82
తే. కాన నిశ్శ్రీకమైన నాకంబునందు, నిర్వహింపఁగ లేనైతి నీరజాక్ష
కలిమి సాలనివారికి బలిమి గలదె, యింక నెయ్యదిబుద్ధి సర్వేశ యనిన. 83
క. ఔనోయి యింద్ర నామొద, పైనుండెడు రమను గానఁ బ్రణయపుటలుకం
బూని యెటు నిల్చెనో యని, యేనుండితిఁ గాన జలధి కేగుట యెఱుఁగన్. 84
ఉ. అక్కట లక్ష్మిఁ బాసి క్షణమైనను నేను వియోగవేదనం
జిక్కఁగలానె యెట్లయిన శ్రీతరుణీమణి వచ్చునట్లు గా
నొక్కయుపాయ మెంచవలె నూహ యొనర్చితి లక్ష్మిరాకకున్
గ్రక్కున వేల్పులెల్ల నమరత్వముఁ బొందుటకున్ సురోత్తమా. 85
తే. కవ్వముగఁ జేసి మంథరక్ష్మాధరంబు, వాసుకినిఁ ద్రాడుచేసి దుర్వారశక్తి

జలధిమథియింపుఁ డందునఁ గలుగు నమృత,మబ్జగేహినిపొడము సత్యమ్ము సుమ్ము.
తే. అదియునుంగాక యైరావతాదు లబ్ధిఁ బొడముఁ బోయిన వెల్లను బూర్వసరణి
నింత యత్నంబు సేయ నీ కేల దేశ, మునను గూడదు దైత్యులపొందు లేక. 87
క. బలవంతు లైనదైత్యులు, గొలువఁగ నున్నాఁడు బలినిఁ గూర్చుక కలశీ
జలధిమథియింపుఁ డమృతము, గలిగిన తర్వాత వానిఁ గడవఁగవచ్చున్. 88
తే. వినవె యహిమూషకన్యాయమున ధరిత్రి
నాక్రమంబున నమరేంద్ర యనురవిభుని
తోడ సంధింపు మని పంపెఁ దోయజాత
నాభుఁ డరుదెంచె వైకుంఠనగరమునకు. 89
సీ. కాకోదరస్వామి ఘర్షించుఁ బలుమాఱు వలిగాడ్పు దనుఁజేరవచ్చె ననుచు
శుకనారదాదులఁ జూడంగనొల్లఁడు శుకనారదాఖ్యులఁ జొప్పడుటను
దెలివిమైఁ దనకన్నుఁ దెఱచి దృష్టింపఁడు వామాక్షిరుచులు తీవ్రంబులనుచుఁ
దనదు పేరిచ్చి పెంచినమాధవుని జెట్లపాలు గమ్మంచు శాపం బొసంగుఁ
తే. గన్నకొడుకును బగవానిఁగాఁ దలంచుఁ,దను విపాండిమ నీశ్వరత్వంబుఁ దెలుప
భృగుసుతాయోగసంతాపపీడ్యమాన, మానసుం డగుచుండె నమ్మాధవుండు.
ఉ. అంతట నాదివస్పతి బృహస్పతిచెంతకుఁ జేరవచ్చి మా
ళ్యంతరకాంతమార్తికవిభాంబులు పాద్యముగాఁగ మాలికా
దంతురభృంగఝంకృతు లుదంచితమంత్రము లై చెలంగ న
త్యంతవినీతిఁ దత్పదములందుఁ గరాబ్జము లుంచి యిట్లనున్. 91
మ. భవదాశీర్వచనప్రభావమునఁగా ప్రత్యర్థిదైతేయరా
ఢ్దవలేపాంధతమోవిలేపకరణోద్యద్దివ్యతేజోమృషా
రవివిద్యోతవికాసి మత్కరశతారం బందు నిల్చెక్ రథాం
గివలె న్నిర్జరమర్త్యనాగపదలక్ష్మీకాంత వాచస్పతీ. 92
సీ. దేవతావళికెల్ల జీవభూతుఁడ వౌట జీవాఖ్య నీకుఁ బ్రసిద్ధమయ్యె
వాణి నీకే వశంవదయై చెలంగుట గీష్పతినామము కీర్తిఁగాంచె
బుద్ధియే మీరూపమునఁ బ్రవర్తింపఁగా ధిషణాభిధానంబు దేజరిల్లె
నహిభయపరిహర్త వౌటచేఁ జిత్రశిఖండిజాతాభిఖ్య గణనఁగాంచెఁ
తే. దండ్రివలె మమ్ముఁ బ్రోవఁ దత్త్వంబు చెల్ప
నోర్పుకతమున గురునామ ముచితమయ్యె
నీమహత్త్వంబు నాకు వర్ణింపఁ దరమె
జలధిగాంభీర్య దేవతాచార్యవర్య. 93
ఉ. ఇప్పు డదేమొ నాదుదురదృష్టమునన్ బరిభావమొందినా
నెప్పుడు నీకటాక్షబల మెంచుట నేభయమంద నింక మీ

కప్పులలాశిభర్త హితుఁడౌట కుపాయము సూడఁదీరుగా
కిప్పని నిర్వహింపఁగలరే యన నాయన వజ్రి కిట్లనున్. 94

క. నిస్సత్త్వుఁడ నీ వతఁ డతి, దోస్సారుఁడు మాకు సంధిదొరకించుటకుఁ
దుస్సహము "త త్తయో రుభ, యో స్సంధి" యనంగ వినవె యోదివిజేంద్రా.

క. ఐనను నాచేనగుగతి, నానావిధములను దనుజనాథుఁడు నెయ్యం
బూనఁగఁ జేసెద నని తాఁ, బూనుక చనియెఁ సుపర్వపుంగవుఁ డంతన్. 96

క. ఒకపర్వతగుహ డిజ్జా, యకసంయుతుఁ డగుచు గురునియోగమనము సూ
చుక యున్నతఁడుఁ శుభసూ, చకములతో గురుఁడువచ్చి శక్రున కనియెన్. 97

సీ. అమరేంద్ర నీవంప ననుకంప జనియింపఁ బోలదిండి నెలదారిపురము సేరి
వెలిహజారంబున నిలిచి గొల్లలునిల్పఁ బలికి నేనచ్చుట దెలుపుఁడనుచు
నవరసంబులవారి ననుసరించిన వారు సమయంబు గా దని జాగుసేయ
మంత్రుల కెఱఁగింప మంచిదె యనుటగా కెవ్వరుఁ దెల్ప రదేమొ కాని

తే. యసురపతి తన్ను రమ్ము పొమ్మనఁగ నిచ్చ
కములు చేసుక తిరిగెడు గాయకుండు
కలహభోజనుఁ డతనికిఁ దెలియఁజెప్పి
నన్నుఁ బిలుపింపఁగా నేను నిన్న రేయి. 98

తే. సమ్ముఖమునకు వచ్చుచుఁ జనుచునుండు, గరుడగంధర్వ యక్షరాక్షససుపర్వ
బలము లెల్లెడఁదోలఁగ ద్రొబ్బఁగవశంబు, గాని కక్ష్యాంతరంబులు గడచి యవల.

తే. మయవినిర్మితనవరత్నమయసభాంత, రమునఁ జెలువొందు భద్రభద్రాసనమునఁ
గనకశైలాగ్రనీలమేఘం బనంగ, నిండుకొలువున్న బలిదైత్యనేతఁ గంటి. 100

తే. నన్నుఁ గనుంగొనినప్పుడె వినయమునను, లేచి కూర్చుండు మనెడి నిలింపవైరి
చేరి యాశీర్వదించినఁ జేయిమొగిచి, రమ్ము కూర్చుండు మనఁ డెంతరాజసంబొ.

తే. అపుడు మన నారదుండె నెయ్యంబుమీఱ
రా బృహస్పతి యిందురా రమ్మటంచు
నొదిఁగి చోటియ్య నందుఁ గూర్చుంటి నొదిఁగి
యివ్వలవ్వల దైత్యు లట్టిట్టుఁ ద్రోయ. 102

వ. అంత. 103

సీ. బలపాకనముచిజంభపులోమముఖ్యదైత్యులమనవికిఁ జెవియొగ్గి వినుచుఁ
జేరి వినీతి నాశీర్వాదమొనరించు గౌతమాదులను గ్రేఁగంటఁ గనుచుఁ
దనధాటిపదము లందమున విన్పించుగంధర్వుల కుడుగరల్ దయ నొసఁగుచు
నవధారుదేవ వేశ్యాభుజంగయటంచుఁ గంచుకు ల్పొగడ నుత్కంఠవినుచు

తే. హారిహారాదులతోఁ బోర నలవిగాదు
మాను మనుశుక్రుతో మఱుమాటలుడిగి

కలవె యేమైన వింతవార్తలు దివంబు
నందు నారద యనుచు నయ్యసురవిభుఁడు. 104

క. ననుఁ జూచిన నేనాతనిఁ, గనుఁగొని "సౌభ్రాత్రమస్తు ఘనతరతేజో
వనజాత హితోజ్జ్వలభూ, వనజాత దితిప్రసూత వర" యని మఱియున్. 105

మ. బలిదైత్యేశ్వర తావకీనపరిశుంభత్కీర్తి తేజోరుచుల్
దళమై లోకము లాక్రమింపఁగ సుధాధామోష్ణధామాగ్నిమం
డలము ల్నీరుచులై చనఁ గ్శివుని కంధత్వంబు ప్రాపించినం
గులకాంతామణి చెట్టపట్టుకొని యేగు న్వీథిభిక్షార్థియై. 106

మ. అనిన న్నవ్వుచు దైత్యభర్త సురలోకాచార్య యేమీ ప్రయో
జన మన్న న్మఱియేమి లే దఖిలముం గ్సంపన్నమై యుండు నీ
ఘనకారుణ్యకటాక్షవీక్షణమునం గాంక్షింప నేమున్న దై
నను విజ్ఞాపన మొక్కఁ డున్న దవధానం బొప్ప నాలింపుమా. 107

తే. అమరపతి నేఁడు నీదునెయ్యంబుఁ గోరి, నన్నుఁ బంపిన వచ్చితి నాయమగుట
నన్నదమ్ముల కేల వృథాహవంబు, గలసి యుండుట మే లెల్లకార్యములను. 108

వ. అనిన విస్మయమానమానసుండును స్మయమానవదనుండును నగుచు విరోధి
స్మయమానహరణబలి యగుబలి యి ట్లనియె. 109

తే. నాట్య మీక్షింప నే నొకనాఁడు రంభ, నంపు మని చెప్పి పంప హాస్యంబు చేసి
కదలికాతరు వంపినకండక్రొవ్వు, దీఱ నే నేఁటికైన నద్దేవపతికి. 110

క. వినుము బృహస్పతి యిఁకనై, నను భక్తిని నన్నుఁ గొలిచినను మన్నింతుం
దన నేరము గాఁ దన్న, న్వననేరము తోడితెమ్ము వేగమె యనినన్. 111

క. వచ్చితి నిచ్చటి కేను వి, యచ్చరకులనాథ వింటివా బలివాక్య
మ్మిచ్చకువచ్చినరీతిం, జెచ్చెరఁ గావింపు మేమిచెప్పుదు నింకన్. 112

సీ. హస్తీంద్రకుంభంబు లప్పళించుకరంబు దనుజపాదము లొత్తననువుపఱుపు
సురకిరీటముల నుంచుపదంబు దైతేయనాథుతేజీవెంట నడవనేర్పు
వందిమాగధులకై వారంబు వినుచెవి విబుధారిరాకొట్టు వినఁగనేర్పు
హరియింతుఁ బాలింతు ననుమాటలయ్య జియ్యయటంచు వినయోక్తులాడఁగఱపు

తే. మాబలీంద్రునితోడినెయ్యంబు గోరి, తేని యీరీతి సేవకవృత్తి గాని
దొరతనంబులు మెఱయింప దొరకవింక, నీకు నెటువలెఁ దోఁచునో నిర్జరేంద్ర.

వ. అదియునుంగాక నేను నిలింపవైరిచేత నంపించుకొనివచ్చునెడ మార్గంబున
నారదుంగాంచి నేవచ్చినవెనుక నచ్చటివిశేషంబు లేమి యనియడిగిన నతం
డి ట్లనియె. 114

సీ. మనకు వారికి నైకమత్యంబు గలుగునే పాసఁగ దటంచు జంభుండు నొడివె
వైరులయందు విశ్వాసంబు గావింప న్యాయంబుగాదని నముచి పలికెఁ

గపటంబు గాని నిక్కంబుగా నిది నమ్మఁబోకుఁడి యంచును బాకుఁ డనియె
నామాటనిజమె యీయమరులతో సంధి కీడటంచును హాయగ్రీవుఁ డాడె

తే. దనుజనాయకుఁ డివియె యోజనల తెఱఁగు
విబుధనాథుండు మానంబు వీటిఁబుచ్చి
కొలువవచ్చిన నన్నను బిలువరాదె
యింతకన్నను బ్రాభవం బేది యనియె. 115

చ. అన విని విప్రజిత్తి దురహంకృతితో నిదియేటిమాట వృ
త్రుని హితుఁడై వధించె నసితో దితిగర్భము సొచ్చి యింతయు
న్వినియుండి యించుక వివేకము లేక సురేంద్రుమైత్రిఁ గో
రిన నగరే నిశాచరవరేణ్య యటన్న బలీంద్రుఁ డిట్లనున్. 116

తే. ఎట్టివారలు శరణన్న నేలవలయు, వీరధర్మంబు గావున విప్రజిత్తి
కావవలదన్న శీరులఁగాఁ దలంప, రేల యీయోజనలు మానుమింక ననియె.

క. అని నారదముని దెలిపెను, విను మటుగావున నిశాటవిభుఁ డెటులైన
న్ననుఁదనభృత్యునిఁ జేయంగనె తలఁచినవాఁడు చూడు కార్యంబింకన్. 118

మ. సమదైరావతకుంభిజృంభిత శిరస్సంస్ఫాలనప్రాపితో
త్తమసింధూరవిభాతి పాటలితహస్తంబుల్ శయాళుద్యుష
ద్విమతాంఘ్రిద్వయమర్దనంబునను దావృక్శోణితామ్రేడితం
బమరం గాంచవె యింక నోయమరనాథా యెట్లు సైరించెదో. 119

తే. దైవగతి యెవ్వరికి దాఁటఁ దరముగాదు
చింత సేయంగవల్వ దావంతయేని
బలికిఁ గప్పంబులిచ్చుట గొలుచుటయును
న్యాయ మటువలెఁ గావింపు మమరనాథ. 120

క. అన వెచ్చనూర్చి యవుఁగా, కని యనిమిషవిభుఁడు దిగ్వరాన్వితుఁ డౌచుం
దనబలములతోడ బలీం, ద్రునిసమ్ముఖమునకు వచ్చి తోరపుభక్తిన్. 121

క. దేవేంద్రుఁడు హయశతమే, ధావభృథస్నాతపూత మగుమస్తకముఁ
దేవాభియాతిపదరా, జీవభ్రమరంబుగాఁగఁ జేసినయంతన్. 122

చ. ఉరుమణిపీఠి నిండుగొలువుండు నిశాచరనాథుపాదపం
కరుహములందుఁ గోకములకై వడి నంచలరీతిఁ దేంట్లవై
ఖరిఁ దులకించె నిర్జరశిఖామణిమౌళిఁ దనర్చుజాతికెం
పురవలు సిద్ధపుండరీకముక్తము లెచ్చుకిరీటిపచ్చలున్. 123

వ. అంత. 124

మ. సముఖాయంచును వేత్రహస్తులు వచింపఁ డిగ్గనం లేచి య
య్యమరారాతి యహార్యపక్షహరణాహంకారి లే లెమ్మటం

చమితోత్సాహముమీఱ నెత్తె సురరాజ్యశ్రీకచాకర్షణ
క్రమపాండిత్యకలాపిచండిలభుజాకాండంబులం గొబ్బునన్. 125

ఆ. ఎత్తి కౌఁగిలించి యీవేల మ్రొక్కెదు, పెద్దవాఁడ వనుచుఁ బ్రియముమీఱ
భద్రపీఠినెక్కి పార్శ్వభాగంబున, నొక్కచిన్నిగద్దె నుండఁ బనిచి. 126

ఉ. అంబకు సేమమే మనజయంతుఁడు లెస్సయి యున్నవాఁడె హ
ర్షంబె శచీవధూమణికి సర్వసురల్ సుఖమున్నవారె స్వ
ర్గంబున కేవిరోధమును గాదుగదా భవదాగమంబు సౌ
ఖ్యంబె యటన్నఁ గాంచి కులిశాయుధుఁ డిట్లను దైత్యభర్తకున్. 127

ఉ. ఈకరుణాకటాక్ష మొకయించుక నాపయినిల్పి యున్నచో
నేకడ మేలుగాక వగపేటికిఁ గల్గెడు దానవేంద్ర యై
నా కల దొక్కవిన్నపము నాకు సురాధిపనామమేల నీ
వే కులకర్తవై సురల నేలుము దైత్యుల నేలువైఖరిన్. 128

తే. నేను నీసమ్ముఖమ్మున నిలిచియున్న, వారిలోపల నొకఁడనై వలయుపనికి
నిందు నందును దిరిగెద నిదియె నాకు, మనవి కట్టడిగావింపు మనిన నతఁడు.

సీ. లెక్కలు లిఖియింప లేఖకాధీశుండు పాకంబుగావింపఁ బావకుండు
దండధరుండు ముందఱబరాబరిసేయఁ జరుఁడై చరింప నిశాచరుండు
నీరధీశ్వరుఁడు పన్నీటిగిండి ధరింప మృగవాహనుఁడు తాళవృంతమూన
సర్వస్వమును విమర్శనసేయ శ్రీదుండు భూతాళిఁ గొలిపింపభూతభర్త

తే. ఖరరుచి సహస్రకరదీపికలధరింపఁ
బొసఁగ విడెమీయ శతపత్రపూగహారి
కడమవేల్పులు దగునూడిగములు సేయఁ
గట్టడ యొనర్చి పొల్చె రాక్షసవిభుండు. 130

సీ. విడెముచొక్కున నొక్కవేళఁ జొక్కినఁ దనచేలచెఱంగునఁ జెమటఁ దుడుచుఁ
గొలువుననుండి డిగ్గునడిగ్గునంతలో దండకై చేరి కైదండ యొసఁగుఁ
జనవరియై వడి జాఱెడు రత్నభూషణము లప్పటికప్పు దక్కఁ బెట్టుఁ
బేర్కొనితనుఁ బేరఁబిలిచిన స్వామి యేమానతిచ్చెద రంచునిల్చుఁ

తే. జూచి వలదన్న మానక సుకటివిసరు, నేమి మాటాడినను నుతియించు మిగులఁ
జిటికెలిడు జృంభణంబునఁ జేరి దివిజ, వైరి కగదారి యిచ్చకదారియగుచు. 131

క. ఈనయమునఁ గడునెయ్యము, గా నుడుపఁగ విశ్వసించె ఖచరాధీశుఁ
దానవనాథుఁడు చిత్తము, రా నడచినవారె హితులు రాజుల కెల్లన్. 132

తే. అంతనొకనాఁడు పూర్వదేవాధినేత, సుముఖుఁడై యున్నవేళను జూచి యింద్రుఁ
డాప్తమంత్రులతోడ నెయ్యంబు సలిపి, పలికె నిట్లని సవినయఫణితి మెఱయ.

ఉ. ఈమదమత్తవారణము లేజవనాశ్వము లేరథోత్కరం
బేమధితారిపీకభటు లేదురతిక్రమవిక్రమక్రమం
బేమహనీయకీర్తి గలదే త్రిజగంబుల నీకెగాక యా
రా! మునుసన్నవారి కిఁక రాఁగలవారికి నున్నవారికిన్. 134

ఉ. ఇన్నియు నొంగదా దితిసుతేశ్వర దేహ మనిత్యమౌట సం
పన్నత నిత్యమంచుఁ దలఁపంబనిలే దటుగాన సంశయా
పన్నత నొందె నామది యుపాయము గల్గున నిత్యతాప్తికిం
గ్రన్ననఁ గల్గెనేని మెఱుఁగ న్వలయుం బగియున్న యోజనల్. 135

తే. క్షుత్పిపాసాజరావ్యాధిశుష్యమాణ,కాయమున లేదొకింతసౌఖ్యంబు దేహి
కది సవిస్తరంబుగఁ జెప్పెదను వినుము,దివ్యతేజస్సనాథ దైతేయనాథ. 136

చ. కనుఁగవఁ జీకటుల్ గవియఁ గర్ణపుటంబుల దిమ్ము గ్రమ్ము మిం
చునుజఠరాగ్ని దుర్బలత చొప్పడు నంగములన్ శిరంబునొ
చ్చునితర భోగ్యవస్తువులు చూడ సహింపదు మాటమాత్రమా
డను మరిపుట్టి దాఁకటఁబడ న్వశమే క్షణమైన నేరికిన్. 137

తే. పెదవి పేర్చెత్తు నాలుకపిడుచగట్టు, గొంతు తడిలేయు నక్కొండుఁ గొంతతడవు
దాహమున కుదకము లేక తడసెనేని, కలదె మఱి యంతకన్న దుఃఖంబు జగతి.

తే. అన్నపానంబు లొకయింత యధికమైన,తఱి నజీర్ణంబ యైనఁదా దొరయుశ్లేష్మ
పైత్యవాతాదికజ్వరబాధ లవియ, విషమహేతువు లగుపథ్యవిరహితములు.

తే. కలుగునూఱేండ్లలో నర్ధకాల మపహ
రించు నిద్రయె యానిద్ర జేపుమాపు
మానియుండిన జాడ్యంబు మేనఁ బొడముఁ
గన్నుఁగవయందు నరుణిమ గడలుకొనును. 140

సీ. ఇంతకన్నను దుఃఖ మింకనొండు లేదని తెలుపుచందంబునఁ దలవడంకఁ
గనుఁగవఁ బొరలు గప్పెనొ లేదొ చూత మన్పోలిక నడలి కన్బొమలు వ్రాల
యౌవనస్తంభ హైన్యంబున దేహంబు కుమతిగుడారునాఁ గుదియఁబడఁగ
స్వచ్ఛవృత్తిని దనర్చంగ ముక్తములగు భాతి నొక్కట ద్విజపఙ్క్తు లురుల
తే. ఘనజరాభూతహుంకృతి నెనయ దగ్గు, నరలసద్వృత్తికర్ణనిస్స్ఫురణ నొగుల
వృద్ధభావంబు వచ్చినవెనుక జనున, కేమిసౌఖ్యంబు గలదు దైత్యేంద్ర చెపుమ.

క. ఇదిగాక శమనకృత్యం, బిదమిత్థం బనఁగఁ గూడ దీదృశదుఃఖా
స్పదమగు దేహంబున నె, మ్మది సుఖయింపంగ సులభమా యెవ్వరికిన్. 142

వ. అటుగాఁబున జఠరజఠరశగమాన వనదహనప్రభావ ధారణాతుధావ్యథాముధా
విధానావధానవిధావిధానంబును, ముఖజల బిలపల్వల సరసతాపనోదన భీష్మ
గ్రీష్మ విలాస పిపాసానిరాసంబును, ప్రపంచపదార్థ ప్రజ్ఞానప్రతిబంధకబంధుర

రజోనిద్రాముద్రావిద్రావణంబును, నానామయాకృతిపురాకృతదుష్కృతిమరీచి
కావికృతినిరాకృతికృతియును, సంగరాజ్యజీకరణవిజయయాత్రాజీర్ణజరాబల
నిరోధకంబును, దేహజీవనీరక్షీరభేదవిధానమాంసలహంసజాతపలాయనమం
త్రోపదేశదేశికంబును, సుమనోవిలాసనిత్యయౌవనవనవికాసకారణంబును, భో
గినీభోగవిభేదాదరమయూరనర్తనప్రవర్తకంబును, శృంగారరసప్రధానప్రభా
వప్రభాప్రవాహప్రకామప్రవర్ధనప్రక్రియాప్రవీణంబును నై, ప్రావృషిజపయో
జప్రసృతామృతంబు చందంబున నందం బగునమృతంబు నంతరించినం గాని గా
త్రంబు యథేష్టభోగంబులకుం బాత్రంబు గాదని తలంతు నందుల కొక్క
యుపాయంబు గల దది విన్నవించెద నాకర్ణింపుము. 143

తే. కవ్వముగఁ జేసి మందరక్ష్మాధరంబు
వాసుకినిఁ ద్రాడు చేసి దుర్వారశక్తిఁ
గలశవారాశిఁ ద్రచ్చినఁ గలుగు నమృత
మనుచు హరి యానతిచ్చె మున్ సురనాథ. 144

క. నావుడు నప్పుడె యమృతము, సేవించినరీతి మిగులఁ జెలఁగుచు సభలో
దేవాదులెల్ల బళిబళి, దేవాధిప మంచియుక్తి దెలిపితి విచటన్. 145

తే. అట్టు లమృతంబు గలుగఁ బా లధికముగను
నీకు నొసగెద మిందు సందియము వలదు
తగినయత్నంబు సేయుము తడవు సేయ
రాదు వినమే "శుభస్య శీఘ్రం" బనంగ. 146

క. అని యుత్సహించి యాడెడు, దనుజులవాక్యములు దేవతాపతి పలుకు
ల్విని సమ్మతించి మంచిదె, యని బలియును వారిఁ గూడి యప్పుడె కదలెన్. 147

తే. కదలి మదమత్తమాతంగకదలి చంద్ర, కదలి నమరావతీవనకదలి నెనయ
రంగదరిభంగ సంగరరంగచంగ, తుంగచతురంగసేనాతరంగుఁ డగుచు. 148

క. ముందరఁ జనిచని కాంచె, స్కందరముం దుష్టసత్త్వమయకందరమున్
సుందరమున్ శిఖరశిఖా, మందరమున్ దివ్యనవ్యమణిబృందరమున్. 149

క. కనుఁగొని యిదిగద మందర, మని యడిగిన బలికి నింద్రుఁ డనియె న్నిజవా
హన ఘనగర్జారవలం, ఘనజాంఘికనవరసార్థగంభీరోక్తిన్. 150

మ. కనుఁగొంటే దనుజేంద్ర తావకజయాంకప్రౌఢిగీతాళి వే
డ్కను గంధర్వవధూమణుల్ సతతమున్ గానంబు సేయం గరం
గిన వానీటను బొంగి నిర్ఝరము లేగె న్వార్ధికాత్మీయునొ
క్కని రక్షించె నటంచు వృద్ధి నొసఁగంగా నెంచెనో శైలమున్. 151

చ. అనఁ జిఱునవ్వునవ్వి దనుజాధిపుఁ డిట్లను నో నగారి నీ
యనుపమబాహుశక్తి దెలియ న్వివరించెదు శైలపక్షభే

దనచతురత్వము న్నొడివి తజ్ఞుఁడవౌ నన స్వామి కెట్లుదోఁ
చెనొ యటులేగణింపుదనె చిత్తమెఱుంగదె యంచు నింద్రుఁడున్. 152

తే. నీయంతవాని కుపకృతి, సేయఁగలిగె నాకటంచుఁ జెలఁగుచు గిరిరా
జీమెడ నిర్మలనిర్ఝర, తోయాఖ్యముపత్రుధార దోఁగెడుఁ గంటే. 153

క. అసురనాయక తనదుగహ్వరము సూపఁ,దలఁచి చెంగావిగప్పిన చెలువు మెఱసెఁ
దురగఖురధూత మగుచుఁ గెందూళిపొడమ,నందమై మించు నీమందరాచలంబు.

మ. బలిదైత్యేశ్వర కంటె మీగిరిదరీభాగంబుల న్వేడుక
ల్వాలయం గ్రీడలుసల్పు కిన్నరసతుల్ జ్యోతిర్లతాదీపముల్
జ్వలియింపం దిలకించి సిగ్గున నురోజక్షౌమచేలాంచలం
బుల వారింతురు చూచి నవ్వఁగఁ బ్రియు ల్ముగ్ధత్వము న్మెచ్చుచున్. 155

మాలిని. మృగధరమృగనాభీస్పృష్టగండోపలంబు
ల్భుగభుగయనుతావు ల్వాసెన్నీమందరాద్రి
న్మృగయువరమృగాక్షీవృత్తవక్షోజకుంభా
త్యగణితతులితత్వావాప్తిఁగంటే బలీంద్రా. 156

ఉ. దానవనాథకంటె వసుధాధరరాజము మౌళిభాగసం
దానితతారకాకుసుమదామము గైరికకుంకుమంబు సం
ధ్యానితమేఘవర్ణరుచిరాంబర మించుగమించె నెంచఁగా
సానులకూటముల్ గలుగుజాణలు నీటులు వెట్టకుందురే. 157

వ. అని యనితరసాధారణసుధామధురవివిధవచోరచనల నవ్వసుధాధరంబు విను
తించు సుధాశనాధినాథునకు విబుధవిరోధిమూర్ధన్యుం డిట్లనియె. 158

తే. ఔర మనరాక కేలరి మిన్నంది యున్న
దీనగేంద్రంబుఁ గదలింప నెవ్వఁడోపుఁ
గలఁడె యటువంటిబలియుఁ డొక్కరుఁడు దేవ
దానవులలోన నన బలదైత్యుఁ డనియె. 159

తే. అసురనాయక నీధృతి కళికి క్రుంగి, కుతల మంటినమందరక్షోణిధరముఁ
బెల్లగించుట యిది యొక పెద్దఱికమె, యిందు నెవ్వనిచేతఁ గా దట్టిపనికి. 160

తే. దిగ్గజంబులు మ్రొగ్గ ధాత్రీధరేంద్ర
మడఁగఁద్రొక్కుదు నో లేక యంబరమున
కారవైతునొ తిరిగి నగేంద్రమునకు
తెక్క లొదవెనొ యంచు విరించిచూడ. 161

వ. అనిన విని బలాసురు మెచ్చక జంభుం డిట్లనియె. 162

క. కులపర్వతంబు లేదును, గలయఁగ నమ్మొదళులార్పఁ గలిగిననా క
గ్గలమే మందర మెత్తుట యలమేరువు నేఁ బగల్తునా దైత్యేంద్రా. 163

వ. అని మఱియు శంబరారిష్టనేమిత్రిపురవాసజంభశుంభనిశుంభ హయగ్రీవనముచి
తారక బాణవిప్రచిత్తివిరోచనహేతిప్రహేతిమయమాయావిమాలిసుమాలి
పౌలోమకాలకేయనివాతకవచ వజ్రదంష్ట్రకాలనాభశరభవృషపర్వరాహు
మహిషేల్వల వాతాపిదుర్మర్షణోత్కల మేఘదంభ ద్విమూర్ధ్నకేతుక్రోధవశాది
నానాదనుజయూథనాథులు మందరవసుంధరాధరసముత్పాటనపాటవంబుఁ
దెల్పుచు నబ్బలీంద్రుచేఁ గనకమణిమయభూషణాంబరాదులు బహుమానం
బులు గైకొనుచు మహోత్సాహంబున బాహులప్పళించుచు శంఖమర్దళపట
హభేరీధణంధణధ్వనులకుం బ్రతిధ్వనులిచ్చు మందరకందరంబులకుం గుప్పిం
చుచుఁ బనుం బెకలింపవచ్చుట నిచ్చ నెఱింగి మచ్చరంబునం బెచ్చుపెరిగి
యద్ధరంబుం దమతోడి యుద్ధరంగంబునకుం బంపిన బలంబులో నా దరికు
హరనిర్గత శరభశార్దూలగండభేరుండఖడ్గగవయకంఠీరవ మహోద్దండవేదండ
ప్రచండ భల్లూక శశచమరశల్యభల్లసారంగ సాలావృకవరాహ మహిషమర్కట
మహోరగప్రముఖ జంతునికాయంబుల కాయంబుల కషాయంబు గల్పించుచు
నుపాయంబుల నగ్గట్టుచుట్టువారుకొని యిట్టట్టు మెదలక నెట్టుకొని యొకరొ
కరు కవలించి చూచి కదలకున్నఁ బదుండ్రు నూఱ్గురు వేగురు లక్షకోటి
సంఖ్యాకులుం గూడికొని నలుదిక్కులం డాసి త్రోసి త్రేసియుం గదలింపలేక
యుద్దామనిశితకుద్దాలంబులం బెద్దయుం బ్రొద్దు నాశైలంబు మూలంబు గానంద్ర
వ్వి నెడనెడం బొడముస్థూలోపలంబులు పెకలింపంజాలక యులువకట్టునించి
మించినభుజాటంకంబులనగల్చుతఱి శిలాగర్భంబుల వెడలువర్షాభులఁగని యచ్చెరు
వందుచు నందందసన్నలువైచుచు మఱియునానోపాయంబులం జూచుచు నొకిం
చుకయుం దెమలింపఁజాలక సురాసురజాలంబులు ఘర్మకణజాలకంబులందోఁగు
గాత్రంబులు స్రవన్నిర్ఝరంబు లగు గోత్రంబులం బోల గుహాముఖంబులు
వెడలు గాడ్పులచాడ్పున నాసికారంధ్రంబుల నీరంధ్రంబులై నిట్టూర్పులు బెట్టి
దంబుగా నడర భుజంబుల బలిమి సడల నొడళ్లు జడియ జడిమనిగుడ బడలియున్న
వారలం గనుంగొని. 164

క. బలి యింద్రున కిట్లనునిటు, వలె నూరక యుండఁదగునె వరశైలగరు
ద్ధళనసమర్థుఁడ వయ్యును, భళిభళి దేవేంద్ర యనిన బలి కతఁ డనియెన్. 165

క. బలజంభ ప్రముఖమహా, బలశాలులచేతఁ గానిపని యిట నాచే
నలవడునె దైత్యనాయక, యల వెన్నుని వేఁడఁదగు నుపాయంబింకన్. 166

క. అని వారలఁ దోడ్కొని తాఁ, గనకాద్రికి నేగి యచటఁ గమలాక్షునిఁ ద
త్తనయుం గనుఁగొని సాష్టాం, గనమస్కారములు సేసి కార్యము దెలుపన్.

క. విని నవ్వుచు వనజోదరుఁ, డనియె సురాసురలు మీరలందఱు నొకగ
ట్టు నగల్పలేరె యిఁకనే, యనుచున్న సుధ గాంతు రనుచు నహిపతిఁ దలఁపన్. 168

సీ. తన మహానస నిరంతరసమ్యగాసక్తి కుండలీంద్రత్వంబు కుదురుపఱుపఁ
దనశ్రీవహనసముద్భాసితోత్సాహంబు చక్రిభావమున కౌజ్జ్వల్య మొసఁగఁ
దనభోగినీభోగజనితానుభావలీల భుజంగపుంగవోల్లాస మెసఁగఁ
దనమహాబలసముద్యద్విగ్రహప్రవృద్ధియహీనభావంబు దేటపఱుప
తే. సోమరుచియు ననంతవిస్ఫూర్తి భోగి, ముఖ్యతయు భూమిభరణసముత్సుకత్వ
మరలఁ జెలువొందు నెవ్వఁ డుదారఫణితి,నట్టిశేషాహి వచ్చె నయ్యవసరమున.
క. వచ్చినయచ్చిలువలదొర, మచ్చికతోఁ జేరఁబిలిచి మాధవుఁడు ఫణా
భృచ్చూడామణి మండలి, లోచ్చ్రయ మగలించి వీరి కొసఁగు మటన్నన్. 170
క. పెకలిచి యిచ్చెనఁ జాలుం, బ్రకటితదోశ్శక్తి బెండువలెఁ దెచ్చెద మే
మొకరొకరమె యని దైత్య, ప్రకరంబులు మదముమీఱి పలుకఁగ వించున్.
మందరధరము. మంచిదెయంచును మరుదళనవిభుం,డంచితశక్తిని నఖిలముఁ గొలువం
గాంచనభూధరఘనతరమహిమో, దంచితమందర ధరగతుఁ డగుచున్. 172
క. పరివేష్టించె ఫణీంద్రుఁడు, ధరణీభరణాత్మసామ్యధన్యుఁ డటంచుం
బరిరంభణ మొనరించెను, ధరణీధరమౌళి నను చుదారస్ఫూర్తిన్. 173
మ. ధరణీభారము నే వహింపఁగ మహీధ్రంబయ్యెఁ దానెట్లు మం
దరమం చల్లెనొ నాఁగ నాగవిభుఁ డుద్యత్క్రోధసంరంభియై
పరివేష్టించి యగల్చెఁ దన్నగముత్క్ష్మాభృత్తుంగశృంగాగ్రభం
గురజంఝాలదృషద్ఘలంఘలఘలాఘోషంబు ఘోరంబుగన్. 174
తే. ఇటులు పెకలించి కరముల కెత్తమిగుల,సంభ్రమమున సురాసురుల్ శైలమాని
పట్టఁజాలక మున్నటిపాతు గొనఁగ, కూలవైచిరి మందరకుధర మవని. 175
తే. దానవోచ్చిరి గొంద ఱుత్తటి నగారి, ముఖసుపర్వులు చక్రికి మొఱలువెట్ట
గరుడవాహనమెక్కి యక్కడికి వడిగఁ, దాన విచ్చేసె భక్తవాత్సల్యమునను.
చ. కరివరదుండు వచ్చి ఘనశైలకరాగము మందరాగముం
గరమున నెత్తి పక్షితురగంబు శిరంబున నుంప జాళువా
బురుక తెఱంగునం దనరఁ బొంజిగి తెక్కలు గుందనంపుప
క్కెర హరువూనఁ జంచువునఁ గీల్కొనుచిల్వ ఖలీనమై తగన్. 177
క. హరి గిరి ధరించి యిటువలె, నరగునఁ జన గరుడు వెంటఁ జనలేక సురా
సురులమనమ్ముల సంటిన, వెరవటియవి గుఱుతులూని వెనకకుఁ జిక్కెన్. 178
తే. కోరి బ్రహ్మాండకోటులఁ గుక్షినుంచు, కొన్న విశ్వంభరునిఁ బూనుపన్నగారి
కవనిధర మేమిభారమా యట సురాసు, రులకుఁ జాలవిచిత్రమై యలరెఁ గాక.
తే. నిమిషమాత్రంబులోపల నీరరాశి, తటమునకు నేగి హరిని మందర ముడించి
వెనుకవచ్చు సురాసురవీరవరులఁ,గాంచి యనిపించుకొని యేగె గరుఁడు డంత.
తే. వాసుదేవునియానతి వాసవుండు, సకలదేవాసురాలికి సమ్మతముగ

వాసుకి ననంతశక్తినివాసుఁ బిల్వ, నంపి యిట్లని పలికెఁ బ్రియంబు గులుక. 181

సీ. పొలయల్క నొకవేళఁ బలుకనిపార్వతి వెఱపించి కూర్తువు విశ్వనాథుఁ
బావనబ్రహ్మకపాలమాలికల జోడౌదు వొక్కొకనాఁడు హార మగుచుఁ
బడగమానికపుఁజెక్కడపుఁ గీల్కంకణం బగుదు వొక్కొకయెడ హస్తమునకుఁ
గన్నెగేదగి తేకుకమ్మతావులు వెదయింతు వొక్కొకచాయ నింపుగాఁగ
తే. నెన్నిభంగులఁ జూడ విశ్వేశ్వరునకు, నీవె కావెవ్వరున్నారు కేవలాప్తు
లట్టి నిన్నుఁ బ్రశంసింప నలవియగునె, ప్రణుతగుణగణ్య వాసుకిఫణివరేణ్య.

చ. క్షమ వహియించి శేషుఁడు యశంబుగనెక్క క్షమయు న్వహించి నీ
వమృతము గల్గఁజేసి దివమంతయుఁ బ్రోచిన నంతకన్నను
త్తమమగుకీర్తి గల్గు వసుధాధరమంథము ద్రిప్ప నానుగు
ణ్యముపహియింప గల్గు ఫల మందఱకు న్నరి యింతె వాసుకీ. 183

క. లేయని యింద్రుఁడుసూత్రప్రాయముగా నిటులనాడు పలుకున కెంతే
నీయెడ మెచ్చుచు వాసుకి, యీయకొనియె నంత నిర్జరేంద్రుఁడు గడఁకన్. 184

క. వేవేగ వజ్రధారల, గ్రావము నిష్కంటకముగ ఘనమృగసమ్య
గ్రావముల మించఁ బార్శ్వ, గ్రావంబుల నెల్ల నఱకి కవ్వముచేసెన్. 185

వ. అంత. 186

సీ. ఘనకిరీటంబులు గట్టిగా సవరించి కలితకుండలముల కొలుకు లదిమి
బాహాంగదంబులు పదిలంబుగఁ దొడిగి ముంజేకడెంబులు మొగపు లరసి
యంగుళీయకముల నటకొన్ని ఘటియించి మౌక్తికహారము ల్మట్టుపఱిచి
మొలదట్టి పొరలవంకులు పొంకముగఁజెక్కి పిరిచుట్టి చేలము ల్బిగియఁగట్టి
తే. యంతకంతకు నుత్సాహ మతిశయిల్ల, నుల్లమునఁ బల్లవింపఁగ నొండొకళ్లఁ
బిలిచికొనుచును దమతమ పేరువాడి, కొనుచు దేవాసురులు దుగ్ధవనధిఁ జేరి.

తే. బంగరు మొలకట్టు రంగుమీఱంగనా, నాగభోగ మద్రినడుమఁ జుట్టి
కలశవారిరాశి నిలిపిరి తమసొమ్ము, మొదలువెట్టఁ జుట్టి మోపి రనఁగ. 188

వ. అంత బృందారకులు పమలోన. 189

ఉ. అక్కట దానవేంద్రుఁడు బలాఢ్యుఁడు గాన ఫణీంద్రపుచ్ఛముక్
రక్కసిమూఁక కిచ్చి సుకరంబుగ ఘోరవిషాగ్ని కీలలం
గ్రక్కుఫణాళి మాకొసఁగఁ గాదనరా దిఁక నేమికార్యమీ
దిక్కున నంచు నొండొరులు దీనత మోములు చూచుచుండఁగన్. 190

క. తదభిప్రాయం బంతయు, మది నారసి శౌరి కపటమార్గంబున నో
త్రిదశవరులార రత్నా, స్పదఫణిభోగములు మనము పట్టుద మనుచున్. 191

తే. భోగిభోగశయానుఁడు యాగభాగ
భోక్తలును గూడి భోగీంద్రభోగభాగ

ములుగ్రహించిన నదియాగముగ గ్రహించి
యాగతామర్షమున దైత్యు లనిరి యపుడు. 192

క. క్షితిసుతులము పరపతిత, శ్రుతులము సిద్ధరతపోనిరూఢమహావి
శ్రుతుల మిదిగాక బహు, శ్రుతులము మముఁ జులకసేసిచూడం దగునే. 193

తే. శౌరి మేము కులస్థానపౌరుషముల, నేమిటఁ గొఱంత తెల్పుమా యీసురలకు
వారికన్నను బూర్వదేవతల మగుట, నేమె ఘనులము గామె నీ వెఱుఁగవేమి.

ఉ. శ్రీహరి యెంత యక్రమముసేసితి వాసుకిభోగిభోగ సం
దోహము మీరలూని కడతుచ్ఛపుఁబుచ్ఛము మాకొసంగ మే
మూహయొనర్పలేక యిడియూనిన నధ్యయనశ్రుతంబులు
న్నాహసముం బరాక్రమము సత్కులజత్వము వీటివోవదే. 195

క. అని దనుజు లూరకున్నం, గనుఁగొని నవ్వుచును శౌరి ఘను లిట మీ రిం
తన యల్గనేల కైకొనుఁ, డని ఫణము లొసంగిపుచ్ఛ మానె సురలతోన్. 196

క. ఈనీతిసమాకర్ష, స్థానము లేర్పాటుగాఁగ దైవాసురసం
తానంబు లైకమత్యము, గా నమృతాబ్ధి న్మథింపఁ గడఁగిరి కడిమిన్. 197

మ. అమృతావాప్తికి దేవదానవులు దుగ్ధాంభోధి మంథాద్రిచే
నమితోత్సాహమున న్మథించునెడ నయ్యద్రీంద్ర మాధారహీ
నముగా నజ్జలరాశి మున్గ నదియానం జాలవిస్తారమా
కమఠాంగంబు ధరించె మాధవుఁ డభంగప్రౌఢి సంధిల్లఁగన్. 198

తే. అగశిలాపాత మోర్వక యంబురాశి, చర్మఫలకంబుచే మేను చాటుచేసె
ననఁగఁ జూపట్టె లక్షయోజనవిశాల, మైనకమఠంబు దుగ్ధరత్నాకరమున. 199

క. కఠినతరకర్పరము మృదు, జఠరము నయనాబ్జయుగళసహబహిరంత
ర్లుఠదాస్యంబును గలుగఁ గ, మఠముం గని విస్మయంబు మదిఁ బెనఁగొనఁగన్.

తే. మరల సొమ్మిచ్చుటకు బహుమథనపడిన, యబ్జజునిరోసి పూఁటకా పైనహరిని
జట్టుమోపి రనంగఁ గచ్ఛపము మీఁదఁ, గట్టునిల్పె సురాసురగణము లపుడు.

తే. ఉదధిఁ గమఠాసనమునఁ గూర్చుండి భోగి
భోగ మనుయోగపట్టిక పొసఁగ నడుమ
నమృతసిద్ధికి జపియించునట్టియోగి
కరణిఁ గనుపట్టె మందరక్ష్మాధరంబు. 202

వ. ఇవ్విధంబున దుర్ఘటసింధురకందరం బగునమ్మందరవసుంధరాధరంబు వాతంథ
యగుణానుబంధురంబుగా నఘ్ఘటసింధుబంధురమధ్యంబునఁ బ్రతిష్ఠించి. 203

సీ. శృంగాగ్రదళితవైరించాండగళితావరణధార లనన్నిర్ఘరములు దొరఁగ
నానామహాగుహాంతరసమాధి సనాథతాపసనాథమస్తములు దిరుగఁ

గందరాంతరసింహగజగండభేరుండశరభాదు లొకటఁ గ్రొళ్లఁకఁదొడఁగఁ
గంపితశాఖిశాఖాశిఖాఫలపత్రకుసుమము ల్జడిగొని కురియుచుండఁ

తే. జిఱుతపులితోలుగట్టు జేజేలఱేఁడు, దిరుపుగట్టువిధంబునఁ దిరిగ గట్టు
నవ్యభుజశక్తి దేవదానవులు దుగ్ధ, జలనిధానంబు మథియించుసమయమునను

మ. కులశైలాగ్రణిక్రింద మీఁద నడుమ న్గూర్మాదిరూపంబులన్
బలియుండై భరియించి దేవదితిభూభాగంబులన్ వారిలో
పలను న్నిల్చి స్వకీయమూర్తినిజతుర్యాబాహార్గళ ల్సార్పుచుం
గలశాంభోధి మథించె మాధవుఁ డభంగప్రౌఢి రూఢింగనన్. 205

శా. ఈరీతిన్ హరి దేవదానవులతో హేలాగతిన్ ధీరుఁడై
క్షీరాంభోధి మథింపఁ గాంచనకటీచేలప్రభ ల్హైమకే
యూరాన్యోన్యవిఘర్షణోదితరజం బుద్వేలసౌవర్ణకో
టీరచ్ఛాయలు పర్వఁ బర్వతము గట్టెం బొమ్మ హేమాద్రికిన్. 206

వ. అప్పుడు. 207

శా. రక్షోదేవమిథోట్టహాస హహహారావంబులుం గూర్మముం
థక్షోణీధరఘర్షఘర్ఘరనినాదంబు ల్ద్రుణాకర్ష వే
గక్షుభ్యద్భుజగేంద్ర భూరిఫణ భూత్కారధ్వనుల్ ఘూర్ణితో
ద్యత్క్షీరాంబుధి జంతుఘోషములు మెండై నిండె బ్రహ్మాండమున్. 208

మ. అఖిలాదిత్యసురాహితభ్రమితమంథానాద్రిఘోషంబు చే
సఖమై నించుక వెన్నుతీఁటశమియించంజేయ క్షీరాబ్ధిలో
సుఖనిద్రారతిఁ జొక్కెఁ గూర్మపతి ప్రాంశుశ్వాసవాతోచ్ఛలా
బ్ధిఖవీథిం బొరలంతరంగపటలోద్రేకంబుచే మాటికిన్. 209

వ. అప్పుడు. 210

మ. వలదత్యుగ్రదవాగ్ని మగ్నశలభవ్రాతంబుమాడ్కి న్విశృం
ఖలసంఘర్షణభుగ్న భోగిఫణఫూత్కారాతిదంష్ట్రాగళ
ద్విలయాభీలకరాళకాలదహనోద్వేలజ్జ్వలజ్జ్వాలికా
వళిచే మాడిరి పెక్కుదానవులు గర్వంబెల్ల ఖర్వంబుగన్. 211

తే. ఘనత యంచును దుష్కరకార్యములకుఁ
బూనఁగాఁ జెల్లునే యెట్టిపురుషులకును
ఘనత యంచును భోగిభోగములఁ బూని
దానవులు పడ్డపా ట్లెన్నియైనఁ గలవు. 212

ఉ. ఆవిషవహ్నికీలలు సురావళినంటి తపించునప్డు రా
జీవదళాయతేక్షణవిశేషకృపామృతదృష్టిచేతఁ బా

రావరదుగ్ధవాఃకణధురంధరబంధురమంథరానిల
శ్రీవెలయన్ ఘనాళిగురిసెన్ బరిశీతలవారిధారలన్. 213

తే. హరికిఁ బ్రతిఘటించి యసురులు విషవహ్ని, గమలి రదితిసుతులు కమలనయను
నాశ్రయించి శైత్య మందిరి యొందైన, శౌరికరుణలేక సౌఖ్యమేది. 214

మ. జలసేకంబుల సేదదేరుచు నభశ్చారాళికన్నన్ విశ్వం
ఖలవృత్తిన్ మథియించి రా దితిజు లుగ్రంబై విషజ్వాలికల్
కలయంబర్విన సడ్డసేయక ఫలాకాంక్షం బ్రవర్తించువా
రలకుం దోఁచునె ఖేద మెందయిన వైరాటేయ భూపాత్మజా. 215

ఉ. భీమనిశాటబాహుబలపీడితవాసుకిభోగిభోగదం
ష్ట్రాముఖనిర్గళద్విషము శైలవిఘర్షణకూర్మకర్పరో
ద్ధామకృశానుకీలల నుదగ్రతరంబయి దేవదానవ
స్తోమము భీతిలం గలశతోయధి వెల్వడి సత్వరంబుగన్. 216

సీ. ప్రళయకాలాగ్నిలఫాలలోచనఫాలకీలికీలాకేళిఁ గేలిసేసి
సంవర్తసమయప్రచండచండాంశుమండల మండలోద్దండనటన దెగడి
త్రైలోక్యభస్మసాత్కరణదీక్షాదక్షరూక్షాశుశుక్షణిరూఢి నొడిచి
కల్పాంతజలదనిర్గళదనర్గళదీర్ఘఘోరనిర్ఘాతనిర్ఘోష మడఁచి
తే. భూర్భువస్స్వర్ముఖానేక భువనగహన, దహనలీలాతిసహనధూర్వహనవోగ్ర
చిటచిటాయితశిఖలనశేషముం గ, లంచె హాలాహలంబు కోలాహలముగ. 217

చ. అపు డిది యేమి యక్కట సుధార్థము దుగ్ధధిన్ మధింప ను
గ్రపువిష ముద్భవించి లయకాలమొనర్పఁ దొడంగె నింక నీ
విపదపవారణంబునకు విశ్వపతిన్ శరణంబు వేడినం
గృపదళుకొత్తఁ బ్రోచునని యీశ్వరుచెంగటి కేగి యందఱున్. 218

క. గడగడ [1]నొడలువడంకఁగ, దడదడ దడమంచు గుండె తల్లడమందన్
బడిబడి నడ్డముదిగటముఁ,బడిబడి [2]మొ్రక్కుచును "పాహిపాహి" యనంగన్.

తే. ఆభవుఁ డేమేమి యనిన సురాసురుల్ భ
యమున హాలాహలము హాలాహలము హాల
హలము హలహల మని తోఁచినట్టు పలుక
నన్నినామంబులను గాంచె నవ్విషంబు. 220

తే. వారిభయమెల్ల వారింప వారిజారి, ధారి మదినెంచి తనదుచిత్తం బెఱింగి
చిన్నవోయిన పార్వతిచెలువు గాంచి,యిట్లనుచుఁ బల్కె దరహాస మిగురులొత్త.

---

1 వడంకనొడలు. 2 మొ్రక్కిడుచుఁ.

శా. భామా యేటికిఁ జిన్నవో యెదవు నీభావంబు నేఁగంటి నా
కేమౌనో గరళంబుచే ననుచు నీవెంతే[1]విచారించెదం
దేమీ గా దటుగాక నేమయినఁ గానీ సర్వలోకాళికిన్
క్షేమంబైనను జాలుఁ దద్విషము భక్షింతున్ వినోదంబుగన్. 222

క. వచ్చినవారికి నాపద, వచ్చిన నదిపరిహరించువానిప్రభుత్వం
[2]బెచ్చౌను గాని మఱిపొర, పొచ్చెము గావించినం బ్రభుత్వము గలదే. 223

తే. పరులఁ బీడించుకంటెఁ బాపముఁ బరోప,కృతి యొనర్చుటకంటె సుకృతము లేదు
పరుల కుపకృతిఁ జేసిన భాగ్యశాలి,యిహముఁ బరమును జెందుఁ బూర్ణేందువదన.

క. అని యుత్సహించి కలశీ, వనరాశితటంబుఁ గదిసి వసుధాధరరా
ట్తనయాధిపుఁ డవ్విషముం, గని హరియింపంగ వశము గా కడలంగన్. 225

తే. అంత బ్రహ్మాదిసురలు భయార్తు లగుచుఁ, దన్ను బ్రార్థింప శ్రీహరి తద్విషంబు
ధీరుఁడై యారగించిన దేహ మెల్ల, నల్లనయ్యెను వ్యాపించి నాఁటనుండి. 226

తే. హరియు మిగిలినవిషము కాలాంతకునకుఁ
గొంత యొసఁగిన హరుఁ డది ఘుటిక చేసి
మ్రింగ నది కంఠమున నిల్చె హృదయనిహిత
గరుడవాహనవీక్షణాగతభయమున. 227

క. హాలాక్షుఁడు కబళింపఁగ, హాలాహలవిషము కొంతయవశిష్టం బై
తూలఁగ నది వృశ్చికములు, వ్యాళంబులు మెసవి విషధరాఖ్యల వెలసెన్. 228

క. ఈలీల దైవకరుణన్, హాలాహలబాధ యుడిగి యమరాసురు లు
ద్వేలముదంబున మందర, శైలంబునఁ గడలిఁ ద్రచ్చుసమయమునందున్. 229

చ. గొరిసెలయందముం గుఱుచ కొమ్ములచందము వెన్నుమందమున్
గరువపుమేనిలో నుదుటు కాఁగెడుపెన్పొదు గింద్రనీలముం
బెరసినముక్కు మీఁగడబలెం జెలువౌ గళకంబళంబునన్
హరు వగునామధేనువు సుధాంబుధిఁ బుట్టె నభీష్టదాత్రియై. 230

వ. అంత. 231

క. సురభిన్ సవనవనాపన, సురభిన్ స్రవదమృతగళితశుష్యన్నానా
సురభిం గైకొనిరి మురా, సురభిత్కృప దేవఋషులు సురుచిరభక్తిన్. 232

తే. మొదటనున్న నిజాకారమును ద్యజించి, వారిరాశితరంగ సువర్ణసహిత
మై తురంగంబు గాఁబోలు ననఁగఁ బొడమె, వెల్లవారువ మాపాలవెల్లి నంత.

సీ. కర్పూరకదళికాకళికాదళంబుల నెఱినించు విదళించునిక్కుఁ జెవులు
నేలినవానికిఁ ద్రైలోక్యసాంబ్రాజ్య లక్ష్మి నియ్యఁగఁజాలు లక్షణములు

---

1 నిభావించెదం. 2 బెచ్చౌ నెచ్చుట మఱి.

మానసాధిక వేగ మూనఁగా జపియించుపోలికఁ గదలెడుపోత్రిపుటముఁ
చామరసాప్తనంపనువివాహమునకు రోషంబు పుట్టించు హేషితంబు

తే. గలిగి శరదిందుకందళత్కుందబృంద, కుందగోవిందతుందారవిందకంద
చందనామందరుచినందచందమగుచు, నొనరునుచ్చైశ్శ్రవంబు నేత్రోత్సవముగ.

తే. దేవమణియుక్త మని మదిఁ దెలిసియుండి
తేజిఁ దాఁ గైకొనఁడె మోఁ బూర్వదేవభర్త
దేవమణియును వలవాసుదేవుసన్నఁ
దెలిసి యూరక యుండె నిశ్చలత నంత. 235

సీ. ప్రాయంపుఁబూఁబోఁడిబటువుసిబ్బెపుఁగబ్బిగుబ్బచన్నులఁబోలు కుంభయుగముఁ
దోలిచూలిజపరాలితళుకు లేఁజెక్కుటద్దములతోఁ దులఁదూఁగు దంతరుచులుఁ
జౌత్రిథకాంతామణిభాసురమృదులోరుకాండములఁ దొరయంగఁగల్గు కరము
నటనచేనలసినకుటిలకుంతలిమందగతుల క్రొయ్యారంబు గఱపునడలు

తే. విటుని తబ్బిబ్బులకుఁ గేరువెలవిఁటూరి, నగవు నేలినడాలు గంధర్వరాజ
సతినిపాదంబు సెనయుబృంహితరవంబుఁ, గలిగిచౌదంతి వొడమె నాజలధియందు.

సీ. విశ్వేశువాహనవృషభమాఁ గాదేని ధేనుకామేళనోద్వృత్తి గనునె
శ్రీగౌరివాహనసింహమాఁ గాదేని వనకదంబకమున వసతిగనునె
యాత్మభూవాహనహంసమాఁ గాదేని బిసజాతహరణలాలసతగనునె
శక్రవాహనశరజ్జలదమాఁ గాదేని యభ్రముసంగతి నలరఁగనునె

తే. యనుచుఁ గవిగురుబుధముఖు ల్వినుతిసేయఁ, బ్రతిగజభ్రాంతిదంతసిర్దళితధవళ
భూధరాపారపాంసుకర్పూరపూర, మెగయఁ జల్లుచు వచ్చె హస్తీంద్రమపుడు.

వ. వెండియు నాఖండలబలిప్రముఖసురాసురమండలం బుద్దండభుజాదర్పంబు మెం
డుకొన సుధాపయోధి మథియించుసమయంబున. 238

క. సకలసురేప్సితఫలదా, యకచిత్రచరిత్రములను హరిచందనక
ల్పకపారిజాతసంతా, నకమందారంబు లవ్వనధి నుదయించెన్. 239

ఉ. గైరికము ల్ప్రవాళములు గా నిళదబ్ధిపయఃకణాళిచే
కోరకపాళిగా నడుమఁ గోరికమీఱ విశేషమైనయా
కారముపూని మందరము కామితసత్ఫల మీయన య్యెమం
దారము గానిచోట నగనామము సెల్లునె రెంటికింపగన్. 240

వ. మఱియు వియచ్చరనిశాచర సముచ్చయంబు నిచ్చలవిడి శిలోచ్చయంబుచే
నచ్చాలకడలిం ద్రచ్చుసమయంబున. 241

క. చెచ్చెర మందరసంగతి, నచ్చటిమణులెల్ల రమణు లయ్యెనటంచుఁగా
మెచ్చుచు నచ్చెరువంద వి, యచ్చరు లచ్చరలు పుట్టిరయ్యమృతాబ్ధిన్. 242

సీ. పదకోకనదములు ప్రపదకూర్మంబులు నఖరశుక్తులు జఘనపులినములు
వలితరంగములు పొక్కిలిసుళ్లు నూఁగారుకలువచాల్గుబ్బజక్కవలకవలు
భుజనాళగళశంఖములు గల్లమకరికామకరిక లాలోకశకులకులము
లక్షిసితాబ్జోష్ఠహల్లకభ్రూమరషట్పదంబులు కేశశైవలములుఁ
తే. జాలఁ జెలువొంది సుస్వరస్వర్ణరూప, రసగుణంబులచే నప్సరస్సు లనఁగ
నప్సరఃకామినీమణు లలరి రపుడు, సహజసౌరభ్య మెక్కుడుమహిమ దెలుప.

ఉ. వారితనూవిలాసములు వారితనూత్నలతావికాసము
ల్వారివిలోలనేత్రములు వారివిహారవిసారజైత్రము
ల్వారిదరస్మితాస్యములు వారిదముక్తశశీతదాస్యము
ల్వారిజగన్నుతాకృతులు వారిజబాణసతీకృతానతుల్. 244

సీ. కమలాకరం బెల్లఁ గలఁగఁబారిననొల్ల కరుదెంచుకొదమరాయంచ లనఁగ
వరుణాలయాంతరవనవాసము దరల్చి చేరెడుకలికిరాచిలుక లనఁగ
విషరాశివిషమాను విషధరంబులరోసి మెట్టకు నరుగుక్రొమ్మెఱుఁగు లనఁగ
నడుగునఁబడక రత్నాకరంబునఁ దేలి నడతెంచు జీవరత్నంబు లనఁగఁ
తే. గులుకునడ జీనిచక్కెరలొలుకుపలుకు, బెళుకుఁజూపులుఁ గెమ్మోవితళుకుముద్దు
చిలుకు నచ్చరచిలుకలకొలుకు లపుడు, కడలివెలువడి పచ్చశృంగార మమరె.

సీ. ఎచ్చోటఁ జూచిన నెలతేఁటిదాఁటులఁ బుట్టించుకప్పుఁగొప్పుల మెఱుంగు
లేవంకఁ జూచిన నిందుబింబంబుల మొలపించుముద్దుమోముల బెడంగు
లేచాయఁ జూచిన నిందీవరశ్రేణి వెలయించు వాలుఁ జూపులవిలాస
మేకడఁ జూచినఁ గోకనదశ్రీలఁ గిలింపఁజాలు కెంగేలిడాలు
తే. లేయెడనుజూడఁ గెంపులఁ జేయుమోవు, లెందుఁజూచినవెన్నెలల్ చిందునవ్వు
లెచటఁజూచినమెఱుఁగుల నీనుమేను, చెలువ మలరారె నచ్చరచెలువలకును.

ఉ. అచ్చపురేవెలుంగు దొరయంగలసిద్ధపుముద్దుమోములం
బచ్చమెఱుంగుతెక్కజిగిపక్కెరచక్కనిరాతుతూఁపుల
న్మెచ్చనిచూపులం దళుకుమేనుల నిచ్చకుమెచ్చుఁదెచ్చున
య్యచ్చరమచ్చెకంటుల యొయ్యార మయారె నుతింప శక్యమే. 247

ఉ. అచ్చిగురాకుఁబోండ్లనెఱయందమునందె మనంబునిల్పి వై
యచ్చరదానవప్రవరు లచ్చెరుపాటఁ బరాకుఁ జెందుచు
న్మెచ్చుల కెచ్చరించుచు సమిద్ధఫలాబ్ధికిమేను లుబ్బఁగాఁ
ద్రచ్చిరి క్షీరవారిధి నుదగ్రరవంబడరంగ నంతటన్. 248

తే. పాలుసిలుకంగ వెన్న యేలీలఁ బొడమెఁ, జాలవింతని వేలుపు ల్సంభ్రమింపఁ
జంద్రుఁ డుదయించె నప్పాలసంద్రమునను; వానిశిరసావహించె భవానివిభుఁడు.

క. నిస్తులమై నిస్తుల తే, జస్తులమై దీప్యమానసకలదశదిశా
వాస్తుభమై కలశాంబుధిఁ, గౌస్తుభరత్నంబు తరణికరణిఁ జనించెన్. 250

సీ. అమృతంబు ద్రావునీలాభ్రమో యిదిగాదు కప్పుపెన్నెఱి గొప్పకొప్పుగాని
మరలఁబుట్టెడు చందమామయో యిధిగాదు మొలకనవ్వులముద్దుమోముగాని
ప్రభవించునమృతకుంభంబులో యివిగావు కఠినవక్షోజయుగ్మంబు గాని
జలధిఁ బుట్టిన పూర్వజగతియో యిదిగాదు మహితనితంబబింబంబు గాని

తే. యనుచు నామస్తకము క్రమంబునను నిర్వి, కల్పసవికల్పవిజ్ఞానగతి గణింపఁ
గా సురాసుర లతులశృంగారగరిమ, క్షీరవార్ధి జనించె లక్ష్మీమృగాక్షి. 251

తే. ఆరమాసతిరూపరేఖాతిశయము, వర్ణనము సేయఁ దరమె యెవ్వారి కైనఁ
గాంచినప్పుడె చిత్రతఁగాంచె సకల, దైవదానవరాజి చిత్రంబుగాఁగ. 252

శా. శ్రీరాజీవముఖీవినూతనతనూ శృంగారరేఖాదిదృ
క్షారంభంబున దేవతావళి సహస్రాక్షత్వముంగోరె వి
స్తారప్రీతిసహస్రనేత్రుఁ డయుతాక్షత్వంబు [1]గాంక్షించె నా
రౌరా యాసకుమేరలే దనుట సత్యంబె కదా ధారుణిన్. 253

వ. అంత. 254

తే. పద్మగర్భాదినిర్జరప్రార్థ్యమాన, యగుచుఁ బద్మావధూటి దేవాధినాథ
ఘటితమణిపీఠి వసియించెఁ గమలమధ్యమునను జెలువందుకలహంసికనువసించి.

క. "పుణ్యాహ" మనుచు నప్పుడు, పుణ్యాహముచేసె వాగ్విభుఁడు భూమిని నై
పుణ్యార్పితనవపల్లవ, పుణ్యోదకపూర్ణకలశములు చెలువొందన్. 256

సీ. పాథోధరశ్రేణి పటహాభేరీశంఖపణవాదివాద్యవిభ్రమము నెఱప
నప్సరోభామినుల్ హస్తాభినయలీల నర్థముల్ దెలియనృత్యంబు సలుప
గంధర్వకలకంఠకంఠులు స్థాణువుల్ సనలొత్త మధురగానంబు సేయ
జయలోకపావని జయజగజ్జనయిత్రి జయలక్ష్మియనిసురల్ సన్నుతింపఁ

తే. జారుతరదక్షిణావర్తశంఖములను, విమలగంగాదినదులతోయములు ముంచి
యాగచోదితమంత్రరహస్యములను, బద్మనభిషిక్తఁజేసిరి బ్రహ్మఋషులు. 257

ఉ. శ్రీమహిళాలలామ కభిషేకముఁ జేసె దిగంతదంతులు
ద్దామకరప్రకాండసముదంచితకాంచనకుంభసంభృత
శ్రీమహనీయతోయములచేతఁ దదీయకచాళికోమల
శ్యామలభృంగపాళికి నవాబ్జమరందము సించుకై వడిన్. 258

క. హస్తముల కొసఁగు మిపుడె ప్ర, శస్తోరుశ్రీల ననెడిచందమున దిశా
హస్తులు లక్ష్మికె లే, శస్తని కభిషేచనోపచారము సలిపెన్. 259

---

[1] గామించె.

సీ. శైవాలవల్లికాజలధియిచ్చిన పచ్చపట్టుపుట్టముఁ గట్టెఁ బడఁతి యొకతె
కుండలీంద్రుఁ డొసంగు కురువిందమాణిక్యకుండలమ్ములు వెట్టెఁ గొమ్మ యొకతె
శారద యొసఁగిన సదమలతారహారంబు చన్గవఁ జేర్చె రమణి యొకతె
వనరాశి పతి యొసంగిన వైజయంతీస్రజంబు కంధరవైచె సకియ యొకతె
తే. విశ్వకర్మ యొసంగిన వివిధరత్న, భూషణంబులు గైసేసెఁ బొలఁతి యొకతె
పద్మగర్భుఁ డొసంగిన పంకజంబుఁ, గేలఁ గీలించె నొకరాజకీరవాణి. 260
క. ఈరీతి సకలదైవత, నారీతిలకములు మిగుల నైపుణితో శృం
గారింప నొప్పె రమ బం, గారపుబొమ్మో యనం జగన్మోహిని యై. 261
చ. జయజయయంచు బ్రహ్మఋషిజాలము దీవనలియ్యఁ గాఁ బురం
జయజలజాతసంభవనిశాచరవైరికులాధిభూధనం
జయముఖదిగ్వరప్రముఖ సర్వసురల్వినుతింపఁ జిత్తభూ
జయకరవిభ్రమంబుల నెసంగె రమాసతి భద్రపీఠికన్. 262
సీ. మకుటాగ్రమరకతమణిరుచుల్ తనువిభాజలధి శైవాలవల్లులు ఘటింప
వాలుఁజూపులు కేళివనజాతముల వ్రాలుగండుఁదుమ్మెదలతోఁ గలసి మెలఁగ
గట్టాణిముత్యాలకమ్మడాల్ నును జెక్కుమించుటద్దములఁ గ్రొమ్మెఱుఁగు వెట్ట
గళశంఖకుచకుంభకరికుంభసంభవభ్రమదంబు లగుచు హారములు మెఱయఁ
తే. చరణనఖకాంతిజాహ్నవీఝరము విసమ, దమరవరముఖ్యసురకిరీటముల నిగుడ
స్వస్వరాజ్యాభిషేకసూచకము గాఁగ, సింహపీఠిఁ జెలంగె లక్ష్మీలతాంగి. 263
చ. ఒకగుణ మున్నచోట మఱియొక్కగుణం బరు దెన్నిచూడఁగా
సకలసుపర్వసంఘముల సర్వగుణంబులు గల్గి లోకనా
యకుఁ డన మించువానిహృదయంబున నిల్చెదనంచు నిందిరా
ముకురముఖీలలామ సురముఖ్యులఁ గన్గొనుచుం గ్రమంబునన్. 264
సీ. మణికిరీటమువాని మరకతప్రత్యుప్తమకరకుండలదీప్తిమహిమవాని
బటువుకైదువువాని భాసమానమృగాంకభాసమానస్మితాస్యంబువానిఁ
గంబుకంఠమువానిఁ గారుణ్యరససూచకారుణ్యలోచనాంతములవానిఁ
దమ్మిపొక్కిలివానిఁ దపనీయరుచిరుచ్యతపనీయపటకటితటమువాని
తే. డాలుగులికెడు పులుఁగురాడాలువాని, వాలువైరులఁ జెండాడువాలువాని
మేలుసమకూర్చి త్రైలోక్యమేలువానిఁ, బద్మనాభుని వీక్షించెఁ బద్మ యపుడు.
తే. కమలనయనమనోహరాంగములసొబగు
మార్యసౌందర్యములు చూచి మగువవలచె
ననుట చిత్రంబె తన్మూర్తిధ్యానగమ్య
మైనతఱి యోగివరులు మోహంబుగనఁగ. 266

సీ. అంగవల్లిక మాధవాలోకమునఁ గోరకములొంబె ననఁ బులకలు దనర్ప
గండస్థలీచంద్రకాంతము ల్విధు దర్శనంబున స్రవియించెనాఁ జెమర్పఁ
బురుషోత్తమోదార్వాహభూరిసౌభాగ్యసూచకమునా వామోరు సంచలింపఁ
జక్రోత్తరుచుల లోచనపద్మములు దేనియలు చిందెనా ముదశ్రులు జనింప
తే. జలజపీఠము డిగ్గి భాషావధూటి, చేరి కైదండ యొసఁగ లక్ష్మీమృగాక్షి
పరమసాత్త్వికసృష్టిసంపర్కమునను, సాత్త్వికోదయమగుటయాశ్చర్యమగునె.
సీ. ఇంద్రాణి మొదలుగా నెనమండ్రు దిక్పాలకాంతాశిరోమణుల్ క్రమముగాఁగ
నడపంబు గిండి పావడ కుంచె కాళాంజి సాంబ్రాణి ధూపంబు చామరములు
చేకొని యుడిగంబు చేయ రంభామేనకోర్వశీహరిణీతిలోత్తమాది
సురవారవారిజాక్షులు చెంగుపాంగంబు ముఖవీణ మురజంబు మొదలుగాఁగఁ
తే. గొనుచు గంధర్వమేళంబు వినికిసేయ, నబ్జభవురాణి బిరుదుపద్యములు చదువ
శక్రుఁడందంద సందడిజడియఁ జేయఁ, బ్రాభవంబున సకలవైభవము లమర. 268
తే. అఖిలలోకేశ నినుఁ జూచినది మొదలుగ, మదనుఁ డేసినశరపాళియిదిగో యనుచు
నాథునకుఁ జూపి తెల్పుచంపమున నల్లఁ, గల్వపూదండ చేఁబూని కల్మిచెలువ.
సీ. ఘంటలు మొలనూలిఘణఘణధ్వనులతో ఘనతరశ్రోణిచక్రంబు గదల
వలిగుబ్బచనుదోయివలిపెపయ్యెద కొంగు చెంగావి పెక్కెంబు చెన్ను మీఱఁ
జిన్ని లేనవ్వులు చికిలిఁజేసిన తళ్కు చెక్కుటద్దంబుల చెన్నుచూప
వెలిదమ్మిరేకుల వెలయించుకనుడాలు తెల్లజల్లులలీల నుల్లసిల్ల
తే. నంఘ్రికటకారవాకృష్టహంసతతులు, వాజులై మించఁ గచగంధవలదపార
మధుపబలములు వెలయు మన్మథరథంబు, శివి మీఱంగ వచ్చె లక్ష్మీవధూటి. 270
తే. ఆరమాకాంతరూపరేఖాతిశయము, గాంచి హరి కప్పు డంతరంగంబు నిండి
వెలికిఁ గ్రమ్మిన యనురాగజలమనంగ, స్వేదమానందబాష్పముల్ చెలువమయ్యె.
తే. సూనసాయకశరవృష్టి నానుకతనఁ, బొడముచలిచేత నెమ్మేను పులకరించు
కరణి రోమాంచకంచుకకలిత మగుచుఁ, దనువు గననయ్యె దనుజమర్దనునకపుడు.
మ. వనజాతాక్షునిచూపు శ్రీతరుణిలావణ్యాబ్ధి నోలాడుచుఁ
స్తనకుంభంబులు వీడి భంగవళిపాతస్ఫూర్తిగంభీరనా
భినిభావర్తమున న్మునింగి జఘనాప్తిం దేలి యమ్మిట్టన
ట్టైనిలంజాలక లోలమై యడుగువట్టెఁ రాగభారంబునన్. 273
క. చూపుమఱి ద్రిప్పఁజాలక, యాపంకజవదన భాసురాకారకళా
టోపము గనుఁగొని హరి సుమ, చాపునకుఁ లొంగి మానసంబునఁ బొగడెన్.
సీ. సహజత్వజనితవత్సలతచే వెనువెంట వచ్చినశైవాలవల్లి యనఁగఁ
దనపట్టి బాయఁజాలని ప్రేమమున వెన్కవచ్చినయమునాప్రవాహ మనఁగఁ.

దనుఁ బాసి చనుమెఱుంగని క్షీరపానంబు వదలి వెన్గొను నీలవనద మనఁగఁ
గమలాభిధానమోహమునఁ బైపైవ్రాలి కనుపట్టు తుమ్మెదకదుపనంగ
తే. నిరుల జేజేలరాజాలసరుల దొరయు, కప్పుచొప్పడు పెన్నెఱిగల్గి బార
కెక్కుడై నూత్నకచముల కింపుసొంపు, నిచ్చె నీపద్మపాణివేణీభరంబు. 275
తే. వనిత నిడువాలుఁగన్నులు వాలుగన్ను, లౌట కిందేమి యాశ్చర్య మరసిచూడ
బెళుకుఁజూపుల నెంతయుఁ బ్రేమమీఱ, నాత్మసంతతిఁ బోషించు ననుదినంబు.
సీ. నెఱివేణి నీలాహి నిరసించుటే వింత నెమలిపింఛమువంటికొమరు గలుగ
ముద్దునెమ్మొగము దమ్ముల నెంచుటే చోద్య మిందుబింబముచంద మెనసియుండ
నధరంబు బింబంబు నగలించుటే హెచ్చు శుకరాజతుండవిస్ఫురణఁ బోదల
బటువుపెందొడలు రంభల వంచుటే చిత్ర మిభహస్తములరీతి నేపుఁ బెనుప
తే. గబ్బిగుబ్బలు జక్కవకవ బెడంగు, గాంచఁ గెంపమ్మిమొగ్గల మించు టెంత
తనువు ఘనసారసౌరభ్య మనువుపఱుప, నల్లతావంబు లుడిగించు టేమియరుదు.
చ. స్ఫురితగవిప్రకాశపరిఫుల్లపయోరుహకేళికాగృహాం
తరసురతక్రియాలుఠనతత్పరతాప్తపరాగపాళిధూ
సరితరథాంగదంపతులచందమునం జిగికుంకుమంబుచే
గురుకుచకుంభము ల్మెఱసెఁ గోకిలవాణికి హృద్యవైఖరిన్. 278
తే. కఠినతరవృత్తకుచకుంభ కరటికుంభ, గళితమదధారలీల శృంగార మయ్యె
గారుడోపలరుచులచేఁ గారుకొనుచుఁ, జాలరంగారు నూగారు చారుముఖికి 279
చ. కరములఁ గాంతి మోమున వికాసము గమ్మనిమేనఁ దావియుం
జరణముల న్మృదుత్వము విశాలత నేత్రముల న్మరందము
ల్పరసవచోవిలాసములఁ జన్గవఁ గోశత పక్ష్మపాళిఁ గే
సరములసౌక్ష్మముం దగఁ బొసంగెఁ గదా కమలాఖ్య లక్ష్మికిన్. 280
సీ. జాతినిద్ధంపువజ్రాలకమ్మలడాలు గండపాండిమకుఁ గైదండ యొసఁగఁ
జికురలక్ష్మికి నళిశ్రేణిఝంకృతులచే సారె పరాకు హెచ్చరికఁ దెలుప
మొగమున కెగయు చన్గవపైని నునుమోవితళుకుకుంకుమ వసంతములు చల్ల
ముఖచంద్రునకు దృగంబుజధాళధళ్యంబు సరిగాఁగ నుభయచామరలు వైవ
తే. వాలుఁజూపులు కువలయశ్రీల నింప, [1]నవయవంబులసవురు రాజాధిరాజ
చర్యలను బోల సహజసౌందర్యరేఖ, కలిమిఁ జూపఁగఁ జెలఁగె నీకలిమిచెలువ.
తే. ఈచెలువ నన్నుఁ జేరిన నింక నెపుడు, బొమ్ముదింపకయుందు ముదమ్ము మీఱ
ననుచు నెంతయు ననురాగవనధి నోల, లాడు వేడుకమీఱ క్షీరాబ్ధిశాయి. 282
సీ. దృష్టి దాఁకునటంచుఁ దెరవైచె నని యెంచు బహురత్నభూషణప్రభలు గాంచి
తనుఁ గూడి పలికెనో యన చెలంగుఁ బదాబ్జహంసకకలకలం బాలకించి

---

1 నవయవంబులు పద్మశంఖాదినవనిధానములఁబోల.

యక్కునఁ జేర్చెద నని వొక్క పద్మాలతాళిఁ దోఁచినతనతనువు సూచి
చేకల్వవండ వైచె నటంచుఁ దమి తోమ్ముఁ జూచుఁ బైగ్రమ్మువాల్చూపులరసి
తే. చక్కనొత్తు నెపంబునఁ జారుకౌస్తు, భంబుస్ఫ్రశియించుఁ దత్ప్రతిఫలితయువతి
కఠినవక్షోజసంస్పర్శకౌతుకమున, మదనజనకుండు లక్ష్మీసమాగమమున. 283
ఉ. కోరిక తెప్పలెత్తుచును గొంకున నంతనె తెప్పవ్రాల్చుచుఁ
శ్రీరమణీలలామ సరసీరుహనాభునిఁ జూచువేళ వి
స్తారవిలోచనద్యుతులు చక్కనిమోమునఁ రాజు సూరెలఁ
సారెకువై చనయ్యుభయచామరలో యనమించె నెంతయున్. 284
తే. శౌరి గనుఁగొనఁ గనుఁగొన నారిగొంకు, నారి గనుఁగొన గనుఁగొన శౌరిగొంకు
గనుఁగొనకయున్నఁ గనుఁగొను వనితపతియు, వారిప్రేమంబుసిగ్గుచే వన్నెగాంచె.
తే. మందయానంబునకు సిగ్గు మఱియుఁ గొంత
మాంద్య మొనగూర్పభారతీమానినీ క
రాంచలము వీడి భయవినయములు దొరయ
వారిజాక్షుసమ్ముఖమును జేరవచ్చి. 286
శా. దృగ్రాజీవకరాబ్జము ల్దరళరీతిం జెంద శ్రీనామకం
బుగ్రీవామణి యంబుజోదరుని కంబుగ్రీవఁ గీలించెఁ దా
దృగ్రాజాననచంద్రికాహసనదీప్తిస్ఫేరనీలోత్పల
స్రగ్రాజంబు తదీయకాంతి యమునాసౌగంధ్యసంధాయిగన్. 287
శా. శ్రీకల్యాణనగాధివాసులు సుమశ్రేణిం బ్రవర్షింప వా
ణీకల్యాణసుగంధి యాదిగఁ బురంధ్రీరత్నము ల్సేరి గౌ
రీకల్యాణము వాడఁగాఁ బటహభేరీశంఖము ల్మ్రోయ ల
క్ష్మీకల్యాణమహోత్సవంబునఁ జెలంగెం జక్రి యుప్పొంగుచున్. 288
సీ. కమలాప్తకమనీయ కౌస్తుభరత్నంబు గృహదీపకలికనుశ్రీ వహింపఁ
బావనవైజయంతీవనమాలిక కేళికాడోలికలీలఁ జూపఁ
దారహారశ్రేణి ధవళముక్తామయ రంగవల్లికలవిభ్రమముఁ దెలుప
శ్రీవత్సలక్ష్మంబు జేజేలరాజూతికట్నంపుజగతి పొంకంబు నెఱప
తే. దీర్ఘబాహుదృఢస్తంభదీప్యమాన, సురభికస్తూరికాలిప్తహరిభుజాంత
రాళహారినీలమణిమందిరమున నిలిచెఁ, బాలమున్నీటిరాకన్య ప్రమదమునను.
సీ. కౌస్తుభరత్నంబుఁ గాంచిబింబమటంచు మోహించిచేరిన ముద్దుచిలుక
బాహాంతరచ్ఛద్మపద్మాకరంబునఁ జెలువైనతావిచెంగలువపువ్వు
పావనవైజయంతీవనమాలిక గ్రొంజిగురొత్తినగుజ్జుమావి
వన్నెవాసిగనంగ [1]జిన్నంపుబొజ్జప చ్చెదమీఁద నొరసిన హేమరేఖ

1 పొన్నంపు.

తే. చెఱకువిలుకాఁ డురంబున మెఱుఁగుసాన
పైని మొనయిడుకాంచనాంబకము రేఖ
యనఁగఁ జూపట్టె జలధికన్యాలలామ
పద్మనాభుని ఘనభుజాభ్యంతరమున. 290

తే. ఇంపుదళుకొత్తె లచ్చి ఱొమ్మెక్కినపుడె, జలధిమథనప్రయాసంబుదలఁపఁడయ్యె
హరి యిటులుగాదె యెందుఁగార్యంబుసఫల, మైననేటికిఁబూర్వప్రయాసగణన.

తే. ఈక్రమంబున సకలలోకైకజనకుఁ, డైన శ్రీహరి విపులబాహాంతరమున
నఖిలలోకైకమాత శ్రీ యధివసించి, ప్రజలఁ గనుఁగొనెఁ దాఁ గన్నప్రజలరీతి.

క. శ్రీలావణ్యవతీకరు, ణాలోలకటాక్షవీక్షణాళులు సుమనః
పాళీలవాలెఁ గర్బుర, జాలంబులఁ జేరవయ్యె సహజస్ఫూర్తిన్. 293

క. అకలంకరూపరేఖా, నికషోద్భవభూరిగరిమ నిరసించిన ల
క్ష్మీకటాక్షంబునఁ దలఁచిరి, నికషోద్భవభూరిగరిమనిరసించి సురల్. 294

తే. శ్రీకృపామృతవృష్టిసంసిద్ధివలన, జనులదారిద్ర్యతాపంబు శాంత మయ్యె
నఖిలజాతులు నామోదమందిచెలఁగె, సత్రతత్పరమయ్యె ద్విజప్రజంబు. 295

వ. అంత మఱియు దెఱగంటిదొరలు వేడుక రక్కసులం గూడుకొని కలశజల
నిధి మథియించు సమయంబున. 296

మ. సురలుం దైత్యులు మేరమీఱి తను సంక్షోభించి సర్వస్వముం
హరియింపంగఁదొడంగినా రనుచు నానాశావకాశంబుల
న్మొఱవెట్టంగఁ దొడంగెనో యనఁగ నంభోరాశి కల్లోలము
ల్మొఱసె న్వాసుకిభూరిభూత్కృతి మరుల్లోలంబులై యత్తఱిన్. 297

క. తన గంధాఘ్రాణముచే, తనె లాహిరిగొనఁగ దేవదానవు లబ్ధిం
జనియించె మదిర దానిం, గొనె నాసురవితతి మిగులఁ గుతుకం బమరన్. 298

సీ. ప్రజలతల్లి యనంగఁబరఁగు హరీతకి దక్షిణపాణిపద్మమునఁ బట్టి
వ్రణిదుష్టరక్తపత్వమున మించుజలూక వామహస్తంబున వలనుపఱిచి
రమణీయనవసుధారసపూర్ణకుంభంబు సవ్యాశయంబున సవదరించి
యఖిలదేవశ్రేణి కభయప్రదాతృత్వ మపసవ్యకరమున నవధరించి

తే. కనకచేలాద్యలంక్రియల్ కమలదళవి, శాలనేత్రంబు లసితాంగసౌకుమార్య
మమలగుణగౌరవముమించునచ్యుతాంశ, మగుచుధన్వంతరిజనించెనమృతజలధి.

తే. అతనిచేతిసుధాకుంభ మపహరించె, విప్రజిత్తి బలాఢ్యుఁడై [1]వేగవాని
చేతిదిహరించె జంభుఁడక్షీణబలుఁడు, వానిచేతిది గొనియె నిల్వలుఁడు గడిమి.

వ. అప్పుడు. 301

---

1 వేగనతని, చేతిదిహరించె జంభుఁ డక్షీణదంభుఁ, డతనిచేతిది గొనె నిల్వలాసురుండు,

సీ. మనతోడఁ గూడఁ ద్రచ్చినదేవతలకీక గొనుటనాయంబుగాదనెడివారుఁ
గైకొన్న మనతోడఁ గలహంబునకు రాక యమరులూరకయుండ రనెడివారు
దురమైనయంతఁ జిందఱవంకతైపోవు నమృత మెవ్వరికి లే దనెడివారు
నెందాఁకఁ గొంచుపోయెదవు మంచిది పొమ్ము నినుఁ ద్రావనిత్తుమే యనెడివారు
తే. వలదు మనకెల్ల బలి[1]చక్రవర్తి నేత, గాన నాతనిచేతికిఁ గలశ మిచ్చి
యతఁడు పంచి యొసంగిన యటులుగొనఁగ, నర్హ మనువారలైరి నిశాటులెల్ల.

చ. అలమి నిశాచరుల్ గొనినయట్టి సుధాకలశంబు గైకొనం
బలిమి యొకింతలేక సురనాయకముఖ్య మఖాశను ల్సుధా
కలశము పోయెఁ బోయె నని కాతరులై మొఱవెట్టఁగా నహో
వలదు భయంబటంచు హరి వంచన సేయఁదలంచె దైత్యులన్. 303

మ. కులుకుంగుబ్బలు ముద్దుగాఱు పలుకుల్ క్రొమ్మించు మేన్మించులుం
దళుకుం జెక్కులు మందహాసములు నిద్దాకెంపుకెమ్మోవియుం
బెళుకుంజూపులు సన్నపుంగవును శోభిల్లం జగన్మోహినీ
లలనాకారము పూనెమాధవుఁడు లీలాలోలహేలాగతిన్. 304

శా. ఈరీతిం జగదేకమోహనవయో హేలావిలాసంబుల
న్నారీరూపముఁబూని శౌరి దితిసంతానంబు వీక్షింపఁగాఁ
జేరన్ వచ్చె నవాబ్జరంజితపదశ్రీమంజుమంజీరశిం
జారావంబులు మారభూరమణనిస్సాణధ్వని స్మీఱఁగన్. 305

సీ. శ్రవణావతంసవాసనఁ గ్రోలు నెలదేఁటిగరులతెమ్మెరల ముంగురులు నెఱయఁ
గమ్మలేనిట్టూర్పుగాడ్పులఁ దెలిమించు మెఱయించు పయ్యెదచెఱఁగు దొరఁగఁ
గులికెడుతనదుగుబ్బలభారమున కోర్వఁజాలక లేఁగౌను సంచలింపఁ
గటకారవములకుఁ గాళ్ళవ్రేళ్లఁ బెనంగు నంచలచే నడ యలసపడఁగఁ
తే. గుసుమభగముననను గప్పుకొప్పుజడియఁ, గొలఁకుసిగ్గునవాల్చూపు బెళుకుఁజూప
దంతరుచినాఁగు మందస్మితంబు మెఱయ, దనుజసభఁజేరవచ్చెఁగాంతాలలామ.

తే. పంచబాణప్రతాపాతపమున కాది, కారణంబైనసంతప్తకాంచనాంగి
మేనిమించులు కెంజాయమించెనచట, "నాతపాయాతిలోహితాయ" యనవినమె.

సీ. బలిమనోహరలీలఁ జెలువయ్యె మధ్యంబు బాణమోహనరీతిఁ బరఁగెజూపు
శంబరహృదయంగమం బయ్యెఁ గనుఁగవ జంభభావ్యంబయ్యెఁ జన్నుదోయి
రాహువిభ్రమదమై రంజిల్లె నెఱివేణి హేతిమంజులరీతి నెనసె నారు
తారకాశాస్యమై తగెనఖద్యుతి విరోచనపర్వమై మించె సౌకుమార్య
తే. మంగమునుమాలికోమల మయ్యెనఖిల, కర్బురామోదకరమయ్యెఁ గమ్మతావి
మోహినీకాంత సౌందర్య[2]మును గణింప, నసురవరులలోఁగొన్న పస దలిర్చె.

---

1 దైత్యవరుఁడు. 2 ము వినుతింపఁ, దరమె పరమేశ్వరున కైన ధరణినాథ.

శా. మోము ల్వెల్వెలఁబాఱఁ గన్నుఁగవ నామోదాశ్రువుల్ గాఱ మై
రోమాంచంబులుమీఱ ఘర్మకలశశ్రేణాంబువు ల్జాఱఁగా
మామోహాస్త్రపరంపరల్ నిగిడి చిత్తాంభోజముల్ దూఱఁదో
డ్తోమోహాంబలరారఁ గన్గొనిరి దైత్యుల్దంభనారాయణిన్. 309

ఉ. ఆజవరాలిఁ జూచి యసురాళి వరాళివిరాళిఁగొన్న చోఁ
దేజముమీఱఁగా మరుఁడు ధేయని వన్నియమీఱఁ జిల్కరా
తేజదువాళిదోలి గడిదేఱిన దారి మిటారికల్వపూ
నేజనువైచె నద్దనుజనేతల చిత్తములుచ్చిపాఱఁగన్. 310

సీ. కదళికారూపముల్ గన నారియూరువుల్ స్తంభలీలాప్తి రాక్షసుల కొదవె
నలివేణి వేణి నీలాభ్రమై తగ దేవవిమతాంగముల ఘర్మవృష్టి గురిసె
నిందుబింబానన యెలుఁగెత్తి పాడిన దానవేంద్రులకు గద్గదిక పొడమె
మెలఁత నెమ్మేను గ్రొమ్మెఱుఁగు నంచునమించు దనుజేంద్రచిత్తముల్ దత్తఱించె
తే. లేమచిన్నారి లేఁగౌను లేమిఁ బూన, నసురవక్త్రంబులందు దైన్యంబు గదిసె
నిది యసంగతమయ్యు రతీశకౌశ, లాతిశయమున సంగతంబయ్యె నపుడు. 311

సీ. మొలకనవ్వులముద్దు మోముఁ దిలకించి కళపట్టినట్లుండె గలువతేఁడు
చిన్నారి మైదీఁగె జిగిఁ జూచి సురపాదపంబులు తీఁగియల్ పారసాఁగెఁ
గ్రొమ్మావిచిగురాకు నెమ్మోవిరుచిగాంచి కలువడి నిలిచె నక్కౌస్తుభంబు
నెఱనీటుగులుకులే నెన్నడ ల్పరికించి కడుమందగతిఁ గాంచె గంధకరటి
తే. తేనియలసోన వెదచల్లు తేటమాట, లలికి యమృతంపుగుండలో నడఁగియుండె
నేలయిటువంటి వెల్లమాకీలతాంగి, యబ్బినను జాలు నని యెంచి రసురులపుడు.

సీ. జంభుండు సాభిలాషంబుగాఁ గనుఁగొన్న ముసిముసినగవుతో మోమువంచుఁ
గనుసన్నఁ దనువేఁడుకొనబలాసురుఁడు రాగమునమునుంగఁ గ్రేఁగంటఁ జూచు
భ్రూసంజ్ఞ సంకేతములు దెల్పు నముచికి నింపుగాఁ గనుబొమ లెగయవైచు
బలిచూడ గబ్బిగుబ్బలమీఁది పయ్యెదఁ జాఱిచి గ్రక్కునఁ జక్కఁ జేర్చుఁ
తే. నిలుచు నొక్కెడఁ జేసన్నఁ బిలుచు నొకని, నొకనితో మంతనముఁ గోరు నొకని జీరు
నొకని సరసోక్తులకు మెచ్చు నొకని నోరయు, మోహినీకాంత యసురసమ్మోహనముగ.

సీ. రేచాయనడరు బారెఁడు కీలుజడఁ జూచి మొలకలేనగవు నెమ్మొగముఁ జూచి
తరితీపుఁజూపు బిత్తరపుఁజూపులు చూచి తేనెచిందెడు మోవితీరు చూచి
జిలుఁగుపయ్యెంటలోఁ గులుకుగుబ్బలు చూచి [1]కనులఁ గాన్పింపనికౌను చూచి
తతమైరహించు నితంబబింబముఁ జూచి నునుదళ్కుఁ జెందు పెందొడలఁ జూచి
తే. చొక్కి మిక్కిలి రక్కసిరిక్క తేండ్లు
చక్కనయ్యకుఁ జిక్కి రాజసము దక్కి

1 కనుపింపకయెమిథచు కౌనుఁజూచి.

తామసంబునఁజొక్కి యెంతయును సాత్త్వి
కమున మోహంబు తలకెక్కి కలఁగి రపుడు. 314

చ. భళిభళి మెచ్చవచ్చు నిఁక బ్రహ్మను దీనిసృజించినప్పుడే
వెలయఁగఁ జేతికిన్ బిరుదు వేయఁగవచ్చును గొమ్మమాత్రమా
యలరెడు ముద్దుగుమ్మ నడయాడెడి బంగరుబొమ్మగాక యీ
చెలువ కటాక్షమెవ్వరికిఁ జేరును వారు కృతార్థు లిమ్మహిన్. 315

సీ. కంతుపట్టపుదంతి గాదేని యీయింతి ఘనమనస్సరసులఁ గలఁచు టెట్లు
కళుకుబంగరుబొమ్మ గాదేని యీకొమ్మ చిత్తంబు లాసింపఁజేయు టెట్లు
కళలూనులతకూన గాదేని యీచాన నయనోత్పలంబుల ననుపు టెట్లు
కారుమెఱుఁగుచెన్ను గాదేని యీయన్ను మోహకైతవముల మొనపు టెట్లు
తే. చెఱకుసింగాణివింటివజీరుపువ్వుఁ, గోల గాదేని యీగోల గుఱుతుగాఁగ
హృదయముననాటు టెట్లని యెంచి తెప్ప, వైవకీక్షించు దైతేయవల్లభుండు. 316

సీ. గజరాజగమనసింగారంబు గనుఁగొనవలవదే కన్నులుగలుగుఫలము
జలజాక్షిమధురభాషణము లాకర్ణింపవలవదే వీనులుగలుగుఫలము
విరిఁబోఁడిజీనిచక్కెరమోవిరుచు లాన వలవదే నాలుకగలుగుఫలము
చెలిచెక్కుఁగపురంపుఁబలుకలు మూర్కొనవలవదే నాసికగలుగుఫలము
తే. గబ్బిగుబ్బలబిగ్గరఁ గౌఁగిలింప, వలవదే తళ్కునెమ్మేనుగలిగినఫల
మటులుగాకున్నఁ బంచేంద్రియములుగలిగి, నష్టులకు నేమిఫలము[1] వ్యర్థములుగాక.

చ. కనఁగలిగె న్విలాసములు కమ్మనిచక్కెర లొల్కుఁ బల్కులున్
వినఁగలిగెన్ సుధారసము వెల్లువపెట్టెడు మోవియానసిం
పునసును జెకుటద్దములు ముద్దుగొన న్నెలవంక లుంచిచ
క్కనివలిగుబ్బచన్నుఁగవఁ గౌఁగిటఁ జేర్ప నిఁకెవ్వుగల్గునో. 318

క. ఇదియే కనుటయు వినుటయు, నెదపైఁబవళింపఁగనుటయే గనుట రతిన్
మదనజయశంఖరణితం, బెదిరెడుమణితంబు వినుటయే వినుటగదా. 319

తే. కుసుమకోమలమైన యీకోమలాంగి, తనువు భుజబంధనఖరదంతక్షతాల
కాపకర్షణముష్టిఘాతాదిసురత, ధార్ష్ట్యమున కోర్చునే యన్యతనువుభంగి. 320

సీ. చక్కెరకెమ్మోవి చవిచూడనే కాని మొనపల్లు చుఱుకన మోపరాదు
బలితంపుగుబ్బలు పట్టిచూడనె గాని నునువాడిగోరున నొక్కరాదు
[2]అంగంబు మెల్లనే యక్కుఁజేర్పనగాని మించిబిగ్గరఁ గౌఁగిలించరాదు
[3]లలితంపురతికేళి సలరింపనే కాని బంధచాతుర్య మేర్పఱుపరాదు
తే. ఈఁగవ్రాలినఁ గందునీయిగురుబోఁడి, కమ్మనెమ్మేను గనఁగఁ బొంకమ్ము దెలిసి
యేలికొనవలె మన్మథకేళియందు, నాకుఁ దక్కిన మెప్పింతు సలినముఖిని. 321

1 వంధ్యములుగాక. 2 తనులతయొదను మెల్లనఁ జేర్పనే కాని. 3 లలితరతిక్రీడల నలరింప.

క. మానవతు లెంతకోమలు, లైనను బలిసురతపటుత నలరుదు రసహం
బైనరవిద్యుతిసంగము, చే నందవె పద్మినులు విశేషశ్రీలన్. 322

ఉ. ఔర యిదేటియోజన మృగాయతలోచన నన్నుఁగోరునో
కోరదొ కోరకేమి నలకూబరముఖ్యులు నాదుబంట్లు శృం
గారముచెప్ప నేల త్రిజగంబులు నేలఁగఁ గల్మి లేదె యె
వ్వా రిఁక నన్నువంటిబలవంతులు శక్రుఁడె వచ్చికొల్వఁగన్. 323

క. అనియుత్సహించి యొకనెప, మునఁ జెంగటికేగి దీనిముద్దులమాట
ల్వినవలతు ననుచు నబ్బలి, [1]తనమదిలోఁ దలఁచి మిగులఁ దత్తఱమందన్. 324

చ. కలకలనవ్వెనెమ్మొగము కమ్మనితమ్మి యటంచుఁ దుమ్మెదల్
హాళహాళిఁ జిమ్మితేఁగ భయమంది గిఱుక్కున మోము ద్రిప్పుచోఁ
గలికిమెఱుంగుచెక్కుపయిఁ గ్రమ్మఁ దళుక్కునఁ బైఁట జాఱఁగా
బెళుకుచు నబ్బలింగదిసి బిత్తరి యత్తఱి దత్తఱింపఁగన్. 325

చ. వెఱవకు కీరవాణి యలివేణివి గావె మదాళిపాళికిన్
వెఱవఁగనేల యంచు బలి వేడుకతోడ లలాటపట్టికన్
మెఱుఁగులు సిందుముంగురులు మెల్లనె చిక్కులుదీర్చి చెక్కులం
దొఱఁగెడు ఘర్మము ల్తనదు దుప్పటిచేఁ దుడిచెన్ నయంబుగన్. 326

చ. అలికులవేణి భృంగగరుదంచల చంచలకర్ణమంజరి
గళితపరాగము ల్పయిని గ్రమ్మిన రాల్పునెపంబుదోఁప గాఁ
బలుమఱు జాలువాసరిగె పయ్యెదకొంగు విదుర్ప గుబ్బచ
న్నుల జిగితేఁగి చూపఱ కనుంగవకు న్మిఱుమిట్లుగొల్పఁగన్. 327

తే. ఆసరోజాక్షిలీలా విలాసములకు, మరులుకొని దానవేంద్రుండు మనసిజాత
మత్తవేదండదోర్ఘూయమానమాన, [2]సాబ్జుఁడై యిట్లుపలికె నబ్జాక్షిఁ జూచి.

మ. సుదతీ యెవ్వరిదాన వీ వెపుడు నెచ్చోనుందు నీనామ[3]మె
య్యది యీనీభువనైక మోహనవపీనాకార మత్యద్భుతా
స్పదమయ్యెం బరమేష్ఠి మాపయిఁ గృపం బంచేంద్రియాత్యంతస
మ్మదముం జేయఁ దలంచి నిన్నిటులు నిర్మాణంబు గావించెనే. 329

మ. హరిణాక్షీ యటుగాకయున్న భవదీయాకారరేఖామనో
హరశృంగార విలాసవిభ్రమములం దావంతమాత్రంబు కి
న్నరవిద్యాధరనాగకింపురుష గంధర్వాదినానామరు
త్తరుణీరత్నములందుఁ గంటిమె వృథాతర్కంబు లింకేటికిన్. 330

---

1 తననెమ్మదిలోన మిగులఁ. 2 సాబ్జుఁడయిపల్కె నబ్జాయతాక్షిఁజూచి. 3 మె, య్యది యానీభువనైక మోహనతనూశృంగార మత్యద్భుతా.

ఉ. కన్నులకల్కి నీచెలువు కన్నులు చల్లఁగఁ గాంచఁగల్గుటం
గన్నులుగల్గినందులకుఁ గ్గన్లైఫలంబటు గాకయుండినం
గన్నులుకన్నులే వలలకన్నులుగా కవియేల కల్లగా
కన్నులవింటిజోదు పదకంజములాన[1] చకోరలోచనా. 331

సీ. తరుణి నీయధరామృతముకంటె మధురమా యతికషాయంబైన యమృతరసము
పూఁబోణినీభుజంబులకన్న మృదువులా గణియింప విషమంపుఁగల్వలతలు
వనిత నీనగుమొగంబునకన్న నందమా యెందునఁ గొఱగానిచందమామ
కలికి నీగబ్బిచన్గవకన్నఁ బొంకమా కుంభీంద్రదుస్స్పర్శకుంభయుగము

తే. [2]నారి నీకన్నఁ జక్కనివారె యప్సరస్సు లారయ వారివిభ్రమము లెల్ల
నప్రయోజన మటుగాన హంసయాన, నీకు సరిగాన నీయాన లోకములను.

తే. మొదటనే నిన్నుఁజూచినమోహనాంగి, యబ్ధిమథియింపమూరకెయమృతవాంఛ
గంగచెంగట వాసంబు గలుగుజనుఁడు, డప్పికై పల్వలంబులు డాయఁజనునె.

సీ. తళుకుఁగన్నులు దృష్టిదాఁకునటంచు నో శుకవాణి తలయెత్తి చూడవేమి
యుగురంచు గండుఁగోయిల దూఱునంచునో తరళాక్షి పెదవి గదల్పవేమి
చౌదంతిప్రతికుంభిశంకఁ జేరునటంచొ గబ్బిగుబ్బలు సారె గప్పెదేమి
యంచలు వెన్నాడు నంచునో మంజీరరవము గుల్కఁగఁజేరరా వదేమి

తే. స్వర్గమర్త్యవధూటుల చక్కఁదనము, తుచ్ఛమని నాగకన్యలతోడికలహ
మునకుఁగాల్ద్రవ్వెదవొ లేకబోటనవ్రేలఁ,బుడమివ్రాసెదవిదియేమిపువ్వుఁబోణి.

క. కలశాంబుధి మథియింపఁగఁ, గలిగినసుధఁ బంచికొనఁగఁ గానక మేమే
బలదుర్బలములఁబోవుచుఁ, గలహించెద మొరులదూఱఁగానేల చెలీ. 335

క. దాయాదుల మాకన్యప, దాయాదులమాట మేము దైవతములుమా
కీయమృతము సరిగానీ, వీయెడఁ బంచిమ్ము నేర్తు వెంతయుఁ దరుణీ. 336

మ. లలనా నీమధురాధరామృతము గ్రోల [3]న్గాంక్ష గావింపకీ
కలశీతుచ్ఛతరామృతంబునకు నేఁగాంక్షించినా నంచు నం
జులకంజేయకు గోటికల్పములకెచ్చుౘ్ జేయఁగా నా తపః
ఫలముల్ గల్గినఁగాని గల్గునటె యీభాగ్యంబు భామామణీ. 337

చ. కులుకుమిటారిగబ్బి చనుగుబ్బలకోడిన దంచునెంచకీ
కలశము చేతఁబూను కలకంఠి భవన్మధురాధరంబునం
జిలికెడి తేనె బొట్టయినఁ జిందెడిమాధురి పావనత్వముం
గలిగి సుధారసం బఖిలగణ్యముఁ బుణ్యము నాఁగదే యనన్. 338

మ. బలిదైత్యేంద్రునిఁ జిన్నిదవ్వవోలఁకం బద్మాక్షి వీక్షించి యు
జ్జ్వలవాసంతరసాలవల్లవల వాసాద్యైకలీలాలస

1 పయోరుహాననా. 2 వనిత. 3 న్వాంఛ.

త్కలకంఠికలనాద మేదురవచోగాంభీర్య మేపారఁగాఁ
బలికెం జెంతల వట్టిమ్రాఁకులు చిగుర్పన్ నేర్పుసంధిల్లఁగన్. 339

తే. అబలలము మూఁడుమాటల కొఱుతప్పు, లమ్మ నేఁజెల్లఁగా పరిహాసకంబు
చేసె నీవిట్టిపనులు మాచేత నౌనె, చాలు నగరాకు పొమ్ము నిశాచరేంద్ర. 340

ఉ. స్త్రీలను నమ్మరాదు చలచిత్తలటంచు జనమ్ము లెల్లవా
చాలత చూప నాపలుకు సత్యమటంచును విశ్వసింతురే
చాలు ని దేటిమాటలు పొసంగవు మీరటుగాక నమ్మినన్
మేలొనరింతు నంబరకు మిత్రతఁజూపి జగంబు మెచ్చఁగన్. 341

ఉ. అక్కట కల్లగాదు నిజమా జనవాక్యము ముజ్జగంబులం
జక్కఁదనంబు కల్మి రతిశక్తియు జాణతనంబు ప్రాయముల్
మక్కువ గల్గువారియెడ మచ్చిక లెచ్చ రమించు జారయం
దెక్కుడిసత్య మేడ వల వెక్కుడి నిల్కడ దానవోత్తమా. 342

సీ. కుంతలంబులయందె కుటిలత్వ మననేల భావంబులందును బ్రబలియుండు
గబ్బిగుబ్బలయందె కాఠిన్య మననేల హృదయసీమలయందు నెనసియుండుఁ
గీలుఁగొప్పులయందె మాలిన్య మననేల బుద్ధిమార్గములందుఁ బొడమియుండు
జళుకుఁజూపులయందె చాంచల్య మననేల మోహంబులందును మొనసియుండుఁ

తే. దలఁచి చూచిన బొమలందె ధర్మగుణము, మాటలేటికిఁ గటినె క్షమావిలాస
మనవరతరక్తి యధరంబులందె కాని, మానినులచిత్తముల లేదు దానవేంద్ర.

క. బాలామణులను గానన సాలావృకములను నమ్మి సఖ్యము సేయం
బోలదని బుధులు దెలుపుదు, రేలాగున నమ్మవచ్చు నింతులచెలుముల్. 344

క. పలుకుల నొక్కటి భావం, బులనొక్కటి చేతనొకటి పూఁబోణులకుం
గలగుణములు వారల నెటు, వలెనమ్మెద నీవు దైత్యవల్లభ చెపుమా. 345

క. ఐన న్నేనటువలెఁ గా, నీనను గోరాదు గాకయెల్లసుగుణముల్
నేనీయక లేదుసుమీ, యీనెట్టున నీవె మీఁద నెఱిఁగెద వింకన్. 346

తే. ఇతరసతులందు మతిలేక యెపుడునన్నె, యాత్మఁబొందఁదలంచుపుణ్యజనులందు
లీయమై యుందు నేనెందు లేశమైన, భేదమెఱుఁగక పరమసమ్మోదమునను.

తే. ఆదరముఁ జెందియుండుదు నఖిలమునను, బలుకులేటికిఁ జక్రంబు పంపుసేయ
వెఱపెఱుంగక స్వచ్ఛందవృత్తి నుందు, నాకొకఁడు కర్తలేఁడు దానవవరేణ్య.

తే. ఒకభుజంగునితోఁగూడియుండునతఁడు, వివిధభోగాఢ్యుఁడయ్యును జెవులవినఁడు
గాన దత్తల్పతపసింప కేనుగోరి, వచ్చితి నటన్న బలిదైత్యవర్యుఁడనియె. 349

మ. వినుమా యీయనుమాన మేల బెళుకన్వేమైన నీయాన జ
వ్వని నీచేతిది నాదుదేహమును జీవంబు న్వృథామాటలే

లనుసేచిత్తము నాదుభాగ్యమిఁక నీళ్ళన్నుంచినం బాలముం
చిన నీవేమటి యొండెఱుంగ నిదియే సిద్ధంబు ముమ్మాటికిన్. 350

మ. అనిదైత్యేంద్రుఁడు మోహినీ మృదులహస్తాంభోజసంపర్కసం
జనితస్వేదకరాగ్రుఁడై యొసఁగఁజంచత్కుంభికుంభోప
మస్తనకుంభంబులు గుల్క మేనఁ బులక ల్పంధిల్ల మోదంబు సి
గ్గు నొయ్యారంబును మీఱఁ గైకొనె సుధాకుంభంబు హేలాగతిన్. 351

మ. సొలపుంజూపులు బెళ్కఁ బేడిస లటంచుం బట్టుసుంకించి పా
ణులుసాపన్ దనుజు ల్మృగాక్షి దెలిగన్నుల్ గాన లేనవ్వుతోఁ
బలికెం బాణిపయోజభాసుర సుధాప్రచ్ఛన్న సన్మాధురీ
కలనాసూచకభావగర్భితవచోగాంభీర్య మేపారఁగన్. 352

ఉ. రక్కసులార మీరలు సుర ల్సమయత్న బలప్రయాసులై
యిక్కడలి న్మథింప జనియించిన యీసుధ మీరు వారుఁ బె
న్మక్కువతో భుజింప నయమార్గము గావునఁ బంచిపెట్టెదం
జక్కసమంబుగాఁ గ నిది సమ్మతమౌఁగద మీకు వారికిన్. 353

తే. వెనుక నిటువలె నటువలె ననుచు నన్ను, మాటలాడిన వినను ముమ్మాటికిదిగొ
నెఱుఁగఁజెప్పితి హితమౌనె యేనుబంచి, పెట్టినటువలెఁ గైకొన గట్టిగాను.

క. అని నిశ్చయంబుదోఁపఁగ, ననిన లతాతన్విమాటకౌఁగాకని య
ద్దనుజులు బృందారకులున్, ఘనతరసంతోషరసవికస్వరముఖులై. 355

సీ. గురుఁడు దోషాచరగురుఁడు సంకల్పంబు దెలుపఁగాఁ గలశాబ్ధిఁ దీర్థమాడి
మందారమహిజ మమందారమున నిచ్చుకనకాంబరంబులు కటులఁగట్టి
పారిజాతంబు పెంపారిజాతముదంబుచే నిడువిరిసరుల్ శిఖల జుట్టి
హరిచందనము నూర్చు హరిచందనపుఁబూఁత లింపమ్ముగా మేన నలవరించి
తే. కల్పక మొసర్చు మణిమయాకల్పకములు, పూని సంతాన మొసఁగునవీనకర్ణ
పూరసంతానములు దాల్చి భూరినిష్ఠ, నుపవసించి యొనర్చిరి హోమవిధులు.

క. అంతట నెంతయు భక్తిం, జింతామణి కామధేనుశీతలభాను
ల్చింతితవస్తువు లొసఁగన్, శాంతమహీసురులకొసఁగి శాస్త్రోక్తవిధిన్. 357

సీ. వజ్రమౌక్తికరత్నవైడూర్యమణిఘృణిస్థగిత కుంభస్తంభసంభృతంబు
నసమానచీనిచీనాంబర శ్రేణికాకలితవితానశృంగారితంబుఁ
గల్పకప్రసవసౌగంధ్య గంధాంధపుష్పంధయఝుంక్రియాసంకులంబు
దీపితసాంబ్రాణిధూపధూమస్తోమఘుమఘుమాయిత గంధగుంభితంబుఁ
తే. ప్రకటగంధర్వ గాంధర్వబంధురంబుఁ, జటులపంచమహావాద్య శబ్దితంబు
నిపుణతరవిశ్వ కర్మవినిర్మితంబు, నవమునై మించు కనకమంటపమునందు. 358

భుజమూల మీక్షింపఁ బొదలుసిగ్గుననీకు వడ్డించ నని కేలు వంచికొనుచుఁ
గనుఱెప్ప లెత్తిగన్గొని మెచ్చి తలయూఁచియమృతపానము చాలునాయటంచుఁ
తే. దియ్యసరసంపుమాటలఁ దేనెలొలికి, యమృతరసము కదంబింప నమరపతికి
మొదట వడ్డించి వడ్డించుఁ ద్రిదశతతికి, మోహినీకాంత జగదేకమోహనముగ.
మ. అలివేణీమణి గిల్కు మెట్టెములు మ్రోయంబంతివడ్డించుచుం
జిలుఁగుంగుచ్చెలజాఱఁ ద్రొక్కువడి డాఁచేఁ జెక్కుచోఁబైఁటయుం
దొలఁగంగాఁ జుబుకంబుచే నదిమెఁ దోడ్తో సిగ్గునొయ్యారముం
దలుకుం దత్తఱము న్విలోకిజనచిత్తంబుల్ గరంగింపఁగన్. 549
సీ. చెదరినముంగురు ల్చెమటచే నుదురంటఁ గొనగోళ్ళచే దువ్వుకొను బెడంగు
జాఱుపయ్యెంట భుజంబుమీఁదికిఁ ద్రోసిచెఱఁగు డాఁపలివంకఁ జెక్కు హొయలు
సడలి ముంజేవ్రాలు జాళు వాపైఁడిగాజులు పైకినెగఁద్రోయుచో విలాస
మవనిభాగమున జీఱాడుకుచ్చె లకొంగు లీలఁగెంచేలఁ గేలించు చెలువ
తే. మలసి నిట్టూర్పులిచ్చు నొయ్యార మెసను,మించు ఘర్మంబుగొనగోటమీటునీటు
గలుగుమోహినిఁదల.పమైఁబులకలొద వె,దానవులుసొక్కు లేవింతధరణికాంత.
వ. ఇట్లు మోహినీకాంత యత్యంతశృంగారవిలాసకుతూహలంబున సుధారసం బ
మరులకు నొసంగుసమయంబున. 551
సీ. వనజాక్షి యమృతంబు వడ్డింపరాదాయె మనబంతి కిదియేమొయనుచునొకఁడు
వచ్చెద ననిరాక వంచించునే ప్రేమ యధికంబు మనయందె యనుచునొకఁడు
నమృతంబు మాకుఁదెమ్మని బీఁదతనమున నడుగ గౌరవము గాదనుచునొకఁడు

... ...

తే. నమృతమేబ్రాఁతియాచకోరాక్షిచిత్త, మెడయఁజేయంగరాదనియెంచి యొకఁడు
నూరకుండిరిగాని యోయువిద! యమృత, మిందుఁదెమ్మనలేరైరి యెంత వలపొ.
తే సుదతివడ్డించునపుడుపయ్యెదయొకింత, తొలఁగగుబ్బలుసూచునబ్బలియుఁబల్క
రింపలేఁడయ్యెఁదాఁబల్కరింపఁ దెలిసి, యట్టె పయ్యెదఁగప్పునోయనుభయమున.
మ. తళుకున్మంగఱముత్తియంపురుచి సింగారంపుఁగెమ్మోవి పైఁ
దులకింపన్నెడగుల్కి చెక్కుపయి బంతుల్సాఁగఁదాటంకదీ
ప్తులు కెంగేల బిగించుచుఁ బయిఁట నంభోజాక్షి వాలారుచూ
పులఁ దేలించుచుఁ బల్కుఁ బల్కుఁసుధా పూరంబుతోరంబుగన్. 554
సీ. తడవాయె నను‌చుఁ జిత్తమున నుంపఁగనేల నిదెవత్తుఁ దాళుమీ యింతతడవు
తాళఁగూడదొ బావ కేలగూఁడదొ తాళ కిపు డేమిగద్దులే యిట నదేమి
బావ నవ్వితివి నాపలుకున కేమైనఁ దోఁచెనో నాకు నీతోడు దాఁచ
నేటికిఁ జెప్పుమా నేవింతదాననె దయలేదొ నామీఁద దాళు మంచి
తే. దందు కేమాయె నాకొక యవసరంబు, గలుగదే యప్పుచిక్కెదుగాక యెటనుఁ
బోయెదఁచును నవ్వుచుఁబువ్వుఁబోణి, బలినిఁ దేలించె బరిహాసభాషణముల.

చ. మఱఁది యటంచు బావయని మామయటంచును నల్లుఁడంచు నం
దఱకును నన్ని వావులిడి తచ్చనల న్మటుమాయ సుద్దులన్
మెఱిపెముల న్విలాసముల మోహము లెంచి నిశాటచిత్తముల్
గఱచె లతాంగి యంగనలుగారె మనోధనపశ్యతోహరల్. 556

తే. ఇటులు దైత్యుల నెల్ల నోరెత్తకుండఁ, జేసి సురలకు వడ్డించు చిగురుఁబోఁడి
దేవరూపంబు గైకొని దివిజపఙ్క్తి, నున్న రాహువునకు సుధ యొసఁగెఁగొంత.

ఉ. ఆయెడ రాహువంచు వనజాహితమిత్రులు సన్న సేయ నా
హాయని మోహినీమహిళ యద్భుతరోషకషాయితాక్షి యై
హా యనునంతలోపల సహస్రసహస్రసహస్రదీధితి
చ్ఛాయ సహస్రధారమగు చక్రము వ్రాలెఁ గరాంబుజంబునన్. 558

చ. శయజలజాతవిస్ఫురితచక్రముచే మధుకైటభారి దు
ర్ణయుఁడగు సైంహికేయునిశిరంబు గఱుక్కనద్రుంచునంతలో
రయమునఁ గుత్తుక న్వెడలురక్తముతోడికబంధ మొప్పె విం
తయి పరిషత్సరస్సున వరాంబువుసూత్రపుఁ గంబమో యనన్. 559

చ. తీతిఁబడు రాహుశీర్షము ద్విజిహ్వలు రోషకషాయితాక్షులున్
సితతరదంష్ట్రలున్ బహువిచిత్రఫణామణు లుల్లసిల్ల వి
స్మితులయి దేవదానవులు చేరికఁ జేరి కనంగ మోహినీ
సతిఁ దిలకించి యిట్లను విషవ్యతిషంగకటూక్తివైఖరిన్. 560

మ. సరిగా మాకు సుధారసంబు విభజింపం జేరి యీలాగునన్
సురపక్షం బొనరింపఁగాఁ జనునె యిచ్చో నంతమాత్రంబె యొ
క్కరుఁడ న్నే నిటనాసవచ్చినను జక్రచ్ఛిన్ను గావించి తిం
దరయంగా ఫలమేమి నీవెఱుఁగలేవైతే సరోజేక్షణా. 561

ఉ. అక్కట నిన్ను దూఱదగవా మగువా పగవారలుండఁగా
నిక్కడఁ జంద్రభాస్కరులిదేమి యకారణవైర మిట్లు నా
దిక్కునఁజూపనారు కడతేఱఁగనిత్తునె యింక వారల
న్మిక్కిలి శక్తిమీఱఁ దిగమ్రింగెద నంచుఁ బరిప్లవింపఁగన్. 562

చ. వలదని నాఁటనుండియు దివాకరచంద్రులఁ బర్వయుగ్మవే
ళలఁ గ్రసియింపఁ బంపెఁ గమలప్రభవుండు నకారణంబుగా
వలవనివైరముం గొనినవారికి భోగ్యముగాక యున్నె త
త్ఫల మది యెంతవారికిని బార్థకులాంబుధిపూర్ణచంద్రమా. 563

క. అమృతరస మింతసోఁకఁగ, నమృతంబై రాహుశీర్ష మతిభయదముగా
నమృతకరార్కులఁ బట్టెడి, నమృతరుహప్రభవునాజ్ఞ నఖిలం బెఱుఁగన్. 564

వ. అంత. 565

ఉ. ఈమటుమాయలాఁడి గద యింతయొనర్చె నటంచు దానవ
స్తోమము సుట్టుకొన్న మధుసూదనుఁ డప్పుడు నీలనీరద
శ్యామతనూవిలాసము భుజాయుగళోజ్జ్వలశంఖచక్రముల్
హేమపటంబు గన్పడ వహించి తిరోహితుఁ డయ్యె నయ్యెడన్. 566

ఉ. ఆకపటంబు గాంచి దురహంకృతిమీఱి యుగాంత విస్ఫుర
ల్లోకవిలోచనద్యుతి విలోచనుఁ డైచు విరోచనాత్మజుం
డాకులవృత్తిలేక ధనురస్త్రము లూని సహస్రచంద్రమ
శ్శ్రీకమనీయయానమునఁ జెన్నువహించె రణాగ్రయాయియై. 567

సీ. రథచక్రనేమిఘర్ఘరరావములు కేతుపటపటాత్కృతులకు దిటముదెలుప
గంధేభఘంటికాఘణఘణల్ ఘనబృంహితధ్వానములకుఁ గైదండయొసఁగ
జవనాశ్వహేషలు చటులఖురాఘాతచిటపటధ్వనులతోఁ జెలిమిచూప
సమరాట్టహాసనాదములు ఘోరశరాసవిస్ఫారములకుఁ బ్రాపిణ్యమునుపఁ

తే. బటహశంఖాది బహువాద్యరటనములకు
వేత్రిసాహెూనినాదము ల్విజయమొసఁగ
సకలసేనలఁగూడి రాక్షస జిగీషఁ
గదిసెఁ జౌదంతి నెక్కి సంక్రందనుండు. 568

మ. అవనీమండలి గుల్భదఘ్నమయి మాద్యద్దంతిదానాంబువుల్
ప్రవహింప న్వడిఁ జిక్కువాఱెనఁ దమిస్రాచారి త్రొక్కుళ్లచే
నవియుక్ లేవఁగఁజాలఁ డెంతబలియుండైనం జమూసంకులం
బవురా యెన్నఁదరంబె దానవమయం బయ్యెక్ జగంబత్తఱిన్. 569

శా. త్వంగద్వాహఖురాగ్రభిన్నధరణీతత్త్వంబు రేణ్వాకృతిక్
మ్రింగె న్వారిధులక్ గ్రసించె హిమరుఙ్మిత్రాదులం బుష్కరం
బుం గప్పె న్నడయాడదయ్యెఁ బవనంబుక్ దైత్యరాడ్భీతిఁజా
డంగా నప్డు డకాండసంప్రళయ మాటందోఁచె దేవాళికిన్. 570

సీ. కాంచనస్యందనగంధదంతావళ రాజజంఘాల తురంగమముల
శార్దూలమహిష కేసరిగండభేరుండశరభ ప్రముఖ వన్యసత్త్వములను
గంకగృధ్రశ్యేనకాకోలకౌశిక పారావతబకాదిపతగములను
గమఠపాఠీనకర్కటకనక్రగ్రాహశంకుప్రభృతితోయ జంతువులను

తే. వాహములుగాఁగ నెక్కి దుర్వారశక్తిఁ, బరశుపట్టసతోమరప్రాసముఖ్య
శస్త్రములుఁబూని బలపాకజంభనముచి, విప్రజిత్త్యాదిదైతేయవీరు లపుడు. 571

తే. చేరి వేర్వేఱ బారులుదీఱి కొల్వ, మ్రొక్కుమ్రొక్కిన వారలముఖముఁజూచి
కంటిరే వీరవరులార కార్య మెంత,మోసమయ్యెను సురలనమ్ముటను నేఁడు.

చ. కటకట యాఁడుదానివలెఁ గంజదళాక్షుఁడు సేరి మమ్ములం
దటవటఁజేసి తీసి యమృతంబు సురాళికిఁ బంచిపెట్టె సిం
కెటువలె నమ్మవచ్చు జగదీశ్వరుఁడే యొకయింత మేరలే
కిటువలెఁ జేయఁజూచె మనకెయ్యదితప్పు గణించిచూడఁగన్. 573

ఉ. తానొకమాయఁజేసి యమృతంబు సురాళికిఁబంచిపెట్టఁగా
నేనిఁక మాయఁజేసి త్రిదివేశుల నందఱమాయఁజేసెద
న్నానుప శక్తుఁడే యహహా మాధవుఁ డూరక ఉంజెతక్కు లం
బూనెనె కాక యాయుధముఁబోటు నెఱుంగునె చూత మంతయున్. 574

క. అని పలికిన దనుజేంద్రునిఁ, గనుఁగొని యిదియెంత స్వామి కనిపించుకొనం
దని మెదము నీప్రతాపం, బున మేమాసురల నొకనిఁ బోనీకుండన్. 575

క. తలఁద్రుంపక మ్రింగమె వే, ల్పులనందఱ నమృతసేవఁ బొలియకయున్నన్
మెలఁగుదురుగాక కడుపునఁ, గలకాలము జాఠరాగ్నిఁ గమలి బలీంద్రా. 576

క. అటువలెఁ గాకున్నను ఘన, పటలిన్ శృంఖలలువైచి బంధించినయు
త్కటదురితంబు ననుభవిం, చుటకుం జెఱసాలనిడమె సురపతిఁ గినుకన్. 577

క. అని యుత్సహించి పలికిన, విని దనుజేంద్రుండు మిగుల వేడుకమీఱన్
గనుఁగొని యిదుగో సమయం, బనుపమభుజశక్తి కనుచు నందఱఁ బనుపన్.

సీ. కృతవీరపాణకర్ణేజపభ్రమణారుణాభనేత్రముల రోషాగ్ని లొలుకఁ
గలశాబ్ధిజలఘోషఘనతమాశబ్ది కన్నయ ఘట్టితాట్టహాసములు చెలఁగఁ
బ్రతిభటాళ్యంధకరణహాలహాలదీప్తిముష్టింధయచ్ఛాయమూర్తు లలర
మధ్యేవియద్దీప్యమానార్క నిష్ప్రభీకరణభీకరఖడ్గకాంతు లడర

తే. హైమరథములఁదోలి గంధాంధభద్రకరుల గారాడి దుముదారుగా హయాళి
జేరువకు నూకి భటులకుఁ జేయివీచి, యభ్యమిత్రీయదైవసైన్యంబుఁ గదిసి. 579

క. వాతంధయపాణింధమ, శాతశరము లసురులేయ సౌరబలంబు
ల్కీతిలక ప్రతిసువర్ణా, స్వీతోజ్జ్వలపత్త్రితతుల విదళించె వెసన్. 580

మ. రథికుల్ హస్తిపు లాశ్వికు ల్భటులు శస్త్రాశస్త్రిఁ బోరం బర
శ్వథకౌక్షేయకకుంతముద్గరగదాచక్రాదినానావిధా
యుధకాంతుల్ దశదిగ్విభాగముల యందొప్పారె నత్యుగ్రమా 581
మధుభృల్లోచన మాసులోచనము సామ్యంబూని చూపట్టఁగన్.

క. ఈకరణి శరాశరిఁ గుం, తాకుంతి గదాగదిని బ్రతాపము మెఱయ
నీకరముగఁ బోరఁగ నా, కౌకోదైత్యులకు ద్వంద్వయుద్ధంబయ్యెన్. 582

సీ. బలిశక్రులును హేతిపాశాయుధులు వృషపర్వాశ్వినులు రవిబాణులిందు
సైంహికేయులు విరోచన కృశానులు భద్రకాళినిశుంభులు కాలనాభ

కాలులు మయవిశ్వకర్మలు జంభ వృషాకపు ల్ద్విశిరోనిశాకరజులు
మాతృకోత్కలులు దుర్మర్షణవామదేవులు నముచ్యపరాజితులు పులోమ
తే. నీలులును మేఘదంభావనీతనయులు, కాలకేయమరుత్తులు కమలమిత్ర
తనయనరకాసురులునివాతకవచపవమానులొండొరుల్ వోరుసమయమునందు.

మ. కవచస్ఫూర్తి నభేద్య మా కవచమేకంబైన బాణంబుచే
నవియించెన్ రథరథ్య సారథిపతాకాద్యంబుల న్నాలుగిం
ట విదారించె సురేంద్రు డగ్గలికె భుజాటంకంబునం దైత్య దా
నవచూడామణి యట్టహాసమునఁ గాండం బెల్ల ఘూర్ణిల్లగన్. 584

క. మఱియుం దఱచుగ శరములు, గఱిగఱి గఱువంగనేయఁగా వెఱవక య
త్తెఱఁగంటిరాయఁ డప్పుడె, యఱిముఱిఁ బ్రతిశరము లేసి యన్నిటిఁ ద్రుంచెన్.

సీ. కోపంబు మీఱఁగాఁ జాపంబుచేపట్టి రోషంబుచే దాని రూపడంచె
శూలంబుఁ గైకొని ఫాలంబు వోడువరా వాలమ్ముచేదాని వ్రీలఁజేసెఁ
బంతంబుమీఱఁగాఁ గుంతంబుగైకొన్న నంతంబునొందించె నస్త్రనిహతి
గండంబు గుఱిసేసి దండంబు వైచిన ఖండంబుగావించెఁ గాండమునను
తే. మఱియు నేయాయుధము లూనమనుజభోజి
తత్తదాయుధములఁ ద్రుంచెఁ దత్క్షణంబ
యమృతసేవయు హరికటాక్షమును గలుగఁ
గలదె యీడునుజోడు నాఖండలునకు. 586

శా. ఆగ్నేయాస్త్రము దేవతాధిపతియేయన్ దానిచే భగ్గునన్
భగ్నంబయ్యె మహారథంబు దివిజప్రత్యర్థిరాజేంద్రుఁ డు
న్మగ్నుండౌట నదృశ్యుఁడై చనియె నానాదైత్యసంఘాత ము
ద్విగ్నంబయ్యె సుధాశను ల్వెలఁగి రుద్వేలప్రమోదంబునన్. 587

వ. అంత నిటులు నలోచనగోచరుండై చనినవిరోచననందనుండు కృతగర్వ వి
మోచనుండై తననేర్పు మెఱసి మాయావి యగుచు నెల్లెడలఁ దోఁచి పెల్లుగ
నాక్రమించెడు మాయగావించిన. 588

సీ. కులశైలమున వానగురియంగ గిరిభేది యంగంబు గులగులనయ్యె మిగుల
లయకాలదహనకీలలు సుట్టుకొని యేర్చి పరితపింపఁదొడంగెఁ బావకుండు
మృత్యుపాశంబులు మెడఁబట్టితిగియఁగా మొఱలు వెట్టఁదొడంగెఁ ధరణిసుతుఁడు
బేతాళములు నీళ్లవ్రేసి త్రొక్కఁగఁ బాశి యుదు టెల్లఁబెడఁబాసి యుద్దుగుడిచెఁ
తే. బెక్కుభూతంబు లితరుల పీఁచమణఁచె, నేమనఁగవచ్చు వానిమాయామహత్త్వ
మహహ యింద్రాదులేల బ్రహ్మాదులైన, మొదలఁగాఁజాల రావేళ నెదుటఁబడిన.
వ. అదియునుంగాక. 590

మ. జలదంతావళఘోరఘీంకృతులతో ఝంఝానిలాఘాతసం
చలితాభ్రంలిహతుంగతుంగతర చంచద్భంగఘోషంబుతోఁ
గలశాంభోనిధిఁ దమ్ము ముంచిన గతి గ్గన్పింపఁ గంపించుచున్
బలభిన్ముఖ్యులు పాహిపాహియని యబ్రహ్మణ్యము న్వెట్టఁగన్. 591

మ. వినిపించెన్ హరిపాంచజన్య రవ ముద్వేలప్రభాచక్రముం
గనిపించెన్ సురదానవావళికి రక్షస్స్వామిమాయాళిలే
దనిపించెన్ క్షణమాత్రలో సమదదేవారాతిరింఛోళిచేఁ
దినిపించెం దృణరాజి రాజిత భుజాతేజంబుశోభిల్లఁగన్. 592

వ. అప్పుడు. 593

ఉ. చిక్కితి వెందుఁబోయెదవు శ్రీహరియంచు మృగేంద్రవాహముం
జక్కఁగఁ బైకినూకి రభసంబున శూలము పూని జక్కియా
పక్కని వ్రక్కలింపఁ గని పక్కన శూలము నాఁచి త్రుంచె నా
చక్కని కాలనేమితల చక్రధరుండు సురాళిమెచ్చఁగన్. 594

క. అదిగనిన మాల్యవంతుఁడు, గదగొని హా! పోకుపోకు! గరుడ యటంచున్
విదళించె గరుడుఱెక్కలు, త్రిదశేంద్రుఁడు తనదు పవిని దిట్టఁగ నంతన్. 595

తే. దానవధ్వంసికరచక్రధార మునుపొ, తానుమునుపొ యనంగఁగంధరను వలచి
యచ్చరమిటారివైచుమాల్యంబువలన,మాల్యవంతుఁడుసహజనామంబుఁగనియె.

క. సురభీకరణోత్కమనో, హరమూర్తి సుమాలి మాధవౌద్ధత్యమునం
దెరలెం దానవజాతియొఁ పరసుమనోజాతిమైనఁ బ్రమదము గనదే. 597

క. తనపేరు గలుగు హరినె, క్కినవాఁడని మాలిఁ దునిమెఁ గేశవుఁడు సుద
ర్శనమున మఱియు ననేకుల, దనుజులఁ దునుమాడె బాహుదర్ప మెలర్పన్.

శా. ఈరీతిం జగదేకవల్లభుఁడు భూయిష్ఠప్రతాపంబుచేఁ
గ్రూరా దిత్యవిరోధివర్గముల నుగ్గుల్సేయ నంతంతకున్
ఘోరాళం బగువేడ్కవాసవుఁడు మత్తేభంబుఁ గాలాడిదు
ర్వారంబౌకులిశంబుపూని బలిఁ జేరంబోయి తా నిట్లనున్. 599

క. ఏరా యోరినిశాచర, యేరావృత్రారి నెఱుఁగవే నాతోడం
బోరాడలేవు పోరా, కోరా యభయంబు నిల్పుకోరా తనువున్. 600

తే. వదలి శౌర్యంబు విద్యలవానికరణి, నింద్రజాలంబు వన్నెదవే బలీంద్ర
యిదిగో వజ్రంబు మెచ్చియిచ్చెదను గొనుము, కల్లగా దనవిని దైత్యవల్లభుండు.

తే. ఇంద్రజాలంబు వన్నక యెటులనోడియె, వచ్చు ననిమిషబలము లవ్వారిగాఁగ
దోఃప్రాసంగకపోదు వే దొడ్డదొరవు, వజ్రమాత్రంబు నాకేల వలవ దనిన. 602

ఉ. ఇంకిట దోఁచె కాక పురమెయ్యది నీకు నిశాచరేంద్ర యీ
యంకము మాని పోయిన యథార్థమె పల్కితి పౌర యంచు
నిశ్శంకత నిర్జరేశ్వరుఁడు సాఁకెకుఁ బ్రల్లదమాడఁగా మహా
హంకృతిఁ జెంత నున్న బలియుం దనుజాతుఁడు హుంకరించుచున్. 603

తే. ఏమిరా యింద్ర యింతలో నింతగర్వ, మేలవచ్చెఁ దలంపరా యిన్నినాళ్లు
నీవు పడినట్టిపాటు నేనెఱుంగుదు నొక, గరిడిలో నింతసాధన క్రమముగాదు.

తే. ఇతఁడు నీకోడి మారులు నిచటఁజేసె,నే స్వకాండ విజృంభణం బెల్లఁదొలఁగ
గౌతమీజార యెవ్వనిఁ గాఁదలంచి, నావు బలిగాఁడె పుణ్యజనప్రభుండు. 605

ఉ. కొమ్ములుఁ దోకలేక జతకూడెను నీకు వృషాఖ్య యింద్ర రే
ద్రిమ్మరిదొమ్మికయ్యమున జెట్టతనం బరి పూరిమేసితోఁ
గ్రమ్మినఖేతిచే నటులుగావలె నచ్చెరువేల కిన్కకై
యిమ్మహి నీదుపేరిపసు లెచ్చుటఁ జూచినఁ బూరిమేయఁగన్. 606

క. కౌశికలీలను గానన, కౌశికమూలమునఁ దపముగావించెదవో
కౌశిక యటుగాకున్నం, గౌశికగతిగొంది నడఁగ గాంక్షించెదవో. 607

క. బలిభాస్వత్తేజంబున, నళుకుచు నిఁకఁ గౌశికా మహాబిలపదవి
న్నెలఁగు యథార్థాభిఖ్య, న్వలపదు మాతోడఁ బోర వశమే నీకున్. 608

వ. అనిన మదిరాపానఖదిరాంగారసదృశదృశుం డగుచు సహస్రదృశుం డిట్లనియె.

తే. కౌశికుఁడ నౌదుఁగాక రాక్షస యదైనఁ
గౌశికస్ఫూర్తి బలిపుష్టగణము లెట్లు
మనఁగనేర్చు నెఱుంగ వేమనఁగవచ్చు
ననిన విని నవ్వి బలి యిట్టు లనియె నపుడు. 610

సీ. విబుధలోకేంద్రుండు వీరాధి వీరుండు గాఁడె యెన్నండైనఁ గలననోడి
పోవునె యట మొన్న పుల్యంబునకు స్వర్గమిచ్చి తా నడవుల కేఁగెఁగాక
మరల నెయ్యంబున మముఁగొల్చెఁ గాఁబోలు ఘనభుజాశక్తికిఁ గడమగలదె
యింకఁ దాఁగాక నన్నెవ్వరు నవ్వెద రాహవంబున నోడియరుగుచుండ

తే. నహహ యందులకేమి కర్మానుసార, మాపదలు సంపదలు జయ మపజయంబు
దానికన లేదు దైవకృత్యంబులకును, విజ్ఞుఁడీఁగుట వ్రేఁగుట వెఱ్ఱితనము. 611

క. వినవోయి యింద్ర దైవం, బనుకూలంబైనఁ గలుగు నన్నిశుభంబుల్
దనకుఁ బ్రతికూలమైన, చ్చిన నేకార్యంబుఁగాదు సిద్ధము సుమ్మీ. 612

ఉ. మీకొకవేళ నేమమగు మేమొకవేళఁ ద్రిలోకరాజ్యముం
జేకొనియుందు మిద్దరకుఁ జేకుఱవొక్కట వాంఛితార్థముల్
కోకచకోరకంబులకుఁ గూడునె కోరిక లొక్కవేళనే
యాకరణిందలంపు త్రిదశాధిప గర్వపుమాట లేటికిన్. 613

క. అని వైరోచని పలికిన, విని బలి నను వాఁడు దేవవిభుఁడు కృతఘ్నుం
డని రోయక సరిచేసుక, చనునే మాటాడ రాత్రిచరమూర్ధన్యా. 614

క. క్షణమాత్ర మూరకుండుము, క్షణదాచరకోటి గొలున సమితి సహస్రే
క్షణకాయము గూల్చి భ, క్షణముగఁ జేసెదను భూతసంఘంబులకున్. 615

ఉ. గాలికిఁ బోవువాహము నగంబులపత్రములం బెమల్పఁగాఁ
జాలును వాలు సైన్యములు సంగరమన్న గృహారాపయుక్తముల్
ప్రోలును బట్టబైట నిజపుత్రకుఁడుం బలుగాకి యిట్టిచో
వేలుపుఱేని గెల్చు టొకవిక్రమమే బలిదైత్యవల్లభా. 616

వ. అని దురాగ్రహగ్రహావేశకిటకిటాయితరదనపటలుం డగుచు నిజభుజాగ్ర
జాగ్రన్మండలాగ్రంబు జళిపించి యాఖండలున కిట్లనియె. 617

క. అబ్బలి సురమృగములకుం, బెబ్బులి యటఁ బోకు నీకుఁ బింకంబున్నన్
గొబ్బున రా బలినేనొక, దెబ్బం బరిమార్తు ధరణిఁ గొబ్బునఁ గూలన్. 618

తే. నాసురేంద్రుండు నవ్వి యిన్నాళ్లు గావు
నేఁడు బలివైతి వాహవోన్నిద్ర బాహు
శక్తికని పల్కి బలికి బ్రాసంబు బలియ
నెలిని ఖండించెదను సురల్ బలియుఁ డనఁగ. 619

క. అంతటఁ బోక సురేశ్వరుఁ, డెంతయు రోషమున వజ్రమేసిన మూర్ఛా
క్రాంతుండయ్యెన్ బలి దివి, జాంతకు నరదంబుసూతుఁ డవలికిఁ దివిచెన్. 620

సీ. చెలికానిహానిపీక్షించి రోషంబున జంభుండు కదనసంరంభుఁ డగుచు
నిలునిలురా యింద్ర నేఁ డెందుఁ బోయెదు చిక్కితివం చని సింహహయముఁ
గదియంగఁ దోలి యుద్ధతి గదాదండంబు బిరబిరఁద్రిప్పి యాసురవరేణ్యు
కరినివైచిన నది సురసురస్రుక్కుచు ధరణిపై మ్రొగ్గినఁ దత్క్షణంబు

తే. నందె మాతలి దెచ్చిన హయసహస్ర
రథముపై నెక్కి జంభు శిరంబు దునిమె
వాసవుఁడు గట్టుదెగఁగొట్టువజ్రమునను
జంభసంభేదమేమి యాశ్చర్య మనఁగ. 621

క. కలహప్రియుచే నెంతయుఁ, దొలుత న్వాని కనలి వానితోఁ బుట్టువులో
బలపాకనముచు లత్యు, జ్జ్వలశోభాభువనముచులు సంరంభమునన్. 622

క. త్రేతాగ్నులవలె ముప్పురు, దైతేయులు సుట్టుముట్టి దారుణశరసం
ఘాతములఁ గప్పఁగాఁ బురు, హూతుం డొప్పారె మేఘయుతమేరుగతిన్.

క. బలుఁడు రథంబును దురగం, బులఁ బాకుఁడు నాతు నముచి భూరిశరములన్
దళియించి యింద్రు నంగక,ములు సించిరి మించి యతఁడు మూర్ఛమునుంగన్.

వ. అంత నంతటం బోక యనలు నంతకు నసుర సభ్యు నిలు నల కేశ్వరు నలికలోచ
ను నస్యు లగునమరుల నతులితంబు లగునస్త్రంబుల నదటణంచి యట్టహాసం
బడరించిన. 625

తే. వెఱచి తెఱఁగంటిమూఁకలు మొఱలు వెట్ట
నమరపతి సేరవేరి యుదగ్రుఁ డగుచుఁ
గులిశధారను ఖండించె బలునిమొదట
వెనుకఁ బాకాసురునిఁ ద్రుంచె విక్రమమున. 626

ఉ. వారలపాటుఁజూచి యనివారితరోషకషాయతాత్ముఁ డై
నీరవతంసుఁడౌ నముచి విక్రమశాలి యనేకఘంటికో
దారము మత్తశాత్రవవిదారము నైన త్రిశూలమెత్తి హుం
కారముమీఱ వాసవ పొకాలుము దీన నటంచు వైచినన్. 627

వ. అదియుఁ బ్రళయకాలకాలఫాలలోచనకీలికీలాకరాళం బై నిగిడిన యట్టిశూ
లంబు తూలంబులీల నతివేలం బై యాలంబున నేలంబడ వాలంబున నేసి తద్దనుజ
కంకనాళంబు ఖండింప నాఖండలుం డఖండదోర్మండలమండనాయితం బగు
శతకోటిజళిపించి వైచిన నదియు శతకోటిమార్తాండమండలపిచండిలరుచి
మండలప్రచండతాఖండనపండితమన్యం బగుచు సంవర్తసమయప్రవర్తిత
పుష్కలావర్తప్రముఖచటులతరమేఘపటలనిర్గళదనర్గళజాగ్రద్దీర్ఘనిర్ఘాతసం
ఘాతలింగంబు లగు విస్ఫులింగంబులు తోరంబై నిగుడం గనుంగొని దనుజ
పుంగవుండు గలంగక చెలంగుచు మదీయవక్షస్స్థలికుందనంపుతాళికి నొక య
పూర్వవజ్రంబు లేదు గదా యని వెదకుచుండు నదియుఁ ద్రిదశపతి యంపెనే
కదా యని యెదయిచ్చిన వజ్రంబును జనుమఱగ్రుచ్చి వెనువిచ్చి చనలేక
యచ్చటనేయున్నం గనుంగొని వియచ్చరప్రసరుం డిది యేమి యెచ్చటనుం
గాన మిట్టి యచ్చెరు వని రిచ్చవడి కనుంగొనుచు వెచ్చనూర్పుచున్న సమ
యంబున నార్ద్రంబును శుష్కంబును గాని దాన నముచిదానవుండు డెగు
నని నిదానంబు దెలిపిన నాకాశవాణి పలుకునాకర్ణించి నలుదిక్కులుం బరికించి
శైత్యప్రభావమానితవజ్రఘనసారం బగుచుఁ గనుపట్టు వారాశిడిండీరంబు
భవిష్యన్నముచిహననజనిష్యమాణయశస్సౌరభకారణకుసుమమంజరిం జేపట్టు
విధంబున హస్తారవిందంబున హంసంబుచందంబునఁ గనుపట్టం గైకొని దివ్య
తేజంబుసంధించి యనార్ద్రశుష్కంబిదియౌఁ గదా యని ప్రయోగించిన
నదియు నింద్రప్రతాపభూపాలుని సమీపంబున వెలుంగు చంద్రజ్యోతి తెఱం
గున రంగై నిజాభిముఖ విజయలక్ష్మికి సుపర్వాధిపతిసమర్పించు కర్పూరనీరా
జనంబు డంబున విరాజమానం బై బలిదైత్యత్రిలోకాధిపత్యవినాశసూచకం
బై పదునుడుపువడువున బెడంగై నముచిప్రాణాపకర్షణసమాపతన్మృత్యు

దేవతోట్టహాసంబు పోలికె వికాసంబై తైలాదభ్రసితాభ్రంబుసుహృత్తగు రీతి శీతలజలప్రవాహంబు కూల సాలనిర్మూలనానుకూలం బగులీల సురవిరోధి శిరోధిఖండించిన దనుజవరూథినీహాహానాదంబు లుప్పతిల్లె దివిజచమూసమూహంబులు గాయకహాహానాదంబులు బ్రహ్మర్షిసముచ్చయసముచ్చైరుచ్చారిత జయజయేత్యాశీర్వాదంబులు జయదుందుభి రటనంబులు నప్సరోనటనంబులుం జెలంగె నంత. 628

తే. ఏఱులై పాఱు నెత్తురు లెందుఁజూడఁ, గొండలై పడుకండలు గుములుగూడి
దానికై పోరు భూతబేతాళతతులు,గలిగి భీకరమయ్యె సంగరము గరము. 629

తే. మెదడు ముద్దలుగావించి మెసవిమెసవి,కుతిక మ్రోయంగ నెత్తురుల్ గ్రోలికడుపు
నిమిరికొంచు నగ్న్యమంత్రములు నొడివి,శతపదంబులు ద్రొక్కెఁబిశాచగణము.

క. తుందిలదనుజకబంధము, నందొకగజమస్తకంబు నతికి గజాస్యా
యిందలి కరివిఘ్నంబులఁ, గుందింపకు మనుచు మ్రొక్కెఁగొనుభూతంబుల్. 631

తే. వేలుపులు వారు దనుజులు వీర లనుచు
భూతబేతాళములపఙ్క్తిఁ బొంకపఱిచి
తాను మోహినియంచు రక్తంపుసుధను
బోసఁగ వడ్డించెఁ గామినీభూత మొకతె. 632

మ. కరిగండస్రుతదానవారి యమునాకల్లోలముల్ గా నిశా
చరరక్తంబు సరస్వతీకలన మించె న్వాహలాలాంబువుల్
సురకల్లోలినిగాఁ ద్రివేణికరణి నొప్పొందె జ్ఞాతేయసం
గరభూభాగము గాన దానఁబడ మోక్షప్రాప్తి సంధిల్లెడిన్. 633

తే. ద్వంద్వయుద్ధంబు గావించు దనుజవిభులు
దక్కురక్కసు లెదురంగఁ దల్లడిలుచుఁ
బఱవ వెన్నాడిపోడిచె సుపర్వగణము
లహహ దాయాదిపోరు దుస్సహము గాదె. 634

వ. ఇవ్విధంబున నుపేంద్రసుదర్శనంబునఁ గాలనేమి మాలి సుమాలి మాల్యవంతులు నంభోధరవాహదంభోళిసంరంభంబుల బల జంభ పాక నముచి ప్రముఖ దానవప్రవరులు దక్కినదిశాధిపతులవలనఁ దగిన సేనాధిపతు లెల్లం ద్రెళ్లిన విలోకించి దేశకాలవిశేషవిజ్ఞానవిచక్షణుండు గావున బలీంద్రుండు దనకదివిజయసమయంబు గాదుగా యని యెఱింగి సంగరరంగంబు దొరంగి శుక్రసన్నిధికేగి తదీయసంజీవినీవిద్యఁ దత్త్వోపదేశవచోవిశేషంబుల బాహ్యాంతఃకరణ దుఃఖంబులఁబాసి, తపంబునకుం జనియెఁ దక్కురక్కసులు దిక్కులేక పెక్కువగలం జిక్కువడి నానాదిక్కులకుఁ బఱవఁ భరవరూథినీవరుల వెన్నంటి మున్నిం

టి రోషంబుకంటు దెఱగంటి దొరలు సమయింపలేక వెఱచువారును, రక్షిం
పుండని యఱచువారును, దెసలకుఁ బఱచువారును, తృణంబులు గఱచువా
రును, కాననంబులు దూఱువారును, విధిదూఱువారును, మ్రొక్కువారును,
నగంబు లెక్కువారును, నొచ్చువారును, సముద్రంబులం జొచ్చువారును నై
కలంగిన రక్షోబలంబులవలన దిగంతంబులుం గరుణరసమయంబు లయ్యె నాసమ
యంబున. 635

ఉ. గీరమణుండు పంప ననికిం గలహప్రియుఁ డేగుదెంచి ల
క్ష్మీరమణప్రసాదమునఁ జెందితి రింతె యభీష్ట మింక బృం
దారకులార ఖేతు లగుదైత్యుల నొంపఁగ నేల యంచుఁదా
వారలఁబోరుమాన్పెఁ బితృవాక్య మలంఘ్యము గాదె యేటికిన్. 636

వ. అంత సుపర్వ సార్వభౌముం డవార్యశౌర్యంబున దుర్వారతరసర్వశార్వరీచర
భుజాఖర్వగర్వశార్వరంబు దొలంగించి నిజప్రతాపతపను వెలింగించి పలాయ
మాన నానాదానవప్రాణత్రాణపరాయణుం డగుచుఁ దచ్ఛిబిరంబుల ధర్మదార
లం బట్టింపక ధర్మధారలం బట్టించె నంత. 637

సీ. వృత్రనిర్జర మిత్ర వృత్రపంకజమిత్ర జంభజంభల విభంజనకుఠార
పాకవారణపాకపాకల రోషనముచిఖండన భండనప్రచండ
బలయుక్తబలభుజాబలమహాబలనాగ కృతపులోమవిరామ కీర్తిధామ
జితవిరోచన దైత్య సుతవిలోచనక్షేమ తతగరుద్ధరధరాధరనిరోధ
తే. యంచుఁ గొంచక కంచుకు లభినుతింప
విజయలక్ష్మీసమేతుఁ డై వెల్లగొరు
నెక్కి సర్వామరులు గొల్వ నింపుసొంపు
లమర నమరావతికి నేఁగె నమరవిభుఁడు. 638

మ. అమితానంద మెలర్ప డెందమున దైత్యారాతి కూర్మ్యాతా
రముగాఢస్పృహమీఱ వ్రాయు మనుజుల్ రాణింతు రాచంద్రతా
రముగా శ్రీయుఁ జిరాయు వొంది రుచి రాధారాదితోదారితా
రముగా వర్ధిలుఁ గీర్తిగల్గి ఘన సామ్రాజ్యంబున న్భూవరా. 639

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు చెప్ప విని ప్రమోదాన్వితుఁ డై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెలుపు మని యడుగుటయున్.

మ. నవరత్నోజ్జ్వలధామ దామసుమనో నాళీక నాళీకపా
త్రవరామోదనిదాన దానవిలసత్కల్యాణ కల్యాణన
మ్రవనీచైత్రవిహార హారసువచోమాధుర్య మాధుర్యశా
స్త్రవిభాస్వాత్మవిశేష శేషవిలసత్సత్కీర్తి సత్కీర్తితా. 641

క. భర్తృహరిప్రముఖసుధీ, కర్తృకృతగ్రంథజలధి కర్ణధారస్ఫూ
ర్త్రిమనీషామంథర, ధర్తృ శ్రీపద్మనాభ తనయవరేణ్యా. 642

ముక్తపదగ్రస్త సింహావలోకన భుజంగప్రయాతము:—

సుధామాధురీ ధుర్య సూక్త్యైకధామా
కథామాత్రధూతారి కౌక్షేయధామా
యథామాధవస్వాన్తకాదిప్రథామా
ప్రథామానితామాత్య రాజీసుధామా. 643

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరకటాక్ష వీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట
భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయసకలవిద్వత్కవిజనవిధేయ ధరణీదేవుల నాగ
నామాత్యసుధాసముద్రసముద్భూతపూర్ణిమాచంద్ర రామమంత్రీంద్రప్రణీతం
బైన దశావతారచరిత్రం బను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

౨. కూర్మావతారకథ సమాప్తము.

౩. వరహావతారకథ.

తృతీయాశ్వాసము.

శ్రీయుక్తధర్మ కృష్ణా!
నాయకమణి కృష్ణ హృదయ నాయక కృష్ణా!
నాయకజాధిప సూచక
నాయకమణి కృష్ణపద్మనాభసికృష్ణా. * 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ
శేఖరున కిట్టులను వ్యాసశిష్యమౌని
ధారుణీశ వరాహావతార మింకను
దెలియఁ జెప్పెద వినుమని తెలుపఁ దొడఁగె. 2

శా. శ్రీదారత్వమునం బ్రసిద్ధుఁడవు లక్ష్మీకాంత నేఁప్రాద్భవ
క్షోదేశంబునఁ బూనఁగా నని కడుం గోపంబుచే నామహా
యాదోరాశిని డాఁగు భూసతిని దంష్ట్రాగ్రంబునం బూనితా
భూదారత్వమునం జెలంగె ధవళాంభోజాక్షుఁ డుర్వీశ్వరా. 3

సీ. శ్రీవిష్ణుపదభక్తిఁ జెలఁగుసప్తర్షి చంద్రములలో ము న్నెన్నఁదగినమేటి
దిత్యదిత్యాదిసాధ్వీశిరోరత్నంబు లను ప్రేమఁ జెట్టపట్టినగృహస్థు
కమలాప్తభుజగేంద్ర ఖగరాజరోహిణీకన్యకారమణులఁ గన్నతండ్రి
రాముచే దానధారాపూర్వముగ భూతధాత్రిగ్రహించిన శ్రోత్రియుండు
తే. తోయరుహసంభవునకుఁ బౌత్రుఁడు మరీచి
పుత్త్రుఁడు విచిత్ర గుణమణిపాత్రుఁ డఖిల
వేదవేదాంతతత్త్వ వివేకశాలి
మహిమఁ జెలువొందుఁ గశ్యపమౌనిమౌళి. 4

క. దితిమొదలగు పదుమువ్వురు, సతు లతనికిఁ గలరు సహజసౌశీల్యరమా
సతులు జితాన్యజగత్ప్రియ, సతులు వయోరూపభాగ్యసంపద్వసతుల్. 5

---

* క. శ్రీరాజితవీరాజిత, ఘోరాజితలప్రవీణకుశలధురీణా
ధారాధరధారాధర, ధారాధరకీర్తిత్రుష్ణ దవసముకృష్ణా!

క. కులరూపగుణసమృద్ధులు, గలసవతులలోన దితి సగౌరవలీల
స్విలసిలు గశ్యపకాంతన, కలితాలయరత్నదీప కళికయు బోలెన్. 6

ఉ. ఆరమణీశిరోమణి వయస్యలతో నొకనాడు కేళికా
గారసమీపవర్ధితవికస్వరసూచితచిత్రచైత్రికో
దారవిలాసభాసురలతావిక సత్ఫలపుష్పభారశ్రీం
గారవనీవిహారకుతుకంబున నేగి తదంతరంబునన్. 7

సీ. పల్లవాధర యల్ల మొల్లతీవలవల్ల నెల్లతావుల తావులుల్లసిల్లెఁ
గొమ్మ యీవిరి గొమ్మ కమ్మదేనియగ్రమ్మ నెమ్మెమీఱెఁ గదమ్మ తుమ్మెదలకు
నింతి సంపెఁగచెంత నెంతబాగాయె సేమంతిబంతులు వింతకాంతి నెరసి
కన్నె కేదఁగికన్న పొన్న చాయనె యున్న సన్నజాజులచెన్ను పన్నె మీఱఁ

తే. బంకజాక్షిరో యీనంకెఁ బొంకమాయె
గుజ్జుమామిడిపజ్జనె గొజ్జఁగులును
జూడు మనుచేడియలతోడఁ గూడియాడి
వనిత విహరించె శృంగారవనితలమున. 8

మ. నిపతత్కుందమరందపూరమున దన్నృత్యన్మయూరంబు నా
లపదుద్యచ్ఛుకశారికాకులము లోలద్వల్లికాజాలముల్
క్షిపదుత్త్రస్తవిహంగమంబు పరితశ్శీర్ణప్రవాళంబు నై
యపు డీక్షింపఁగ నొప్పెఁ గేళివన మబ్జాక్షివిహారంబునన్. 9

ఉ. సారెకు గంధసార గిరిసారసమీరకిశోరవారముల్
చేరికఁ జేరి హారి సరసీశరశీకరశీతలత్వముల్
నేరుపుమీఱఁ జూపి హరి నీలమణీరమణీయకుంతలో
దార శరీరసౌరభ మయశ్రమవారి హరించె నత్తఱిన్. 10

క. శీతలతలవనకేళీ, కౌతుకమున నున్న దితినిఁ గని యపుఁ డొకనా
రీతిలకము వదనాంభో, జాతమరందాయమాన సరసమృదూక్తిన్. 11

క. తిలకింపు మిదె విచిత్రము, లలనా మారీచమంజులత నతిమందా
నిలలోలమానసత్త్వము, టలుగుటను ప్రియాళివదలకయె పెనఁగెననన్. 12

క. చెలియా కాంతా మోదము, గలుగని యెడల న్మదాళి కలియునె తమిచేఁ
గలసిన నట నెయ్యదిస, త్ఫలమంచుఁ గటూక్తిదోషఁ బలికిన దితితోన్. 13

క. నారికలితోచ్చైస్తన, హరితవిస్ఫూర్తిమించె నది గను మనఁగా
నోరమణీ వ్యర్థోక్తుల, నీరీతిం బలుక నేలనే యని నగుచున్. 14

సీ. తనమనోహరుపేరు వినినంతఁ గాంతకు మనసురంజిల్లిన మదనుఁ డదియె
సందుచేసుక మానస సరోవరము నిండఁ గాలుచల్ దీర్చినఁ గర్ణవివర

ములవెంటఁగోకిల కలరవచ్ఛలమున నానను సుమవాసనామిషమునఁ
గనుఁగవ మిథునిత ఖగదర్శనోపాధి నాల్క రసాస్వాదన కపటమునఁ
తే. దనువున హిమానిలాశ్లేష జనితపులక, రాజకైతవమున రాగరసము నిండి
ధైర్యమునుకట్ట నగలింపఁ జాళలేక, వల్లభునిపొందుఁ గోరె నవ్వారిజాక్షి. 15

తే. వసుధ వాసంతవేళ నెవ్వారికైన
నంగజోద్రేక మొనరించు నందుమీఁదఁ
గోమరుప్రాయంబుఁ జెలువును గూర్మి గలుగు
చెలికి రతివాంఛ యరుదె తద్వీరసనమున. 16

సీ. నునుదీవె సురపొన్నఁ బెనఁగొన్నఁ గనుఁగొని ప్రాణేశుఁ గౌఁగిలింపఁగఁ దలంచుఁ
గోవెల చిగురాకుఁ గొఱికిన నాథుని యధరంబు గంటిసేయంగ నెంచుఁ
గమకించి పల్కునిల్కడ కోకిరొద విన్న గళగళధ్వనులపై గాంతనిలుపుఁ
దమినిఁ బైకొను చకోరములమోహమ్ముఁ జూచి పుంభావసంభోగమునకుఁ దివురు
తే. గలికిరాయంచ ముక్కున గమిచి కమల
నాళఖండంబుఁ బతికిచ్చు నలువుఁ గాంచి
మమత మొనపంటఁ దెలనాకు మడుపుఁ గొరికి
చెలువునకునీయఁ గోరు నచ్చిగురుఁబోఁడి. 17

తే. రామ శృంగారకేళికా రామ సీమ, సదృశవస్తునిరీక్షణోజ్జ్వలితసురత
కేళిలీలావిలోలరై యాళిజనముఁ, గాంచి యిట్లనిపల్కె నుత్కంఠ మెఱయ.

శా. ఈయారామమునం బికస్వరము లెంతే వింతగాఁ జల్లనై
డాయం దెమ్మెర వేడ్కతో రమణుతోడం గూడి క్రీడించు నా
ప్రాయంపుం జిగురాకుఁబోఁడులు గణింపం బూర్వజన్మంబులం
దేయేనోములునోఁచి నారలో కదే యేణీకిశోరేక్షణా. 19

ఉ. ప్రాయముగా వసంతము నపాయముగా వినఁ గర్ణసూచికా
ప్రాయముగాఁ బికస్వర ముపాయముగా మరుఁడేఁచ నిట్టిచో
దాయఁగదా వియోగికిని తాళఁగ రా దను బుద్ధియింతలే
దాయెఁగదా మనోహరున కక్కట నేనిఁక నేమి సేయుదున్. 20

క. ఉపవాసంబుల వ్రతములఁ దపములఁ, గృశియించు బడుగుఁ దపసుల కేలా
కృపవుట్టు మన్మథార్తిత, చపలాలోకనలయందు శరదిందుముఖీ. 21

తే. కన్నకొడుకులు మూఁడులోకముల నేల
నక్కటా ముక్కుఁబట్టుక యనుదినంబుఁ
గ్రిందుజడలంట గూర్చుండుఁ గ్రీడ యుడిగి
యేమి సాధింపనెంచిరో యెఱుఁగరాదు, 22

తే. అకట తన కేమికొదవ గేహమున సకల
భోగభాగ్యంబులును మంచి పువ్వుఁబోండ్లు
గలిగియుండంగ ననుభవకాల మెఱిఁగి
పడయనొల్లఁడు సౌఖ్యంబు వెఱఁగుఁగపసి. 23

తే. నలువు గలిగిన నిండుజవ్వనిని వనినిఁ, గలయుకంటెను సౌఖ్యంబుగలదె వేఱె
యెఱుగఁడే మఱి నాదురదృష్ట మింతె, కాక యాతనిదూరఁగాఁగలదె ఫలము.

ఉ. తానయి చేరఁబిల్చి సురతప్రియుఁ డై యొకనాఁటికైన స
మ్మానము సేయఁగా నెఱుఁగ మానిని యేమని తెల్పుకొందు నే
నేనయి యెన్నఁడైనఁ దమిహెచ్చినచోఁ దనుఁజేరి యెంతప్రా
ర్థైనఁ బదంబులొత్త క్షణ మప్పటి కేమొ ఘటించుఁ గోరికల్. 25

చ. అని సురతస్పృహాహావిరుదగ్రమనోజశిఖక్షతత్రపా
వినయవివేకియై మధుపవేణివసంతవనిక హాసంతికం
గనుఁగొనులీలఁ గక్కనుచుఁ గంజదళాక్షులఁ బాసి యొంటిమై
దనపతియున్న యింటికి ముదంబునవచ్చెఁ బదంబుదొట్రిలన్. 26

సీ. సంపూర్ణపూర్ణిమా చంద్రబింబము చెన్నుఁ గన్నప్రసన్నవక్త్రంబువానిఁ
వెలిమెట్టతమ్ముల వెలివెట్టఁగాఁజాలు శ్రవణాంత కాంతనేత్రములవాని
శివశరాసనశృంగశృంగశృగారంబుఁ గబళించునంసభాగములవాని
నతికఠోరనిజ స్తనాచలక్షోదక్షమం బైనవిపులవక్షంబువాని

తే. సూర్య తేజంబు గైకొన్న శుచికిఁ జంద్ర
కాంతియునొసంగుభంగి దుగ్ధముల నగ్ని
హోత్ర మొనరించి వేసంజ హోమశాల
నేకతంబున నున్న ప్రాణేశుఁ గాంచి. 27

సీ. చంకనత్నకృత్న తాటంకంబు లిరువంకఁ గనుపట్టుచంద్రభాస్కరులు గాఁగ
నలతిపయ్యెదలోని హారము ల్చెలుపవెన్నెలలోనితారకావళులు గాఁగ
వలిపెంపుకుసుమపూవన్నె చేలమెఱుంగు జగజంపుసంజకెంజాయ గాఁగఁ
గంకణమేఖలాకటకఝుళంఝుళ లమితవిహంగనాదములుగాఁగఁ

తే. గనుబొమ లనంగుఁ డూనుసింగాణి గాఁగ
విప్పుఁగన్నులు విరిగల్వవిరులు గాఁగ
బటువుగుబ్బలు ముకుళితాబ్జములు గాఁగ
సంజచెలువునఁ బతిఁ జేరె కంజవదన. 28

క. తలవంచి మించుసిగ్గునఁ, బలుకకయూరకయె యున్నఁబతియచ్చెలువం
దిలకించి కలికియేమో, తెలుపఁగ వచ్చితి వదేమి దెలుపు మటన్నన్. 29

శా. కించిల్లక్షితదంతకోరకరుచుల్ మ్మోవిపై మించఁగాఁ
చాంచల్యాంచితలోచనాంచలము లజ్జాలీలసూచింపఁగాఁ
జంచచ్చూతదళాగ్రసవ్యసనకూజత్కోకిలానంచనా
చుంచువ్యాహృతిమీఱ నిట్లని వచించున్ బోటిగంభీరతన్. 30

తే. అనవరతసౌఖ్యసంధాత యైననేత, కంటె దైవంబుగల్గునె కామినులకుఁ
గాన మీసేవచేసి నాకాంక్షితంబు, ఫలితముగఁ జేయవచ్చితిఁ బ్రాణనాథ. 31

క. మంచిది యటువలెఁ జేసెద, నంచానతి యిచ్చె దేని యది వినిపింతుం
గొంచక గాకుండిన భా, షించంగా వెఱతు నెంతచెప్పిన నధిపా. 32

క. అని వనితామణి దెల్పిన, విని నవ్వుచు మానివిభుఁడు వెలఁదీ యేలా
గునసంశయింప నీకుం, జనునే నీమాట నేను జవదాఁటుదునే. 33

సీ. అలసివచ్చినవేళ నడుగులొయ్యనవొత్తి విడెమిచ్చి సురటిచే విసరుటకును
నాఁకటఁబడనీక యన్నపానంబుల చేతఁ బ్రొద్దునఁ దృప్తి సేయుటకును
సంతరించినయట్టి సకలపదార్థముల్ దగులీలనింటిలో దాఁచుటకును
నతిథుల బంధుల నత్తమామల చిన్ని శిశువులఁ దెలిసి పోషించుటకును

తే. ననవరతమగ్నిహోత్రంబు లరయుటకును, దేవపూజోపకరణము ల్దీర్చుటకును
బత్ని పాల్పడ గృహకృత్యభరము లేక, గృహియథేష్టంబుగా సుఖియించు నబల.

సీ. సంసారసంభవాత్యయదుఃఖవారాశిఁ దరియింపఁగాఁ జేయుతరణి తరుణి
హృదయంగమస్ఫూర్తి నెపుడు నామోదంబు గలిగించుతావి చెంగలువ చెలువ
కామితఫలములు ఘటియించి వేలుపుఱేఁడు పెంచినచెట్టు రెమ్మకొమ్మ
కందొగల్ నిత్యవికాస మొందింపఁగా మంచిపున్నమచందమామ రామ

తే. సదనమణిమయదీపికాజ్వాల బాల, వల్లభమనోమదావళవారి నారి
శుభపరంపరవర్షించు సోన చాన, పృథులధర్మార్థమణిగణపేటి బోటి. 35

సీ. అతిథుల నిష్టమృష్టాన్నతృప్తులఁ జేసి యనుదినంబును బుణ్యమందికొనుట
శాస్త్రోక్తపద్ధతి సవనముల్ సవరించి శ్రీహరిసుప్రీతుఁ జేసికొనుట
నన్యాశ్రమములయం దతిదుర్గమంబైన మన్మథోద్రేకంబు మాన్పికొనుట
నిజపితౄణముదీర్చి నిఖిలలోకంబులు పాలించుపుత్త్రులఁ బడయుటయును

తే. గమలలోచన నీవల్ల గాదె యట్టి, నీకుఁ బ్రత్యుపకారంబు నెఱపఁగలనె
యేనుబదివేలజన్మంబు లెత్తియైన, మనసువచ్చినగతిఁ బనిగొనుము నన్ను. 36

తే. దుర్గముల నాశ్రయించినదోర యరాతి, వర్గముల గెల్చువైఖరి వనిత నీదు
చారువక్షోజదుర్గముల్ చేరికాదె, కంతుశత్రుజయించెద గడియలోన. 37

క. మహిఁ జతురాశ్రమములలో, గృహి యధికుండట్టిగృహము నీవే "గృహిణీ
గృహముచ్యతే" యనం దగు, మహితవచోరూఢి వినవె మదగజగమనా. 38

తే. అనిన వల్లభ యీలీల నాడ నెంత, దాన నావంటివా రెందఱైనఁ గలుగ
నగ్రపత్నియటంచు నన్నాదరించి, మీరు నవ్విన వలదన నేరఁగాని. 39

తే. ఇంకఁ దాఁపంగ నేల ప్రాణేశ వినుము, సిగ్గువడి యుండనీయఁడు చిత్తభవుఁడు
కన్నె గేదఁగి రేకు చేకత్తిఁ గొద్దిఁ, గ్రుమ్ముచున్నాఁడు దయలేదు కొంతయైన. 40

తే. అటులుగావునఁ గామార్త నగుచు నిన్ను, శరణువేడెదరక్షింపు సౌఖ్యమొసగి
యార్తజనరక్షణా దక్షులఖిలభూత, సదయులును గారె మీవంటి సాధు లరయ.

మ. అనినన్ లేనగ వంకురింప మునికాంతా యింత సంతాపమే
లను మాకుం బ్రియమైన కార్య మిది వాలాయంబుగా నేనుజ
య్యన నీవాంఛితమెల్లఁ దీర్చెదను సంధ్యావేళఁ బోనిమ్ము నా
వనజాతాక్షి స్మరేభమార్గణకర వ్యాధూతచిత్తాబ్జ వై. 42

సీ. మలయాచలాయాతమందానిలము గాదు రణరంగసన్నద్ధరథము గాని
ప్రాగస్తగిరులచంద్రదివాకరులు గారు కమనీయకనక చక్రములు గాని
సాయంసముజ్జృంభసాంధ్యరాగము కాదు కొమరుఁజెంగావి టెక్కెములుగాని
సాధారణవిహంగసంరావములు గావు మణికింకిణులఘణంఘణలు గాని

తే. తారకలు గావు దేవతాద్వంద్వముక్త, నవనమస్కారకుసుమబాణములు గాని
సంజగా దిది విరహిపై స్మరుఁడు దండు, వెడలు గోధూళిశుభలగ్న వేళ యధిప.

సీ. తిలకింప ద్వాదశార్కులకన్న వేండ్రమై జలజారి పండువెన్నెలలు గాయఁ
బల్లవితాశేషపాదపచ్ఛాయలు విలయాగ్నికీలలవిధము చూప
మలయాచలాయాతమందమారుతములు ఝంఝామరుల్లీల సంచరింప
ఫలపుష్పనిష్యంది బహుమరందరసంబు వసుమతి నేకార్ణవంబు సేయఁ

తే. గాలకంఠకఠోరహుంకారములను, దండిదండిని కుసుమకోదండి యడర
విరహిణీలోకసంహారవేళ గాని, యిదివసంతంబుగాదు ప్రాణేశ కంటె. 44

తే. ప్రాణనాయక యిదె చూడు పతులఁగూడి, పాయకుఁడటంచు సతులకుఁబల్కు తేజి
పాదుపాహు శికాచేసి పంపుకాగి, తంపుఘరమానువోలె సుధాకరుండు. 45

చ. అళుకొకయింత లేక కుసుమాస్త్రుఁడు క్రొన్నెలసానదీరుచెం
గలువలకోరులంగులుకు గుబ్బచనుంగవ గాఁడ నేయఁగాఁ
గళగొనఁగాఁ బురక్తమిదె గన్గొను కుంకుమగాదు నాథపూ
విలుతుని దుండగంబు దగవే సహియింపఁగ మీకు నిత్తఱిన్. 46

శా. ఓయాత్మేశ్వర యీవసంతమున శాంతోష్ణాంశుసంతాపముల్
భూయోదృష్టతమం బధిజ్యధనురంభోజాస్త్ర ముద్యత్పటీ
రాయాతానిలశైత్యము న్విశదసర్వాంశంబు రమ్యంబు నా
సాయారవేళ రమిరవవచ్ఛితి కుదిన్సంతోష ముప్పొంగఁగన్. 47

తే. ప్రాణనాయక యొకముహూర్తంబుతాళు
మంచునానతిచ్చితి రంతయేల
యొక్కక్షణ మొక్కదినమయి యున్న దిపుడు
తాళఁగాఁజాల మత్కాంక్షితంబు దీర్పు. 48

వ. అదియునుంగాక. 49

సీ. తల్లి దైవం బని తగుప్రదక్షిణనమస్కృతుల నింద్రాదులు సేవసేయ
నత్తగా రని బత్తినడుగు లొత్తుచు శచీవనజాక్షి కోడలితనము నెఱప
నవ్వయంచును ప్రేమ నిష్పట్టిల్లఁగఁ జేరి ముదిపెంపుమనుమఁడు ముద్దుగురియ
దివ్యవాద్యములతో దినదినంబు నికేతనంబున శుభశోభనములు నడువఁ
తే. జుట్టఱికమున నిచ్చిపుచ్చుకొనుబంధు, జాల మెంతయు గౌరవసరణిఁ జూడ
విభవముల విఱ్ఱవీఁగెడువిబుధమాత, నదితి గని యెట్లు దరియింతు [1]ననవరతము.

సీ. అదితి గన్నకొమాళ్లయం దొక్కరుఁడు జగత్త్రయరక్షణాధురంధరతఁ బూన
మఱియొక్కఁ డాకాశమణియై జగత్త్రయీమూర్తియై భువనకీర్తి మించె
వినతాత్మసంభవుం డనుపమేయబలాప్తి వనజాక్షువిశ్వంభరుని భరించెఁ
గద్రూతనూజుండు గహన నానాసహస్రాస్యములతోడ నవనిమోచె
తే. మఱియు నీచెట్టవట్టిన మగువలందు, నెవ్వరికి లేరు సత్పుత్త్రు లెంచి చూడ
నందఱు నభీష్టసంపద నలరినారు, కాంత నాభాగ్య మిట్లయ్యెఁ గాని నేఁడు. 51

క. రమణునిమన్ననవలనన్, రమణీమణి ప్రమదమొందు రవిమన్ననచేఁ
గమలిని శశిమన్ననచేఁ, గుముదినివలె నని నతఁడు గోమలి కనియెన్. 52

సీ. విరియఁబోసినజటావిసరంబు కెంజాయ సాంధ్యరాగంబుపై చౌకళింపఁ
బ్రేతవనాయాతవాతనీతవిభూతి నికరంబు నెమ్మేన నిండికొనఁగఁ
గృతతప్తసౌవర్ణగిరివిగ్రహంబైన ఘనవిగ్రహము భయంకరముగాఁగ
వికటాస్థిహారము ల్విషభరమాలికల్ గజచర్మవసనంబుగండుమిగులఁ
తే. గేలశూలంబుపూని దిగ్భిత్తులగల
నట్టహాసంబుచేయుచు నఖిలభూత
నిసరములుగొల్వ మదమత్తవృషభ మెక్కి
రుద్రుఁ డీవేళ మెఱఁగెడు రౌద్రముగను. 53

తే. అనలచంద్రార్కనేత్రత్రయంబు దెఱచి
చూచుచున్నాఁడు రోషవిస్ఫురణ దనర
మఱఁది యనుచుట్టఱికమున మాఱుమసల
వలదు దుర్మార్గులైన నెవ్వారి నైన. 54

---

1 ప్రాణనాథ.

క. శిక్షించు నసత్పురుషుల, రక్షించుం గడలిఁబొడమిప్రబలినవిషముం
భక్షించి జగముఁ గృపచే, వీక్షింపఁడె నీవెఱుంగవె జలజాక్షీ. 55

మ. అనిన న్మందమరుత్కిశోరకులలోలాకాశగంగాతరం
గనికాయంబులు దమ్మిపైఁబొరలు పొంకం బెంతయుం బింతగా
నునులేనవ్వు ముఖారవిందమునఁ జిందుల్ద్రొక్క నక్కల్కి యి
ట్లనియెం యావన గర్వసర్వహరణ లీలాలోలవాచాలతన్. 56

తే. కుడువఁ గూడును కట్టుకోఁ గోకలేక, తోలుగట్టుక తిరుగు బిచ్చాలశివునిఁ
జాల వర్ణింపఁగా నేల చాలుఁజాలు, నతనికొకకూఁతు నిచ్చి లోనడలుఁ దండ్రి.

తే. చూడఁ దెడ్డును మంచముకోడుగాని, యేమిసంపద పార్వతి కీశ్వరునకు
మీరు దోఁబుట్టు వంచును మెచ్చుకొనిన, నిచ్చకంబునకైన నే మెచ్చుకొనను.

క. జనకుఁడు పదుమువ్వురుమముఁ, గని మీప్రియుఁడైన వాసిఁగైకొనుఁ డన్న
న్నినుఁగోరమె యన్నింటం, ఘనుఁడవు గావునను గావునను రతి ననినన్. 59

శా. "శాంతంపాప" మటంచు మౌనిపతి హస్తచ్ఛాదితశ్రోత్రుఁడై
యింతైన న్మదిఁగొంకులేక తగునే యీలాగు నిందింపఁగాఁ
గాంతా విశ్వజనీనవైభవ మహాగంభీరశైలేంద్రజా
కాంత ద్వేష మనాత్మనీనముగదా కన్గొన్న సెవ్వారికిన్. 60

సీ. అఖిలలోకంబుల నధికుండ నేనంచుఁ గర్వించు విధిమస్తకంబుఁద్రుంచె
నధ్వరంబులఁ దన్ను నవమానమొనరింప మీఁదక్షున కొసంగె మేషశిరము
పుష్పాస్త్రముల రక్తిఁ బుట్టింప గిట్టిన భస్మంబుగావించెఁ బంచశరుని
వ్యాసులు మును "నదైవంకేశవాత్పరం" బనిన బాహుస్తంభ మలవరించె

తే. శౌరి నయనాంబుజమునఁ బూజన మొనర్ప, మెచ్చి చక్రంబొసంగె నస్మేటిమగని
నెట్లు నిందించెదవె యెడలెఱుఁగలేక, దక్షపుత్రివి గనుక నోతరలనయన. 61

సీ. దండధరోద్దండతనడంచు విషభోక్త యహిఫణామణులూను నస్థిహారి
మసనంపుటిలు సర్వమంగళాధీశ్వరుఁ డైశ్వర్యశాలి యానాదిభిక్షుఁ
డతివకై యర్ధదేహ మొసంగు కామారి యాశ్రితసులభుఁ డైనట్టియుగ్రుఁ
డధ్వరఫలదాత యైనక్రతుధ్వంసి విపులారథికుఁడైన వృషభహయుఁడు

తే. హరుఁడు శంకరుఁడును భవుఁ డభవు డిందు
శితవిభానిధి నీలలోహితుఁడు నష్ట
తనుఁడు పంచాననుఁడు త్రిలోచనుఁడు నిర్గు
ణాత్ముఁ డద్దేవుఁ దెలియ శక్యంబె మనకు. 62

తే. అనిన నట్టిదేవుఁ డంగజునకులొంగి, సందెలందు దివములందు విడక
వేయువత్సరములు వెలఁదితోఁ రమియించి, యర్ధదేహ మొసఁగఁడా యటన్న.

శా. ఈలాగందురె బాల వాంఛితఫలం బీఁజాలువిశ్వేశ్వరుం
డేలాగుండిన నుండెఁగాక మఱిమాన్యక్త్రాపసుల్ చిత్తభూ
లీలామగ్నత నుండఁగాఁదగునె తాల్మిందూలి శాస్త్రోక్తముల్
బాలింపం దగదే గృహస్థులకు సద్భావంబుతో నెప్పుడున్. 64

తే. దశమి హరివాసరమున ద్వాదశిని బర్వ, తిథులసంక్రమణంబులతిథుల నన్య
తిథులయందైనఁబగలుసంధ్యలనుఁ బ్రేమ, నంటఁగారాదు సతులగృహస్థులకును.

క. ఋతువై స్నానము సేసిన, సతి నంతర్గృహమునందు సంతానేచ్ఛన్
రతికృతిగాక జుగుప్సా, మతిఁ గలయుట గృహికి యుత్తమం బనిపల్కన్. 66

శా. ఔలెండా యిటువంటిఛాందసము లెన్నైనా గలా విందురున్
వేళల్ గావని చెట్టపట్టితివి చెన్నేనవ్వుతో వల్లభుం
బాలారత్నము కేళికాకుతుక సామర్థ్య క్రియాదూరిత
వ్రీళాసూచకసానురాగవికసద్వీక్షారుచుల్ మీఱఁగన్. 67

తే. వెఱవ దననేల కామిని విభుసి చెట్టు, వట్టినప్పుడె స్వేదకంపంబు లొదవె
గద్గదికదోఁచె మోమునఁగాననయ్యె, దీనభావంబు నది యెక్కుడిట్టతనమె. 68

తే. నయము చెప్పెడుగతి కంకణములు మొఱయఁ
గౌనుసడలియింపఁ బులకలు గ్రమ్మికొన్న
గుబ్బ యరగానరాఁ బైట కొంగు జాఱ
మగువ యీగతి తెగువతో దిగువ నతఁడు. 69

చ. పల డిడి సంజవేళ చెలువా యొకయించుక తాళుమంచు నేఁ
బలుమఱుఁ జెప్పిన న్మనసుఁ బట్టఁగఁజాలక నొంటిపాటున
న్వలనుగఁగంటి కింపయిన వాని గనుంగొని ప్రేమ హెచ్చఁగా
బలిమిని జేరజారవలెఁ బైకొనఁగోరెదు నీకు మేరయే. 70

మత్తకోకిల. ఈమనోరథ మెల్లఁదీర్చెద నీముహూర్తము దాళవే
కామినీ యిదివేళ గామినిఁ గైకొనంగఁ దలంపనం
చామునీంద్రుఁడు వేఁడినన్వినదయ్యెఁ దొయ్యలియెయ్యెడం
గామమష్టగుణం బటంచనఁగా వినంబడునే కదా. 71

క. ధీరాగ్రేసరుఁ డంతట, నీరేరుహనేత్ర చేతి నిర్బంధము దు
ర్వారముగా రుద్రనమ, స్కారము గావించి కేళికాకృతమతి యై. 72

తే. ఎంతచెప్పిన వినవె కా నింక నీవె, యనుభవించెదు రమ్మంచు హసితవదన
యైన మానిని కైదండఁబూనిమౌని, కేళిసదనంబుఁ జేరిన బాల యపుడు. 73

తే. జాళువాకోళ్ళ పట్టెమంచంబు మీఁదఁ, దళుకుకుంకుమపఱుపుపై వలువఁబఱచి
జాలిపట్టుతలాడులు చక్కఁబెట్టి, కాంతుఁడు శయించఁ దాను జెంగట వసించె.

క. మదనుండంపినకిల్లా, కిదిగో మనసిమ్మటన్న యేపున నవలా
మొదట నొక మడుపొసంగుచుఁ, బిదప న్బాగాలొసంగెఁ బ్రియునకుఁ బ్రేమన్.

క. వడిగ బిగిగుబ్బజిగి గ,న్పడుజిలుగున్నరిగచెలువ పయ్యంటపయిం
దడిదుడుచుచుఁ దెలియాకున్, మడుపులొసఁగి చాలుఁ యనుమదిఁ దమిబొదలన్.

తే. చెలువ పయ్యెదఁ జుబుకంబుచేత నదిమి
అవికె సడలింపఁ దిలకించి రమణుఁ డెంత
సిగ్గరివె యంచుఁ బైఁటఁదీసినను వేగఁ
గరయుగంబునఁ జనుదోయిఁ గప్పుకొనుచు. 77

మ. అలరున్ శయ్యకుఁ జేరి యొత్తిగిలి సయ్యాటంబునన్ గబ్బిగు
బ్బలు ఱొమ్మానఁగఁ బ్రాణనాథుకటిపైఁ బాదంబు కంఠంబునన్
వలకేల్గ్రుచ్చి కవుంగిలించి జిగిజాళ్వాచెల్వపున్ ముద్దుచె
క్కిలి ముద్దాడుచు మిక్కుటంబుతమిసొక్కెన్ కాంత కన్మోడ్పునన్. 78

చ. పడఁతుక ప్రేమమీఱ నొనపంటఁ జుఱుక్కన మోవినొక్కినం
జిడిముడిపాటుతోడ నును జెక్కిలిమీటుచుఁ జాలుఁజాలు నే
విడవె గయాళి యంచుఁ బతి వేఁడినఁ జిక్కితి వింక నేల నే
విడువనటంచుఁ గ్రోలెఁ బెదవిన్మదవిహ్వలితాంతరంగ యై. 79

తే. కలికి యీరీతిఁ బరిపరిగతులఁ బెనఁగఁ
గఠినవక్షోజయుగళసంఘట్టనమున
హృదయమున నిద్రవోయెడుమదనుఁ డపుడు
మేలుకొనె నాఁగఁ బతి దమిమీఱ ననియె. 80

మ. అలుకల్ దీరిచి ముద్దువెట్టుకొని సయ్యాటంబునం జంటిపై
జిలుగుంబయ్యెదకొంగుజాఱ్చి తమి నాశ్లేషించుచుం బైకొనన్
బలిమి న్వల్లభుఁ డప్పుడొల్లమి నటింపం జూచు భ్రూభంగరీ
తులనొందుం గులకాంత లింతతమి యెందుం గానఁ జంద్రానన. 81

తే. అకుటిలభ్రూశరాసన వనతితీక్ష్ణ, చంచలాలోకవిశిఖవకంచుకాఢ్య
వపురుపాలాపలాలస వయ్యు నతను, సమరసన్నద్ధవగుట యాశ్చర్య మబల. 82

క. అనినర్మోక్తులఁ దనసతి, చనవుం జెల్లింపఁగోరె సమరతికలనన్
మునిపతి గులకాంతలు గో, రినకోరికెఁ జిన్నవుత్తురే గృహులనుచున్. 83

తే. నెలఁత రమ్మని తనదుసంపెటికిఁ దిగిచి, చన్నుగవయంటి వాతెఱచవులదేరి
విడువఁబోయిన నునుపోఁకముడికి గాను, కోమలి బెనంగె సిగ్గుచేఁ గొంతదడవు.

తే. నిగనిగల్ గుల్కునధర మాణిక్య మొసఁగె
గుబ్బచనుదోయి బంగారుకుండ లొసఁగె

బెనఁగెఁ దనపోఁకముడికిఁగాఁ బ్రియునితోడ
నీరజాక్షులు ముగ్ధలుగారె యెందు. 85

తే. నీవి తనయంతటనె జాఱె నీరజాక్షి
కార యభిమానరక్షకు లైనవారు
దొలఁగుసమయంబునను దామె తొలఁగిపోక
బరుల చేఁ ద్రోపుఁబడుదురె పలుచనగుచు. 86

వ. అంత. 87

మ. తను లేశమ్మనికొమ్మ యెత్తులిడ మోదంబొప్ప నాథుండు పై
కొని యానందపయోధి నీఁదుచును వక్షోజాతకుంభంబు లూఁ
దిరపత్త్వంబున నంతలోఁబడలి యెంతే సోలి యోష్ఠామృతం
బునితాంతంబుగఁ గ్రోలి మున్గెను శ్రమాంభో వాహినుల్మించఁగన్. 88

తే. అనఘరక్షిత మనఖక్షేనమదంశ, హాజిత మభాషణ మబంధకుశల మయ్యు
మానిసురతంబు మానినీమణిని బార, కశ్యమొనరించి యానందవార్ధిఁ దేల్చె. 89

తే. అంత సురతాంతవైరాగ్య మనుసరింప, నింతమాత్ర సుఖంబున కేలయిట్టి
వేళఁ బ్రాల్మాలితి వటంచు విభునిమోము, చక్కఁగాఁ జూడంగ సిగ్గయి శయ్యడిగ్గి.

చ. ప్రిదిలినకట్టుకొంగు సవరించి మిటారపుఁజన్నుదోయి ప
య్యెదఁ గదియించి ముత్తియపుటంచుల కమ్మలు చక్కనొత్తికొ
ప్పెదఘటియించి ముంగురులు విన్నువొప్పగఁ దీర్చి నెమ్మదిఁ
గుదిగొనుసిగ్గుతోఁగుసుమకోమలి మజ్జనశాల కేఁగినన్. 91

తే. మాని స్నానంబుచేసి నవీనధౌత, చేలములు గట్టి నిర్మలక్షితి వసించి
బ్రహ్మగాయత్రి జపియించి భావశుద్ధి, హేమశాలాంగణంబున నున్న యపుడు.

మనోహారిణీవృత్తము. ఉదరము బరువై యున్నను మదిస
మ్మదమును భయమును మల్లడిగొనఁగాఁ
బెదవులు వడుపుచు బిత్తరి రమణుం
గదియఁగఁ జనిమొను గద్గదిక దగన్. 93

తే. కామమోహితనగుచు దుష్కాలమునను, సిన్నుఁగూడి రమింపఁగ నిలిచె గర్భ
మింకఁదా నేమిచేయునో యెఱుఁగఁబడదు, క్రొవ్వి నవ్వితి లోకైకగురునిహరుని.

~~[illegible]~~వృత్తము. అనిన న్విని యమ్ముని యిట్లనిమెన్ 95

సీ. పతిచిత్త మెఱుఁగక రతిఁగోరుటపతివ్రతలకు ధర్మముగాదిఁ దలఁపవైతి
విను సంధ్యవేళగా యీవేళ రమియింప ఘోరపాతక మని కొంకవైతి
ఫాలాక్షు వృషవాహు శూలపాణి మహోగ్రుఁగటాక్షంతుఁ జూపినవెఱవవైతి
ఇతి కశ్యపుని బలాత్కృతిఁబట్టె నని లోకు లాడుకొందు రటంచు నలుకవైతి

తే. మించి నే నెంత దెలుప లజ్జింపవైతి, దక్షనందనవయ్యు సత్పదము దక్కి
చిత్తభవునకుఁ జిక్కి దుష్క్రియకుఁ జొక్కి, యింత చేసితి వేమందు నిందువదన.
ఉ. కామము ధైర్యవారణనికామను దుర్దమ దుష్క్రియాలతా
రామము సత్క్రియాధృతివిరామము క్రోధముఖాదిపంచక
క్షేమము నాస్తికత్వమతిసీమము దుర్వ్యసనాబ్ధిరాట్సుధా
ధామము సర్వదుష్టగుణధామము దానిఁ బరిగ్రహింతురే. 97
సీ. వడినె యంచు నొకింత వాత్సల్యముంచక పౌలోమి ముందల బట్టువారు
న్యాయంబు గాదిది యనిబృహస్పతిపల్క వికవికనగి చెంప వ్రేయువారుఁ
బినతండ్రియని తండ్రి గనమి జయంతుండు వచ్చినఁ జెఱసాలవైచువారు
హరిని నుతించు నటంచు నానావేదశాస్త్రము ఖిలముగా సల్పువారు
తే. నీదుగర్భంబునందు జన్మింతు రబల, సంజరమియించినట్టిదోషంబువలన
రుద్రభృత్యులు భద్రానుభద్రు లనెడు, వారు గడపటఁ బెగుదురు శౌరిచేత. 98
క. అన ముఖవర్ణవ్యత్యయ, మున మోహము ఖేద మగుట మునిపతి దెలియం
గనుఁగొని భయసంభ్రమములు, బెనఁగొనఁ దనమనములోన బిత్తరియనియెన్.
తే. వినుమనోహర యొకరసావేశముననుఁ, దనువెఱుంగమి నపుడట్టి తలఁపుపుట్టె
నిపుడు విస్మయమయ్యెడు నెన్నికొనిన, దైవకృత్యంబు గాకేమి తప్పు గలదె.
మ. ఘనశౌర్యంబున వైరివీరవరులన్ ఖండించి లోకంబు లె
ల్లను బాలింపఁగఁ జాలునిద్దఱుసుతుల్మద్గర్భ సంభూతులై
దనుజాలు న్గలుపాత్ములైన వెఱవం దర్వాత శ్రీభర్తచే
తను మేను ల్దళియింపఁ గల్గుట గరష్టంబౌఁ గదా మోక్షమున్. 101
తే. ఐన సాధునింద కాలయు లగుటను, వగవవలయు వారివారికైన
విష్ణుదేవుభక్తి విబుధానురక్తియుఁ, గలుగఁ గరుణ సేయు కాంత యనిన. 102
క. వనితా పశ్చాత్తాపం, బునఁగుందుట విష్ణుదేవుఁ బొగడుట నన్నుం
గని మని కొల్చుటవలన, న్నిను మెచ్చితి శుభముగల్గు నీకిటమీఁదన్. 103
తే. రమణి నీయగ్రసుతుఁడుహిరణ్యకశిపుఁ,డతనికి జనించుఁ బ్రహ్లాదుఁడనుకృతార్థుఁ
డతఁడు యుత్తమచారిత్ర మఖిలవిష్ణు, భక్తజనముఖ్యులకు మేలుబంతియగును.
క. శ్రీదయితపాదసేవా, హ్లాదుఁడు ప్రహ్లాదుఁ డలరు నతిపావనుఁడై
మోదమున నుండుఁబొమ్మని, యాదితి నూరార్చియుండె నతఁడు యథేచ్ఛన్. 106
వ. అంత.
తే. దితికపోలతలంబులు తెల్లవాఱె, నదితి నెమ్మోము వెలవెలనయ్యెఁ దోఁడఁ
బంచికొనెనేమొ రుచియు సాపత్యముననుఁ,గాక సైరింపఁగలదె యేకడ సపత్ని.
క. గర్భమున వృద్ధిఁబొందెడు, నర్భకులశరీరకాంతి యధికంబై యా

విఖ్యాతమయ్యె ననఁగా, గర్భిణికుచచూచుకములఁ గాళిమ దోఁచెన్. 108
క. చిట్టములుపుట్టెఁదాఁ గను, పట్టికి నిటమీఁద ధర్మపథమున నిటులం
బుట్టెడు నరుచియటంచుం, గట్టిగ జనములకుఁ దెల్పునై వడి దితికిన్. 109
క. ఇటువంటిభూమి నీవిం,కిఁట నైకొను మంచుఁబట్టి కెఱఁగించుగతిం
గుటిలాలకమృదుభక్షణ, ఘటితోదరయయ్యె మిగుల గర్భస్ఫురణన్. 110
సీ. శ్రేష్ఠనిష్ఠురతపోనిష్ఠచేఁ బర మేష్ఠి మెప్పించి వరముఁగా మించ నెంచు
జగతీతలం బెల్లఁ జాఁపచుట్టుగఁ జుట్టి యొకమూలదాఁపగా నుత్సహించు
శతమఖప్రముఖనిర్జరులఁ బాఱఁగఁద్రోలి యెల్లలోకములుఁ దానేలఁ దలఁచు
బ్రాహ్మణయూథంబు బాధించి రోధించి యధ్వరభాగంబు లందఁగోరు
తే. నమరకాంతలఁ జెఱలవేయంగఁ దివురు, దేవదేవునితో నిరోధింపఁ జూచు
గర్భమైనవి మొదలుగాఁ గస్యపాగ్ర, పత్నిభావంబులోనఁ బ్రాభవము మెఱసి.
తే. బాలకులఁ గాంచినను బాకభంజనాది, శత్రువులునోత్తురో యను సంశయమున
గర్భము ధరించె నూఱేండ్లుగాఢనియతి, జలజలోచన పుత్త్రవాత్సల్యమునను.
సీ. వచనంబుసఱచినవానిఁ గానఁగలేక ధరణీజనం బెల్లఁ దల్లడిల్ల
ఘణిఘణిల్లుమటంచు గగనమార్గంబున వైమానికుల విమానములుదాఁక
రథముపైనున్న మార్తాండుఁజూడఁగలేమి గరుడాగ్రజుఁడు బెట్టుగాఁగఁబిల్వ
నున్నవాఁడవె యంచు నొద్ది వారలు బింబమంటి శైత్యస్పర్శనబ్జుఁదెలియ
తే. నంబునిధి జాతహాలాహలంబులీల, నదితి దుర్భరగర్భంబునందుఁబొడమి
భూర్భువస్స్వర్ముఖాశేషభువనములను, గాఢమైనిండె ఘోరాంధకార మొకటి.
తే. అప్పు డింద్రాదికసుధాంధు లంధులగుచుఁ, బేరుపేరులనొండొర్లఁ బిలిచికొనుచుఁ
జెట్టఁబాయక కైలాసశిఖరి గనుచు, సత్యలోకంబుఁజేరి విస్మయముమీఱ. 114
మ. అతిచంద్రార్కతనుద్యుతిచ్ఛటల లోకాంతర్బహీరూఢగా
ఢతమోహారకుఁడై సమస్తముని చూడారత్నసంసేవ్యప
చ్ఛతపత్త్రుండయి భారతీరమణితో సౌవర్ణపీఠంబునం
దతుల ప్రౌఢిఁ జెలంగుఁ బ్రహ్మఁ గని సాష్టాంగంబు సేవించుచున్. 115
తే. భారతీనాథ సర్వసంపత్సనాథ, ప్రకటతర విశ్వనిర్మాణపారదృశ్వ
తెలియఁబడుఁ గాదె కరతలామలకసరణిఁ,ద్రిభువనంబులవృత్తంబు దేవమీకు.
తే. అంధకార మొకటి హాలాహలోగ్రమై, మించి జగములాక్రమించి యున్న
దిందులకు నిమిత్త మెఱిఁగింపు భయమెల్లఁ, దీఱ ననిన భారతీవిభుండు. 117
సీ. ఆదికాలమున "సోహం"బంచు నామానసంబునఁ బుట్టిన జ్ఞానవంతు
లీజగంబాదిగా నెల్లజగంబులఁ దృణలీలఁ జూచివర్తిలువిరక్తు

లుగ్రుఁడు మొదలుఁ బ్రత్యుత్థాన మొనరించి పూజింపఁగాఁ దగుపూజ్యతములు
నారదాదులకు డెందంబునఁ దోఁపని యర్థముల్ దెల్పు తత్త్వార్థవిదులు
తే. సంతతాత్మానుభవసౌఖ్య జాయమాన
తృప్తితృప్తాంతరంగులై తిరుగుచుండ్రు
సకలజగముల సనకాది శాంతినిధులు
వారలొకనాఁడు హరిఁజూచువాంఛ యొదవ. 118

సీ. ద్వారకాంచనరంభ లూరుకాండములుగాఁ గలితసోపానము ల్వళులుగాఁగఁ
గమలాకరస్ఫూర్తి గంభీరనాభిగా నారామరేఖ నూగారుగాఁగఁ
బదివన్నెయలకోటపసిఁడి యొడ్డాణముగా సౌధశృంగము లురోజములుగాఁగ
భవనాగ్రకేతన పాళి పయ్యెదగాఁగఁ దొగలతోరణము భ్రూయుగము గాఁగ
తే. హంసకారావయుతపరిఖాంబుజంబు,లడుగులును ధూపధూమంబు లలకములుగ
తీవిసాక్షాత్కరించిన శ్రీవధూటిఁ, బోలి చెలువొందు వైకుంఠపురమునకును. 119

క. చని యేలోకంబునఁ గాం, చనివైభవ మిందుఁజూడ సమకూరెనటం
చని ప్రాపించికరమ మెఁ, చ్చనివా రన్యోన్య సూక్తి చాతురి మెఱయన్. 120

ఉ. శ్రీవిభుఁ డాద్యుఁ డీశ్వరవిరించిముఖామరసేవ్యుఁ డంచు స
ద్భావమునన్ భజింపఁగల భక్తులు ముక్తశరీరులై ముదం
బావహిలంగ నీడజలమాడకలింగశరీరముక్తులే
ధీవిరజానదీమహిమ మెన్న సమర్థులమే సనందనా. 121

ఉ. మందసమీరచంచల సమంజసకంజపరాగపుంజ మెం
దెందురజోగుణంబు వెలయింపఁ దదీయమరందలాలసేం
దిందిరము ల్దమోగుణముఁ దెల్పెడు నింతియకాని చూడఁగా
నిందురజస్తమోగుణము లెన్నఁడు లేవుగదా తపోధనా. 122

మ. అరిషడ్వర్గము లేమి దుఃఖములపొం దావంతయున్ లేక శ్రీ
విరజానామతరంగిణీజలములో విధ్యుక్తి సుస్నాతులై
స్థిరభక్తిన్ సమయం బెఱింగి హరిసంసేవించుచుం దుష్టిచే
కుఱహార్షించు సలోక ముక్తులఁ గనుంగొంటే జటీంద్రాగ్రణీ. 123

సీ. మణికిరీటంబులు మకరకుండలములు నాకర్ణధవళనేత్రాంబుజములుఁ
బావనవై జయంతీవనమాలికాకౌస్తుభకలితవక్షఃస్థలములు
శంఖచక్రగదాసిశార్ఙ్గపంచాయుధదుర్వారబాహాచతుష్టయములు
ఘనకటీతటబద్ధకనకాంబరంబులు నాభిశోభితపాండునయనములును
తే. విబుధపతినీలరుచిదివ్యవిగ్రహములు, దర్పకానంతసదృశసౌందర్యములును
గలిగి చెలువొందుచున్నారు కంటివీరి, విష్ణుసారూప్యవంతులవిమలమతుల.

సీ. పదియాఱువన్నెల బంగారమే కాని యితరలోహంబు లిందెందు లేవు
నవనీయముగమించు నవరత్నములె కాని యితరోపలంబు లిందెందు లేవు
కామితార్థము లిచ్చు కల్పకంబులె కాని యితరభూరుహము లిందెందులేవు
శ్రుతివచోరచన మించు విహంగములె కాని యితరఖగంబు లిందెందులేవు
తే. సరసిరుహనాభసారూప్యధరులె కాని
యితరులైనట్టివార లిందెందు లేరు
తరమె యెంచ గుణాకుంఠతరము ముక్తి
గురుకుచాకంఠసరము వైకుంఠపురము. 125

వ. అని యనీదృశ లోకసాధారణ లోకదురవలోక మణిగణలోక విలోకాయిత శతకోటికోటిలోచన సలోకవాసనివాసవర్గంబు లగు రాజమార్గంబు లవలోకించుచు నతిక్రమించి నిజసమాగమసమసమయ సమయ ద్భయభక్తి వినయ ప్రధానప్రధానజన నిటలతటముకుళితకర వందనమాలికా సందీపితారవింద కోరక వందనమాలికాకలిత నిజారం బగు హరిహజారంబుఁ బ్రవేశించి వాద వేదండంబులం బోలి బహుకక్ష్యాభిరామంబై గగనకాసారంబులం బోలి సద్వారారూఢంబై కపోతపాలికా లాలితం బయ్యు నసత్యంబై త్రైకాలిక సత్యంబును నై ఘనతర వజ్రవలభిత్త్రాణం బయ్యు ననాకం బై నిత్యనాకంబును నై మేచకరుచిరుచిరనీలకంఠోత్కంఠాపాదన ప్రవణ హరిన్మణి రమణీయకాంతి కాళికావిలాసం బయ్యు నఖర్జూరనగారామంబై పరిపక్వఖర్జూరనగా రామంబును నై ముక్తావాసంబు గావున ముక్తావాసంబును నీలాభిరామంబు గావున నీలాభిరామంబును శ్రీనివాసంబు గావున శ్రీనివాసంబును నచలోజ్జ్వలంబు గావున నచలోజ్జ్వలంబును ననంతవిలాసభాసురంబు గావున ననంతవిలాస భాసురంబును నష్టాపదమయంబు గావున నష్టాపదమయంబును విష్వక్సేనావృతంబు గావున విష్వక్సేనావృతంబును నగుచుఁ జెల్వొందు త్రిభువనాధిపుభువనాదిరాజంబుఁ బ్రవేశించి యంతిపురంబు వెడలివచ్చు పరిచారకాజనంబుల నంబుజలోచనసమయంబు వేఁడు సేవాపరాయణుల కలకలంబులచే నుపలక్షితంబు లగు త్రిచతుఃకక్ష్యాంతరంబులు గడచి హరినామ సంకీర్తన నర్తనసామగాన ప్రవర్తనంబులం బరమ భాగవతులం బోలు కీరమయూరశారికల నుపలాలించు మించుబోఁడులం గనకాంబరునకుఁ జేకానుక లొసంగఁ గనకమంజరులుగట్టు కన కాంగుల మఱియు లక్ష్మీనారాయణవివిధ కైంకర్యపరాయణు లగు శుకవాణులం గనుంగొనుచు నీరంధ్రసౌగంధిక తృణగ్రాహివిషహారమణీ ప్రభానీరంధ్రంబు లగు పంచషట్పత్రిదేశంబులుం దాఁటి యవ్వల. 126

మ. కలితస్తంభము కామినీ హసనరంగచ్చంద్రికాస్విన్నశీ
తలరుక్కాంతసమేత కుడ్యము సరత్నశ్రేణి వైవర్ణ్యము

త్పలమారంద ముదశ్రువు న్మదకపోలద్వంద్వమై సర్వమై
చెలువయ్యె న్గ్రహలక్ష్మి సాత్త్వికముచే శ్రీవిష్ణుసంగంబునన్. 127

వ. అని యిందిరారవింద నయనానందకరం బగు నందకకరునిమందిర సౌందర్యంబునకు డెందంబున నానందించుచు శతానందనందను లగు సనకసనందనాదికర్మందిబృందారకులు ప్రజ్ఞావిజ్ఞానంబులం దాము తద్దయుం బెద్దలయ్యు నద్దేవదేవునకు ముద్దుల మనుమలుగావునం జౌవంచ ప్రాయంబుల వారలై కనుపట్టి దిగంబరు లయ్యు నంబరమణిరమణీయ ప్రభాడంబర విడంబ నామం దేహంబు లగు దేహంబులు ప్రకాశింప దండకమండలువులు గైకొనకుండియుం దమయతిలోక ప్రభావంబు భావంబున భావించి తత్రత్యదేవతాగణంబులు గావించు సాష్టాంగ సేవలకు నుచ్చరించు నారాయణోచ్చారణం బోంకారసూచకంబుగా నభ్యంతరగృహంబున కరుగు సమయంబున. 128

క. బాలురుగాన వివేకము, సాలదొ బిసబిసన నెందుఁ జనియెద రంచుం
గోలలువైచిరి శతధృతి, బాలులముందఱను ద్వారపాలకు లలుకన్. 129

వ. ఇవ్విధంబున. 130

క. పోవలదని రోధించిన, దౌవారికజనముఁ గాంచి తాపసవరు లే
లా వారించెద రకట, శ్రీవల్లభుపాదసేవ సేయఁగఁ దగమే. 131

తే. అనిన వేళ గాదు వనజాతనేత్రుండు, తరుణిఁగూడి యంతిపురమునందు
నున్నవాఁ డటన్న నొక్కింత నవ్వుచు, సనకమౌని వెనుక సనకయనియె. 132

మ. ఇనబింబంబున యోగిమానసములం దేపొద్దు శ్రీకాంతతో
వనజాక్షుండు వసించు మీ రెఱుఁగరే వారింపరా రెన్నఁడుం
గనుదమ్ముల్వికసింపఁ గన్గొనుదు మర్కస్థాయి నాత్మస్థితుల్
ఘనవిజ్ఞానవిలోక నంబునఁ గడుం గన్గొందు మిచ్చారతిన్. 133

క. కనుటయుఁగనఁదగు నదియును, గనుఁగొనువాఁ డాత్మయయ్యెఁగనుఁగొనవలదం
చును వారించెద రెవ్వరిఁ, గనుఁగొనఁగా రానిదేది కనుఁ గొనుఁడాత్మన్. 134

తే. ఏల యజ్ఞానమొదవె నీవేళ మీకు, నిర్వికారంబు పూర్ణంబు నిర్మలంబు
నైనపరమాత్మ కొక వికారానుభవము, గలుగఁజేసితి రేమనఁగలము మిమ్ము. 135

తే. ఘట[1]మఠోపాధి భిన్నమౌ గగనమట్లు, ప్రకృతిసంబంధమున భిన్నభంగిఁదోఁచు
నాత్మ యింతియెకాని వేదాంతయుక్తి, నరసిచూచిన భేద మావంత లేదు. 136

తే. ప్రకృతి భిన్నగుణంబులఁ బ్రభువుఁబోలి
మమ్ము దౌవారికులఁ జేసి మనుపుచోటఁ
దదధికారంబు దప్పింపఁ దరముగా ద
టన్న నటువలె ననఁగరా దదియు వినుఁడు. 137

1 ఘటోపాధి.

క. చనవరుల నడ్డగింపం, జనునే దౌవారికులకు జగదీశునకుం
దనయాత్మజులము మాకన్, న్నను జనవరు లేరి యిచట నానాగతులన్. 138

క. ఎటువంటి బంధు లయినం, గుటిలాత్ములఁ జేరనీయఁ గూడునె యన్నన్
గుటిలుల మాటయుఁ గాకుం, డుటయును మీభావ మెఱుఁగు నూతేమిటికిన్.

తే. హరికి నెటువలెఁ ద్రోచునో యనిన మీకు, వెన్న నకుభేద మెయ్యది యెన్ని చూడఁ
గరచతుష్టయ వనమాలికాగదాసి, హైమవర్ణాంబరంబుల నలరినారు. 140

తే. ఐన సమయంబు గాదని యంటిరేని, కన్నులరవిందులును నాభిఁ గమలభవుఁడు
శయ్యయై శేషుఁడుండంగ శౌరిఁ గొల్వ, మాకుసమయంబు గాదె ధీమహితులార.

క. కమలాక్షునిఁ గొల్వఁగ నిది, సమయము గాదన్న నేది సమయం బిఁక నో
విమలాత్ములార యెప్పుడుఁ, గమలాసతి యొమ్ముఁ దించుఁగాఁ గన మెందున్.

వ. ఇవ్విధం బంతయు నెఱింగియు నంజనంబునం దెలిసి వసుధాంతరంబున నుండు నిధానంబు వైకొనంజను జనులకు మహాభూతంబు లడ్డుపడు తెఱంగున బ్రహ్మదత్తవిజ్ఞానంబున సన్నిధియగు హరిసన్నిధి కరుగు మమ్మువంటి నిష్కాములందు నిష్కారణక్రోధంబు చేసి నిరోధించితిరి గావున నిక్షేపకాముకుండు మంత్రతంత్రంబుల మహాభూతంబుల నిరసించుచందంబున మత్తపోబలంబున మత్తచిత్తవృత్తుల రగు మిమ్మువంటి సజ్జనకంటకుల గెంటించి పరమపదంబు నిష్కంటకంబు గావించెద మని జయవిజయభూపాతననిమిత్త జాతంబు లగురీతిం బ్రభూతోచ్ఛ్వాసవాతంబులు నిగుడం దదీయనిర్గమన సమయాపవర్గపురద్వార కవాటార్గళవిఘట్టన రటనానుకరణ నిపుణరదనపటల కిటకిట ధ్వానంబులు వెలయ నితఃపరతదాహత జంతు సంతానరక్తసిక్త ధారావలయ సూచక రోషారుణాయమానయనంబులు వెలుంగ నళినిసదృశగుణపదపరమపదజాయమానకోపరూప దోషహేతుధూమకేతుభవద్భ్రుకుటి ఘటిల్లఁ గోపాటోపంబు సైరింపనేరక వైరించి హరిద్వారపాలకుల నవని జనియించి సురద్విషద్వారపాలకులు గమ్మని శపియించిన. 143

క. గడగడ వడఁకుచుఁ బెదవులు, దడుపుచు జయవిజయు లపుడు హాసోహా మటం
చడుగుండమ్ములపైఁ బడి, జడదారుల వేఁడుకొనెడు సమయమునందున్. 144

సీ. తొడలపై నిడియొత్తె నడుగు పంటవలంతి జఘనంబుఁ దాఁకించు సరసలీల
మడుపుఁ దెమ్మని మోము మలచిచూడసిలీల కుచముపైఁ జేసాఁచు కోడిగంబు
వనధికన్యక కిన్క వక్షంబు డిగ్గ నొత్తగిలిచే వలగొను దంటతనము
విసరకు మని తాళవృంతపుత్రి నదల్చి య్యందఱ నవ్వించు నందగింపు
తే. నొకరొకరెఱుంగనటులు గాఢోపగూహ, చుంబనంబుల శౌక్కించి సొగసువగలు
వెలయ దక్షిణనాయకవిలసనమున, శేషశయ్యాశయానుఁడై శ్రీవిభుండు. 145

క. వాకిటికలకలమంతయు, నాకర్ణించుచు సరోరుహాక్షులు దమలో
నేకడకని యూహింపఁగఁ, గాకోదర రాజశయ్య గ్రక్కున డిగియెన్. 146

మ. ఉడురాణ్మండల పాండురాగముఖరత్నోదార రత్నంబులా
పడగల్మించఁగ మించు నాగజగతీపాలుండు ప్రాఁగెంపుచె
క్కడపుందంతపుపావలై తనర శృంగారంబుగా మెట్టి యా
కడయంతస్థునఁ బక్షిరాజొసఁగు కేల్కైదండఁగాఁ బూనుచున్. 147

సీ. కంకణంబులు మ్రోయఁగా నీళయును ధరారమణియు వింజామరములు వైవ
విమలాలతాతన్వి వెలయాకుమడుపుతో నడుగువాయక వెంటనంటి నడువ
మొలక లేనవ్వుతోఁ గలిమినెచ్చెలివీఁచు సురటితెమ్మెరల ముంగురులు గదలఁ
తలతలయంచు సూత్రవతీసతీపతి బలసి ముందఱ బరాబరి యొనర్ప
తే. జాఱుసిగ కేలనొత్తుచు జాళువా మెఱుంగుదుప్పటి వలెవాటు కొంగుజాఱఁ
జీరకెంగేలఁబూన నెచ్చెలియొకర్తె, యంబుజోదరుఁ డంతిపురంబువెడల. 148

వ. అప్పుడు. 149

సీ. తనమ్రొక్కుఁ గినుకఁ గైకొనక లచ్చివిదిర్చుపదనఖం బంటినఫాలతలము
వనరాశినందన వలచి ముద్దాడఁగాఁ దాంబూలమంటిన తళుకుఁగన్ను
లరవిందమందిర [1]యామోదముగఁ బీల్చు మొదటిరక్తిమమించు ముద్దుమోవి
కెమ్మోవి నొక్కజంకించి యిందిర మీటఁ గొనగోరుసోఁకిన మినుకుఁజెక్కు
తే. చిటులు గస్తూరితిలకంబుఁ జిఱుచెమటయుఁ
గలిగిసురతాంత కాంత శృంగారలక్ష్మిఁ
జాటు శ్రీహరిముఖ జలజమున వ్రాలి
మరల వళిపంక్తులట్లు లమ్మానిదృష్టి. 150

తే. శ్రీవధూమణిచెక్కుతోఁ జెక్కుఁ జేర్చి, పవ్వళింపంగ మకరికాపత్రరేఖ
లంటిన ముకుందుచెక్కిటియందుఁదోఁచు,మకరకుండలమని యెన్ను మౌనిజనము.

క. పంకజసదనానవనఖ, రాంకిత వైకుంఠకంఠ మనులేపభవ
త్కుంకుమ పంకదళాంకుర, సంకీర్ణముగాఁగ నెంచు జటికులమెలమిన్. 152

తే. యోగివంద్యుని సందిటియొత్తులకును,రణితకేయూరమణులు గారణముగాఁగఁ
దలఁపుదురు గానిరమ కుచధానమైన,కొప్పువిరు లొత్తు టెఱుఁగరు కొంతయైన.

తే. నీరజాలయగుబ్బ కస్తూరికుంకుమ, మనులసోఁకులు వక్షఃస్థలమునఁ జూచి
నిస్తులము లగు శ్రీవత్సకౌస్తుభములు,నిభలుప్రసవించెనని కంద్రు విమలమతులు.

తే. కలిమిముద్దియ నిద్రపుఁ గమ్మమేని, వసవునిగ్గులటంచు నేర్పరుపలేక
కటితటంబునఁ గట్టినకనకపటికి, వింతరుచి వచ్చెనని కందురు శాంతినిధులు. 155

1 యామోదములుగఁ,

తే. అడుగు లొత్తెడు నప్పు డప్పుడమిపడఁతి, గబ్బిగుబ్బలయందు రాగంబు సోఁకె
ననరు కెంజిగి చరణంబు లంబుజములు, గానఁ బుష్పాడియందురు మౌనివరులు.

తే. భువనమోహనశృంగార పూర్ణమగుచు
వెలయు హరిదివ్యమంగళవిగ్రహమున
మగ్నమై చిత్త మానంద మయతఁ గాంచె
విషయవిక్షేపములు లేమి ఋషివరులకు. 157

తే. మౌను లానంద బాష్పాయమాననయను
లగుట నంతట నానతు లగుచు లేచి
బ్రహ్మ దెల్పినరీతి మీభవ్యమూర్తిఁ
గాంచి ధన్యులమైతిమి కమలనయన. 158

శా. భేదాతీతుఁడవై జగన్మయుఁడవై పెంపొందు నీలీల సం
వాదం బేమొనరింప నేర్తుమె "యతోవాచోనివర్తంత" యి
త్యాదిప్రాక్తన సూక్తులొప్ప మఱి యేమన్న న్మనఃప్రీతి నీ
పాదద్వంద్వము నిల్పికొల్తు మనుకంపం బొప్ప సర్వేశ్వరా. 159

సీ. పద్మరాగప్రభా భాసమానకిరీట మృగమదతిలకజృంభితలలాట
విపులనేత్రాభోగ విజితపంకజవర్ణ మకరకుండలదీప్యమానకర్ణ
మందహాసవిలాస మాధుర్యముఖపద్మ యిందిరాసందీప్తహృదయసద్మ
ఘనకటీతటబద్ధ కాంచనకౌశేయ మణిమయ దివ్యభూషణనికాయ
తే. శంఖచక్రాదిసాధన సహితహస్త, యబ్జనిగ్రహరుచివిగ్రహప్రశస్త
మీకు మ్రొక్కెద శుభనామ మిహిరధామ, శిష్టజనపద్మమిత్ర లక్ష్మీకళత్ర. 160

ఉ. శ్రీపతి తావకీన పదసేవనశీలుర ద్వారపాలురం
గోపముమీఱఁ దిట్టితిమి కుంభినిఁ బుట్టఁగ నింకనిట్టి బ
ల్పాపముచేత రౌరవము పాలయి కూలక యుండ మమ్ము మీ
ప్రాపుననుంచి ప్రోవుము ప్రసన్న జనావన లోకపావనా. 161

మత్తేభగర్భిత సీసము. వినతపద్మాసన విశ్వరక్షణచణా నాళీకపత్రేక్షణా రమేశ
సతతతేజోనిధి సజ్జనవ్రజనుతా కారుణ్యలక్ష్మీయుతా యుపేంద్ర
విజితమత్తాసుర విక్రమోజ్జ్వలభుజా శృంగారలీలానిధీ ముకుంద
మహితకార్యోద్యమ మమ్ముఁ బ్రోవుము దయ హేమాంబరాడంబరా మహాత్మ
తే. యనివిచిత్రవచస్ఫూర్తివినుతిసేయ, మౌనిమత్తేభవృత్తంబు మదిని మెచ్చి
యంబుజోదరుఁ డిట్లని యానతిచ్చెఁ, బ్రావృడంభోద గంభీర భాషణముల. 162

క. ముక్తులును విరక్తులు భవ, ముక్తులు హృదయాంబుజాతముఖ్యగుణాళీ
ముక్తులు శాంతతనుత్రా, ముక్తులు మీకేటికలుషములు మునులారా. 163

సీ. ఆఁకొన్న సురలెల్ల ననుదినం బెవ్వారి క్రతుశాలపంచలఁ గాచియుంద్రు
భజియింతు రెవ్వారి భవనము ల్ప్రీతిమాసమును బితృదేవత ల్భక్తిగోరి
సకలభూతంబులు సంతృప్తిఁ జెందు నెవ్వారు సేయఁదగుబలి హరణసిద్ధి
సర్వావతారంబు లశ్రాంతమునుఁబూజ లందు నెవ్వారిచేత నర్హరీతి
తే. వేదశాస్త్రంబులేరిచే వెలయుచుండు, నెంచు నెవ్వారి దినచర్య స్మృతిచయంబు
లర్కుఁ జయ మిచ్చు నెవ్వారియర్ఘ్యతోయ, మట్టివిప్రుల కెనయెవ్వ రఖిలమునను.
శా. ఏమీనాక్షికటాక్షలేశమునకై యీశానవాణీశసు
త్రామాదు ల్భయభక్తియుక్తి నెపుడుం బ్రార్థింతు రాలక్ష్మి యెం
తో మోదంబునఁ జేరి పాయదు విరక్తున్నన్ను నే భూసుర
శ్రీమాహాత్మ్య మెఱింగి కొల్వఁగఁ గదా సిద్ధించు నానార్థముల్. 165
మ. అజమూర్థాపహవృత్రశాత్రవులు బ్రహ్మద్వేషము ల్సేయఁగా
నజహత్సంపద గాంచలేక కడుభిక్షావృత్తికి న్మర్త్యులై
త్యజనోద్వృత్తికిఁ జిక్కి పొక్కుదురు సత్యం బెందు విప్రావళీ
భజనాచారము లేనివారలకు సౌభాగ్యంబు చేకూరునే. 166
క. అపరాధం బొనరించిన, కపటాత్ములఁ బుణ్యజనులు గండని కినుకన్
శపియించితి రన్నను మీ, కృప యెంతని పొగడుదున్ యతీశ్వరులారా. 167
చ. సరసులు ఘర్మకాలమునఁ జండకరోష్ణము పైని బూని యం
తరముల శీతలంబు లగు దారి భవాదృశ సాధుచిత్తముల్
పరిఘటితాపరాధములపట్టునఁ బైపయిఁ గిన్కఁబూనియుం
బొరయవు లోఁ గఠోరతఁ బ్రపూర్ణశమాఢ్యము లౌట నెప్పుడున్. 168
క. వీరలు మీ కొనరించిన, నేరంబున ధరణిఁబుట్టి నిశిచరు లగుచుం
బోరున నాచేఁ దెగి నం, జేరెద రని యతులఁ బంచి శ్రీపతి యంతన్. 169
సీ. జయవిజయులఁ జూచి దయనిటులను మున్ను యోగనిద్రాసక్తి నున్నవేళ
నా చెంతకరుదేర నళినవాసిని నడ్డగించిన మీపైని గినుకపూనె
నదియుఁదప్పించితి నవనీసురులశాప మలవియె తప్పింప నవనిలోన
నిఁక మీరు దైత్యులై యేడుజన్మంబుల దాస్యంబుచే నీపదంబుఁ జేరఁ
తే. గోరెదరొ జన్మములమూఁట వైరులగుచుఁ
జేరెదరొ యన్న వారలు వైరముననె
చేరెద మటంచు మ్రొక్కి కన్నీరుదొరుఁగ
విన్నవై విన్నవించిన వెన్నుఁ డపుడు. 170
వ. అటుగావింపుఁడని యంగీకరించి యంగనాసంగతుండై భుజంగపుంగవ శయనుం డంతఃపురంబున కరుగ నరగ జయవిజయులు సముద్రమేఖలకుం జని రుద్రభృత్యు లగు భద్రాసుభద్రుల రౌద్రాంశంబులం గూఁడి దితిగర్భంబున నర్భకులై

యున్నవారిది వారియావిర్భావ సమయంబుగావున నఖిల లోకంబు లంధతమ సమయంబులై యున్నయవి యింకఁజతుర్భుజ నిర్భరకరుణాతిశయంబున మీరు నిర్భయులుగాఁగలరని హిరణ్యగర్భుం డానతిచ్చిన హవిర్భుజ్ముఖులు యథేచ్ఛం జని రంత. 171

తే. శ్రీవిభుని నామ మెక్కడఁ జెప్పఁబడునో
యంచు మూసినచందాన హస్తపిహిత
కర్ణమై యుద్భవించె నాకశ్యపాగ్ర
దారగర్భంబునందు దైత్యద్వయంబు. 172

పంచచామరము. ధరంబు లొడ్డగిల్లెఁ దెళ్లెఁ దారలాతె నగ్ని భా
స్కరుండు మాసెమ్రోసెజంబుకంబు లంబురాసు ల
బ్బురంబుగాఁగఁ గ్రాఁగిపొంగె భూమిఁగ్రుంగె వాహినీ
ఝరంబులింకెఁ గొంకెఁ బంకజాత సూతి యత్తఱిన్. 173

తే. కశ్యపుఁడు వచ్చి కృతజాత కర్ముఁ డగుచు
నగ్రజుఁడు హిరణ్యకశిపుఁ డని సహోద
రుఁడు హిరణ్యాక్షుఁ డనుచును రూఢిగాఁగ
నామకరణంబు గావించె నందనులకు. 174

వ. అంతఁ బ్రతి దినప్రవర్ధమాను లగు దితిసూనులయం దగ్రజుం డగుహిరణ్యా క్షుం డక్షీణబలంబున మించె నట్టియెడ. 175

సీ. అంగుష్ఠముననిల్చె నాకిరీటముదాఁకి పటపట బ్రహ్మాండభాండ మగలు
నట్టిచేతులుసాఁచెనా పూర్వపశ్చిమ చంద్రదినేంద్రులఁజంకనిటుకు
వడిగాఁగ నాలుగై దడుగులు నడిచెనా ధారుణీతలము పాతాళ మంటు
నొకయింత ఘనముగా నొడ లుబ్బఁజేసెనా హరిదంతరములెల్ల నవియఁబారుఁ

తే. గడఁది నిట్టూర్పుగాడ్పుల గ్రహగణంబు
లొక్క మూలకుఁ జిక్కు న త్యుగ్రదృష్టి
నిగుడుచో నెల్ల నిగుడులై యెగయు నట్టి
హాస మొనరింప విధిగుండె లవియుచుండు
వానియౌద్ధత్య మెన్న నెవ్వారితరము. 176

మ. అసురాధీశుఁడు రోహణాచల సముద్యద్రత్నముల్ సెక్కిర
మ్యసువర్ణాద్రిని మౌళిఁజేయఁ బరభూషావాప్తికై ఫాలదృ
గ్వసుధా భృన్ముఖ లోహముల్ పుటములై వ్రందఁ న్మణిప్రాప్తి క
న్నిసముద్రంబులు వెళ్లఁజల్లఁ దలఁచుణ్ మోహాను రూపంబుగన్. 177

వ. అంత నొక్కనాఁడు. 178

క. జలరాసు లేడు నొండై, కలసిన జలకేళి సల్పఁగా నిమ్మగు నీ

యిలయేమి నడుమ నసుచుం, దలఁచి హిరణ్యాక్షుఁ డధిక దర్పస్ఫురణన్. 179

మ. నగరంబు ల్నగము ల్నదంబులు నరణ్యంబు ల్నదుల్ లోనుగా
జగతిం జిత్రపటంబు డంబు గనిపింపం జుట్టి చతుశ్రవో
జగతిం డాఁచె హిరణ్యనేత్రుఁడు తపశ్చర్యాస పర్యాప్రహా
ర్షగభాషాహృదయేశ దత్తవరదోస్సారంబు ఘోరంబుగన్. 180

మ. చటులోచ్ఛ్వాస మరుత్పరంపరలచే సర్వంకషాభ్రంలిహా
స్ఫుటిమ స్నించు మహా పయోధిని సముద్భూతోర్మిజాతంబు లు
త్కటఘోషంబున ఘూర్ణిల న్ఘనగదా దండంబుచేఁ జెండుచుఁ
ఘటియించెం జలకేళి హేళిమెయి రక్షస్స్వామి యక్షీణుఁడై. 181

క. అదిచాలక బ్రహ్మాండం, బుదితము గావించి బాహ్యమున నుదితం బౌ
నుదకమున నీఁదులాడఁగఁ, మదిఁ దలఁచుచు నుండె దితి కుమారుం డధిపా.

వ. ఆసమయంబున. 183

క. స్వాయమ్భువ మను వొకనాఁ, డాయంబుజభవునిఁ జేరి యతివయుఁ దాను
న్వేయువిధంబులఁ బొగడుచు, నేయనువున సుగతి గల్గు నెఱిఁగింపుమనన్. 184

క. వనజాక్షుఁ గూర్చి జన్నము, లొనరించిన సుగతిగలుగు నొండేమిటిచేఁ
గననేర వనుడు నలువకు, మను వనియెం జోటు గాన ముఖమున కనఁగన్. 185

ఉ. ఔ నిదినిక్కువంబు గనకాక్షుఁడు ఘోరతపంబుచేసి నా
చేనవనీతలంబుఁ గొనిచేర్చె నథోభువనంబునందు న
ద్దానవుఁద్రుంచి భూతల ముదారతరాంబుధిఁ నీరఁ దేల్చఁగా
[1]నేనెసమర్థుఁడౌదుఁ బరులెవ్వరు తద్ధరనుద్ధరింపఁగాన్. 186

క. అని హరిదలఁచుచుఁ దనలో, నను చింత యొనర్చుబ్రహ్మ నాసారంధ్రం
బునఁ గిటి యొక్కటి వెలువడి, యెను వడి నంగుష్ఠమాత్ర దృశ్యాకృతితోన్.

ఉ. అంతట హంసమాత్ర మయి యాపయి నుక్ష సదృక్షమై గజం
బంతయి యంతమీఁదఁ దుహినాచల మంతయి యాజగంబునా
ద్యంతముఁదానయై సితసమంచిత గాత్ర ముదారపోత్రముఁ
దంతురదంష్ట్రిలుం దనర దంభకిటీంద్రము దారుణంబుగన్. 188

మ. ప్రళయారంభవిజృంభి తాంబుధర గర్జాతర్జన ప్రోజ్జ్వల
ద్గళగంభీర కఠోరఘర్ఘరలతో గర్జింప లోకేశము
ఖ్యులు వర్ణించిరి నైగమోక్తులను రక్షోరాడ్జిగీషావిశ్రం
ఖలలీలాత్త వరాహ విగ్రహు సమత్కంజచ్ఛటా విగ్రహున్. 189

వ. అంత. 190

1 నేనె సమర్థుఁడం బరు లింకెవ్వరు.

మ. ఘనసూచీముఖ సూచకాగ్ర ధవళాంగ స్తబ్ధ రోమాళి దు
స్స్వన బ్రహ్మాండము తూంట్లబానవలె భాసిల్లంగ మై వెంచుచు
న్వనధు ల్పల్వల లీల పంకిలములై వర్తిల్లఁ గ్రీడించుచుం
జని పాతాళము సొచ్చి యెత్తెఁ గిటిరాజన్యుండు కోఱ న్ధరన్. 191

క. జనమేజయ నృప కిటియై, కనకాంబరుఁ డవని నెత్తెఁ గనఁడో వినఁడో
కనకాక్షుఁ డూరకుండెనె, యని సేయక నంటివేని యది వినుతెలియన్. 192

ఉ. కాటుక కొండఁబోలు మెయి కాంతి జగంబులఁ జిమ్మ చీఁకటుల్
వాటిలఁజేయదే కనకభాసురరత్న విభూషణప్రభ
ల్మీటయి మించకున్న నని మెచ్చి కనుంగొను వార లెన్న దో
షాటకులీనమౌళి కనకాక్షుఁడు దా నొకనాఁడు వేడుకన్. 193

సీ. అంజనాచలమౌళి రంజిలు కమలాప్త బింబంబు నాఁ గిరీటంబు దనర
మింట స్వాతిపథంబు మించుసంచున మహాహారకస్థలిఁ దార హారములు వెలయ
సపయోజశైవాల జలరాశివృత ధాత్రి గతి విచిత్రాంబర కటి దనర్ప
జేజేల మొకిమీలఁ జెక్కిన గండపెండారంబు పదమున న్గండుమీఱఁ

తే. గాలఫణభృత ఫణాగ్రజాగ్రచ్ఛిరత్న
రత్నసూచికరోర్మికా రాజి మెఱయఁ
గరధృతాయస ముసల సింధురము కరణి
వరగదాదండుఁడై త్రిదివంబు సొరఁగ. 194

క. అడుగులు దడఁబడఁ జెదవులు, దడవుచు గుండియలు వగుల దడదడయన న
ప్పుడు బెబ్బులిఁగను మృగముల, వడువునఁ దనుఁ గని సురల్జవంబునఁ బఱవన్.

చ. కనుఁగొని కేకవేయుచుఁ గికాకిక నవ్వుచు సైన్యనాథులం
గనుఁగొని యెంతశూరు లిదె గన్గొనుఁ డాసురలన్న గాక స్వా
మిని నెదిరింపఁజాలు నొక మేటి గలండె జగత్త్రయంబునం
దన సహజంబెకా యను నహంకరణోక్తుల బిట్టుపల్కుచున్. 196

మ. అమరావాసము సొచ్చి యచ్చట సుధర్మాస్థాన చింతామణీ
రమణీయాసన వాసియై భట హత ప్రత్యాగ్రహీతామరీ
సముదామోదిత గాన నాట్య కలనా సంప్రాప్త సమ్మోదుఁడై
సమరాకాంక్షఁ గృశానుముఖ్య పదము ల్చర్చించి మార్గామికిన్. 197

చ. వరుణునిఁ జేరఁబోయి రణవాంఛను వచ్చితిఁ బోరుమన్న నా
శరనిధిభర్త నిన్నెదుర శౌరి సమర్థుఁడు గాక యన్యులో
వరు చనుమన్నఁ బొల్కుడలి పజ్జను నేఁగుచు నున్న నారదుం
డరుదుగ నేఁగుదెంచి దనుజాధిప "స్వస్తి" యటంచు వెండియున్. 198

మ. త్వరగాఁ బోయెద వేమికార్య మనినం దైత్యుండు నేఁ బోరికి
న్వరుణుం బిల్చినఁ బోరఁజాలక హరిన్ వర్ణించినం బోయెదన్
హరి వైకుంఠమునం గలండె యన నాహా యిట్టి నీ వార్తముం
దరగా నే విని ఘోణియై చనియెఁ బాతాళంబునం దాఁగఁగన్. 199

తే. ఎందుఁబోయిన బోవ నీ కిపుడు నీవు, వెంటనేపోయి గెలువు మవ్విష్ణు ననుచుఁ
బలుక నారదమౌని నీపావమాన, పోవనీనంచుఁ బాతాళమునకు నరిగి. 200

మ. కనియెం దానవ సార్వభౌముఁ డెదుట న్గంభీర పాథోధిమ
ధ్యనిమగ్నావనిభార సంవహన దంష్ట్రాంకూర మంచచ్ఛర
ద్ఘనభృద్ఘోరము వజ్రసారకృత సంధానాంగ రుద్వారమున్
స్తనితాఖీలరవానుకారము మహోదారంబు భూదారమున్. 201

వ. ఇట్లు కనుంగొని. 202

తే. నాకచరవైరి శౌరి హా పోకుపోకు, మిదిగో వచ్చితి నెందువోయెదవు పంద
తిరుగుతిరుగు మటన్న నుద్వేలరోష,రసభరంబునఁ గుహ నానరాహ మపుడు.

తే. కోఱఁ దనరారు ధరణీచకోరనయన
వారిరాశిని దేల్చె నవారితాత్మ
శక్తి యాధారముగఁ జేసి శక్తినాథ
ముఖులు నానాబృహద్భానుముఖులు వొగడ. 204

తే. పర్వతారాతి గురిసె ముద్బాష్పమేఘ, పుష్పవృష్టికిఁ దోడుగాఁ బుష్పవృష్టి
పర్వతారాతి భాస్వర ప్రభల నడియ, దానవోత్పాతమునకు నిదాన మయ్యె.

వ. ఇవ్విధంబున నవ్వరాహమూర్ధన్యుం డనన్యసామాన్య విరోధిరమాన్యకార
మాన్య బలంబునం గువలయంబుం గువలయంబుచందంబునఁ గమలాకరంబు
నం దేలించి మదాభంగుర మాతంగ పుంగవ సముత్తుంగ బృంహితంబునం
గెరలు కొదమసింగంబు తెఱంగునఁ గిఱుక్కునఁ దిరిగి యిట్టట్టు సనక పులి
తోలుగట్టు వేలుపుగట్టువలె పీటవెట్టి ముట్టెబిగించి వెన్నునట లుబ్బ సెలవులు
సప్పరించుచు వేఁడిమిడుంగుఱులు వొడమ నిడుద క్రొవ్వాడి కోఱలు దీఁటుచు
దీర్ఘనిర్ఘాత ఘర్ఘర ఘుర్ఘుర నిర్ఘోషంబుల బ్రహ్మాండభాండంబు పటపటం బగిలించు
జంద్రనిప్పుల కరణి వెంద్రంబై తీండ్రించు చూపులం జుఱచుఱంగనుచుఁ
గదిసిన నసురపతి యట్టహాసంబుచేసి యిట్లనియె. 206

తే. హరి వగుటఁ జేసి మును పందివగుట నిక్క
వంబు తుదినేఁడు నీవికారంబు నొంది
పందివైతివి నేను బోఁపంది యుందుఁ
బందివేఁటాడుటకుఁ గోర్కి ఫలితమయ్యె. 207

ఉ. వాసవదంతి దంతములు వల్ల దిభాస్యునకొంటి కొమ్ముగాఁ
గా సరిపోవ దేకరణిఁగాంతకు దంతపుఁ బావలిత్తునం
చానను గ్రుమ్మరం గలిగె నాదివరాహమ నీదుకొమ్మునేఁ
జేసిన యత్నము ల్ఫలము జెందెను తావక దర్శనంబునన్. 208

ఉ. వీరుఁడ వంచు నిన్నుఁ బదివేల విధంబులఁ బ్రస్తుతించుచు
న్వారిధిభర్త దెల్ప విని వచ్చితి మెచ్చెద నేఁడు చూపు నీ
వీరతఁ గాందిశీకపద వీరతవృత్తిని మోరత్రోపునం
బాఱెదనన్నఁ బోవిడఁడు స్వర్ణవిలోచనుఁడంచు నుగ్రుఁడై. 209

ఉ. దండము వెట్టఁగా సురవితానము లందును భక్తి సేయకన్
దండము బెట్టుగా విసరి దైత్యుఁడు వ్రేసినఁ బొందెతూఁట వే
దండముఁ దాఁకినట్లు కిటిదాఁకి యదంతట ఖండమైన కో
దండముఁ బూని వాఁడు నిశితప్రదరంబులు గాఁడనేయఁగన్. 210

తే. సెలసికొట్టిన కిటికోఱ జీరవారి
కనకనయనునిబలుమేనఁ గానవయ్యె
వలపుమీఱఁగ నిడు మృత్యువనరుహాక్షి
వాఁడి కొనగోఁట జీరె నా వసుమతీశ. 211

వ. అంత. 212

మ. శునకంబుంబలెఁ జుట్టుముట్టుకొను రక్షోవీరు దంష్ట్రాహతిం
దునుకల్చేసి తదీయసైన్యములఁ బొందుల్వాపి తద్రక్తసి
క్త నవీనాంబుధి నోలలాడుచును భూదారేంద్రుఁ డెప్పంటిమే
రను దాల్చెన్ సురలెల్ల గోరఁ దన కోఱ న్ధారుణీమండలిన్. 213

సీ. తమ్మికన్నుల మరందముదశ్రువులు జాఱ నెఱదేఁటి చూపులు బెళుకుఁజూప
శైలవక్షోజము ల్ఝర ఘర్మమున దోఁగి మబ్బు పన్నియపైఁట మాటుకొనఁగ
నబ్జాకరాస్య మోహానభంగ విభ్రమ భ్రూవిలాసంబులు పొల్పు మిగుల
మహితనితంబ బింబము నొరయుచు యమునావేణి వెనుచాయ నటనదెల్ప

తే. రంధ్రనాభియు వనరోమరాజి మెఱయఁ
దనులత చలింపఁ గపట భూదారకాంత
దంతకోరక ఘట్టితాధర నవోష్ఠ
వసుమతీకాంత యానందవార్ధిఁ దేలె. 214

మ. పరికింపం గిటికోఱ దంతమయ దీపస్తంభమై యొప్పె పై
పరిశోభిల్లెడుధాత్రి పాత్రవలెఁ జూపట్టెం దదగ్రాల్పపు
ష్కరముల్ తైలములీలఁ బొల్చెఁ గనకగ్రావంబు దీపంబువై
ఖరిఁ బెంపొందెఁ దదంతదీపశిఖవీఁక న్మించె మేఘాళియున్. 215

వ. అంత. 216

క. దితిజనిశాతవరాహున్, శ్రితదురితేందీవరాహు శ్వేతవరాహున్
నుతియించి రపుడు శతధృతి, శతమఖముఖ వహ్నిముఖులు సన్ముఖు లగుచున్.

శా. ఆహా యజ్ఞవరాహమూర్తి వగు టీవాశ్చర్యమే విస్ఫుర
ద్దేహచ్ఛాయలు పౌండరీకరుచి జ్యోతిష్టోమలీలన్సమ
స్తాహార్యచ్ఛద విచ్ఛిదచ్ఛహరిమేధారూఢిఁ జాటం భవ
న్మాహాత్మ్యంబు నుతింప నేరుతుమె దంభక్రోడచూడామణీ. 218

సీ. క్రూరారికోటీరకురువిందములఁ గాని కురువిందముల నెందు గ్రొచ్చఁబోవు
పరిపంథిబహురక్తపల్లవంబులఁ గాని పల్లవంబులఁ గ్రీడఁ బడయఁబోవు
వైరివీరనిశాటవంశంబులను గాని వంశంబు లెందును వంచఁబోవు
బలసమేధితపలాశులఁ గాని వెఱపలాశులఁ గొమ్ముచే నేలఁ గలుపఁ బోవు

తే. ఘోణిమాత్రంబవే దితిప్రాణదనుజ, పాణిగతఖండనఖయురక్షోణి నీల
వేణికోద్ధారచణదంష్ట్రికాణిమేత, రబల శమితార్తి కుహనావరాహమూర్తి.

చ. వలపున నీవు ముద్దుఁగొనవచ్చిన నీదగుమోముసూచి పో
యలసితి వందగాఁడవని యంబుజగేహిని గేళిసేయఁ దా
జెలిమిని నీకు ముద్దొసఁగఁ జేరినయట్టి క్షమావధూటితోఁ
గలసితి వెందు నోర్పు గలకాంత శుభాన్వితయాఁ గిటీశ్వరా. 220

సీ. గిరిరాజఘర్షీంద్రకరిమదధారనా శ్రీకంధరాకాశశిఖయనంగ
వజ్రసౌధాగ్రభా స్వరహరిన్మణియనఁ గల్పశాఖాకలకంఠి యనఁగ
గౌరాబ్జకోరకకలహంసికయనంగఁ గేతకీకుసుమభృంగిక యనంగ
మౌక్తికైకస్తంభమఘవాశ్మగృహమన వారిభదంతశైవాల మనఁగ

తే. సున్ముఖాహీంద్రలోచనద్యుతి యనంగ, సవ్యతావకదంష్ట్రికా నాళమునను
గువలయంబనఁ జెలువందెఁగువలయంబు, రక్షితావనిదేవ వరాహదేవ. 221

క. అని పొగడెడు బ్రహ్మాదుల, ఘనకృప వీక్షించి దంష్ట్రికాభూసతికిన్
వినుపించె నఖిలధర్మము, లనుగపటకిటీంద్ర ముల్లసద్వాక్యములన్. 222

క. తొలుతఁ బెనుగంటి నుట్టుట, వలనం జాపవలెముడుగు వసుధాస్థలిపైఁ
గులగిరులఁజేసి యెల్లెడ, నిలిపె నజుఁడు ముడుఁగకుండ నేరుపు మెఱయన్. 223

చ. పురము ల్గ్రామములు న్నదు ల్సరసు లంభోధు ల్వను ల్ద్వీపము
ల్గిరులు న్విప్రనృపార్యశూద్రకులు సంకీర్ణోద్భవుల్ తేరులుం
గరులుం దేజులు ధేనువు ల్ధనమణు ల్కాంతాదులుం గల్గి భా
స్వరయయ్యెం ధర యప్పు డంబురుహభూసంకల్పమాత్రంబునన్. 224

క. ఆయెడ బహుయజ్ఞంబులు, స్వాయంభువమనువు భక్తిసల్పెన్ లక్ష్మీ
నాయకుఁడుఁ బ్రీతుఁడై ని, శ్రేయస మొసఁగన్ యథేష్టసిద్ధుల నొసఁగెన్. 225

ఉ. శ్వేతవరాహకల్పమిది వేడుక నీకెఱిఁగించితిన్ జగ
త్ఖ్యాతికిటీంద్రచర్య కుతుకంబున విన్నఁ బఠించినన్ జన
వ్రాతము గాంచు సద్వరవరాహకృప న్నిఖిలేప్సితార్థసం
ఘాతము విష్ణుభక్తతిలకా జనమేజయభూమిపాలకా. 226

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెల్ప విని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెల్పుఁ డని యడుగుటయున్.

శా. శ్రీరంగ త్కరుణాకటాక్షతపన శ్రీముష్ణతీక్ష్ణప్రతా
పారామాకుచకుంభఘోణవిలసత్పత్రాంకకాశీశ్వర
శ్రీరామేశ్వరకీర్తివారినిధి కాంచీరక్షణోపాయవ్యా
హారప్రౌఢిమ ధైర్యశేషగిరి దృష్టా యోధ్యమాయాతిగా. 228

క. భారతశాస్త్రార్థప్రతి, భారతమత్యూఢ ధరణి భారతమోను
ద్భారతపారీణయశో, భారతబింబాస్యభృత్య భారతభృతిదా. 229

పంచచామరము. హిరణ్యగర్భముఖ్యదానహృష్టశిష్టశేముషీ
హిరణ్యగర్భభామినీసమీహితాంగసుప్రభా
హిరణ్యగర్భవైభవాఢ్య హృత్సరోజవిస్ఫుర
ద్ధిరణ్యగర్భభేదిధైర్య హేమభూమిభృద్వరా. 230

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట
భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయసకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగ
నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణిమాచంద్ర రామమంత్రీంద్రప్రణీతం
బైనదశావతారచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

3. వరహావతారకథ సమాప్తము.

౪. నరసింహావతారకథ.

చతుర్థాశ్వాసము.

శ్రీమద్వేంకటశైల
స్వామి కృపావర్ధమాన వైభవరేఖా
ధామేయ యసమసమర
క్ష్మామండలనూత్నకృష్ణ మగదలకృష్ణా! 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, శేఖరున కిట్టులను వ్యాస శిష్యమౌని
ధరణినాథ నృసింహావతార మిఁకను, దెలియఁ జెప్పెద వినుమని తెలుపఁదొడఁగె,

శా. శ్రీలీలావతి నవ్వనేటికని ఘర్షింపంగ నేనవ్వనో
బాలా సాజముః సింహవక్త్రమున కీపారీంద్ర చిత్రంబు నీ
వాలోకింపు మటంచుఁ గుడ్యమున జాయంజూపి నవ్వింపఁజా
ల్మి శ్రీలక్ష్మీనరసింహమూర్తి యొసఁగుఁగాక క్షేమంబు భక్తాళికిన్. 3

సీ. కనకాంబరుని చేతఁ గనకనేత్రుఁడు గూలె ననుమాట చెవినాటఁగనలి కనక
కశిపుఁ డత్యుగ్రుఁడై కాలకాలాంతకులీల శూలము గేలఁ గీలుగొల్పి
వెలిహజారముఁ జేరి విప్రజిత్యాదిదైత్యులఁ జూచి వింటిరె యొక్క వింత
హరికిరియై హిరణ్యాక్షువిదారించి చనెనఁట తా నెందుఁ జనెడివాఁడు

తే. చోరతనమున వారాశిఁ జొచ్చెనేనిఁ, గూర్మమై భూధరముక్రిందఁ గ్రుంకెనేని
బోత్రియై వనిజేరినఁ బోవనీక, పట్టి వధియింతు నెంజిలిబాపుకొందు. 4

క. ఆరీతి దగులకుండిన, సారెకు గోవిప్రహింస సల్పుడు తద్ర
క్షారతిఁ జేరిన శౌరిని, వారించెద నంచుఁ బంప వారు యథేచ్ఛన్. 5

క. తడ విడిచిన పాములవలెఁ, బుడమిని నెల్లెడల నిండి భూసురవరుల
న్నెడపుచు గోగణములఁ బడ, నడుచుచుఁ జరియించి రంతకాకృతు లగుచున్.

తే. దైత్యనాయకుఁ డంత సోదరుని పాటుఁ
జూచి శోకార్తుఁ డగుచుఁ దత్సుతుల శకుని

శంబరాదులఁ దత్ప్రియ సతుల జననిఁ
గాంచి యిట్లనుఁ గడువివేకంబు దొరయ. 7

శా. సామాన్యుండె హిరణ్యనేత్రుఁడు భుజాశౌర్యంబుచే భీమసం
గ్రామక్షోణుల గెల్వఁడే మునుపు సుత్రామాదుల న్నిస్సమ
శ్రీమత్త్వంబున మించఁడే గనఁడె కీర్తిం గాలధర్మంబుచే
నీమేన్వీడినయంత దీని కిటఁ దల్లీ యేల దుఃఖింపఁగన్. 8

శా. వీరుండై జనియించి నప్పుడ రణోర్వి న్వైరుల న్దోర్బలో
దారత్వంబునఁ గెల్వఁగావలయు లేదా బొమ్ముగాయమ్ముల
న్వీరస్వర్గము గాంచఁగావలయు నింతేకాని వేఱొండులే
దారా రెండును గాంచె నీతనయుఁ డేలా యింత జాలింబడన్. 9

శా. నీపుత్త్రుం డితఁడంచు దుఃఖపడె దెంతో దేహమో జీవుఁడో
నీపుత్త్రుం డిట దేహమాత్ర మని యంటే కాదు జీవుండన
న్నీ పుత్త్రుండిపు డైనఁగర్మగతి నెందే పూర్వముం బుట్టఁడో
రేపుం బుట్టఁడొ యింక నెవ్వరికిఁ బుత్త్రీభావ మాద్యం బగున్. 10

క. వినవే మున్ను సుయజ్ఞుం, డను నౌశీనరనరేంద్రుఁ డరిహతుఁడై భూ
మినిఁబడ నాతని పైఁబడి, తనయులు పత్నులును బంధుతతి విలపింపన్. 11

క. కాలుం డచటికిఁ దానొక, బాలుండై వచ్చి ప్రేత బంధుల సుతులన్
బాలామణులం గనుఁగొని, యేలా శోకింప నెఱుఁగరే కాలంబున్. 12

క. తానిత్యుండై పోయిన, వానికిఁ జింతింపఁ బోయ వలఁబడుసతికిన్
లోనడరి యొకకులింగము, వానికి లోనయ్యె శరము పైపఁగఁ బిదపన్. 13

క. అని బుద్ధి సెప్పి వారల, ఘనశోకము మాన్పి యముఁడు గ్రమ్మఱెఁగానం
జననీ గతజీవులకుం, జనునే దుఃఖింపఁ దత్త్వసంవేదులకున్. 14

సీ. అంభోజసంభవుఁ డాదిగా నల నవబ్రహ్మలు నిర్మాణ పటిమ గనుట
శతపత్త్రనేత్రుండు శత్రులోక భయంకరంబైన దివ్యచక్రంబు గనుట
వెన్నెలవిరిదాల్పువేలుపు భువనమోహనసర్వమంగళావాప్తిఁ దగుట
భృగుముఖ్యు లగుమహాఋషులుబ్రహ్మాదుల శపియింపఁజాలు దౌష్ట్యంబుగనుట
తే. నైదుసంవత్సరములప్రాయమున ధ్రువుఁడు, నిఖిలలోకోన్నతంబైన నెలవుగనుట
దపము చేసియె కాదె యంతటి తపంబు, నేను గావించి కాంచెద నిష్టసిద్ధి. 15

క. అని యనిపించుకయమృతా, ద్యనుపమవస్తువుల నిచ్చు హరి కీగిరియం
చును మెచ్చుచు మందరనగ, మునకేఁగి తదగ్రసీమమున మునివృత్తిన్. 16

సీ. తృణభక్షణముచేసి తిరుగవె ధేనువు ల్జలముల మనవె యాజలచరములు
గాలియాహారంబుగా నుండవే ఫణు ల్మధుపానమునను గ్రిమ్మరవె తేంట్లు

ఫలరసంబులు గ్రోలి చిలుకలు చెలఁగవె యిగురులు మేసి కోయిలలు దగవె
బిసఖండములు మేసి పెఱుఁగవె రాయంచ లబ్బిందుప్రలఁజాతకాళిమనవె [మున
తే. యొకటి యశనంబుగాఁ గొనియుంట తపమె,యనినిరాహారుఁడై పాదమంగుట
నేల నిల్పి ఖరాంశుపై నిల్పిదృష్టి,విబుధపరిపంథితపము గావించుచుండె. 17

వ. అంత. 18

మ. ఒకనాఁడింద్రుఁడు వైజయంతమణిసౌధోదగ్రభాగంబునన్
సకియల్గొందఱు కుంచగిండిసురటుల్ సామ్రాణి పొంజాలవ
ల్లిక గాళాంజియుఁబూనికొల్వఁగ శచీలీలావతింగూడి గాయక
చంద్రాస్యలగానము ల్వినుచుఁ గొల్వైయుండె మోదంబునన్. 19

మ. స్వకదేహంబు తెఱంగునన్ బహుగవాక్షస్ఫూర్తి రాజిల్లుజా
లకమార్గంబులఁ గేళికాకుతుక బాలావృత్తవక్షోజ కో
రక కాశ్మీరకురంగికామద విమిశ్రంబై త్రివేణీగతిన్
రకమా నాకధునిం గనుంగొని వధూరత్నంబుతో నిట్లనున్. 20

మ. జిలుగుంబయ్యెద చాటునం గులుకు నీసిబ్బెంపుఁజన్దోయినాఁ
జెలువయ్యెం జలజాతకోశములు హంసీపక్షవిక్షేపచం
చలగంగోర్ములఁజక్రవాకనఖలక్ష్మంబు ల్విశేషంబులం
దుల నిందుం గలిగింపఁగావలదె తోడ్తోఁ బద్మకోశస్తనీ. 21

మ. అనినం జాలు మఱేమియంచు శచి యొయ్యారంపు లేనవ్వుజం
కెనవాల్చూపులు చిన్ని కిన్కఁదెలుపం గెందమ్మి పూమొగ్గచేఁ
దను వైవం గని భర్త గుబ్బయని మెత్తన్గోరనొత్త న్నితం
బిని సీత్కారముతోడఁ జొక్కుచును గప్పెం బైఁటనున్సిగ్గునన్. 22

తే. మఱియునాయావిశేషము ల్మత్తభృంగ
వేణి కెఱిఁగించుచును రాజవీథిలోన
సత్వరంబుగఁ జనుదెంచు చారుఁగాంచి
యేవిశేషంబు గల్గెనో యిల నటంచు. 23

క. అక్కడికిఁ బిల్వనంపిన, గ్రక్కునవాఁ డరుగుదెంచి కడువినయముతో
మ్రొక్కి పరాకు సురేశ్వర, యొక్క విశేషంబు గల్గె నుర్వీస్థలిపై. 24

తే. కనకకశిపుండు ధీరుండు గనకకడఁగి, తపము సేయంగఁ దొడఁగె నాతపముశీత
మంచునెంచక కదలనిమంచుగట్టు, దారిదారితకుధరమదారిభిదుర. 25

చ. తపములకేమి దానవులు దైత్యులు సల్పరొ కోర్కు లందరో
చపలతఁ గొందఱందు నెలజవ్వనులం గయికోరొ వారితో
నుపమకు రాఁడువీఁడు గడు నుగ్రపు నిష్ఠ వహించె నింక నే
యుపమను మాన్పఁగావలెనో యూహ మొనర్పు సుపర్వవల్లభా. 26

తే. చండవాతోత్థధూళిరజో హిండనమునఁ, గొండ మెందునఁ గదలక యుండు దైత్య
మండలేంద్రుని దేహ ముద్దండముగను, గండకండూతి నొఱయు వేదండగణము.

తే. మానస మచంచలంబైన మట్టుపడెనొ
గాక నాసాబిలంబులఁ గ్రందుకొన్న
చిలువగుంపులు మేసెనో తెలియరాదు
వెలివి సరదమ్యె దైత్యేంద్ర విభుని యూర్పు. 28

తే. పవనమున సిండివానలఁ బదనుగన్న, రజముపైఁ గూళ్లువెట్టిన ద్విజకులంబు
రెట్టలో విత్తుగమి యంకురింపశుక్ర, శిష్యశేఖరు చెవులలోఁ జెట్లుమొలచె. 29

తే. ఇంక నొకవింత యాదానవేంద్రుకడఁది, మేనఁ బుట్టిన పుట్టక్రొమ్మెఱుగుఁగొల్ల
గ్రుచ్చి తేనియఁ గైకొను నిచ్చనిచ్చ, నచ్ఛభల్లంబు లచ్చట నచ్చుపడఁగ. 30

చ. శిరసుననున్న తేనె పెఱశీతమయూఖుని రేఖగా నభం
గురతరదేహయష్టిఁ బెనఁగొన్న భుజంగ కదంబకంబు లా
భరణములై దగ న్మకవిపాటితచూతఫలస్రవన్మరం
దరసము గంగగాఁ దపము దైత్యుఁ డొనర్చు మహోగ్రవైఖరిన్. 31

క. అని వినిపించిన విని మిం, చినభయమున నింద్రుఁ డనుపఁ జెలువలతోఁడం
గనకాంగి యల్ల మందర, మునకుం జని హావభావములు దళుకొత్తన్. 32

క. ఆటలఁ బాటల మాటలఁ, దేటల నలపింపలేక దితిజాధీశుం
బాటలగంధి బలాసుర, పాటనుకడ కేఁగు దెంచి భయవినయములన్. 33

చ. పలికిన మోముఁ జూపినను బాడిన నాడినఁ గేల నంటిన
న్గలకల నవ్వెన న్ననుచు గా భువి నెల్లపలాశిబృంద మం
చలవునఁ బోయి నేనలపలాశిని డగ్గఱి స్థాణువైఖరి
న్నిలువఁగఁ జూచి వచ్చితిని నేర్పు వితాచనఁగా సురేశ్వరా. 34

క. నీచిత్త మింకమీఁదట, నాచేతం గాదటన్న నారిమణి యిం
కేచంద మనుచుమదినా, లోచనచేయుచు సహస్రలోచనుఁ డుండెన్. 35

ఉ. అంతటఁ గొంతకాలమున కచ్చటి కొక్కచరుండు వచ్చి వృ
త్రాంతక దానవేశ్వరుఁ డుదారతపస్థితి నున్న దేహమా
ద్యంతము మట్టిక మ్మెసవె నస్థులనంటుక జీవముంట మా
కింతయుఁదోఁచ దన్న దివిజేశ్వరుఁ డెంతయు సంతసంబునన్. 36

క. మన కిదియే సమయం బిఁక, నని యన్యనిశాటకోటి నణఁగింప నటం
చును వజ్రి కుమారునిఁ జూ, చిన మంచిద యనుచు నతఁడు సేనలు గూర్చెన్.

మ. జలధిన్యంజితశాదము ల్ప్రళయగర్జన్మేఘసంవాదము
ల్దళితక్ష్మాధరపాదము ల్దనుజకాంతాగర్భనిశ్ఛేదము

ల్బలవన్నిర్జరమోదము ల్ప్రకటిత బ్రహ్మాండవిచ్ఛేదము
ల్బలిసె న్భైరవనాదము ల్కృత సురప్రత్యర్థిఖేదంబులై. 38

సీ. గంధాంధపరిపంథికంధిమంథవసుంధరాధరస్మదసింధురములు గదల
సర్వపూర్వసుపర్వ దుర్వారగర్వ దూర్వాపర్వచర్వణార్వములు నడవ
శృంగవన్మదభంగ చంగరథాంగసంగతతుంగ తరళతాంగములు వెడల
దుర్భావగార్భిణ్యగర్భనిర్భేదన ప్రబలార్భటుల వీరభటులు సాగ
తే. వీరదోహళ కాహళీవివిధవాద్య, వారఘోషంబు వందికైవారరవము
దారుణంబయి భూనభోంతరము లలమ, శక్రుఁడసురేంద్రుపట్టణ మాక్రమించి.

క. యుద్ధము సేయఁగ నపుడు స, ముద్ధబలాధికులు దానవేంద్రుని తనయుల్
క్రుద్ధులయి దనుజసైనికు, లుద్ధతులై కొలువఁ దాఁకి రుత్సాహముతోన్. 40

క. పెద్దపులి వెడలిచనె నని, గద్దఱితనమునను నక్కకదుపులుపొదలో
నుద్దవిడిఁజొచ్చి చిఱుతల, యొద్దంబడినట్టు లయ్యె నోయమరేంద్రా. 41

తే. ఎందుఁబోయిన నింకఁబోనీము నిన్నుఁ
బట్టిద్రుంతుము దైత్యేంద్రుపాదమాన
నిలువు క్షణమాత్ర మనుచు నిర్నిద్రరోష
రసభరంబున దారుణాస్త్రములు గురియ. 42

మ. శలభీశాబగరున్మరుత్కులముచేఁ జల్లాఱునే దావిక
జ్వలనజ్వాలిక యేల యీ తెగువ రక్షఃపుత్రులారా తెగ
న్వల దెందేఁజనుఁ దద్రినిర్దళనమద్వజ్రంబు జిల్లేడురె
మ్మలపైఁ బాఱదటంచు వాసవుఁడు సామర్థ్యంబుసూచించుచున్. 43

మ. శరవర్షంబున ముంప దైత్యతనయు ల్శౌర్యంబుతోఁ బోర ని
ర్జరలోకేశ్వరుఁ డంతవజ్రముగొన సైస్సరింపఁగాలేక కా
తరులై యాఁడనిఁబాఁడి రన్యదనుజాతస్తోమము ల్మూర్ఛఁ ద్రు
ళ్లె రణోత్సేకముతక్కి యింద్రుఁడు బలారింగూడి యత్యుద్ధతిన్. 44

చ. నగరముసొచ్చి హేమ లలనా మణి పట్టదుకూలముఖ్యవ
స్తుగణముఁ గొల్లలాడుచును దోడనె యంతిపురంబు సొచ్చిన
న్మృగపతిఁగన్న పద్మినులయేపున నెంతయుఁ దత్తఱించుచున్
మగువలు సాలభంజికల మాటున డాఁగిరి కొంద ఱుత్తరిన్. 45

సీ. గమనించుచోఁ బ్రోయు కటకము ల్కలూడ్పుమలుచుట్టుబిగియించుమందగమన
యొకమూల డాఁగిమైచకచక ల్వరికించి కలఁగిపయ్యెద మేనుఁ గప్పువెలఁది
తొట్రిలు భయమునఁ ద్రోవఁగానఁగలేక నివ్వెఱపాటుతో నిలుచునెలఁత
గాళ్లు కుప్పవడంగఁ గదలఁజాలక యట్టె నిడిముసుంగిడి శయనించుచెలువ

తే. యుదిరికంబంబు మఱుఁగున నొదుఁగుఁ రమణి
డాఁగఁబోయి సమక్షంబు డాయుతరుణి
స్వీయు లంచును బరులను వేఁడు కలికిఁ
గలసి యంతఃపురంబు చీకాకుపడియె. 46

చ. అదరున నిల్లుసొచ్చి యమృతాశనుఁ డొక్కఁడు పల్పుమూల యం
దొదిఁగినఁ దన్ను నీడ్వఁ బద యూరకె వచ్చెద నంచు నాలుగే
న్పదములు వెంటఁబోయి కలపంబిదె తెచ్చెద నుండుమంచుఁ దా
సదనము చేరి తల్పు గెడసాచె నొకానొకకాంత నేర్పునన్. 47

వ. అప్పుడు. 48

సీ. జిగిమేని యొరలఁ దగునంపజీరలు గొనగోటి తాఁకులకోపుసూప
వడినాడుగఱచుచో వాతెఱనంటిన మొసపంటివగఁ గంటిమురువు నెఱప
బొమ్ముగాయముల రక్తమ్ము గాఢాశ్లిష్ట కుచకుంభలగ్న కుంకుమము దెలుప
నతిరోషశోణంబులగు నేత్రకోణము ల్లీలమై నిద్దురలేమిఁ జాటఁ

తే. జాలుసికఁదోఁగు చెమ్మట శ్రమముగాఁగ
వీరశృంగారరసములు వియ్యమంద
విజయలక్ష్మీవధూసంగవిభ్రమంబు
లభినయింప నిలింపలోకాధివిభుఁడు. 49

మ. వలచే వజ్రము బొమ్ములో బిగువు గర్వంబుం బ్రమోదంబు మీ
సలలో నవ్వు నొయారముం జెలఁగ నుత్సాహంబుతోఁ బాదమం
జులమంజీరఝుళంఝుళ ల్వెలయ రక్షోనాథశుద్ధాంతకాం
తల నీక్షించుచు భీతి దక్కి నలుచెంత ల్చూచుచు న్మందటన్. 50

మ. కులుకుందంతపు బొమ్మచెక్కడపు బల్కంబంపు మేల్బోదెలం
దళమానీలపుఱాలదూలములపైఁ దార్కొన్న నున్నచ్చదం
తెలదాపించిన కెంపుటిట్టికల సందింబొంది రావజ్రగా
రెలఁ జెన్నొనొక గట్టిచప్పరములో రేరాచరాతిన్నియన్. 51

శా. కాంతల్ క్షేమముఁ గోరి సేయు వ్రతసంఘాతంబుచే నంగమ
త్యంతంబుం గృశమయ్యెఁ జంద్రశకలోదారప్రభన్మీఱఁగాఁ
జెంతన్ దానవదైత్యరాజ తరుణు ల్సేవింపఁగా నెంతయుం
జింత న్జెందు పిశాచరేశ్వరుసిరాజీవాక్షి దౌదప్యనన్. 52

తే. తనువిలోకించి సింగంబుఁగనినకరిణి
కరణిఁ దత్తఱమంది మందిరము సొరఁగ
నెందుఁబోయెదవంచుఁ బూర్ణేందువదన
వేణిఁ బట్టీడ్చెఁ గదిసి గీర్వాణవిభుఁడు. 53

చ. తళుకులు గుల్కు బెళ్కుఁగనుదమ్ముల నశ్రుమరందబిందువుల్
దొలఁగ మెఱుంగుచన్నొఁగడదోయి వడంక శిరోజషట్పదా
వలి చెదర న్భుజాలతలు వాడ గజోద్ధృత పద్మినీక్రియం
దలఁకె సురారినారి గిరివైరి కరాహృతకేశపాశ యై. 54

తే. దైత్య సామ్రాజ్యలక్ష్మి చందమున నడలు
తరళలోచనఁ దెచ్చి రథంబుమీఁద
నుంచి యమరావతికిఁ జనఁ గాంచనాంగి
మూర్ఛఁ దెప్పిరి యిట్లని మొఱలు వెట్టె. 55

క. ఈయెడ నను జెఱవెట్టుక, పోయెడి విభుఁ డిందులేమిఁ బురుహూతుం డ
న్యాయము నెన్నకమునులా, రా యనదను నన్నుఁ గావుఁడని మొఱయిడఁగన్.

ఉ. గౌరశరీరకాంతితరఁగ ల్జడగుంపు ప్రవాళవల్లరి
వారము వల్లకీరవ మవారితనాదముగాఁగ మూర్తమా
తీరధి వైఖరి న్హృదయ సీమ సునిష్ఠితనీరజాక్షుఁడౌ
నారదుఁ డేగుదెంచి సురనాథున కడ్డమువచ్చి యత్తఱిన్. 57

ఉ. ఈనలినాక్షి యెవ్వతె సురేశ్వర నారద మీ రెఱుంగరే
దానవసార్వభౌము వనితామణి యాతని సంగరంబులో
నాని జయించితే సమసె నాతఁడు ఘోరతపంబుచేత న
జ్ఞానివె నొత్తురే తపము సల్పినవార లెఱుంగ వేమియున్. 58

మ. ఇదిగో రేపె తపఃప్రభావమున వాణీశాను మెప్పించి మీ
పదముల్ గైకొన నున్నవాఁడు విబుధ ప్రత్యర్థి సామాన్యుఁడే
త్రిదశాధీశ్వర మీ రెఱుంగక మదోద్రేకంబుతో నేఁడు త
త్సుదతీరత్నము నేలతెచ్చి తిటుల న్శోకింప నెంతేనియున్. 59

సీ. కురులు నున్నఁగదువ్వి కొప్పువెట్టెనె కాని తోరంపు విరిసరు ల్దురుమఁబోదు
పొలుపొందఁ గుంకుమ బొట్టువెట్టెనె కాని ముద్దుగాఁ దిలకంబు దిద్దఁబోదు
పాటిగా నెమ్మేనఁ బసుపుపూయునె కాని యంచమౌ కలపమలంద఼బోదు
పతికి నేమముఁగోరి వ్రతముసేయునె కాని శృంగారవనివిహరింపఁబోదు
తే. కంటె తాలిబొట్టు కమ్మలు కడియంబు, లొక్కవన్నెచీరె యొకటిరెండు
పీడియములె కాని విభవముల్ గలిగియు, వల్లకుండు దైత్యవరపురంధ్రి. 60

క. పరమపతివ్రత యగునీ, కరిగమనమనంబు నొవ్వఁ గాఱించిన నీ
దురితం బెంతకుఁజాలదు, సురనాయక నీకురాజ్య సుఖమే దింకన్. 61

క. విక్రమ మని యెంచకు నీ, విక్రమ మక్రమము విడువు మీసతి ననినన్
శుక్రాంతేవాసీవని, శుక్రుఁడు శక్రుండు నలువచూలికి ననియెన్. 62

ఉ. తాపసనాథశేఖర ప్రతాప మటంచును దెచ్చినాఁడనే
కోపనగర్భసీమ నతిఘోర నిశాచరరాజ తేజ ము
ద్దీపితమాటఁ జేసి సుదతీమణి పుత్రునిఁ గాంచినప్పుడేఁ
గోపముకెఱ వాని శతకోటి హరించెద నంచుఁ దెచ్చితిన్. 63

వ. అనిన సంక్రందనునకు శతానందనందనుం డిట్లనియె. 64

మ. అతినైర్మల్యము గల్గి వైష్ణవకిరీటాలంక్రియాయోగ్యమై
హతదోషంబున వజ్రభేద్యతరమై యష్టాంగయోగాఢ్యమై
యితరాకల్పితరంధ్రమై సురుచియై యేతన్మహాదైత్యరా
ట్సతిగర్భాఖ్యఖనిం జనించు శిశువజ్రం బద్రిసర్భేదనా. 65

క. నీచేసాధ్యుఁడె హరిపూ, జాచతురుఁ డతండు గాన జలజాతముఖి
న్నా చెంత నునిచి పొమ్మన, వాచంయమివరునితోడ వాసవుఁ డనియెన్. 66

మ. తరుణీగర్భసముద్భవుండు హరిభక్తిశ్రేష్ఠకుం డంచు నీ
శ్వర మీరానతి యిచ్చుట న్విడిచెదం జంద్రాననం గాని త
ద్వరదోశ్శక్తికి నేఁదలంక బలవృత్రధ్వంసనోదారశ్రీ
కరవజ్రంబు కరంబునం గలుగ శంకాలేశముం గల్గునే. 67

క. మంచిది మీరీసతిఁ బో, షించుం డని యొప్పగించి సేనలు గొలువ
న్వేంచేసెఁ బురికి హరి యిటుఁ, జంచలలోచనయు మిగుల సంభ్రమ మొదవన్.

తే. చిక్కువడుముంగురులు దీర్చి చెక్కుదోయిఁ
దొలఁకు కన్నీరుఁ బైఁటచేఁ దుడిచికొనుచుఁ
బ్రణుతి సేయ "సుమంగలీ భవ" యటంచు
వనజ సంభవభవుఁడు దీవెన లొసంగి. 69

తే. బాల చింతిల నేల నీ ప్రాణ విభుఁడు, వరతపశ్శక్తి బ్రహ్మచే వరములంది
లోకపాలుర గెల్చి ముల్లోకములకుఁ, దాన యేలిక యౌను సత్యంబు నమ్ము. 70

క. నీవిభుఁడు వచ్చునంతకు, నావనమున నుండు మనుచు నారదముని య
ప్పావనిఁ దోడ్కొని చనియెఁ ద, పోవనికి న్సాధు లార్తపోషకులు గదా. 71

చ. వనితయు నాఁటనుండి మునివర్యునకుం బరిచర్య సేయఁ ద
ద్వినయ వివేకసంపదకు వేమఱు మెచ్చి మనంబులోన న
మ్మునిపతి ధర్మమార్గమును ముక్తితెఱంగును విష్ణుభక్తియు
న్దినదినమానతిచ్చు సుదతీమణి యెంతయు వేడ్కతో వినున్. 72

తే. మునియనుగ్రహమహిమ నేమనఁగవచ్చు, భామగర్భంబులో నున్న బాలకుండు
హరిమహత్త్వంబుఁ దెలిసి తద్ధ్యానమునను, గర్భవేదన నెఱుఁగక గాంచుసుఖము.

వ. అంత. 74

తే. దైత్యనాథుని బ్రహ్మరంధ్రంబు పగిలి, ధూమమొక్కటి పొడమె నస్తోకమగుచు
నదియ నిండి యకాండగాఢాంధకార, బంధురత సంఘటించెఁ బ్రపంచమునకు.

తే. వెంటనె తపోగ్ని ఘోరమై వెడలుటయును
శరధు లుడుకెత్తె సురగిరి కరఁగెఁ బుడమి
మంగలంబయ్యె దిక్కులు మాఁడె గృహము
లన్ని యంగార దశనొందె నాక్షణంబ. 76

తే. ఉగ్రతరసప్తజిహ్వాల నూర్ధ్వలోక, దాహమొనరింతు ననురీతిఁ దత్తపోన
లము భువర్లోకమునుమించి యమరనగరి, దగులుకొన్న సుపర్వాలు దల్లడిలుచు.

క. వనవహ్ని దవులుకొన్న, న్వినువీథికి నెగురుపక్షివితతులవలె న
య్యనిమిషులందఱు సత్యం, బునకుం జని నలువపాదముల కానతులై. 78

మ. దనుజాధీశ తపోనలంబు త్రిజగద్దాహంబుఁ గావింప నెం
దును నిల్వన్వసగాక వచ్చితిమి తోడ్తో వహ్ని వారింపుమా
యనకోర్కుల్ సమకూర్చి తామసము సేయన్న్యాయమే చేసినం
బునరుద్యోగము సేయఁగావలె జగంబు ల్గల్గ లోకేశ్వరా. 79

తే. అనిన జలజాసనము డిగ్గి వనజగర్భుఁ, డంతలో సాది దెచ్చిన యంచ తేజి
నెక్కి భృగ్వాదులయిన యనేక ఋషులు, వెంటరా సత్యలోకంబు వెడలివచ్చి.

సీ. మందరశైలంబునందు నొకానొక కోనలోఁ గానలోఁ గుమురుగాఁగ
బలసినవెదురు జొంపముక్రింద దట్టమై పులుచుట్టుకొన్నట్టి పుట్టలోన
నీఁగలు చీమలు మూఁగి మైఁ గలిగిన చర్మంబు రక్తమాంసంబు మెసవ
నెమ్ములడింబమై యెప్పటితననిష్ఠఁ దప్పక మొగులుచేఁ గప్పఁబడియు

తే. నినుఁడు లోకమ్ములను దపియించు లీల
ఘన తపోనలశిఖల లోకములు వేఁచు
కాశ్యపునిఁ గాంచి విస్మయాక్రాంతుఁ డగుచు
భారతీకాంతుఁ డి ట్లని పలికె నపుడు. 81

సీ. లేలెమ్ము కాశ్యప మేలగు నీకు నీతపము ఫలించు నీతలఁచుకోర్కి
యీఁయ వచ్చితి వేఁడు మేఁగంటి నీధైర్య మారయ నద్భుతం బయ్యెమాకు
దేహ మీఁగలుమూఁగిఁ దినిపోవఁ బ్రాణము లస్థిగతంబులై నడల నిపుడు
నిట్టితపంబు మున్నే ఋషివరులు గావింపరు మీఁదఁ గావింపలేరు

తే. జలముగోరక దివ్యవత్సరశతంబు, దనువుభరియింప నెవ్వరి తరము నీకుఁ
జెల్లె గెల్చితి మమ్మునుస్థిరసమాధిఁ, గోరు కోరినవరము సేకూర్తునీకు. 82

మ. అనుచుం బాణికమండలూదకము దైత్యస్వామిపై నంచె న
త్యనఘాత్మీయ కృపానిరీక్షణసుధా ధారాళ ధారాఢ్యమై

తను వెల్లం గడియక్ జగత్త్రితయ సంతానంబు గావింపుమీ
వనుచుం దా నభిషిక్తుఁ జేయుఁగతి భృగ్వాదుల్ నిరీక్షింపఁగన్. 83

ఉ. నీరజభూకమండలు వినిర్గతనిర్మలవారిధార బృం
దారక వైరిమస్తకమునం బడునప్పుడు చూచి మౌనిబృం
దారకు లెల్లవిస్మయమునన్ మదినెంచిరి సత్యలోక ని
ర్వారితయై సదాశివ శిరస్థలి వ్రాలిన గంగకైవడిన్. 84

తే. అమృతసేకంబువలన దైత్యాంగమునకు
బలముఁ దేజంబు సౌష్ఠవపాటవములుఁ
గలుగఁజేయుట యరుదె సంకల్పమాత్ర
మునఁ బ్రపంచంబు గల్పించు ప్రోడలకును. 85

మ. అతిసంతప్త సువర్ణమౌ నుదయశైలారూఢబాలప్రభా
పతియో యాజ్య సమిత్సమేధిత బృహద్భానుండొ జ్యోతిర్గతా
వృతమో ద్రోణనగేంద్రమో యనఁగ నా విఖ్యాతదేహప్రభా
న్వితుఁడై దైత్యుఁడు పుట్టి వెల్వడి నభోవీథి న్నిరీక్షింపుచున్. 86

తే. అఖిలసురమునిసేవ్యుఁడై హంసవాహ, నమునఁ జెలువొందు భారతీనాథుఁ గాంచి
పులకలొదవఁ బ్రమోదాశ్రువులు జనింప,నవని సాగిలి మ్రొక్కి యిట్లని నుతించె.

శా. నీవే దైవము నీవె సేవ్యుఁడవు నీవే లోకనిర్మాతవు
న్నీవే త్రాతవు నీవె దాతవును నీవే సర్వము న్నీకు వే
ఱౌవారెవ్వరు లేరు నాహృదయ మిట్లశ్రాంత మీరీతినిన్
సేవింపన్ గరుణించి నన్మనుపవే చిద్రూప లోకేశ్వరా. 88

సీ. పరమేష్ఠి నేఁగోరు వరము లన్నియు దయ నిచ్చెదనంటివి యిచ్చెదేని
నీవు సృష్టించిన నిఖిలభూతములచే నన్యుచేనైన గేహంబులోన
బయటను భూమిని బగలిట రాత్రిట నరసురాసుర మృగనాగముఖ్య
జీవులచేత నిర్జీవులచేతను నశియింపకుండ జన్యంబులందు

తే. నప్రతిద్వంద్వపౌరుష మఖిలలోక, పాలమహిమంబు సర్వాధిపత్య మొసఁగి
నన్ను మన్నింపుమన్న నన్నలువ యన్ని, వరములొసఁగె ముదంబునవానికపుడు.

క. అమరారిఖరాయుధభే, ద్యము గాకుండఁగ నొసంగు తనువన వాణీ
రమణుఁడు "నఖరాయుధభే, ద్యము నీతను" వనుచుఁ బలికెఁ దద్దయువేడ్కన్.

క. అతిదుర్లభ వరములు గో, రితి వన్నియు నిచ్చినాఁడఁ బ్రీతుఁడ వగుచుం
గృతకృత్యుఁడ వని తత్పూ,జితుఁడై యజుఁ డరిగె దివిజ సేవితుఁ డగుచున్. 91

తే. అఖిల దిక్పాల తేజంబు లపుడె యాశ్ర,యించి నట్టితెఱంగు గాన్పించె నౌర
పటికనార్చిన పదివన్నెపసిఁడిగట్టు, రీతి జిగిఁబూనురక్కసి జేనిమేను. 92

క. ఈకరణి వరము లన్నియుఁ, జేకొని హర్షించి దైత్యశేఖరుఁ డనుజా
స్వాకరమై పథయించిన, శ్రీకాంతునిఁ గొల్తునంచుఁ జింతించె మదిన్. 93

తే. నగరమున కేగుదెంచిన నారదముని, యతనిసతిఁ దెచ్చియిచ్చి ఒలారిచేత్తఁ
దెల్ప నప్పుడె యాజ్యాహుతి ప్రవృద్ధ, వహ్నివలె మండె దైతేయ వల్లభుండు.

శా. కానీ వాసవుఁ డెందుఁ బోవఁగలఁ డింకం జిక్కె నాచేతిలో
వాని న్వానివధూటిఁ దెచ్చి చెఱవైవంజాలనే లేనిచో
నే నా కశ్యపనందనుండనె బలా యీసాహసం బెంత ల
క్ష్మీనాథాదులఁ జూడుఁ డింకిటను నాచే భంగపాటొందఁగన్. 95

క. రావిప్రజిత్తి సేనల, రావింపు మటన్న వాఁడు రణజయభేరీ
రావాకులిత బ్రహ్మాండావళిగా బలముఁ గూర్ప నని కుత్సుకుఁడై. 96

సీ. అమరుల గెల్చి మహారాజికుల వ్రాల్చి తుషితుల నొంచి రుద్రుల జయించి
గంధర్వుల నడంచి గరుడుల వారించి వసువుల నడచి భాస్వరులనోడిచి
యాదిత్యుల నలంచి యనిలుల శిక్షించి యక్షులఁ గొట్టి గుహ్యకులఁ బట్టి
విశ్వుల విదళించి విద్యాధరులఁ జించి సాధ్యులఁ దోలి రాక్షసుల నేలి

తే. యురగులను గింపురుషులఁ గిన్నరులభూత
ములను బితరులను బిశాచములను మనువు
లను నృపాలుర నోడించి దనుజనాథుఁ
డతుల దోశ్శక్తి ముజ్జగం బాక్రమించె. 97

తే. కాలనాథుఁడు మొదలైన కనకనయనపుత్త్రుల కొసంగె దిక్పాలపురవరంబు
లమరములకిచ్చెఁ దక్కినయమరనగరములునుగొలిచిన దానవేంద్రులకునమఱ.

సీ. వేదోక్తపద్ధతి వెలయంగ యాగంబు లలవరించినసోమయాజులకును
బగఱకు వెన్నిచ్చిపఱవక సంగరక్షోణిఁ గూలినమహాశూరులకును
నన్నదానాంబుదానావ నీదానకన్యాదానములు సేయునసఘులకును
న్యాయంబుదప్పక యఖిలభూప్రజలను రక్షింపనేర్చిన రాజులకును

తే. బారలౌకికఫలమై యపారమహిమ, నాహవశతైకయోగ్యమై యలరుత్రిదివ
మాహవశతంబు గావించి యాక్రమించె, సమరవరజేత పూర్వదేవాధినేత. 99

సీ. పచ్చతాజగతులుఁ బగడంపుఁగంబము ల్మరకతసోపాన మార్గములును
వైడూర్యవలభులు వజ్రకవాటముల్ గోమేధికోన్నత కుడ్యములును
బుష్యరాగద్వారములుఁ జంద్రకాంతవేదులు నవమాణిక్య తోరణములు
భావచిత్రంబులు బంగారుబొమ్మలు మేలైనముత్యాల మేలుకట్లు

తే. సాంద్రసామ్రాణిధూపవాసనలు వికచ, పారిజాతప్రసూనబంభ్రమ్యమాణ
భృంగరవములు గలిగి యొప్పెడు సుధర్మ, బృథులచింతామణీభద్రపీఠియందు.

సీ. కనకాంగి యపరంజి కాళాంజి ధరియింప సొగసుగా మేనక సురటివిసర
శశిరేఖ వలిపెంపు చల్వపావడ పైవ రంభోర్వసులు చామరములు వీవఁ
దారాసరోజాక్షి తాలవృంతమువూనఁ గర్పూరతిలక బాగా లొసంగఁ
జిత్రరేఖ పసిండి చేగిండి ధరియింపఁ గ్రతుశుల్కమణి పాదుకలు వహింప
తే. ధాన్యమాలిని నిల్వుటద్దంబు సూప, మంజుఘోషాలి వేణి సాంబ్రాణివేయఁ
జంద్రకళ చేరి పాదాంబుజంబు లొత్తఁ, బెద్దగొలువుండె దైతేయభిదురపాణి.

చ. గెలిచితి సర్వదేవతలఁ గేశవుఁ డొక్కఁడు దక్క నాతనిం
గెలిచినఁ గాని యీ గెలుపు గెల్పుటగా దదియెట్టు లంటిరేఁ
దొలుతవరాహమై యనుజుఁ ద్రుంచు టెఱుంగరె సూడుదీర్పఁగాఁ
గలుగని గెల్పదేల బలగౌరవ మేటికి శౌర్యమేటికిన్. 102

మ. అనుచుం గాలకరాళ కాలహర ఫాలాక్షీలకీలాకులా
శనిలీలాపరిలోలశూలము భుజాగ్రస్థానిఁ గ్రాలన్ మహా
జనలోకంబుల వారుసూచి వలస ల్సాగం దపోవాసు లొ
య్యనఁ గేల్మోడ్చఁగ సత్యధాములు జయం బొనంచు దీవింపఁగన్. 103

మ. బల మెల్లన్ వెనుచిక్క నొక్కరుఁడు శుంభద్బాహుదర్పంబునం
దలుపు ల్వీడఁగఁ దన్ని రక్షిగణముం దట్టించి వైకుంఠవా
సులు చెల్లాచెదరై కలంగఁ బురముం జొత్తెంచు దైతేయరా
ట్తిలకంబుం గని విష్ణుసైన్యము మదోద్రేకంబుతోఁ దాఁకినన్. 104

సీ. ఇల తెక్కముక్కాడ నీయకుండిన మోము వెల్లగాఁ జనెఁ బక్షివల్లభుండు
జిఱజిఱఁ ద్రిప్పివైచిన శూల మసిఁబోవఁ దొలఁకు వేడుక సునందుండు దొలఁగె
నడిదంబుచే రేఁకుమడఁగఁ గొట్టిన వికాసముదక్కి కడుస్రుక్కి జరిగెఁ గుముదుఁ
డదరింప నల్వంక బెదరు సేనలతోడ నరిగె విష్వక్సేనుఁ డదటుమాని
తే. సింహనాదంబు చేసినఁ జేవదక్కి, పుష్పదంతాది వారిబలంబులు దలంక
నాకచరవైరి దైత్యారినగరు సొచ్చి, విమలమణిమయ కక్ష్యాంతరములు దాఁట.
తే. కళుకువిడికెంపురవల చెక్కడపు మేడ, వలపట నెసంగు శృంగారవనములోనఁ
బచ్చజీరుకురాలచే మెచ్చుగులుకు, చలువతావుల కెందమ్మి కొలనియెదుట.

సీ. నీలంపుజాల కిన్నెరపారిమగజాల యుగ్గుచప్పరముల నిగ్గులీన
జాళువా పడకింటఁ జలువ జాజగతిపైఁ గెందమ్మినెత్తావి చందురాల
పచ్చజాతళుకు చప్పరకోళ్ళ సకినెల మంచంబుపై నీవిమ్రానికమ్మ
విరిశయ్యనా నంచగరుల తెమ్మెర గ్రోలి పటుపైనచిల్వరా పటుపుపైని
తే. బసిఁడి కుబుసంబు చలువదుప్పటి వసించి, వేతలాడలనొరఁగి నవీనభోగ
రత్నకాంతులు వెలుగంగ రాణివాస, సతుల సేవలసొక్కు శ్రీపతిని గాంచి. 107

శా. ఔరా వైభవ మింతగోరియును నేలా ముక్తిహిరణ్యాత్ముతోఁ
బోరన్వచ్చితి రాకయుండినను నీభోగంబు నిత్యంబుగా
దా రాజీవదళాక్ష నన్ గొలిచినం దాళంగదా యింక నీ
శూరత్వం బెఱఁగించు పాఱకు మటంచున్ గేలిగావించుచున్. 108

శా. ఈలాశూలముఁ గేలఁబూని లయకాలేశానుచందంబున
న్నా లక్షించి రమామనోహరుఁడు దూరంబందె నేనింక నీ
వేళ న్నీవనిజయింపరాదు పఱవన్వెన్నంటుఁ దోఁబ్రాణముల్
గాలుండుంబలె నేమి సేయుదు నిఁక న్నాలోచితం బెట్టిదో. 109

మ. అని మాయావిజనంబులోపల ఘనుండౌ శౌరి చింతించుచుం
దనలోనుండెడు వానిఁ గన్గొనఁడు ప్రత్యక్షంబు నేగాని యీ
తనినిశ్వాసములందునుండు ననుచుం దోనిల్చె సర్వాత్మకుం
డనపాయస్థితి సూక్ష్మరూపుఁడయి స్వీయాకారము న్మాటుచున్. 110

ఉ. అంతటఁ జేరవచ్చి దనుజాధిపుఁ డొయ్యన శేషశయ్య శ్రీ
కాంతునిఁ గాన కయ్యెడలఁ గన్గొని మూలవడంకుచున్న శ్రీ
కాంతనుభూమినీళలను గన్గొని మీ తెరు వేను రాను మీ
కాంతునిఁ జూపుమన్న నలకామిను లన్న యెఱుంగ మంచనన్. 111

చ. యెఱుఁగక యెందుఁబోవు మఱి యీభువనంబులయందు డాఁగిన
న్వెఱచఱవంగఁ దెచ్చి తెగవ్రేయక పోనె హిరణ్యుఁడంచుఁ
జెచ్చెర నలుమూలలం దుపరిసీమను మంచముక్రిందఁ జూచి ని
వ్వెఱ వెలివెళ్లెనో యనుచు వెల్వడె నిందును నందుఁజూడఁగన్. 112

సీ. శంఖచక్రంబులు సడలించువారును వైజయంతిని దీసివైచువారుఁ
గనకాంబరంబులు గడనుంచువారును మకరకుండలములు మాటువారుఁ
గరములు రెండు వెన్కకు డాఁచువారును గరిమను వెలిచెల్వఁ గప్పువారు
ధవళాబ్జలోచనద్వయి మాయువారును దమగుడాకేశంబు లిముడువారుఁ
తే. గదియవచ్చిన శ్రీవత్సకౌస్తుభములు, నిందిరయు లే దురంబున నిదిగోఁ జూడు
మేను విష్ణుండఁ గానంచు నిందునందుఁ, జెదరి సారూప్యధరులు దప్పించుకొనఁగ.

మ. నగుచుం బట్టణమంతయు న్వెదకి నానాలోకము ల్వారిధు
ల్నగము ల్నిమ్నగము ల్పురంబులు నరణ్యంబు ల్మహాద్వీపముల్
మృగముల్ బక్షులు గోగణంబులును భూమీదేవతాయోగిప
న్నగదేవర్షిగణంబులు న్వెదకి కానన్ లేక విభ్రాంతుఁడై. 114

మ. అనిశంబు న్వెదకంగ సాగితిని బ్రహ్మాండంబులో నేనుజూ
డనిచోటెక్కడఁగాన నెట్టియెడఁ దా డాఁగె న్ముకుందుండుడాఁ

గినఁ గన్పట్టఁడె భానుపుత్త్రు పురికేగఁగ బోవనీ వైరి నొ
చ్చిన మీఁదం బగఁ జెల్లునే యని మదిం జింతించి నిశ్చింతుఁడై. 115

చ. సనకసనందనాదిముని చంద్రు లెదుర్కొని త్రోవ "స్వస్తి తే
దనుజవరేణ్య" యన్న విని తాపసులార జనార్దనుండు నొ
చ్చెను నను గొల్వఁ డింకిటను జింతితమిచ్చెద నా నతండు వో
యిన మఱి నీవె కాక యిఁక నెవ్వరటంచు మునీంద్రు లేగినన్. 116

చ. సకలసుపర్వవేణువుల శాంతశిలీముఖధార ద్రుంచి త
త్ప్రకటితకీర్తి మౌక్తికవితానము దిక్కులనుంచి యిట్టు లా
త్మకులము వృద్ధిఁబొందఁగ నుదారభుజాబల మొప్పఁగా హిర
ణ్యకశిపుఁ డేలె స్వర్గము సురాహితదుర్గము గాఁగ నయ్యెడన్. 117

మ. దిగధీశానకిరీటకీలితమణుల్ దీప్పించి జంభాత్మజా
మృగశాబాక్షికిఁ గిల్కుటందియలు సేయించె న్శచీభామినిన్
దిగువం డయ్యెఁ బదంబు లొత్త నిజపత్నీ వారితోద్ధత్యుఁడై
పగలం బొందియు సాధ్వి లన్యులను నొవ్వంజూడ రెప్పట్టునన్. 118

సీ. క్రతువులందు "హిరణ్యకశిపవే స్వాహా" యటంచు వేల్తురు సోమయాజులెల్ల
హవవాదులను "హిరణ్యకశిపుప్రీత్యర్థ" మనుచు సంకల్పింతు రవనిసురలు
నమ్రులఁ గని "హిరణ్యకశిపు రక్షతు త్వా" మని దీవించు దక్షజనము
"కరుణాలయ హిరణ్యకశిపో ప్రసీద మే" యనుచుఁ బ్రార్థించు నానార్థిగణము
తే. దనుభజించిన స్వర్గపదంబొసంగుఁ, గొలువకుండిన రౌరవములను ద్రోయు
బ్రహ్మ సేవింపఁ జను దెంచుఁ బ్రత్యహంబు, హరు తెరువుఁ బోఁడు భిక్షుకుఁ డగుటనసుర.

తే. లచ్చి కడకంట వాణి నాల్కను వసింప, గిరిజఁ జెఱవట్టకుండునే సురవిరోధి
యర్ధతనువంగనయుఁ గడమర్ధతనువు, పురుషుఁడై కన్పడ జుగుప్స వొడమెఁ గాక.

సీ. వాన లేదనరాదు వడిఁ బట్టి తెప్పించి పర్జన్యుఁ జబుకుల పాలు సేయుఁ
దలనొప్పి యనరాదు ధరలోన నెవ్వారు విఱిచి కట్టించు నశ్వినుల నొకటఁ
జిమి డెనం చనరాదు శిఖవట్టి యీడ్చి యగ్నిని నీళ్ళవైచి త్రొక్కింపఁ బంచు
నపమృత్యు వనఁగరా దాగ్రహవ్యగ్రుఁడై శమనుని యసులుఁ గాలమున వైచుఁ
తే. గడమ కిన్నరగంధర్వఖచరసిద్ధ, సాధ్యపన్నగయక్షనిర్జరులఁ జిటుకు
మన్న నడ్డము పట్టించు నసురవిభుఁడు, చండశాసనుఁ డగుట నుద్దండుఁ డగుచు

సీ. జలకేళిఁ దేలు నచ్చరనెచ్చెలులతోన గగనగంగాతరంగములలోన
వనవిహారము సల్పు వయసు వేల్పులజవరాండ్రతో నందనాభ్యంతరమున
వాహ్యాళి వెడలు నిర్వంక జేజెలు పావడలూన నుచ్చైశ్శ్రవంబు నెక్కి
పురవీథి నేతెంచుఁ దరళాయతాక్షి ముందటనుంచి యైరావతంబు మీఁద :

తే. మేరుకైలాసరోహణధారుణీధ్ర, ములనువిహరించు గంధర్వ జలజముఖులఁ
గ్రీడలనుగూడి పుష్పకారూఢుఁ డగుచు, దితిసుతుం డెందు నప్రతిహతనిరూఢి,

సీ. నారద సుతిఁగూర్చ నేరవు నీవు తెమ్మని వీణె టింగుటింగునను మీటు
శిఖి హవిర్భాగ మిచ్చిన మెసంగుచుఁ జప్పనున్న దియనుచుఁ బైనుమియవచ్చు
జేరి యాశీర్వదించినసప్తఋషుల గ్రక్కునఁ బల్లకిం బట్టుఁడనుచుఁ బదరు
స్త్రీలుగా నందఱ సృష్టింప రైతి రంచును నుపధాతలఁ జూచి కెలయు

తే. మఱియు నేమైనఁదబ్బిబ్బుమాటలాడు, నంగమెఱుఁగకకొల్వుండునసురవిభుఁడు
గంధగజగామినీముఖకమలగంధ, మహితగంధోత్తమాపాన మత్తుఁ డగుచు.

ఉ. నీచెలువంబు నీసొగసు నీసరసోక్తులు నీవిలాసము
ల్నీచతురత్వ మింతయిన నిర్జరభర్తకు నేది యామెలే
చూచితి మెందులేదు వెయిచూపులె మెక్కువటంచుఁ దక్కఁ దో
షాచరుమేనుబొంగ వెలచానలు గూడుదు రిచ్ఛకంబునన్. 124

సీ. ఎచట నెవ్వరుఘోర నచటనే వర్షించుఁ బడుగింజలనె పండు బుడమినిండ
నంతగా నెండఁగాయకయుండు భానుండు కళలువేల్పులకీయఁదలఁకు శశియు
రత్నాకరుండు దీరముఁజేర్చు రత్నము ల్వలితెమ్మెరలు వచ్చు వలసినపుడుఁ
గల్పకాదులు ముజ్జగముల కిష్టములిచ్చుఁ బాకంబు దప్పఁగాఁ బ్రబలఁ డగ్ని

తే. దుష్టమృగబాధ లపమృత్యుదోషములును
గలుగ వతఁడేలు మూఁడులోకములలోన
ధర్మమునఁ గాదు వానిహస్తమున నున్న
ధర్మమునఁగాని మేదినీధవవరేణ్య. 125

క. సురధానియేల రక్కసి, సురధానీలీల నముచి సూదనముఖ్యు
ల్దరిదా పెఱుఁగక మేరువు, దరిదాపున గూడి నిగులఁ దహతహపడుచున్. 126

మ. హరిసర్వాత్మక లోకరక్షక రమాధ్యక్షా సరోజాక్ష కా
తరు లన్నమ్ము దయావిలోకనములన్ దర్శించి రక్షింపవే
యరి శిక్షింపవె యంచు నిద్దురయు నాహారంబు లే కెప్పుడు
న్మొఱవెట్ట న్విని యభ్రరూపహరి యంభోవాహధీరధ్వనిన్. 127

ఉ. నిష్ఠురమౌ తపం బధిక నిష్ఠితవృత్తి ఘటించి దేవతా
జ్యేష్ఠునివల్ల దైత్యపతి శ్రేష్ఠవరంబులు గాంచి సర్వభూ
యిష్ఠమహోగ్రరిష్టుఁడయి యెల్లవరిష్ఠుల మేఘవాహన
ప్రష్ఠకనిష్ఠులం గెలిచి బాధలఁ బెట్టు లఘిష్ఠబుద్ధియై. 128

చ. ఎఱుఁగుదు నైన వాని హరియించుటకున్ సమయంబుగాదు ముం
దఱ నీకనాకు భక్తుఁడని నందనుబాధలఁ బెట్టినప్పుడే

నటిముటి దైత్యవల్లభుని నంతకుఁ జేర్చెద నిక్కమింతలో
వెఱవకుఁడన్న వేడ్క వినువీథికి మ్రొక్కుచుఁ బోయి రంతటన్. 129

సీ. ప్రత్యర్థిసురరాజ భయములతోఁ గూడఁ దళుకులేఁ జెక్కులు పలుచఁబారె
మనుజాశనీముఖ మలినసూచకములై కుచచూచుకంబులఁ గూడె నల్పు
వనజాక్షి భక్తివృద్ధినిదర్శనంబయి యనవరతంబు మధ్యంబు బలిసె
ఖలకృత్యములు మందగతిఁ గాంచుననురీతి సమదేభయానంబు జడనుపడియెఁ
తే. బతి హరిద్వేషి యితని సంగతి గొఱంత
యనుక్రమంబున రతివాంఛ యలఁతి యయ్యె
గర్భతేజం బనంగ నంగంబు మెఱసె
దివ్యదౌహృదవతికి దైతేయ సతికి. 130

తే. ఆగమపురాణములు విను ననుదినంబు, నంబుజోదరు భావించు నాత్మలోనఁ
బ్రాణసఖులకు ధర్మమార్గములు దెలుపు, జలజలోచన యాపన్నసత్త్వయగుట.

క. ప్రొద్దులనెల నంతట నమ్ముద్దియ యనవద్యలగ్నమున మేనిజిగిం
బ్రొద్దులనెల గెలువఁగనగు, ముద్దుకుమారకునిఁ గనియె మోదము మీఱన్.

తే. తనయలాభంబునకుఁ బ్రమోదంబుఁ గాంచి, కనకకశిపుఁ డొసంగెను గనకకశిపు
ముఖ్యవస్తులు భూదేవముఖ్యులకును, జెఱలువిడిపించె జేజేలచిగురుఁబోండ్ల.

క. జనకుని తొలుతటి పుణ్యంబున వరసుతుఁ డొదవుగనుక పూర్వపుజన్మం
బున హరిగొలిచిన పుణ్యమె, తనయుండై పుట్టెనపుడు దైత్యేంద్రునకున్. 134

తే. అటులుఁ గాకున్నఁ బ్రభవించునపుడె జ్ఞాన
భక్తివైరాగ్యములతోడఁ బ్రభవ మొందు
బాలకుల వింటిమే భూమిపాలతిలక
చెప్పఁ జిత్రంబు ప్రహ్లాదు చిత్తశుద్ధి. 135

తే. ఎందు విందునా గోవిందనింద దైత్య, మందిరమునందు ననుశంక డెందమంద
రెండుచేతుల గట్టిగా రెండుచెవులు, మూసికొనిపుట్టె దైతేయ ముఖ్యసుతుఁడు.

మ. జననీగర్భ సముద్భవంబయిన విజ్ఞానంబు దీపంబురీ
తిని పూర్వానిలసంగతిం బొలియ [1]నెందేజీవ లోకవ్రజం
బునకుం దైత్యకుమారు జ్ఞాన మటులం బోకెంతయుఁగా రూఢమౌ
టను దావానల లీలమించె నరిషడ్వర్గాటవుల్ ప్రగ్గఁగన్. 137

తే. అంధకార నిరాకరణాభిరామ
కిరణములతోడ నుదయించు నరుణుకరణిఁ
బ్రశ్రితాజ్ఞానహరణ కారణము లైన
యమల గుణములతోఁ బుట్టె నసురసుతుఁడు. 138

---

1 నెందే సర్వజీవ వ్రజం.

మ. భళిరా నేఁడు ప్రసంగ సంగతులచేఁ బ్రహ్లాదుఁ గీర్తింపఁగాఁ
గలిగెన్ జిహ్వాపవిత్ర మయ్యె వినువక్కాణింతుఁ దద్బాల్యచే
ష్టలు భక్తిన్ వినువారి కందఱికి విజ్ఞానంబు వైరాగ్యమున్
జలజాతేక్షణుభక్తియుం గలుగు నాశ్చర్యంబుగా భూవరా. 139

తే. డోలికాకేళి సల్పెడువేళ నుపరి, భాగమణిగుచ్ఛమునను దీపంబునందు
దృష్టినిల్పెడు హృదయదేదీప్యమాన, పరమహంసత్వమును మదిఁ బదిలమగుట.

ఉ. పూని కడానిడోలికను బొత్తులలోఁ బవళించియున్ హరి
ధ్యానపరాయణుండు ప్రమదాశ్రులు పూనఁగఁ జూచి నెచ్చెలు
లేనియమోవిపై నగవుదేరెడు గం దడియంట నేల యెం
తేనియు విస్మయంబని గణింతురు కాంతురు మాటిమాటికిన్. 141

క. పొత్తులలోఁ బవళించిన, యత్తఱినూరుపులు నిలువ నంతర్దృష్టిం
జిత్తము హరిహత్తించిన, యుత్తముఁ గనుఁగొన్నదాదు లుంకుదురుమదిన్.

తే. అమ్మ బువ్వఁ బెట్టు మనఁ డొకనాఁ డైనఁ, గన్నతల్లి పైఁడిగిన్నెలోనఁ
బాలు నన్నమిడిన బత్తితోఁ గృష్ణార్పి, తంబుచేసి మెసవు దైత్యసుతఁడు. 143

క. రారా ననుఁగనుతండ్రీ, రారా నాముద్దులయ్య రారా యనుచుం
గూరిమిని దల్లి పిలిచినఁ, జేరంగాఁ బోఁడు విష్ణు చింతాపరుఁడై. 144

తే. జనని తో నుండి యిదిగో నాస్వామి వచ్చె, ననుచు డిగ్గన లేచి సాష్టాంగ మెఱఁగి
దేవ రక్షింపు మంచు నుతించువాఁడు, గాన మొనరించు నేడుచుఁ గానకున్న.

మ. జనకుం డయ్యలు విద్దె మేది యనఁ గృష్ణా రామ గోవిందయం
చు నటించుం గరతాళవైఖరులతో జోడందియ ల్మ్రోయఁ జ
క్కని లేఁ జెక్కుల మద్దికాయలరుచుల్ గన్పట్ట బాలేందుఁ బో
లినఫాలంబున రావిరేక గదలన్ లీలావిలాసంబులన్. 146

వ. ఇవ్విధంబున దినదినప్రవర్ధమాన దానవాహిత పదారవిందానూనధ్యానామృ
తపానంబున బరిదృశ్యమాన ప్రపంచ మంతయు మఱచి విదళితదేహాభిమానుం
డగుచు నున్మత్తుని తెఱంగున స్వేచ్ఛాలబ్ధాశనాచ్ఛాదనుం డగుచు నితరకృ
త్యంబు లుడిగి యాత్మాయత్తచిత్తంబున నవధూతవృత్తిని వర్తిల్లుపుత్రకునిం
గని తదీయజనకుండగు కనకకశిపుఁడు చింతాక్రాంతుఁ డగుచు శుక్రకుమారు
లగు చండామార్యులం బిలిపించి యిట్లనియె. 147

క. మునిపుత్రులార నాతన, యునిఁ గంటిరె వీనికేమి యున్మాదంబో
ఘనమగు భూతము పట్టెనొ, వినిపింపుఁడు వీనిమహిమ వింత యటన్నన్. 148

క. దానవనాయక చదివినఁ, గాని వివేకంబు రాదు గావున మేమే
వీనిఁ జదివించి మతిగల, వానిం జేసెద మటంచు వారు దదాజ్ఞన్. 149

వ. ఒక్కసుముహూర్తంబున దైతేయ తనూజాతుని మంగళస్నాతునిం గలధౌత పరిధానసమేతునిఁ గలధౌత రమణీయమణి భూషణాన్వితునిం గావించి యనేక శతసహస్ర దైత్య దానవ రక్షోఽసుర కుమారవర్గంబుతో బహువిధతూర్య ఘోషంబులుం బోరుకలంగ రత్నఖచితకనకమండపాభ్యంతరంబున సకలసురాసురబల కలకలంబులు సెలంగ విఘ్నేశ్వరపూజామహోత్సవం బొనరించి. 150

ఆ. మానిపుత్త్ర "లోన్న మశ్శివాయ" యటంచుఁ, బసిఁడిపళ్లెరమునఁ బొసఁగ వ్రాసి యుచ్చరించుమనిన నోం "నమోనారాయ, ణాయ" యనియెదైత్యనందనుండు.

క. అనిన న్మతియుం జదివిం, చినయట్లనె చదువ లెస్స శిక్షింపక చె ప్పినరీతిఁజదువఁడనిగృహ, మునకుం దోడ్తెచ్చి శుక్రపుత్రకు లచటన్. 152

క. చదివించిరి మునుపటివలెఁ, జదివిన మాటాడ నీకుఁజనునే మాతో నిదియేమి యనిన మాధవ, పదభక్తుం డనియె మిగులఁ బ్రాపీణ్యమునన్. 153

ఆ. అజహరాది సేవ్యుఁ డఖిలలోకేశ్వరుఁ, డచ్యుతుండు గలుగ నన్యదేవ భజనమేల యనుచుఁ బలికితి మీతోడ, మాఱుపలుక నేను మానులార. 154

మ. అనిన న్నీ కిది బుద్ధిగాదు దనుజేంద్రారాతి వర్ణింపఁగాఁ జనునే యీచదువింతయైన వినిన న్సైరించునే నేఁడునీ జనకుం డాహరిఁ జెప్పనంచు శ్రుతులు న్శాస్త్రంబులు [1]న్గాల్చఁగాఁ గనవే మానుము వైరిపక్ష మిదియింకన్ దైత్య రాజార్భకా. 155

క. అనుచు బుద్ధులు సెప్పుచు నహరహంబు, నీతిశాస్త్రంబు లెఱిఁగింప నీరజాక్ష చరణవిన్యస్తచిత్తుఁడై చదివె జ్ఞాని, కర్మమొనరించుగతి ఫలాకాంక్షలేక. 156

తే. దానవేశ్వరుఁ డొకనాఁడు తనయుచదువు, వినవలయునంచురప్పించివినతుఁడైన వాని నక్కునఁ జేర్చి భావంబు సెలఁగఁ, గనకపీఠికనుంచియిట్లనుచుఁబల్కె. 157

తే. నీవు చదివినచదువులో నికరమైన, పద్యమొక్కటి చదివి యేర్పాటుగాఁగ నర్థ మెఱిఁగింపుమనినఁ బ్రహ్లాదుఁడనియెఁ, దండ్రివినిపింతువినుముచిత్తంబునిలిపి.

క. కడివెడు పెరుఁగుఁజిలికి ప, ట్టెఁడునవనీతంబు గాంచు తీవిని నేనె న్నడు వేదశాస్త్రములలోఁ, బడసితి నొకసార మసురపాలక వినుమీ. 159

క. అన సారమెఱుఁగనేర్చితె, తనయా యని చుంచుదువ్వి తద్దయుఁ బ్రేమం బుననేదీ సారాంశము, వినిపింపు మటన్న దైత్యవిభునకు ననియెన్. 160

క. శారీరకాంతివిజితమ, సారము భక్తావనైకచాతుర్యదయా సారము ఖలభీకరభుజ, సారము హరితత్త్వ మొకటి సారము తండ్రీ. 161

మ. చలపర్ణాంచలచంచలంబయిన సంసారంబుసారంబుగాఁ దలపంజాఁలనితప్పు సేయుటను గాంతాపుత్రసంమోహాశ్రం

1 న్గాల్పఁగా.

ఖలికాద్ధ్వంద్వ నిబద్ధులై గృహమహాకారానిరోధార్తినా
కులుకొవారు హరియటంచు విభు నాక్రోశింప మోక్షం బగున్. 162

సీ. అనుమాట చెవినాట నాగ్రహవ్యగ్రుఁడై యసురనాయకుఁడు శుక్రాత్మజులను
గనుఁగొని యాచార్య తనయు లంచును మిమ్ముఁ జాల నెమ్మదినమ్మి బాలకునకు
నీతిశాస్త్రము దెల్పి నిపుణునిఁ గావింపుఁ డని వేఁడుకొనిన మీరటులు సేయు
వారమంచును నాకుమారుఁ దోడ్కొనిపోయి ప్రతిపక్షనుతులైన ప్రహ్లదములు
తే. గఱపితి రెయంచు మిగుల మార్ఖ్యంబుతోడ, నసిజరీలనదూసి దైత్యాధినేత
బ్రాహ్మణుల త్రేయఁబూనఁ జేపట్టి పట్టి, డిట్టతన ముట్టిపడ నిట్లు దెలిపె నపుడు.

తే. ఎవ్వఁడు వసించు జనములహృదయతటుల, నట్టివిష్ణుండు శిక్షకుం డఖిలమునకు
నసురనాయక యాపరమాత్మ దక్క, నెవ్వ రెవ్వరిచే సాధ్యు లెన్న ననిన. 164

తే. జగదధీశుండ నైన నాసమ్ముఖమున, వేఱె యొక్కని విష్ణుఁడు విష్ణుఁ డనుచు
మాటిమాటికిఁ దెలిపెద వోటలేక, విష్ణుఁ డన నెవ్వఁడోరి వివేకహీన. 165

తే. అరయ నెవ్వఁడు చిద్రూపుఁ డగుచు వెలయు
జగము లెవ్వనిచేఁ గల్గు సంతతంబు
విశ్వ మెవ్వనిరూపమై వెలయుచుండు
నతఁడు విష్ణుండు పరమేశుఁ డతఁడు తండ్రి. 166

క. ఓరి శరీర మ్మొల్లవొ, యేరా పరమేశ్వరుండు నేనుండఁగ నె
వ్వారిం బరమేశ్వరుఁ డని, సారెకుఁ బలికెదవు బుద్ధి సాలదొ నీకున్. 167

తే. ప్రజలకును నీకు నాకును బ్రహ్మమైన, యట్టి విష్ణుండు పరమేశుఁ డతఁడె ధాత
యాతఁడె విధాత యూరకె యలుగ నేల, సుప్రసన్నుఁడ వగుము రక్షోవరేణ్య.

క. అతిపాపాత్ముం డెవ్వఁడొ, మతిహీనుండైన వీని మది నెలకొనియెఁ
సతతం బటుగావున నీగతి దుర్భాషలు పచింపఁ గడఁగెన్బలుచున్. 169

తే. అయ్య వినవయ్య నాహృదయంబునందె
కాదు నీయందు సకలలోకములయందు
నుండి విష్ణుండు నయ్యై ప్రయోజనములు
దానె గావించు నెపుడు స్వతంత్రుఁ డగుట. 170

క. అనఁబండ్లు గీఁటి రోషం,బునఁ గన్నెఱ చేసి పలలభోజనుఁడు శన
స్తనయుల కొప్పించెం దన,యుని శిక్ష యొనర్ప వారియొద్ద నతండున్. 171

తే. మఱియుఁ గొన్నాళ్లు చదివిన మనుజభోజి
మఱలఁ బిలిపించి యెయ్యది మంచిపద్య
మొకటి వినిపింపుమనిన లోకోత్తరుండు
దెలిపె నిటులని పలుకులఁ దేనెలొలుక. 172

తే. తలఁప నెవ్వనివలనఁ బ్రధానపురుషు, లైరి యెవ్వనివలనఁ జరాచరంబు
గలిగె సర్వనిదానమై వెలయు నెవ్వఁ, డట్టి విష్ణువు సుప్రసన్నాత్ముఁ డగును.

సీ. తుదఁ గెంపుచాయలు దొరయని ధవళాబ్జదళముల గేరు నేత్రములతీరు
గరుడపచ్చవిజాతిగా యంచు నిరసించి మెఱయంగఁజాలు నెమ్మేనిడాలు
కనుబింబమునఁ బద్మకన్యకన్యాయుక్తిఁ బ్రకటించు నీటిమానికముమించు
దనుసీల భూధరంబునకుఁ గైరికదీప్తి గలుగఁజూపట్టు బంగారుపట్టు

తే. పాలితాంభశ్చరాదన భద్రకుంజ, రోరుకర సూచనాచారు లూరువులును
బ్రజల నామానసంబునఁ బ్రతిఫలించు, శ్రీమనోహరుఁ డెపుడు రక్షించుఁగాత.

మ. అనిన న్భగ్గునమండి దైత్యపతి యాహా యోరి నేనెంత చె
ప్పిన నీమార్గము మానవైతి విఁక నీబింకం బడంగింతు నే
నినుఁ బొనిత్తునె యంచు దైత్యభటుల న్వీక్షించి పుత్రుం డటం
చును గొంచించక వీని నొంచుఁ డిపుడంచు న్మద్ర వాలించినన్. 175

శా. ఓహో హో! యిదియేమియంచు సభలో నున్నట్టి దైత్యాధిపు
ల్హాహాకారమునం గలంగుచును దైత్యస్వామి నేఁ డక్కటా
మోహం బించుకలేక పుత్రునెటుల న్మొత్తించఁ బంచె న్పితృ
ద్రోహం జేటకిఁ జేసె వీఁడని దురుక్తు ల్వల్కుచుం జూడఁగన్. 176

తే. ఊడిగంబులు గావించుచున్న సురలు, విష్ణుభక్తున కిటువంటి వెత ఘటిల్లె
ననుచుఁ గన్నీరు [1]నించుచు నవనతాస్యు, లగుచు నుండిరి యాను గాదనఁగలేక.

శా. ఆవార్తల్విని గుండె భగ్గురన మూర్ఛాక్రాంతయై తల్లి శో
కావేశంబున హాకుమారక మహోదారా శుభాకారకా
నీ వీపాటున కోర్తువే యనుచు నెంతేఁ దావిలాపింపఁ ద
ద్రావం బంతిపురంబు నిండికొనె నంతం దైత్యు లత్యుద్ధతిన్. 178

తే. పరశుతోమర ముద్గరప్రాస భిండి,వాల శూలాదిసాధనాళీలు లగుచు
వేలసంఖ్యలు పొడువరా వెఱపులేక, నిట్లనుచుఁ బల్కె నాదానవేంద్రసుతుఁడు.

క. మీయెడ నాయెడ మీచే, నాయుధము లయందు నిందిరాధిపుఁ డెపుడుం
బాయం డటుగావున మీ, యాయుధములు నన్ను నొంపవని పల్కుటయున్.

సీ. అడిదంబు జళిపించి మెడమీఁద వైచిన నదిఖణిల్లనుచు రెండయ్యె నపుడు
శూలంబు దిగిచి వక్షోవీథిఁ బొడిచిన ముష్మైన లొక్కట మురిసిపడియె
గదచేత నొక్కఁ డంగంబు బిట్టుగ మోదఁ దుత్తుమురయ్యెఁ దోడ్తోడ నదియు
సింగాణికోలలు చేడినఁ దఱచుగా నవియెల్ల విఫలంబు లగుచుఁ బడియె

తే. మఱియు నేయాయుధంబుల మనుజభుజులు, నొప్పిగావింపఁజూచిన నొవ్వఁడయ్యెఁ
గఱకుసానలఁ గెంపుగాఁగలఁగడాని, చికిలియగురీతి మెఱసె బాలకునిమేను.

---

1 గన్నీరు గ్రక్కుచు.

తే. దనుజనాయకుఁ డంత నందనునిఁ గాంచి, బాల యీలీల నూరకె జాలిఁ జెంద
నేల యిఁక నైన హరియంచు నెంచకున్న, నభయమిచ్చెద నన్నఁ బ్రహ్లాదుఁ డనియె.

క. తన పేరు దలఁచినంతనె, జననాదిభయంబు లుడుపఁ జాలినహరి నా
మనముననుండఁగఁ దండ్రీ, ననుఁ జెందునె యాభయం బనాథునిభంగిన్. 183

క. నావుడు విని యింకనునీ, కావరమడఁగదె యటంచు ఘనరోషమునన్
దేవారి తక్షకాదుల, రావించి కుమారునిం గఱవఁ బనుచుటయున్. 184

మ. నిజదంష్ట్రాగ్ని సమేధమానవిషవహ్నిజ్వాలికామాలికల్
త్రిజగద్దాహము సేయఁగాఁ గదిసి దైతేయార్భకుం బాదముల్
భుజము ల్ప్రక్కలు బిక్కలుం గఱచె నా భోగీంద్రము ల్లగ్గడన్
భుజగారాతిహయస్మృతి న్మఱచె మేనుం బాలుఁ డాహ్లాదియై. 185

క. అతిముతిఁ దొమ్మిదికోటులు, నఱువది వేలైన తక్షకాదిమహాహు
ల్కఱకుం గోఱలవిషములు, దొఱుఁగఁగ నీరీతిఁ గఱచి తూలుచునంతన్. 186

క. పడగలగలరత్నంబులు, గడఁబడ నోడలుడుక దంష్ట్రికలు పొడిపొడిగాఁ
గడుబాములకున్ లోనై, గడుసరిపాములు దొలంగఁ గడురోషమునన్. 187

మ. దనుజాధీశుఁడు పంప నంతటను దిగ్దంతావళేంద్రంబులం
గొని డీకొల్పిన దద్గజంబులు మదోద్వేగంబునన్ దైత్యపు
త్రుని దుండంబులఁ జుట్టి రాఁదిగిచి తొడ్తో ధాత్రిపై వైచి త
ద్ఘనవక్షస్స్థలిగ్రుమ్ముచో విఱిగె దంతంబు ల్విచిత్రంబుగన్. 188

మ. అంత న్బాలుఁడు దండ్రిఁ జూచి దనుజేంద్రాధ్యక్షకంటే శచీ
కాంతస్ఫారకఠోరవజ్రతులితాకారంబులౌ సర్వది
గ్దంతీంద్రంబుల దంతముల్విఱిగె మద్వక్షంబునం దిట్టి య
త్యంతాంగద్రఢిమన్ హరిస్మరణమాహాత్మ్యంబుగా నెన్నుమీ. 189

మ. అనినం బాలక యేల ప్రేలెదవు పోరా యెంత నీసత్వమం
చును దిగ్దంతులఁ దియ్యఁగా బనిచి రక్షోవీరులన్ హెచ్చుగా
ననలంబుం దరికొల్పుమంచుఁ బవమానా వీని శోషింపుమీ
వని పంపం దనుజాత్మజుండు శుచియం దారూఢుఁడై యిట్లనున్. 190

సీ. శ్రీమించు గ్రీష్మావిచిగురు గుంపులు నలుగడఁ దోరణంబులు గట్టినట్లు
నిండుపున్నమనాఁటి నెలవిచ్చు చెంగల్వ విరిఁ మేల్కట్లుగావించినట్లు
బాలభానుప్రభం బ్రహసించు నరుణాబ్జపత్త్రము ల్పఱుపుగాఁ బఱచినట్లు
తావి గల్గిన బంధుజీవప్రసూనము ల్సెసగాఁ బైసి వర్షించినట్లు

తే. చల్లఁగాఁ దోఁచుచున్నది సకలదిశలఁ, బీనపవమాన జాజ్వల్యమానదహన
కీలజాలంబు లౌష్ణ్యంబుగీలుకొల్పి, కాటమొనరింప దింతైన దానవేంద్ర. 191

వ. అనినఁ దదీయవచన రచనాదోహదధూమస్తోమ పోషితరోషదావాగ్నిమిత్రు పరిపక్వ ప్రసవపత్త్రనికర్మ దర్శనారుణ్యంబున బాలుం గనుంగొనుచున్న దను జపాలు న్విలోకించి భృగునందను లమందమృదుమధురసల్లాపంబుల సంస్తుతిం చుచు నిట్లనిరి. 192

ఉ. ఏమిటికింతకోప మసురేశ్వర నీసుతుఁ డింతెకాని వీఁ
డేమిపరుండె మున్నె ఫలియించెఁ గదా మిషయేల దేవసం
గ్రామమునందె యింక నిటగారణమేమి శమింపఁ జేయుమీ
సామవచోవిశేషముల సాధునొనర్తుము బాలు నిత్తఱిన్. 193

క. నానోపాయంబుల నీ, సూనునకుం బుద్ధిసెప్పి చూచెదమటుగా
దేని హరింతుము మాహెూ, మానలమునఁగృత్య దెచ్చి యద్భుతలీలన్. 194

క. అనిక నకశిపు ననుమత, మున బాలునిఁదోడుకొనుచుఁ బోయిరి గేహం
బునకుఙ్ శుక్రకుమారులు, సెనరున దద్గేహమునను నెలకొనియతఁడున్. 195

క. గురువులు సెప్పినరీతి, న్నిరతముఁ బఠియించు రాజనీతిని మఱియా
గురువులులేనియెడ న్బా, లురకు న్హరిభక్తి వత్సలుండై తెలుపున్. 196

తే. గురువుసెప్పినచదువెల్లఁగుటిలమనుచు, నెల్లసంసారమును దుఃఖహేతువనుచు
విష్ణుఁ డేసేవ్యుఁ డంచును వివిధగతులఁ, దెలిపి లోఁ జేసికొనియె బాలురనుదనకు.

తే. ఇటుల బాలుర బోధించు టెఱిఁగిఁ గురుఁడు
దనకుఁ జెప్పిన విబుధారి గినుకతోడఁ
దనదుపట్టికి విషమిడుఁ డనఁగ వారు
నన్నపానంబులను హాలహాలము నిడిరి. 198

ఉ. శ్రీమదనంతయంచు నభిషిక్తముసేసి విషాన్నమెల్ల నెం
తేముద మొప్పఁగా మెసవె ధీరుఁడు దైత్యకుమారుఁ డట్టిచో
నేమివికారముం బొరయఁ డెప్పటికన్నను దృప్తిఁగాంచె ను
ద్దామహాలాహాలం బుదరధామమున న్వసియించె నత్తఱిన్. 199

ఉ. ఆమహిమంబు సూచి దనుజాధిపుఁ డెంతయు భీతచిత్తుఁడై
తామస మేల యింకిటను దైత్యపురోహితులార వీనికిం
కేమిట బుద్ధిరాదు సృజియింపుఁడు కృత్తినటంచుఁ బంప నా
భూమిసుధాశను ల్మఱియు బుద్ధులు చెప్పుచుఁ జేరి బాలకున్. 200

మ. అతిముఖ్యంబు భవత్కులంబు జనకుండన్నం ద్రిలోకేశ్వరుం
డతులైశ్వర్యము వేఱె తెల్పవల దేలా విష్ణుసేవింపఁగాఁ
బితృసంసేవ సమస్తలోకపతివై పెంపొందరాదే మహా
క్రతువుల్సేసి జమున్భజింపఁ గనవే క్రవ్యాదచూడామణీ.

మ. అనినం దైత్యసుతుండు భూమిసురులారా వంశము న్ముఖ్యమా
జనకుండుం బతి మూఁడులోకములకున్ శాస్త్రాదేవత ల్గొల్తు రే
నును సేవించెద గారవంబున ననంతుం గొల్వ వద్దన్న మా
నను నాకుం బురుషార్థదాయకుఁడు శ్రీనారాయణుం డెమ్మెయిన్. 202

చ. అనవుఁడు శుక్రపుత్రులు దురాగ్రహమెచ్చఁగ నోరి దుర్మతీ
యనలభయంబు మాన్పి దనుజాధిపు వేడుక నిన్నుఁ దెచ్చి యే
యనువున బుద్ధిచెప్పిన నహంకృతిచే విననొల్ల వింక నో
ర్చిన దనుజేశ్వరుం డలుగుఁ గృత్తి సృజించెద మన్న నవ్వుచున్. 203

క. మీ రెవ్వరు రక్షింపఁగ, మీ రెవ్వరు శిక్షసేయ మిమ్మును నన్నుం
గారుణ్యంబున బ్రోవఁగ, శ్రీరమణుం డున్నవాఁడు చింతిల నేలా. 204

తే. అనినఁ బ్రహ్లాదుఁ జూచి బ్రాహ్మణులు మాకు
బుద్ధిచెప్పఁగ వచ్చితె పోరిడ యనుచు
నలిగి యభిచార హోమంబు లాచరింపఁ
గృత్య జనియించె హరణైక కృత్య యగుచు. 205

సీ. విరియఁ బోసిన నల్లవెండ్రుక ల్మొగులులో గిరిగొను మెఱుఁగుఁ దీఁగెల ఘటింప
మద్యపానవిఘూర్ణ మానలోచనములు వినువీథి నంగార వృష్టి గురియ
నాజానులంబివక్షోజతాడనములఁ గులభూధరంబులు గూలఁబడఁగఁ
జరణఘట్టనముల సైరింపఁగాలేక క్రుంగ్గ శేషునితోడ దిగ్గజములు

తే. కహకహార్భటి బ్రహ్మాండకటము వగుల, నోట నిప్పులు గ్రక్కుచు సాటిలేని
యుదుటు మీఱంగఁ బ్రహ్లాదు హుంకరించి, లావు సేఁబూని చేతిశూలమున వైచె.

క. వైచిన నదియును నిఖిలా, శాచక్రము గూఁగఁ దాఁకి చక్రిసమేతం
బౌచిన్ని వానిహృదయము, పైచర్మము దూఱలేక భగ్నం బయ్యెన్. 207

తే. అది విలోకించి కృత్తి భీతాత్మ యగుచు
గెరలి హరిభక్తుపైఁ బ్రయోగింపఁ దగునె
పాపులార యటంచు నాబ్రాహ్మణులను
దవిలి తపియింపుచును మ్రింగఁ దలఁచికొనఁగ. 208

క. వెఱపింపఁబోయి వెఱచిన, తెఱఁగున దందహ్యమాన దేహులగుచుఁ జె
చ్చెరఁ బరువిడు విప్రులముం, దఱఁగని బ్రహ్లాదుఁ డపుడు దయదైవారన్. 209

మ. గరళాహీంద్ర గజాగ్ని వాహములచేఁ గారింపఁగా నచ్చిన
ప్పరుల న్మైత్రిసి గాంతు నేని త్రిజగత్పాలుండ వీవైన నో
హరి సర్వాత్మక విశ్వరూప పరమాత్మా వీరి రక్షింపవే
త్వరగా నంచు నుతింపఁ గృత్తి సనె నంత న్భూసురు ల్వేడుకన్. 210

తే. అర్భకునిఁ జేరి యప్రతిహతబలంబు, నతులితైశ్వర్య పుత్రపౌత్రాభివృద్ధి
ప్రబల వర్ధిల్లు నీవల్ల బ్రతికినార, మనుచు దీవించి పొగడుచు నవనిసురులు.

మ. చని యాకృత్తి విధానముం దెలుప నాశ్చర్యంబుతో నప్పుడే
తనయు న్బిల్వఁగ నంపి దైత్యపతి పుత్రా యిట్టిమాహాత్మ్య మెం
దును గాన న్మఱి నీకుఁ గల్గుటకు మందో మంత్రమో తెల్పుమా
యనఁ బ్రహ్లాదుఁడు దండ్రితో ననియె నయ్యా లేదనం జెల్లునే. 212

సీ. తాపత్రయాగ్నిసంస్తంభనం బశ్రాంత మదవదంతశ్శత్రు మారణంబు
కమనీయగుణగణాకర్షణం బాజన్మ సంచితదుష్కృతోచ్చాటనంబు
సజ్జనవశ్య మజ్ఞానభూతనివారణము దుర్విషయ విషనాశనంబు
దుఃఖశోషణము సంతోషవృద్ధికరంబు ముక్తికాంతామణిమోహఘుటిక

తే. మొక్కమంత్రంబు నదియును నొకటి రెండె
యక్షరములు పురశ్చరణాదిబహుళ
యత్నములు లేక ఫలియించు నట్టి దెట్టి
దనిన శ్రీహరియను నామ మసురనాథ. 213

తే. ఔషధంబున నొకవింత యౌషధంబు, భక్తితులసీదలంబు శ్రీభర్తపాద
తీర్థమును పానముగఁ జేసి దినము సేవ, సేయుదును భవరోగము జీర్ణమంద. 214

మ. అనిపల్క న్శతయోజనోన్నతమహాహర్మ్యాగ్ర సంస్థాయియౌ
దనుజుం డచ్చటనుండి పుత్రకుని గ్రిందం ద్రోఁచిన న్శ్రీహరీ
యనుచు న్వ్రాలెడి విష్ణుభక్తుని రయంబార న్మహీకాంత మె
త్తనిహస్తంబులు సాచి యెత్తె వెఱగందం జూచువా రయ్యెడన్. 215

క. అందునఁ గంపనినందను, చందము గని దైత్యవరుఁడు శంబరుఁ బనుప న్
బృందారక సందోహ, మందభయప్రదములైన మాయలు వన్నెన్. 216

సీ. వీరదానవకోటి విచ్చుకత్తులతోడఁ బొడుపొడుపొడుమంచుఁ బొదివికొనినఁ
గల్పాంతదీర్ఘ నిర్ఘాతసంఘంబులు ఫెళఫెళఫెళమంచుఁ బెటిలిపడిన
నభ్రంకషంబులై యంభోధివీచికల్ ఘుళఘుళఘుళమంచుఁ గప్పుకొనిన
శాకినీభూతపిశాచబేతాళము ల్కహకహకహమంచుఁ గదురుకొనిన

తే మఱియుఁ గోటులసంఖ్యలౌ మాయ లెన్ని
గనిన వెఱువక హరిహరి యనుచునుండె
బాలుఁ డప్పుడు శ్రీహరివంపచక్ర
కమలపతివచ్చి మాయాంధకార మణఁచె. 217

మ. మాయలు మాయమైనఁగని మానుదురె యంచును శోషకాఖ్యమౌ
వాయువు నంపఁగా దితిజవల్లభుఁ డత్తఱి శోషకంబు ద

త్కాయముసొచ్చి శైత్యమును గాఢతరోష్ణము నూప నెమ్మదిం
బాయని చక్రితత్త్వవన పారణజేసెను బాలుఁ డత్తఱిన్. 218

తే. ఎన్ని బాధలు పెట్టిన నన్ని బాధ, లచ్యుతస్మృతి చేతనే యపనయించి
గురుగృహంబున నెప్పటికరణి నీతి,శాస్త్రమంతయుఁ జదువ నాచార్యసుతుఁడు.

చ. ప్రమదముమీఱఁ దజ్జనకుపజ్జకుఁ దోడ్కొనిపోయి దానవో
త్తమ మతిశాలియై చదివె దైత్యగురూదిత నీతులెల్ల నీ
కొమరుఁ డటంచుఁ దెల్ప నయకోవిద రమ్మని చేరఁబిల్చి యం
కము పయినుంచి నీతి వినఁగావలెఁ దెల్పు మటన్న నిట్లనున్. 220

చ. చదివితి నీతియందు నొకసారములే దది యప్రయోజనం
బది యెటులన్నఁ దెల్పెద హితాహితభేదము దెల్పునందు నీ
హృదయమునందు నాదు మది నెల్లరయందు ముకుందుఁ డుండఁగా
సదమలనీతి నెవ్వ రిఁక శత్రులు మిత్రులు దైత్యవల్లభా. 221

మ. ఇది వ్యామోహక శాస్త్ర మిందుల ఫలం బేమున్న దీనీతిసం
పదకు న్హేతువుగాదు పూర్వజనన ప్రారబ్ధకర్మంపుసం
పదకు న్గారణ మెన్న నీతిపరుఁ డాపన్నుండుగా మూర్ఖసం
పదల న్మించఁగఁ గాంచవే తెలియదే ప్రత్యక్ష మెవ్వారికిన్. 222

సీ. కామితార్థము లిచ్చు కల్మి గల్గిననేమి దండిశాత్రవులుపై నుండిరేని
దండిశాత్రవకోటి తలలు మెట్టిననేమి భోగపాటవము మైఁ బొదలకున్న
భోగపాటవము మైఁ బొదలియుండిననేమి దేహ మాకల్పంబు దృఢముగామి
దేహమాకల్పంబు దృఢమైనఁదా నేమి కల్పాంతరమున భంగంబుగనుట

తే. తలప నివి దుర్లభంబులు గలిగె నేని, యప్రయోజన మాసించి యలయ నేల
శాశ్వతానంద పదకాంక్ష సంతతంబు, హరిని గొల్చుట మేలు దైత్యాధినాథ.

మ. అన దంతావళ బృంహితంబు విని శైలాగ్రంబుపైనుండి పై
కొనుసింగంబు తెఱంగుదోఁపఁ బరుషక్రోధానలాభీల లో
చనుఁడై దిగ్గున గద్దెడిగ్గి సుతువక్షఃపీఠి దన్నెం బదం
బున దైత్యేంద్రుఁడు విప్రజిత్తిమొద లౌ మూర్ఖుల్విలోకింపఁగన్. 224

తే. తన్ని యంతటఁ బోక యద్దానవేంద్రుఁ, డాగ్రహానల శిఖలచే నఖిలలోక
దాహ మొనరించురీతి నుదగ్రుఁ డగుచుఁ, బలికె నిట్లని భీషణభాషణముల. 225

ఆ. ఓయి విప్రజిత్తి యోయి విధుంతుద, బాలు నాగపాశ బద్ధుఁ జేసి
కడలి వైచిరందు గాకున్న వీని మ,తంబె యనుసరించు దైత్యకులము. 226

క. అని పంప నిలింపాహితు, లనుకంప యొకింతలేక యాప్రహ్లాదు
న్ఘన నాగపాశబద్ధుని, నొనరిచి గ్రాహోగ్రమహా మహోదధి వైవన్. 227

మ. దితిజాధీశకుమారశేఖరుఁడు మధ్యేవారిధిం గ్రుంకి యం
దతిశక్తిం బొరలంగ వారినిధి వేలాతీతకల్లోల సం
హతుల న్భూతలమెల్ల నిండిన నిశాటాధ్యక్షుఁ డుద్భ్రాంతుఁడై
యతివేగంబున భృత్యులం బిలిచి సాహంకారుఁడై యిట్లనున్. 228

సీ. తపియింపఁ బోయి తాఁ దపియించె శుచి శోష సేయఁగఁబూని శోషించె గాడ్పు
భేదించు శస్త్రముల్ భిన్నంబులయ్యెను జిలువలు గఱువ దంష్ట్రికలు విఱిగెఁ
బొడిచిన దిగ్గజంబుల దంతములు వ్రీలె మాయలన్నియు మఱుమాయలయ్యెఁ
గుక్షిఁ జొచ్చిన కాలకూటంబు జీర్ణించెఁ గృత్తికృత్యంబు లకృత్యమయ్యెఁ
తే. గాన వీనికి నెందును హానిలేదు, జలధిమధ్యంబులో వైచి శైలతతులు
బైనిఁగట్టింపుఁ డాక్రిందఁబడి సహస్రవర్షములకైనఁ బ్రాణముల్ వదలు జడుఁడు.

క. అని పంప భటులు ప్రహ్లాదుని జలధిన్వైచి పైని దోడ్తో వెయియో
జనములపట్టు మహాపర్వనికాయంబులను గట్టి యరిగిన పిదపన్. 230

సీ. పరుష పన్నగపాశ బద్ధుఁడై పాథోధిఁ బడియును దైతేయబాలకుండు
మధ్యాహ్నవేళ నిర్మల మనోజ్ఞాత్ముఁడై విశ్వప్రపంచంబు విష్ణుఁడనుచు
భావింప నామరూపంబులు నశియించి చిన్మాత్ర మగుచుఁ దోఁచినను దాను
నైక్యమై "బ్రహ్మాహ"మనుబుద్ధి సిద్ధింప నానంద వార్ధినోలాడుచున్నఁ
తే. దనకుఁ దా వీడె నాగబంధములు వారి, రాశి శోషింపఁ గదలె ధరాతలంబు
నంతఁ బ్రహ్లాదుఁ డుపరిబద్ధాద్రిచయము, నేల వడిఁద్రోచి వెలుపలికేఁగుదెంచి,

క. గగనాద్యుపలక్షణముల, జగముం గని భేదబుద్ధి జనియించినచో
నగి ప్రహ్లాదుఁడనా యని, జగతీశునిఁ బొగడికొనుచు జనకునిఁ జేరెన్. 232

చ. కనుఁగొని విస్మయంబునను గశ్యప నందనుఁ డోరిదుర్మతీ
యనలములోన వైచితి మహావిష మిచ్చితి మాయపన్నితి
న్ఘనఫణిపాశబంధముల గంధిని ముంచితి నేమిసేసిన
న్మనియెద వింతపోవఁగ రమాపతికైనను శక్తిగల్గునే. 233

వ. అని రూక్షేక్షణంబుల నాక్షేపించు రక్షఃకులాధ్యక్షునకుఁ బుండరీకాక్షభక్తుం
డిట్లనియె. 234

సీ. అతిఘోరతాపత్రయము మాన్పుఘనునకుఁ జిడుగుమంటలఁ జల్లఁజేయుటెంత
మృత్యుభయంబు వారించువైద్యున కహిప్రముఖాపమృత్యువుల్బాపుటెంత
యఖిలప్రపంచమాయ నడంచుమాయావి కిలదైత్యమాయ మాయించుటెంత
విస్తారసంసార విషరాశి దాఁటించు ధీరునకును వార్ధిఁ దేల్చుటెంత
తే. యేలయజ్ఞానమొదవె దైత్యేంద్ర నీకు, విష్ణుచేఁ గానిపను లెల్ల విశ్వమునను
గాననద్దేవుఁగొల్చి మోక్షంబుఁగాంచు,మైహికము తుచ్ఛమంచుఁ బ్రహ్లాదుఁడనిన,

నరసింహావతార దండకము. శ్రీనాథపాదారవిందద్వయారాధనాహ్లాదు బ్రహ్లాదు
నీక్షించి యక్షీణ రూక్షేక్షణుండై యదాక్షిణ్యవృత్తి న్మహాక్షుద్రుఁడై యోరి
దుష్పుత్ర పుత్రుండవే నాకు శత్రుండవే కాక లోకైకజైత్రున్మహాగాత్రు గాంగే
యనేత్రు న్మృషాపాత్రిమై త్రుంచి యీధాత్రి గైకొన్న దుర్భావుఁ డే దేవుఁడం
చుం బ్రశంసించె దా దేవుఁ డెందుండురా మున్ను కంఠీరవాకుంఠశౌర్యంబుతో
నల్ల వైకుంఠముం జేరి వైకుంఠు నింజీరి యెందెందునుం గాన కేతెంచనా త్రుంచ
నాకన్న నాకన్న నాకాదిలోకంబులం దొక్కఁ డున్నాఁడె శిక్షింప రక్షింపనున్
దక్షుఁ డాత్ర్యక్షుఁడైనన్ సహస్రాక్షుఁడైన న్వచోధ్యక్షుఁడైన న్మదాజ్ఞన్బ్రవర్తింపఁ
గాఁ గానవా గానవాచాలతన్ దేవ గంధర్వ కందర్ప వాణీమణు ల్నన్ను మెప్పిం
చఁగాఁ గాంచవే యెంచవేలా యవేలాస్మదీయ ప్రభావంబు భావంబులో నైన
నేమాయ నీమాయ దైవంబు నెందుండు దాఁ జూపరా చూపకుగ్గింపనే దిగ్గన
న్నుగ్గుగావించెద న్నీవు సిగ్గొందఁ [1]బగ్గాడుకోనేల నీవేళనో బాలకా యూరకే
ప్రేలకన్నన్ బరాకన్న నీకన్న చో నేలనున్నాఁడు విన్నాఁడు తన్నాఁడు వాక్యంబు
లన్నేఁడు నేనాఁడులో లేఁడు దైత్యాళి వెన్నాడు మన్నీని నిన్నిట్టె మున్నాడు
మన్నీఁడు మున్నాఁడు లేఁడంటివే వాఁడు నిన్నాఁడు కో రాఁడుగాకయ్య
యీకయ్య మేలా శుభశ్రీకి మేలా రమేలా మనోహారికి న్వైరిసంహారికి న్శౌరికి
న్మ్రొక్కవే భక్తికిం జొక్కవే ప్రాజ్యసామ్రాజ్య సంపత్తిచే నిక్కవే కీర్తిఁ బెం
పెక్కవే పెక్కువేలేడులంచు న్బవిత్రుండు పుత్రుండు శ్రీమచ్చరిత్రంబుఁ బెన్మ
క్కువం దెల్పఁ గల్పాంతసంకల్పజాతాహితానల్ప భీమస్వనాకల్ప ధక్కాధమ
త్కార ధిక్కార లీలాచమత్కార హుంకారము ల్ఘోరమై మీఱ నోరీ దురాత్మా
దురాలాపము ల్మాన వేరా నవైరానుభావంబొ నీకు న్స్వభావంబొ జీవంబుపై లేదొ
భావంబు నీకంబుజాతాక్షుసాక్షాద్విభు న్నాటికిన్నాటికిన్ బేటికిన్ ధూర్తవై కీర్త
నల్ సేసెదో దుర్మతీ దుర్మదం బేటికి న్నేఁటికిన్ న్నామకాస్థాన మధ్యస్థిత స్తంభ
గర్భంబునం జూపరా జూపకున్న న్గృపాణంబుచేఁ బ్రాణము న్గొందు నీదేవుఁ
డావిష్ణుఁ డేలాగు రక్షించునో చూతమంచు న్మహారోషజాజ్వల్య మానేక్షణుఁ
డయ్యున్ రణారంభ సంరంభ సంభిన్న జంభారిగంభీరకుంభీంద్రకుంభాగ్ర సం
భూత ముక్తావళీగుంభ శుంభత్సరూదగ్రమా మండలాగ్రంబు చేఁబూని దిగ్గంధ
నాగేంద్రముల్ మ్రొగ్గగా డిగ్గనం గద్దియం డిగ్గి నాళీకనాభాగ్రతః ప్రేషితస్వీయ
తేజోవిశేష ప్రభాసూచిరోచిస్స్ఫురద్రత్న పాంచాలికా పాలికా బింబితాశే
షరక్షస్సభాస్తార విస్తారి తాత్మీయ గర్భస్థితాబ్జాక్షతాప్రాప్త సర్వాత్మకత్వో
జ్జ్వల త్కాంచన స్తంభముం బూర్వ సంరోపితాశా జయస్తంభ సంభే
దనప్రక్రియ న్మించి వ్యాయామ వేళా సునాయాస లీలాకృతాఘాత

1 బజ్జాడుకోనేల, ప్ర-ష-గ్గ.

లోలాయిత స్వర్ణశైలాగ్రసాలాపతత్పుష్పవృష్ట్యాత్మశక్తి ప్రహృష్టామరో
త్సృష్ట మేఘాభవత్తుష్టియా ముష్టిచే వ్రేయ నంత స్ఫోటిల్లంచు నత్యంత
కల్పాంత దుర్దాంత తంతన్యమానానిల శ్రేణి దోధూయమానాభ్ర విభ్రా
జితాదభ్ర శుభ్రేతరాభ్రచ్ఛటావిర్భవల్లక్ష కోట్యర్బుదప్రేంఖ దుచ్ఛృంఖలా
సంఖ్య పుంఖానుపుంఖీభవ ద్దీర్ఘనిర్ఘాత నిర్ఘోషము ల్మీఱి యత్యుగ్రమై యొక్క
రావంబుపుట్టెన్ ఘళారంచు బ్రహ్మాండభాండంబు వ్రీలెన్ ఫణీంద్రుండు సోలెన్
గ్రహశ్రేణిరాలె న్సరోజాతజాతుండు తూలెన్ దిగంతేభము ల్గూలె
బ్రాలేయ శైలాది కుక్షీల ముల్సీలె వారాసులింకె న్దినేశుండు గ్రుంకె న్మహే
శుండు గొంకెన్ ధరాచక్రమల్లాడె దిగ్భిత్తి కల్పట్టువీడె న్సురేంద్రాదుల న్మూర్ఛ
గూడె న్నేలుం గూడనింబాడెఁ జీకట్లుపై యాడె నానా మహాభూతసంఘంబు
గీపెట్టె విభ్రాన్తులై విప్రజిత్యాది దైత్యుల్వ్రాతాల్లబ్ధ చక్రాసి కోదండదండాది
నానాయుధోపేతులై జాతసంఘాతులై చెంతకుంజేర నోహో భయంబేటికిం
డాళు మంచున్మహాహార్యధైర్యంబు శౌర్యంబవార్యంబుగా దైత్యవర్యుండు
భాస్వద్గదాదండ మంసంబుపైఁ జేర్చి రూక్షేక్షులం జూడఁగా దాడితస్తంభ
గర్భంబున న్భగ్గుభగ్గంచుఁ గాలానలజ్వాలిక ల్గ్రిక్కుచున్ దిక్కరి శ్రోత్రము
ల్వ్రీలఁగా సింహనాదంబు గావించుచుం జండబాహాసహస్రోజ్జ్వలాసిక్షుర ప్రాస
బాణాస కౌమోదకీ శంఖచక్రాది నానాయుధంబు ల్దిగంతమ్ములం జిమ్ముచు న్ఘోర
సంహారవేళా ఫణీంద్రాస్య సాహస్ర జంజన్యమానాగ్ని సంజాతసంకర్షణుండో
మహాకాలుఁడో లేక కాలాగ్నిరుద్రుండొ సాక్షాన్మహామృత్యువో యంచు
నూహింపఁగా భక్తజాలాఘ శైలౌఘ విచ్ఛేదనామోఘ లేఖాధినాథాసి రేఖా
వళీ చంకన త్పాదపంకేజ సంకీర్ణహంసావతంస క్రమోత్పాది తాపత్య మత్యా
మహాంగుష్ఠముఖ్యాంగుళీ సంగరంగన్నఖశ్రేణి వీరాభిధాచంద్ర సేనాగ్రణీ
కాహళీ మోహనిర్వాహ జంఘల్ నరాకారహర్యక్ష వక్త్రైకదా సూచనో
త్సాహ సంపర్శితోద్దండ వేదండశుండాయితో రుద్వయంబు న్స్వకీయోరు
భాగా చిరాద్భావిరతః కులాధ్యక్షవత్సః స్థలాసృక్ప్రవాహైక సంసూచకా
భామినీ మేఖలోద్దామ భాస్వత్కటీరంబు నీరేజజన్మస్ఫుటీకార కాసార గంభీర
నాభీప్రదేశంబు నానాబ్జజాతాండ సంవాసముష్టి ప్రమేయోదరంబున్ బహి
రూఢ హృద్గాధరోషస్ఫుర త్కౌస్తుభంబు న్మహోదార కాశ్మీరపంకాంక
ముక్తావళీవ్యంజితాగామి దైత్యాంత్రపాళీ మహోరఃస్థలంబు న్మహాబాహు
భోగీంద్రభోగాభ హస్తోజ్జ్వల త్పంచవక్త్రాయమానాంగుళీ జిహ్వికాజాగ్రదు
గ్రన్నఖాగ్రంబులు న్మాంసలాంసోదయాస్తాచలాగ్ర స్ఫురచ్చంద్రసూర్య ప్రతీ
కాశ నక్రోజ్జ్వలత్కుండలంబు ల్మనుష్యాంగ సింహాగనిర్ణేతృ రేఖా స్ఫురత్కంబు
కంఠంబు సద్వేషదోషాచరాధీశ ఘోషామణీ రత్నభూషావిశేషావళీ జీర్ణపర్ణ

ప్రపాత ప్రభూత ప్రవాతోగ్ర లోలాధరోష్ఠ ప్రవాళంబు సంవ్యావృతాస్యాఖ్య పాతాళగర్తోద్ధితాహీంద్ర శంకావహ ప్రోచ్ఛలజ్జిహ్వాయుక్ దానవద్వేషివిద్వేషణప్లోష హేమస్ఫుర ధూమకేతూజ్జ్వలజ్వాలికాజాల మోముచ్యమానాస్య శశ్వత్పున స్సంవృతా శంకిపార్శ్వస్థలస్థాపితశ్వేతదండోల్లసద్దంష్ట్రికల్వేషకాకోదరీ నాయకా కల్ప శాతోదరీ జన్మహేతుత్వమా భృద్ధరీసోదరీ భూతరీతిస్ఫురన్నాసికారంధ్రములై వైరి సంహారహేలామాగ్ని కుండాయమానాక్షులున్భక్తలోకస్తవాకర్ణనస్తబ్ధలీలావహచ్ఛంకుకర్ణంబులుం దారకామౌక్తికశ్రేణికారంధ్ర కృత్సూచికాగ్రేసరంబు ల్స్వవక్త్రానలజ్వాలికాదాహశంకాశిరస్థాపితామర్త్యధాత్రీధరభ్రాంతికృద్ధేందుకోటీరముష్మీఁగాఁగోటిసూర్యప్రతీకాశతేజంబుతోడ న్నృసింహుండు మించ న్నృసింహుని న్వాలోకించి కించిద్భయభ్రాంతియు న్లేక నాకారి యత్యద్భుతాలోకుఁడై లోకమం దేకడం గాన మీజోక యాకార మాకారయాకారము న్మానవాకారమా పైని కంఠీరవాస్యంబు నూపట్టె నీపట్టునం బట్టి వాక్యంబు చేపట్టి తా నిట్టిరూపంబునం దిట్టయై పుట్టెఁ గాఁబోలు వైకుంఠుఁడిం కెట్టువోవచ్చు నం చట్టహాసంబుతోఁ జండ వేదండ శుండాయితోద్దండ దోర్దండ భాస్వద్గదాదండముం ద్రిప్పుచుం జేరరాఁగాఁ బతంగేంద్రుఁ డుత్తుంగ రోషంబు వొంగ న్భుజంగంబు లాగించుభంగి న్నృసింహుండు బాహాసహస్రంబునం బట్టినం జిక్కె దైతేయుఁ డంచు న్సుపర్వాళి పెల్లార్వఁగా నంత దుర్దాంతదోశ్శక్తి మల్లాడి నిర్ముక్తుఁడై సాహసోద్యుక్తుఁడై ఖడ్గఖేటంబులం బూని నీడోద్భవశ్రేణికి న్వాలు శ్యేనంబు చందంబున న్నింగికై చంగునం దాఁటుచుం గ్రిందికిం దూఁటుచుం బ్రక్కలం దాయుచు న్మండలాగ్రంబుచే వ్రేయుచుం బట్టరాఁ ద్రోయుచుం దిట్టయై పాయుచుం దర్జనల్సేయుచు న్లోకువల్ రోయుచుం జాలఁబోరాడు దైతేయరా డుత్తముంగాంచి యత్యంతరోషంబుతోడ న్నృసింహుండు గర్వాంధపూర్వామర గ్రాహలోలంబులౌ బాహు లుత్సాహముం జృంభితాస్యాంతరాలోచ్ఛలజ్జిహ్వ చాపల్యముం గ్రోధజాజ్వల్యమానాక్షులుగ్రంబుభీమాట్టహాసంబు హర్షంబు వీరోక్తిగర్వంబు భ్రూభంగలౌల్యం బసూయన్ సునాయాస సంగ్రామయత్నంబు మత్తత్వముం దెల్పఁగా రౌద్రమాకారమౌలీల నిశ్శ్వాస ఝుంఝానిల శ్రేణిచేతం బయఃకుంభి కుంభీర కుంభీనసగ్రాహమీనోగ్ర యాదస్సమేతంబులౌ సప్తపాథోధు లభ్రంకషోల్లోల కల్లోలమై మించి సప్తాంతరీపంబులం బోలుచు న్దారుణోచ్ఛ్వాస వాతంబుల న్మర్లుచు న్సంజ్వలద్బాడబజ్వాలచేఁ దెర్లుచుండ న్లలాటస్రవద్ఘర్మతోయంబు దంష్ట్రాస్ఫులింగంబులం జుయ్యి చుయ్యంచు మంచుం బొగల్వట్టఁగా బెట్టుగా నట్టహాసంబు మీఱంగఁ జేరంగ సారంగముం గాంచి లంఘించు వ్యాఘ్రంబు శీఘ్రంబున న్వెన్ను పద్మోద్భవాండంబు పై చిప్ప సోఁక న్సురారాతిపై నేచి

లంఘించి దైతేయునింబట్టి రేయుంబగల్గాని సంజన్ని వేళంబుఁ బాహ్య ప్రదేశంబు
నుంగాక మధ్యస్థమౌ దేహళిన్ సాంగమౌమర్త్యరూపంబుఁగంఠీరవాకారముం
గాని సమ్మిశ్రరూపంబుతో భూమి యాకాశముంగాని యూరుద్వయింబెట్టి య
ప్రాణులుం బ్రాణులుంగాని జాగ్రన్నఖాగ్రంబులన్వజ్రి వజ్రంబునం దండి దండం
బునం బాసి పాశంబున న్శూలి శూలంబునం జించఁగా రాని రక్షఃకులాధ్యక్షు
వక్షఃస్థలిం జించిన న్హృత్పుటాపూర్ణరోషంబు పైకుబ్బుచుం గొబ్బునన్ ద్రొమ్ము
పైఁ గ్రమ్ము రక్తంబు హస్తంబుల న్ముంచి తామించి లీలాజయశ్రీ పయిం జల్లు
కాశ్మీర తోయంబు ఠేవం దిశావీథులంజల్లుచున్ హృత్పుటి న్నీడ వీక్షించి
ఫాలేక్షణస్ఫూర్తిగన్ బట్ట లాలాటదేశంబున న్రక్తపంకంబుచే బొట్టుగాఁ బెట్టు
చున్ రసక్తక్తాగరు శ్రీవిడంబింపఁ గంఠంబున న్మైన నాలేపముం జేయుచుం
బెట్టుగాఁ బొట్టప్రేవు ల్వేసందీసి కట్టల్కతోఁ గంఠహారంబులుం జేయుచు న్మెం
డుగాఁగండలుం దొబ్బలున్ మాంసముల్ గ్రొవ్వు నొండొంటి రాఁదీయుచుం
జేరికం జేరఁగా లేక యందంద వాచారు నానామహాశాకినీ ఢాకినీ భూత
బేతాళ రింఛోళికిన్ ప్రేయుచు న్వజ్రసారాస్థిపాళిన్ నెటుక్కంచు ఖండించు
చుం బోరిగుగా నించుచున్నంత విభ్రాంతితో విప్రజిత్యాదిదైత్యుల్ దలల్వ్రీడఁ
గాఁ బాఱెరెందెందునుం గొందఱుం దార్తిఁ బ్రహ్లాదుపార్శ్వంబునం జేరి రక్షః
కులాధ్యక్షుని న్మర్త్యహార్యక్షుఁడై పంకజాక్షుండు శిక్షించె మమ్మింక నక్షీణకా
రుణ్యదాక్షిణ్యవీక్ష న్నిరీక్షించి రక్షింపుఁడంచు న్నుతుల్సేసి యాత్మీయ శౌర్యం
బు ధైర్యంబును న్మీఱఁగాఁ గుంతకౌక్షేయ బాణాసముఖ్యాయుధ శ్రేణులం
బూని ద్వేషంబు రోషంబు మీఱం జిగీషం దనుంజేరు దోషాచర వ్యూహ
ముం గాననంజేర్చు కార్చిచ్చులీలన్ ముఖజ్వాలల న్నీఱుఁగావించి మాతంగభం
గంబుగావించి తద్రక్తసిక్తాంగమౌ సింగముంబోలుచున్ దానవాసృగ్వసంతం
బునం బూయు పర్ణప్రసూనంబులో నా నఖశ్రేణి రాణింప సుద్యద్దినేంద్రాంశు
సంఘంబులో సాంధ్యరాగంబులో చంచలాజాలమౌ సుందరీ వల్లులో కంజ
కింజల్క పుంజంబొ సంతప్తసౌవర్ణ దండంబులో నాగ శోణాయ మానంబులై
కేసరంబు ల్విరాజిల్లఁగాఁ గొండపై మండు దావాగ్ని విస్ఫూర్తి దైతేయసిం
హాసనాధీశుఁ డై చండరోషంబుతోనుండు జ్వాలానృసింహు న్విలోకింపఁ
గా డాయఁగా సన్నుతుల్సేయఁగాలేక బ్రహ్మేంద్రముఖ్యామరుల్భీతభీతాత్ము
లై దూరదూరంబున న్నిల్చి రవ్వేళ హర్షంబుతో దేవగంధర్వ కాంతామణుల్
పుష్పవర్షంబువర్షించి రుద్వేలశైత్యంబుతో గంధవద్గంధవాహర్క్షకశ్రేణివీతెంచెఁ
దోత్రోమృదంగావళీ ధింధిమధ్వానముల్ శంఖఘుంభున్నినాదంబులున్ భేరి
ధంధం ధణారావముల్ తోరమై మీఱె నాకంబునం దచ్చరల్ నృత్య
వైయాత్యముం గిన్నరు ల్గానచాతుర్యముం జూపి రంత న్విధీశానముఖ్యు

ల్విదూరంబునన్ నిల్చి సాష్టాంగ దండప్రణామంబు గావించి సేవించి జ్వాలానృసింహా ద్విజిహ్వా భజిహ్మాన తాంహ స్తమశ్చక్రసంహార రంహాస్వ యంహారి హారిత్తురంగ ప్రభాఝాట పాటచ్చరోద్యన్మణీ కోటికోటీర కోటీ నిరాఘాటఘాటీ సమాటీక నాటోపశోభావళీ ఘోటికాక్రాంత జాటీగ శాటీ నిశాటీ దృఢోరోజపాటీర చర్చాజటాటంక కోటీరశోభా సముచ్చాటనాటంక పంకేజబంధు ప్రభాబంధు రేఖా కటాక్షాకటాక్షానుకంప క్రియాశంసితోద్యన్నిలింపారిసంపత్ప్రకంపా జగద్వ్యాపిరక్షః కులాధ్యక్షు నీక్షించి లోకంబు రక్షించి తింకం గృపావీక్ష మమ్ముం గటాక్షించు రూక్షేక్షణం జేటికంచుం బ్రశంసించి యద్దేవుప్రాశస్త్యముం గానఁగాలేక ఫాలేక్షు వేఁడ న్విదారింతు నేనంచు నత్యుగ్రమహా శారభాకారముం బూని యష్టాంఘ్రులన్ శైలరాజంబులం జిమ్ముచుం బద్మజాండంబు నిండారి వ్యావృత్తవక్త్రంబుతోఁ బైకిలంఘింప శంకింపఁగా సింహవైరి న్విదారించె దేవారి వక్షఃస్థలీదారుణోద్యన్నఖాగ్రంబుల న్మర్త్యకంఠీరవం బంత శ్రీసన్నిధిం జేరి తల్లీ భవద్వల్లభుం డెంతయున్ రోషతంతన్యమానాత్ముఁడై యున్నవాఁ డిట్టివేళం బ్రసన్నాత్ముఁ గావించి యస్మద్భయభ్రాంతి వారించి లోకత్రయీరక్ష గావింపఁగా మీరెగా కింక నెవ్వారలున్ లే రటంచుం దనుం బ్రార్థనల్సేయు బ్రహ్మాదులం జూచి కా నిమ్మటంచున్ రమాదేవి నెత్తావిపూబంతికిం గ్రమ్ము భృంగంబులో నాఁగఁ గల్పప్రసూనంబులం గొప్పయై యొప్పు కీల్గొప్పుక పువ్వునగా వేణికా షట్పదశ్రేణి నెమ్మోము కెందమ్మి నెత్తావి యేమాత్రమో చూచి రమ్మంచు బంప న్ముఖాంభోజ సద్వాసనల్గోరిలుచుం బోవఁగా లేని చారాళినా మీరు ఫాలస్థకస్తూరికా రేఖయుం దానిరాదాయనంచు న్విలోకించు బాలాళిబృందంబునా రంగులౌ ముంగురుల్ మోము జాబిల్లి గాన న్విచిత్రంబు గాలేడి లోనూని తల్లోచన ద్వంద్వముం బైనిగన్పించు లీల న్విరాజిల్లు నేత్రంబులుం బెళుకువాల్జూపులుం జాతినిద్దంపు కెంపుం దుటారించు కెమ్మోవిపై నందమౌ మందహాసంబు చెన్నొందు క్రొమ్ముత్తెపుం జెక్కడంపుం బదాఱ్వన్నె బంగారపుం గమ్మ గ్రొమ్మించు లేచెక్కుటద్దంబుల న్నిద్దములూన్పఁగా జాళువాగిండ్ల పూఁజెండ్ల దాడింబపండ్ల న్విడంబించు పాలిండ్లపై రత్నహారావళు ల్వ్రేకళింపన్ వలగ్నంబు జవ్వాడ శ్రోణీమణీమేఖలా కింకిణు ల్మ్రోయఁ జెంగావిమంజీర ముంగొంగున న్వింతఁగాఁ గ్రొత్తఁగా జంటముత్తెంబులన్గూర్చు చెల్వైనఖంబు ల్విలోకించువా రల్పదోశ్శ్మేవమాయస్య తత్పద్మమంచున్ సమానింప నింపౌ పదాంభోరుహంబుల్ రణన్మంజుమంజీర శింజారవంబుల్ చెలంగన్ జగన్మోహనాకార రేఖావయో రూపలావణ్య శృంగార లీలా విలాసంబులున్ హర్షరోమాంచము న్మించఁగాఁ జెంతకు న్వచ్చుచో నాథు మధ్యంది నాదిత్యకోటి ప్రతీకాశమౌ మోము వీక్షించి యమ్మక్క యీయక్క

జం బెన్నఁడుంగాన నేరీతి నేఁజీరుదుం జేరి యేజాడ మాటాడుదుం బిల్చిమాటా
డిన న్నాలుమాటాడునో యాడఁడో వేడుకం జూచునో చూడఁడో యంచు
నూహించుచు న్నాదృశప్రేమ ముప్పున్నుగా దీయగా ఘోరమౌ దృష్టి వెన్వె
న్కకుం ద్రోయఁగా భీరుభావంబుచేఁ జాల నాందోళితస్వాంత యౌ నిందిరా
కాంత నీక్షించి పంకేజగర్భుండు ప్రహ్లాదుని న్వేఁడ నవ్విష్ణు భక్తాగ్రగణ్యుండు
మందంబుగా మోడ్పు కెంగేలితో సన్నిధిం జేరి పాదాబ్జము ల్మౌళిసోఁకంగ
సాష్టాంగదండప్రణామంబు గావించి శ్రీగంధయోగంబునం జల్లనౌ దత్తై
లంబు లీలన్ మహారోషమెల్లం బ్రశాంతంబుగా సుప్రసన్నాత్ముఁడై యానృసిం
హుండు ముందగ్నితోఁ బోరు కంవమ్మి కెంజాయ సౌగంధికశ్రీవిడంబింపఁ
గారుణ్యదృష్టి న్విలోకించి శస్త్రప్రదాన ప్రశస్తాత్మహస్తంబు ప్రహ్లాదు మస్తం
బునన్ నిల్పినన్ స్వేదరోమాంచ మోదాశ్రుగా ద్గద్యయోగంబు భక్త్యంగనా
లింగితత్వంబు మైగాంచి తత్త్వజ్ఞుఁడౌ బాలుఁ డేకాగ్రచిత్తంబుతోడ న్నమస్తే
నమస్తే లసద్రత్న మౌళిన్ నమస్తేనమస్తే యనామ న్కృపాళో నమస్తే నిర
స్తేంద్రశత్రోన్యతారే నమస్తే నమస్తేశ నఃపాహి విష్ణో యటంచుం బునర్వంద
నంబు ల్సమర్పించి లక్ష్మీకళత్రా పవిత్రంబులై పారువల్లీలవిత్రంబులై చాలచిత్రం
బులౌ నీచరిత్రంబులన్ స్తోత్రము ల్సేయఁగా గోత్రపుత్రీకళత్రాదులు న్నేర
రన్నన్ సురామిత్రపుత్రుండ నే నెన్నఁ బాత్రుండనే ముక్తికాంతానురక్తి
న్విరక్తి న్సుయుక్తి న్భయద్భక్తి గావింతుఁ దద్భక్తికి న్నాటిరా వేజపంబుల్
తపంబు ల్మహాదానముల్ ధ్యానము ల్స్నానము ల్త్యాగము ల్యోగము
ల్యాగము ల్కర్మముల్ జేసియు న్నీపదాంభోజ సద్భక్తి గావింపఁగా
లేని యావిప్రకంటెం గృతార్థుండు నీచుండు నీభక్తుఁడైనన్ యథార్థంబు సం
తాపరూపంబుచే నగ్నిసంలగ్నమై యన్యలోహంబు శోభించుచుం బైఁడికి న్వన్నె
హెచ్చించి తానీటిలో నాఱు చందంబునన్ నీదురోషంబు దుష్టాసురశ్రేణి
ఖండించి కళ్యాణ భూయిష్ఠమైనట్టి బ్రహ్మాండము న్వన్నెవాసింగనం జేసె నింక
న్శమింపంగ యుక్తం బటన్నన్ నృసింహుండు హృష్టాత్ముఁడై వత్స నీభక్తికి
న్మెచ్చితిం గోరు నీయిచ్చకు న్వచ్చు నర్థంబు నేనిచ్చెదన్ హెచ్చుగా నన్నఁ
బ్రహ్లాదుఁ డంతే వినీతాత్ముఁడై స్వామి యేయర్థముంగోరు వాఁడ న్సమస్తంబు
నిత్యంబు శక్రాదిదిక్పాల కైశ్వర్యము ల్కోరిధి దేవద్విషద్యోధబాధాకులంబుల్
నిశాటోన్నతుల్ నీవె వారింతు వట్లౌట నే నేదియు న్వల్లనీవల్లనౌభక్తియే చాలు
పౌత్రిస్వరూపంబునం ధాత్రికై హేమనేత్రున్ విదారించి నావంచుఁ దామిం
చు రోషంబున న్నాదువాక్యం బసారంబు గావించి నీపైని ద్వేషంబు గావించు
గావించుకై సంబ్రియంబు ల్భవన్నామ సంకీర్తనంబు ల్వినుం గొల్తునంచు న్ననుం
జాలబాధించు మాతండ్రినిం బాపనిర్ముక్తునింజేయు నాకీవరంబే ప్రియంబన్న

లేనప్పుడో స్వామి హర్యక్ష మోవత్స నిన్గాంచుటంజేసి నీతండ్రి ముయ్యేడు వంశంబులంగూడి శుద్ధాత్ముఁడయ్యె న్విచిత్రంబె నీవంటినాభక్తు లేదేశమం దుండురో యట్టిదేశంబులందున్న పాపాత్ములుం జాలపుణ్యాత్ములై యాయురారోగ్య సౌభాగ్యభాగ్యంబులుం గల్గి వర్తింతురంచుం బ్రసన్నాత్ముఁడై యిందిరాకాంత నంకంబుపైనుంచి లక్ష్మీనృసింహాఖ్యచే భక్తులం బూర్ణకారుణ్య దృష్టింగటాక్షించి రక్షించుచున్నించె నెల్లప్పుడున్. 236

వ. అంత. 237

శా. ఆదిత్యు ల్సుమవర్షముల్గురియఁ దూర్యారావము ల్మిన్ భృ
గ్వాదు ల్మంత్రము లుచ్ఛరింప మణి పీఠారూఢుఁ గావించి ర
క్షాదక్షుండని దైత్యదానవ మహాసామ్రాజ్యమేలంగఁ బ్ర
హ్లాదుం బట్టముగట్టె బ్రహ్మ జగదాహ్లాదంబు సంధిల్లఁగన్. 238

క. ధరణీశ్వర వినిపించితి, నరహరి చరితంబు పావనంబిది నరులె
వ్వరువిన్న వారికొదవు, న్హరిభక్తి[1]చిరాయురీహితైశ్వర్యంబుల్. 239

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యులు దెల్ప విని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెల్పు మని యడుగుటయున్. 240

శా. ఆత్మానాత్మ విచారచారుతర మేధాధార ధారాధరై
కాత్మత్వప్రతిపాదన ప్రవణదానా సారసారంగవా
హాత్మంబర్యధినాథ నిర్మలతరవ్యాహార హారస్థగా
రుత్మద్రత్న విభా నిదర్శిత హృదారూఢాచ్యుతాంగప్రభా. 241

క. కవిరాజరాజకృతకృతి, కవిరాజవిరాజితనుత ఖలపథికపురః
కవిరాజరాజసమధని, కవిరాజవిరాజితాస్య కమనీయయశా. 242

పృథ్వి. ఫణాధరపణా స్ఫురద్బహుచిరత్న రత్నప్రభా
రుణారుణవిదారణా రుణభుజా మహోభీషణా
రణాంగణభయానక క్రమజయానక ప్రస్ఫుటా
ధణాధణధణార్భటీదళిత చిత్తవిద్వేషణా. 243

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయసకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగ నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణిమా చంద్ర రామమంత్రీంద్రప్రణీతం బైనదశావతారచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

౪. నరసింహావతారకథ సమాప్తము.

---

1 చిరాయుః సుమహితైశ్వర్యంబుల్.

౫. వామనావతార కథ.

పంచమాశ్వాసము.

శ్రీసత్యాత్మజవాసవి
నాసత్యవిలాసదాన నవ్య[1]నిధి శ్రే
ణీసాపత్న్యాన్వితయము
నాసరయూకృష్ణ పద్మనాభునికృష్ణా! 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, శేఖరున కిట్టు లను వ్యాస శిష్యమౌని
రాజయిఁకవామనావతారక్రమంబుఁ, దెలియఁజెప్పెదవినుమనిదెలుపఁదొడఁగె.

శా. శ్రీరత్నాకర కన్యకారమణుఁ డారీతిం జగన్మోహనా
కారోదార వధూవిలాసముల రత్నశ్రేణిఁ గన్పట్టిమి సొం
పారంగా నమృతం బొసంగ బలియుండై దేవసైన్యంబుతో
స్వారాజన్యుల గెల్చి యేలుకొనియె న్స్వర్గసామ్రాజ్య మున్. 3

మహాస్రగ్ధర. బలదైత్యారాతి వజ్రప్రతిహతతనుఁడై భండనక్షోణిలోనం
గులశైలంబోయనం భంగురుఁడయినబలిం గొంచు బాణాదితత్పు
త్రులు శుక్రాచార్యుఁ జేర్పం దులగనని దయం దోడుతో జీవితంబు
న్గలిగించె న్మంత్రశక్తి న్గలవె గురునిచేఁ గాని కార్యంబు లెందున్. 4

క. బ్రదికినబలి దైత్యేంద్రుం, డెదఁ దనయపజయముఁ దలఁచి యెంతయు వెతచేఁ
గొదుకుచు నిట్లని పలికెం, ద్రిదశాహితగురుని న్యాయనిష్ఠురఫణితిన్. 5

శా. నీ కే శిష్యుఁడనయ్యుఁ దుచ్ఛదివిజానీకంబుచేఁ బన్నముం
గైకొంటింగద చాలదే యిదియయే కార్పణ్య మొందింపఁగా
నా కీజీవిత మిచ్చి నాఁడ వపులే నన్నుం దలు న్నవ్వఁగాఁ
బాకారాతికి నింటి బంటుగ నొనర్పంజూచితే భార్గవా. 6

మ. అని నమ్రాననుఁడైన దైత్యపతి పల్కాలించి నీకేలజా
లిని జెందంగ వితా జయాపజయ ముల్లేవా గణింపం జగం

1 నదీశ్రేణి.

బున నీవొక్కఁడవే పరాజితుఁడవా పూర్వంబు శక్రాదులెం
దును మీకోడరె మీకె కాదు కలుగు న్లోకాన గెల్పోటముల్. 7

మ. అదియుంగాక రమామనోహరుఁడు సాహాయ్యంబు గావింపఁగాఁ
గదనక్షోణిని గెల్చెఁ గాని సముదగ్రంబైన నీతేజముం
ద్రిదశాధీశుఁడు సైఁపఁగాఁగలఁడె యెంతేభక్తితో మున్ను నీ
పదముల్ గొల్చుట ముజ్జగం బెఱుఁగదే ప్రహ్లాదవంశాగ్రణీ. 8

మ. విను మీతాతను గన్నతండ్రి హరితో ద్వేషించి నాశంబు గాం
చెను మీతాత సమస్తపూజ్యత వహించె న్వైష్ణవీభక్తిచే
వనధీశానసుతాధినాథపదసేవం గల్గు నిష్టంబు త
ద్ఘనవైరంబున నొందు నంతమిది నిక్కం బంచునూహింపుమా. 9

ఉ. కావున వాసుదేవ పదకంజయుగంబు సమాశ్రయించి స
ద్భావముతో విచారములఁ బాసి యొనర్పుము విశ్వజిన్మఖం
బే విజయంబుగల్గ ఘటియించెద నీకు జగత్త్రయంబున
న్నావుడుఁ దన్మహాధ్వర మొనర్చె బలీంద్రుఁడు శాస్త్రపద్ధతిన్. 10

మ. బలి యారీతి గురూక్తమార్గమున శ్రీభామామనోనాథప
జ్జలజధ్యాన పరాయణుం డయి యొనర్చె న్విశ్వజిద్యాగముం
జ్వలనాభ్యంతరసీమ వెల్వడియె హేమాభీషణాశ్వంబు ప్రో
జ్జ్వలసింహధ్వజ మైనయొక్కరథ మత్యుగ్ర ప్రభావోన్నతిన్. 11

తే. ఆహవంబునఁ బ్రత్యక్ష మగుచు బలిని
నాహవంబున గెల్చెద నఖిలసురుల
ననుచుఁ దపనీయమయ మైన యబ్జసరము
ననుచు వేడుకతో నిచ్చిచని యె నలువ. 12

క. దరమిది నీచేఁజూచిన, దర మొందుబురందరాది దైవతబలము
ల్దరమా పొగడఁగ ననియా, దరమున గురుఁడొసఁగె నొక్క దరముం బలికిన్.

శా. కూశ్మాండుండును గూర్పకర్ణుఁడనఁగాఁ గోటిప్రధానాగ్రణు
ల్గూశ్మాండోదరు లక్కసన్నిభముఖుల్ గూరిక్రూరద్రక్షు
ల్కాక్ష్మీరారుణకాంతివేశ్మ నయను ల్గాలాంతకాకారులు
గ్రాక్షోరక్షస్థలు లేఁగుదెంచిరి యసంఖ్యంబైన సైన్యంబుతోఁ. 14

వ. అంత. 15

సీ. మధ్యాహ్న మార్తాండ మండలంబులఁబోలు పది వేల కెంపురా బండికండ్లు
అష్టదిఙ్ముఖములం దష్టాంగములుమించు గోపుగాంచినవజ్రకూబరములు
గౌరమాయూరచాకోరగారుత్మతచ్ఛవిఁదనర్చిన లతుసైంధవములు
గంగాపయఃపాలి గజరాజు గాలిచే వారించుకంఠీరవధ్వజంబు

తే. దివ్యశస్త్రాస్త్రజాలముల్ దీప్తరత్న, ఘంటికాకోటి ఘణఘణల్ గల్గి యంద
మగుచు శతయోజనోన్నతం బైనయట్టి, స్యందనం బెక్కి దైత్యసంక్రందనుండు.

సీ. విబుధ శైలేంద్రంబు విశ్వరూపముచూపె ననఁనొప్పు కాంచనస్యందనములు
ఘనసంఘములు విశృంఖలవృత్తి నడయాడు చెల్వుగాంచిన గంధసింధురములు
సంవర్తసమ్మిళత్సప్తార్ణవతరంగములఁబోలిన తురంగమగములు
కల్పాంతదీర్ఘనిర్ఘాతము ల్పురుషులై వెలసెనో యనమీఱు వీరభటులు

తే. కోటి దశకోటి శతకోటి కోటికోటి, సంఖ్యలనుమీఱి వెంటరాఁ జటులవిక్ర
మక్రమంబున బలి దేవమర్దనుండు, దైవగంగాతటంబున దండువిడిసె. 17

సీ. ఘనచక్రిచక్రఘర్ఘర రావములకన్న సమదవారణబృంహితములకన్న
రంగదుత్తుంగ తరంగఘోషలకన్న రణసముద్భటభటార్భటులకన్నఁ
దతభేరికా ధణంధణనాదములకన్న నమితాన్యతూర్యఘోషములకన్న
వందిమాగధుల కైవారంబు రొదకన్నఁ బ్రబలంపు సబళంపురవళికన్నఁ

తే. జటులమై మించె గీర్వాణసార్వభౌమ, ధైర్యకైతవచక్రాంగధావనోప
దేశదేశికఘనరవా దేశదైత్య, నాథజయశంఖ భుంభుంనినాద మపుడు. 18

చ. అదివిని నంత నిందుకొలువైన సుపర్వవిభుండు గొల్వులోఁ
ద్రిదశులఁ జూచి యెవ్వఁడొకో దిట్టతనంబున బోరు సేయఁగాఁ
గదిసెను శంఖరావ మిది గ్రక్కున లెండనునంతలో ఘన
స్యదమునఁ జేర వచ్చి యొకచారుఁడు మ్రొక్కి వినీతి నిట్లనున్. 19

తే. అవధరింపుము విబుధలోకాధినాథ
యిదిగొ బలిదైత్యవిభుఁడు మిన్నేటిచెంత
దండుదిగినాఁడు భండనోద్దండుఁ డగుచుఁ
బ్రతిభళంబుగ సేనలఁ బంపువేగ. 20

క. అని తెల్పుచున్న వేళం, దను నిలుమని యడ్డగించు దౌవారికులం
గనుగొనక ద్రొబ్బి కొంచుం, దనుజుం డొకరుండు వచ్చి దర్పమెల్పరన్. 21

ఉ. ముక్కున గవ్వగుట్టి నిను ముందుగ నీడిచి తెమ్మటంచు మా
రక్కసిఱేఁడు పంపె వినరా దివిజర్షభ యింక నట్టిటుల్
దిక్కులుసూచిన న్విడువ దేవర వైనను నీకు వెన్కనే
మ్రొక్కెద గాని రమ్మనుచు ముందలఁ బట్టఁగడంగ నుద్ధతిన్. 22

శా. హాహాహా యని వేగలేచి శమనుం డగ్గాఁగి తన్ దోఁయిఁగా
నోహోహో బలశాలివే యనుచు దైత్యుం డుగ్రుఁడై చేరి త
ద్బాహాభ్యంతరసీమఁ దన్నిన మదస్తంబేరమంబో యనన్
వాహారాతి హయుండు తూలె జవనత్వస్ఫూర్తి వమ్మై చనన్. 23

ఉ. అప్పు డిదౌరయంచుఁ ద్రిదశాధిపుఁ డెంతయు నాగ్రహంబుతోఁ
గుప్పున గద్దె డిగ్గి శతకోటి నిశాటునివ్రేయఁ బూనుఁడుం
గొప్పు విడంగ గబ్బిచను గుబ్బలు గుల్కఁ బదంబు మెట్టియ
ల్చప్పుడుమీఱఁ జేరి శచి చయ్యన నాథుని కేలు వట్టినన్. 24

చ. విడువిడు పట్టరాకు మలివేణియటంచును జాతికెంపురా
కడియపు కేలు ఘల్లురనఁగా విదిలించి సురేంద్రుఁ డల్కతోఁ
జడియక పూవుఁబోఁడి బలశాసన దూతను జంపనీతియే
వెడలఁగ ద్రోయుఁడన్న సురవీరుఁడు నట్లయొనర్చి నివ్వెరన్. 25

చ. గురునిముఖంబు సూచి శతకోటిని నిన్నను మొన్ననోకదా
గురుభుజశక్తియుక్తి బలిఁగూలిచి వచ్చితి నేఁడు వచ్చె నే
వెరవున హెచ్చెనీబలము విక్రమ మన్నను శుక్రసేవచే
దొరకెను వాని తేజమిఁక దుస్సహ మింద్రదొలంగు మీవనన్. 26

సీ. రంభోరురంభాది గంభీరపుంభావ సంభోగ సంభూతసంభ్రమములు
శృంగార భృంగాళి రంగాపెతుంగాబ్జ గంగాతరంగావగాహనములు
పారావతారావధీరారి వారావతైరావతారోహ గౌరవములుఁ
బాలానిలాలోల జాలావళీలాస్య లీలావనాలోల ఖేలనంబు
తే. లెటుల విడఁజాలెనొకొ దైత్యేంద్రుదాడి
కోడి దివివీడి శచిగూడి యుర్విసేరె
నడుగు చూపరి జడదారి యొడయ నింటి
కోడి కోడిగములవేల్పు ప్రోడ యపుడు. 27

తే. పరఁగఁగలకొద్ది సురలకుఁ బంచియొసఁగఁ
జాలువృత్రారి యగురాజు మూలఁబడిన
బలితమయ్యె విరోచన ప్రభవ తేజ
మమర గాఢతర స్ఫూర్తి నపనయించి. 28

శా. ఈలాగింద్రునిఁ బాఱఁద్రోలి బలితా నేకాతపత్రంబుఁగాఁ
ద్రైలోక్యం బటులేలుచుం గృతమరుత్తాప ప్రతాపంబుతోఁ
భూలోకాధ్వర భాగముల్ గొనుచు నంభోజాక్షుసంప్రీతిగాఁ
జాలాజన్నము లాచరించె గుణియై శాస్త్రోక్తమార్గంబునన్. 29

మ. తళుకు స్మత్తైపుఁ గొల్వుకూటమున సిద్ధాసింగపుంగద్దెపైఁ
గొలువైయుండె సురాసురాదులు కెలంకుల్జేరి సేవింపఁగా
బలిదైత్యుం డొకనాఁడు వైభవమెలర్పం జామరగ్రాహిణీ
కలనిక్వాణ కరాగ్రకంకణఝణత్కారంబు తోరంబుగన్. 30

తే. అప్పుడొక చారుఁ డేతెంచి యసురనాథ
నీకు జయవెట్టుచున్నారు నిఖిలజనులుఁ
గోడస వల వెండు హిమగిరికూటమునను
గంటి నొక్కవిశేషంబుః గన్నులార. 31

సీ. అతిఘోర గహనమధ్యమున వర్తించుచో మేఘంబులోని క్రొమ్మెఱుఁగు కరణిఁ
జలికాలమున జలాశయమున నుండుచోఁ గొలనిలో రాయంచకొదమపగిదిఁ
గడగిపంచాగ్నుల నడుచక్కి నిలుచుచో లలితమాపసిఁడి సలాకజోకఁ
బుడమిఁ బాదాంగుష్ఠమున నెలకొన్నచోఁ బోఁదులోలేఁదిఁగె బాగుమీఱఁ

తే. జిలుకవలెః గోయిలవిధాన ఫలముపర్ణ
ములు మెసంగుచుఁ గొన్నాళ్లు జలము మొదలు
గ్రోల కిప్పుడు రత్నపాంచాలి లీలఁ
దపము సలిపెడు సురమాత దైత్యనేత. 32

క. అని విన్నవించినప్పుడె, విని చిన్నంబోయె దైత్యవీరుఁడు మదిరో
జనచేసి యొకయుపాయము, గని దైత్యులఁ బంప వారు గానిమ్మనుచున్. 33

తే. పరఁగ నిరువదియైదేండ్లప్రాయ మలరు
విప్పుగన్నులుఁ ద్విజసవిగ్రహములుఁ
గలుగు వేల్పుల రూపము ల్గాంచి తత్త
దుచితవస్త్రాభరణ శస్త్రనిచయ మూని. 34

వ. అంత.

చ. జడనిధి నీవహీనగుణ సంగ మెఱుంగవు హేమచేలికిం
బడుచు నొసంగి దుర్విషము భర్గున కిచ్చితివంచు నవ్వి దా
పడుచు నొసంగె భర్గునకు భాసురకీర్తి హిమంబు పేరిటం
జడిగొననొప్పు నత్తుహిన శైలముమీఁదికిఁ బోయియచ్చటన్. 35

మ. చరణాంగుష్ఠము నేలనూఁది భుజము ల్సారించి భూరేణుధూ
సరితానీలజటాభరంబు గుదులన్సంధించి మోమెత్తి యం
బరమున్చూచుచు శ్వాసవాయువుల నిర్బంధించి యత్యంత దు
స్తరమైనట్టి తపంబు సేయు నదితిం దర్శించి వే మ్రొక్కుచున్. 36

శా. తల్లీ యేల తపంబు చేసెదు నవోద్యానస్థలీ మల్లికా
వల్లీజైత్రము నీదుగాత్రము వనావాసైకపాత్రంబుగా
నిల్లీల న్నొగిలింప న్యాయమగునే యేపాటిదీనం ఫలం
బిల్లీపాటిని జేరు మోసమగునుమ్మీ దానవు ల్వాచినన్. 37

చ. తనువుగ్రుశింపఁ జేయునది ధర్మము గాదని పెద్దలాడఁగా
వినివినియుండి యేటికి వివేకము లేక తపంబు సేయఁ బూ

నిననిను నేమనంగలము నేరము లెంచఁగరాదు గాని యో
జనని యభీష్టమొందుటకు సాధ్వులకుం బతిభక్తి చాలదే. 38

తే. ప్రాణవిభుఁబాసి యతిథిసపర్య ద్రోసి, బంధువులరోసి పుత్త్రులఁబలుచఁజేసి
యట్టిజిగిడీసి యిట్టి కారడవి డాసి, గాసిఁ జెందఁగ సిందేమి గలిగె వాసి. 39

ఉ. అమ్మరొ నిన్నుఁబాసి తృణమైనను రిక్తగృహంబునందు మే
మెమ్మెయి నుండువార మట నెందఱు గల్గిన నీవులేనిగే
హమ్మది యేల బోద మిపుడాలయసీమకురమ్ము మావిచా
రమ్ముడిగింపు మింపుగను రక్ష యొనర్పుము దీర్పుమాపదల్. 40

క. రోగి దరిద్రుఁడు పరదే,శాగతుఁడుం దల్లిఁజూచి యానందించు
న్భోగము భాగ్యము రాజ్య, శ్రీగలవారలకు వేఱె చెప్పఁగవలెనే. 41

క. అని యెన్ని విధంబులఁ దె,ల్పిననించుక వినకయున్న బెదరించుచు న
ద్దనుజులు భీషణరోషం,బున నిజదంష్ట్రికల నగ్గిఁ బుట్టించుటయున్. 42

మ. అమితంబై యదివేఱు వహ్నిగతి దైత్యశ్రేణితోఁగూడ ద
గ్ధముచేసె న్శతయోజనోన్నత మహాకాంతార మంతన్ రమా
రమణప్రేరిత చక్రరక్ష నదితిం బ్రాపింపదయ్యె న్విచి
త్రమె నిష్కారణ వైరికార్తి హరిభక్తక్షేమము న్భావరా. 43

మ. హరిభక్తాగ్రణి యున్నచోట హరిభాషాధీశరుద్రాదులుం
దురు దుష్టగ్రహరోగ వహ్నిభయను ల్దూరంబులౌ లక్ష్మిను
స్థిరయైనిల్చు విపద్దశ ల్దొలఁగుఁ దద్దేశంబు కాశీగయా
ద్యురుపుణ్యస్థలకోటికెక్కుడనఁగా నొప్పు న్జగద్ధేయమై. 44

క. కానం దన నెమ్మదికొల, కానందము మీఱ విష్ణుహంసము సువివే
కానందమ్మున వలిమల, కానం దపమూను నదితి గనియె శుభంబుల్. 45

తే. అదితి యారీతి దివ్య సహస్రవర్ష,ములు నిరాహారయై ఘోరముగఁ దపంబు
సేయ రక్షోసురేంద్ర దైతేయదాన,వాళి భీతిలె సురపాళియలరె నంత. 46

సీ. కలిమిచిల్కల కొల్కి గబ్బిగుబ్బలగట్టితన మెఱింగిన యురఃస్థలము మెఱయఁ
గలికి జక్కవపిట్టకవఁగూర్చ విప్పంగ దరమైన కనుదోయి దయదలిర్ప
నసురలచావంచ యునుఱులు మెసవంగఁ దూకొను నైదుకై దువులు పొదల
నొఱపైన కటితటి నొఱకువచ్చుపదాఱు వన్నె దుప్పటి వింత వన్నె మీఱఁ
తే. గమలగర్భేశముఖులిరుగడలనడువ, జయజయధ్వానముల యోగిజనము పొగడ
గరుడవాహనమెక్కి శృంగార మమర, నమరమాతకు శౌరి ప్రత్యక్షమయ్యె.

ఉ. వశ్యలలాటజూటతటపాటలసూచిత రాగచంద్ర స
ద్వశ్యకృతోపగూహనపదశ్రితపన్నఖతారుఁ డభ్ర సా

దృశ్య శరీరుఁ డచ్యుతుఁడు దృశ్యుఁడుగా ముదమంది కశ్య పా
దృశ్యవలగ్న యిట్లనినుతించె నిజోచిత వాక్యవైఖరిన్. 48

ప్రాకృతసీసము.

ళచ్ఛిత్థణాహేయ లలి అ హత్థపయోఅ పొమ్మలోఅణలోఅపూఅణిజ్జ
ఖఅవర ఆణేఅ గఅరాఅరక్ఖ అ[1]ఖ అరఖిందు సిఖి అరఅణి ఆస ?
[2] ఈసరజణఅ మహేసరభ అణిజ్జ దిక్కమజాహ? తెల్లొక్కణాహ
పుణ్ణమి అంకలావణ్ణస్స మందరఖి ఇధరధారఅ కిసణవణ్ణ

తే. భ త్తకామి అఫలదాణపారి ఆఅ, యాయయూయ జణజ్ఝేఅ యాయరూఅ
వాసుదేవ సఆణంద వణఅ ణేహ, [3]కి త్తణిజ్జణవ హీన్నరఖేఅ? దేఅ. 49

తే. అనుచు నప్రాకృత చరిత్రయైన యదితి, ప్రాకృతోదితవైదగ్ధిఁ బ్రస్తుతింపఁ
బ్రాకృతగుణ వ్యతీతుండు భక్తసులభుఁ, డైన ప్రహ్లాదవరదుఁ డాహ్లాదమునను.

తే. మొలకనవ్వులఁ జికిలివెన్నెలలుగాయఁ, గాయమెంతయుఁబడలెనుగాయటంచు
నతిపవిత్రకరంబున నదితిమేను, నిమిరి నీవాంఛితంబేమి నెలఁత యనిన. 51

క. స్వామివి జగములకంత, ర్యామివి జనములకు జపిత కర్థమొసంగే
సామివి భక్తులకంతిక, గామివి నీ వెఱుఁగనట్టి కార్యము గలదే. 52

క. ఐన న్వినుపించెద విను, శ్రీనాయక మత్తదైత్యసేనలచే నా
సూనులు వసూనులై హరి, సూనుప్రభృతులును దలఁకఁ జూడంగలనే. 53

క. దితిసుతుల సంహరింపక, యతులితమైనట్టి వారి యైశ్వర్యము నా
సుతుల కొసంగుము చాలును, దితిజులు నాసుతులుగారె దీనశరణ్యా. 54

తే. అనిన నెంతయు మెచ్చి మాయమ్మ వౌదు, వదితియనికౌఁగిలించి దైత్యారియనియె
సవతిబిడ్డలయందు మత్సరములేని, యపుడె నీసాటిగలరె యీయఖిలమునను.

చ. తనసుతులం బరాత్మజులఁ దద్దయుఁ బ్రేమఁ దగన్నమంబుగాఁ
గనుఁగొను పుణ్యమూర్తులకుఁ గల్గదు నందనశోక మింక నీ
తనయుఁడనై జనించి బలిదర్పము మాన్చి తదీయలక్ష్మి నీ
తనయులకిత్తు నీతి నయధర్మవివేకముగాఁగ నాపుడున్. 56

---

1 ఖిందసింఖయరణీయయాస. 2 యాసకజణయ. 3 కి త్తణిజ్జవయహీన్నరఖేయదీయ.

ఛాయ. లక్ష్మీస్తనాధేయ లలితహస్తపయోజ పద్మలోచనలోకపూజనీయ
ఖగవరయానేయ గజరాజరక్షక............
ఈశ్వరజనక మహేశ్వర భజనీయ......త్రైలోక్యనాథ
పూర్ణమృగాంకలావణ్యాస్య మందరక్షితిధర ధారక కృష్ణవర్ణ
తే. భక్తకామితఫలదాన పారిజాత, యాయజూక జనధ్యేయ (జ్ఞేయ) యాగరూప
వాసుదేవ శతానంద వనజనాభ, కర్తనీయజనీ......

క. ప్రతిరోమకూపభాసుర, శతపత్త్రభవాండకోటి సాహస్రుఁడ వీ
వతిలోకచరిత్రుఁడ వే, గతిగర్భమునన్ భరింతుఁ గమలదళాక్షా. 58

మ. అనిన న్నీ వనుమాట నిక్క మదితీ యైనన్ రహస్యంబు నీ
కు నెఱింగించెద నాదుభక్తులు విరక్తు ల్యోగసక్తు ల్బుధీ
జనరక్తు ల్పితృభక్తియుక్తులు పరేశ్వ్యాయుక్తు లాచారవ
ర్ధనయుక్తు ల్సతులు స్మరింతురు ననుం దథ్యంబు సాధ్వీమణీ. 59

ఉ. నీవు సమస్తభూతహితనిర్మల చిత్తవు పుణ్యశీలవుం
గావున నన్నుఁ బుత్త్రునిగఁ గాంచెద వంచును గంఠమాలికన్
శ్రీ వెలయంగ నిచ్చి దయచే నభయంబు నొసంగి దేవతా
సేవితుఁడై వికుంఠపురిఁ జేరె సరోరుహనాభుఁ డంతటన్. 60

తే. అదితి యింటఁ బయోవ్రత మాచరించి, భర్తృసంగతి సౌఖ్య సంపదలఁ బొదల
నెలమసలె వెల్లజిగి గల్లములనెదిర్చి, నెలమసలె నెలల్ దొమ్మిది నిండెనంత.

తే. కంజనేత్రుఁడు శుక్లపక్షంబునందు
శ్రవణమున ద్వాదశీదినమునవిజయ
యనుముహూర్తంబునందు మధ్యాహ్నవేళ
నదితికి జనించె వామనుండగుచు నపుడు. 62

తే. కురిసెఁ బువ్వులవానలు మెఱసె దిశలు, విరిసెఁ గావిరి దుందుభుల్మోరసె దివిని
దొరసె గంధర్వగాన మచ్చరలయాట, నెరసె జగముల వేడుక ల్బెరసెనంత.

మ. మణికోటీరము నక్రకుండలములు న్మాణిక్య కేయూరకం
కణకాంచీకటి సూత్రహేమవసనగ్రైవేయమంజీరము
ల్ఫణిభోగాభ చతుర్భుజంబులు దగ న్భాసిల్లులోకైకర
క్షుని న్వామనుఁ జూచి కశ్యపతపస్యాశాలి హృష్టాత్ముఁడై. 64

క. పటుభక్తి మ్రొక్కి యంజలి, ఘటియించి నుతించె వికచకైరవవేళా
నటధూర్జటి చరణకటోత్కటక ఫణీంద్రానుకారి గంభీరోక్తిన్. 65

మ. రవికోటిప్రతికోటి తేజము శరద్రాకేందు బింబాస్యముౕ
ధవళాంభోరుహ లోచనంబులు సుధాదధ్యన్న హస్తాబ్జము
న్నవలావణ్యవిశేషముం గల నినుం దర్శింతు ధన్యుండనై
శివముల్గంటి దయాచితాంఘ్రియుగళీసేవామనా వామనా. 66

క. అనిపొగడ నీకు మేలగు, జనకా మీయందు రెండుజన్మంబుల నేఁ
దనయుఁడ నైతిని మీాదం, దనయుఁడనై మీకు వాంఛితం బొనఁగూర్తున్. 67

తే. అనుచుఁ దనరూపుమాటి యవ్వనజనాభుఁ
డర్భకునిలీలఁ గాపుకాపనుచుఁ బొరఁ

నెన్ని నేర్చితి వనుఁగన్న చిన్నితండ్రి
యనుచు ముద్దాడుచును దల్లి యక్కుఁజేర్చె. 68

మ. అలరున్నూనెఁ దలంటు గందము నలుంగందంబు పన్నీటిచేఁ
జలకంబున్నను జల్వపొత్తులును రక్షారక్ష యుయ్యాల పా
టలు చక్రద్రావుడు లెంతసంతసము పుట్టంజేసె సృష్టిస్థితి
ప్రళయాపాదికి దైత్యభేది కదితీభాగ్యంబు దానెట్టిదో. 69

క. ముజ్జగము లుజ్జగింపని, బొజ్జగదల పాదపద్మముల జిగిజాళ్వా
గజ్జెలు మెరయఁగ పజ్జల, హజ్జలిడుం గుజ్జు తల్లి యానందింపన్. 70

క. విద్దెము విద్దెమటంచు, స్సద్దియ లిరుగేలనూన ముద్దులకొడుకు
న్విద్దెములు సేయుఁ దళుకుం, గద్దఱిచెక్కులను మద్దికాయలు గదులన్. 71

క. ఉపనయనము గలవేలుపుఁ, దపసులు విధిముఖులు రాఁగఁ దనయునకుందా
నుపనయనము సేయఁగఁ గశ్యపముని సమకట్టె సకలసంభ్రమ మలరన్. 72

మ. అలరుందావులు ధూపవాసనలు దూర్యారావము ల్పెండ్లిపా
టలు మాణిక్యపుఁ దోరణంబులును గాటంబైన యావెండ్లిపం
దిలిలో మానులు సుట్టుకొన్న మణివేదిక్ హేమపీఠంబుపై
నలరారెం బితృమధ్య భాగమున మాయావామనుం డయ్యెడన్. 73

సీ. తపనుఁడు సావిత్రి నుపదేశ మొనరింప బ్రహ్మసూత్రము బృహస్పతి ఘటింప
జనకుఁడు పచ్చనున్నని ముంజి మొలఁగట్ట నవని యొసంగఁ గృష్ణాజినంబు
శంబరధారి దండంబు కేలనమర్పఁ బ్రేమతోఁదల్లి కౌపీనమొసఁగ
పాథోదపద మాతపత్రంబు సవరింప నలినగర్భుఁడు కమండలువుఁగూర్ప

తే. సప్తఋషులు పవిత్రముల్ శారదాంబ
యక్షమాలికయీయఁ జెల్వయ్యె మిగులఁ
బ్రణతరక్షా విచారి సద్భక్తహృదయ
పద్మసంచారి వామన బ్రహ్మచారి. 74

శా. అక్షీణం బగునట్టికల్మిగల మాయావామనుం డంతటక్
యక్షేశార్పిత పాత్రగైకొని కులాఖ్య ల్సెప్పుచుక్ మ్రొక్కి తా
'భిక్షాందేహి' యటంచువేఁడ గిరిజాబింబోష్ఠి వెట్టె న్మణీ
భిక్షం బంచల వీక్షణాంచలములం బెంపారు లేనవ్వునన్. 75

తే. అంతఁ గ్రమమున శారద యదితి సప్తఋషిపురంధ్రులు శచియు దిగీశసతులు
వెట్టు బంగారు భిక్షంబుబియ్యమ్ము మఱి, పగిది మించె బృహస్పతిభట్టు చెంత. 76

క. తాలిమిమీఱఁగ నెప్పటి, మాలిమితో దేవగురుఁడు మంత్రము దెలుప
న్వేలిమి సేసె మృగాంకుని, మేలిమిగను రక్షయిడె సుమేధుఁడు నుదుటన్. 77

క. రతిపతియహితునిసతి ఖా, రతి జతమై కంకణము లొరయ ముత్తైవులా
రతిమెత్తిరి వామనునకు, రతిబోటుల పాటతేట తాలుగరంగన్. 78

మ. పరమేశాన పయోజసంభవులు దిక్పాలుర్ క్రమం బొప్పఁగాఁ
బరమాహ్లాదము మీఱ నొండొరులు పైపై నిచ్చుపట్టాంశుకా
భరణశ్రేణులు కేలఁ గైకొని సభాభాగంబున న్నిల్చి సు
స్వరుఁడై దేవగురుండు వీఁడుచదివె న్సర్వాగమ స్ఫూర్తులన్. 79

వ. ఇవ్విధంబునఁ గశ్యపబ్రహ్మ సకలబ్రహ్మర్షి సమేతుండై తనూజాతు నుపనీతుం గావించి దిగంతరాగత శిష్టజన వ్రాతంబుల నభీష్ట మృష్టాన్నంబుల దక్షిణ తాంబూలంబుల సంతుష్టులంజేయుచు మహోత్సవ దినచతుష్టయంబు గడపె నంత. 80

చ. బలి జగదేకదాత యని పల్కఱు భూమిసుధాశనోత్తము
ల్పలుక ముదంబుతో విని సుపర్వమనోరథ సాధనోద్యమం
బలర మృషావటుండు బలి యాచనసేయుటకై నివేశము
న్వెలువడె నింక నెవ్వరోరు వేఁడనివారలు వేళవచ్చినన్. 81

తే. కురిసెఁ బువ్వులవానలు మెఱసెదిశలు
విరిసెఁ గావిరి దుందుభుల్మొరసె దివిని
దొరసె గంధర్వ గాన మచ్చరలయాట
మెఱసె జగములు వేడుకఁ బొరసె నపుడు. 82

సీ. ఒకవింతహరువైన యూర్ధ్వపుండ్రంబుపైఁ బెట్టినమేథావిబొట్టు దనర
నీలంపుటానిగన్నెగలీను సిగగంటు నవరత్నఖచితకుండలము లమర
నవమైన కృష్ణాజినముతోనున్న మెలిగొన్న ధవళయజ్ఞోపవీతంబు మెఱయ
ముప్పేటఁ బెనఁగొన్నముంజి పచ్చనిగోఁచి వెలిపట్టుపంచయు మొలఁ దనర్ప
తే. మణిపవిత్రము దండకమండలువులు
గొడుగు పావాలు పాత్రిక బెడఁగుమీఱఁ
బసుపుఁబూసిన టెంకాయఁ బాణిఁబూని
వామనుఁడు వచ్చె బలి యజ్ఞవాటమునకు. 83

తే. కపటవటు దివ్యతేజః ప్రకాశనంబుఁ, గాంచియప్పుడు విజ్ఞానఘనులు మునులు
లేచి కరములు ముకుళింపఁ జూచి శుక్రుఁ, డసురవల్లభుతోడ నేకాంతమునను.

మ. అదిగోఁజూచితె బ్రహ్మచారివలె దైత్యారాతి యేతెంచె న
త్రిదశాధ్యక్షున కెల్లసంపదలు నెంతే ప్రేమతో నీయఁగా
నదితీగర్భమునం జనించె నితఁడే మర్థింప నీ వీయఁగా
మదిలో నెంచకు మాయ నెంచినను సామ్రాజ్యంబు లేదింకిటన్. 85

తే. ఆత్మబుద్ధి సుఖంబిచ్చు నంతకన్న, గురువుసెప్పిన సద్బుద్ధి పరులబుద్ధి

కొదవ దెచ్చును స్త్రీబుద్ధి కులముఁ జెఱచుఁ, గాన నాబుద్ధివిని సిరు ల్గనుము నీవు.

మ. అనినన్ ధర్మవిరోధ మిట్లనుట గాదాచార్య వేదార్థవి
జ్ఞను లేదేవునకుం బ్రియంబుగ నొనర్పం జూతు రశ్రాంతమున్
ఘనయాగంబుల నట్టిదేవుఁ డిట సాక్షాత్కారమై నిల్చి వేఁ
డిన బ్రాణంబులు నిత్తుఁ బ్రాణములకంటెన్ హెచ్చు త్రైలోక్యమున్. 87

క. అఘటనఘటనాసామ, ర్థ్యఘనుం డీశ్వరుఁ డతండు దలఁచినకార్యం
బుఘటింపకున్నె యీలో, నఘహర మగు గీర్తిఁగాంచు టర్హము సుమ్మీ. 88

తే. శిబి దధీచి విరోచను ల్చిత్రముగను, యాచకులకిచ్చి రట యంగ మట్టికీర్తి
మెఱుఁగ లేనట్టినాదాన మేమి యనుచుఁ, గుందుచుండుదు నపిదొరకొనదె నేఁడు.

వ. అనిపలుకుచున్న సమయంబున. 90

సీ. వివిధదేశాయాత విద్వన్మిథఃకృతాలఘుశాస్త్రవాదకోలాహలంబు
నవనతత్తత్క్రియాశంక్యుపద్రష్టృ సాధూత్తరార్పణదక్ష హోతృకంబు
మహిషీవచస్సత్య మహిమజ్వల త్త్రివర్గ్యక్షీర శిఖిశిఖాక్రాంత నభము
ధూమగంధిల వపాహోమవేళా సర్వజనక్లృప్త కరతాళ సంకులంబు
తే. ఖదిరబిల్వాదియూపయుక్తంబు రక్ష, పశుపక్షీంద్రచయన విభ్రాజితంబు
నగుచు మించుబలీంద్రుని యశ్వమేధ, యాగశాలకువచ్చె మాయావటుండు. 91

శ్లో. దదాతు లక్ష్మీం తవలోకనాథో, వశంగతేంద్రస్య జగద్ధితస్య
సంప్రాప్తభార్యస్సుత లాభ తాంచ, భవా న్వదాన్యోపి బలే సురాణాం. 92

క. అని యుభయార్థంబుల దీ, వనతోఁ డెంకాయ యొసఁగ వామనుచేఁ గై
కొని బలి వటుని వరాసన, మునని డి తగనర్ఘ్యముఖ్యపూజ లొనర్చెన్. 93

క. ఒనరించి ధన్యమయ్యెం, జననము పుణ్యుండనైతి నవఫల మొదవె
న్నినుసేవించితి గావున, ననఘా నీవాంఛఁ దెల్పు మది చేకూర్తున్. 94

వ. అనిన దంభడింభకుం డిట్లనియె. 95

సీ. చక్రపాణి జయించి సకలలోకము లేలె ఘనశక్తిని హిరణ్యకశిపుఁడాది
గణనీయసకలసద్గుణరత్నరాశియై యలరారెఁ బ్రహ్లాదుఁ డంచు వెనుక
ద్విజవేషములఁదన్ను వేఁడు వేలుపులకుఁ దను వొసంగెను విరోచనుఁడు మున్న
గరుడవాహప్రీతిగా శతక్రతువులు చేసినాఁడవు సర్వజేతవగుచు
తే. ననుచు వామనుఁ డెంచి యో దనుజనాథ, తపము సేయుటకై పదత్రయధరిత్రి
నడుగవచ్చితి యోగ్యుఁడ నంతమాత్ర, మిచ్చి యంపింపుమనిన బలీంద్రుఁడనియె.

మ. అనఘా కల్పమహీరుహోత్తమము దాయంబోయి కారాకు వేఁ
డినజాడ న్ననునేమివేఁడితివి కంటే నాదుసామ్రాజ్యమున్
ధనము ల్ధాన్యములుం దుకూలములు రత్నంబుల్ యథేష్టంబుగా
నొసగూర్తు న్గొను నన్ను వేఁడుజనుఁ డన్యు న్వేఁడఁగాఁ జెల్లునే. 97

వ. అనినఁ జతుర వచనరచనాపటుం డగు కుహనావటుం డిట్లనియె. 98

చ. అడిగినవారిఁ జూచిన భయంపడి వెల్వెలఁబాఱుమోముతో
జడియక యాదరించుచుఁ బ్రసన్నుఁడవై యభిలాష మేమియుం
చడుగుచు ముందుగా నడిగినందుల కిచ్చుగ నిత్తునంటి వీ
యెడ నినుఁబోలుదాత గలఁడే త్రిజగంబుల నెంచిచూడఁగన్. 99

మ. అమరారీశ్వర బ్రహ్మచారులకు రాజ్యం బేల కాంక్షించుమా
త్రము భూమిం దయసేయు మేఁదప మొనర్పం బోయెద న్స్వల్పదా
నముచే నేమిఫలం బటంచనకు నానాదానము ల్పాపమా
త్రమహీదానముఁ బోలదందురు సుమీ తర్కంబు లింకేటికిన్. 100

మ. అవనీదాన మహత్త్వముం దెలియలే రంభోజగర్భాదులు
న్వివరింతు న్వినుసత్కుటుంబినికిఁ బృథ్వీదానముం జేసిన
న్భవపాశంబులఁ బాసి మోక్షపదవి న్బ్రాపించు హత్యాదిపా
పవిముక్తుం డయి యెట్టి మూర్ఖుఁడును జిత్ప్రావీణ్యమేపాఱఁగన్. 101

తే. విప్రవరునకుఁ దూమెఁడు విత్తనముల, నేల యొసఁగిన ఫలము వర్ణింతు వినుము
లోకపావని యగు గంగలోనఁ ద్రిదిన, మజ్జనము సేయు ఫల మగు మనుజులకును.

క. చెలఁగుచు నిద్దుము విత్తన, ములనేల కుటుంబి కొసఁగు పుణ్యాత్మునకు
న్గలుగు న్శతహయమేధం, బులు గంగాతటిని జేయుపూర్ణఫలంబుల్. 103

ఉ. పుట్టెఁడు విత్తనంబులకు భూమివిశిష్టున కీయఁజాలు నా
పట్టపుదాతకుం గలుగుఁ బంకజనాభు పదాంబుజంబునం
బుట్టిన యేటిచెంతఁ బరిపూర్ణముగా హయమేధ మాది యై
నట్టి మఖంబులు న్శతసహస్రములు న్ఘటియించు పుణ్యముల్. 104

క. కలదొక యితిహాసం బిం, దులకు న్వినుపింతు వినుము దురితము దొలఁగు
న్గలుగును భూదాన ఫలం, బలఘుతరం బగుచుఁ ద్రిభువ నైకవదాన్యా. 105

సీ. మును బ్రహ్మకల్పంబునను భద్రమతియను విప్రోత్తముఁ డొకండు వేదశాస్త్ర
నిపుణుఁడు గలఁ డాతనికి భార్య లాఱువ్వురు నందను లిన్నూటనలువదిగురు
గల రతఁ డత్యంత కష్టదారిద్ర్యుఁడై కుడువఁగూడును గట్టఁ గోకలేక
వగనొంది వేసరి వసుమతి దానంబు గావింప కీలేమి పోవ దనుచుఁ

తే. గోరి కౌశాంబిలోన సుఘోషువలనఁ, బంచహస్తావనిఁ బ్రతిగ్రహించి విష్ణు
భక్తున కొసంగి సకలసంపదలఁ బొదలి, వెనుక మోక్షంబుగనె వింటివే బలీంద్రా.

తే. కాన భూదాన మొసరించుకంటె నధిక
మైన దానంబు లేదు నే నడిగినట్టి
పుడమి మూఁడడుగు లొసంగి భువనమహిత
యశముఁ బుణ్యంబుఁ గైకొనుమన్న నలరి. 107

శా. హేమస్థాధరసుస్థిరుండు బలిదైత్యేంద్రుండు వింధ్యావళీ
వామారత్నము రత్నకుంభజలము ల్వంపన్ స్పృహావామన
శ్రీమత్పాదయుగాభిషేచన మొనర్చె న్బ్రహ్మరుద్రాదు లో
హో హా మేమ గనలేనికీర్తిఁ గనె దైత్యుం డంచుఁ గీర్తింపఁగన్. 108

క. క్రవ్యాద విభుఁడువామన, దివ్య శ్రీపాదపద్మ తీర్థంబు శిర
స్సేవ్యము గావించి బుధ, స్తవ్యమతిని ధారవోయు సమయమునందున్. 109

తే. వామనుఁడు దర్భగిండిలో వారిధార, కడ్డమైయున్న శుక్రుని యక్షిఁ బొడువ
మిట్టిపడి కన్ను వోయిన లొట్టవోయె,ననుచు నవ్వుచుఁ జేసాచియడుగుటయును.

క. క్షమ మూఁడడుగులు బలియు, త్తమభక్తి "సదక్షిణం సతాంబూలం తు
భ్యమహం సంప్రదదేదం, నమమ" యనుచు ధారవోసె నలినాక్షునకున్. 111

మ. పెరిగె న్వామనుఁడంత దంతిపొడవై పృథ్వీధరం బంతయై
శరదంభోరుహమిత్రశీతకర నక్షత్రగ్రహస్వర్మహా
స్ఫురితుండై జనలోక మవ్వలిజగంబు న్సత్యము న్మించుచున్
హరి దంతంబులు నిండి మెండుకొనె నత్యాశ్చర్య మేపారఁగన్. 112

సీ. పద్మరాగప్రభా భాసమానకిరీట మరవిందజాండకర్పరము నొరయ
శతయోజనాయత శతపత్రపత్రజైత్రము లైన విపులనేత్రములు మెఱయఁ
బరిపూర్ణ చంద్రబింబ సహస్రవిస్మృతం బగువోము మందహాసంబు దొరయ
దశదిగంతవ్యాప్త తతబాహువులు శంఖచక్రాది వివిధశస్త్రములు నెరయ
తే. కవదోనలు నక్రకుండల కౌస్తుభములు
వైజయంతియు లక్ష్మి శ్రీవత్స కాంచ
నాంబరము లొప్ప బ్రహ్మాండ మనెడు భరణిఁ
కస్తురియుఁబోలెఁ దగెఁ ద్రివిక్రమవిభుండు. 113

మ. హరి యీరీతిఁ ద్రివిక్రమాకృతిని బ్రహ్మాండంబునన్ నిండి యా
వరణాంగంబుల సర్వలోకములు మించన్ బ్రహ్మరుద్రాది ని
ర్జరు లగ్గింపఁగ నందముఖ్య సుభటవ్రాతంబు సేవింప దు
ర్భర తేజంబున రాజిలన్ బలి కృతార్థంమన్యుఁ డయ్యెన్ మదిన్. 114

వ. అపుడు. 115

శా. వినుఁ డోహో జనులార విష్ణుఁ డొకఁడే విశ్వాధికుం డాద్యుఁడుం
గనుఁగొన్నారె కదా మహామహిమ మింకన్ భక్తితోఁ గొల్వుఁడీ
యనుచుం జాటుచు జాంబవంతుఁడు సముద్యద్భేరి మ్రోయించుచున్
వినరా నిర్వదియొక్కమా ర్వలగొనెన్ విష్ణున్ విరాడ్విగ్రహున్. 116

మ. అరవిందాయతనేత్రుఁ డంతట నతుల్యంబైన త్రైవిక్రమ
స్ఫురణన్ మించఁ బదాంబుజం బొకటిచే క్షోణీస్థలిం గొల్చి యం

బరమార్గంబున నొక్కయంఘ్రినిడఁ దత్పాదాంబుజాంగుష్ఠశ్రీ
ఖరదివ్యన్నఖరంబు సోఁకి పగిలెన్ గంజాతజాండం బొగిన్. 117

గంగావతరణ వచనము. ఈక్రమంబునఁ ద్రివిక్రమ ప్రసారిత వామచరణాంగుష్ఠ నిష్ఠురనఖర శిఖావిఘటిత బ్రహ్మాండ కరండోపరి పరిజనితరంధ్ర నీరంధ్ర నిరర్గళ దనర్గళ మధుర శిశిర పాండుర లఘుతర గురుతర ప్రభావాభరణ బహిరావరణ వారిపూర్ణంబు యోగిమనఃకమల సంతత సంచరణంబును లక్ష్మీకుచ శాతకుంభ పూర్ణకుంభ సంభావిత నవపల్లవాచరణంబును నగు హరి చరణంబునం దొరంగి తరంగితంబై రథాంగధర పదప్రక్షాళనంబున నభంగురతరప్రభావంబును లోకైక పావనంబును బ్రహ్మహత్యాది పాపాపనోదకంబు నగుచు నప్పావనోదకంబు కంబుధరచరణాంబుజ మరందంబు చందంబున నంబుధరవర్ణపదనఖ సాంద్రతర చంద్రికలయందంబున దనుజారిపదంబు దిగజాఱి గగనకాయమాన సూనమాలికల పోలికల ముక్తికలకంఠ కంఠీకాకంఠమాలికలలీల నాలోలవాతూల జాలంబుల బహుధారారూపంబులై సత్యతపోజనమహస్వర్లోకవాసి బ్రహ్మబ్రహ్మర్షి సనకాదియోగీంద్ర వైభ్రాజికధుర్యవసప్తర్షి శ్రేష్ఠవందితానందితస్తుత స్నాతాంతర్గృహీత కమండలు పరిపూరితంబై గాయమాన గంధర్వగజరాజగామినీగాన ద్రవన్మహేంద్ర నగరచంద్రశాలికాకాంతచంద్రకాంత నిరంతర ప్రవజ్జలధారానుగతంబును బరిసరహరిహయపురవర మరకతమణిమయ భవన సురుచిర రుచిరచిత శైవాలవల్లికావేల్లితంబును వలనిశాటపాటన పటుపుటభేదన నాటకశాలికా నటనటదప్సరః కుటిలాలకాపదపుట కరటత్కటక మురజ వాదిత్ర నాదాచ్ఛాదక వలభి పతనవేళా ఘుళఘుళారావసంకులంబును నందనవనపాదపవిటపసంసక్త నిజసలిల కణ ద్విగుణిత కుసుమజాలకంబును విస్మయాకుల ప్రేక్షమాణ గీర్వాణముగ్ధజలజేక్షణా వీక్షణస్నిగ్ధసోసూచ్యమానవలమాన మీన వితానంబును నిర్మలభర్మనిర్మిత నర్మహర్మ్యప్రాంగణ మాణిక్య వితర్దికాశయాననాయక ప్రార్థ్యమాన పురుషాయిత కేళికాననుకూల లజ్జాకుల సభ్రూభంగవిలాస విలోకనోత్తిష్ఠమాన మానవతీ వేణికాహఠాకర్షణ విశ్లథతతఇతఃపతితసహాగతమౌక్తికసూచక తత్తత్పురహూత కలధౌత శృంగారసౌధ శృంగాహతోత్పతిత జలబిందు సందోహ కందలితమందార కుసుమకోరకాలంకృత నికటతటకందుక కేళికానందబృందారకసుందరీ చికురభారంబును సుగచకోర లోచనారతిశ్రమహరణ నిపుణతరమందానిల సందానితశైత్యంబును జారణస్తూయమానంబును గిన్నర జేగీయమానంబును నిజావలోకనమాత్రసంత్యక్తబలీకృతహృత్తాప సలీలాహృత్తాపస విబుధ ప్రార్థ్యమానంబును నమరావతీపురవరపరిఖాయమానంబును జలకేళికాలోలదివిజకులపాలికా పాళికా కుచపాళి కాశ్మీర పాళికామనీయక తదీయ సౌర

భ్య ఘుమఘుమాయమానంబును శంఖబుద్బుదవజ్రమౌక్తికకుముదఫేనఖణ్డకర
కాయితతారకావారకంబును నిజనైర్మల్య నిమృష్టనిష్కళంక మృగాంకమణ్డల
గళత్సుధారస ధారాసధారా సంవర్ధమానంబును ఖంజోపరిభాగీరథీపతనవిస్మి
తానూరుసారథిస్తవనీయంబును బ్రణయకలహాదూరస్థిత నిజనీరధారాసిక్త
మృదులాంగ సంసక్తదుకూల చేలాంతరపరిదృశ్యమాన కుచలికుచనితంబబిం
బరంభోరువిజృంభమాణావలోకనోత్సుకనాయకదత్త నూతనవసనయాచమా
నవైమానికమానినీ జనజనితసీత్కారమానితంబును నవర్షవర్షప్రకర్షనిదర్శక
వలాహక పదమోముచ్యమానంబును నసమయసమయన్నిజజలబిందుతుందిలచా
తకవ్రాతంబునగుచుం వెఱగంటి దొరకు వెఱచి తనతనయు వరుణునియింట దాఁ
చి వెలవెలనగుచు మంచుమలనే మంచుగట్టులకుఁ బట్టంబుగట్టెనని నలుజడ్డిగం
బుల బిడ్డనొడ్డారించి బొడ్డుతామర దొడ్డవేల్పు పుడమిదాల్పులకు నేలికవుగమ్మని
కమ్మని కుందనంపుజిగిని దన తేజంబు మెఱయించు జేజేలవిడిపట్టున కభిషేకం
బుచేసిన తెఱంగునఁబసిఁడికొండ తుదను బదివేలయోజనంబుల పఱపున నున్న
యన్నలువపట్టణంబునఁ బోరునం దొట్టిపట్టు సాలక నలువ నలుమోములందు
వెడలునలుతొలిపల్కులనలువున నలువాకిళ్ల నలుదెఱంగులై వస్వోకసారాది
దిక్పాలకపురంబు లొరసికొని వెలువడి తనవడి బెండువడి బెడబెడమని దొరలి
పడు పెదపెదగుండ్లచప్పుడుల కులుకుచప్పుడెడనెడఁబర్వ్వలిడుజంట నలుహజ్జ
లమెకంబుల నెఱుఁగక తొడంబఱచు తెఱనొరిమెకంబులఁ గాన వెనుదవులు
గొరులతోడనరుగు మువ్వన్నెమెకంబుల నంటిపాఱు నొంటికొండ్రసందునంబడు
దున్నల పిఱుందం జనునెలుఁగులబలగంబునకుఁ జంగుచంగునం దాఁటు కన్నె
లేళ్ళ కందంద నడ్డంబగుచుఁ గోనలలోనఁ జిగురువిలుకాని కేళిందేలుచు
నదరిపాటునం జూచి యదరిపడి లేచి తమతమ క్రొత్తముత్తియపుఁ జెఱుఁ
గులచెంగావులఁ గటీతటంబుల నొకకొంగు పచ్చినునుగోటి తాఁకులం జిలుప
చిలుప నెత్తురులుగ్రమ్ము గుత్తంపుపలిగుబ్బచన్నుల నొకకొంగు నవరించి యఱ
జాఱు క్రొవ్వెదలు పువ్వులవాన గురియఁ గౌనుజడియ బెళుకుచూపుల బెగడు
కోడెజేడిసలబిత్తఱంపుటూర్పుల మృగనాభిపరిమళంబులు గుప్పళించుచు బలి
తంబులై మెలఁగు గిలుకు మట్టియల రొదలతోఁ గడలకుంజని మును తాము
కడలనిడిన తొడవులం దా లోఁగొనిన నర్పితంబులుసేయు నెయ్యంపు కర్పూర
గంధులనేర్పులకు నగుచుఁదచ్చనలాడు బృందారకకుమారులమందహాసరుచికంద
ళంబులతో సందడించుచుఁ బ్రస్రవణఝర్ఝరనిర్ఝరంబులం బ్రవృద్ధం బగుచు
గిరిశాలింగనసంగత కుంకుమపంకంబునఁ బొంకంబగు నకలంకధాతురాగంబుల
జాజువారుచుం గమలకల్హారకైరవ కువలయకోకనదాదికుసుమ సౌరభలోభ
చంచలచంచరీకచక్రాంగచక్రవాకఝుంకార క్రేంకార చంకనత్సరోవరంబులఁ

గళిందకన్యకాసరస్వత్యాదినదుల నెచ్చెలులంబోలెఁ గల్పుకొనుచు వాహంబు తెఱంగునం దుముకుచు వజ్రశైత్యంబునం గొండలుం దెగఁబాఱుచు మతంగజంబు భంగిఁ గర్పూరకదళికాకాంతారంబుల భంగించుచు భూవల్లభుశేషం బ్రతికూలతరుల నిర్మూలించుచుఁ బతిత తరు శాఖల నున్నతమ్ముం జుట్టుకొను ప్రవాహగతసర్పంబుల కుత్తుకలు రెండుచేతులం గట్టిగాఁ బట్టికొని బిట్టుల్కి చూడంజాలక మార్గంబులు వెట్టు శాఖామృగంబులం గని. కిలాకిల నగుచు మార్గగండోపలంబులపై వసియించు చెంచుమించుఁబోఁడుల వెనుకమర్లఁగా వచ్చి యదరిపాటున భుజంబులువట్టి త్రోయు తెఱంగున వెఱపించు చెంచునాయకుల నదలించుచుఁగడువడినడరు బెడబెడలకు జడిసి కడలకు నిగుడ నక్కొండగుండులంబడఁదివియుచు దను గనుంగొనిన వినిన నంటిన సీకరములు సోఁకిన పై తెమ్మెరలు దొరసిన మాత్రంబున భూతప్రేతపిశాచ శాకినీఢాకినీకూశ్మాండాదిగ్రహంబులు దమతమ విగ్రహంబులు మాని మానితవైమానికరూపంబులు పూని ధగద్ధగితమణి గణస్థగిత కిరీట కటక కేయూరహారాది సురుచిరాకల్పంబులు కల్పప్రసవ దామంబులు కనకాంబరంబులు దివ్యచందనానులేపనంబులు రతిమనోహర మనోహరాకారంబులు గలిగి దివ్యతర తేజంబులు నిగుడఁ దెగబారెఁడు కీల్జడలుం దొగతేనినగు మొగంబులు బెగడు జేడిసలంబోలు వాలుగన్నులు నిగనిగని జిగిమోవిమానికంబులు మగఱాలనేలుపలువరుస బిగిగుబ్బచన్నులు మృగరాజమధ్యంబులుఁ జిగురుటడుగులుఁగలిగి చిలుకతేజినజీరుని చిలుకుటమ్ములు ముద్దుఁజిల్కు తెఱగంటి చిల్కలకొలుకులు వేనవేలు గొల్వ భాసమాన రవికరావమానకరణ దురభిమాన మణిమయవిమానారూఢులై యచ్చరమచ్చెకంటు లిరుకెలంకుల నకలంకరత్నకంకణ క్రేంకారమ్ము లొలయ వింజామరములు వైవ రంజిల్లుచు నంజలిబంధంబులతో నుతులు సేయుచుఁ గొంతదవ్వు వెంబడి నిగిడి దివంబునకరుగ నట్టిక్రమంబుననే నిజసలిలాకృష్టధరాతలపురాజననాంతర ప్లుష్టశరీరనరకనివిష్ట దుష్టజనంబులు యమాదులకాశ్చర్యకరు లగుచుం బుణ్యలోకంబుల కేఁగ సకలపుణ్యనదీనదంబుల దురితాపహకీర్తిమూర్తిభవించి తన్నుఁజేరు తెఱంగున రంగగుచుఁ జక్రాంగంబులు వ్రాల నినుం గనుంగొను జనులయందు వసియింప కుండంజేసితి వింకమాకు గతి యెయ్యది యని తత్తజ్జనులపాపంబులు రూపంబులు గైకొని తాపంబున మొరలువెట్టునట్టి తెఱంగున రోలంబజాలంబులు ఝుంకారంబులు సేయ నభంగతరతరంగత్వరంగమృదంగరంగధ్వానంబులకుం జెలంగుచు బెళుకుబిత్తఱికోడజేడిసలు మత్స్యపుటంబులువైవం బ్రవాహవేగంబునం బెండువడి తోడనడరు పెద్దపెద్దకొండల గండూపలంబుల మెండున నిండుకొనియుండు మకర నక్రగ్రాహకర్కటకాదిజలజంతుసంతానంబులు వెలయం దీరంబులనిల్చి పుణ్యపురంధ్రీజ

నంబు లెత్తు ముత్తైపుటారతుల తెఱంగునం జెంగల్వలవలగొను సుడులుం
బెడంగుసూప సంపన్ను లగుజనులు భక్తిపూర్వకంబుగా నొసంగుపట్టాం
శుకమణిభూషణంబులన లోపల వెలికి నడరుమౌక్తికంబుల నిగ్గుల బుగ్గ
లగ్గలముగ దత్తతౌరజన సమర్పితరథదీపంబులకు వెలుంగు లొసంగుప్రవా
హాగతభుజంగపుంగవ ఫణారమణీయమణి గణప్రభలు పొసంగంగమలాంతర
కాంత కమలాకాంతాభిషేకంబునకుం బలె జలవేదండ షండంబులు దుం
డంబు లెత్త సరసప్రదేశంబుల నాశుకవితరీతి నతిత్వరితగతి యగుచుం
బ్రతిహతస్థలంబుల నభిమానిజనయాచన చందంబున మందంబగుచుఁ గఠినచిత్తు
లకుందొలంగి చనుసజ్జనుని తెఱంగున గగనంబునకుం దొట్టుగట్టుల కెడ
గల్గుచుఁ దూర్పున సీతాభిదానంబున నభిరామలీల మెఱయ మేరుకమల కేసర
కేసరాచల గంధమాధనవసుంధరాధర భద్రాశ్వవర్ష మార్గంబునఁ బశ్చిమంబునఁ
జక్షువను పేర లోలమాన మీన కటాక్షంబుల సుపర్వాశ్చర్యకరమాల్యవన్మాల్య
వద్భ్యాదర కేతుమాలవర్షంబుల సరణిని నుత్తరంబున భద్రాఖ్యను స్మరణశీల
భద్రప్రదయగుచు నభ్రంకషశృంగశృంగ వత్పర్వతోత్తరకురు దేశపదంబున
దక్షిణంబున నలకనంద నామధేయంబున వదనారవింద నందస్మిళిందాలకయై
గగనసరఃకనక కమలాయమాన హేమకూట హేమకూటకుధర భారతవర్ష పదవిం
బ్రవహించి దిక్కూలముద్రుజ సముద్రవాతూలలోలకల్లోల కోలాహలం బవా
ర్యతూర్యఘోషంబులై మొరయ నౌర్వాగ్నిసాక్షియై వెలుఁగం బ్రతిరవణ
ద్విజకలకలంబు మంత్రకులంబులై మించఁ గలకంఠికాగానంబులు పెండ్లిపాటల
నీటుసూప విష్ణుధారాదత్తయగు గంగానదియుఁ దరంగిణీరమణుండును వేల
యను తెరకిరుగడల నిలిచి బుద్బుదపులకాంకురములు గువలయనయన వికా
సంబు గుముద ప్రభామందహాసంబునుం జెలువొంద నొండొరులునుం దరంగ
హస్తంబుల శీకరమౌక్తికంబులం దలఁబ్రాలువోయుచు నన్యోన్యమీన వీక్షణం
బులుం దారసిలఁ గలసి జలనికర వీచికాస్వితమౌక్తిక విద్రుమాది మణిమణ్డిత
శైవాలవల్లికా కాచమణి రమణీయ మంగళసూత్రాలంకృతకంబుకంధర
యగుచుఁ బవమాన విప్రకులంబు భృంగాశీర్నినాదంబులతో వేలావనకుసుమ
కేసరాక్షతంబులు వధూవరులపైఁ జల్లఁ గరకమల భ్రమరమాలికా కౌతుక
బంధుండును ఫేనదుకూలచేలుండును బహుళతర రత్నోర్మికాభరణుండును
తటవన తరుచ్యవమాన గుచ్ఛకుసుమవిసర శేఖరుండును నగు రత్నాకరవరునకు
నర్ధాంగలక్ష్మియై యుబ్బించుచు సుఖకేళీవిలాసంబునం జెలంగె నంత. 118

తే. పద్మలోచనుఁ డప్పటి బ్రహ్మచారి
వేషమున నున్నఁ గనుఁగొని విప్రజిత్తి

ముఖ్యదైత్యులు దనుజేంద్రు మోసపఱిచి
సిరులు హరియించె హరి యంచుఁ గెరలి యపుడు. 119

మ. వలదంచుం బలి దెల్పిన న్వినక గర్వస్ఫూర్తి గర్జించుచుం
బ్రళయాభ్ర ప్రభల న్హరింబొదువ జాగ్రత్ఖడ్గ విద్యుజ్జ్వల
జ్జ్వలనజ్వాలిక లాక్రమించె దశదిక్చక్రంబు లాకుమ్మడిన్
దళమయ్యె న్శరవృష్టితోఁ దొరిగె శస్త్రవ్రాత నిర్ఘాతముల్. 120

శా. ఆలో నందసునందముఖ్య హరిసైన్యవ్రాత వాతూలముల్
తూలించెం దనుజాభ్రజాలములఁ దోడ్తో మాధవానుజ్ఞనా
వేళ న్వారుణపాశబంధితుసేఁ గావించె న్వదాన్యు న్బలి
న్వ్యాళాహారి సమస్తదేవతలు హాహాకారముల్ చేయఁగన్. 121

ఉ. కట్టినఁ గట్టుఁగాక హరికట్టడ చేసినకేలు మున్నుగాఁ
గట్టక వెన్క నేమిటికిఁ గట్టె విహంగవరేణ్యుఁ డిట్టులిం
కెట్టు నమస్కరింతు హరికే నని కన్నుల మ్రొక్కుఁ గాని యా
కట్టున కింతయైనను వికారము నొందఁడు దైత్యుఁ డత్తఱిన్. 122

క. ఆయౌదార్యము ధైర్యం, బాయాస్తికబుద్ధిఁ జూచి యౌరా యనుచున్
వేయువిధంబుల సన్నుతి, సేయుచుఁ గనుఁగొనిరి దనుజశేఖరు దివిజుల్. 123

తే. అంతఁ జిఱునవ్వుతోడ మాయావటుండు
దైత్యపతిఁజేరి యోయి వదాన్యచంద్ర
యవనిపాదత్రయము నిత్తునంటి వేది
కడమపాదంబునకుఁ జోటు గలదె చెపుమ. 124

క. ఇచ్చెదనని యీకున్న, న్వచ్చుం బాపంబు రౌరవం బగు నీకనీ
యిచ్చ యన విని మఱవను, హృచ్చక్రేశ్వరుఁడు పల్కె నెంతయుభక్తిన్.

క. లేదననేటికి నిచ్చెద, నాదుశిరంబునను నిల్పు నళినేక్షణ నీ
పాదాబ్జము నేనుం బ్రహ్లాదునివలె సుకృతి నగుదు నసుసమయమునన్. 126

ఉ. శ్రీదనర న్విశాలకటిసీమ ధరించిన హేమచేలము
న్మేదురమేఘమేచకసమిద్ధ చకచ్చకితాంగముం బతం
గోదయరంగదంబుజవల్లోపమ లోచనము ల్చెలంగఁ బ్ర
హ్లాదుఁడు వచ్చె మాఱట విహంగతురంగుని రంగెసంగఁగన్. 127

తే. వచ్చి తనుఁజూచి బంధంబు వలన వినుతి
సేయలేమికి దనలోన సిగ్గువడుచుఁ
గన్నుఁగవ నశ్రువులు గ్రమ్మనున్న బలిని
గాంచి హరిఁజూచి పల్కె నిట్లనుచు నపుడు. 128

క. సురపద మేటికి నొసఁగుము, చరణాంబుజ భక్తి దైత్య సామ్రాజ్యంబు
న్హరియించి మేలు చేసితి, కరుణింపుము బంధముక్తుఁగా బలిని హరీ. 129

వ. అని పల్కుసమయంబున. 130

ఉ. వల్లభుఁ డిట్లు కట్టువడువార్త చెవింబడ గుండెజల్లనం
దల్లడమందియద్దనుజ [1]పత్నియుఁబల్లవపాణి చెక్కుల
న్వ్రాల్లువగట్ట నశ్రువులు వెల్వేలఁబోవ మొగంబు నమ్మనేఁ
జెల్ల నిదేమియంచు హరిఁజేరి నమస్కృతిచేసి యిట్లనున్. 131

తే. నీకుఁబ్రియముగ దానంబు నెఱపువారు, మోక్షమందఁగఁబురుషార్థములనొసంగు
నీదుకేల్క్రిందు తనకేలు మీఁదుగాఁగ, దానమొసఁగిన బలికి బంధంబుదగునె.

క. విడిపింపుము నిను రాజ్యం, బడుగము నీవలయువారి కర్పింపుము మే
మడవుల నుండెద మిఁకనీ, యడుగులు మదిఁదలఁచికొనుచు నార్తశరణ్యా. 133

మ. అని దైన్యంబున విష్ణుపాదనతయై ప్రార్థించు వింధ్యావళీ
వనితారత్నముఁజూచి యేచినదయ న్వాణీమనోనాథుఁ డో
వనజాక్షా బలిబంధనంబు తగవే వారింపు మన్న న్జగ
జ్జనకుం డిట్లనియెన్ సుధామధురవాచా వీచివాచాలతన్. 134

తే. ఎవ్వని ననుగ్రహింప నేనిచ్చగింతు, వానిసంపద హరియింతు వనజగర్భ
యటులుగావున బలిభక్తి కాత్మ మెచ్చి, యిటులుగైకొంటి సంపదలెల్ల నేను.

వ. అనివలికి బలి కిట్లనియె. 136

క. వినుము విరోచననందన, ఘనుఁడవు నీవన్నిటన్ జగంబుల నీతో
నెనయైన దాత గలఁడే, తనరారితి త్రిభువనైక దాత యనంగన్. 137

తే. ఖావిమనువేళ దేవేంద్రపట్టముననుం, సిన్నునిల్పెద నందాఁక నీవుసుతల
మందు వసియింపుమనుచుఁ బ్రహ్మాదుఁ గూర్చి, దనుజసేనలతోనంపె దైత్యవిభుని.

తే. కడమయజ్ఞంబు సమదృష్టి గలిగి నిర్వ, హింపు శుక్ర యటన్న నుపేంద్రుఁజూచి
యేకదృష్టిని నే నిర్వహింతుసామి, కరుణచేనంచువల్కె నా సురగురుండు. 139

మ. వనజాతాక్షుఁడు మాటమాత్రముననే వైరోచనశ్రీలఁగై
కొని యీరీతి జగజ్జనుల్ పొగడఁగా క్షోణీధరారాతికి
చ్చిన బ్రహ్మాదు లుపేంద్రుగాహరిశుభశ్రీసాంద్రు దేవేంద్రు నిం
ద్రునిగాఁ బట్టముగట్టి రెల్లరకు సంతోషంబు వాటిల్లఁగన్. 140

క. అదితియుఁ గశ్యపుఁడెటువలె, ముదమందిరొ యటులుచెలఁగె ముజ్జగములు న
భ్యుదయం బ్రింద్రోపేంద్రులు, పాదలింపఁగఁగ్లేశలేశమును లేదయ్యెన్. 141

సీ. ఘనగదాదండంబు గైకొని యిందిరాకాంతుఁడు వాకిలి గాఁచియుండఁ
దనకులోఁగాని యుద్ధతుల యుద్ధతిమాన్పు పనిపట్ల చక్రంబు పంపుసేయ

---

1 తల్లజపల్లవపాణి.

నేకార్యమునకైన లోకపాలాదికు లనిశంబు దనుబుద్ధియడిగి కొనఁగ
లలితరూపవిలాస లావణ్య వతులైన కన్యకామణు లూడిగములు సల్ప
తే. స్వర్గలోకంబుకంటెను శతసహస్ర, గుణము లెక్కుడుగాఁగల్గి ప్రణుతికెక్కు
సుతలమున నేఁడు నున్నవాఁ డతులకీర్తి, చక్రిమతవర్తి బలిదైత్యచక్రవర్తి.

మ. ఇలలోఁ జీఁకటిగల్గఁ దెల్పుదు రదే యిందేల లేదంచుము
గ్ధలువేఁడం జెలులార మీముఖరుచిం గన్పట్టఁగాలేక కొ
ప్పులలోడాఁగెనటన్నఁగుంతలసుమంబుల్ దీసి పీఠూరుచి
న్నలు పైతోఁపనివే యనం బతినగుఁ దైత్యేంద్రవాసంబునన్. 143

మ. జలకేళీ సమయంబులం గలఁగిపోఁ జక్రంబులం దోలెనో
లలనా నీనగుమోము చందురుని లీలంగాంచితే యన్న విం
తలువింటింగద చంద్రుఁ డెవ్వఁడొకో నాథా తెల్పుమంచన్నఁ గెం
పులయందంబునఁ దన్ముఖాంబుజముఁజూపుఁ బల్లభుం డచ్చటన్. 144

మ. అతిపాత్రంబగు పద్మనేత్రునకు సత్యౌదార్య లీలాప్తిచే
క్షితిదానంబొసఁగ న్భసంగుబలికిం జేకూరెఁగా కద్దిరా
సుతలావాసము గల్గునే యొరులకుఁ క్షుద్రప్రదానంబునన్
స్తుతవైకుంఠముఁబాసి యచ్చుటవసించుం జక్రిభోగార్థియై. 145

తే. అఖిల సద్వార పాలకుఁ డైనలోక, వల్లభుఁడు ద్వారపాలకవంశజులకు
ద్వారపాలకుఁడౌట తద్భక్తిఋణము, దీఱ దేమిచ్చిన నటంచుఁ దెలిసికాదె.

తే. తమపితామహులితనికి ద్వారపాలు, రైరియదిపుణ్యమున కింతెయనుచుఁగొల్వ
ధరణిపాదత్రయ[1]మొసంగి తానుజేసె, వెన్నుఁడుఁ బలిమాటకు వన్నెగలుగ.

క. శ్రీవామనావతారక, థావిభవము విన్నజనుఁడు ధనధాన్యయశ
శ్రీవెలయఁగ భువివర్ధిలి, యావెనుక న్మోక్షలక్ష్మి కధ్యక్షుఁ డగున్. 148

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెల్ప విని ప్రమోదాన్వితుఁ డై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా విన వలతుఁ దెల్పు మని యడుగుటయున్.

మ. జలజాక్షీమణికంకణ క్వణనచంచచ్చంచలాచామర
చ్ఛల చక్రాంగగరుద్విచాలనచలాంచచ్చంచరీకచ్ఛటా
కలనాసూచక కుంతలద్యుతితరంగస్మేరవక్త్రాంబుజో
జ్జ్వలపత్త్రాయతనేత్రకోణవిహారత్సౌభాగ్యలక్ష్మీయుతా. 150

క. తారకదారక దారక, తారకవిధి దారకాంతి తతయశ కవిబృం
దారకమందారక బృం,దారకవర వైభవా త్యుదారకళాఢ్యా. 151

1 మొసంగి ద్వారపాలుఁ, జేసె వెన్నుని బలిమాట వాసిగలుగ.

మాలిని. మగదలకులవర్యా మందరాహార్య ధైర్యా
జగదభినుతచర్యా శాశ్వతౌదార్య శౌర్యా
నిగమపదవిహారా నీతికార్యానుసారా
ప్రగుణ సుగుణహారా రంగమాంబాకుమారా. 152

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయసకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగ నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణిమాచంద్ర రామమంత్రీంద్రప్రణీతం బైనదశావతారచరిత్రం బనుమహాప్రబంధంబునందు పంచమాశ్వాసము.

౫. వామనావతారకథ సమాప్తము.

౬. భృగురామావతార కథ.

షష్ఠాశ్వాసము.

శ్రీధవ కథాసుధారస
మాధుర్యాధీనహృదయ మగదంకలపా
థోధికళానిధి సకలక
ళాదికనైపుణ్య కృష్ణయార్య వరేణ్యా! 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ
శేఖరున కిట్టులను వ్యాసశిష్యమౌని
ధరణివర భృగురామావతారక మింకను
దెలియఁజెప్పెద వినుమని తెలుపఁదొడఁగె. 2

శా. శ్రీకాంతోజ్జ్వల దంతవాస మలకాక్షీణ ప్రభావాప్తము
ప్రాకారాజవిరాజమానముఁ గళారమ్యంబు శుద్ధద్విజా
లోకం బుత్కట హేమధామవర వల్గుస్ఫూర్తి చిత్రంబు క
న్యాకుబ్జంబు కకుబ్జనస్తుతినిఁ జెల్వంబౌ ముఖాబ్జంబునన్. 3

ఉ. ఆపురమేలు గాధి మనుజాధిప శైలనిరోధి బాధితా
టోపవిరోధి సాధిత కఠోరధరాంత పయోధి యాధికా
భాపటు కీర్తిశోధితకపర్దిశిరోధి సమేధితాత్మమే
ధాపరిపూరితాంబుధిసుతాగృహమేధి మహాశ్వమేధియై. 4

చ. అతఁ డొకనాఁడు వేడుక నొయారులు గొందఱు గొల్వుసేయఁగా
రతనపుమేడనున్న తఱి రాఁగ ఋచీకుఁడు చారుభక్తితో
నతిథిసపర్యలం బ్రముదితాత్మునిఁజేసి మణీమయాసన
స్థితు నొనరించి తా నతనిచెంత వసించె వినీతి నత్తఱిన్. 5

తే. పడుచుఁ దనమునఁ బైపక్కఁ బడుచునున్న
పడుచునొక్కతె వేడుకపడుచుఁ గాంచి
రాజ యీకన్య నీకూఁతురా మఱేమి
భాగ్యశాలివి సకలసంపదల నీవు. 6

క. వీక్షించినపుడె తెలిసెన్, లక్షణవతియంచు రాజనందనిహస్తం
బీక్షించి తపసి సతియగు, లక్షణమున్నయది నాతలంపు చేకూరెన్. 7

క. కన్యార్థినగుచు వచ్చితి, ధన్యా నీయింటికడకుఁ దడయక నాకుం
గన్యాదానముచేసి యనన్యాదృశ సుకృత మొందుమా నృపసోమా. 8

వ. అనిపలికిన జడదారిపలుకులు ములుకులై చెవినాటిన నుల్కిపడి యప్పుడప్పు
డమితేఁడు తనమనంబున. 9

తే. ఆకునలము మెసవి యడవిలో వసియించు, తపసులేడ రాజతనయలేడ
నంచు నించుకైన నెంచక యక్కటా, యడుగవచ్చె నిట్లు వెడఁగుఁదపసి. 10

తే. ముక్కునసె యుండుఁ గోపంబు మునులకెల్లఁ
జెల్లఁబో యీయన శపించినను శపించు
నటులుగావున నొకయుపాయమున దీనిఁ
గడపెదనటంచు నిట్లను గౌరవమున. 11

మ. అమలాత్మా నినువంటి ధన్యునకుఁ గన్యాదానముం జేయుభా
గ్యము సామాన్యమె యైనఁ జంద్రధవళాంగ శ్యామకర్ణాగ్రవా
హముల న్వేయినొసంగఁ గావలయుఁ గన్యాశుల్క మస్మత్కుల
క్రమ మీరీతి నొసంగి కైకొనుమిదే కన్యామణి న్నావుఁడున్. 12

చ. వెలవెలఁబోవు మోమునను విప్రకుమారకుఁ డౌర యెవ్వరుం
దలఁపరు తొల్లి యీతలఁపు ధారుణిలోపల నిట్టిగుఱ్ఱము
ల్గలుగునె గల్గినా యొకటిగా పదిగావు సహస్రవాహము
ల్గలుగునె యేమిసేయుదును గన్నియఁజూచిన నాసయయ్యెడిన్. 13

మ. అనుచు న్నెమ్మదిఁ గొంతచింతయిడి రాజా మంచిదే తెత్తునం
చని యంపించుక భూమిఁగల్గు సకలక్ష్మాధీశులన్వేఁడి యెం
దును దాదృక్తురగంబు లేక మదిలోనూల్కొన్న చింతాభరం
బున నిట్లంచుఁ దలంచె మౌని యపరాంభోరాశి తీరస్థుఁడై. 14

సీ. నెఱివేణిఁగూడని నెఱులు నెన్నుదుటిపై కమ్మకస్తురి తిలకమున నెరయఁ
దెలివాలుగనుకెలంకుల సానదేఱేడి చికిలిచూపులొకింత సిగ్గుగులుక
గోఁగనొక్కిన పాలుగారు కెంజెక్కుల నుదిరిక్కమ్మలకాంతి యుదుటుసూప
నొరులచూపారయుచో నుసిరికాయమెఱుంగు చన్నుల పయ్యెదచాటుకొనఁగఁ

తే. గొమరు ప్రాయంబునను ముద్దుగులుకుచున్న
కన్నెఁజూచిన మొదలు నాకన్నుఁ గవకు
నిదురగాన హాయంబుల నెమకిగాన
గాన నీచింతదరిఁజేరు క్రమముగాన, 15

మ. అనియత్యంత దురంతచింత మునిరా జౌర్వానలజ్వాలికా
ఘనసంతాప పరిప్లవన్మకర నక్రగ్రాహ మీనాదిజం
తుని కాయాభ్రనదీ నివాస కరుణోద్యత్కోర్మికా హస్తమై
కననావార్ధి గుభిల్లునం దుమికె నక్రస్ఫూర్తి వర్తిల్లఁగన్. 16

చ. దుమికి మునీంద్రనందనుఁడు తోడనె వారుణభృత్యులెందఱే
సమధికభక్తిఁ జేరి కడుచక్కనిమార్గము సూపఁగా నుపా
యమున నగాళికోసరిలి యయ్యమరావతి సేరివచ్చు నం
యమి యమితప్రభావమున కప్పతి విస్మయ ముప్పతిల్లఁగన్. 17

క. ఎదురుగవచ్చి మునీంద్రుని, పదములు పన్నీటఁగడిగి బంగరువిరుల
న్నవమల భయభక్తులు మదిఁ, బొదలం బూజించి యతని బొగడుచు ననియెన్.

శా. సామాన్యుండె భవద్గురుండు భృగుఁ డత్యుగ్ర ప్రభావాఢ్యుఁ డై
యామూర్తి త్రయిచేతఁ బూజగొనె నింద్రాదు ల్భవత్కింకరు
ల్నీ మాహాత్మ్యము కొంచెమే కలిగెఁగా నీపాదముల్గొల్వఁగా
నే ము న్నేమితపంబు చేసితినొకో భృగ్వాన్వయ గ్రామణీ. 19

వ. అనిన నగుణు వినీతవృత్తికి వినీతప్రాప్తి యగునని సంతసిల్లి మునివల్లభుం డిట్ల
నియె. 20

మ. చెవి నల్పుం దనువెల్లఁ దెల్పుగల తేజుల్వేయిటిం గోరి నే
ధవళైకాశ్వుని మేషవాహనుని గంధర్వద్విపద్వాహు మా
నవవాహు న్నిరసించి కాండపతిని న్యాచింపఁగా వచ్చితి
న్భువనాధీశ్వర యిచ్చిపంపుము శుభంబు ల్నీకుఁ జేకూరెడిన్. 21

మ. అనిన న్భాగ్యము చేసితి న్మునికులాధ్యక్షా సహస్రాశ్వము
ల్గొను నేనిచ్చెద నంచు నట్టివొసఁగ న్క్షోణీసురేంద్రుండు గ్ర
క్కున గంగానది త్రోవగా వెడలెఁ దత్కంఖాణజాతంబునం
దనరారెన్ హయతీర్థ మన్నదినిఁ గన్యాకుబ్జ పార్శ్వంబునన్. 22

క. జటివరుఁ డిటువలె గంగా,తటిని గృపీటముల వెడలి తతఘోరఖురా
స్ఫుటితధరాచటులరజః, పటలారుణితాంశుఁ డగుచుఁ బఱతెంచుటయున్. 23

చ. పరనృపుఁ డెవ్వఁడో పురముపైఁ జనుదెంచెనటంచు గాధిభూ
వరుఁడు మహారథ ద్విరద బంధుపదాతుల తోడఁగూడి ము
ద్గరకరవాల తోమరగదాపరిఘ క్షురికాదిసాధనో
త్కరము వెలుంగఁ బెట్టెదురఁ గన్గొని డగ్గఱివిప్రుఁ డిట్లనున్. 24

శా. మామా తెచ్చితి వేయిగుఱ్ఱములు కొమ్మా నాకు నీకన్య ని
మ్మా మాట ల్వేయిమేల యంచసిన గోత్రాధీశుఁ డారౌర ని

స్సామాన్యంబు తపోవిశేషమెకదా జామాతయయ్యె న్భళీ
యీమౌనీంద్రుఁడు నాకు నాకులము నెంతే పావనంబయ్యెడిన్. 25

తే. అనుచు ముదమున మునిఁ దోడుకొనుచుఁ బురము
సేరి పురమెల్ల మిగులఁ గైసేయఁ బనిచి
వేగ మౌహూర్తికులను రావించి లగ్న
నిర్ణయముచేసె గాధిభూనేత యంత. 26

సీ. చెలువయొక్కతె నూనె చిలికించి జడవిప్పి నిదురరాఁ దలయంటె నేర్పుమీఱఁ
జెలియోర్తు కుంకుమ నలుగిడె భసితావలిప్తదేహము హైమదీప్తి మెఱయ
గంధ మిందేలన గందంపు టటకలిఁ బెట్టె నవ్వుచు నొక్క బిసరుహాక్షి
యుష్ణాంబువులటంచు నొడ్డుకోఁ గోర్వెచ్చ జలముల నొకకల్కి జలకమార్చె
తే. చలువలందిచ్చె నొకచెల్వ వెలఁదినవ్వ
లుత్తరీయము లంచుఁ జేనొడియ మాల్య
భూషణంబులఁ గైసేసెఁ బోలఁతియొకతె
రాజులమె యంచు నమ్మునిరాజు సెలఁగ. 27

తే. ఇవ్విధంబున ఋచికమునీంద్రచంద్రుఁ, బెండ్లికొడుకును జేసినఁ బ్రేమమీఱఁ
గన్యకామణి సకలశృంగారములను, జెలులు గైచేసి రటమున్న చెలువుమీఱ.

సీ. అటగాధిభూపాలుఁ డత్యంతముదముతో జాతిముత్యపు పెండ్లిచవికలోనఁ
దోరమై మంగళతూర్యఘోషంబులు భూనభోంతరముల బోరుకలఁగఁ
బాటలగంధులు పాటలుపాడంగ మమతతో ఋచికుపాదములు గడిగి
మధుపర్క మొసఁగి సమ్మతి సత్యవతిఁ దనపుత్త్రికామణి ధారవోసియిచ్చి
తే. యంత నాల్గుదినంబులు నైనపిదప, భూరిమణివస్తువాహన భూషణంబు
లరణముగ నిచ్చి యల్లుని నాఁడుబిడ్డఁ, దనపురంబున నిల్పఁ జిత్తమునఁ దలఁచి.

మ. అనఘా మానసశుద్ధి గల్గిన నరణ్యానిం బ్రవర్తిల్లుట
ల్లనగాగారమునందు నుంట సరియేకాదే తమోదూరుఁడై
జనకుండేలఁడె భూమి మీరటులు నస్మత్పట్టణాభ్యంతరం
బునఁ గొన్నాళ్లు వసించు టొప్పదె యన న్భూమీసురుం డిట్లనున్. 30

ఉ. మంచిది సార్వభౌముని కుమారికెకు న్వనవాసఖేదమె
ట్లించు నటంచు నెంచి వసియించెద [1]నట్లనె దీన నేరమే
మంచుఁ దదీయ పట్టణమునం దొకకాంచన మందిరంబునం
జంచలనేత్రతోడఁ బతి సల్పె సమస్త గృహస్థధర్మముల్. 31

చ. గురుకుచకుంభము ల్గదలఁ గ్రొవ్వెదజాఱఁ గడాని కమ్మక్రొ
మ్మెఱుగులు దళ్కు చెక్కులనుమించ మిటారపుఁ గల్కిచూపులం

1 నట్లగుఁ గాక నేరమే.

దొరసిన సిగ్గుతో నళుకుతో సతతంబును గ్రొత్తపెండ్లి కూఁ
తురు పరిచర్య సేయఁ బతితోరపు వేడ్క నొనర్చు సత్క్రియల్. 32

సీ. ఔపాసనంబున కక్షత లెమ్మన్న తటినిచ్చు నపుడు తత్తఱము పేర్మి
నొనటే నైవేద్య మాయెనా యన నామె నవక పదార్థంబు లునుచు నేరు
పడుగకమున్న మాటిడఁ దెచ్చి యాతఁ డేమాత్రంబు వలదన మగుడు సిగ్గు
మదుపులన్నియు నొక్కమఱియిచ్చి భుజియింపఁ జనుమన్న నొండొండొ సంగు ప్రేమ
తే. విశ్రమింపఁగ శయ్యగావించు నెనరు, వీజనం బల్లనల్లన విసరుమమత
యొయ్యనొయ్యన పాదంబు లొత్తు బత్తిఁ, బతినిఁ జొక్కింప మెలఁగు నప్పద్మగంధి.

సీ. అంతట నొక్కనాఁ డాగాధినృపపత్ని పతినికోలాటంపు ప్రతిమజోళ్ల
తీరైనమంజిష్ఠి తెరతోడి పచ్చల పల్లకి యెక్కి ప్రాభవము మెఱయ
నిరువంకనుడిగంపు విరిఁబోండ్లు రా నన్న గళుముం దినందడిఁ గడలక్రొత్త
రంగులఱవికెలు బంగారుపూఁకొప్పెసవరము ల్వాగవగ [1]సన్నచీర
తే. లద్దము ల్పరిమళములు నాదిగాఁగఁ, బెట్టియలతోడ రాఁ దనపట్టియున్న
నగరికే తేర నారాజనంపనియును, మోదమునఁ దల్లి పాదాబ్జములకు మ్రొక్కె.

తే. మ్రొక్కినను లేవనెత్తి యమ్ముద్దుఁగూఁతు, నక్కునకుఁ జేర్చి యో యమ్మ యగ్రవర్ణ
చెట్టపట్టియు దండంబు వెట్టఁదగునె, రాచవారికి నంచు నారాజవదన. 35

క. ననుసిగ్గునఁ దలవంచిన, తనయకు వస్తువులొసంగి తపనీయగృహం
బున నొక్కరత్నపీఠిని, నెనరుగఁ గూర్చుండి యిట్లనియెఁ గూఁతురికిన్. 36

ఉ. కన్నియ నేఁడు నీముఖవికాసముఁ దెల్పె సమస్తసౌఖ్యమై
నన్నినువేఁడ వేడుకగు నాథుఁడు నిచ్చలు నింగితజ్ఞుఁడై
మన్ననసేయునే తెలుపుమా యెలఁబ్రాయపు ముద్దుఁగూఁతు మే
లెన్నక యిచ్చితిం జడున కేనని నీజనకుండు చింతిలున్. 37

తే. అనిన నేమనకున్న సత్యవతిఁ జూచి, సఖులు దెల్పఁగరాదఁటే జనని చెంత
సిగ్గువడనేల మాతోడఁ జెలఁగి చెలఁగి, పతిచతురుఁడంచుఁ దెల్పుదే ప్రతిదినంబు.

తే. అమ్మయిది దెల్పకున్న నేమాయె వినుము
తనమనోహరు సాటిగా రనుచుఁ బలుకు
నింద్రుఁ జంద్రుని నెడఁబాయ దింతతడవు
నేమిమఱత్ర మెఱుంగునో ఋషిసుతుండు. 39

చ. అనవిని యంతెచాలుఁ జెలులార మహాత్ములుగారె తాపసు
ల్వనితల కింపుసేయఁదగువైఖరిఁ గూడి మెలంగఁ జాలరే
యనిశము నవ్వనేల యనియాకుశనాభకుమారపత్ని త
త్తనయను గౌఁగిలించి ప్రమదంబున నిట్లనియె న్మృదూక్తులన్. 40

1 వన్నెచీర.

తే. కన్య నినుఁగన్న కతమున ధన్యమయ్యె, నాకులంబంతయును నైన నాకులంబు
గాకమానదు నామది నాకుబలెనె, నీకుఁదనయుండు లేమికి నీరజాక్షి. 41

క. పతివేఁడికొనుము పుత్త్రుని, నతుల తపోన్వితుఁడుగాన నతఁడొసఁగెడియా
సుతుఁ డుభయ కులంబునకుం, గతియొసఁగెడి ననుచుఁదెల్పి క్రమ్మఱఁజనియెన్.

ఉ. బాలికనాఁటిరేయి పతిపజ్జకుఁబోయి పయింటకొంగు కెం
గేలబిగించుచు న్నెలను గేరెడు లేనగుమోముపంచి వా
చాలతఁజూపలే కిగురుచాయల మోవి గదల్పుచున్న నీ
లాలక చెట్టవట్టి తనయంకమునందిడి మౌని యిట్లనున్. 43

తే. యేమి యడుగంగవచ్చితి వింతలోన, సిగ్గువడనేల తెల్పవే చిగురుఁబోఁడి
యెద్దియైన ఘటించెద నే నటన్న, జననివాక్యంబు సతి దెల్ప మునివరుండు. 44

క. కనిపెంచువయసు గాదే, తనకేటికి లేకపోవుఁదనయుం డికనీ
కును నీజననికి నుత్తమ, తనయులు గల్గుటకుఁజరువుఁదగఁగావింతున్. 45

క. అని యున్నతజని భృగుముని, సనుదేరఁగ రుచికమౌని సతిమణికలశం
బునఁ బన్నీరము పంచఁగ, జనకుని పాదములు గడిగి సంతసమొసఁగన్. 46

తే. చౌకమైమించు దంతంపుఁజవికెలోన, రత్నమయపీఠిపైనుంచి ప్రకటభక్తి
పొసఁగ బంగారు పువ్వులఁ బూజసేసి, వినయమునడాసి వీవన విసరుచున్న. 47

ఉ. వేడుకమీఱఁగా విభుని వీవన గైకొని చల్లతెమ్మెరల్
గూడఁగ మెల్లనే విసరుకోడలి వల్లభభక్తి యెందునుం
జూడని సద్గుణంబులును జూచి ముదంబున నమ్మునీంద్రుఁ డి
ట్లాడె వధూమణీ యడిగినర్థ మొసంగెద వేఁడుమీవనన్. 48

క. వనజముఖి పలుకకున్నం, దనతల్లికిఁ దనకు మంచితనయులు వలెనం
చును వేఁడె నిన్న రేన, న్నని రుచికుఁడు దెల్ప సతి త్రపాన్వితయగుచున్. 49

తే. తలఁగిపోయిన భృగుమౌని తనయుఁ జూచి
యాత్మజులు గల్గుటకు నుపాయంబు దెల్పి
శముల కేటికి నృపవిశేషములఁ బుత్త్రుఁ
బడసి వసినుండు మీవని పలికి చనిన. 50

ఉ. అంతట భార్గవుండు తనయంగనఁ గన్గొని సిగ్గిలేటికే
యింతిరొ నీదుకోర్కి ఫలియించెను నీజనయిత్రి నీవు ఋ
త్వంతమునందుఁ బిప్పలము నత్తియుఁగౌగిట నొత్తికండు నా
చెంతకు నీకు నేఁజరువుఁజేసి యొసంగెదనంచుఁ బంచినన్. 51

క. సరభసముగ సత్యవతీ, తరుణీమణి యవ్విధంబుఁ దనకెఱిఁగింపం
బరితోషంబున నవవర, సురపతిసతి ఋతువు కెదురుసూచుచు నెలమిన్. 52

సీ. మును దాను గడకుఁబోయినదినం బాదిగాఁ దెచ్చుక దినమును దినము లెన్ను
మధురము ల్ప్రియమైన మానిభోజనవేళ సారెకు నావపచ్చళ్లు మెసవుఁ
దుఱుమున నొకపువ్వు దుఱుము నెచ్చెలి యోర్తు తెఱవపువ్వు పతివైతి వన బ్రమయు
నలవోకఁ దోడ మీఁదివలువ కుంకుమకట్టు గనుఁగొని తొలఁగితి ననుచుఁ దొలఁగుఁ
తే. దెలిసి కొకున్న వగచు నజ్జలరుహాక్షి, యంత నెలలైన బుతువైన యాత్మజయును
దానుమూన్నాళ్లు మూఁడేండ్లుగాను గడపి, నాలవదినంబునందు స్నానములు చేసి.

వ. నిబ్బరంబగు నబ్బురపుసంతసపుకబ్బి నుబ్బి తబ్బిబ్బగు నబ్బిబ్బోకవతులు రుచికుం
డాడినక్రమంబు వోనాడి వాఁడిచను మొనలు గాఁడిపాఱఁ బుడమితేనిపూఁ
బోఁడి మేడియును రుచికమునిలికుచకుచ రావియును గాఁగిలించి పసుపాడిన
రాచిల్కలపడుపున నడిపీథినడ తేరునపుడు తమరాక మునుగల్గసావిదల్లులవలన
విని చంకలనిండ పసిబిడ్డలు గల్గుతల్లులు నరగమఱుఁగున కరుగ మందిరంబున కరిగి.

తే. మానిపతి బ్రాహ్మక్షత్ర మంత్రములను, జరుపుగావించి యటయుంచినవిధనదికిఁ
జనిన నావేళ మెసవిరి తనయచరువు, జనని జనయిత్రి చరువుఁ దత్తనయ పదరి.

ఉ. అంతట మౌనివచ్చి యది యంతయు నాత్మ నెఱింగి కిన్కతోఁ
గాంతరొ నీదుగర్భమున క్షత్రకులాంతకరుండు పుట్టెడి
న్శాంతిధనుండు బ్రహ్మఋషిచంద్రుఁడు పుట్టెడి నీదుతల్లికిన్
భ్రాంతిని నీ వొనర్చినవిపర్యయ మిట్లు ఫలించు నావుడున్. 56

చ. భయపడి యంత సత్యవతి భర్తపదంబులవ్రాలి రాజహం
డయినకుమారు నొల్ల సదయాత్మ నొసంగు మటంచు వేఁడిన
న్దయ ముని నీసుతుండగు నుదాత్తుఁడు దత్తనయుండు ఘాతుకుం
డయి జనియించు నీజననియందు మహర్షివరుండు పుట్టెడిన్. 57

క. అనిపల్కిన మునిమందిరి, వనితామణు లంత సత్యవతి జమదగ్నిం
గనియె జగత్త్రయసజ్జను, వినుతుని నృపపత్ని గనియె విశ్వామిత్రున్. 58

శా. విశ్వామిత్రుఁ డమిత్రభీకరభుజావార్యం బవార్యంబుగా
విశ్వంబేలి వసిష్ఠమౌనిపతితో విద్వేషియై యంతట
న్నశ్వద్బ్రహ్మ ఋషిత్వముం గనియె సాక్షాద్బ్రహ్మ దేవాగ్రణీ
విశ్వేశాదులు సన్నుతింపఁగ జగద్విఖ్యాతశీలంబునన్. 59

క. జమదగ్ని మునియు సకలా, గమనిగమ పురాణశాస్త్రకలనాచణుఁడై
శమదమయమ నియమాదిమ, సమధికగుణశాలియగుచు సన్నుతికెక్కెన్. 60

వ. అక్కాలంబున. 61

క. రేణుకభూపకుమారి క, రేణుక గుణగణనగణ్య ఋక్షధరిత్రీ
రేణుకగతి జితసమదక, రేణుక విలసిల్లు రూపరేఖలకలిమిన్. 62

క. ఆకన్నె ఋచికుఁడు ప్రాణౌకృతిఁ గావించి కాంచె నలుగురసుతుల
న్శ్రీకాంతుఁ డైదవసుతుం,డై కూరిమి నెఱపె నతని కవనీనాథా. 63

క. అనవుఁడు నమ్మునిఁ గనుఁగొని, జనపతి యిట్లనియె శౌరి జమదగ్నికి నం
దనుఁడై జనియించుట కేమి నిమిత్తం బనిన మౌని మృదుగతిఁ దెల్పెన్. 64

ఉ. నారదమౌనిచంద్రుఁ డొకనాఁడు వినోదముగాఁగ నాసహ
స్రారముఁ జేరి భాస్కర సహస్రనిదర్శన యోసుదర్శనా
వైరి నిశాటకోటి ననివారణఁ ద్రుంచుట నీదుశక్తియో
సారసపత్రనేత్రు భుజశక్తియొ మా కెఱుఁగంగఁ జెప్పుమా. 65

చ. అనవుడుఁ జక్రమూర్తి కమలాసనసూనునిఁ జూచి నవ్వుచున్
విను మొకమాట దెల్పెద వివేకముతోఁ జలవాహనిర్గతా
శని గిరిభిన్నమౌట పవిశక్తియొ యల్లపయోదశక్తియో
కనుఁగొను మట్లు శౌరి యొకకారణ మేన హరింతు శత్రులన్. 66

చ. అనవిని శౌరిఁ జేరి కలహాశనుఁ డబ్జపలాశలోచనా
దనుజవరేణ్యఖండనము తావకశక్తియొ చక్రశక్తియో
యనవుఁడుఁ జక్రమేమిపని యస్మదుదారబలంబె కాక విం
టనుహరియించెనో యసినడంచెనొ వైరుల నీవెఱుంగవే. 67

మ. అనిన న్వెన్నునిఁ జూచి మౌని కమలాక్షా నీవు నీశక్తియం
చును నీచక్రము వేఁడిన న్స్వబలమంచుం బల్కి నిందేదియొ
క్కొ నిజంబన్నను నవ్వి యట్లయిన నీకుం దేటఁగా నింకనే
నును ధాత్రిం జనియింతుఁ బోరుటకుఁ దానుం బుట్టుగా కుర్వరన్. 68

మ. అని పద్మాక్షుఁడు పంపఁ జక్రము హసాదంచుం బ్రమోదంబు మీ
ఱను మాహిష్మతి నేలుచున్న కృతవీర్యక్షోణి పాలాగ్రగ
ణ్యునకుం బుట్టె సహస్రబాహులయి నైజోగ్రారము ల్మించ న
ర్జుననామంబున ధీరతాసుగుణతాశూరత్వము ల్శోభిలన్. 69

మ. అణుమాత్రేతర భక్తియుక్తుఁడయి దత్తాత్రేయు సేవించి య
య్యణిమాద్యష్టవిభూతులం బడసి సప్తాంభోధిసంవేష్టితా
గణితోర్వి న్స్తవసప్తకత్యగృహరక్షాలీల రక్షించెఁ దా
రుణుఁడై తోఁచుచు నెందు యోగమహిమం గ్రూరాత్ములం ద్రుంచుచున్. 70

సీ. మఖభోక్తలయజీర్తి మాన్పఁగా వేలుపువెజ్జు మందులుసారె వేతకసాఁగె
హోమధూమంబుల నుబ్బుమబ్బులు మరున్నేతశృఙ్ఖలలలో నిల్వవయ్యె
వివిధకాంతులఁ జెంది ద్విజులు కృతార్థులై దేవతాతతులఁ బ్రార్థింపరైరి
ఘొడలేదు నుపుగింజ యిడఁగ సప్తద్వీపములయందు యూపము ల్పొదలుకతన

తే. నర్జునక్షోణిపాలకుఁ డహరహంబు, సేయుయాగంబుల నతండు సేసినట్లు
ధర్మములు చేసినట్టి భూధవునిఁ గాన, భూతభావిభవత్కాలముల నరేంద్ర. 71

సీ. ఉడురాజముఖులతో నొకనాఁడు జలకేళి సవరించుచును విలాసంబు గాఁగఁ
జేతులచేత రేవాతోయములు గట్టి యొకయిన్ని యవ్వలి కుబుకనీక
యంతటవిడువ నయ్యంబుప్రవాహంబు సైకతలింగపూజన మొనర్చు
రావణు ముంప విభ్రాంతుఁడై కోపించి కలహించి వచ్చినఁ గాంచి నవ్వి
తే. వానిఁ గొనిచని చెఱసాల వైచెనంతఁ, బౌత్రునకుఁగాఁ బులస్త్యుండు ప్రార్థనంబు
సేయ దశకంఠు విడిచె రక్షితరణాహ్వ, తార్జునుం డగు కార్తవీర్యార్జునుండు. 72

సీ. మఱియొక్కనాఁ డల్లమహీపుకొల్వున కొక్కబ్రాహ్మణుఁ డరుదెంచి పార్థివేంద్ర
యాఁకలిగొంటినే నడిగినయన్నంబు వెట్టింపుమనవుఁడు ప్రీతి నతఁడు
నటువలెఁ బెట్టింతు నవని నే దహనుండ నీదేశమాహుంతి యిమ్మటన్నఁ
బొంకక దావెంటఁ బోవుచు శిఖినార్పువారి వారించుచు వనులు పురము
తే. లాదిగాఁ గాల్పనీయ నిజాశ్రమంబు, దగుల వగచుచు వరుణనందనుఁడు రామ
దళితభుజుఁ డవుగమ్మని యలుకఁ బలుక, యలికి యంతట నర్జునుం డుండెఁ బురిని.

చ. హరియును రేణుకాజలరుహాయతనేత్రకు జామదగ్నినా
ధరణిజనించి జాత్యుచితతాపసవేషము మీఱ శూరుఁడై
పరశువుఁ బూని మానిజనబాధకసింహహయద్విపసన్మృగో
త్కరకిరిముఖ్యసత్త్వముల దైత్యులఁ ద్రుంచుచునుండె నెల్లెడన్. 74

చ. అట నొకనాఁడు రేణుక మహర్షిపురంధ్రులతోడఁ గూడి యె
ప్పటివలె గంగకేగి యతిపావనతీర్థములాడి యన్యదు
ర్ఘటముగ వాలుకాపటలి గట్టి ఘటిక ఘటియించి నీటితోఁ
గటితటనుంచిఁ దోపతులు గాలికిఁ బైనడ తేర వచ్చుచోన్. 75

సీ. అలతిజక్కవపిట్ట లంచుఁ బట్టితిఁ గాని గుబ్బలం చెఱుఁగనే కోమలాంగి
నును నాచుతీవియ యని యొడిసితిఁ గాని వేణియం చెఱుఁగనే విద్రుమోష్ఠి
సుడియంచు మునిఁ ప్రేళ్ళఁ బుడికి చూచితిఁ గాని నాభియం చెఱుఁగనే నలినగంధి
తామరవిరియంచుఁ దావిఁ గ్రోలితిఁ గాని మోమంచు నెఱుఁగనే ముద్దులాఁడి
తే. యంచు నర్మోక్తిఁ జెనకుచు మించుఁ బోండ్లఁ
గూడి జలకేళిఁ గావించు కోడెకాని
తలిరువిల్కాని నగుచక్కఁదనము వాని
నొక్కగంధర్వుఁ గాంచి యయ్యుత్పలాక్షి. 76

శా. ఏమే రేణుక కూడిరాఁగదవె నీ వెవ్వారి నీక్షించెదే
మామాట ల్వినవేయటంచు మునిభామారత్నము ల్బిల్వ నో

హా మీ కెంతటితీవ్రమే సిలువరే యొక్కింత సేపంచు న
క్కామిన్యుత్తమ నిల్చెఁ దోడిసతులేగ న్వానివీక్షించుచున్. 77

తే. మఱియు మఱియును వానిమన్మథవికార
ములు విలోకించుచును వేఱెతలఁపులేక
భ్రమసి యనురక్తయై యున్న పంచబాణ
కాండ మగలించె ననఁ గటిఘటము పగిలి. 78

క. జలములఁ జేలముదడసినఁ, జెలి యది యపుడెఱిఁగి యకట చేసడలె నటం
చలగంగయిసుక నెప్పటి, వలెఘటముం జేయఁబోయి వసగాకున్నన్. 79

క. తనపాతివ్రత్యంబున,కును భంగము వచ్చెనేలొకో యని చిత్తం
బునఁ దలఁచుచు గుండియజల్లన నిక నేనెందుఁ జొత్తు నని సతివగతోన్. 80

శా. నానారీతులఁ బిల్చునెచ్చెలుల వెంటం బోవ కేనూరకే
యీనిర్భాగ్యని జేల సూచితిని నాకీభంగపాటొందె నే
లా నాపాలివిధాత నానొసట వ్రాయంబోలు నీరీతి నిం
కేనేమందును గంగలోఁ బడుదునో యీదుర్యశం బింకఁగన్. 81

తే. అనుచుఁ జింతించుచును రిక్తహస్తములను
గదియవచ్చిన యిల్లాలిఁగాంచి నాథుఁ
డెంత ప్రొద్దాయెఁ బోయి నీవింతతడవు
నెచటనుంటివి జలఘటం బేది యనిన. 82

క. ఏమన నేరక యూరక, కామిని తలవంచికొనినఁ గపటజ్ఞుండౌ
నామునికి వచ్చెఁగోపం, బేమాత్రమొ నాటికోప మీశ్వరుఁ డెఱుఁగున్. 83

క. జటివరుఁ డిటువలెఁ గనలుచుఁ, జిటచిటనిప్పుకలు సెదర జిగికనుఁగొనలం
దటతటకటతటు లదరఁగఁ, గిటకిటమన రదనపటలి గీఁటుచుఁ బలికెన్. 84

శా. ఔనే యోసి దురాత్మురాల నిను నిల్లాలంచు నేనమ్మియుం
టే నీవిట్టు దురాశఁ జెందఁదగునే నీభోగము ల్సెల్లునే
కానిమ్మంచును రుక్మవంత యిదిగోఁ గన్గొంటి దుశ్చేష్టితన్
దీనిన్ ద్రుంపుము శస్త్రపాణివయి మాతృస్నేహ మింకేటికిన్. 85

తే. అనిన శ్రీరామరామ యటంచు మౌని
నందనుఁడు హస్తములను గర్ణములుమూసి
యెంతమాటానతిచ్చితి రింతసేయ
నేమినేరంబు గావించె నీపురంధ్రి. 86

వ. అని మఱియు స్వేచ్ఛాగర్భవతు లగుసతులసైతంబు నోర్చి కూర్చుకొను
బృహస్పతిప్రభృతుల వినమే యట్టికాయికదోషం బణురేణుమాత్రం బీరేణుక

యందు లేదుగదా మానసికదోషంబునకుం దగినప్రాయశ్చిత్తంబు చిత్తగించుట యుత్తమం బిది నీచిత్తంబునకు రాకున్న నిమ్మత్తకాశిని వర్జించు టంతియకాక క్రూరకర్మంబు బ్రాహ్మణునకు ధర్మంబు గాదని పలుకు రుక్మవంతుతోఁ గూడ వివస్వత్సుషేణవిశ్వావసులను మువ్వురు సుతులట్లుపలికిన దురాధర్షామర్షంబున నమ్మహర్షి దురాత్ములారా మాకుధర్మోపదేశంబు సేయవచ్చితిరే యలంఘ్యమ ద్వచనోల్లంఘనదోషంబున నజ్ఞానులై వనజంతుసంతతులంగూడి తపింపుండని శపించి యామువని చెంతనున్న పరశురాము విలోకించి నీవైన నీచంచలాత్మఁ ద్రుంచెదవో లేదోయని యడుగ గడగడవడంకుచు కేలుమొగిచి మీరునొడి వినవడుపున నడంచెద ననిన తడవు సేయకు మని తండ్రి తరువిడఁ బెల్లడరు నడలున భార్గవుం డనర్గళధారాకఠోరంబగు కుఠారంబు దెసచూచినఁ గని కొడుకులారా మిమ్ము నెడఁబాసిపోయెదనని కన్నీరునించుతల్లింగాంచి రుక్మవంతుండు మొదలైన నలువురుసుతులు మాతృస్నేహంబువలని దుఃఖావేశంబున జననికంఠంబు వట్టికొని తోఁబుట్టువుల మమ్ము మొదట మట్టుపెట్టి మఱిమీఁదట మాతృశిరంబుఁ గొట్టి కీర్తిఁగట్టుకొమ్మని బెట్టు చలపెట్టిన వారలనెట్టు విడిపింప లేక పరశ్వథాయుధుండు దనమోము చూచిన జమదగ్ని యగ్నివిధంబున బగ్గున మండిపడి రుక్మవత్ప్రభృతులమున్నుగా హతులం గావించి పిదప రేణుకను దెగవ్రేయు మని త్వరపెట్టిన బెట్టుల్కి యట్టికట్టిడితనంబున కొడిగట్టుట కెట్టిపాపంబు చేసితినో యని యెదఁ బట్టుసాలక నెట్టుకొనుదట్టపు నెవ్వగ నిట్టట్టై యెట్టకేలకు నొడంబడి దిట్టతనంబునఁ దనతోఁబుట్టువుల నొకరొకరిఁ జెట్టవట్టి కడకు రాఁదిగుచుచు వారు తమ్ముఁడా నీకిది ధర్మంబుగాదని వాపోవుచు నొకకేల మాతృకంఠంబు విడక నొకకేల నొడ్డించుకొన నొడ్డారంబు మానక గండగొడ్డంట నన్నలువుర న్నలజడ్డిగంబులు ద్రెంచిన దిగువంబడ్డ తత్కళేబరంబులపై వ్రాలి వారిబిడ్డలు నిల్లాండ్రు కన్నీరు మున్నీరై దొరుగ నురంబులు శిరంబులు మోదికొనుచు బహువిధంబుల విలపించుచుఁ గట్టా యిట్టి శోకం బెట్టు భరింపఁ గలవారము రామా పరశ్వథంబుననే యిఁక మావధంబునుంగావించి యధిపులం జేర్చి యధికపుణ్యపదంబునం బొమ్మని వేఁడుకొనిన నట్టిక్రూరకర్ముండ నాఁగదాయని రెట్టించువగ రైణుకేయుండు దల్లికిం బ్రణమిల్లి యమ్మా భావంబున నిష్టదైవంబుఁదలంచుకొమ్మనిన నమ్మాసిని నాకింక నితరదైవంబున్నదే యనిపతికి నమస్కృతిచేసి మహాత్మా మనోవాక్కాయ కర్మంబుల నీవ దైవంబని యుండుదుంగాని యొండెఱుంగఁ బురాకృతవశంబున నిప్పుడిట్టిమానసికదోషం బనుభవించితి నీదోషంబు మరణాంత ప్రాయశ్చిత్తంబున నివృత్తంబుగావించి నాజన్మజన్మాంతరంబుల మీకే

దాసినై పరిచర్య సేయుటకు నను గ్రహింపుం డని పునర్వందనంబు చేసి కరగత పరశుధారాభీముం డగుపరశురాముం గనుంగొని కుమారకా క్షణభంగురంబైన యీశరీరంబునకుఁ గా విచారంబు వలదు జనకవాక్యోల్లంఘనంబున రుక్మవదాదు లిట్లయిరి గదా నీవైన జనకవాక్యప్రతిపాలనంబున దీర్ఘాయుష్మంతుఁడవై కులంబు నిలుపుమని రేణుక పద్మాసనాసీనయై పుత్త్రా యన్యుల నియమింపక నా పతి నిన్ను నియమించి మేలు చేసెఁగనుక చెదరక ధారదప్పక యొక్కపెట్టునం దెగనఱకు నీనేరుపు సూతమను మాత తెగువసూచి తల్లి తెగనఱకుమంచుఁ బెంచితివే యీచేతులంచుఁ బలపలకన్నీరునించి యొడలు గడగడవడఁక జమదగ్నిదురాగ్రహదుర్గకుం బలి వెట్టుచందంబున నెట్టకేలకుఁ గేలికుఠారంబున రేణుకశిరంబు గఱుక్కునం దెగనఱికినఁ దలమిడిసి యల్లంతటంబడియెఁ దత్కంఠనాళంబున జుల్లున రక్తంబు వెడలునప్పుడు హాహాకారంబులు సేయువారును రేణుకవలన నేమిపాపం బిది యధర్మం బనువారును నిట్లయిన స్త్రీలకింకఁ బాతివ్రత్య మతిదుర్లభంబనువారును ఋషుల కింతరోషంబు చెల్లునే యనువారును పరశురాముం డతిక్రూరకర్ముండు పొమ్మనువారును రాముం డేమి సేయుఁ దండ్రి సెప్పినయట్లు సేసెననువారును దండ్రి ముది ముది తప్పు సెప్పిన నకార్యంబు రామునకుం జేయఁ దగునే యనువారును జేయకున్న నన్నులపా టొందఁ జేయనువారును నెట్టిపాటొందినఁదా నేమి యిట్టిక్రూరకర్మంబున కొడిగట్టఁదగునే బ్రాహ్మణున కనువారును వీరెక్కడిబ్రాహ్మణులు జన్మాంతరంబున బోయ లనువారును బోయలైనం దమవారిం దెగఁజూతురే యనువారును నిట్టియుత్కృష్టకర్మంబున జమదగ్ని కిచ్చుటనె యనుభవంబునకు రాకపోవునే యనువారును జమదగ్ని సర్వజ్ఞుం డతఁ డెఱుఁగడే యిది యెట్టి ధర్మసూక్ష్మంబో యనువారు నైరి యయ్యాశ్రమవాసు లయ్యెడ గరుడగంధర్వసిద్ధవిద్యాధరాదులతోఁ గూడ బ్రహ్మరుద్రేంద్రాదు లంబరంబున నిల్చి యాసాహసకర్మం బద్భుతంబని చూచుచుండి రయ్యవసరంబున. 87

చ. బళిబళి నిన్ను మెచ్చితి నపారభుజాబలధామ రామ నీ
వలయు వరంబు వేఁడు మనివారణ నిచ్చెద నన్నఁ దండ్రి ప
జ్జలజములందు వ్రాలి మునిచంద్ర యొసంగుము జీవితంబు ల
న్నలకును నాదుతల్లి కనినం జమదగ్ని ప్రహృష్టచిత్తుఁడై. 88

తే. వారివారితలలు వారివారికబంధ, ముల నమర్పఁబంచి మునివరుండు
గరకమండలూదకములు పైఁ జల్లిన, సుతులతోడ బ్రతికె సతియు నంత. 89

ఉ. నిద్దురవోయి లేచుగతి నీరజలోచన లేచి నవ్వులే
ముద్దుమొగంబుతోఁ బతికి మ్రొక్కి పదానతులైన పుత్త్రులం
దద్దయుఁ గౌఁగిలించి మునిదారలతోఁ దగసుద్దులాడుచుక్
నిద్దపువేడ్క నందఱను సివ్వైరపాటున ముంచె నత్తఱిన్. 90

క. విరిసోనగురిసె మొరసె, న్సురదుందుభు లపుడు మిగులఁ జోద్యములనుచుం
బరితోషంబున వేలుపు,దొర లెన్నిరి వందిమాగధులవలె నంతన్. 91

క. జమదగ్ని యొసఁగె రామున, కమితభుజాబలము సంగరాంగణవిజయం
బమరనరాజేయత్వము, నమరత్వము లోనుగాఁగ నఖిలవరములున్. 92

క. హర శిష్యుండై సురరిపు, హరణం బొనరించి శివుదయ న్దివ్యాస్త్రో
త్కరముఁగని గుహునిపై మ, చ్చరమున భేదించెఁ గ్రౌంచధర మొకకోలన్.

సీ. అంతటఁగార్తవీర్యార్జునుం డొకనాఁడు వేఁటలాడఁగవచ్చి విపినవాటి
గజగండభేరుండఖడ్గాదిదుష్ట సత్త్వములను ఖండించి శ్రమమువింది
జమదగ్నియాశ్రమస్థలముఁ బ్రవేశించి యతఁడు విందొనరింప నారగించి
కామధేనువుఁగాంచి కలుగదొకో యిట్టి యావునావంటిజనాధిపతికి

తే. నంచు నెంచుచుఁ బురమున కరుగ నతని
చిత్తమెఱిఁగి కుమారు లుద్వృత్తు లగుచు
రాముఁ డటలేనివేళ నాశ్రమముసొచ్చి
కామగవిఁదెచ్చి తమయింటఁ గట్టికొనిరి. 94

శా. ఆవార్తల్విని భార్గవుండు పటురోషావేశసందీప్త నే
త్రావిర్భూతహుతాశనప్రభవ ధూమాకార ఫాలస్థల
వ్యావల్గద్భ్రుకుటీ మహోగ్రుఁడయి దోరంచత్కుఠారంబుతో
వే వచ్చె న్నగరాటవీ జనపదాన్వేషంబు గావించుచున్. 95

చ. అల గాధేయుఁడు చక్రవాళ కులశైలాంభోధిదేవాప్సరో
లలనాదిప్రతిసృష్టిచేసె నన సాలంబు ల్మహాసౌధరా
జులు ఖేయంబు నృపుల్సుతు ల్మొదలుగా సొంపొందు మాహిష్మతిం
దిలకించెన్ భృగురాముఁ డద్భుతరసోన్మేషానిమేషంబుగన్. 96

మ. కని యారా కృతవీర్యనందనునిభాగ్యం బంచుఁ దద్గోపురం
బున నుగ్రాకృతి నిల్వ నచ్చటిజనంబు ల్భర్వుతోఁ బోయి య
ర్జునభూభర్తకుఁ దెల్ప నాతఁడు గడుం జోద్యంబుతోఁ దోడి తె
మ్మనుచు న్నైజపురోహితుం బనుప నయ్యార్యుండు శీఘ్రంబునన్. 97

తే. ఎదురుగావచ్చి నృపతి మిమ్మిపుడుతోడి, తెమ్మనియెఁబ్రేమ భృగురామరమ్మటన్న
భార్గవుఁ డనర్గళాగ్రహాభర్గపటిమ, నిట్లనుచుఁబల్కె నృపపురోహితునితోడ.

క. మేమేటికి వచ్చెద మటు, కామగవిం దెచ్చి యొసగు గ్రక్కుననని న
భూమీసురుఁ డెఱిఁగి థరి, త్రీమండలపతికిఁదెల్ప ధీరతనతఁడున్. 99

క. తనయులకుఁ జెప్పిపంపిన, విని వార లొసంగ మనిన విభుఁడు సుతులఁ గా
దనలేక గోసహస్రము, వినయంబున నొసఁగఁబనుప విప్రుఁడు నటులున్. 100

క. ఒసఁగినఁ గనుఁగొని కనుఁగొన, నెసఁగిన కెంజాయఁపొసఁగ ఋషిపతి మద్దే
నుసమానులె యీ ధేనులు, మసారమున కెనయె గాజుమణు లెన్నైనన్. 101

తే. వలదుపొమ్మన విప్రుఁడావార్తఁ దెలుప
విని నృపాలుఁడు మాతోడ వికటమేల
విప్రుఁ డేమాత్రమునైన వేడ్కఁ జెంద
వలయు ననుమాట వినఁడె భూవలయమునను. 102

తే. అటులుగాకున్న దనయిచ్చు యాత్మజులకుఁ, జెప్పిపంపిన విన రేమిసేయువాఁడ
ననిన నామాట విప్రుచే నాలకించి, యేల కించిత్తు నన్నెంచఁ డితఁ డటంచు.

ఉ. మున్నుగ ద్వారరక్షుల సముద్ధతసంగరరంగదక్షులన్
ఛిన్నులసేయు భార్గవుని సేనలుగూడి యెదుర్ప భూధరా
భ్యున్నత మత్తదంతి హయతుంగశతాంగభటవ్రతానమున్
ఛిన్నముచేసె రాముఁ డతిభీమ కఠోర కుఠారధారలన్. 104

తే. అంత హతశేషమైన సైన్యంబు గొంత
యెంతయును భీతినేఁగె దిగంతములకు
నంతయును విని రోషితస్వాంతుఁ డగుచుఁ
జింతఁ జేయుచు మేదినీకాంతవరుఁడు. 105

క. తనచేతనున్న చాపముఁ, బనిచి నిషంగంబు మెట్టఁబనిచిన నదియుం
జని గొనయమెక్కి చాపము, దనయంతనె సంధిలెన్నితప్రదరములన్. 106

క. సంధిలుచు భూనభోంతర, బంధురతన్నిగుడుబాణపంక్తులు దునిమెం
గంధరగణముల సప్త, స్కంధముగతి రాముఁడల్లచాపము దునిమెన్. 107

క. చాపము దునిసిన నిషునిధి, రోపంబులు వెడలి తనదు ఱొమ్మగలింపం
గోపంబున భృగుపతి ప్రతి, రోపంబుల నృపునిశరధి రూపఁడగించెన్. 108

ఉ. అంతట నర్జునుండనుప నాయుధము ల్బహురూపధారులై
యంతకదండదారుణములై శతకోటి శితంబులై హయః
కాంతకరోజ్జ్వలంబులయి కాలమహాభుజగాదిరాజదు
ర్దాంతములై హుతాశన కరాళములై తనపైపయింబడన్. 109

క. పరశువున రాముఁ డన్నిటి, నిరసింపఁగ నృపతి యణిమ నేర్పున నణువై
పరికింపఁగ వచ్చినదనుఁ, బరమమహా యోగి దెలిసిపట్టఁ దివురుటన్. 110

చ. దివి భువి నిండియున్న ఘనదేహము మేరులసత్కిరీటము
న్వివిధ విభూషణంబులును వేయి విధంబుల నాయుధంబు ల
త్యవితథ తేజము న్మహిమనంది త్రివిక్రముఁబోలియున్న న
య్యవనిపుఁ జించె నంచిత శరావలి రాముఁ డచంచలాత్ముఁడై. 111

మ. గరిమన్ ధారుణిఁ ద్రొక్కి దిక్కరులు మ్రొగ్గం గట్టు లిట్టట్టుగా
ధరణీవల్లభు డంత భార్గవుఁడు తత్పాదంబు నుగ్రాశుగ
స్ఫురణ న్నించిన ఖడ్గఖేటధరుఁడై భూమీశుఁ డత్యాశుగ
త్వరతో మింటఁ జరించుచున్ లఘిమచే దర్పం బనల్పంబుగన్. 112

క. ఖగగతి వ్రాలి ఖరాసి, న్భృగురాము శిరంబువ్రేయ ఋషి పరశువునం
దెగనఱికినఁ దత్ఖడ్గము, జగతీనాయకుఁడు ప్రాప్త సౌభాగ్యమునన్. 113

ఉ. హా యనిచేయిసాఁప బహుళాయుధము ల్చేయిగూడు నన్నియు
న్వేయివిధంబులం దునుము వేగ భృగూద్వహుఁ డంతలోనఁ బె
క్కాయుధము ల్ధరించు మనుజాధిపుఁ డంతనె త్రుంచు రాముఁడు
న్నాయక కోటులేసి సురసంఘము విస్మయమంది చూడఁగన్. 114

క. అహమిక భార్గవుఁ డిటువలె, బహులాయుధ తతులఁదునుమఁ బ్రాకామ్యమహా
మహిమాఢ్యుఁడు నీరమురహి, మహిలీయముగాఁ గుఠారి మహి భేదించెన్.

మ. ఒకచోఁ దేలి మహీశుఁ డీశతగిరీంద్రోద్యద్ధ్రధారోహణో
త్సుకుఁడై సేనకుఁ జేయివీచిన భటుల్బ్మాలాది నానాయుధ
ప్రకరంబు ల్వ్రేలుఁగ న్భృగూద్వహుని పైపైఁబర్వ నుర్వీజముల్
పెకలెం గట్టుదనంతఁడా నెగసివ్రాలె న్రాముపై నత్తఱిన్. 116

సీ. నిబిడరోషజ్వాల నేత్రాగ్నిశిఖలతోఁ బటుతరోగ్ర ప్రతాపంబు వెలుఁగ
నిటలవక్రీభవ చ్ఛటుల భ్రూకుటితోడఁ గోదండదండంబు గొనయమెక్కఁ
గటుదంతసంఘర్ష కిటకిటస్వనముతో శింజినీనినదంబు సెవుడుపఱుప
ద్వేషణభీషణ భాషణంబులఁగూడి క్రొవ్వాఁడితూపులు గుదులుగొనఁగఁ
తే. జించి చెండాడె భుజబలో దంచదహిత
హైహయాధీశ సేనల నగవితతుల
జలజములు ద్రుంచు మదమదావళము లేవ
రాముఁ డాహవవిజయాభిరాముఁ డగుచు. 117

తే. వశితచే నంత ధారుణీ వల్లభుండు, మెఱుఁగు మెఱసిన రీతి భ్రమించుచుండి
యఖిల దిక్కులఁ దానయై యనుపమాన, మానమున నిట్టులనియె నమ్మౌనిఁ గాంచి.

ఉ. భార్గవరామ నీవు నొకపౌరుషశాలివిఁ బోలె మచ్చమూ
వర్గముతోడఁ బోరెదవు పద్దిక సాహస మస్మదీయదో
రర్గళనిర్గళద్బహువిధాస్త్ర పరంపర కోర్చి నిల్వఁగా
భర్గుఁడవో ముకుందుఁడవొ పాఱుఁడ వింతియకాక పాఱుమీ. 119

చ. ధరణిసురుండ వంచుఁ జెయి దాళితిగాని పరుండవైన దు
ర్భరశరమండలిం గెడపి ఖండనసీమఁ బఠుండ నుంతు సం

గరముఁద్యజించు మింకయినఁగాక యెదిర్చిన నోర్వఁ జెప్పితిన్
దురితములేదు నాకిఁకను దోఁచినరీతి నొనర్తు గ్రక్కునన్. 120

చ. పొలుపుగఁ గొండకట్టెలకుఁ బోయెడివానివిధంబుదోఁప గో
డ్డలి యిదియేమి దీనజగడం బొనరింపఁగ వచ్చితే బళా
బళి భృగురామ యన్న నరపాల నిజంబు సమిత్ప్రియుండనై
నలువుగ నర్జునచ్ఛిదమొనర్పఁగ వచ్చితి నంచు రాముఁడున్. 121

శా. ఔరా విప్రుఁడ నంచు నం జులకసేయ న్వచ్చితే మంచిదే
రావమ్మా ధనువ్రాని నీవయినక్షాత్రం బేను వీక్షించెద
న్శూరత్వంబులు మీకె యంచు నజుఁ డెచ్చో ముద్ర గావించెనే
లేరా బ్రాహ్మణశూరు లింకిటను గల్పింతు న్ననుం జూడుమా. 122

మ. ప్రమథేంద్రుండు నుతింప నంపమొనచేఁ గ్రౌంచాద్రి భేదించి మా
ర్గముఁ గల్పించితిఁ దొల్త నంచలకుఁ దత్కాండంబుల న్నీదువ
క్షము భేదించి మదీయకీర్తినవహంసం బెల్లచోఁబోవ మా
ర్గముఁ గల్పించెద నాబలంబుగను మింకం గార్తవీర్యార్జునా. 123

తే. అనుచు రాముఁడు ఘనరీతిఁ దనపృషత్క, తతి సహస్రకరస్ఫూర్తి దరలఁ జేయఁ
బఱచె నంతట నర్జున పక్షబలము, మానసమున కధీనమై మనుజవమున. 124

ఉ. అంతట భార్గవుండు బిధురాగ్రకఠోర కుఠార ధార దు
ర్దాంతమహాకృతారి వనితా జనితాస్రము కార్తవీర్యభూ
కాంతభుజాసహస్రము సగర్వసహస్రముగాఁగ మించివి
భ్రాంతునిఁజేసి కుత్తుకకుఁబాపెశిరంబున దక్షిణంబునన్. 125

తే. కార్తవీర్యుఁడు ఘనసమీకార్తవీర్యుఁ
డగుచుఁ గూలిన నన్యోన్య మయుతు లగుచు
నతని పుత్త్రకు లయుత సంఖ్యాతులెల్ల
కడల కేగిరి ప్రాణము ల్గాచి కొనఁగ. 126

చ. అసదృశకీర్తికామగవి నాజిశరత్కబళీకృతార్జునుం
డెసలఁ జరింపఁబంచి జగతీవరజాహృతకామధేనువున్
మసలక తెచ్చియిచ్చి నృపమారణముల్ జమదగ్ని మౌని కిం
పెసఁగఁ గుఠారి దెల్ప నతఁ డిట్లనియెన్ సవిషాదచిత్తుఁడై. 127

సీ. నిరతంబుఁ గొల్వఁడే దురితంబు లణఁగించు దానేప్సితత్యాగి దత్తయోగి
భుజసీమ నిల్పఁడే నిజధామసంరక్షితాబ్ధి చతుష్కాంత నవనికాంతఁ
జెఱసాలపెట్టఁడె మొఱసాలపెట్టంగఁ బ్రధనజయోత్కంఠుఁ బఙ్క్తికంఠు
ధృతిఁదృప్తుఁజేయఁడే యతితప్తుఁడై వేఁడు సకలదాహఘ్నోద్ధుజాతవేదు

తే. సకల సామాన్యుఁడే యణిమాదిసిద్ధి, సిద్ధకీర్తిత్రిభువన ప్రసిద్ధకీర్తి
స్నిగ్ధసద్గుణరత్న ప్రసిద్ధమూర్తి, శత్రుసమవర్తి యర్జునచక్రవర్తి. 128

క. ఒకయావున కై నృపునే, టికిఁ జంపితి వింతకటికిడెందము దగునే
యకటా విప్రున కఘునా, శకముగ నీకుఁ దీర్థయాత్ర సలుపుము పుత్త్రా. 129

క. అనినం గాసిమ్మని పని, వినియె భృగూద్వహుఁడు కార్తవీర్యసుతులు తం
డ్రిని జంపిన పగ తీరుచు, కొనవలెనని పొంచియుండి క్రూరాత్మకులై. 130

మ. ఒకనాఁ డాశ్రమవేదికాంతరమున న్యోగాఢ్యుఁడై యున్న య
య్యకలంకున్ జమదగ్నిఁ జుట్టుకొని చేయంటన్ జడల్బట్టి మ
స్తకముం బాణి కృపాణిఁగొట్టి ధరమీఁద న్వైచి వేచన్న రే
ణుక హానాథ యటంచు మోదికొనియెన్ శోకంబుతోఁ బల్మఱున్. 131

తే. ఏటిలోపలఁ దీర్థంబు లెల్లఁ దిరిగి, యప్పుడచటికి భార్గవుఁ డరుగుదెంచి
తండ్రిఁ గనుగొని శోక దందహ్యమాన,మానసుండయి విలపించె దీనుఁడగుచు.

క. కలనైనఁ బరుల కాపదఁ, దలఁపని నీకిట్టికీడు దైవముదలఁచెం
దలక్రొవ్వి నేనొనర్చిన, కలుషంబున నేమి సేయఁగల నిఁక తండ్రీ. 133

తే. అనుచు వగచుచునున్నచో మునులు రుచిర
వాగమృతధారఁదచ్ఛోకవహ్ని నణఁచి
తండ్రికై తర్పణాది కృత్యములు దీర్పు
మనిన భార్గవుఁ డనియె సత్యాగ్రహమున. 134

క. అనదవలె నదిజలంబుల, జనకునకుం దర్పణం బొసంగుదునే య
ర్జునసుతశోణితములచే, నొనరుతు వినుఁ డదియుఁగాక నొక్కప్రతిజ్ఞన్. 135

చ. ఇరువదియొక్కమాఱు జనయిత్రి యురఃస్థలి మోదికొంట నే
నరసితి నన్నిమాఱులు నృపాన్వయజాతుల దుర్వినీతులన్
దురితసమేతులన్ ఖలులఁ ద్రుంపకమాన నటంచుఁ గ్రోధినై
పరశువుఁబూని యర్జుననృపాలకుమారజిఘాంస నత్తఱిన్. 136

సీ. మునుమున్న నతిరయంబునను మాహిష్మతి కరిగి తన్గనుఁగొని యార్తులగుచు
నెఱుఁగక చేసితి మీతప్పు సైరింపు రామరామయటంచుఁ బ్రాణభీతి
బతిమాలివేఁడినఁబదములువ్రాలిన సందులుసొచ్చిన శరణమనినఁ
దలపీడ మొలపీడ నలుగడఁబఱచినఁ బూరిగ్రసించినఁ బోనీక

తే. బ్రహ్మఘాతుకులార దురాత్ములార, దయయుధర్మంబుమీయందుఁదలఁపఁదగునె
యనుచు గోచరులైన యర్జునసుతులను,బాఱిగొఱియల నఱకిన పగిది నఱకి. 137

చ. పురముల కేఁగు భూవరులఁబోరికిరమ్మని చీరు వచ్చినం
బరశువుచేతఁ జీరు భయపడ్డనృపాలురు రాకయున్న స

త్వరముగ నీడ్చి తెచ్చి యమవాసముఁ జేరుచు నిట్లు ధారుణిం
దిరుగుచు నెల్ల రాజుల వధించె భృగూద్వహుఁ డట్టివేళలన్. 138

సీ. కొట్టివై చినతల ల్గుట్టలై కాటుకకొండలదండిని మెండుసూప
భూరిమాంసంబులు ప్రోవులై మించుచుఁ గాంచనాచలములకరణిఁ గాంచ
నాకసం బంటిన కీకసరాసులు రజితశైలంబుల రహివహింప
నెట్టనై నెత్తురు టేఱులువాఱుచు శోణనదంబుల సొంపు నింపఁ

తే. జెలఁగి మెసవుచు భూతము ల్చిందులాడె
కంకగృధ్రాదిఖగముల కఱువుదీఱె
నారదుఁడు మెచ్చుచును దండనాలుపాడె
ధరణి నిర్భరయగుచు సంతసముఁగూడె. 139

తే. ఏనుమడుగు లగుచు నిల రాజరక్తంబు, గనె శమాప్తపంచకప్రసిద్ధి
రాముఁ డాజివిజయరమఁగూడి క్రీడింప, నలరుకుంకుమంపుఁగొలనులనఁగ. 140

సీ. ఇవ్విధంబున రాముఁ డెల్లరాజులద్రుంచి చిత్రశక్తిని గురుక్షేత్రమునను
బరిహృతపాతకపంచకంబుగ క్షోణినాయకరక్తంబునను శమంత
పంచక మొనరించి భక్తితోనటఁబితృ తర్పణంబు ఘటించి ధన్యుఁడగుచు
నశ్వమేధముచేసి యలసరస్వతిలోన నవబృథస్నానంబు లాచరించి

తే. యవని దక్షిణగాఁగశ్యపున కొసంగఁ
దన్మహత్త్వంబునను జమదగ్ని శీర్ష
యుక్తుఁడై సప్తఋషులలో నొక్కఁడగుచు
వెలుఁగుచున్నాఁడు నక్షత్రవీథియందు. 141

ఉ. అంతట శాంతిగైకొని వనాంతమునం దపమాచరించె దు
ర్దాంతమహాభిరాముఁ డగురాముఁడు నయ్యెడ గాధిమేదినీ
కాంతుకుమారపౌత్త్రుఁ డతిఘాతుకబుద్ధి పరావసుండు త
త్ప్రాంతకుఁజేరవచ్చి దురహంకృతిమీఱఁ దృణీకరించుచున్. 142

మ. మును మున్నీవుప్రతిజ్ఞ చేసితివి నిర్మూలింతు క్షాత్త్రం బటం
చును నేఁడేల భయంబుఁజెందితివి యిచ్చో నట్లుగాదే ప్రవ
ర్ధనరాణ్ముఖ్యులనొంపవేమిటికిఁగారా వారు రాజు ల్మనుం
గనినం బోవఁగనిత్తురే తొలఁగు మింకన్ దుష్ప్రతిజ్ఞానిధీ. 143

వ. అని సదృక్షమునిసమక్షమంబునం బరావసుం డధిక్షేపించిన నతివీక్షరూక్ష
ణుండై భృగుకులాధ్యక్షుం డిట్లనియె. 144

క. బాలురు వృద్ధు లటంచును, జాలించితిఁగాక వెఱవ క్షత్త్రియుల కికన్
నేలంగల రాజులను స, మూలం బాబాలవృద్ధముగ ఖండింతున్. 145

మ. అని యత్యుగ్రత భార్గవుం డవనిలో నాబాలవృద్ధంబుగాఁ
దనిమెన్ రాజుల నేమిచెప్పుదును దద్రోషంబు రాజాంగనా
జనగర్భంబుల నూడ్చి హుంకృతి ధనుజ్యాటంకృతిన్ ఘోరగ
ర్జనలన్ రూక్షనిరీక్షణచ్ఛటల దుర్దాంతాట్టహాసంబులన్. 146

తే. ఇవ్విధంబున రాజుల నెల్లఁ ద్రుంచి, యరిగి మఱికొన్ని నాళ్ళకుఁ దిరిగివచ్చి
అదిఁ దనదృష్టిపథమున కందనట్టి, గర్భములఁ బుట్టుశిశువులఁ గని వధించు. 147

శా. ఈలా గిర్వదియొక్కమాఱు నృపులన్ హేలాగతిన్ రాముఁడా
బాలప్రౌఢజనంబుగాఁగ వధియింపన్ రాజకాంతావిలా
పాలాపంబులు భూమినెల్లెడల మెండై నిండెఁ దద్దైన్యము
న్నాలించె న్మదినెంచి కశ్యపుఁడు రాముం జేరి దీవించుచున్. 148

మ. ఇల నిక్షత్రమొనర్చి చేసితి మఖం బీవిశ్వవిశ్వంభరన్
బళిరే దక్షిణగాఁగ నిచ్చితివి దానక్షాత్రధర్మంబులం
గలరే నీసరి యీక్షితిస్థితిని సాక్షాత్పంకజాక్షుండ వీ
వలఘుస్తోమయశోభిరామ భృగురామా సార్వభౌమాంతకా. 149

క. మాకొసఁగిన వసుమతిలో, నీ కేటికి సంచరింప నిఁక దక్షిణర
త్నాకరతీరముఁ జేరు ప్ర,భాకరశశికులవిరామ భార్గవరామా. 150

క. అన మంచిది యని రాముఁడు,చని చాపం బెక్కువెట్టి శరము [1]దొడిగి వా
ర్ధినిఁ గొట్టఁ బోయి నంతనె, తనరంగా కొంతచోటు తత్క్షణ మొసఁగెన్.

తే. అందు విహరించె రాముఁ డనంత నంత
బ్రాహ్మణులకిచ్చి యంతఁ దపంబుసేయఁ
జనియెఁ గశ్యపుఁ డవని కాశ్యపి యనంగ
నమరె నదియాది మఱియుర్వి యాట వినుము. 152

చ. క్షితిసురు లిట్లుకశ్యపునిచే మహిఁగాంచి ప్రభుత్వమొప్ప సం
తతమును రాజభోగపరతంత్రత భార్గవుచే ననాథలై
గతిమఱి యొండులేమి నృపకాంతల సమ్మతి బల్మినైన సం
గతి యొనరించుచుం గ్రతుమఖక్రియ లన్నియు నీఁగి రయ్యెడన్. 158

తే. తగిన దండంబులేమి నుద్దండవృత్తి, వైశ్యులును శూద్రులును విప్రవరు లుదార
గోధనాదుల బలిమిఁ గైకొనఁగఁ దొడఁగి, రిట్లరాజకమై ధర్మ మెల్లఁ జెడిన. 154

క. కుతలం బతలం బంటిన, వెతలం బడుచున్న జనుల విని కశ్యపుఁ డూ
రుతలంబున నెత్తఁగ క్షో,ణితలం బుర్వియనఁ బరఁగు నృపకులతిలకా. 155

---

1 దొడిపయో, ధినిఁ గొట్టుఁ వేఁడఁ జుట్టుం, దనల్లోఁ జేటంతచోట్లుఁ దటమున నొసఁగెన్.

వ. ఇవ్విధంబున కశ్యపమునివలన సముద్ధరింపంబడిన ధరావరోహ యద్ధీరాగ్రణి
కిట్లనియె. 156

మ. అనఘా విప్రులు ప్రోవలేరు నను బ్రోద్యద్బాహుశౌర్యంబుచే
ఘనులౌ రాజులె గాని భార్గవమహోగ్రక్రోధదావాగ్ని ద
ప్పినవార ల్గలరందు నందు నృపతు ల్వేర్వేఱందు నన్నామము
ల్విని రప్పింపుము వారి ధర్మపరుల న్విఖ్యాతశీలాఢ్యులన్. 157

సీ. కశ్యపమునినాథ కాచితిఁగొందఱ హైహయులను గుహలందు దాఁచి
పౌరవాన్వయుఁడు విదూరథతనయుండు ఋక్షవద్గిరియందు ఋక్షరక్ష
సౌదానవర్యుండు శక్తిజు శరణొంది దధివాహసుతుఁడు గౌతమునిఁ గొలిచి
గోపాలనముఁజేసి గోపతియనురాజు వత్సముల్మేఁపుచు వత్సనృపుడు

తే. గృధ్రకూటమనెడు గిరినికోలాంగూల, జాతివలనభూతి జలధిచే మ
రుత్తుసుతులు మువ్వురును బ్రతికిరివారిఁ, బతులఁజేయు నాకు భవ్యమతుల.

మ. అని ప్రార్థించిన మంచిదే యని దయైకాయత్తచిత్తంబుతోఁ
మునిచూడామణి శిష్యులం బనిచి సమ్మోదంబుతోఁ దెచ్చి వా
రిని సామ్రాజ్యపదాభిషిక్తుల నొనర్చె న్వారలుఁ భూమిపా
లనముంజేసిరి ధర్మమెచ్చ జన ముల్లాసంబుఁ గాంచె న్నృపా. 159

తే. విప్రులకు రాజసతుల కావిర్భవించి, రుత్తమక్షత్రియులు ధర్మయుక్తు లగుచు
నంతటను వారి సంతతులతిశయిల్లె, ధరణి సంతటఁ దామర తంపరగుచు. 160

తే. భార్గవుం డిప్పుడు మహేంద్రపర్వతమున
నున్నవాఁడు తపోధను ల్దన్నుఁగొలువ
నాతఁడేగాదె భీష్మకర్ణాదులకును
జాపవిద్యోపదేష్టయై జయము లొసఁగె. 161

మ. అనఘా యీభృగురామచర్య వినువా రత్యంత పుణ్యాత్ములై
యనిశంబుఁ బహుభోగభాగ్యములు దీర్ఘాయుష్యవై దుష్యముల్
ధనదాన్యంబులు బుత్త్రపౌత్త్రులును భద్రంబు ల్మనోభీష్టము
ల్గని రాజిల్లుదు రెందుఁ గాంతురు తుదిం గైవల్య సామ్రాజ్యమున్. 162

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెల్ప విని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెలుపు మని యడుగుటయున్.

ఉ. తీక్ష్ణమహామహోనిధిసుధీయుత దారకతారదారకా
శ్లక్ష్ణకలావిహార యుడుజాలసమాచ్ఛవిహార యాశ్రితా
భీక్ష్ణముదంచితాత్మ యవిభిన్నదృశోరచితాత్మ మేదినీ
రక్షవిధాన దానచతురన్నయశోధన శ్రీయశోధనా. 164

క. పుంఖ్యాతియుత సరస్వతి, సాంఖ్యవిశేషజ్ఞ యోగశాస్త్రాభిజ్ఞా
సంఖ్యావత్పరిపోషక, సంఖ్యాతిగసుగుణధామ సచివలలామా. 165

పంచచామరము. ధరాజరాజరాధిరాజదాతృతాజితాంగణా
ధరాజరాజరాజ దేవతావధూప్రదాసుధా
ధరాధరాధరాధరామృతస్పృహా మహావసుంధరా
ధరాధరాతిశౌర్య ధైర్య దారితారికంధరా. 166

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట్ర భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయ సకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగ నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణిమాచంద్ర రామమంత్రీంద్రప్రణీతం బైన దశావతారచరిత్రంబనుమహాప్రబంధంబునందు షష్ఠాశ్వాసము.

౬. భృగురామావతారకథ సమాప్తము.

౭. శ్రీరామావతారకథ.

సప్తమాశ్వాసము.

శ్రీయుతధామ దిశాక్షా
మాయత సితకీర్తి ధామ మగడలకులధా
రేయ భుజావిక్రమ గా
రేయ సుధీ గేయ సత్యకృష్ణామాత్యా. 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, శేఖరున కిట్టులను వ్యాస శిష్యమౌని
ధరణినాయక రామావతార మింకను, దెలియఁ జెప్పెద వినుమని తెలుపఁదొడఁగె.

సీ. హరిబింబరమావిహారకేళీశ్రాంతి హరికేతనమనోహరిరథము
గంధనాగధుతాభ్రగంధవతీజాత గంధప్రసూనసగంధపదము
వాహసైకగతిప్రవాహ పాంసులగంధవాహధూసరి తాంబువాహఘటము
వీరరసోన్నిద్రవీరభద్ర హసద్గవీరమాహవ మహావీరభటము
తే. ధర్మపరధర్మసాధర్మ్యభర్మవిశ్వ, కర్మనిర్మితశర్మదనర్మహర్మ్య
నిర్మలాభోర్మిదృశిధాతుకర్మితాచ్య, తాభ్రమధ్యాపురం బయోధ్యాపురంబు.

క. ఆపురమేలుఁ దశరథ, భూపాలకుఁ డాజివిజయభుజభుజగమహా
చాపాహితరోపాహృత, కోపాహృతవిమతనృపతి కులపాలకుఁడై. 4

చ. అతఁ డొకనాఁడు నిండుకొలువై చెలువై బలవైరికెంతయుం
బ్రతియగు ఠీవిమీఱఁగఁ బరాకుపరాకు పరాకటంచు వం
దితతులుసారెమ్రొక్క ధరణీతరుణీ పరిణీవరాళి ను
స్నతరుచిఁ దెల్పఁ గానకలనా లలనాకలనాదముల్వినన్. 5

సీ. విశ్వంభరా భారవిధుత కుంభీనస ప్రతిసృష్టి యెవ్వాని బ్రహ్మయష్టి
గాఢాంధకారనిర్గంధ నతమసరోజపకరం బెవ్వానిజపసరంబు
ఘటజాత గౌరవోత్కటహర్షితార్థ విగ్రహచండి యెవ్వానిమహితకుండి
కనకగర్భసాధ్యకౌశికేష్టవిధానతోషితం బెవ్వానిభాషితంబు
తే. కమలసంభవకమలేశ కమలభృత్క, లాకలాపాది సురలోకలోకభయద
కలశదత్తాక్షి యెవ్వాని జలరుహాక్షి, యట్టిఘనుఁడు వసిష్ఠసంయమధనుండు. 6

క. చనుదెంచిన నెదురుగఁ జని, వినయంబునఁ దోడితెచ్చి విభుఁడు సువర్ణా
సనమున నునిచి సపర్యలు, నొనరిచి యిట్లనియె నతిమృదూక్తులు మెఱయన్. 7

మ. అనఘాత్మా యనపత్యతాదురిత మత్యాళీంద్ర మస్మన్మనో
వనజాతాని శజాతమోదరససేవం జొక్క నేసౌఖ్యముం
గనలేనైతి సమగ్రభోగముల నింకం దన్మిలిందంబు గ్ర
క్కన వారింపుము భూరిసంతతి యొసంగం జాలఁ బ్రార్థించెదన్. 8

తే. అనిన సమ్మతి ఋశ్యశృంగాదిమౌని, పతులఁ గూడియరుంధతీప్రాణనాథుఁ
డశ్వమేధంబు సేయించి యధిపుచేతఁ, బుత్రకామేష్టి వేల్పింపఁ బూనునపుడు.

సీ. శచిముద్దుమోమునఁ జక్కఁగాఁ దిలకంబు దిద్దిదిద్దకవచ్చె దేవభర్త
కులశైలతనయ చెక్కులయందు మకరిక ల్వ్రాసివ్రాయకవచ్చె వామదేవుఁ
డొడికంబుగా వాణినిడువాలుకీల్జడ యల్లియల్లకవచ్చె నబ్జభవుఁడు
కలిమిపూఁబోఁడి గుబ్బల కమ్మకస్తూరి పూసిపూయకవచ్చె వాసుదేవుఁ

తే. డన్యదివిజులు దామున్నయట్లు వచ్చి
రింతయును దామసములేక ఋశ్యశృంగ
మౌనిమంత్రబలాహూయమానులగుచు
నహహ కొనియాడఁ దరమె యయ్యనఘుమహిమ. 10

మ. హవిరర్థాగతదేవతావిరహరుష్యన్నిర్జరీభేదన
ప్రవణానంగసమాహృతప్రసవసర్వస్వావమృతాహారలో
కవనీదోహదధూమమో యన వపాగంధస్ఫురద్ధోమధూ
మవితానంబు నభోంతరాళపదవిం బర్వెన్ ఘనశ్యామమై. 11

క. ఆయెడ శిఖిభవ పురుషుఁడు, పాయసభాజన మొసంగె బహువిధమంత్రో
పాయసభాజనక్లృప్తున్, పాయసభాజనములలర నవనీపతికిన్. 12

సీ. దశరథమేదినీధవుఁడు పాయస మగ్రసతికిఁ గౌసల్యకు సగమొసంగి
పిమ్మటఁ గైకేయ ప్రియురాలు గావున కడమ యియ్యఁదలంచి కైకకన్నఁ
బ్రాయంబుచేఁ బెద్దపత్ని నుదాసింపఁ బాడిగాదంచును బరకపాలు
మాత్రంబొసంగి సుమిత్రకుఁ గైకకుఁ బాతికె పాలిచ్చి పరకపాలు

తే. మరలి యెల్లసుమిత్రకె మమతనొసఁగె
మునుపుఁ గొంచెమె యిచ్చితి ననుచు నెంచి
యంతఁ గాంతలు దత్పాయసాంశములను
మెసవి యారూఢగర్భలై యెసఁగుటయును. 13

సీ. హరువుగా మృగనాభి యలఁదితే కుచచూచుకంబుల నైల్యంబు గదియనేల
విడియంపుకపురంపు వెలిడాలు గ్రమ్మినే పసిఁడిచెక్కులు వెల్లబాఱనేల

కటికుచంబుల నీర్ష్యగాంచెనే నేఁడైన బలువుఁజూపె నదేమొ యల్లఁతినడుము
పరమాన్నరుచి గ్రోలఁబరపదార్థములందు నరుచిపుట్టెనొ పల్చనయ్యెఁదనువు
తే. పనులుచఱచుచయ్యెనే యింత బడలనేల
లేలువేఁగింతురే పగలేల నిద్ర
యనుచు దశరథుఁ డతిమోదమెనయు నర్మ
వచనములఁదేల్చె దౌహృదవతుల సతుల. 14

ఉ. మేటిగఁ జైత్రశుద్ధనవమీబుధవారపునర్వసూడుక
ర్కాటకలగ్నవేళ గురురాజులు గూడ గ్రహంబులుచ్చతం
బాటిల నైదుఁ గోసలనృపాలసుతామణిగర్భవారిధిం
గోటిశశాంకతేజముఁజిగుర్కొన విష్ణుఁడుపుట్టె రాముఁడై. 15

తే. అచ్యుతాంశార్ధమున రాముఁ డవతరింప
హరిచతుర్థాంశమునఁగైక భరతుఁ గనియె
నలసుమిత్రకు వెనుకఁబాయసము గొనియు
నాథునుద్దేశమే ప్రధానంబుగాఁగ. 16

క. గుణవతి సుమిత్ర సుజన, ప్రణతుల హరి పరకపరకపా లొసఁగఁగ ల
క్ష్మణశత్రుఘ్నుల శుభల, క్షణుల న్సుజ్జగమువారుఁ గడుహర్షింపన్. 17

సీ. దివిపిక్కటిలమ్రోయు దివ్యదుందుభుల సంరావంబు లభ్రగర్జనలుగాఁగ
నటియించు నప్సరఃకుటిలాలకలమేని మెఱుఁగులు తొలుకరి మెఱుఁగులుగను
దిలకించు వైమానికులచిత్రభూషణాంబరకాంతి యింద్రచాపంబుగాఁగ
మలయాచలాయాత మందమారుతములు తతశీతవాతపోతములుగాఁగ
తే. జనముదశ్రుప్రవాహము ల్పందడింప, మునిజనానందకందము ల్మొలకలొత్త
రావణగ్రీష్మతప్తధరాతలంబు, శైత్య మొందంగఁబుష్పవర్షములు గురిసె. 18

వ. అంత. 19

క. సరభసగమనఝళంఝుళ, చరణమణీనూపురములు సగమెఱిఁగింపం
దరుణులు దెలిపిరి యంతః, పురవనితలు సుతులఁ గనుట భూపాలునకున్. 20

మ. ఘనసంతోషము మీఱఁగా దశరథక్ష్మాపాలచంద్రుండు వే
చనికాంచెం బురుటింటిలోపలను గౌసల్యాంక భాగంబునం
గనియై నిల్చెనొ సర్వలోకముల శృంగారం బనా మీఱురా
ముని గల్యాణగుణాభిరాముని జగన్మోహప్రభాధాముసిన్. 21

తే. దశరథుఁడు రాముఁడై పుట్టె ధరణిలోన, నాత్మయే పుత్రుఁడై పుట్టు ననఁగ వినమె
యట్టియాత్మావలోకనం బవనిపతికి, సమ్మదముఁజేయు టేమియాశ్చర్యమపుడు.

క. పుత్రోత్సవ మొనరించెన్, ధాత్రీపతి రత్నధాన్యధనముల విశ్వా
మిత్రుఁడు దనలోఁ దలఁచెం, జైత్రంబుగ నుత్సవంబు సలుపఁగ నంతన్. 23

తే. నామకరణాదికము లుపనయన మవని
రమణుఁ డొనరింపఁ గ్రమమున రాముఁ డనుజ
సహితముగ వంశగురుచెంత సకలవిద్య
లభ్యసించి ప్రవీణుఁడై యధివసించె. 24

క. అట నొక్కనాఁడు కౌశిక, జటివరుఁ డరుదెంచి సవన సంరక్షణముఁ
ఘటియింప రాము వేఁడినఁ, గటకట పడు దశరథేంద్రుఁ గని గురుఁడనియెన్. 25

సీ. ధరణి నేకాతపత్త్రంబుగాఁ బాలించె బ్రహ్మర్షి రాజర్షి పదముఁ గాంచె
మేనకాధరసుధాపానంబునకుఁ జొక్కె రంభను దిట్టెఁ జట్రాయిగాఁగ
నలుకశక్త్యాదిపుత్త్రుల మన్నిఁ గొనిపించెఁ బశువగు ద్విజపుత్త్రుఁ బ్రతుకఁ జేసె
గురుశాపహతుఁ ద్రిశంకుని దివంబున నిల్పెఁ బీడించె దత్పుత్త్రుఁ బెక్కుగతుల

తే. వేదమాతను గాయత్రి వెలయఁ జేసె, వివిధశస్త్రాస్త్రము లెఱింగె విశదముగను
విననిచిత్రము గాధిపుత్త్రునిచరిత్ర, మనఘగుణగణ్య దశరథజనవరేణ్య. 26

క. సుతుఁ బంపు మితని వెంటం, గ్రతురక్షణమునకు శుభము గలుగు నటన్నఁ
క్షితిపతి కుతుకంబున రఘుపతిఁ బిలువఁగ నూడిగములఁ బనుపఁగ వారున్. 27

సీ. సిగకునందక వెన్కఁ జెరలాడు కురులతో లాగియా మట్టికుళ్లాయి దనరఁ
జిన్నారినొసటి క్రొంజెమట యూడిగములు వలిపెంపుఁ జల్వపావడలఁ దుడువ
నును వెడందయురంబునను జీనిసరిపెణ ల్మిన్నజన్నిదముతో మేలఁ గొనఁగ
బెడఁగు చెంగావిచల్లడముపై బిగియించి కట్టిన క్రొంబట్టు దట్టి దనర

తే. సంజకెంజాయ దగు నీలజలద మనఁగ
మెఱుఁగు టెఱమట్టిజిగితోడి మేను మెఱయఁ
జిగిలిసానాకరంబునఁ జెలువు గులుక
గరిడి వెలువడి వచ్చు రాఘవునిఁ గాంచి. 28

చ. వినయము మీఱఁ జేరి రఘువీర పరాకు నృపాలమౌళి చ
య్యనఁ బిలుమన్న వచ్చితి మటన్న విశేషము లేమి కొల్వులో
ననుచు రఘూద్వహుం డతిరయంబున లక్ష్మణు కేలు దండతో
మినుకుఁ గడానివ్రాఁతపని మేలరిగె ల్పయిపై నటింపఁగన్. 29

సీ. శిరసెత్త మునివ్రేలి వరుస గన్పులుగల్గు బలుకొమ్ము మగఱాల పనులపైఁడి
సింహలలాటంబు జీవదంతంబుల గొడియలు గడవన్నె గొప్పగిండ్లుఁ
బచ్చసూర్యపుటంపుఁ బన్నాగమును మేలి పట్టెచట్టంబు కెంబట్టుపటము
సన్నజీనామాలిజాళువాపిడికుచ్చు ముసనాబు కుచ్చులు పసిఁడిసరిగె

తే. కుట్టుతాపెతబటువులు కొద్దిసులువు, పట్టయొరఁగును గుంకుమపఱపు చలువ
పైరి నీచేలకప్పుఁ జొప్పడు కుమార, యుంచలం బెక్కె శ్రీరఘునందనుండు. 30

క. అడుగుందమ్ముల రజనుం, దుడిచె న్నిబికావహుండు తోడనె యొకడ
ప్పుడు వడిగ మైత్రినొందుచు, నడకువ సౌమిత్రినడచె నగ్రజువెంటన్. 31

సీ. నగరువాకిటనె యందలము డిగ్గిబుజాన వలెవాటువైచిన జిలుగుఁజేల
కటితటంబునఁజుట్టి గండూష మొనరించి భయభక్తు లమర లోపలికి నరిగి
యొడ్డోలగంబయి యున్న తండ్రినిఁ జేరి జనపతి కౌశికముని యితండు
నతిసేయు రామ యన్నను బ్రేమ మ్రొక్కిన "శీఘ్రమేవ వివాహసిద్ధిరస్తు"
తే. అనుచు రాముని దీవించి మునివరేణ్యుఁ, డెత్తియక్కునఁ జేర్చుక యేకపీఠ
సీమవసియింప రాము కౌశికులవారి, వాఁడవైతివె యని నృపవర్యుఁ డనిన. 32

తే. మునులపాలిటివాఁడె రాముఁడు నృపాల
నిజమె పల్కితివనుచు భూభుజుఁడు పనుప
రామలక్ష్మణు లిరువురుఁ బ్రేమవెంట
రా మునీశ్వరుఁ డాశ్రమసీమ కరుగ. 33

మ. తలపెంబట్టుకులాయలుం దళుకునిద్దా యొంట్లుఁ గస్తూరిప
ట్టెలుఁగర్పూరపునామము ల్దగటుదట్టీచల్లాడల్ ఖడ్గము
ల్మోలవంకు ల్విలునమ్ములుం గవదొన ల్మంగొంగుబంగారు దు
వ్వలువ ల్చెలువ్వగ రామలక్ష్మణులు విశ్వామిత్రుతో వచ్చుచోన్. 34

సీ. అటునిక్కిచూచిన నమరావతీపురి వీథివారలు వెఱ వేఁకిపడఁగ
నిటుబారసాఁప దిగీశానపురవాసు లభుక్కొంది సందుగొందులకుఁబాఱ
నటుద్రొక్కి నడచిన నణఁగుభూమిభరంబు భరియింప ఫణిరాజు పడగలెత్త
నిటుగేరినవ్విన నింద్రాగ్ని యమముఖ్య దివిజులంగుళములు సెవులఁ జొనుపఁ
తే. గటుకుఁగోఱలు మిడిగ్రుడ్లుఁ జుఱుకుఁజూపు
వ్రేలుఁజన్నులుఁ దెఱనోరు వికృతముగను
గదియుతాటకిఁగూల్చె రాఘవుఁడు జటిలు
మాట జవదాఁటకట వనమార్గమునను. 35

వ. ఇవ్విధంబున. 36

ఉ. తావచియించుమాట జవదాఁటక తాటక నొక్కకోలచే
గ్రావమగల్చువజ్రి కడకం బడ నేసిన రాము మెచ్చుచున్
దేవనియుక్తుఁడై యొసఁగె దివ్యతరంబయి మించు నస్త్రశ
స్త్రావళి నెల్లఁ గౌశికుఁ డుదారునకున్ రఘువీరమౌళికిన్. 37

ఉ. కాచె రఘుప్రవీరుఁ డటఁ గౌశికయాగము సత్క్రియాగము
న్నీచవిచారులై దనుగణింపక విఘ్నముసేయవచ్చు మా
రీచుఁ బయోధిఁ గూలిచి హరించె సుబాహుని బాహుశక్తి దో
షాచరసేనలం దునిమె సర్వమునీంద్రులు సన్నుతింపఁగన్. 38

తే. గాధిసుతుఁ డంత శ్రీరాముఁ గౌఁగిలించి
యాది నమరుల కొసఁగితి వమృత మిప్పు
డాహవాంతంబున విరోధికీహవాంత
మునను మాకు ఘటించితి వనరుహాక్ష. 39

చ. క్రతుఫలదాయి నీకిఁక ధరాతనయామధురాధరా
మృతము ఘటింపఁజేసెదము మెచ్చుగఁ బోవలె రమ్ము మైథిల
క్షితిపతిజన్మముం గనఁగ సీతవిలాసము సన్నుతింప భా
రతిపతి నేరఁడన్నఁగలరా యిల రామకు నీడుజోడిలన్. 40

మ పువునవ్వ్వైయితావి విచ్చుసుధ చేఁ బొంగారుబంగారుక
మ్మనగంబూనును మేను గౌను నగుఁదా మిన్నంటి వెన్నంటియా
కువలె న్వన్నెలువన్నఁజన్ను లరిరంగున్మించుఁగ్రొమ్మించులల్
హావణించుం గనుమిన్న లెన్నఁదరమా యాబోఁటినాబోఁటికిన్. 41

క. వెన్నెలవన్నెలకు న్నెల, వన్నెలతవరస్మితంబు లందము జేజే
కన్నెల చిన్నెల వన్నెల, క్రొన్నెల నెన్నుదురు మహిజ కొలఁదియె పొగడన్.

క. అనివర్ణించుచు మిథిలకుఁ, జనుచో బహువిధకథాప్రసంగంబులచే
తను దొలఁగించుచు పథసం, జనితపథశ్రాంతి యల్లజనఁజన నెదుటన్. 43

సీ. వికచపద్మకుడుంగవిహరమాణరథాంగసహచరచ్చక్రాంగచటులభృంగ
గాహమానపతంగకరతప్తమాతంగమదగంధిలతరంగమయశుభాంగ
తీరజాతలవంగనారంగతరుసంగకలనినాదవిహంగకలుషభంగ
బహుళశ్రమోత్సంగ పథికహర్షణచంగ సురభిశీతకురంగ వరతురంగ
తే. నురగశయనపదాంగజార్యుత్తమాంగ, జీవితోత్తుంగ జననస్థితిప్రసంగ
కనకగిరిశృంగ నిర్గళద్ఘనమృదంగ, ఘనరవజలానుషంగ నాకాశగంగ. 44

మ. కని శ్రీరామవిభుండు కౌశికునిచే గంగామహత్త్వంబు విం
చును బల్మాఱు భగీరథక్షితిపతిన్ స్తోత్రంబు గావించి మ
జ్జనముఖ్యక్రియలాచరించి యటఁ గౌశాంబీపురీరాజపూ
జనము ల్గైకొని మైథిలోపవనవీథుం జొక్కి తానిట్లనున్. 45

క. విమలాత్మక యేమునియా, శ్రమ మిది వికచప్రసూన సత్ఫలపాళీ
రమణీయ మయ్యు జనసం, గమవర్జిత మాట కేమికారణ మొక్కో. 46

క. అనవిని రామునిఁగని రా, ముని యిట్లను రామ గౌతమునియాశ్రమ మి
వ్వని నెవ్వనిఁగనకుండుట, వినుపించెద వినుము పూర్వవృత్తాంతంబున్. 47

చ. మునుపు రమామనోహరుఁడు మోహినియై భ్రమయింపఁగాఁ ద్రిలో
చనుఁడు సురాసురల్మిగులఁజప్పఁగ నెంచిరి నాదుసృష్టిఁగ

ల్గినమధురాధరామణులఁ గేవలమేనిక నంతకన్నఁ జ
క్కనివనిత న్సృజింతు నని కంజభవుం డధికప్రయత్నుఁడై. 48

సీ. జలజవికాసంబుఁ జంద్రరమ్యత్వంబు ముకురంబు తేట నెమ్మొగము సేసి
కలికిఁబేడిసబెళ్కు కలువరేకందంబు ఖంజనదీప్తిఁ గన్గవ రచించి
తలిరుపల్చదనంబుఁ జళుకుకెంపుమెఱుంగు నమృతంబు రుచి నధరము ఘటించి
కనకకుంభచ్ఛాయ గట్టుగట్టితనంబు బంతిసోయగము గుబ్బల నమర్చి

తే. మించుమించును సంపెంగమించుతావి, తరుణశైరీషకుసుమమార్దవము భాసు
రాంగకము చేసి నిర్మించె నఖిలలోక, మోహనముగ నహల్యయన్ మోహనాంగి.

సీ. లక్ష్మ్యాదికులసతుల్ప్రతులఁ బోయ రొకప్పు డలకాంతఁ జూతురో యనుభయమున
నజుకొల్వునకు సారె కరుదేరుసనకాదు లతిచంచలము చిత్త మంచు నెంచి
తక్కినరాజర్షు లెక్కువమక్కువఁ జిక్కుచొక్కుదురు వీక్షించినంత
నేకల్పమునఁ గాన మెటులు సృజించితి వనినుతింతురు కూర్మి హరియు హరుఁడు

తే. గరుడగంధర్వ సాధ్యాదిఖచరులైన, దినముఁ బదిమార్లువత్తు రవ్వనితఁ జూడ
నొకఁడుఁ దన కిమ్మటని వేఁడఁ డువిదకేను, దగవటంచును దగదెయమ్మగువఁ బొగడ.

క. అంటనొకనాఁడు సుధాశన, కటకేంద్రుఁడు బ్రహ్మఁగొల్వఁ గాఁజని యచటం
గుటిలాలక యొయ్యారము, తటకాపడి చూచెఁ జూపుతమి దీరంగన్. 51

సీ. కిసలయాధర కప్పుగీల్గొప్పుఁ బరికింప మోహాంధకారంబు ముంచుకొనియెఁ
గలకంఠి బెళుకువాల్గనుదోయి పరికింప స్వాంతమంతంతకుఁ జంచలించె
మోహనాంగి మెఱుంగుమోవి విలోకింప ననురాగవల్లిక ల్గొనలుసాఁగె
వనజాయతాక్షి లేనునుగౌను దిలకింప ధృతికిఁ బ్రాపించె నదృశ్యలీల

తే. యర్హ మనవచ్చు నొకదారి నది బలారి
కువిదలావణ్యవారాశి నోలలాడ
నతనుతాపంబు జనియించు టరిది గాని
యిటులు మోహితుఁ డగుచు సురేంద్రుఁ డపుడు. 52

సీ. కలికిగుబ్బలఁ బోలఁగా నిమ్మపండులు దొరలకుఁ జేకాన్కతరము లయ్యెఁ
జిలుకలకొల్కి చెక్కులడాలు గులుకఁగాఁ దళుకుటద్దము సూడఁ దగినదయ్యె
నొసపరిమిసిమి నెన్నొసలిపసల్గాంచ మొలకక్రొన్నెల జను ల్మ్రొక్క నయ్యెఁ
దరుణికమ్మని మేనితావి గ్రమ్మఁగఁ బూవుటెత్తులు శిరసావహింప నయ్యె

తే. మగువ నీకఁ బెండ్లియాడఁగాఁ దగినధన్యుఁ
డఖిలలోకైకమూర్ధన్యుఁ డగుట యరుదె
యంచుఁ దమిమించఁ బదరి యాచంచలాక్షి
నిమ్మనుచు వేఁడ నగి బ్రహ్మ యీయననిన. 53

ఉ. గుండియ జల్లనంగ నెదగుందుచుఁ గొంచొక ధైర్యమూదియా
ఖండలుఁ డబ్జజుండు మదిగాంచక నీగతి నాడెఁగాకయీ
యండజరాజయాన కెనయౌ పురుషుండు మదన్యుఁ డీజగ
న్మండలి నెవ్వఁడంచు బిగుమానముతోఁ బరికేఁగె నంతటన్. 54

తే. నైష్ఠికబ్రహ్మచర్యంబునను దపంబు
సలుపుగౌతమునకుఁ బరిచర్యసేయ
నజుఁ డహల్యను నియమించె నతనిధైర్య
కంచుకము చించ నించువిల్కాఁడు పొంచె. 55

మ. కులుకుంగుబ్బలు మోవితేనె జిలుక ల్గ్రొందళ్కు మేన్మించులం
దోలఁకన్నాటకుఁ జిల్క మాఱువలుక ల్దోర్మూలము ల్గుందనం
బోలుకం జూపుల గండుమీలు బెలుక న్హోమాదులం దెల్లదా
వ్యాలి నిచ్చ ల్పరిచర్యసేయ నళుకం డప్పౌని పూవింటికిన్. 56

క. శతధృతియట గౌతమముని, పతియతిధృతిగతికి లేదు ప్రతి యని సతిఁగా
శతపత్రనేత్ర నొసఁగిన, నతఁడు గ్గార్హస్థ్యసౌఖ్యమందుచు చెలఁగెన్. 57

క. పడఁతుక మునిఁ జేరుటఁ గని, జడిసి మనోజాతవిశిఖజాలమునకు లో
పడియడలుచు ననిమిషపతి, మిడికెం గడునెడఁద మిట్టి మీనై పడుచున్. 58

చ. ముదమున నేను వేఁడుకొన మోహమెఱింగి యొసంగ కయ్యయో
ముదిముదిదప్పి యీభువనమోహిని నేమని మౌనికిచ్చె నీ
విధి కీఁకనేమి సేయుదు వివేకముసాల దొకింత యెట్లుగా
బ్రదికెనొ యిన్నినాళ్లు నిజపట్టము గట్టుక సృష్టికర్తయై. 59

సీ. కలవారి కొసఁగడు వలయుకుమారుల నతిరిక్తునకుఁ బెక్కుసుతులఁ గూర్చు
స్వల్పాయువులఁ జేయు సకలగుణాఢ్యుల వ్యర్థజీవికొసంగు వర్షశతము
కష్టలోభి కొసంగు ఘనతరైశ్వర్యంబు నెఱదాత కొనగూర్చు నెఱయలేమి
దీర్ఘరోగినిఁ జేయు దివిరిసంపన్నుని యారోగ్యమొసఁగు క్షుధాతురునకు
తే. నజున కెయ్యది సువివేక మటులుగాన, నాకునొసఁగక కానలో నాకునలము
మెసవుతపసికి నొసఁగె నిక్కుసుమగంధి, నేమిసేయుదు ననుచు సురేశ్వరుండు.

క. నేలామంచముఁ బట్టక, చాలా జాలిం దపించె శతమఖుఁడు నిజ
త్రైలోక్యరాజలక్ష్మీ, పాలనమును వదలి మరుఁడు పాతకుఁడు సుమీ. 61

వ. అనిన మందహాసకంపళితవదనారవిందుం డగుచు సుమిత్రానందనుం డిట్లనియె.

క. ఏమోయని యుంటిమి సుత్రాముని గుట్టెల్లఁ దెలిసెఁ గ్రతుభుజులకుఁ దా
నేమని పట్టముగట్టెనొ, తామరసభవుండు వానితర మెఱుఁగఁడు గా. 63

తే. అనిన లక్ష్మణ వారి నేమనఁగవచ్చు
దేవతలు సేయుపనులకుఁ దెగడఁదగునె

యనుచు శ్రీరామచంద్రుఁ డోమునివరేణ్య
యవలికథ యానతిమ్మన్న నతఁడు వలికె. 64

క. వరులకొకనిందఁ గల్గినఁ, బరికింపవు గుణమెకాని పాటింపఁగ నీ
సరివారలు గలరె జగముల, వరసద్గుణధామ రామవనదశ్యామా. 65

తే. నీగుణంబులు పొగడ నేనెంతవాఁడ, వినుము మీఁదటికథ యిట్లు విబుధవర్యుఁ
డతనుపండిత శాస్త్రవిద్యావిశేష, నిగ్రహస్థానగతుఁడు నైనెఱయఁ బొగిలి. 66

చ. పొరుగిరుగాశ్రమంబులకుఁ బోవ నొకానొకవేళవచ్చు దృ
క్చరణునియాశ్రమంబునకు సంయమి సేమము వేఁడి దేవతా
తరుసుమమాల్యమిచ్చు జడదారుల కేలని యాతఁ డంతలోఁ
దరుణి కొసంగఁ దన్వి దలదాల్చుఁ గృతార్థగనెంచు దన్మదిన్. 67

క. సురవరుఁ డందఱముందఱఁ, దరుణీమణి నట్టెచూచుఁ దప్పక కామా
తురులను భయమును లజ్జయుఁ, బొరయవన న్వినమె రామభూపాలమణీ. 68

మ. ఎలనాఁగా శుభమానె ముజ్జగము మీరేలంగ మావంటివా
రలకు న్నేమమె కాకయేమియవు నీప్రాణేశుఁ డెందేఁగె వ
న్యలకుంబోయెను బోదుమే యతఁడు రా నాతిథ్యముంగాంచి పొం
దులతాంగీమణి నీవొసంగు మని వేఁడున్వజ్రి యొక్కొక్కెడన్. 69

శా. దేవాధీశ్వరుఁ డాశ్రమంబునకు నేతేరంగ నాతిథ్యముం
గావించు న్మునియున్నవేళ మధుపర్కంబిచ్చి యచ్చో నహ
ల్యావామాక్షి సుధాధరంబుగను నాహ్లాదంబుతో నింద్రుఁ డా
భావంబెంచి తలంగు మాత్స్మొగముతోఁ బద్మాక్షి లేనవ్వులన్. 70

చ. సురపతి నట్టెచూచుఁ దను జూచినయంతనె చూపుద్రిప్పు వే
మరు గనుసన్న సేయుఁ గని మాత్స్మొగమాఁ గననట్ల దీనుఁడై
కరమున మ్రొక్కు మ్రొక్కనెడఁ గ్రమ్మఱఁ గేల్గవ మోడ్చుచు న్నిజా
ధర మరపంట నొక్కఁగని తన్వి నుచుక్కను నొంటిపాటునన్. 71

వ. ఇవ్విధంబున విబుధనాథుం డహల్యావిలాసవిభ్రమంబులఁ దగిలి తదాశ్రమంబు
నకు వచ్చుచుం బోవుచునున్న యెడ. 72

సీ. మట్టెలుంగక యాకు మడుపు లొందుట యొద్దఁబవళింపఁ బ్రక్కకుఁదివియకుంట
కౌఁగిలించినఁబ్రబ్బుగాఁ గౌఁగిలించుట యురక చెక్కున మోములుంచుకొనుట
వలసివల్లములుగా వాతెఱయానుట యలవోకగా గుబ్బ లంటుటయును
సరసోక్తులకు సదుత్తర మీయకుండుట చూపులేకయె రిత్తచూచుటయును

తే. బలిమి దానయి పైకొన్న పారవశ్య, మొంది చొక్కమిఁగనుగొనియున్న ననుచు
శచివగలఁగుందు నాథుఁ డేజలజముఖికొ, మేలువాఁ డయ్యెనిరహః కేళికలను.

మ. కొలువై డిగ్గునఁగద్దెడిగ్గు వనికేఁగు న్వర్ణ గేహంబులోఁ
దలిరుంబాన్పునమర్లునంబొరలు సౌధం బెక్కు మందాకినిం
దిలకించుం జనునిల్చుచోట నిలఁ డెంతే కంతుసంతాపవి
హ్వలుఁడై చిత్తగతాంగనానయనకాల్యాధిష్ఠమార్గంబునన్. 74

చ. వనితరొ నేటికైన దయవచ్చెనె యెంతటి నిర్దయాత్మవే
పనివడి నీకుఁగాఁబడిన పాటులు దేవుఁడెఱుంగు నింకనే
లను గతతోయబంధ మబలాయని కౌఁగిటఁ జేర్చు భ్రాంతి దోఁ
చిన నవలా[1]నిజాలవగఁజెందెడు నాతని మోహ మెట్టిదో. 75

వ. ఇవ్విధంబునకంతుదురంతలతాంతకుంతతంతన్యమానసంతాపసంతప్తస్వాంతుఁడ
గుచు శచీకాంతుం డొక్కనాఁ డేకాంతంబున విశ్వకర్మనందని యగుమనో
రంజనిఁ బిలిచి నిజాభిప్రాయంబు దేటపడంబలికి యెటులనైన యీకార్యంబు
సఫలంబు సేయుమని ప్రియంబు సెప్పిన నప్పద్మనయనయు నప్పుడ కదలి గౌత
మాశ్రమంబున నొక్కపూఁదోఁటలో దేవపూజకుఁగుసుమంబులు గోయుచున్న
యహల్యం గనుంగొని యయ్యంగన భువనమోహనశృంగారాదిగుణంబులకు
నచ్చెరువడి మెచ్చుచుం జేరంజనిఁ యహల్య కిట్లనియె. 76

చ. అలికులవేణి వెవ్వతె వహల్యవొ కావలె కాకయున్న నీ
చెలువముగల్గునే కడమచెల్వల కన్న నహల్య మెచ్చఁగా
వలయునె బోటియేటిచెలువంబు తపోధనకాంత కింద్రునిం
గలసి రమింపఁజాలుశచిగౌరవ మెన్నము నేర్పుగల్గినన్. 77

వ. అని పలికినచిలుకలకొలికి సారస్యంబుగలిగిన ట్లైనం జెలంగియచ్చెలువయిట్లనియె.

ఉ. ఇంతిరొ నీదుభాగ్య మిపుడెంతని సన్నుతిసేయుదాన వి
క్రాంతదిగంతకాంతులు శిఖామణి కాంతులఁగూడమోడ్పకే
లెంతయుఁదాల్తురెవ్వని యహీనకటాక్షముఁగోరి యాశచీ
కాంతుఁడు గాచినాఁడు కుతుకంబున నీదుకటాక్షవీక్షకున్. 79

చ. రమణిరొ యద్రిపత్త్రములు రాలఁగ జేసినదూఱువోవ నీ
కొమరుమిటారిగబ్బిచనుగొండల పత్త్రముల న్రచింపఁగాఁ
బ్రమదము నొందినాఁడు సురరాజ్యధురంధరుఁ డట్టివానియ
త్నముఫలియింపఁజేయుము కనందగు నీకును గోరుకోరికల్. 80

వ. అనిన లజ్జావనతముఖియై శశిముఖి సఖిమణి కిట్లనియె. 81

శా. పోపోనే వెలయాలనా యిటులునీవాడన్ బలా చాలుఁబో
పోనవ్వే రెవరైన విన్ననిట నేర్పుల్సూపఁగా వచ్చితో

1 నిజాలకును జెల్వయటంచును మోహ మెట్టిదో.

నానాథుండిదివిన్న యంతఁదనకు న్నాకు న్మహాహాని రా
దా నావంటికులాంగనామణికి న్యాయంబౌనె యీమార్గముల్. 82

మ. తగవౌనే తనవంటివాఁడు పరకాంతంగోర సామాన్యుఁడే
మగువా తానుశతాశ్వమేధి త్రిజగన్మాన్యుండు నేఁ జెల్లయీ
వగవర్తించిన యాగభాగములఁ బిల్వంజూతురే బ్రాహ్మణు
ల్నగరే తోడిసురల్మహాఋషులచెంతన్ గౌరవం బబ్బునే. 83

వ. అనిన విని నవ్వి యవ్విలాసిని యిట్లనియె. 84

చ. వయసునఁగంటికింపయినవానిరమించుట ధర్మ మింతి క
ట్లయె మగవాఁడు చక్కనిమిటారికిఁ దక్కి రమింపఁగావలె
న్నయమిది న్యాయశాస్త్రముల నమ్మకు మొజ్జలుపుచ్చకాయ యా
నయవిదుఁడౌగురుండు మదనత్వర నగ్రజుభార్య గూడఁడే. 85

ఉ. వేడుక లెస్సఁగా ననుభవించుటయొక్కటి తక్కఁగానియం
దేడదిధర్మశాస్త్రగతు లెక్కడిపుణ్యము లేడపాపముల్
సూడవుగాక నీవు బలసూదనువీఁడు సుపర్వు లన్యులం
గూడియెకాక నందనులఁ గూరిమిపత్నులయందుఁ గాంచిరే. 86

ఉ. వింతలె నిన్నువంటి యవివేకిను లెందఱులేరు వారినే
వంతుకుదేను నామనసు వచ్చినజాణయె కర్త తారయే
కాంతునిపజ్జమాని వగకాఁడగు చంద్రునిఁదక్కనేలఁదా
నెంతయుఁగాక నేమి దనయిచ్ఛఁగరంగిన సౌఖ్యమబ్బునే. 87

చ. అలుగుటొ యల్గినప్పుడె భయంబున నంఘ్రుల వ్రాలివేఁడుటో
కలయఁగఁబల్కుటో బలిమిఁ గౌఁగిటఁజేరిచి మోవినొక్కుటో
చలము మిటారిచూపొనొర జంకెనయో ముడిబొమ్మొ తక్కుచె
య్వులుగలవో తపస్విరతియున్ రతియే వెతగాక కామినీ. 88

తే. ఉవిద నినుఁజూచినప్పటినుండి నా కిదియె విచారంబు కటకటా దేవుఁ డిట్టి
చక్కనిమిటారి నేమని జడునకిచ్చెనని తలంకుదు నైన నేమాయె వినుము. 89

శా. దోషారంభము సంభ్రమం బొసఁగ నాథున్ సాధుమేషాసము
న్నేషాప్తిం గికురించి యొంటిఁజని యన్వేషించు నజ్జారునా
శ్లేషింపంగల సౌఖ్యమిందుముఖికిన్ లేదెందుఁ బద్మాననా
"యోషా జార మివ ప్రియం" బనెడి శ్రుత్యుక్తి న్విచారింపవే. 90

సీ. అంగన పతిఁగాని యన్యపురుషుఁ జెంద ధర్మువుగాదని తలఁచితేని
చంద్రగంధర్వకృశాను లన్యులుగారె వారుదేవతలన్న వారికెల్ల
నేలికయైన దేవేంద్రుఁడు గొంచెమా యదిశ్రుతిచోదిత మంటివేని
నలినారి శుద్ధగంధర్వుండు శుభవాణి యఖిలపావనతవహుతాశి యొసఁగ

తే. వనరుహాక్షులు పరమపావనులు వారి
కెడయు వ్యభిచారదోషంబు ఋతువువలన
నని మనుస్మృతి దలపఁగా వినవె యెందు
నిందు వలవనిసందియ మేల విడువు. 91

క. అదియటులుండె న్విసుమా, మదవతి నీమీఁదఁగలుగు మక్కువ వలన
న్మదనాస్త్రములకుఁ జిక్కిన, త్రిదశేంద్రుని వెతలుగొన్ని దెలిపెద నీకున్. 92

సీ. కలకంఠకంఠినీ గుబ్బిగుబ్బ లటంచు మేలిపూబంతులు కేలనలముఁ
జిలుకలకొలికి నీచిన్నవాతెఱయంచుఁ బాళితోఁ జిగురాకుఁ బంటనొక్కఁ
గలికి నీతళుకుఁ జెక్కులటంచు లవళీదలముల ముద్దాడు మేలంబు దనర
నొప్పులకుప్పనీ యుదుటుపెందొడలంచుఁ గదళికాతరుల నఖంబులుంచు

తే. నందనవిహారవేళ సంక్రందనుండు, మదనకనకాస్త్ర విస్మృతోన్మాదుఁ డగుచుఁ
జూచి రంభాదికాంతలు చోద్యమందఁ, గల్లఁగాదిది నీయాన కరటియాన. 93

సీ. నునుబాలకాయయొంటులు జాతి నిద్దంపు నీలంపుఁబొగులు నీటుసూప
వలకేలబూనిన తెలిచాయ నూరుదారలవాలు గఱి చిల్వచెల్వఁ దెల్ప
నెమ్మేననలఁదిన కమ్మగంధపుఁబూత కస్తూరికాకాంతి గడలుకొనఁగ
గళమునం దగుకల్పక ప్రసూనసరంబు నీలోత్పలంబుల నీటుసూప

తే. నిగ్గులీనెడు తలఁపు మానికపుగద్దెఁ
దొగలవగదాయ జాలీల రగలుకొనఁగ
సెగ వసముగాక దిగధిపుల్వగలఁ బొగుల
వజ్రి కొలువుండు మదనసంజ్వరమువలన. 94

తే. ఇంతమన్మథసంతాప మేలవచ్చె, శక్రుఁడెక్కడఁ జూచె నాచక్కఁదనము
ననుచు నడిగినఁ దెలిపెద వినుమదేభ, కుంభజృంభితవక్షోజకుంభయుగళ. 95

సీ. కమలసంభవుపీటఁ గాంచెని న్వేడుక నదిమొద ల్మనసు నీయందె తగిలె
నెన్నఁడు నీవు నన్నెదనుంతువో యంచు నీచక్కఁదనము వర్ణించు నెపుడుఁ
గంటికి నిద్దురగానఁడు రేవగ ల్చిగురుకైదువుకాని చేతఁ జిక్కి
నమృతంబు పైనైన మరుచిజనించెను నినుగూర్పుమని వేఁడుకొనును సఖులఁ

తే. గాకవసగాక పడుబయ ల్గౌఁగిలించు, మూర్ఛపాలగు నీమీఁదిమోహమునను
రేపుఁ డేకాదశావస్థ నిటులుచెందె, నింకనైనను దయఁజూడవే లతాంగి. 96

తే. అనినఁ జిఱునవ్వునవ్వి యయ్యంబుజాక్షి, వేల్పురాయఁడు నీవలవెఱ్ఱివాఁడు
గాక యెవ్వరిసొమ్ముకుఁ గాంక్షసేసి, యింతవలవంతఁ గుందెడు నింతియనిన. 97

సీ. మంచిపున్నమచందమామఁజూడనె కాని వేడుకతోడ ముద్దాడవశమె
యూరకచూచి నోరూరుటింతియె కాని యందని మ్రానిపం డ్లందవశమె

తళుకుతళుక్కని మించుతొలుకారు మించుఁగాంచనే కాని కౌఁగిలించఁగవశమె
కనకాద్రిశృంగము ల్గనుఁగొననే కాని సులభంబుగాఁ బట్టిచూడ వశమె
తే. యటులు పరకాంత నగుమొగం బధరబింబ
మంగవల్లియుఁ జనుదోయి యలరుఁబోఁడి
కోరుటయె కాక యేల చేకూరుఁ దనకు
వలవనిదురాశ యేటికి వలదుపొమ్ము. 98
ఉ. చీమ చిటుక్కుమన్న వెతఁ జెందెడిచిత్తముతోడ జారతో
నేమిసుఖంబు గాంచు విటుఁ డేటికి యీభ్రమ వట్టిపాపమిం
తే మఱియేమి లేదు వెఱ తెర్వులఁబోవుట గాదటంచునో
కామిని నేఁడునామనవి గా వినిపింపు నిలింపభర్తకున్. 99
తే. అమ్మ నేఁ జెల్ల యెంత ప్రౌఢా యెఁ జూడు, మగువ మాటలసందడి మఱచియుంటిఁ
బోయివచ్చెద ననికొన్ని పూలు గొనుచు, బాలికామణి తనపర్ణశాల కరుగ. 100
క. అనిమిషపతి దూతికయును, దనరాకల కెదురుచూచు ధరణీధరభే
దను జేరఁ జనిన నతఁడును, గనుఁగొని మోదమున నొంటిగా నిట్లనియెన్. 101
శా. నీరేజానన పోయివచ్చితివె కంటే పూర్ణచంద్రాననం
గారామొప్పఁగ మాటలాడెనె పొసంగం గేళిసంకేతమే
యోరం జూపెను నేఁడొ తేపొ చెపుమా యుల్లంబు రంజిల్లనా
పై రాగం బొకయింతయుండు మును నేభావించుతచ్చేష్టలన్. 102
చ. తెలియఁగలేకయున్న భవదీయపచోరచనాచమత్కృతిం
గలుగకపోవుటెట్లు కలకంఠికి నాపయి మోహమంచు వే
ల్పులదొర యప్పుఁడే మృగవిలోచన దక్కినయట్లు పల్కఁగాఁ
బలికె లతాంగి లేనగవుపల్కులఁ గప్రపుపల్కు లొల్కఁగన్. 103
తే. వనిత చక్కనివాని నెవ్వానిఁ గనినఁ, జెమ్మగిలకుండ దాచోటు చెప్పనేల
నిన్నుఁ జూచునహల్యకు నెనరులేదె, హృదయ మియ్యదు పతిభీతి యింతెగాక.
చ. అనుటయు నుస్సురంచు విబుధాధిపుఁడింకిట నేమిసేయుదు
న్వనితను గూర్చునంచు నెదనమ్మిన నిచ్చలి యిట్లుచేసె గ్రొ
న్ననవిలుకానిముల్కి యెదనాటి కలంపఁగనోర్వఁజాలని
త్తనువుఁ ద్యజింతు నన్నును విధాత యమర్త్యునిఁగా సృజించెఁగా. 105
తే. అకటకలనైన నప్పొలంతుకఁగలయుదుఁ, గాకయని యెంచ నిద్దుర లేకయుండఁ
జేసినాఁ డొంట రెంటను జెఱచినాఁడె, యెల్లవంకలఁ జెఱచెఁగా యింద్రు నజుఁడు.
వ. అని చింతించుచునిలింపపాలకుండు శంపాలతాంగిం బంపి నిరనుకంపంచంపక
గంధిగంధనందన వనకుసుమవిశిఖశిఖిశిఖాసంతాపితసంతప్తహృదయుం డగుచు
నొక్కరుండును సురతరంగిణి కరిగి వనవిహారంబునం బ్రొద్దు గడపుచున్న యెడ.

సీ. గౌతముం డఱకాలఁగన్నుచూపె నటంచు హరిపదంబునఁజూపు నతులనఁగ
నవనికిఁ దివియుచో నను రాగమునఁగాంచ మొనయు సతీపతీముఖము లనఁగఁ
బ్రతిబింబబహుళతఁ బరికింపఁగా వ్రేలఁబట్టిన రత్నదర్పణము లనఁగ
సమయాంబువాహి యంసమునమించుక జానిక్రొమ్మించుకావడి కుండ లనఁగఁ
తే. బూర్వపశ్చిమ పర్వతంబులఁ దనర్చె, శశిదివాకరబింబము లాస్యమునను
జాతె రవియంతఁ జంద్రుఁడు మీఁదెదవిసి, బండువెన్నెల నిండెభూమండలమున.
క. తెరువరి యొండకునోర్వక, సరగున నొకయెడను జేరఁ జనఁదవవైశ్వా
నరుఁ డడరినవడు వేర్పడ, సురపతి సురసురను స్రుక్కె క్షోణిగతుండై. 109
తే. ఒకయుపాయంబు చింతించి యుత్సహించి, యాశ్రమంబున కేతెంచియకుపాదు
నుటజమునఁబొంచె నించువిల్లూనుమించు, చించిచెండాడఁబవిపాణిపంచనమున.
క. ఆనాఁటినిశినహల్యా, మానిని పతిపదములొత్తి మక్కువమీఱం
గా నొద్దఁబవ్వళించిన, నానాతిమనం బెఱింగి యాతఁడు నగుచున్. 111
శా. ఇంతీపర్వము నేఁడటన్న నవులే యేమైనఁదానేమిపో
యంతేకాక మఱేమి యందులకు మిమ్మర్థించినానే బళా
యెంతే కంటికి నిద్ర దొట్టుకొనిరా నీచెంత గోరంతని
ద్రింతుం గాకని పండినా ననుచు నీరేజాక్షి లేనవ్వునన్. 112
ఉ. మాఱుమొగంబు వెట్టుకొని మారునివేదన తాళలేక వే
మాఱఁగటాక్షవీక్ష సుకుమారతనుం బ్రియుఁజూచుకొం చయో
కోరినవేళ నాయకుని కూటమి గల్గిసుఖించువార లే
మేరను నోఁచిరో యనుచు మించినచింత నొకింత గూర్కఁగన్. 113
ఉ. ఆయెడ కోడియై మఘవుం డంబుజబాణున కోడి కొక్కరో
క్కోయని కూయ వేగెనని గొబ్బున గౌతమమౌని యేటికిం
బోయినఁదాను గౌతమునిపోలికె వేషముపూని దేవతా
నాయకుఁడేఁగుదేర లలనామణి వాకిటనుండి చూడఁగన్. 114
తే. వెలది చూపులు దేవతావిభునిమీఁద
నెరసి నీలోత్పలంబులనీటు సూపి
యవియె సూచించె భావిసహస్రలోచ
నముల బెడఁగుసుస్రుక్కుల క్రమము మెఱయ. 115
వ. అంత. 116
ఉ. వల్లభ యింతలో మరలివచ్చితి రేమని విస్మయంబుతోఁ
బల్లవపాణి పల్క సురపాలకుఁ డుల్లము పల్లవింప నో
హల్లకగంధి నీచెలువ మట్టె తలంచిన ప్రేమమించెనే
కొల్లలుగాఁగ నిక్కరతులఁ గూడఁగ వచ్చితి రమ్ము నాపుఁశక్. 117

ఉ. ప్రేమయు గద్గదస్వరము భీతియుఁ గంపముఁ దొట్రుపాటు నా
నామధురోక్తిగల్గు కుహనాముని఼ జప్పక యట్టిచూచి సు
త్రాముని఼ గానెఱింగి యవురా యని కాముని మెచ్చి యాముని
గ్రామణిరాణి యిట్లనియెఁ బ్రౌఢవచోరచనాచమత్కృతిన్. 118

ఉ. మేనకనో తిలోత్తమనొ మెచ్చుగ రంభనొ చంద్రరేఖనో
నేనొకచారురూపవతినో క్షితి దేవవరేణ్య యేల నా
పైనిటువంటి ప్రేమమును బర్వ మటంటిరి పర్వమయ్యెనే
సూనశరాసుచేత బయఁజూడఁడుగా యతఁ డెంత పెద్దలన్. 119

వ. అని చాతుర్యంబుగాఁ బల్కు జలజాతముఖికిఁ గైతవ గౌతమముని పురుహూతుం డిట్లనియె. 120

సీ. రంభ నీమృదులోరుజృంభణం బొకయింతఁ గనుఁగొన్న లో మెత్తగాక యున్నె
శశిరేఖ నీఫాలసౌందర్యమొకయింత భావింప నొకవంకఁ బోవకున్నె
హరిణి నీకన్దోయి యంద మొకించుక గాంచినచోఁ బూరి గఱవకున్నె
యూర్వశి నీవేణి యొప్పిదం బొకయింత తిలకింపఁ జాయలు దేరకున్నె
తే. యితరకాంతల నెన్నఁగా నేల వారి, రోసియే కాదె నినుఁ గోరె వాసవుండు
మున్ను నాపుణ్యఫలమన నిన్నొసంగె, నలువ ఋణమేమిటను దీర్తుఁ గలువకంటి.

ఉ. మాటల జాగు సేయకుము మన్మథవేదనఁ దాళఁజాల నో
పాటలగంధి నీదు కుచపాలికఁ జేర్పుము తెల్లవాఱెన
న్నాటముగా దటంచు సురవల్లభుఁ డంగన కేల్దమల్చుచుం
బైటఁ దొలంగఁ జన్నుగవపైఁ బడి కౌఁగిట గాసచేయుచున్. 122

చ. నిలువునకుం జెమర్చి రమణీమణి మోహము కాక భీతియో
తెలియఁగఁ గూడదప్పు డలదేవవిభుండును గంపమొందె మి
క్కిలి యొడఁబాటులేని పరకీయకరంబుఁ దెమల్పఁ గౌఁగిటం
గలయఁగ దొడ్డసాహసముగాదె బలారికిఁ జెల్లె నయ్యెడన్. 123

క. ఇటులు బలాత్కారంబునఁ, దటుకునఁ బైఁబడిన దేవతాపతి కెడగా
నటునిలిచి కుటిలకుంతల, యిటులనియె న్మోహభీతు లెదఁ బెనఁగొనఁగన్. 124

చ. ఇదె తెలవాఱవచ్చెఁ గదవే యిదె సంధ్యకు వేళగాదె స
మ్మదమున నిత్యకర్మవిధి మానకదీర్చెదు రాత్రివేళ మీ
మదిసరిపోవురీతి నను మన్ననచేసెద రింతె కాక నీ
యదవద మేరగా దని మృగాక్షి గృహాంతరసీమ కేఁగఁగన్. 125

చ. వెంటనెయంటి పద్మముఖి వేణి కరంబున నంటి నిల్పి నీ
కంటికి నింపుగా నెనరు గైకొనకేగెదు చౌకచేసి నీ

ద్రునిగ నెఱింగి యిట్టులను రోషసముజ్జ్వలితాత్ముఁ డౌటఁ జెం
దిన యఱకాలిమంట నడునెత్తికి నెక్క ఝటాఝటంబునన్. 161

క. ముష్కరహితవృత్తినిఁ బర, పుష్కరపత్త్రాక్షిఁ బట్టి భోగించుటచే
ముష్కరహితుఁడవు గమ్మని, నిష్కరుణ శపించి మౌని నిలయముఁ జేరన్. 162

తే. తరణి దానేమి యెఱుఁగనిదానిరీతి, నేతఁ గనుగొని కాళ్ళకు నీళ్ళు దేఁగ
నలుక నమ్ముని యోసి దురాత్మురాల, యంటనర్హంబె నీచేతియంబు లిఁకను. 163

ఉ. కల్లరివేషమూని యలికాముకుఁడై సురరాజు వేఁడుచోఁ
నుల్లము తాయిఁ జేసికొని యూరకయుండక నీవు లోనుఁగా
జెల్లునె యిట్టిదుష్కృతముచే రఘురాముపదాప్తిదాఁక మే
నెల్లను తాయిగాఁగ వసియింపుము నిర్జన మివ్వనంబునన్. 164

క. అని శపియించి హిమాద్రికిఁ, జనియెఁ గౌతముఁడు జంభశాసను మేషాం
డునిఁ జేసి రశ్వినీసుతు, లనుపమ దివ్యౌషధముల నమరులు మెచ్చన్. 165

భుజంగప్రయాతము.

బలారాతిరూపంబు భావించె గానం, బలారాతి రూపంబెఁ బ్రాపించెఁ గానం
శిలాహారినారి న్నిషేధింపుమింక, న్శిలాహారిరూపంబు శేషాఘ మింకన్. 166

క. అని ముని భవతారకనా, ముని రాముని నల్లగౌతమునివనికిం దో
డ్కొనివచ్చునెడను దత్పద, వనజరజం బింత వాయువశమున సోఁకన్. 167

క. వనరాశి జనించిన శ్రీవనజాక్షియొ యెదురుకొనిన వనదేవతయో
వనవనదావళిమించో, యని యెంచఁగ తాయి చెలువమై చెలువగుచున్. 168

సీ. మును దలముక్కయౌ మోహాంధకారంబు వెనుకదీసినరీతి వేణిఁ దనర
శాపరూపదినాంత చంద్రోదయములీల మొలకనవ్వుల ముద్దుమోము మెఱయ
బహుకాలపరచిత్తోపలత యంటినమాడ్కి కఠినవక్షోజయుగ్మంబు గులుకఁ
దనదృశ్యభావంబు దవిలిపోవనిఠీవిఁ గడుసన్నమైన లేఁగౌను వడఁక
తే. క్షితిని లోహంబులను బైఁడిసేయు స్పర్శ, వేదివలె రామపాదారవిందరజము
పూని శిలఁ బైఁడిసేసెనా మేను మించఁ, గాంతయై మించె గౌతమకాంత యపుడు.

క. తనమునుపటివృత్తాంతము, మునిపతి వీరలకుఁ దెల్పుమనుపే యనుచున్
ఘనలజ్జానతముఖియై, వనితకు రఘునందనుండు వందన మిడియెన్. 170

తే. పెండ్లికొడుకవు గమ్మని ప్రేమ మౌని
నామ దీవించి శ్రీరఘురామవిభుని
పూజఁ గావించుచున్న నద్భుతముగాఁగ
గౌతముఁడు వచ్చి యారామఁ గాంచి పొగడె. 171

—ఖడ్గబంధము.—

క. సౌరధరధీర రఘువర, పారదదరనీరజారిభవకీర్తిరమా
మారీచమదవిరామా, నీరదనిభధామ రామ నృపతిలలామా. 172

ఉ. శ్రీరఘురామ నిన్ను నుతి సేయఁగ నెంతటివాఁడ నేను నీ
పేరు దలంచినంత నతిభీకర దుష్కృతము ల్తొలంగు నీ
చారుపదాబ్జసంగతిని సంభవయాట పవిత్రగాదె భా
గీరథిలీల నీభ్రమరకేళిని యంచు నహల్యఁ జేకొనన్. 173

మ. దివివర్షించెఁ బ్రసూనవర్ష మపు డందె ల్మ్రోయ నాఁడె స్సువా
సివధూబృందము దివ్యదుందుభులు మ్రోసెన్ ధింధిమిధ్వానమై
యివతాళించె సుగంధగంధవహ మెంతే రామపాదాబ్జప
ల్లవసంజాతపరాగచాతురి నహల్యాగౌతము ల్గూడఁగన్. 174

తే. అంత సంతుష్టచిత్తుఁడై యతిపాదుఁ
డధిప మాకందమయ్యె నీయంఘ్రిపద్మ
మనుచుఁ బొగడుచుఁ గాంతఁ దోకొనుచుఁ జనియెఁ
గౌశికుండును జనుచు రాఘవుల కనియె. 175

మ. కనుఁగొంటే మిథిలాపురంబు ధరణీకన్యాపదాంభోజమో
హనమంజీరఝుళంఝుళత్ప్రబలనాదాకృష్టమందాకినీ
కనకాంభోరుహకర్ణికాంతరచరత్కాదంబికామ్రేడితా
యనఖండాభ్రగకేళిసౌధమయి చెల్వయ్యెన్ రఘుగ్రామణీ. 176

తే. అస్తమయవేళఁ బురమున కరుగనేల, నేటి కీకేళివనిలోన నిల్చి తేపు
పోవ మేలగు నని మౌనిపుంగవుండు, రాఘవులతో వనాభ్యంతరమునకరిగి.

సీ. గుబ్బకస్తూరికుంకుమ యంటినది కొమ్మ గోరంట కౌఁగిట గ్రుచ్చెనేమొ
యంఘ్రిలాక్షారసం బంటియున్నది లతాతన్వి యశోకంబుఁ దన్నెనేమొ
మధువాసనలు గుల్కెఁ మంజుళకేసరం బువిద పుక్కిటిరసం బుమిసెనేమొ
యసమయంబునఁ బూచినది సహకారంబు భామాలలామ చేపట్టెనేమొ
తే. రామ కనుఁగొంటె కేళికారామసీమ, సహజవాత్సల్యమున భూమిజాతసీత
ప్రోదిసేసినభూరుహంబులు సురేంద్రు, తరులనవ్వుచు నున్నవి విరులసిరుల. 178

క. అని సీతాకేళీవనిఁ, గనుగొని ముప్వురును సాంధ్యకరణీయంబుల్
వొనరిచి క్రొన్ననతలిమము, లను వసియించిరి కుతూహలంబుననంతన్. 179

సీ. శ్రీరామునకుఁ బెండ్లి తేపని వరుణున కెఱుఁగింపఁ జనుమాడ్కి నినుఁడు గ్రుంకె
హోమాగ్నిశిఖ లిట్టు లుల్లసిల్లు నటన్న కైవడి సాంధ్యరాగములు మెరసె
మొనయుదంపతులకు మోహామీ వైఖరి యనుమాడ్కిఁ జీకటు లలమె దిశలఁ
దలఁబ్రాలుముత్యము ల్దలసించునంచును గనుపట్టె దివిని నక్షత్రగణము

తే. తెరమఱుఁగువాసి యీలీలఁ దిరసూపు, సీతమొగ మను క్రమమున శీతకరుఁడు
దోఁచె నచ్చెల్వ దృష్టినాఁ దొగలు సెలఁగె, నిండె నీనవ్వులనఁగ వెన్నెలలుగంటె.

క. అని పలికి ప్రౌఢవాక్యోక్తి, జనవర నిద్రింపు మనుచు సంయమివర్యుం
డనుజుండును శయనింపఁగఁ, దనకంటికి నిదుర రాక తద్దయుఁ బ్రేమన్. 181

ఉ. కన్నులఁ జూడకున్న మహికన్యక తాదృశకౌశికోక్తులం
గన్నులఁ గట్టినట్లయినఁ గన్నులవింటివజీరు నిద్దపుం
గ్రొన్ననవాఁడితూపు లెదఁ గ్రుచ్చుక వెన్నున దుస్సిపాఱఁగా
విన్నదనంబు దోఁప రఘువీరుఁడు మోహముచేఁ దలంచుచున్. 182

ఉ. ఎప్పుడు తెల్లవాఱు నిఁక నెప్పుడు మైథిలిరాజుఁ గాంతునే
నెప్పుడు చంద్రమౌళిధను వెక్కిడుదుం ధరణీకుమారినే
నెప్పుడు చెట్టవట్టుదు నభీష్టము లెప్పుడు గాంతు నంచుఁ దా
నెప్పుడు నెంచుఁగాని యెనయింపఁ డొకప్పుడు నిద్రకంటికిన్. 183

వ. ఇత్తెఱంగున సీతాకాంతనుం దలంచి యంతయు నంతరంగంబునఁ జింతించు రఘు
కాంతుం డొక్కింత నిదురింప నంత వందిజనులచెలు వంది ద్విజబృందంబులు కల
కలధ్వనుల మేల్కాని యర్ఘ్యప్రదానంబున నరవిందసఖునకు మందేహజయంబు
నొందించి విదేహరాజపురంబునకుఁ జను నెడ విరహాచ్ఛిదేహ విదేహశరవ్యాహ
కీలితదేహుండగు రఘూద్వహునకుం గౌశికుం డిట్లనియె. 184

మ. అదె కన్గొంటివె వజ్రసాల మదె ఖేయవ్యాజపాథోధి య
ల్లదె వైదేహనృపాలశేఖరమహోద్యద్రత్నసౌధాగ్ర మ
ల్లదె రథ్యాగృహకేతుజాతమదవేశ్యాభర్మహర్మ్యాళి య
ల్లదె యత్యుత్తమవాజిశాల యని యాయాదిక్కులం జూపుచున్. 185

సీ. ఆరెకట్టికవార లందంద కుంతము ల్గొని ముందుగాఁగ డీకొల్పుచుండ
హరిదంతదంతిజయంబును సూచించు కరణిని డవిణెమలహరులు మొఱయ
ధరఁ బూను మనుచుఁ బాదముఁ బట్టివిడువని చిలువ తేఁ డన వెండిగొలుసు దనర
గంధాంధమధుపసంఘంబులు మాత్రమె కాని సరసఁ జేరక భీతి జనము దొలఁగఁ

తే. జాల మదమున మావంతు గాలుమీఱి, వచ్చుదంతావళముఁ గంటె వసుమతీశ
కేలు మొగిచుచు నున్న దీవేళ నీకుఁ, బుడమికన్నియ నడలకు జడిసి కాదె. 186

క. అని దాని కోసరిల్లుచు, మనుజేంద్రకుమారుతీరు మౌనుల మేమా
టను దాని కోసరిల్లుట, ననునె కదా యనుచు సరససల్లాపములన్. 187

సీ. నగరివిద్వాంసు లందలములు డిగ నూరకందలం బెక్కి పోం డని నుడువుచు
నల్లంతఁ గనినంతఁ బల్లకీల్ డిగ్గి భూవల్లభు ల్మ్రొక్క దీవన లొసఁగుచుఁ
గేవలభక్తితో లేవవణిక్కులఁ గ్రేవలనటఁ గటాక్షించికొనుచు
రాము సౌందర్యంబు ప్రేమఁ జూచుచువచ్చు కామినీజనులఁ గ్రేఁగంటఁ గనుచు

తే. వేడ్క గాధేయుఁ డేతేర విని విధేయుఁ
డగుచు మిథిలాధినాథుండు నగరు వెడలి
యమితగజవాజి భటసంకులముగ నెదురు
కొని సపర్య లొసంగి తోకొనుచు వచ్చి. 188

మ. జనకక్ష్మాపతి కొల్వుకూటమున విశ్వామిత్రు శ్రీరామచం
ద్రుని సౌమిత్రి యథోచితాసనములందు న్నిల్పి పీఠస్థుఁడై
మునిజంభారి ఫలించె నామఘ మఖంబు ల్దూరమైపోయెఁ బా
వనమయ్యెం గులముం గులంబు ననుచు న్వాక్ప్రౌఢి వర్ణింపఁగన్. 189

తే. జనకచిత్తంబు శ్రీరామచంద్రుఁ దగిలి, కనియె బ్రహ్మానుసంధానమునను గాంచఁ
దవిలినానంద మపుడు ప్రత్యక్షమైన, సగుణ మట్టి ప్రమోద మెసఁగు టరుదె.

వ. ఈచందంబున రఘునందను శతకోటికందర్పసౌందర్యుని దర్శించి యమందానం
దంబునొంది జనకజగతీసంక్రందనుం డిట్లని వితర్కించె. 191

సీ. సృష్టికిం బ్రతిసృష్టి చేసెనంచును వింటి మీమునీంద్రునిఁ దొల్లి యిపుడు నిచట
నొకట నింద్రోపేంద్రులకుఁ బ్రతినిర్మించెనో లేకసూర్యచంద్రులకుఁ బ్రతియొ
మన్మథునకుఁ బ్రతిమన్మథులో యటు గాకున్న రాజలోకంబునందుఁ
గలుగునే యింతచక్కఁదనంబు పురుషులమనముహరించె స్త్రీజనము లెంత
తే. యందు నీయగ్రజునిచెల్వ మరిఁది పొగడ
నితనికిఁ గుమారినొసఁగి నాయింటనుంచి
కొనెడిభాగ్యంబు దొరకునొకో యటేల
గలుగు దుష్టప్రతిజ్ఞుఁడఁ గాన నేను. 192

శా. ఏలా చేసితి దుష్ప్రతిజ్ఞ యిఁకఁ జండీశానకోదండమీ
బాలుం డెక్కిడఁ జాలకుండిన వృథా పంపింపఁగా నేర్తునే
చాలింపం దగునే ప్రతిజ్ఞ నగరే క్ష్మాపాలకు ల్వచ్చెనాం
దోళం బేనిక నెట్టిచందమునఁ దీర్తుం ధర్మసందేహమున్. 193

తే. అని మహోహ్లాదమున విదేహాధినేత, యీరలెవ్వారలో సుకుమారమూర్తు
లనిన దశరథరాజనందనులు వీరు, ధనువుఁ జూడంగ వచ్చినా రనియె మౌని. 194

క. అనవుఁడు పరమాద్భుతమున, జనకుఁడు దశరథున కిట్టి సంతానము గ
ల్గెనె యిష్టి సఫలమయ్యెనె, కనుఁగొంటిమి నాఁటి యత్నగౌరవ మెల్లన్. 195

ఉ. శ్రీశుఁడు క్షీరవార్ధి వసియించుట మాని మహిన్ మహీశుఁడై
యీశశరాస మెక్కిడిన నెక్కెడెఁగాక మనుష్యమాత్రు లీ
యాశలఁ జెందనేటికి సురాధిపముఖ్యులచేత నైనఁగా
దీశిశువు ల్గనుంగొనఁగ నేమిఫలంబు తపోధనాధిపా, 196

మ. అనవుడు విక్రమారూను మనుజాధిప నీపనుమాట యైన యీ
జనవరనందను ల్గనఁగ సంతసమందినవారుఁ జూడనీ
ధనువులు వీరిముచ్చట వితావితసేయకు మన్న మౌని మీ
మన ననుచు న్విదేహనృపమౌళి యనేకులఁబంప వారలున్. 197

చ. మమత సురాసుర ల్దొలుత మందరభూమిధరంబుఁదెచ్చుచం
దమున మహేశచాపసముదంచితపేటికఁదెచ్చియుంచినం
బ్రమదముపూని మౌని రఘురామ కనుంగొను మీ శరాసముం
దెమలుప నేర్తువే యనిన ధీరుఁడు శ్రీరఘువీరుఁ డయ్యెడన్. 198

సీ. తనవిల్లునమ్ములుఁదమ్ముని చేనిచ్చి మేరుగిరీంద్రంబు మీఁదనుండి
దుమికెడి కొదమసింగముమాడ్కి మణిపీఁఠిడిగి నగుముద్దునెమ్మొగముతోడ
జాఱెడిసిగ కేలఁజక్కనొక్కుచుఁ జెక్కులను గట్టాణిచౌకళి నటింప
వలెవాటు నెఱినీటు వలివెచందురుకావి చేలచెఱంగులు నేలజీర

తే. దివ్యభూషణకాంతులు తేజరిల్ల, సీత నెచ్చెలు లాడాడఁ జేరిచూడ
నఖిలరాజన్యు లచ్చెరువంద దివిని, సొంపుమీఱి నిలింపులుగుంపుగొనఁగ. 199

తే. సకలలోకైకమోహనచారురూప, సంపద లెసంగ శ్రీరామచంద్రుఁ డపుడు
గంధమంథరసింధురగమనలీలఁ, జెలువుమీఱంగ నల్లనఁ జేరనరిగి. 200

క. మందసముత్సాహుల కీఁక, మందసుమీ యసమసంగ మనుజులు హరువి
ల్మందసముఁదెఱచిచూచె, న్మందసముద్రేకహరకుమారుఁడు గడిమిన్. 201

సీ. ప్రత్యక్షమై మించుభర్మశైలముఁబోలి బహుసుపర్వాఢ్యమై పరిఢవిలుచు
దృగ్గోచరంబైన దృక్కర్ణపతిఁబోలి జ్యావహనోచితసార మగుచు
సాక్షాత్కరించిన శైవధర్మముఁబోలి త్రిపురనిర్వాపణనిపుణ మగుచు
నెదుటఁదోఁచిననిర్జరేంద్రచాపముఁబోలి బహువర్ణసూచకప్రబల మగుచుఁ

తే. గనకమయచిత్రకాండప్రకాండ మగుచు, బద్ధమణిఘంటికాకోటిభాగ మగుచు
సర్వభూభృద్భయదవజ్రసారమగుచు, నద్భుతంబైన శంభుశరాసనంబు. 202

క. కనుఁగొని శ్రీరఘువీరుఁడు, వినతానందనుఁడు సర్పవిభుఁ బట్టెడుమా
డ్కిని కుంభీంద్రము రంభా, వనిజముఁ బెకలించుప్రాభవం బలరారన్. 203

సీ. లీలఁగొంగేలఁ గీలించి లేనగవుతో ధరణీశతాతలతరమునాఁటి
పాతపంచారంబు పనలేదు పేటెత్తె నిదివృథాస్థూల మిందేది బలము
అని మింటికొప్పు గల్గినవానిబలువింటి కొప్పున జానకీకొప్పుమీఁదఁ
గేలుంచు వేడుకఁగీలించి యటువంచి ధర్మంబు సుగుణయుక్తంబు చేసి

తే. తీవిఁ గళ్యాణవార్తఁజాటించు తేవ, నారిమొఱయించి తెగనిండ నారిదిగిచి
లక్ష్తకస్తలవిన్యస్తహస్త మింత, నళ్ళ ఫెళఫెళఫెళమంచు విల్లువిఱిగె. 204

సీ. ఎదఁజొక్కి నిదురవోయెడికుంభకర్ణుండు బబ్బరింపుచులేచి ప్రాఁకులాడఁ
గల్పాంతదీర్ఘనిర్ఘాతశంక జనింప నేండ్లన్ని కొనియె వాణీశ్వరుండు
భయచంచలితవామపాణిహస్తాశ్లేష మబ్బెదం భూతవామాంగకునకు
దానును ద్రిపురారిధను వౌటనో మేరుగిరి ప్రతిధ్వనులచే మొఱలువెట్టె
తే. జనకకౌశికరామలక్ష్మణులు దక్క, దక్కఁగలవారు మూర్ఛిల్లి తగఁదెలిసిరి
తత్త్రిలోచనచండకోదండదళన, నినద మబ్జభవాండంబు నిండునపుడు. 205

క. ఒకరినిబట్టం బదుగురు, సకులాశుభవార్తఁ దెల్ప జానకి లజ్జన్
మొకమింతవంచియాకౌ, తుకమునకుం దెలిసి యొసఁగెఁ దొరపుసొమ్ముల్. 206

తే. అంత జనకానుమతిని స్వయంవరోత్స, వమునకై నెచ్చెలులు పంటవలఁతిపట్టిఁ
జందనాలేపరత్నభూషాప్రసూన, చీనిచీనాంబరములఁ గైచేసిరపుడు. 207

సీ. కడువేడ్క నుబ్బు జక్కవగుబ్బచనుదోయి బిగిజంటఱవికెలోఁ బిక్కటిల్ల
జిలిబిలిపంచదారలుగుల్కు బొమ్మంచు మోవిపైఁ జిఱునవ్వు ముద్దుగురియఁ
నునుతెప్పవాల్చి క్రేఁగంటఁగన్గొనుచూపు మారునారసముతో మాఱుమలయ
జఘనభారంబున జడియునెన్నడఁ బాదకటకముల్ఘల్లుఘల్లుఘల్లు మనఁగఁ
తే. గేలఁ జెంగల్వపూవండ గీలుకొల్పి, సిగ్గు నొయ్యారమును మీఱఁ జెలులువేన
వేలు దనవెంటఁగొల్చిరా విభవముననుఁ, జనకకన్యక చనుదెంచె జనకుసభకు. 208

ఉ. ఆజనకేంద్రకన్యరుచిరాంగవిలాసముఁ జూచునంతలో
రేఁజిగురాకు నిద్దపుగలీఫ్రుననుంచిన తమ్మిరేకుఖం
డాజళిపించి మారుఁడు తటాలునఁబేరెదఁజూచి వైవఁగా
రాజనృపాలశేఖరుఁడు రామనృపాలుఁడు సొక్కి నెమ్మదిన్. 209

తే. కంటిమో వింటిమో యిటువంటివాలుఁ
గంటి ధరయందె కాదు వేఁగంటి నగరిఁ
గలుగు తెఱగంటి తెలిగంటిగముల నైన
నెటులుసృజియించె ధాత యీయిందుముఖిని. 210

ఉ. పూపమిటారిచన్నుఁగవపోఁకలవీకలఁజౌకసేయు నౌ
రా పలుచాలు మేలుమగరాలసరాల నిరాకరించు నా
హా పగడంపువాతెఱయొయారము చిల్కపటానిపాదుపా
తూపులకోపుసూపుఁజెలితోరపుఁజూపులయేపు బాపురే. 211

క. కన్నె రతనంపుమిన్నా, మిన్నా నడు మనఁటియాకు మేకొను వెన్నా
వెన్నా పలుకులు పాక్కిలి, పొన్నా పొన్నా మెఱుంగుఁబోఁడికి నదిరా. 212

సీ. వనజాక్షి కటితటం బనుమహీభాగంబు బటువుగుబ్బలపేరి పర్వతములు
హరిమధ్యమధ్యమ మనునంబరంబును మెఱుఁగుముంగురులను మేఘములును

సఖియమో మనుపూర్ణచంద్రమండలమును రదపఙ్క్తి పేరి తారాగణంబు
కలకంఠినగ వనుగంగాప్రవాహంబు బెళుకువాల్చూపుల పేరి యమున
తే. సృష్టి చేసెనో యజునిపై నీర్ష్య మరుఁడు, దానుపద్మోద్భవుఁడుగానఁగానిచోట
బ్రహ్మసృష్టిని యిటువంటి భామ గలదె, మదనుమాయయె కానియీ మంజువాణి.

మ. అలకవ్యాజముచేతఁ బైకొనెడి నారౌరా కురుల్వ్రేఁకటు
ల్వ్రాలెనంచు న్ముఖచంద్రుం డంప నుడుజాలంబంత సీమంతపుం
గళుకుంబాపట పేరఁ ద్రొక్కికొనసాఁగా వీఁగి పాదాంబుజం
బుల వ్రాలెం జెలివేణి ప్రోవఁదగదే మూర్ధన్యసంతానమున్. 214

శా. నాసామౌక్తికరోహిణీరమణి కాంతావక్త్రచంద్రాధరం
బాసింపం గనుఁగొన్న తారకలకుం బ్రాపింప లజ్జాభరం
బానన్న శ్రుతికుండలస్ఫురితముక్తాభిఖ్యతారాళితో
నాసాదింపఁగఁ జేరెఁ గానియెడ నేలా యోరఁగాఁ జూడఁగన్. 215

తే. కమ్మవిలుచెంచు తేనిచిక్కమునఁ దగులు, కొదమజక్కవపిట్టల యుదుటుఁదెగడి
జిలుగుపైఠాణిఱవికెలోఁగులుకు గబ్బి, గుబ్బచనుదోయియీముద్దుగుమ్మకపుర.

చ. అని తనుఁజూచుచున్న జనకాత్మజ నెమ్మది లజ్జ ప్రేమయుం
బెనఁగొన నాలుగేను మణిపీఠికమెట్టిక లెక్కి రాజనం
దను గళసీమఁ జెంగలువదండ యమర్చెను పర్ష మంబుదం
బునఁ దిరమొందఁ గ్రొమ్మెఱుఁగుబూన్చుగతి న్నిజరాగ మేర్పడన్. 217

తే. శ్రీరఘూత్తముఁ డిత్తఱిసీత కేలు, పట్టితొడమీఁదఁగూర్చుండఁ బెట్టుకొనెడి
యంతమోహంబుతో నుండె నవనికన్య, యంత నంతఃపురంబున కరిగె నరుగ.

చ. ఇతఁడు మనుష్యమాత్రుఁడని యెంచితిఁ గాని యెఱుంగనైతి శ్రీ
పతియని యామహీతనయ పద్మనివాసిని యాట నిక్కమీ
గతి రవిచంద్రవంశములు గౌరవమొంద జనించినారలో
ప్రతికులనేత నీవెఱుఁగవా సకలజ్ఞుఁడ వెన్నిచూడఁగన్. 219

తే. అని జనకనేత దశరథజనవరేణ్య, రాఘవులపెండ్లికిని సాగి రమ్మటంచు
నుత్తరము వ్రాయఁబంచి నియోగిఁ బనుపఁ, బరిధవముమీఱ నతఁడునప్పురికినరిగి.

తే. అవసరంబులవారిచే నధిపునకును, దనదురాక నెఱింగించి మునుపుగాను
వారు దోడ్కొనిపోవ భూవరబలారి, కడుగరలొసంగి పొడగని యెద్దనుండి.

క. జనకనృపు నుత్తరం బని, జనపతికిం దెల్పి రాయసమువ్రాయు నియో
గినిబిలిచి యొసఁగి నతఁడును, జనపతికనుసన్న నదియు సరభసఘణితిన్. 222

సీ. శ్రీమతుజనకధాత్రీతలనాథుండు దశరథమేదినీధవసురేంద్రు
చాలుమానుసులకు సంప్రీతిఁబుత్తెంచిన ప్రయోజనము దమనందనుండు

రఘువీరుఁ డిలఁగల్గురాజన్యులెవ్వరు నెక్కిడనోపని యీశుచాప
మెక్కిడి విఱిచిన నెంతయుహర్షించి సీత నొసంగ నెంచితిమి మేము
తే. తనయులును దాము రావలెననుచుఁజాలు, మానుసులుదశరథరాజమౌళిత్రోడ్డ
దెలిపెడిది యనువక్కణ గలిగినట్టి, యుత్తరంబును వినుపింప నుత్సహించి. 223
తే. తనదు సారిగఁదెల్పు ప్రధానమణికిఁ, గనకపటభూషణము లిచ్చి గౌరవమున
మంచిదేకద జనకసంబంధ మనుచు, బంధువులతోడ యోజించి పైన మగుచు.
సీ. గోరథంబులనెక్కి కులగురుఁ డాదియౌ తాపసోత్తములు నందంద నడువ
భద్రేభములమీఁద భరతశత్రుఘ్నులు సరిగాఁగ నుభయమపార్శ్వములనడువఁ
గౌసల్య మొదలైనగఱితల ముచ్చుపనాగంపుపల్లకీ ల్ముందునడువ
వెనుక డెబ్బదిరెండు వినియోగములవారు నాప్తులు నృపులు నందందనడువఁ
తే. జిమటపని మీసములకప్పఁజెంపకురులు, నెదను గస్తూరిపట్టెలు నుదుటితిలక
మలర వెలువడె దశథుఁ డౌర మునలి, సాగ ననుచువారకామినుల్చూచినగఁగ.
తే. ఎదురుగా వచ్చి జనకనరేంద్రుడంత
యేనుఁగులమీఁద సంధించి మానవేంద్రుఁ
బురికిఁదోడ్తెచ్చి తనసహోదరునివీడు
విడిది గావించి యులుప నెక్కుడుగ నొసఁగె. 226
తే. కౌశికుఁడు రేయి రామలక్ష్మణులఁ దోడ్కొనుచు వచ్చిన హర్షించి కుశికసుతునిఁ
బొగడి తనయుల యాశ్లేషమునను దనిసె, బంతితేరులపంటవలంతిమగఁడు. 227
సీ. మఱునాఁడు జనకునిమంత్రులు పిలువరాఁ గొలువుసింగారమై కలిమిమెఱయ
దశరథరాజు నందనులతో నగరికిఁజనుదేర నెఱిఁగి హజారమునకె
యెదురుగా జనకరాజేంద్రుఁడు సనుదెంచి కేలుమోడ్చినతోడఁ గేలుమోడ్చి
కేలునుగేలును గీలించి సనుదెంచి మునివరు ల్మున్నుగాఁ గనకపీఠ
తే. ములను వసియింపఁ దదుభయకులనృపాల, కులవసిష్ఠశతానందకులు గణింప
నింతయొప్పునె సంబంధ మిదియటంచు, నెల్లవారును మది సంతసిల్లిరపుడు. 228
తే. మనుకులోత్తమ సీత రామున కొసంగి, లక్ష్మణకుమారకున కూర్మిళాకుమారి
చేనొసంగెద నని జనకేంద్రుఁ డనిన, నెదదశస్యందనుని మోద మినుమడించె. 229
తే. తోడుతోఁనుత భరతశత్రుఘ్నులకును, సీకుశధ్వజతనయుల నిమ్మటంచుఁ
గౌశికుఁడుపల్క జనకుఁడౌఁగాక యనఁగ, నలదశస్యందనుముదంబునలుమడించె.
వ. ఇవ్విధంబున రామలక్ష్మణభరతశత్రుఘ్నులకుం గ్రమంబునఁ సీతోర్మిళామాళవీ
శ్రుతకీర్తుల నొసంగనిశ్చయించి జనకభూపాలుండు గురుముఖంబున మఱునాఁటి
వైవాహిక లగ్నంబు శుభప్రదంబని వచించిన నట్లయౌఁగాక యని సంతుష్టాం
తరంగుఁడై కొడుకులతో విడిదికిం జని మఱునాఁడు ప్రాతఃకాలంబునఁ దనూభ
వులకు శుభంబుగా గోదానాదిదానంబు లొనరించుచుండె నప్పుడు. 231

సీ. పట్టెవర్ధనములపైఁ బట్టెడక్షత ల్బంగారుప్రోఁగులు నుంగరములుఁ
బైగప్పుకొన్నట్టిపట్టుపచ్చడములు వెలిచాయగల శిరోవేష్టనములు
గన్నెరువన్నె నీర్కావిదోవతులును శిష్యులతోడను జెలువుమీఱ
మాకు వేదమువచ్చు మాకుశాస్త్రమువచ్చు మాకు స్మృతుల్వచ్చు మాకుశ్రౌత
తే. మంతయునువచ్చుఁదారతమ్యంబుఁదెలిపి, యధిపుచేదానమిప్పింపుఁడనుచున్నృపతి
విడిదికేఁగు వసిష్ఠులవెంటఁ బడిరి, తొలఁగద్రొబ్బఁగరాక విద్వాంసు లపుడు.
తే. ధీరులయ్యు స్వతస్సిద్ధదీనవృత్తి, వేఁడి రింతయెకాని యవ్విభుఁడుదాన
వేళ వీథులవీథుల వెదకితెచ్చి, విప్రుల కొసంగె దానము ల్వేనవేలు. 233
సీ. ఏమిదానంబు మీకిచ్చిరో జాబాలి స్వర్ణధేనువుగాదె వామదేవ
ఘటసూతికి హిరణ్యగర్భ మిచ్చిరదేమి యతఁడు సేసినపుణ్య మట్లుగలిగెఁ
దగవసిష్ఠుఁడు తారతమ్యంబు తెలుఁగఁడె యెక్కడాసందడి యెఱుఁగు టెట్లు
మీ కేమియిచ్చిరో మేము దానముఁబట్టమంటిమి మీరింత యధికులొట
తే. తెలుఁగ కంటిమి లేదంచు నీర్ష్యదోఁపఁ, బలికికొంచును దానము ల్పట్టినట్టి
బ్రాహ్మణులు ధనమణులుగంపలను భృత్య, వరులు కొనితేర నిండ్లకునరిగిరపుడు.
తే. అంతనిక్కడ జనకజనాధినాథు, పంపునను సీత మొదలైన పద్మముఖుల
నలువురను బెండ్లికూఁతులఁ జలువఁ జెలువ, లుదిరిబంగరుపీఁటలునుంచి రపుడు.
తే. అలయరుంధతి దీవించి యక్షతములు, నుదుటఁ బెట్టినఁ గనుపట్టె సుదతిమోము
ప్రణయకుపితాత్మరోహిణి పాదలాక్షఁ, దొరసిచెలువందు పూర్ణచంద్రుం డనంగ.
క. తలయంటె నొకతె సీతా, కలకంఠికిఁగలితరత్నకంకణరణనా
కులదళికులములతోఁగర, జలరుహామధ్యమునఁ జికురజాలము వొదలన్. 237
క. కమలాస్త్రుఁడు కెంజిగురుం, జముదాళ్లిని కమ్మ తేనె చమిరెడిభంగిక్
రమణీమణి యొక్కతె సీ, తమెఱుఁగు నెమ్మేన గంధతైలం బిడియెన్. 238
క. జలరుహాగంధికిఁగుంకుమ, నలుఁగిడియెక్ బోటియొకతె నఖములసోఁక
న్గిలిగింతగొనెడి వలిగు, బ్బలపయ్యెదచెఱుగుమాటఁబకపకనగుచున్. 239
తే. తళుకుతళుకన మించు కుందనపుబొమ్మఁ, బటికనార్చువిధంబునఁ బ్రౌఢయొకతె
మంచిగంధంపుటటకలి నించిమేనఁ, జంద్రవదనకుఁ బన్నీట జలకమార్చె. 240
తే. సరసి నడయాడు రాజహంసంబుపతు, వలనమునఁగప్పుశైవాలవల్లి యనఁగఁ
జలువపావడవలగొన్న చెలువకురులు, సరసమైమించెఁ దడియొత్తుసమయమునను.
తే. వలిపెపైఠాణిచలువదువ్వలువ లోన, సరిగె చెంగావిపావడ సగ్గులీనెఁ
జంచలేక్షణమేన వ్యాపించినట్టి, తలిరువిల్కానికీర్తిప్రతాపము లను. 242
తే. మేదినీసుత చెవిసొర మిగిలియున్న, దశరథకుమారగుణసముదాయ మనఁగఁ
దనరె ముత్యాలకమ్మలు తరణికులుఁడ, నంతకల్యాణగుణశాలి యనఁగ వినమె. 243

క. నవమణిమయభూషణముల, నానిజఁ గైసేసి రవ్వ దతివలు మిగులం
దావరాయల్లుని కెంజిగి, చిప్పరాకుంబాకు చికిలిచేసినమాటిన్. 244

తే. జగము గెలువఁగ నొకయమ్మె చాలుననుచుఁ
గడమనాల్గమ్ములను రాజకన్యలుగను
రతిపతి సృజించె రఘుకుమారకుల గెలువ
ననఁగ సీతాది కన్యక ల్దనరి రపుడు. 245

సీ. వలకారియంచ గావలెఁ గాకయున్నచో నధరంబు చరణంబు లరుణ మగునె
కలికిరాచిలుక గావలెఁ గాకయున్నచో ననవిల్తువిపహించుకొనఁగఁ గలదె
కళుకురత్నంబు గావలెఁ గాకయున్నచోఁ గన్న భూసతి రత్నగర్భ యగునె
తొలుకాఱు మెఱుఁగు గావలెఁ గాకయున్నచోఁ జంచలాలోకముల్సంఘటిలునె

తే. కంతుబాణంబు గావలెఁ గాకయున్న
భువనమోహనశృంగారపూజ్య యగునె
యనుచుఁ బొగడంగ సకలలోకైకమాన్య
యయ్యును నమాన్యయై మించె నవనికన్య. 246

వ. అంత జనకమహీకాంతానుమతంబున వివాహముహూర్తంబు సమీపంబయ్యె
నని పురోహితులు పిలువ వచ్చిన. 247

సీ. ఒరపుగా ఖిరజాజిసరులతో సిగవైచి లాగియగా బురుసాకులాయి బెట్టి
గిరికప్రంపు చిక్కెంట నామముదీర్చి శ్రీచూర్ణరేఖ రంజిల్లఁజేసి
మురువుగా హురుమంజిమురువుతో వీనుల కట్టాణిగొప్పచౌకట్లు దాల్చి
మణిహారముల కుంకుమపుపూఁత దెలియంగ రంగైనముత్యాలయంగి దొడిగి

తే. పెద్దపీతాంబరము గండపెండరంపు, కటకకటిసూత్రకేయూరకంకణాది
దివ్యభూషణజాలంబుఁ దేజరిల్ల, రాముఁ డభినవశృంగారధాముఁ డయ్యె. 248

తే. చెలులు గైసేసి రటువలెఁ జెలువుమీఱఁ, దోనలక్ష్మణభరతశత్రుఘ్నులకును
నృపసుతచతుష్టయంబు సుదృగ్జనైక, మోహనంబయి తగెఁ జతుర్వ్యూహగరిమ.

వ. ఇత్తెఱంగున రఘుపుంగవుండు దమ్ములుం దానును గల్యాణోచిత కల్యాణమణి
మయకల్యాణప్రసూనప్రముఖప్రసూనమాలికాకనకాంబరాది చతుర్విధశృంగా
రంబు లంగీకరించి మునిపతంగ మంగళాశీర్వచనపురస్సరంబుగా గృహాంగ
ణంబు వెలువడి చతుర్దంతంబులు హరిదంతదంతి సత్త్వంబులుం గుందదంత
ప్రభాంగంబులు నగుదంతావళచతుష్టయంబు నెక్కి కరంబుల నంకుశంబు
లంకించి తదగ్రంబులం జూళికలఁ సోఁకించుచు వచ్చునప్పుడు. 250

సీ. పార్శ్వభాగంబులఁ బట్టినపడివేలపగలువత్తులుఁ బట్టపగలు సేయఁ
ధగిలింపఁ జిట్టినెగయునాకాశబాణంబు లంబరవిమానముల దాఁట

దురుసుగా వెడలెడి బిఱుసులపూవులు భూనభోంతరములఁ బొదివికొనఁగ
నందందమర్చిన యట్టివిచిత్రంబు బాణవిద్య సురాళిభ్రమయఁజేయ
తే. నదరువ్రేటులరొదల బ్రహ్మాండ మగల, నెందుఁజూచినదివ్వటీలే వెలుంగ
భూరిశోభనవాద్యము లొప్పరుకలఁగ, బలిసియెల్లడఁ జతురంగబలము గొలువ.
తే. పదియునాఱేండ్లప్రాయంపు పద్మముఖులు, కాసెగట్టుక మిగులశృంగారముగను
దశరథేంద్రునిమీఁది పదమ్మువాడి, యభినయించుచు నెదుట నృత్యంబు సలుప.
సీ. "జయజీవ వర్ధస్వజగతాంపతే" యంచుఁ జేరిమానీంద్రు లాశీర్వదింపఁ
"జండీశచండకోదండఖండన విచక్షణ" యంచు వందిమాగధులు పొగడ
శోభనంబులుపాడుచును బుణ్యకాంతలు మునుపుగా గ్రంతలుగొనుచు నడువ
నాప్తమంత్రులును రాజాధిరాజులు దొర ల్నలువంకఁ గ్రమ్ముక కొలిచిరాఁగ
తే. ముగురుతమ్ములు సరిగ నేనుఁగులనెక్కి, వెంటనేతేరఁగా రాజవీథి వేడ్క
వచ్చెఁ గోటిసురేంద్రుల వైభవమున, భద్రకరినెక్కి శ్రీరామభద్రుఁ డపుడు.
ఉ. కాంతరొ వీరువల్వురును గంతుజయంతవసంతరోహిణీ
కాంతులొ కాకయున్న మఱేఁగల్గునె యీభువనైకమోహనా
త్యంతవిలాసరేఖలవిధం బని యొండొరు లాడుకొంచు సౌ
ధాంతరరాజరాజముఖు లారసి యారసికాగ్రగణ్యులన్. 254
చ. వనితరొ వీరిలో మనసువచ్చినరాజకుమారుఁ డెవ్వఁడే
యని యొకరాజకన్యఁ జెలి యాడినఁ బో యిదియేటిమాట యం
చును నునుసిగ్గుమీఱఁ దనుఁజూచినఁ గావది రూపరేఖక
న్నను రఘురాముఁడే యనిన నవ్వీరి తోడిసకు ల్కిలాకిలన్. 255
మ. వనజాతాయతపత్రలోచనలు భావంబిట్లు రంజిల్లఁగాఁ
గనుచు న్నెసలుజల్ల నుల్లసితశృంగారంబు భాసిల్ల న
ల్లన నేతెంచి విదేహవల్లభుని జాల్వాపెద్దమోసాలఁ జం
గున దంతీంద్రుల డిగ్గి యారతులు గైకొంచుఁ రఘుగ్రామణుల్. 256
మ. జనకక్ష్మావిభువెంబడి న్నడచి చంచద్దివ్యమాణిక్యదీ
పనికాయంబు ఫలోల్లసత్కనకరంభాస్తంభసంభావితం
బును స్వర్ణాబ్జపటీవితానకలితంబు న్సర్వలోకైకమో
హనమా హేమవివాహమండపమున న్సౌవర్ణపీఠంబులన్. 257
క. ఆసీనులైన యత్తఱి, శ్రీసీతాకన్యకాది సీమంతినులన్
రానుతులఁ దోడితెచ్చిరి, భానురతనుకాంతి బయలు బంగరుసేయన్. 258
వ. అంతవసిష్ఠవిశ్వామిత్రశతానందాది ముదితవిప్రప్రవరసముదిత మంత్రపూర్వకం
బుగా లక్ష్మణపూర్వజు పదారవిందంబులు గడిగి మణిమయభూషణాదిపరిణయ
దక్షిణాసంపర్కం బగుమధుపర్కం బొసంగి, 259

శా. ఏపట్ల న్సహధర్మచారిణిగ నీకీసీత నాకన్య ధా
రాపూర్వంబుగ నిచ్చితిం గలుగుభద్రం బెప్పుడు న్నీవికన్
జేపట్టందగు నంచు మైథిలనృపశ్రేష్ఠుండు వల్కంగ నీ
తాపాణిగ్రహణం బొనర్చె రఘునాథస్వామి హృష్టాత్ముఁడై. 260

తే. ఊర్మిళను లక్ష్మణునకు మహోత్పలాక్షి, యైనమాళవి భరతున కనుపమాన
కీర్తిశత్రుఘ్నునకు శ్రుతకీర్తి నొసఁగె, జనకమహీకాంతుఁ డెంతయుసంతసమున.

క. అప్పుడు పుష్పలవానలు, దెప్పలుగాఁ గురిసె మొరసె దివిదుందుభులున్
ముప్పిరిగొనుమోదముఁ గని, యొప్పిరి జను లెల్ల నమ్మహోత్సవవేళన్. 262

శా. ఉర్వీదేవులు మంగళాష్టకము లత్యుత్సాహసమ్మోదము
ల్పర్వ న్నెమ్మది బెట్టుగాఁ జదువుచుం బల్మాఱు నాయత్తమా
సర్వాయత్త మటంచు నంతఁ దెగవంచం జానకీరాఘవుల్
పర్వేందూపమవక్త్రము ల్గనిరి దృక్పర్వంబుగా నొండొరుల్. 263

క. మంగళసూత్రము శ్రీసీ, తాంగనగళమునను రాఘవాధీశుఁడు గ
ట్టెం గదిసి మోవితనమో, ముం గౌఁగిలితనదు పక్షముం గోరంగన్. 264

సీ. కళుకుముత్యపుకమ్మకమ్మపూబంతులఁగలితకటాక్షభృంగములు గదియఁ
జీనిచక్కెరలొల్కు చిగురాకుమోవిపై మొలకనవ్వులమించు ముంచుకొనఁగ
రమణీయశృంగారరసపూర్ణకుచఫలభర మోరువక మధ్యభాగ మలయ
నికరంపుఁజిలుపతేనెలఁదొప్పఁదోఁగినచెలువున మేనఁ గ్రొంజెమట వొడమ

తే. భక్తజనులకుఁ గామితఫలము లొసఁగు, మమత ముంగిటియాలవాలమునఁదనరు
కల్పలతవోలె మేదినీకన్య యపుడు, తీవిఁదగు మెట్టుప్రాలపుట్టికను నిలిచి. 265

చ. నిజభుజమూలకాంతులకు నివ్వెరగందుచు నున్న రామభూ
భుజుని కిరీటభాగమున భూసుతవేతలఁబ్రాలు నించె నం
బుజముఖు లెల్ల సీత చెయిముంచె నటంచు నుతింప నంత నం
గజనిభమూర్తియైన రఘుకాంతుఁడు నించెఁదదీయవేణికన్. 266

క. ముడివడె నని యెడఁదం జిడి, ముడివడకుఁడు మీకుఁ గొంగు ముడిఫలమనుచున్
నొడివెడికడుక వసిష్ఠుఁడు, తొడిఁబడ ముడివైచె దంపతులచేలంబుల్. 267

క. నునుసిగ్గుఁ బ్రేమ బెనఁగొన, నొనరించె నిలాజ లాజహోమము రఘువ
ర్యునికరములఁ బొదువఁ జెమ, ర్చినదోయిటిలాజ లగ్నిఁ జిటపొటమనఁగన్. 268

ఉ. కొంచక పాదపల్లవముఁ గొంచుఁ గఠోరపు సన్నెకల్లుఁ దాఁ
కించెదవంచు నల్కఁ దిలకింపదు జానకి పాదమంటి ప్రా
ర్థించెదఁగాక యంచును సతీసఖిగన్గొన రామచంద్రుఁ డొ
క్కించుక నవ్వుకొంచు శుభకృత్యములన్ ఘటియించు వేడుకన్. 269

తే. కేలఁ గీలించి జానకీనీలవేణి
చరణకమలంబు కెంపురాసన్నె కంటఁ
గదియఁ దాఁకించియంతలోఁ గందెననుచు
మరలెఁ దత్కాంతి దొరసి యత్యరుణమైన. 270

క. వలగొనిరి శిఖికి వేడుక, వెలయఁగ ఫలకాంక్ష పల్లవితచూతంబున్
వలగొను శుకదంపతులుం, బలెను వధూవరులు చెట్టవట్టుకప్రేమన్. 271

తే. చూపి ధ్రువు నారకయ వసిష్ఠుండు నిలువ
నగుచుఁ గౌశికముని యరుంధతినిఁ జూపె
మీపురోహితురాలును మీపురంధ్రి
దయఁగటాక్షించుమంచును ధరణిసుతకు. 272

సీ. మంగళం బంభోజ మంజులేక్షణునకు మంగళం బంగనామన్మథునకు
మంగళం బంభోజమహనీయమూర్తికి మంగళం బసురేంద్రమర్దనునకు
మంగళం బాకాశమణివంశమౌళికి మంగళం బురుకీర్తిమండనునకు
మంగళం బుర్వీకుమారికేశ్వరునకు మంగళం బాజికుమారునకును
తే. ననుచుఁ బాటలు వాడుచు నతులగతుల, సతులు కంకణఝణఝణత్కృతులు శ్రుతుల
రహి వహింపంగ జానకీరాఘవులకు, మంగళారతు లిచ్చిరి మమతనంత. 273

మ. తలుపు ల్వట్టుక పేర్లు సెప్పు మని కాంతారత్నముల్వల్క మె
చ్చులకున్ సీతయు నేనువచ్చితి నటంచున్ రామచంద్రుండు సి
గ్గొలయన్ రాఘవుఁ డేను వచ్చితి నటంచుర్వీజయుం బల్కుచుం
గులదైవంబు భజించి పెద్దలకు మ్రొక్కుల్వెట్టె హర్షంబునన్. 274

తే. నిఖలబంధులతోడ మాణిక్యదీప, జాలము వెలుంగు పెండిలిచవికలోనఁ
బసిఁడిపీటల బువ్వంపుబంతిసాగి, సోదరులతోడఁ బ్రేమఁ గూర్చున్నవేళ. 275

సీ. నడిచుక్కఁ జెరోజనపుఁ జెక్కడపుపైఁడిపళ్లెంబు ముక్కాలిపై ఘటించి
కడవన్నెతళుకుబంగరుగిన్నియలు చుట్టు నమరించి కూర లంపంద నిలిపి
పడమటిపన్నీటికుడిసీరు రాయంచగిండులు చెంగటఁ గీలుకొల్పి
వలయుపదార్థము ల్వడ్డించి కెలఁకుల వనజలోచనలు వీవనలు విసర
తే. సఖులు వడ్డించు వింతకజ్జముల మర్మ
మెఱిఁగి త్రోయుచుఁ గైకొంచు నిష్టములను
వెలఁదికందిచ్చుచును రామవిభుఁడు వేడ్క
మించుబువ్వంపువిం దారగించునపుడు. 276

సీ. ప్రొద్దుపోయె నటన్న భూపాల యిటువలెఁ బ్రొద్దుపోవలె నంచుఁ బొగడికొనుచు
వింతపదార్థము ల్సంతరించు మటన్న నింతకన్నను వింత లెవ్వియనుచుఁ

గలిగినయపచారములు క్షమింపు మటన్న నిఁట వింతసేయ నేమిటి కటంచు
ధన్యుఁడ నీదుబాంధవమున ననిన నేమాడువాక్యంబు నీవాడితనుచు
తే. జనకనృపమౌళి దశరథజనవిభుంతుఁ, గూర్మి నుపచారములు పల్కి కొనుచు సకల
బంధుజనములతోఁ గూడి బంతిసాగి, పెండ్లివిందారగించిరి ప్రేమతోడ. 277

మ. కలయం జేతులువార్చి యున్న యెడ బాగాలిచ్చి వే వియ్యపుం
గులుకుంగుబ్బెత యోర్తు మేలితెలియాకుం జుట్టు లందిచ్చుచోఁ
గళుకుం గేదఁగిరేకుఁజుట్టియొసగంగా నంది బొమ్మంచు కెం
దలిరున్మోవిగదింప లక్ష్మణుని గాంత ల్నవ్వి రొక్కుమ్మడిన్. 278

ఉ. చక్కనిపైఁటలోన జలజాతముమాడ్కి యిదేమి తెల్పుమా
గ్రక్కననంచుఁదన్ను నొకకామిని వేఁడినఁ బైఁటలోనివా
చిక్కని చన్నుదోయి యిఁకఁ జెప్పెడి దేమని లక్ష్మణుండనం
బక్కున నవ్వి రవ్వికచపంకజలోచన మోముపంచఁగన్. 279

మ. విరికెందామరలోని మిద్దియ కడుం విన్నాణమయ్యె న్నరం
దరసంబుబ్బెడిఁ జట్టుఁ గేసరము లందంబాయె లేఁదేటిరా
గరులం బోలెడినంచు నొక్కనవలా కంజంబుఁ గాన్కిచ్చిన
న్నరసోక్తుల్ పచరించె లక్ష్మణుఁడు హాస్యప్రౌఢి రంజిల్లఁగన్. 280

వ. అంత. 281

సీ. కమ్మక్రొవ్విరి మేలుకట్లు ఘుమ్మనిమించు జాళువానాటకశాలలోనఁ
జికిలిదంతపుబొమ్మ చెక్కడంపుకడాని కళుకుకంబములయంకణమునడుమఁ
బఱచిన రత్నకంబళిమీఁది పచ్చసూర్యపుటంపు గద్దియ నందమైన
బురుసాతివాసిపై నిరుగడబలుదిండ్లు తలగడ నొఱఁగి యద్దశరథుండు
తే. జనకనృపమౌళి గొలువున్న సవిధమునను, రాఘవాదికుమారవర్గంబు మునులు
నవల బంధులు రాజులు నాప్తజనులు, నిండి కనుఁగొనఁ గన్నులపండువుగను.

ఉ. అట ధిమ్మంచు మృదంగతాళములు మ్రోయన్ ఖంగునన్ తాయిగా
బటువుం గుబ్బెతదోయి రాగమనిమె న్వాడెం బదం బొండు నం
తట గ్రొమ్ముత్తెపు తీఁగమోడి తెరయెత్త న్మేఘముల్బాసి వి
స్ఫుటలౌ చంద్రకళల్వలె న్వెడలి రంభోజాతపత్రేక్షణల్. 283

క. నెలకొని చక్కఁగఁ బుష్పాంజలియిచ్చి నటించి రంత సఖియలు బహుభం
గుల వారియాటపాటల, శిలలు గరంగె నన జనుల చిత్తము లరుదే. 284

సీ. నెలకొని చక్కఁగా నిలిచిన నిలుకడ మిహికుంపనపుబొమ్మ మహిని నిలుపఁ
జికిలికోపులుకమ్మచేకత్తిమాష్టిని చికటారిపొదలికఁ జెలువుగులుక
నభినయించుచును బదార్థము తెలుపుచో రతిముద్దురాచిల్కరహి వహింప
శివిగాఁ దిరుపుగట్టి తటానఁ దిరువుచోఁ ద్రోలుకరిమెఱుఁగులు దులకరింపఁ

తే. గోసరుచూపుల బెళుకు బేడిసలునిగుడ, సొగసు ముత్యాలచనుకట్టుబిగువుసూపఁ
దళుకుఁజెంగావికాసెబిత్తరము నెఱపఁ, జెలఁగిపదచాళి కనిపించెఁ జెలువయొకతె.

తే. దురుపదంబులుసొక్కమైసిరులు వొసఁగ, సరిగ సిరుగెలగుంచియ ల్సవదరించి
పెక్కువగ జక్కిణీకోపు ద్రొక్కినొక్క, చక్కనిమిటారి నరపతుల్సొక్కిచూడ.

క. ఎఱుకో యెఱుక యటంచుం, గొరవంజి నటించె నొక్కొ గురుకుచ చంకన్
బురకఁడు బంగరుబుట్టియు, సొరిదిం గొల్లాపురమ్మసుద్దులు వెలయన్. 287

క. తరకటబురకట గాదే, తరుణీ నామాట నీకుఁ దార్కాణగు నే
బురకనికి బువ్వదేవే, యెఱుకడగవె యంచు నొక్కయింతి నటించెన్. 288

తే. ఇంతియొక్కతె యర్ధనారీశవేష
మూని సాక్షాత్కరించిన మౌనిజనులు
భ్రమసి సద్భక్తి "జయజయ పార్వతీశ"
యనుచు మ్రొక్కిరి నృపులు గన్గొనుచు నగఁగ. 289

క. చెలి తకతోం తకతోం ద, త్తళంగతోంధిక్తతోంత తధిగిణతో మం
చలవోక దీరెఁ బేరణి, వెలయించుచుఁ జూచువారు విస్మయమందన్. 290

తే. తరుణవిటులు నటించిన దశరథుఁడును, జెలఁగి రత్నాభిషేకంబు చేసి యంత
నటులకుసువర్ణమణిభూషణములొసంగి, చాలబహుమానములొసర్చె సంతసమున.

తే. కలయఁగుంకుమ కస్తూరి కప్పురంపు, వీడెములొసంగి దశరథు విడిదికంపి
యంచితోల్లాసమున జనకావనీంద్ర, చంద్రుఁడు శయించె వేఁకువజాము వేళ.

వ. ఇవ్విధంబున సకలసంభ్రమంబులు గలిగి లక్ష్మీనారాయణుల కల్యాణంబునుం బోలె నమందరాగాధిష్ఠితంబై పార్వతీపరమేశ్వరుల పరిణయంబునుంబోలె సమరసాభిరామంబై పౌలోమీపాకశాసనుల పాణిగ్రహణంబునుంబోలె జనకసమ్మదంబై సీతారామమహోత్సవంబు వెలసె నంత. 293

క. కవిగాయకాదియాచక, నివహములకుఁ ద్యాగమొసఁగి నృపతులకుం బం
ధువులకు దశరథముఖభూ, ధవులకు బహుమతి యొసర్చెఁ దగువైఖరిన్.

సీ. మదమేనుఁగులు మంచిమావు తేజీలు మేలాయుధంబులజోళ్లు నరదములను
సకినెలపట్టెమంచంబులు పచ్చలపల్లకీల్ రాచిల్కపంజరములు
సరిగెజీనువజీని సురటీలు నిలువుటద్దంబులు నుడిగెంపుఁదలిరుఁబోండ్లు
పట్టంబరంబులు పరిమళపేటిక ల్ముఖ్యభూషణములు మొదలుగాఁగ

తే. నన్యకన్యాజనకగర్వహరణముగను, హరణముగ నిచ్చెనల్లుండ్ర కాఁడుబిడ్డ
లకును వెయ్యేసిగ్రామము ల్పసుపునకు నొ, సంగిపంచె విదేహభూజాని యంత.

చ. దశరథదారుణీధవసుధాకరుఁ డెంతయుభక్తిమీఱ న
క్కశిక కుమారు నంపి కొడుకు ల్మహిజాదివధూజనంబులున్

శశిముఖి లేఁగుదేర నిజసైన్యముతో బహుతూర్యఘోషముల్
దశదిశలన్ ఘనంబయి చెలంగ నయోధ్యకు వచ్చుచుండఁగన్. 296

సీ. రాజహంసాళి దుర్ధర్షకామర్షవర్షాతటిచ్ఛటులునా జడలు దనర
స్వీకృతరక్తాహ్లాదసంసూచకంబులై దహనోగ్రరక్తనేత్రములు వెలుఁగ
నిబిడనిజోచ్ఛ్వాసనిశ్వాసపవనతీవ్రమున నా నధరప్రవాళమదర
శాంతి నిర్గమనావసరముఖాద్వళ్లఘార్గళులనా దంతసంఘర్ష మొదవఁ

తే. బాదఘట్టన మేదినీభాగ మగల, గండ్రగొడ్డలి భుజమునఁ గ్రాల వేఁడి
వేఁడిరాముఁ డటంచును విలయరుద్ర, రౌద్రమున వచ్చె భార్గవరాముఁ డపుడు.

సీ. ఇఁక నేమి సేయుద మెందు డాఁగుదమంచు దశరథేశ్వరుఁ డెదఁ దల్లడిల్ల
సంయమిఁ బుత్రభిక్ష యొసంగు మని వేఁడుదునోయంచుఁ గోసలతనయ గలఁగ
నిన్ననయ్యెను పెండ్లి నేఁడిట్టియలజడి వచ్చెనే యని సీత వగలఁ బొగుల
మనచే నసాధ్యుఁ డేమనవచ్చు నిఁకనంచు ననుజు లింతింత నాయత్తపడఁగ

తే. నలవసిష్ఠాదు లర్ఘ్యపాద్యములు గొనుచు, నలికి చేరకయూరక నిలిచియుండఁ
జేరి ప్రణమిల్లి యంజలిచేసి యున్న, రాముఁ గనుఁగొని భార్గవరాముఁ డనియె.

సీ. ఖండించె నేవీరకార్తవీర్యావార్యఘనభుజాకదలికాకాననంబుఁ
జండించె నేమహేశ్వరకుమారునితోడఁ గ్రౌంచభూధరవిదారణనిరూఢి
మండించె నేమహోద్దండప్రతాపవైశ్వానరుచే రాజవంశములను
బండించె నేయాగఫలముతండ్రికిని శాశ్వతమగు సప్తర్షిస్థానమొసఁగి

తే. యహహ సామాన్యుఁడనె యెంచ నశ్వమేధ, సవనదీక్షాంతకశ్యపసంయమీంద్ర
దత్తసప్తసముద్రాంతధరణితలుఁడ, భార్గవుఁడ ఖావదరివాసభార్గవుఁడను. 299

తే. బాపురే నన్ను బీదబాఁపనివిధంబు
నను గనుంగొని యర్ఘ్యదానంబొసంగ
వచ్చితివె యంచు రోషంబు పెచ్చుపెరుఁగ
రామచంద్రున కనియె భార్గవుఁడు మఱియు. 300

శా. ఓరీ రాజకులాధమా తెలిసె నోహో నీదుబ్రాహ్మణ్య మీ
ఘోరాస్త్రంబుల దానవీహరణయే కోపంచుఁ గావించి తీ
వౌరా తాటకతల్లిగాదు గదవయ్యా భూమి నిఃక్షత్రగా
సేరా సేయుట సత్యవాదివవు లే నే నెవ్వడన్ దెల్పుమా. 301

మ. అనుచున్ భార్గవరోషపోషణపటువ్యాహారము ల్మీఱఁ ద
ద్ధనువుం దేజముతోడఁ గైకొని సముద్యద్బాహుదర్పంబునం
గొనయం బెక్కిడి యమ్ముఁ గూర్చి యిఁక నీకుం శాస్తి గావింపకే
జన నాబాణ మమోఘమంచు ధరణీజాభర్త యత్యుగ్రుఁడై. 302

తే. భార్గవుఁడు పెక్కునాళ్లతపంబువలనఁ, గూర్చు స్వర్లోకములనెల్ల గూల్చెనొక్క
కోలఁ 'గుమ్మరికేఁడును గుదియకొక్క,' పెట్టటంచును బల్కఁగాఁ బృథివివినమె.

తే. జామదగ్న్యుండు విష్ణుతేజంబుసనిన
రామచంద్రనృపాల మార్తాండు దండఁ
జందురుఁడుపోలి కనుపట్టె సవినయముగఁ
దొలఁగెఁ దా మున్ను వచ్చిన త్రోవఁ బట్టి. 304

తే. సకలజనము సెలఁగె జానకీకల్యాణ, వేళకన్న రామవిజయలక్ష్మి
కలసియున్న రాముఁగాంచి సీతయు మెచ్చె, సవతిమత్సరంబు సతికిఁగలదె. 305

వ. అంత. 306

మ. జనకుండుం జనను ల్సహోదరులుఁ దజ్జాయ ల్మనిజ్యాయ లుఁ
జననాథు ల్హితులుం బురోహితవరు లైన్యంబు లే తేరఁగా
జనకక్షోణివరాగ్రగణ్యసుతతో శత్రుంజయారూఢుఁడై
తనసాకేతపురంబు సొచ్చె రఘునాథస్వామి హర్షంబునన్. 307

సీ. అకలంకమణికంకణకళంకరహితేందుమహితాస్య లుభయచామరలు వీవ
నుడిగంపువిడికెంపుపాడికెంపునునుమోవిపడఁతులు వన్నెపావడలు వైవ
మరుదధ్వచరదధ్వబిరుదధ్వజచ్ఛాయ నేలకు నీలి బూర్ణిసుగాఁగ
నెలవంకవలవంక నలశంకరకుమారుఁ బ్రతిఘటింపఁగఁజాలు భటులు గొలువఁ

తే. పౌరవారిజముఖులు సొంపౌరయనుచు, సేసకొప్పులు గదలంగ సేసఁజల్ల
రామభూజాని జానకీరామతోడ, నగరు చిరసౌధ మగుతన నగరుసొచ్చె. 308

వ. అంత. 309

సీ. చికిలికెమ్మోవికెంజిగురు మిటారింప దంతకోరకము లందంబుగాఁగ
మవ్వంపుఁజిఱునవ్వుఁబువ్వు నివ్వటిలంగఁ బొదలువాల్జూపుతుమ్మెదలు మెసలఁ
గలకలఁగోయిల పలుకులు చెలరేఁగఁ గలితనాసాచంపకము వనర్పఁ
జెన్నుగాఁ బొక్కిలి పొన్న క్రొవ్విరిమించ గుత్తంపుగుబ్బపూగుత్తు లలరఁ

తే. బ్రథమఋతుమతియయ్యె ధరాతనూజ, శుభదినంబున నంతట శోభనంబు
సేసి రారేయి రఘుపతి చిత్తజాత, కేళికాలోలుఁడై కేళిగృహమునందు. 310

చ. పగడపుఁగోళ్లఁగుందనపుఁబట్టెలు గుజ్జరినేఁతపట్టెయం
చగరులపాన్పు జాజివిరిశయ్య దుకూలము పైఁ తలాడలుఁ
జిగిదళుకొత్తు చప్పరము చెందొవ క్రొవ్విరిచందువాలతా
విగలిగిమించు మంచమున వేడుక శ్రీరఘురాముఁ డున్నెడన్. 311

సీ. తళుకుముత్యపుకొప్పు వలనిగ్గు మదబంభరాళికి విరిగుత్తి మూసఁగొలువఁ
జాళుకుకెంపులకమ్మ మెఱుఁగువేఁ జెక్కులఁగుంకుమమకరికల్ గుదురుకొలుపఁ

గడకంటికెంజాయ గర్ణాంతరంబుల వలగొని మేనిజవ్వాది యుంచఁ
గస్తూరితిలకంబుకాంతి దీవెలుసాఁగి చెదరుముంగురుల యొప్పిదము గులుకఁ

తే. జెలులు సైసేసి జానకిఁ జెలువుమీఱ, నల్లనల్లనఁ దోడ్తెచ్చి యధిపుచెంత
నిలిపి వారెల్లనోర్తొక్కకనెపముపూని, వెడలి చనినను శ్రీరామవిభుఁడు వేడ్క.

ఉ. బాలిక వీడె మిమ్మనుచు బాహువుసాఁచిన మాట దాఁటఁగాఁ
జాలక సాధ్విగాన జలజాతవిలోచన కప్పురంపుబా
గాలొసగంగఁ గైకొని తగన్మదుపాయ్యనఁ జుట్టి యీయశం
పాలలితాంగి నీదుకుచభారము నెన్నఁడు మోర్వనేర్తునే. 313

ఉ. రమ్మని రామచంద్రుఁ డనురాగముమీఱ ధరాకుమారినం
కమ్మునను౦చ సిగ్గునను గ్రక్కునడిగ్గిన డిగ్గనీక హ
స్తమ్ములఁ బట్టముంగురులు సక్కఁగ దువ్వుచుఁ దళ్కుబెళ్కుపై
చెమ్మట గోటమీటి వలిసిబ్బెపుగుబ్బసరుల్ దెమల్చుచున్. 314

సీ. చవిచూడనీయవే చంద్రబింబాస్య నీకండచక్కెరమోవి గరఁగిపోదు
లీలఁ గెంగేలఁ గీలింపనీయవె కొమ్మ వలిగుబ్బబంతులు వాడిపోవు
మించి బిగ్గరఁ గౌఁగిలింపనీయవె బాలజాళువా నెమ్మేను సమసిపోవ
దింపుతో ముద్దాడ నీయవే కామినీమణి చెక్కుటద్దము ల్మాసిపోవు

తే. తెఱవ తలయెత్తి చూడవే దృష్టిదాఁక, దిందుముఖి పల్కవే తేనె చిందిపోవ
దువిదనవ్వవె క్రొవ్విరు లుడిగిపోవ, వంచు వేఁడుచు రఘుభర్త మించుతమిని.

ఉ. కంచుకమేటికే చెమట గ్రమ్మెడి నంచు సడల్పఁబూని యు
బ్బించకు మేనటంచనిన బిత్తఱి యంతకునుబ్బగాఁ బటా
పంచయి వీడెఁగంచుకము పక్కున నిద్దపుపైడికొండలం
దంచితమైన మంచునఁగ రాత్తినిమించు క్రమంబు దోఁపఁగన్. 316

తే. వజ్రసంపర్కమున కోర్చి వరవిచిత్ర, పత్రవైఖరిఁ బొల్చు నీబటువుగబ్బి
కులుకుగుబ్బలు కులశైలములను మించె, నేటి కళికెదు నాకోట కిటవధూటి.

క. అనిసయ్యాటంబునఁ జన్మొనలఁటుముచు మోవియాన ముద్దియ నొక్కెన్
మొనపంటఁ జులుక్కనన్నొ, క్కనఁ దెప్పిరి చెక్కుద్రోచి కినుకన్ లేపన్. 318

చ. తరుణిరొ వాఁడిగోరు గలదాన నటంచును జక్కనించి నీ
వరిగెదుపొమ్ము పొమ్ము నినునారడివెట్టక పోదునే సఖీ
పరిసరసీమఁ జూపవనబాలిక పోవఁగఁ గాళ్లురాక ని
బ్బరమును లజ్జనిల్వఁబయిపాటున గౌఁగిటఁ జేర్చి క్రమ్మఱన్. 319

క. అలరున్ శయ్యకుఁ దారిచి, జలజానన చిత్తమెఱిఁగి సమరతికలనన్
గళలంటి కరఁచి శ్రమజల, కలితుఁ డయినయంత మదనకదనాంతమునన్. 320

సీ. ఒకసాలభంజిక యొయ్యనఁ గప్పుదెప్పెరలురాఁ గపురంపుసురటి విసరె
నొకరత్నపాంచాలి యొసపరితావిపన్నీటి చేగిండి పాణికి నొసంగె
నొకపైఁడిప్రతిమ యొద్దికతోడ గండూష మొనరింపఁ గాళాంజిఁగొనుచు వచ్చె
నొక్కజంత్రపుబొమ్మ యుమ్మెత్తవిరిచాయ నందమౌ పావడ యందియిచ్చె
తే. నొక్కమణిపుత్త్రి వాసనప్రక్క లొసఁగె
మడిచియుండిన తెలనాకుమడుపు లొసఁగె
రాఘవుఁడు నేర్పుమీఱ సూత్రము గదల్ప
సీత చెలులంచు లజ్జచే సెజ్జడిగియె. 321

క. మతిదెలియ నవ్వుచుఁ బునా,రతులం దేలించి యంత బ్రౌఢనుజేసెన్
సతిఁ గ్రమమున శ్రీరఘుపతి, చతురతరుఁడుగాఁడె యతనుశాస్త్రముఁలందున్.

క. ఈగతి రఘుకులపతి యను,రాగమతి ధరాసుతావరారోహాసం
భోగాభోగసుఖోన్నతుఁడై గిరిగొను వేడ్క నహరహము విహరించెన్. 323

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెల్ప విని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెలుపు మనియడుగుటయున్.

క. ప్రౌఢ్యసితద్రాక్షారస, లేఢ్యసమవచోవిలాస లేఖాచార్యా
రూఢ్యంచిత మేధావిభ, వాఢ్య నవోదారతోత్సవాఢ్యో కమనా. 325

మ. రమణీకీర్తితకీర్తిత స్తుతిమతారాకాశ రాకాశశాం
కమనోజ్ఞానన జ్ఞానవన్మిథిలాకాంతేంద్ర కాంతేంద్రనీ
లమణీకుంతలకుంతలక్ష్మభటలీలాభవ్యలాభవ్యయ
ప్రమదాపాదన పాదనమ్రనృపశుంభద్రాగభద్రాగమా. 326

ఉత్సాహ. అమృతధామ గిరిశధామ హారసుధామరాశికా
హిమకరా మరతరుసోమహిమకరామజాహ్నవీ
కమలభూమదరలలామకరివిరామదేవతా
రమణసామజసితతామరస యశోమనోహరా. 327

క. శ్రీరమ్య మగదలాన్వయ, సారసనవహంసయోగ సారసమేతా
త్మారూఢ హంససన్నుత, సారయశోహంస కృష్ణసచివవతంసా. 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, శేఖరున కిట్టులను వ్యాసశిష్యవరుని
ధారుణీనాథ యవలికథావిధంబు, తెలియఁ జెప్పెద వినుమని తెలుపఁదొణఁగె.

సీ. శ్రీరామచంద్రునిఁ జికరాయపట్టంబు గట్టగా దశరథక్ష్మావిభుండు
సమకట్టె పురమెల్లఁ జాలశృంగారింపఁ బనిచినయట్టి సంభ్రమముఁజూచి
దురితాత్మురాలు మందర సహింపఁగలేక గునుకుఁ బర్వున గూనుగునియ నేగి
యింకనేటినిదుర లేవే యని కైకను దొడదట్టి లేపి యోపడఁతి వినవె

తే. రాముఁబట్టముగట్టఁగా రాజుపూనె, భరతుఁ డింకిట రఘుపతిబంటువాఁడు
నీవు కౌసల్యదాసివి నే నిఁకేల, వెలఁది తొత్తుకుఁ బడితొత్తుగలదె యెందు. 3

తే. అటులుగాదేని రాముపట్టాభిషేక, విఘ్న మొనరింపఁగా నొకవింత యుపమ
గలదు తగినది నీకుఁ గావలసెనేని, చెప్పెద నటంచుఁ జెవిలోనఁ జెప్పి పనుప.

క. తలపట్టు బెట్టి కోపపు, టిలుసొచ్చెం గైకదశరథేశుఁడు వచ్చెన్
వలపు దలకెక్కఁ జూచెన్, లలనామణి గుండెజల్లనఁగ నిట్లనియెన్. 5

ఉ. [1]ఎందుకుఁ బల్కవేతరుణి యేమిటి కల్గితివేమిటారి నా
యందలినేర మేమె చెలి యేమియెఱుంగనె కొమ్మ కొండెముల్
విందురె ముద్దుగుమ్మ వెడవింటివజీరున కొప్పగించకే
యిందుముఖీ యయోరతుల నేలఁగదే జగదేకసుందరీ. 6

సీ. తరుణినీయధరామృతం బొసంగఁగఁ గాదెయవనిలో నాకుదీర్ఘాయు వొదవె
రమణి నీదుముఖాంతరమునగాదె యశేషరాజమండలము గర్వం బడంగె
లలన నీశ్రోణీఫలకజితమై గదే ధరణిచక్రంబు నామఱుఁగుఁ జొచ్చె
లోలాక్షి నీదయాలోకంబుననె గాదె ప్రాపించె నాది శంబరజయంబు
తే. నిట్టి నినుఁ బాయజాల నీకేల యలుక, యనుచుఁ గైకను దశరథుఁడనునయించి
ముదిసిముప్పునఁదనకేలమోహమనుచు, మరుఁడురతిచేతిలోఁ జెయిసఱచెననఁగ.

క. జనపతి యిటువలె వేఁడుచు, వనితామణి యలుకలేల వలసినవిత్తు
న్ననుఁగోరుమనినఁగేకయ, తనయామణి యిట్టులనియె దశరథుతోడన్. 8

ఉ. భూవర పూర్వదత్తవరము ల్దయచేయుము నేఁడునీకు నేఁ
గావలెనన్న నందొకటఁగట్టుము పట్టము మత్కుమారు నీ
తావిభు నొక్కటన్ వనపదంబున నుంచు చతుర్దశాబ్దము
ల్నావుడు మూర్ఛపోయె నరనాథుఁడు రాముఁడు వచ్చియంతటన్. 9

మ. జననీ భూపతివల్కఁడే లని వచింపం గైక సీతాధిపా
వినుమా నేనిట నిన్నుఁగాన కనుపన్వేడన్ వరంబిచ్చినం
బనుపం బిల్వఁగబంచి సంశయపడెం బల్కంగ నేమందువో
యని సత్పుత్త్రుఁడవీవు మాటవినవే యంచుం బ్రశంసింపఁగన్. 10

క. అమ్మా యింతేగద కా, నిమ్మని యోతండ్రి యడలనేటికి నీవా
క్యమ్ముఁగయికొంటి నిదిగో వ, నమ్మున కరిగెద నటంచు నయనిధి యంతన్. 11

సీ. కైక యొసంగువల్కలములు దాఁగట్టికట్టనేరక సీత గాంచునపుడు
హారామ ననుఁబాసియడవి కేఁగెదవంచు భూపతి వెలవెల బోవు నపుడు
పట్టి నాకడుపునఁ బుట్టియిట్లైతివే యని తల్లి కౌసల్య యడలునపుడు
శ్రీమించు పట్టాభిషేకసామగ్రికి వలగొని యంజలి సలుపునపుడు

1 ఎందులకల్గితే కలికి యేటికిఁ బల్కవు కుల్కులాఁడి నా.

తే. మది చుఱుక్కనకుండునే మహితధైర్య, శాలి గావున శ్రీరామచంద్రమూర్తి
యందుఁ గనఁబడనీయక మందహాస, కందళితమైన మోము వేడ్కలనె దెలుప.

సీ. మహితనితంబబింబంబు జాంబూనదమయమహారథవిభ్రమంబుఁ జూప
గుత్తంపువలిగబ్బిగుబ్బచన్గవ శివి భద్రకుంభులవిజృంభణము నెఱపఁ
జిల్కతేనియలొల్కఁబల్కెడిపల్కులఁ బ్రద్యుమ్నవాహము ల్బారుదీర
జఘనభారంబున జడియునెన్నడలును రాజహంసకులీనరాజిపాదల

తే. సీత వెనుకొన రాజ్యలక్ష్మియును బోలి, తాను దమ్ముఁడు దశరథదత్తయైన
క్షమవహింపక యప్పటి క్షమవహించి, రామచంద్రుఁడు శృంగిబేరమున కరుగ.

మ. కులుకుంగుబ్బలపైఁట జాఱఁ జిగిచెక్కుల్ చెమ్మగిల్లంగ మై
పులకల్మించఁగఁ జెంచుజవ్వనులు సొంపు ల్మీఱ శ్రీరామునిన్
బెళుకుంజూపులఁజూడ సీతయటనీర్ష్యాదృష్టిచే నట్టివా
రలఁజూచుం జిఱునవ్వు మోమునఁదనుం బ్రాణేశుఁ డీక్షింపఁగన్. 14

వ. అంత. 15

తే. శబరిపతిపూజలకు మెచ్చి జడలువూని, దశరథనృపాలుని మనోరథంబుతోడ
రథము మరలించి యానాగపదగభీర, మైన భాగీరథిఁ దరించి యవలిసరణి. 16

సీ. కమనీయపద్మరాగకిరీటతులితమై పల్లవారుణజటాభరము దనర
హరిచందనపుఁబూఁతహరువునఁగపురంబుబూది నెమ్మెయిపూఁతపొలుపుమిగులఁ
దెలిసాలెజిలుగుదువ్వలువ చెల్వంబున లలితకటీరవల్కలము లలర
మకరకుండలహారమణిముద్రికలుకోటినవరత్నమయభూషణములు గాఁగ

తే. మినుకుదంశంబుపావలు మెట్టి గట్టి, విల్లునమ్ములు చేపట్టి వెంటముద్దుఁ
గులుకునడసీత వినయంబు దెలుపఁ దమ్ముఁ, డరుగుదేరఁగ శ్రీరాముఁ డరుగునపుడు.

మ. ఎలనాఁగా తలయెత్తిచూడఁగదె వీరెవ్వారు వీరేమిగా
వలెనే యంచని యమ్మలక్కలటఁ ద్రోవన్ వేఁడనీపైఁడిచా
యలచేమించు నతండు నామఱది యానం చంతటన్ సిగ్గుచేఁ
దలవంచు న్మహికన్య వారలదె యాతం డెవ్వఁడేయంచనన్. 18

సీ. వడిగాఁగ నాలుగైదడుగులు ముందయి వెనుకఁజిక్కితి వేమి యనుచుఁ బిలుచుఁ
దనుజూచుకాఁపుజవ్వనులు ముత్తైపుసొమ్ము ధరియింపరేలని ధవుని వేఁడుఁ
జెలికత్తెవలె లెస్సపలుకుచున్నది మావి నలచిల్కఁబట్టియిమ్మనుచుఁ గొసరు
మనయింట శృంగారవనిగల్గ వనవాసమున కిందు రానేల ననుచు నలయుఁ

తే. జెట్టుజెట్టు గనుంగొను జెలమచెలమఁ
జల్లనీరాను బోదపొదమొల్లవిరుల
ఛిదుమ రమ్మన్న నిదిగో వచ్చెదపదుండ
యనిసొలయు సీత త్రోవలోఁ జనుచునపుడు. 19

మ. అదె కన్గొంటి విచిత్రకూటము ప్రఫుల్లాంభోజపత్రాక్షి పై
కుదురయ్యె న్నిలవంక యీచెలువు నీకుంజూడ నెట్లొప్పె మా
కుఁదగం దెల్పుమటంచు సీత నగుచుం గోరంటగాఁ జంటిప
య్యెదగప్పంగ రఘూద్వహుండు చని యయ్యద్రీంద్రకూటంబునన్. 20

చ. రజనిచరాంతకుండు రఘురాముఁడు వేడుకమీఱ జానకీ
గజగమనాసమేతముగఁగానలఁద్రిమ్మర నచ్చటచ్చటన్
ధ్వజకలశాతపత్రసముదంచితతత్పదముద్రఁజూచి త
ద్రజముమహామునీంద్రులు శిరంబునఁదాల్తురుభక్తిమీఱఁగన్. 21

వ. అంతనక్కడ. 22

ఉ. శత్రుల రావణాదులను జంపు మటంచును రామచంద్రు నా
పుత్రకుఁ బంచితిన్ భయముఁబొందకు మింకిట నంచుఁబూర్వపుం
మిత్రుఁడు దేవతాపతికి మేలెఱిఁగింపఁగఁబోయెనోయనన్
ధాత్రినిఁబాసి యద్దశరథక్షితిపాలుఁడు చేరె స్వర్గమున్. 23

ఉ. అంతవసిష్ఠుఁడంపఁగ రయంబునఁజారులుబోయిపిల్చినన్
స్వాంతము సంచలింపఁగను సానుజుఁడై భరతుండు వచ్చి య
త్యంతసువర్ణరత్నమయమయ్యు నొకింతయు దాతగాని శ్రీ
మంతునినీఁడుఁబోలెఁ గళమాసిన యట్టియయోధ్యఁ జూచుచున్. 24

తే. నగరుసొచ్చినయంతలో నిగుడువేడ్క, నెదురుగావచ్చి కైకేయి యిదిగో నీకుఁ
గాను బంపితి రామలక్ష్మణుల వనికి, జనపతియు నీల్గె ధరణిఁగైకొను మటన్న.

చ. అడవులకేఁగె రాముఁడు సహానుజుఁడై యనుమాట వీనులం
బడభరతుండు మూర్ఛిలి యమాత్యులు దెల్పఁగఁ దేరి కైక నీ
కడుపునఁబుట్టినిందకొడిగట్టితిఁగా యని[1] బాష్పనేత్రుఁడై
యడలి పితృక్రియ ల్సలిపి యంతట రాఘవుఁజేరె వేడ్కఁగన్. 26

సీ. నినుఁజూడకుండఁజాలనురార నారామచంద్ర యటంచుఁ గౌసల్యపిలువ
నేరంబు గలదు మన్నింపు మంచును గైక విడక చేతులువట్టి వేఁడుకొనఁగ
వలదన్నయాపె పిల్వఁగను రారాదొకో[2]పుత్ర యటంచు సుమిత్రనుడువ
నింపలుప్రార్థింప నిదియేటిచలము పోద మటంచు సౌమిత్రి తరుపుసేయ

తే. భరతశత్రుఘ్ను లిరువురు పాదయుగముఁ
బట్టుకొని రాకవిడుమంచు నెట్టుకొనఁగ
దొరయునగవునఁ దనదు పాదుకలొసంగి
పనిచె రఘుభర్త పురికదంభరతు భరతు. 27

---

1 సాశ్రునేత్రుఁడై. 2 మేలేయటంచుసుమిత్ర.

వ. ఇవ్విధంబున. 28

ఉ. పట్టము గట్టుకొమ్మనుచుఁ బల్మఱుఁ బ్రార్థన సేయ రాముఁడే
పట్టున నిచ్చలేక తనపాదుక లిచ్చినఁ దెచ్చి వానికిం
బట్టముగట్టి భూమిఁ బరిపాలనచేసెను గ్రామవాసియై
పుట్టునె యెందునన్ భరతుఁ బోలిన సోదరుఁ డెంచిచూచినన్. 29

మహాస్రగ్ధర. జనియించెన్ గ్రీష్మమంత న్సమధికరవిరుగ్జాలజాజ్వల్యమానా
శ్మనితాంతోద్భూతవహ్నిజ్వలితనికటసంఛిన్న తాముగ్నిదహ్యా
త్తనువీరుద్భుగ్నశాఖాతతితరుదర్ణానోదగ్ధజీర్ణాటవీమ
ధ్యసిషటరీణవేణూత్కరచిబిచిటనిధ్వానణాభ్యన్మృగంబై. 30

తే. అట్టివేళను జిత్రకూటాద్రి డిగ్గి, జానకీలక్ష్మణులతోడ భానుకులుఁడు
శరభకేసరకరటికాసరవరాహ, చటులకాననసీమలఁ జరుగునపుడు. 31

సీ. సురటివిధంబున సరిగపయ్యెదచేల చెఱఁగు మోమెండకు మఱుఁగుఁ జేయు
మెండయ్యె బడలిక మెల్లనె పదఁడంచు దండకుఁ జేరికై దండ యొసఁగుఁ
గ్రమ్మెఁ జెమ్మటలంచుఁ గర్పూరకదళికాదళవీజనమున నందముగ విసరుఁ
జెల్లఁబో యెంతనొచ్చెనో పాదపద్మంబు లొత్తెద నిలుఁడంచు బత్తి సేయు

తే. సీత తేపటివేళ నాప్రీతిఁ జూచి, చెలువ మాకుపచారంబుఁ జేసినటులు
నీవు బడలకరమ్ము పొద్దెక్కె ననుచు, రాఘవుఁడు వల్కె నవ్వి నారాజవదన. 32

మ. కనుఁగొంటే కలకంఠకంఠి మగసింగం బట్టె పైకొంచు హ
స్తిని నుచ్చైస్స్తన కుంభము ల్నఖముఖశ్రీ వ్రచ్చినం జల్లుజ
ల్లున రాలెం దెలిముత్తియమ్ములన నాలోకింతురే యిట్టి కే
ళిని బ్రాణేశ యటంచు జానకి నగున్ లీలావినోదంబులన్. 33

సీ. స్తనభార మొక్కింత సరసుకవచ్చెద ననుగబ్బిచనుగుబ్బ లంటు నెనరు
ఇదియింత ఘనమౌటఁ గద మందమయ్యెను నడయంచు శ్రోణిఁ గేలిడు బెడంగు
బడలితి దప్పిపుట్టెను దీర్పవేయని కొసరుచుఁ గెమ్మోవి గ్రోలు మమత
యింతదూరము వచ్చి తెంతనొచ్చెనొ యంచు వెడవెడఁ దొడలఁ జై వేయుదుడుకు

తే. మదిగరంగింపగమనశ్రమం బెఱుఁగక, కీవి శృంగార వనులఁ గ్రీడించునటుల
విజనవనభూమి శ్రీరామ విభునిఁ గూడి, జానకీకాంత విహరించె సంతసమున. 34

వ. అంత. 35

సీ. మదకల ప్రతిమల్ల మల్లసంగరభిల్లభిల్లసన్నఘభల్లభల్లతతము
పంకజాతవిఫాలఫాలలనాజాలజాలలాలితసాల సాలకులము
ధీరయానగభీరభీరహితోదారదారకపరివారవారణంబు
జ్వలితానలపిచణ్డచణ్డచారుశిఖణ్డఖండకుండలికాండకాండకంబు

తే. గండలసమానకుండల కంపమాన, మస్తకాఖణ్డలముఖారిమండలాగ్ర
భండనఖరాదిమానిప్రకాండదండ, కావనంబనఁ దగు దండకావనంబు. 36

క. చొచ్చి చని విశిఖయతికిం, జెచ్చెర నటఁ బ్రథమభిక్షఁ జేసెన్ దివిజుల్
మెచ్చఁగ రఘుపతి క్షితిసుతఁ, గ్రచ్చఱఁగొనిపోవు సాపరాధువిరాధున్. 37

తే. అంత శరభంగమునికి బ్రహ్మపద మొసఁగి, యత్రిసుచరిత్రు సేవించి యతనిపత్ని
యైనయనసూయ యనసూయనంగరాగ, మవనిసుతకీయఁ గైకొనియవలఁజనుచు.

సీ. భామినీకుచవిజృంభణము వీక్షించెనో భద్రకుంభీంద్రములుబ్బ నవఁదొడఁగె
లేమ నీసన్నఁ బులేఁగౌను గనియెనో కలఁగిసింగంబులు గట్టులెక్కెఁ
గలికి నీకనుదోయి బెళుకులకళికెనో పదపడిమృగములు పొదలుదూఱెఁ
గాంతనీ నూఁగారుఁగాంచెనో నీలాహి యిట్టిట్టుబొర్లుచు గుట్టలెక్కె

తే. ననుచులక్ష్మణధనుగుణధ్వనులవలనఁ, దలఁకిపరువిడువన్యసత్త్వములఁ జూచి
జనకజకు మెప్పుఘటియించు సరసపణితి, రఘువరేణ్యుఁడు దండకారణ్యమునను.

తే. జాతివైరగుణంబొక చైత్యనందె, కాని సత్త్వంబులం దెందుఁగలుగనీక
రహింపహించునగస్త్యనాశ్రమముఁ జొచ్చి, మౌనిచంద్రునిపాదపద్మములకెఱఁగి.

సీ. అలిగి 'సరోభవ' యనినంతనహుషభూధవుఁడు గాఁడే పెద్దత్రాఁచుపాము
నేవచ్చునందాఁకనిట్లుండు మనిపోవ వెఱచియట్లుండదె వింధ్యశిఖరి
యెక్కడ వాతాపి యింకజీర్ణింపవే యనిన జీర్ణింపఁడే యసురభర్త
యాపోశనజలంబులౌఁగాక చతురర్ణవీతోయమనఁగాదె విస్మయముగ

తే. విజయమొందుమటంచు దీవించుమాట, చాలదే మాకు శస్త్రంబులేల ననుచుఁ
గలశసంభవుఁబొగడుచు ఖడ్గతూణ, మఘవధనువులు గైకొని రఘువరుండు. 41

క. అంభోజనయనుఁ డసురా, లంభమునకుఁ బ్రతినసేసె లక్ష్మణయుతుఁడై
కుంభజవని "సిద్ధస్యా, రంభోనియమార్థ" యను సురల్విన మఱియున్. 42

సీ. గొనబైన తట్టువున్నునను గోడలువైచి మంచిగంధంపుఁ గంబములు నిల్పి
తళుకుటేనుంగుదంతముల దూలము లెత్తి వారాహిదంష్ట్రిలవాసఁబోసి
తీరుగాఁబగడంపుఁదీఁగె పెండె లమర్చిగట్టిగాఁగురువేరు కట్లుగట్టి
బహుచామరంబుల పైకప్పుసవరించి కళుకుపచ్చల గృహాంగణముఁ దీర్చి

తే. పంచవటిలోన సౌమిత్రి యంచితముగఁ, జాలనేరుపుతోఁ బర్ణశాలగట్టి
వాస్తుహోమంబుగావించివాసుధేయిఁ, బ్రేమతోఁగూడియుండె శ్రీరాముఁడచట.

మ. వనరాశిన్ వటపత్రశాయి వయి ముక్తావర్తింతువంచుం జెవిన్
వినుటల్గాని కనంగనేరముగదా విన్నట్టులన్ దండకా
వనవాసి న్వటపత్రశాయి వగుచు న్వర్తించు నిన్గంటిమం
చును దత్పంచవటీనివాసు ఘనభాసుం గాంతురాయామునుల్. 44

సీ. అటనొకనాఁడు మోహమున శూర్పణఖ రా నిటునటుఁద్రిప్పి హాస్యంబుచేసి
శ్రీరఘుపతి సన్నఁజేసినసౌమిత్రి యేమిశూర్పణఖ రావే యటన్నఁ

గటకటా యికనైనఁ గరఁగెఁగా మనసంచు మురియుచుఁ జేరరా ముక్కువట్టి
యేసీమసరసంబు లివియమ్మ నేఁజెల్లయనిన నీవెఱుఁగవే వనిత యింత

తే. జాణవయ్యును మాసీమసరసమనుచు, మొలకరాచూర్కిఁ బెదవితో ముక్కు జవిరి
చెవులుఁ గూబలతోఁ గోసి చేత నిడిన, నరిగె ముక్కిఁడి యోలక్ష్మణా యటంచు.

తే. అరిగి ఖరదూషణాదిదైత్యాధిపతుల, దర్పబలసంయుతులఁ జతుర్దశసహస్ర
రథికముఖ్యులఁ దెచ్చె సంగ్రామమునకుఁ, దద్బలంబులఁ జెండెఁ[1] గోదండధరుఁడు.

ఉ. ఆహరివంశవహ్ని ప్రథమాహుతి చేసె ఖరుం బ్రభాతవే
ళాహవభూమి బాహుజమహానలకీలల దూషణుఁ ద్వితీ
యాహుతి చేసె నత్రిశిరు నవ్వలియాహుతి చేసెఁ దోడుతో
నాహుతిసర్గదోషపరిహారముఁగా విధిచోదితక్రియన్. 47

వ. అప్పుడు. 48

సీ. అరవీడుకొప్పుతో నపరంజిచాయచెక్కుల ధళాలను కమ్మతళుకుతోడ
జాలువయ్యెంటతో జంటఁబికలోన గమకించుగుబ్బజక్కవలతోడ
నడలెడునీవితో జఘనస్థలిని మ్రోయు మొలనూలిచిఱుగంట మ్రోఁతతోడ
గిలుకుమెట్టియలతోఁ గలహంసముల గెల్వనవుజాళువాయందెరవళితోడ

తే. జిఱునగవు మోముతోడను సిగ్గుతోడ, సోలపుఁ జూపులతోడ పైవలపుతోడ
సీత చనుదెంచి కౌఁగిటఁ జేర్చె రాము, ఖరముఖవిరాము వీరశృంగారధాము.

చ. ఖరకరకాండకాండ మెదగాఁడినయప్పుడు పారవశ్యముం
బొరయనిరామభూవిభుఁడు భూమిసుతాకుచఘట్టనంబునం
బరవశుఁడయ్యెఁ జన్గవ నెపంబునఁ గంతుఁడు పద్మకోశపుఙ్
శరములనేసెఁ గాదనినఁ జన్మొనలంటి యురంబునాటునే. 50

తే. శూర్పణఖ యంతఁ దననేర్పు శోభిలంగ, రామకర్పూరగంధిని బ్రణుతిసేయఁ
గపటమునఁ దెత్తునని దశకంధరుండు, పంపె మారీచు జానకి భ్రమయఁ జేయ.

మ. అలమారీచుఁడు నంతఁ గాంచనమృగంబై పర్ణశాలాగ్రత
స్థలినానావిధచేష్టలన్ మెలఁగ గోత్రాపుత్రికాలోచనం
బులకుం గల్గెను నుత్తమంబయిన సమ్మోదంబు చిత్రంబె యీ
యిలలో నేరిసరూపదర్శనముచే నింపొంద వీక్షింపమే. 52

శా. స్త్రీచాపల్యముచేతఁ దెమ్మనియెఁ బో సీతాలతాతన్వి తా
నేచందంబున లేడివెంబడిని బోయెన్ రామచంద్రుండహా
తూచా జానకివాణి తప్పఁడుగదా దూరంబెజెంగెన్ బళీ
యాచోఁ బోవలదంచుఁ దెల్పెననుజుం డైనన్ సుధీశాలిగా. 53

---

1 మార్తాండకులుఁడు.

తే. అధిపుఁ డీరీతి లేడివెన్నాడి పోయి, సీతకన్నులముందఱ చెలువుఁగులుకు
నంతమద మేమిటికి దీని కన్నుభంగి, శరమువైచె మృగంబు లక్ష్యంబు సేసి. 54

సీ. శ్రీరామశరమున క్షితిఁగూలుదైత్యుఁడు హాసీత హాలక్ష్మణా యటంచు
వ్రాలిన యాయార్తరావంబు చెవిసోఁక క్షితిసుత బెదరి మూర్ఛిల్లి తెలిసి
యేమిసేయుదు మింక నెందుఁబోయెను నాథుఁ డట్లయ్యొ నాదువాక్యంబు వినక
మొదట నేఁదెలిపితి మునులతోడఁ బ్రతిజ్ఞ గావించునపుడె రాక్షసులతోడ

తే. వలదు వైరంబటంచు నీవలనవచ్చె, దానవిని ముక్కుగోసిన దాన నలిగి
ఖరుఁడు వచ్చినఁద్రుంచె రాఘవుఁడు నేఁడు, రక్కసులఁగూడిసూడుమరల్పఁబోలు.

క. ఈయెడఁదామసమేటికి, నీయన్నను జూచిరమ్ము నీవనిలోనిం
గాయమ్ములఁబడినాఁడే, మో యనవుడు లక్ష్మణుండు ముగుదకు ననియెన్. 56

చ ఎఱుఁగవె యన్యదుర్ధమగిరీశశరాసనఖండఖండనం
బెఱుఁగవె రాజలోకభయహేతుభృగూద్వహమానమర్దనం
బెఱుఁగవె నిన్నుఁగాంచిన సమిద్ధఖరాదిజయంబు లెల్లనీ
వెఱిఁగియు నిట్లు లెంచఁదగవా తెగవేయఁడె రాముఁ డాయరిన్. 57

చ. దనుజుఁడు నేఁడు నిన్నిట వెతం బొగిలింపఁగఁ గూసెఁగానియ
మ్మనుకులుఁ డట్లచీరఁ డసమాన బలాఢ్యుఁడుగాడె యంచనన్
జనకజ యేటిమాట చినసైఁపదు రాఘవునాద మౌనుజ
య్యనఁజనుమన్నఁబోవక నయక్రియఁదెల్పినఁగోపగించుచున్. 58

ఉ. వంచనచేసెదే తగినవాఁడని రాముఁడు నమ్మి యీడ ని
న్నుంచి చనంగఁ గాముకునియోజన చేసెద విట్టులైన నా
సించునె యీశరీర మిఁకసీత యటంచును దాళలేక చే
లాంచలమూఁదినేత్రముల హారఘువీర యటంచుఁ జింతులున్. 59

ఉ. కలకన్ లక్ష్మణుఁ డింతయేల జననీ కాఁగానిదోసాన నీ
పలుకుల్వల్కకు మమ్మ కంటఁ దడినింప న్నీతి గాదమ్మ నా
పలుకు ల్నమ్మఁగదమ్మ యిప్పుడిదె నీప్రాణేశుఁ డేతెంచుఁ బో
వలెనన్న న్వడిఁబోయివచ్చెద ధృతిన్వర్తిల్లు మబ్జాననా. 60

క, అని యంపించుక చనుచుం, జనఁగాల్లాడక మహీజజాలములో ని
ల్చినటకుం జనిపొంచెదె, చనవా యని సీతపలుకఁజనెనతఁ డంతన్. 61

చ. అతనుగదార్తుఁడౌట దశలారును మూఁడును జెంది యంతనే
గతిగడలేక యాతురము గైకొనురీతి యతీంద్రవేషుఁడై
గతిగలుగన్ స్మరించు గతిఁగంజదళాక్ష హరే నృసింహ యం
చతికపటంబుమీఱఁగ దశాస్యుఁడు జానకిఁజేరి యిట్లనున్. 62

సీ. ఘననీలవేణి నీకచపాళిమత్తాళి పక్షంబునకు నైల్యభిక్ష యొసఁగు
ముకురాస్య నీముద్దుమొగము రాకాచంద్రబింబంబునకుఁగాంతిభిక్ష యొసఁగుఁ
గమలాక్షి నీవాలుఁగనుదోయి వలకారి జేడిసలకు లౌల్యభిక్ష యొసగుఁ
గుంభవక్షోజ నీకుచములు కనకకుంభికలకు శృంగారభిక్ష యొసఁగు
తే. రామ యటుగాన నీయధరామృతంబు, భిక్ష యొసఁగవె తృషితుండఁ బ్రేమననిన
బెదరి శ్రీరాముఁడే శరభిక్ష యొసగుఁ, దాళుమని సీత శాలికాంతరముఁ జేరి.

ఉ. అమ్మకచెల్ల యెవ్వఁడో నిశాటుఁడు భిక్షుక వేషమూని మో
హమ్మున వచ్చెఁగాదన సమర్థులు లేరిట నేమిసేయుదం
చమ్మహికన్య చింతిల దశాననవింశతిబాహుదండఘో
రమ్మగుమూర్తిఁ జూపి యలరావణుఁడంతట హుంకరించుచున్. 64

చ. పరవశ భూసుతన్ రథముపై నిడి లంకకుఁబోవువేళ న
య్యరదము టెక్కెంబున రయంబున నొక్కట గ్రద్దవ్రాలి యా
సురపతిమార్గముం బొడువ స్రుక్కక దానివధించెఁగాని లో
నరయఁ డొకింత దుశ్శకునమాట దశాననుఁ డెంతమూఢుఁడో. 65

క. ధరణిజను దెచ్చి లంకా, పురవనమున నిలుపఁ దనుజపుంగవసామ్రా
జ్యరమాపతి తాఁ దొలఁగెం, బరసతిగోరఁగ నసూయపడియెనొ యనఁగన్. 66

తే. మరలి రాముఁడు త్రోవ లక్ష్మణునిఁ గాంచి, తమ్ముఁడా యేలవచ్చితి తప్పెఁగార్య
మనుచు వేగ నిజోటజంబునకు వచ్చి, సీతఁగానక యలసి మూర్ఛిల్లి తెలసి. 67

శా. ఏరాతమ్ముడ పర్ణశాల తెరువేదీ తాళవే చూపుమా
యోరామా యిదె గాదె సీత నెలవేదో తెల్పు మీశాలమై
తేరామామణియేది కాన మదె యెందేగెం గనంజూడు కాం
తారశ్రేణుల లేదు హాధరణిజాతా సీత యెందేగితే. 68

మ. అవురా లక్ష్మణ యెందుఁబోయితిమి యన్నా వేటకై కాదెయే
ల విదేహాత్మజ వేఁడ నిమ్ము మృగ మేలాగిత్తు నేదేవిఁగా
నవనిన్ హా జనకక్షమారమణకన్యం గానవే సీతఁగా
నవె యంచు న్విలపించు రాఘవుఁడు నానాదీనవాక్యంబులన్. 69

మ. కటిభూమండలము స్వలగ్నతలనాకంబున్ లసన్నాభివి
స్ఫుటపాతాళబిలంబు చేకుభుజగంబుల్నూఁడుమున్నేలుచు
న్నటులందోఁచె మహేంద్రభోగముఁదృణప్రాయంబుగానెంచి తి
ప్పటికిందోఁచెఁ బ్రవాసదుఃఖము నినుం బాయంగ నోయంగనా. 70

సీ. వెలఁది నీకుచపాళి విహరించు నప్పుడు కృతకమహీధరక్రీడ మఱతు
పొలఁతి నీపొక్కిలి పుణికెడు వేళల కేళీసరోవరక్రీడ మఱతు

నెలఁత నీనూగారు నిమిరెడు వేళలఁ గేళీవనాంతరక్రీడ మఱతు
సకియ నీకెమ్మోవి చవిచూచువేళల మధురోపహారసామగ్రిమఱతు
తే. కౌఁగిలింపఁగ రాజ్యభోగంబుమఱతు, మఱతుసకలంబునినుఁగూడి మలయువేళ
నట్టినిన్నును నెడఁబాపెనదయవృత్తి, దైవ మింకనేమి నేయుదు తరళనయన. 71

సీ. ఇది పంచవటి యంచు నిపుడెఱింగితిఁగాని మును భూతలస్వర్గ మనుచునుంటి
నిది ఘోరవన మంచునిపు డెఱింగితిఁగాని మును గేళికారామ మనుచునుంటి
నిది కొండదరియంచు నిపుడెఱింగితిఁగాని మును గేళికాసారమనుచునుంటి
నిది పర్ణశాలయం చిపు డెఱింగితిఁగానిమును గేళికాగారమనుచునుంటి
తే. నిదివనావాస మనితోఁచెనిపుడుగాని, మునువనవిహారమనియుంటి మోదమలర
నిది తపశ్చర్యగాఁదోఁచె నిపుడు గాని, మునుగృతార్థుఁడనై యుంటివనజనయన.

సీ. తెలినవ్వు మొగమునఁ దిలకంబుదీర్తుగా యిఁక నెందుఁదీర్తునే యిందువదన
వలిగుబ్బచన్నుల నెలవంక లుంతుగా యిఁక నెందు నుంతునే హేమగాత్రి
పెన్నెరికొప్పునఁగ్రొన్ననల్ సేర్తుగా యిఁక నెందుఁజేర్తునే యేణనయన
చికిలిలేఁజెక్కులమకరికల్వ్రేతుఁగాయిఁక నెందు వ్రాతునేయిగురుఁబోణి
తే. జలరుహము పువ్వుగొత్తులు పట్టుదాళి, లవళిదళములఁజూపితోయవిసహింప
కన్యవనితాంగతులితంబు లౌటఁదావ, కాంగసమములు గామి నోహంసయాన.

సీ. పటుసింహగర్జల భయముఁజెందనినన్నుఁబికనాదములుభయపెట్టదొణఁగె
సుడిగాడ్పులకు మున్ను జడియకుండెడి నన్ను లేఁదెమ్మెరలు సంచలింపఁజేసె
దవవహ్నికీలలఁదాప మొందనినన్ను మించువెన్నెల దపియింపసాగె
ఖరయుద్ధమునను భంగమ్ము గాంచనినన్ను భంగంబునొందించె నంగజుండు
తే. అకటవీనిని సైరింప నలవిగానఁ, గలదెనినుఁబాసిననుద్భణాగ్రంబునైనఁ
గదలఁగావించుత్రాణ నాకలిమి బలిమి, జీవదేహంబులును నీవె గావెసీత. 74

సీ. చల్లనిదరహాసచంద్రిక లైప్పెఁ జల్లజాబిల్లి వేఁడిమిచల్లఁజేసి
పలుకులఁగపురంపుపల్కు లొల్కఁగఁబల్కి కలకంఠకటువచఃకలనమాటి
తనుసౌరభంబున దక్షిణానిలమునఁ గలవిషస్పర్శంబుదొలఁగఁజేసి
భ్రూవిలాసంబులఁబుష్పకోదండకోదండ దండము ఖండితంబుఁ జేసి
తే. నన్నుఁబోషించితివి కాననంబులోన, నీవిపుడు లేమి నివియెల్ల నిజముఁబూనె
కాకయుండినఁగలదెయేకంబునందు, రెండుగుణములు[1]ననపుండరీకనయన. 75

సీ. అనివిలపించుచు నందందజానకి వెదకుచు నట గృధ్రవిభునిఁగాంచి
సంస్కారమొనరించి చనుచోఁ గబంధునిబాహులుఖండించిప్రకటభక్తి
శబరియొసంగు పూజనములు గైకొని పంపాసరోవరప్రాంతములను
హనుమంతుతో మాటలాడి తన్మంత్రంబు వలన సుగ్రీవుతోఁ జెలిమిచేసి

1 సమదవేదండగమన,

తే. యడుగుచోటవ్రేల దుందుభియొడలు మీటి
సప్తసాలంబు లొక్కయస్త్రమునఁగూల్చి
వాలిఁ బడనేసి కపిరాజ్య మేలుటకును
గరుణ సుగ్రీవుఁ బట్టంబుగట్టియంత. 76

సీ. రవికర్కటముఁజేరరాజసింహము రాముఁ డటమాల్యవద్గిరి కటకమునను
మీనకేతనధనుర్జ్యానాదపరిముక్తవృషభకేతనభీమవిశిఖమేష
యానకీలలనతులాధిచే జనకకన్యాళివేణీసమాయత్తచిత్త
వృత్తినుండంగ సుగ్రీవుండు తారారుమామత్తకరికుంభమహితకుచల
తే. మమతతోఁగూడి మరకతమందిరములఁ, గల్పకారామతులితశృంగారవనుల
స్వర్ణసౌధంబులను గేళిసదనములను, వేడుకలుగాంచె మిథునసంక్రీడనముల.

వ. అంత. 78

తే. గ్రీష్మభీష్మశిఖండినర్తితశిఖండి, కాననహుతాశిఖండిమేఘప్రతాన
కల్పితవిధాన చిత్రశిఖండియునయి, లక్షితంబయ్యె వానకాలంబు క్షితిని. 79

సీ. నృపవరాస్థానమండపసరోవరము వాసంతికాహల్లకోజ్జ్వలితమయ్యె
మంత్రీంద్రశిబికారిమావధూటిమధూద్ధపరికల్పితనిచోళపటముఁబూనెఁ
జరమానవభుజాభుజంగంబు కేతకీదళకలితాతపత్రఫణమయ్యె
విరహిణీచిత్తంబు విరహితాశ్రయకాననాశ్రితాళికి నాశ్రయత్వమొందె
తే. విపణికమలాక్షియాపణవీక్షణముల
దడికెఁగనుతెప్ప వార్లెచ్చె మోదమునఁ బొదలి
గేహమూకాస్యగోగణక్రియను గోగ
ణంబువసియించె నాసమయంబునందు. 80

మ. గొనబుంగింటెపుజంటగొంగడి ముసుంగుల్ వెట్టి సంకేతతా
వనికిం గొంచెపుఁజిన్కులోపలనుబోవన్ వీథిలోనం దళు
క్కన నక్కాలమునందుఁగ్రొమ్మెఱుఁగుడాయందన్ముఖాంభోజముల్
గనియుం గానరు జారలం దలవరు ల్గాఢాంధకారాంధు లై. 81

ఉ. ఈమెయిఁగ్రొమ్మెఱుంగులు పయింబయి మించుపయోధరంబులన్
వేమఱుగట్టివాన కడువేగమె వచ్చు నటంచు నెంచి తే
నీమదికింపుగా దిచట నిల్వుమంటచును బల్కెఁ బాంథునిం
గోమలి యోర్తు తోడియళికుంతలకున్ మరుపెట్టినేర్పునన్. 82

చ. వడఁకెద వేటికే తడిసివచ్చితి వల్లభ వానలోపలం
దడిసివడంకలేదు గృహనాయకు వంచనసేయ నింతగాఁ
దడిసితిఁ గావునన్ వడకెదన్ మఱియేగతినీకుఁ దోఁచునో
యెడఁదనటన్న మెచ్చుకొని యిత్వరిఁగూడె భుజంగుఁ డత్తఱిన్. 83

సీ. అమరేంద్రముక్తమేఘములఁ దెచ్చుక్రమంబు రవణించనెంచువాయువులువీసరె
మబ్బుచేతనె వారి మరలింప వరుణుండు ధనువుఁబూనఁగ నింద్రధనువుఁదోఁచెఁ
దననైల్యమున దండితనుకాంతి దండింపఁ గదలెనాఁగ వలాహకములు నడచె
నానటన్నీలకంఠజటాచ్ఛటలునాఁగఁదోలుకాఱు మెఱుఁగులు తులకరించె
తే. జలదకరిశంక గర్జించుసమయసింహ, గర్జలనగర్జితము లొప్పె గగనకరటి
సాంద్రమదధార లనఁగ వర్షంబుగురిసె, వనధిఁబైకొనెఁ బౌరుషమునకు నదులు.

శా. తేతేలక్ష్మణ విల్లునమ్ములును దేతే తామసం బేటికిం
దై తేయుం డదె పోయెఁబోయె మనసీతం గొంచు నంచున్నిజ
భ్రాతన్ వేఁడుచుఁ దత్తఱించె రఘువీరస్వామి యుద్ధామజీ
మూతశ్రేణి తళుక్కనన్ మెఱసినెంపుల్లుల్క విభ్రాంతుఁడై. 85

మ. మనపైమూఁకలు గూడివచ్చె దితిజన్మస్తోమము ల్గంటె భ
ర్జనలుంజూప విజృంభణంబు జయనిస్సాణధ్వను ల్లక్ష్మణా
యనినన్ రామునిఁజూచి లక్ష్మణుఁడు గాదయ్యా విలోకింపుమా
ఘనము ల్గర్జన లింద్రచాపమును నిర్ఘాతధ్వనుల్ రాఘవా. 86

మ. అదె గర్జించుచుఁ జిత్రవర్ణసుమబాణాసంబు భాసిల్లఁగా
మదనుం డేసె శరప్రకాండములఁ దెమ్మావిల్లు వీనిన్ హరిం
చెదనన్నన్ రఘురామ క్రొమ్మొగులువచ్చెం గాని మారుండుగా
డదియింద్రాయుధ మింతె పువ్వువిలుగాదన్ లక్ష్మణుం డయ్యెడన్. 87

సీ. ఘనగర్జవిని యుల్కి ననుఁగౌగిలించినవెఱవకుమనినచో వింతసొలపు
జడిసెనీనడలకు వెడవెడ రాయంచ లనినచో నను మెచ్చుకొనెడుప్రేమఁ
గొప్పునమొగలిఱేకులుసెక్కి మెఱుఁగుతో మొగిలిదె యనినచో నగు బెడంగు
నెమ్మినీనెఱివేణి నీలాహి యని గ్రసించఁగఁజేరెననినచో జళుకుఁజూపు
తే. మఱువరాదిఁక మున్నిటిమమత లివిగొ, చెల్లయిప్పటి కిటువలెఁ జేసెదైవ
మిట్టిదుర్దినముల సీతయేమియయ్యె, నొక్కొ తమ్ముఁడ యెటువలెనోర్చువాఁడ.

మ. అని చింతిల్లఁగఁ లక్ష్మణుం డనియె నన్నా కంటివే మేఘముం
దనస్వర్ణంబుల నెల్ల ధాత్రికిడి యంతన్ వంతచే వెల్లనై
ధనదాశం జనెఁ దొల్లి యెల్లెడల గోత్రం దట్టమా కీర్తియుం
జనెఁ దాత్కాలికదాత కెయ్యెడల శశ్వత్కీర్తి సంధిల్లునే. 89

సీ. క్రశిమానరావణ రాజ్యలక్ష్మియుఁబోలె నెందెందునివ్వగ లింకఁబాఱ
"విజయస్వ"యనుచు దీవింపఁగా నేతెంచు కైవడిఁదోఁచె నగస్త్యమౌని
భవదీయకీర్తి సంపదఁబోలి యెల్లెడ నుల్లసిల్లెను తెల్లు పెల్లువెఱిఁగి
తానును హంససంతతిగాన సాహాయ్య మొడరించుబలె నంచలరుగుదెంచె

తే. నాశరస్ఫూర్తి నారీతి నతిశయిల్ల, నింక నీదుశరస్ఫూర్తి హెచ్చఁజేయ
కేలకురియించె దివ్యాస్త్రవృష్టి వైరి, బలములఁదదీయవసతలఁగలుగఁజేయు. 90

మ. అని సౌమిత్రి తదాజ్ఞఁదోడుకొనిరా నంభోజినీబంధునం
దనుఁ డేతెంచె వలీముఖప్రముఖనానాసింహనాదార్భటీ
జనితప్రత్యురుశబ్దసూచిత భవిష్యద్దక్షిణాంభోధిబం
ధనవేళోద్ధరణక్రియాకులసమస్తక్ష్మాధరాక్రోశుఁ డై. 91

క. ఏతెంచి నాల్గుదిక్కుల, సీతాసతి వెదకఁబ్లవగసేనఁబనుపుచో
సీతాపతి హనుమంతుని, చేతికి ముద్రిక యొసంగి శీఘ్రం బనుపన్. 92

మ. అతఁ డుప్పొంగుచు నంగదాదికపిసారంగాచ్ఛభల్లేంద్రసం
గతుఁడై దక్షిణదిక్కునం జనుచు రంగత్పక్షసంపాతసం
వృతసంపాతిఖగోక్తమార్గమున నుర్వీకన్యకాలోకనో
ద్ధతుఁడై యెక్కె మహేంద్రశైలము మరున్మార్గస్ఫురన్మహాత్మాలమున్. 93

సీ. నిలిచి యంఘ్రులఁదన్ని నిగుడుచో గిరి ఘటోద్భవపదన్యాసవింధ్యాద్రిఁబోల
గట్టినాళపుటుంటపిట్టకై వడి యురోఘట్టన తెక్కలగట్టుగూల
సురసార్థకృతమహత్తంసూక్ష్మతరరూపములనుహరిత్వంబువిలసితముఁగ
నంజనాసంతతి యందు సింహికనొంచు టనినిలింపులగుంపు లభినుతింప

తే. రాముచే దైత్యుఁ డీల్గు కార్యంబుదెత్తు, విశ్వసింపుడు నామాట వేల్పులార
యనుచు బాడబలంఘనమాచరించు, పగిదినార్ణవంబునిధిదాఁటెఁబవనసుతుఁడు.

ఉ. ఏపున నాసువేలగిరియెక్కి యట న్నతయోజనోన్నతం
బై పదియాఱువన్నెఁ జెలువైన త్రికూటముమీఁద సింహళ
ద్వీపమునన్ బలారిముఖదేవభయంకరదీప్తి నొప్పలం
కాపురరాజ్యలక్ష్మి తటకావడి చూచుచునున్న నత్తఱిన్. 95

మ. రవియస్తంగతుఁడైన సూక్ష్మతనుఁడై రక్షోధిరాట్పట్టణం
బవలీలం జొరఁబాఱిపఙ్క్తిముఖ ముఖ్యానేకనాకద్విష
ద్భవనశ్రేణుల నెల్లెడన్ వెదకి సీతంగానఁగాలేక శో
కవనిం బావని గాంచెఁ బావని మహీకన్యం బ్రహృష్టాత్ముఁ డై. 96

క. కనుఁగొని లెస్సగ గుఱుతులు, కనుఁగొని యటవచ్చి పఙ్క్తికంధరుఁ డనిపో
యినమాటలు విని నమ్మిన, జనకసుతం జేరిమ్రొక్కి సవినయుఁడగుచున్. 97

తే. తల్లి జానకి నీప్రాణవల్లభుండు, శ్రీరఘూద్వహుఁ డనుజసుగ్రీవముఖ్య
యోధతతితోడ సుఖముననున్నవాఁడ, టంచుశ్రీరామునంగుళీయకమొసంగె.

క. కైకొని కన్నుల నొత్తుచు, హాకాంత రఘూద్వహా యటంచును బ్రణయ
వ్యాకులిత చిత్తయై తా, నేకస్యాక యిట్టులనియె నివ్వెఱతోడన్. 99

శా. అన్నా యేగతి దాఁటివచ్చితివి నీవంభోధి సేమంబుతో
నున్నారా రఘురామలక్ష్మణులు లంకోద్యానమధ్యాసముల్
విన్నారా దశకంధరాధము రణోర్విం గూల్చుకార్యంబుదాఁ
గన్నారా వినిపింపు నీకుశుభమౌఁగాకంచుఁ దన్వేఁడినన్. 100

మ. తనవృత్తంబును రామలక్ష్మణుల యందంబు న్వివస్వత్కుమా
రునిసఖ్యంబును దెల్పి భీమతరమౌ రూపంబునుం జూపి సీ
తను నమ్మించి[1]శిరోమణిం బడసి యాతల్లీ ముదంబుందుమీ
యనఘుల్ రాముని దెత్తునేనని తదీయాజ్ఞాను సారంబునన్. 101

తే. వెడలి యవ్వనిలోపల వృక్షవితతి, విఱిచి కుప్పలు వేసె నవ్వీరవరుఁడు
లంకభస్మంబుసేయువేళకును గాష్ఠ, జాలమును గూడవేసిన చందమొంద. 102

తే. అంత వనపాలపంచసేనాధినాథ, సప్తమంత్రి సుతాక్షశిక్షాప్రవీణుఁ
డైన హనుమంతు నింద్రజిత్తును నెదిర్చి, బ్రహ్మశరపాశమునఁగట్టి పట్టితెచ్చి.

తే. తండ్రిముందఱఁబెట్టి యోదానవేంద్ర, కోఁతిఁదెచ్చితి నన్నఁబోయి కొఱవిదెచ్చి
నాఁడననవుడుముక్కులునలఁచుకొనిరి, కొలువువారెల్లనపుడుపక్కునను నగుచు.

క. కరువలిసుతుఁ డిట్లనియెం, గొఱవి నగుదునీపలాశకులము దహింపన్
సురవైరి సత్యవాణిని, సరస్వతి యనంగ వినమె సత్యంబనుచున్. 105

ఉ. శ్రీరఘువీరచంద్రునకు సీత నొసంగి యభంగవైభవో
దారుఁడవై చెలంగుము దశానన యంచును బుద్ధిచెప్పినన్
మారుతితోఁకచూఁడుమనె మండుచు రావణుఁ డౌర సమ్మతిం
జేరి మదాంధచిత్తునకుఁ జెప్పఁగఁ బోయిన హానివచ్చుఁగా. 106

ఉ. శ్రీజనకేంద్రనందనకుఁ జిత్తమురంజిలఁ గంజరాగవి
భ్రాజితకీలకాభినవపంకజపూజ లొనర్చి కేళికా
రాజితవాలకీలి నలరావణు లంకఁదగుల్పఁజేసె నీ
రాజనమెంత భక్తుఁడవురా హనుమంతుఁడు క్షోణిపుత్త్రికిన్. 107

మ. దనుజాధీశపురంబుఁగాల్చి మహిజాతంగాంచి వాలాగ్నివా
ర్ధినిజల్లార్చి కపీంద్రులం గలసి యెంతేవేగ నేతెంచి నేఁ
గనుఁగొంటిన్ రఘువీర జానకిని లంకాపట్టణాభ్యంతరం
బున నంచున్ హనుమంతుఁ డిచ్చె ధరణీపుత్త్రీశిరోరత్నమున్. 108

క. ఇచ్చినఁ గైకొని మారుతి, మెచ్చినఁగౌఁగిటను గ్రుచ్చి మిహిరకులీనుం
డచ్చెరువగుబలములతో, వచ్చెన్వారాశితీరవనిఁ జేరంగన్. 109

క. శరణాగతు దశకంధర, శరణాగతుఁ డనక యనఘసద్గుణమణిసం
భరణు విభీషణుఁగరుణా, భరణుం జేపట్టె రామభద్రుఁడు ప్రేమన్. 110

---

1 శిరోమణిం గొనిప్రమోదం బందుమీతల్లియ త్వనఘుల్.

ఉ. కట్టఁడు వారివాశి లయకాలధురంధరుఁ బఙ్క్తికంధరుం
గొట్టఁ దడెంతనమ్మెనొ యకుంఠితనైజభుజాబలంబు చే
పట్టుగ నవ్విభీషణు నపారకృపారస మూర లంకకుం
బట్టముఁగట్టె రామజనపాలశిఖామణి రాజమాత్రుఁడే. 111

ఉ. అంత విభీషణోక్తగతి నంబుధిచెంత దినత్రయంబు తా
నెంతయు భక్తి దర్భశలయించి నిరాహృతియై ధరాసుతా
కాంతుఁడు త్రోవ యిమ్మని యకంపితచిత్తముతోడ వేఁడ నం
తంతకు నుబ్బువార్ధిఁ గని యారఘువీరుఁ డుదగ్రకోపుఁడై. 112

సీ. కుంభకర్ణస్ఫూర్తి గొమరొంద నందంద జలకుంభడింభము ల్చిందడింప
మేఘనాదనిరూఢి మీఱుచు నుల్లోలకల్లోలజాలము ల్గడలుకొనఁగ
నతికాయవిభ్రమం బతిశయిల్లఁగఁ దిమింగిలగిలాదివిసారకులము పొదలఁ
బటుమహోదరమహాపార్శ్వవైఖరి వారిచరజంతుసంతతు ల్చౌకళింపఁ

తే. బ్రతిఘటించిన రావణుబలముఁబోలి, యెదుటఁగనుపట్టెఁగంటివె యీపయోధిఁ
దెమ్ములక్ష్మణ చాపంబుఁదీవ్రవేగ, రూపరోషంబులను వార్ధి రూపడంతు. 113

వ. అని హంసడోలికాయమానకల్లోలపాలికాశాలిశాలికావాలరింభోళికా సము
త్పతజ్జలకణమాలికాకల్పిత గగనకేళికాలోల మరుద్బాలికాచూళికాపాలికా
నవమాలికాజాలక దుర్నివారం బగుపారావారంబు నిరీక్షించి పునఃపునః
ప్రవర్ధమానరోషంబున జటాపటలి కన్న ముందుగ ముడిగొను కుటిలభ్రూకుటి
యును దూణీరాంబకంబులకన్న ముందుగ గొప్పలగు నిప్పులకుప్పల వెదచల్లు
విశాలాంబకంబులును దటినీవిటహృత్పుటంబుకన్న ముందుగఁ గటతటనదరు
కటతటంబులును దుర్వారమౌర్వీనినాదంబుకన్న ముందుగఁ బర్వురథసంఘర్షక
టుతరకిటకిటధ్వనులు వెలయ నిజసహోదరకరోదరకలిత కాకోదరతులితశరశ
రాసనంబు సెలసి పుచ్చుకొని భవిష్యజ్జలధిశిరోనమనసూచకంబుగాఁగార్ముకం
బువంచి యప్పు మరలించు మరలించు మని పొగడదండ వేయుక్రమంబునఁ
గోదండంబున నారిసారించి లంకాంతరీపదనుజగార్భిణ్యగర్భనివారణావారణ
మన్త్రాయమానంబుగ గుణధ్వానంబు చేసి యిటువలె శరధిశరంబులు రిత్తసే
యుదు ననువలెఁజటులతరమాంసలాంసరుచిరశరధిశరంబు లొక్కపరితి విచి
వైచిన నంతకంతకు నుప్పొంగుశరధిశరంబులంబోలి నిజశరధిశరంబు లక్షయం
బుగాఁ దొడిగి యేయుచుండ నప్పుడు ధారాశుద్ధివెలయ వారాశినీరంబునకు
లంఘించు కాండప్రకాండంబులును జలధిరాజున్యుండు వదాన్యుండని జలకరి
కరభంబుల వేఁడుకొన నిగుడు మార్గణగణంబులును జలకన్యకాముఖాంభోజం
బులవ్రాలు శిలీముఖంబులును మకరప్రాణసమీరణపారణంబు సేయుమహాజిహ్మ
గంబులును వనాంతరంబుల నెల్లెడం జొచ్చి వర్తించు పృషత్కంబులును పొదఁ

జొరవంజొచ్చి చనువిశిఖంబులును జలపాయి తోదయంబుల వారించునాళు
గంబులను మణిమాంసాపేక్ష ఫణిఫణంబులందును ముకంకపత్రసముదాయం
బునుం గలిగి ప్రళయానలప్రకటీభవదేకభావసకలాకూపారవారిశోషణప్రణవ
ద్వాదశద్వాదశాత్మాదారుణకిరణ శ్రేణికాధురీణంబులై రామబాణంబులు దీర్ఘ
నిర్ఘాతసదృశలింగంబులగు విస్ఫులింగంబులు చెదర వారాశిం జొరఁబాఱిన
రఘువీరశరఘాతఘాతసంభోళిపాతభీతపలాయమానంబు లగుచు శతశఃకణశః
ఛిన్నభిన్నంబులగు నంగంబులును రఘునాయకుసాయకంబు లేచాయనిగుడునో
యని నిర్నిమేషంబునఁగనుంగొనుచుండియు ఖండఖండంబులగు సగండకసముద్దండ
పాఠీనమండలంబులును దలలు వాఁచుకొనియునుం దప్పలేక తెప్పలుగాఁగూలు
కమఠకర్కటంబులునుముడిగొనుసడుగుల నెడనెడం బడబడుచుఁజుట్టలు చుట్టు
కొని బిట్టొరలుభుజంగంబులును నారాచంబులు నాసారంధ్రంబులందూఱి
శిరంబుల కెక్కినం గ్రక్కతిలి తుండంబులుద్రిప్పుచు ఘీంకృతులు గుప్పుచుఁగు
ప్పదెప్పసంగూలు జలకరిఘటలునుం గలిగి రత్నాకరంబు హల్లకల్లోలమైయుండె
మఱియును. 114

సీ. జలనీలికాశిరోజశ్రేణి బెదరించి చంకనత్పంకజాస్యంబు దూఱి
కలితముక్తారదావళినుగ్గు గావించి ప్రకటప్రవాళాధరంబు చించి
శంఖకంధరనాటి శైలశృంగాంసములగలించిభుజగబాహులుదళించి
కమఠవక్షఃస్థలిగాఁడిభ్రమినాభి యవియించి కరికరోరువులు చీల్చి
తే. మనుకులశరంబు లాపాదమస్తకంబు, ముంచిభువనైకమోహనమూర్తిఁగలఁప
హాతమహాసత్త్వమయ్యు నుబ్బడగదయ్యె,నమృతనిదిగానఁ బ్రాణభయంబులేదొ.

ఉ. ఇటు లుప్పొంగ నభంగభంగజలధిన్ వీక్షించి రూక్షేక్షణా
స్ఫుటదంభోజభవాండుఁడొంచు ఖరరక్షోహర్త బ్రహ్మాస్త్రమున్
ఘటియించెం దనవింట వింటఁగలమూఁకల్వ్రీఁగెనూఁగెన్సము
త్కటశైలంబులు వేఁగె మూఁడుజగముల్గ్రాఁగె న్నిధిస్వాంతమున్. 116
తే. చకితుఁడై యంత గంగాదిసతులతోడ, నబ్ధి యేతెంచి రత్నోపహార మొసఁగి
జానకీజానిపాదాంబుజాతయుగళి, కవని సాష్టాంగ మెఱఁగియిట్లని నుతించె. 117

సీ. శ్రీజానకీమనోరాజీవసారంగ రంగదభంగశౌర్యప్రచండ
చండకరాన్వయజలధిపూర్ణశశాంక శంకరధనురహీశ్వరసుపర్ణ
పర్ణమూలాశితాపసమానసవిహార హారాదిభూషణోదారవత్స
వత్సలతాగుప్తపవనజాప్తతనుజాతఁజాతరూపాంబరద్యోతమాన
తే. మానవాశనగర్వశిక్షానిదాన, దానజలవాహినీపూర్ణతమనదీన
దీనజనవాంఛితార్థప్రదానదక్ష, దక్షజానుతనామ కోదండరామ. 118

సీ. తనసహోదరున కిత్తఱి నెద్దిగతియంచుఁ దల్లడించుచుఁ గౌరి ధవుని వేఁడెఁ
[1]గద్రువపుత్రశోకంబు నేగతిమాన్ప నగునంచుఁ గశ్యపుఁ డడిగె నజునిఁ
దనపౌత్రుఁ డేమియయ్యెనొ బలీంద్రుఁ డటంచుఁ బ్రహ్లాదుఁ డెంతయుఁ బలవరించె
గిరికొనుచింత చేఁ గిటికూర్మరూపము ల్సంహరింపఁ దొణంగెఁ జక్రపాణి
తే. నీశరాగ్నులు నానీరు నీఱుఁ జేసి, మీఱి పాతాళలోకము ల్దూఱునపుడు
లోకసంరక్షణైకలోలుండ వయ్యుఁ, దగునె నీ వింత సేయ సీతాసహాయ. 119

తే. అని నుతులు చేసి మరుభూమి నజుని యాశు
గంబుఁ బఱపించి సేతుబంధంబునకును
నలుని నియమించి చనియె నజ్జలధి నలుఁడుఁ
గపులు దెచ్చిన గిరులచేఁ గట్టు నపుడు. 120

మ. ఒకచేఁ బట్టెఁడు నెంతగట్టు నితఁ డం చుగ్రాత్ముఁడై గంధవా
హకుమారుం డటనుత్తరంబుగన దేవాహార్య మేలంచు భూ
మికుమారీవరుఁ డన్న వద్దనఁగ నేమీ తెచ్చుఁగాకంచును
త్సుకుఁడై కట్టె నలుండు వారధి సురస్తోత్రైకపాత్రంబుగన్. 121

మ. మును సుగ్రీవునకు న్విభీషణునకు౯ మోదంబుతోఁ బట్టముం
దనుఁ జేరంగని కట్టెనంచును సముద్రంబుం దనుం జేర శో
భనలీల న్భువనాధిపత్యమునకుం బట్టంబుఁ దాఁ గట్టెనో
జననాథాగ్రణి నాఁగ సేతు వమరె౯ సాముద్రగోధిస్థలిన్. 122

మ. హరిసంఘంబులు గొల్చిరా సరసవాతాపత్యసంరూఢుఁడై
ఖరశత్రుం డసమాస్త్రరీతి వెలయం గామాతురుం బఙ్క్తికం
ధరు నంత్యోగ్రదశార్తుఁ జేయుటకు దోర్దర్పంబున౯ దైత్యరా
ట్పురముం జేరెను హంససంతతి నుతు ల్వొంగార శృంగారియై. 123

వ. ఇవ్విధంబున రఘునాథుండు పాథోనిధానంబుం దాఁటి యనేకబలజాలంబులతో
సువేలనగరంబునఁ బాళెంబు డిగిన శుకసారణులు వచ్చి చూచి చని రామ
లక్ష్మణసుగ్రీవమహాబలనందనాదిబలంబుల వేఱువేఱ విన్నవించిన విని నిశిత
క్రూరకటాక్షంబుల నాక్షేపించుచు జిహ్వాగమనద్విజిహ్వుని విద్యుజ్జిహ్వునిం
బిలిచి మాయసేయ నియోగించి యద్దురాత్ముండు వద్దురా రావణా యనక
కుహనారఘూద్వహుని శిరంబును సశరాసనశరంబునుంగాఁ దెచ్చి సీతముంద
అంబడవైచినం జూచి యుల్లంబునఁ దల్లడిల్లి పెల్లడలు పుడమిపట్టికి నవికల్లలని
తెల్పు సరమవాక్యంబుల సముల్లాసరమంగాంచి యుండెనంత. 124

చ. ఇనకులుఁ డా సువేలగిరి నెక్కి కనుంగొనఁ బైఁడిమేడపైఁ
బనివడి కుంచెగిండి యడపంబును బావడలూని వేల్పుజ

1 గద్రువపుత్రశోకము మాన్ప ననువెయ్య దనుచుఁ గశ్యపుఁ డజు నడుగఁ జనియె.

వ్వను సుగ్రీవలం గొలువ వన్నెయుఁగాఁ గొలువున్న రావణుం
గని పడఁదన్ని వచ్చె భుజగర్వమునన్ రవిపుత్త్రుఁ డత్తఱిన్. 125

క. పడమట ననిలజుఁ దూరుపు, కడ నీలుని దక్షిణమునఁ గపిరాజసుతున్
విడియించి యుత్తరంబున, విడిసి రఘూద్వహుఁడు సామవిధితత్పరుఁ డై. 126

ఉ. అంగదుఁ బంప నాతఁడు రయంబున లంకకుఁబోయి పఙ్క్తికం
ఠుఁగని దుర్మతీ మహీతనూజను రామున కొప్పగించి నీ
యంగము నిల్పుకొమ్ము వల దావల దానవవైరి వీడుఁగాం
చంగలవంచు నక్కలువు సౌధము గూలఁగఁ దన్ని వచ్చినన్. 127

లయగ్రాహి. సంగరము గల్గెనని యంగములు మిక్కిలియుఁ
బొంగఁగ రయంబునను జంగలిడుచున్ వే
బంగరపుకోటలతుదంగలుగు మానికపు
శృంగముల కెక్కుచు నలంగములపైకిం
జంగునను దాఁటుచుఁగురంగముల రీతియుఁ
దురంగములభాతియుఁజలంగఁగనభంగో
త్తుంగభుజాసత్త్వము వొసంగఁగఁబ్లవంగ
కులపుంగవులు శూరత మెలంగిరట వేడ్కన్. 128

వ. అంత. 129

సీ. స్మరహరాదికసురాసురదురాసదధరాధరవరాతిగరథోత్కరముతోడ
మదవదాయతపదాస్పదవదావదఘనాంగదమదావళరాజఘటలతోడ
మృగహయాధికరయాహ్వాతిజయాహతభయావహహయాత్యుత్తమావళులతోడ
నలికులానలవలాహకబలాహితబలార్ణవకులాచలబలవ్రతతితోడ

తే. నసురనాయకు లెదిరి శస్త్రాస్త్రవృష్టి, గురియ నగధారులై యెదురొక్కసిరికపులు
ద్వంద్వసంగ్రామ మయ్యె నత్తఱిని మేఘ, నాదుఁడంగదుఁగికురించినభ ముఁజేరె.

క. భవపాశమోదనులరా, ఘవులన్ దశకంఠసుతుఁడు గట్టెం గద్రూ
భవపాశంబుల గరుడుం, డవియుడిపెన్దమము మాన్చు రవియుం బోలెన్. 131

తే. అంత హనుమంతుచేత ధూమ్రాక్షుఁడీల్గె, ననిన కంపనుఁ డతనిచేతనె యడంగె
వాలినందనుచేఁ గూలె వజ్రదంష్ట్రుఁ, డనిలపుత్త్రునిచేతఁ బ్రహస్తుఁ డీల్గె. 132

వ. అప్పుడు. 133

మ. రణనిస్సాణధణంధణధ్వనులచే బ్రహ్మాండము ల్వ్రీలరా
వణుఁ డేతెంచి శితాస్త్రపఙ్క్తి రవిజున్ వారించి యయ్యక్షశి
క్షణు నొప్పించుచు నీలునింగదిసి దోశ్శౌర్యంబు వాటించి ల
క్ష్మణు శక్తిం బడవైచి రామవిభుపై శస్త్రాళి వర్షింపఁగన్. 134

మ. అలుకన్ రామనృపాలశేఖరుఁ డధిజ్యంబైన వింటన్ శరం
బులు సంధించి ధ్వజాశ్వసారథిరథంబుల్ గూల్చి మాణిక్యమా
ళులు నేలంబడ నేసి యేటికిఁ కఁజాలున్ వీఁకిం బొమ్మనం
దలవీడం బరువెత్తె రావణుఁడు సేన ల్కేకిసల్గొట్టఁగన్. 135

చ. ఇటువలె లంకఁ జేరి దనుజేశ్వరుఁ డంతటఁ గుంభకర్ణుఁ బం
పుటయును వాఁడు నాకసము భూమియు నిండినకొండ మెండునం
బటపటనార్చుచుం గపులఁ బట్టుక మ్రింగుచువచ్చి భానుజ
తృటితసనాసకర్ణుఁడయి త్రుంగెఁ దుదన్ రఘువీరుతూపులన్. 136

తే నెనరుగల్గిన యన్నయ నిదుర లేపి, పనుప వచ్చినకుంభకర్ణునకు దీర్ఘ
నిద్ర యొసఁగె రఘూత్తమనిశితమార్గ, ణంబు లవిపక్షపాతు లనంగ రాదె. 137

తే. అంత దేవాంతకుండు నరాంతకుండు
త్రిశిరుఁ డతికాయుఁడును వింశతిభుజసుతులు
దగ మహాపార్శ్వుఁడును మహోదరుఁ డనంగ
వెలయు పినతండ్రులనుగూడి వెడలి రపుడు. 138

సీ. రంగదభంగశౌర్యమున నంగదుఁ డప్పు డంగదుం డయ్యె నరాంతకునకు
దేవాంతకుండును త్రిశిరుఁ డంగదవైరి హనుమంతుచేతి మహాద్రులకును
భుజమహోదరవహ్నిపుత్రుచే భిన్నమహోదరుండయ్యె మహోదరుండు
వృషభునివలన నివేశితయను మహాపార్శ్వుఁడయ్యెను మహాపార్శ్వుఁడొకట
తే. సంగరముచేసి యతిఘోరసంగరమున, గపులఁ బెక్కండ్రఁ జంపినాకపులువొగడ
నంత నతికాయుఁ డతికాయుఁ డయ్యె లక్ష్మ, ణప్రయుక్తవిరించిబాణప్రహతిని.

ఉ. అంతట నింద్రజిత్తు సమరాంగణ హోమముచేసి వీతిహో
త్రాంతరసీమ వెల్వడు మహారథ మెక్కి పయోధరాధ్వసం
క్రాంతి చెలంగ వైధసశరంబున షష్టిసహస్రకోటివి
క్రాంతకపీంద్రలక్ష్మణుల రాఘవు మూర్ఛిలనేసి నవ్వుచున్. 140

చ. గెలిచితి రామలక్ష్మణులఁ గీశులనంచు మహాట్టహాసము
ల్సలుపుచు నింద్రజిత్తు చనఁ జయ్యన బ్రహ్మసుతోపదిష్టుఁడై
మలయక వేగ నేగి హనుమంతుఁడు మందులగట్టుఁ దెచ్చి వా
రలరుజ లెల్ల మాన్పె రఘురాముఁడు మెచ్చుచుఁ గౌఁగిలింపఁగన్. 141

వ. అంత. 142

మ. ఖలుఁ డారావణుఁ జేరియుండెనని యింకం దీనిఁ గైకోఁడు ని
ష్కలుషుండైన విభీషణుం డనుచు లంకన్ శుద్ధిగావింప ను
జ్జ్వలకీలానలముం దగిల్చెఁ గపిరాట్సైన్యంబు హాహారవా
కులదైత్యాళి తదంతరాఘము వలెన్ క్షోభించె నత్యుద్ధతిన్. 143

క. కుంభుఁడు సంస్ఫాలితభుజ, కుంభుఁడు పురివెడలె మఱి నికుంభునితోఁ ద
త్కుంభచ్ఛిదకు దివాకర, సంభవదోర్దండ మపుడు చండంబయ్యెన్. 144

తే. తోడఁబుట్టిన కుంభునిఁ జాడనేఁగె, నలనికుంభుండు నంతట ననిలసుతుని
చేత నంపించుకొని మైందుచేత శోణి, తాక్షుఁడుద్వివిదుచేతయూపాక్షుఁడరిగె.

క. మకరాలయబంధనరా, మకరాళశరాస్త్రశస్త్రమహిమరుషోద్ధా
మకరాక్షుఁడగుచుఁ గూలెన్, మకరాక్షుఁడు దనుజసేన మల్లడిగొనఁగన్. 146

వ. అంత. 147

ఉ. జంభవిదారి వైరికృతసంగరుఁడై రఘువీరరోషసం
రంభముఁజూచి నిల్వక పరాజితుఁడై కుహనామహీసుతా
లాభమున న్మరుత్సుతుఁదోలంగఁగఁజేసి యఁట న్నికుంభిలా
కుంభిని దీక్షఁగైకొనుచు గొబ్బున హోమము సేయుచున్నెడన్. 148

మ. హనుమంతుం డటపోయి యశ్రువులతో హారామ హారామ యం
చును శోకింపఁగ సీతఁజంపిచనె నచ్చో నింద్రజిత్తుండటం
చును దెల్పన్ విని హావిదేహసుత యంచున్ మూర్ఛిలెన్ రాఘవుం
డు నివారించెఁ దదీయమూర్ఛ ననుజుండున్ యత్నపూర్వంబుగన్. 149

ఉ. అక్కట నేఁడు నీదగునవర్థము దెల్పెను నిట్టులైన నే
నెక్కడఁజొచ్చు వాఁడ నిఁక నెవ్వరిఁజంపిన నేమియంచుఁ దా
వెక్కుచు లక్ష్మణుండు పలవింపఁగ రాముఁడు చేరియాగతిం
జొక్కిపడన్ విభీషణుఁడు భూసుతమేలు వచించి యిట్లనున్. 150

చ. ఇనకుల యాంజనేయ భ్రమయించి నికుంభిలహోమదీక్షగై
కొనఁజనె నింద్రజిత్తటకు గొబ్బునలక్ష్మణుఁబంపుమన్న న
జ్జనపతి విస్మయంబున ససైన్యముగాఁ బనుప న్నికుంభిలా
వనికరుదేర లక్ష్మణుఁడు వాసవవైరియు ముక్తహోముఁడై. 151

మ. కనకస్యందనమెక్కి బిట్టెగయ నుగ్రంపశ్యనేత్రాబ్జుఁడై
హనుమద్వాహనమెక్కి లక్ష్మణుఁడు దివ్యాస్త్రాళిచే వానిమా
య నివారించి శిరోధరంబుఁ దెగవ్రేయం గల్పకశ్రేణిఁబో
రుపవర్షించెఁ బ్రసూనవర్షములు మెండయ్యెన్ సురస్తోత్రముల్. 152

వ. అంత. 153

శా. సౌమిత్రేయుఁడు శక్రజిజ్జయరమాచంచన్నఖశ్రేణికా
సామగ్రిం బిశునాశుగవ్రణితనూసౌందర్యుఁడై మ్రొక్కినన్
వైమాత్రేయునిఁ గౌగిలించుకొని ముద్వారాశినోలాడె శ్రీ
రామక్షోణివిభుండు రావణు గతప్రాణుండుగా నెంచుచున్. 154

మ. హతశేషత్రిదశాహితుల్ బలవిపక్షారాతియాయోధన
క్షితిలోఁ గూలుటఁ దెల్పి మూర్ఛిలి దశగ్రీవుండు హా పుత్త్ర దై
వతలోకేంద్రుఁడు తన్నుఁ బట్టుకొని పోవన్ వాని వారించి తె
చ్చితి నేఁ డేటికి నొప్పగించి చనితీ శ్రీరాము బాణాగ్నికిన్. 155

మ. అని శోకించి సరోషుఁడై జనకకన్యం జంపఁగాఁ బోయి మం
త్రినిరుద్ధుండయి పంపి మూలబలముం ద్రెళ్లన్ రఘూత్తంసు చే
తను దా వచ్చి యనేకకీశభటులం దండించి యత్యుగ్రశ
క్తిని సౌమిత్రిని సేయ నాతఁడు ధరిత్రిన్ వ్రాలె నిశ్చేష్టుఁడై. 156

చ. అనుజునిఁ జూడ శోకము దశాననుఁ జూడఁగ వచ్చు రోషముం
బెనఁగొన రామభూవిభుఁడు పేర్చి జ్వలద్విశిఖార్చి నేర్చఁగా
దనుజవిభుం డెదుర్చుటకుఁ దాళక యోడని భ్రాంతిఖిన్నుఁడై
వనచరులోఁ దశాస్య యలవాటుగదా యిది నీకు నంచనన్. 157

సీ. అంతట హనుమంతుఁ డౌషధుల్గొని తేరఁ గదలుచు మునివేషుఁ గాలనేమిఁ
గని మున్ను గాన మిమ్ముని నంచడిగి వానిజలము వేఁడినవాఁడు గొలనుజూపఁ
జని యచ్చటను మౌనిశాపంబు దీర్చి పొమ్మని పదంబులు వట్టుకొనిన మకరి
మర్దింప నది ధాన్యమాలినియై కాలనేమిఁ దెల్పిన నైన నేమి యనుచు

తే. వానిఁ బరిమార్చి ద్రోణపర్వతముఁ జేరి, యచట కాపున్న గంధర్వనిచయములను
గెలిచి తరిగట్టుఁ గొని తెచ్చుపులుఁగుతేని, సరణి మందులకొండ యంసమునఁ జేర్చి.

క. తెచ్చిన యంతనె ప్రాణము, వచ్చె న్సౌమిత్రి కఖిలవానరబలము
న్నెచ్చెన్ రాఘవు శోకము, విచ్చెన్ రావణమనోరవిందము నొచ్చెన్. 159

సీ. అసురేంద్రుఁ డంత శుక్రాదిష్టమగు నియమమునఁ బాతాళహోమంబు సేయ
ననలుఁడు చెప్పి పంపెనో నాఁగ ధూమంబు భీమమై వెడల విభీషణుండు
దెలిసి రాఘవులకుఁ దెలిపి తద్విఘ్నంబు గావింప సబలు నంగదునిఁ బంప
నతఁడు మందోదరీహరిణాక్షి వేణిఁ బట్టీడిచి తెచ్చి దైత్యేంద్రుచెంత

తే. నిలుప నాకంజవదన కన్నీరు దొరుగ, నాయకునిఁ జూచి వెసరోయఁ బోయె వాఁడ
సృక్స్రువంబులు పడవైచి సురియఁ బూని, యంగదాదులఁ దఱిమి మహారయమున.

సీ. దశమస్తకాధగద్ధగితరత్నకిరీటకాంతిభాస్కరుఁ గచాకచికిఁ గవయ
భుజచతుఃపంచకాద్భుతసాధనశ్రేణి భుజగజిహ్వాభుజాభుజకి మొనయ
జాజ్వల్యమానవింశతిదంష్ట్రిమర్త్యహార్యక్షదంష్ట్రారదారదికి నెదుర
దీప్తరోషజ్వలద్విదశకాలోకముల్ శిఖిశిఖావళిముఖాముఖికి డాయ

తే. వెడలె సంగ్రామమునకుఁ బృథ్వీధరేంద్ర, సహజగౌరవవైభవాసహాశతాంగ
పటపటాత్కారపటలలంపటపటాగ్ర, గళితదశకంధరుఁడు దశకంధరుండు. 161

చ. మనుకులచంద్రుఁ డట్టియెడ మాతలి దెచ్చిన వాసవీయ కాం
చనరథ మెక్కి యెక్కిడిన చాపముతోఁ బ్రతిఘాజ్వలద్విలో
చనములతో యుగాంతయమశాసనుకైవడి మించు వేల్పులం
గనుఁగొనఁగొంకి రంతదశకంఠు నెదుర్పడి పోరు నయ్యెడన్. 162

సీ. పల్లవారుణజటాపటలంబు ముడిగొన ముడిగొనుబొమల నెమ్మొగము వెలుఁగ
వెలుఁగుతోఁ జనుచూపు విలయాగ్ని వెదచల్లఁ జల్లగా నిమహోచ్ఛ్వాసమున దనరఁ
దనరఁబై బైఁగఁగెతటియంగ మదరంగఁ దరగలై రథపటుధ్వానమాన
మానని ఫాలఘర్మమునఁ జెక్కులు నాన నానతంబగుచు బాణాసమలర

తే. మలరపింఛిబోల్చు రావణు మర్మమంట, మంటలన్నియుఁ దనకదంబములమాటి
మాటికేయంచు నంధకమథనభీమ, భీమమగు రోషమున వీరరాముఁ డెదిరె.

మ. పరుషాన్యోన్యవికత్థనంబు విహితప్రత్యస్త్రశశ్వన్మిథ
శ్శరజాతం బితరేతరత్వరితమూర్ఛామగ్నసారథ్యభం
గురరథ్యంబుఁ బరస్పరాహతచలత్కోదండదండంబునై
కరమొప్పెన్ రఘురామరావణుల సంగ్రామంబు భీమంబుగన్. 164

మ. గుణజాతంబులొ యంగుళీభవములో కోదండహస్తంబులో
గణుతింపం బసకాదు కాదన నిషంగంబంటి చేసాచి మా
ర్గణముల్ దీసినయప్డు కుండలితమై కన్పట్టునే భానుదా
రుణమౌ విల్లని మెచ్చి రందురఘువీరున్ దేవతాబృందముల్. 165

మ. శరవేగప్లవమానగండక సమంచద్భంగలీలాప్తిసా
గరముల్ రాహుతులాధికాయతధనుఃకంఠీరవప్రాప్తి నం
బరముం బోలుచు రామరావణుల సామ్యంబైన యుద్ధంబుఁ జే
సిరి నక్తందివ మేడునాళ్లు దివిజశ్రేణు ల్విలోకింపఁగన్. 166

వ. అంత. 167

ఉ. రామవిభుండు నిస్తులశరంబుల రావణుహస్తమస్తక
స్తోమముఁ ద్రుంచినన్ మొలచుఁ దోడనె తోడనె త్రుంచు రాముఁడున్
వేమఱు నట్లు ద్రుంచి యటు వెన్క విభీషణు డెచ్చరింప గ
ర్భామృతమున్ హరించె ననలాస్త్రమున న్నిర మొండు చిక్కఁగన్. 168

శా. బ్రహ్మణ్యంబయి మించు రాఘవపరబ్రహ్మంబు ధన్వంబునన్
బ్రహ్మాస్త్రంబరివోసి యేసినఁ గృతాబ్రహ్మణ్యవిప్రావహున్
బ్రహ్మాండోజ్జ్వలతేజు రావణు జగద్బాధాచణుం ద్రుంచి వే
బ్రహ్మాదు ల్నుతియింప రామశరధిం బ్రాపించె నత్యుద్ధతిన్. 169

తే. విజయకమలాభిరాముఁడై వీరరాముఁ, డనుజకరమున కొసఁగి బాణాసనంబు
రథముడిగ్గి మనోల్లాసరమనుభాను, సుతుని కైదండగొని యనిఁ జూచుచున్న.

మ. పరితఃకీర్ణకచావృతాంసము గళద్బాష్పంబు సిక్తస్తనాం
తరచేలంబుఁబతద్విభూషణము హానాథేతివాగాస్య మ
త్యురునిశ్వాసవిశోషితాధరము శోకద్విగ్నచిత్తంబు నై
యరుదెంచెన్ రణభూమిఁజేరదశకంఠాంతఃపురంబయ్యెడన్. 171

క. అరుదెంచి వరునిపైఁ బడి, పొరల విభీషణుఁడువారి బోధించి ధరా
వరునాజ్ఞఁబంక్తిముఖునకుఁ, బరలోకక్రియలు దీర్చి పావనుఁడైనన్. 172

శా. యావత్కాలము భూమిరామకథ సూర్యాచంద్రముల్ వారిధుల్
తావత్కాలము లంకనేలు మని తాత్పర్యంబుతో రామసం
సేవాలోలు విభీషణున్ సుగుణరాశిన్ నిల్పె సౌమిత్రి సీ
తారామాహృదయేశజంగమజయస్తంభంబునా నంతటన్. 173

మ. తళుకున్నిద్దపుఁబైఁడిబొమ్మవలె సీతాకాంత వెంజిచ్చుని
ల్చలపుంగాఁ కలవన్నెవాసిగని మించంగాంచి హర్షించుచుం
గులకాంతామణి చెంతనుంచుకొనియెం గోదండదీక్షాగురుం
డలఘుప్రౌఢవచోనిరూఢిఁ దగ బ్రహ్మాదుల్ప్రశంసింపఁగన్. 174

వ. అంత. 175

తే. దశరథుని గాంచిమ్రొక్కి యింద్రవరమునను
బలముబ్రతికించి పురికేఁగఁదలఁచురాము
నకు విభీషణుఁ డొసఁగె సాంద్రప్రఫుల్ల
పుష్పకంబైన కౌబేరపుష్పకంబు. 176

క. రతివలెఁ గామగమనమయి, వితతంబగుపుష్పకము బ్రవేశించి చమూ
తతితో సతితోధృతితోఁ, బతితోరపువేడ్క రాజపథగతుఁడగుచున్. 177

సీ. అదెచిత్రమకరాంక హయవిచిత్రవిటంకవసతిలగ్నశశాంక యసురలంక
సకలలోకములందు జయలక్ష్మినేఁజెందఁగుంభకర్ణుం డిందుఁ గూలె ముందు
మనలక్ష్మణునితోడ మల్లాడి మదమూడి శక్రుగెల్చినప్రోడ సమసెనీడ
నటవ్రాలె బటుదండుఁ డైయుండు మును నిందురాజసంబుననుండు రావణుండు
తే. సేతువదె యంచుఁదెల్పుచు సీతతోడ, రామచంద్రుఁడు రామేశ్వరంబు చేరి
తనదుపేర సమీరణతనయుపేర, దివ్యలింగంబు లఁటఁబ్రతిష్ఠించికొలిచి. 178

వోష్ఠ్యాచలజిహ్వాద్వ్యక్షరికందము.

భవభావిభవవిభావా, భవభావభవాభిభావభావీభూభా
భవభావభావివైభవ, భవభావిభుభావివిభువభావావిభవా. 179

మ. అనివర్ణించి విభుండు సేతువు శరాసాగ్రంబునం ద్రుంచె శే
షునకైనం బొగడంగ శక్యమె ధనుఃకోటిప్రభావంబు గ

ర్గానినంతం జనుబ్రహ్మహత్య మొదలౌ క్రూరాఘసంఘంబు మ
ర్జనముంజేసినవారి పుణ్యమెఱుఁగన్ శక్యంబె మాబోంట్లకున్. 180

తే. అంత రఘువల్లభుఁడు పుష్పకాధిరూఢుఁ, డగుచుఁగిష్కింధత్రోవఁగానరిగిరవిజ
సతులరప్పించి సీతపార్శ్వముల నిలిపి, జనకనందనతో నిట్టులనియెఁ జనుచు.

సీ. పంపానదినిఁగంటె శంపాలతాతన్వి ఋశ్యమూకముఁగంటె ఋష్యనయన
శబరీవనముఁగంటె శబరీజితఘనాళి దండకఁగంటె వేదండయాన
పర్ణశాలలఁగంటెస్వర్ణభాసురవర్ణ ఘటజాశ్రమముఁగంటె కుటజగంధి
చిత్రకూటముఁగంటె చిత్రశాలికపోల గంగఁగన్గొంటివెభృంగచికుర

తే. యనుచుఁదెల్పుచు వచ్చి యయ్యనిలసుతుని
బిలిచి తమరాక భరతుతోఁ దెలుపఁబంచి
ఘనభరద్వాజుఁగనఁబ్రయాగమున నిల్పి
యాతఁడొసరించు మంచివిం దారగించి. 182

వ. ప్రభాతసమయంబునఁబ్రభావతీప్రభాతరంగితపుష్పకాభిరాముండై భరద్వాజ సమాసాదితభోజనానందిగ్రామసమేతంబుగా రామచంద్రుండు నందిగ్రామంబు నకుఁ జనుదెంచునప్పుడు నెదురుగా సకలసేనాపరివృతుండును శత్రుఘ్నసేవితుండును గౌసల్యాదిజనయిత్రీసహితుండును నైన భరతుండు కృత్యాచారతరంగిణీరోధఃపురోధఃపురస్సరంబుగా నరుగుదెంచినం జూచి రఘువీరుండుడిగ్గనలేచి సుగ్రీవుకైదండగొని విభీషణపురోనిర్దిష్టమణిసోపానమార్గంబునఁబుష్పకంబుడిగ్గి వసిష్ఠునకు వందనంబాచరించి వందమాను లగు భరతశత్రుఘ్నులఁ గౌఁగిలించికొని తల్లులకుం బ్రణమిల్లి తదీయానందబాష్పధారాసేకంబు చిరాద్భావిపట్టాభిషేకసంసూచితంబుగా సంతసిల్లి నందిగ్రామంబు ప్రవేశించి భరతపూర్వకంబుగా సుమిత్రాపుత్రులతో జటావల్కలంబులు సడలించి పతంగనందనదనుజపుంగవాది పురోహిత సహితంబుగా నభ్యంజనస్నానంబు చతుర్విధశృంగారంబు లంగీకరించి మణిమయశతాంగం బెక్కి సుగ్రీవాంగదవిభీషణాదులు మాతంగతురంగాది వాహనారూఢులై కొలిచిరాఁ బురాంగనలు సేసలుచల్ల వందిమాగధులువొగడఁబంచమహావాద్యంబులుబోరుకలుగమహోల్లాసంబున.

సీ. అలమేరువునుబోలి యందంపనందమై కురుజులు మేరువు ల్గొమరుమిగుల
గలువడంబులలోన యలజవ్వనవుమిటారులచూపు కలువడంబులు ఘటింపఁ
గలయనెల్లెడవణిక్కులదీపములవాకిళులయందు మణిదీపములు వెలుంగ
మకరతోరణములంబరమార్గమకరతోరణవిచక్షణములై శాయడింప

తే. రహింపహించునయోధ్యాపురంబు సొచ్చి, తననగర లక్ష్మణునియింటఁదపనసుతవి
భీషణులనన్యులను నన్యపృథులరత్న, గేహముల నుంచి తా రాజగృహము చేరె.

ఉ. ఆమఱునాఁడు మారుతసుతాదికపీంద్రులు వారిరాశి గం
గాముఖపుణ్యతీర్థములు గైకొనిరా శుభవాద్యఘోషముల్
భూమిసురపర్వమంత్రరవముం జెలఁగన్మణిపీఠి సీతతో
శ్రీ మెఱయంగ రాము నభిషిక్తునిఁజేసె వసిష్ఠుఁడత్తఱిన్. 185

సీ. భరతుండు ముక్తాతపత్త్రంబు ధరియించి యిందుబింబంబు కొల్వొనర్పఁజేయ
సరిగాఁగఁగవులు చామరములువీచుచు విష్ణుపయోధులవిధము దెలుపఁ
గపిరాజతనయుండు ఖడ్గంబుధరియించి శేషాహివల్లభుసేవ నెఱపఁ
బవమానసూనుండు పగలుదీవటిఁబూని స్వప్రతాపంబు సాక్షాత్కరింప

తే. సీతప్రతిబింబమనసురస్త్రీప్రదీప, మర్కసంకాశరత్నసింహాసనమునఁ
బ్రేమఁగొలువుండెఁబట్టాభిరాముఁడగుచు, రామచంద్రుండు భక్తసంరక్షణుండు.

తే. అపుడు బ్రహ్మాదిదేవత లఖిలమునులు
వచ్చి కృతపూజులగుచు రావణునిఁద్రుంచి
మనిచితివి లోకముల రామయనుచు వినుతి
చేసి రందఱు వేడ్కఁజిత్రగతుల. 187

పుష్పమాలికాబంధము.

చ. ఖరకరఘోరతేజ కవికల్పక బంధనదీనజానకీ
వరధరధీర రాఘవభవస్తవలోలుప చాపరోధ భా
స్వరకర వీరగుప్తసవసర్వసమారమణీమణీమనో
హార శరహారకీర్తియనయప్రియదానవదావజీవనా. 188

గోమూత్రికాబంధము.

చ. రఘువరధీరతా విమలరామ దయాపర దివ్యమూర్తిమా
నఘనలినాక్ష దాసరతయక్షయరూప జితారిభాసు రా
లఘుశరవీరభూవిభులలామజయాకర భవ్యకీర్తిని
ర్యఘనఘనాభ దాశరథి యక్షయరూపప్రతాపభాస్కరా. 189

ఛత్త్రబంధము.

క. సురవరదరకరఖరకర, కరఖరశరవారవీరఖరహారహార
స్ఫురదరనరవరధీర, త్రరమారఘురమ్యరక్షిరణరతరథ్యా. 190

నాగబంధము.

స్రగ్ధర. భవ్యారామక్షితీశా భవనజలజప్రాయవైశద్యకీర్తీ
దివ్యాగత్యాగరాజద్విజకులరమణాదీనభద్రాఫలాయ
త్కర్త్రీవ్యాదాక్షిణ్యనానాదమానవినతపక్షాజరాతీతధీరా
నవ్యాపద్మేశభావ్యానరభరణదిశానాథగణ్యోపసేవ్యా. 191

పాదగోపనము.

చ. నరవరధీరగుప్తకృపణావరభూధవమన్యువేగజే
త్రరియుతధీరతాలఘుతరావనభృల్లలితాభభూసురా
త్యురుఘనభావమావిభవ యుక్తరమావహవత్సనిర్మలా. 192

... ...

అనులోమవిలోమము.

క. మానవపాయజనుతశివ, మానధనాసారభవనమదనవనదా
దానవదసదమనవభర, సానాధనమానశినుత జయపావనమా. 193

అష్టదళ పద్మబంధము.

స్రగ్ధర. హారీనిత్యానసర్మాహరవినుతనయాత్యాయసత్రావిరాధీ
ధీరానిత్రాసయత్యాధృతపదనతధాత్రీపదివ్యాభరాకా
కారాభవ్యాది పత్రీద్గమన శుభగుణగ్రామసక్తాసరామా
మారాసక్తాసమగ్రామహిత వరధనుర్ధానసత్యాదిరీహా. 194

క. అని బ్రహ్మాదులు వొగడఁగ, వినిసంతస మొందు రామవిభునకు భక్తిన్
వినుతి యొనర్చి సమీరణ, తనయుం డిట్లనుచుఁ బొగడెఁ దనవాక్ప్రౌఢిన్. 195

ఉత్పలమాలికలో మంజుభాషిణియను వృత్తము.

ఉ. భ్రాజితవిక్రమా వికచపంకజపత్త్రవిలోచనా రణ
త్యాజిత దానవా విమలకార్తికచంద్రనిభాననా మహా
రాజశిరోమణీ జనకరాజలలామకుమారికామనో
జ్ఞాజలజాప్తతేజ యతిసన్నుత చారుగుణోన్నతా హరీ. 196

క. అనిహనుమంతుఁడు పొగడఁగ, విని వేడుక మీఱ రామవిభుఁడు ధరిత్రీ
తనయఁగని చెలువవించె, నను బొగడెడి పద్యమున నైపుణి మెఱయన్. 197

మంజుభాషిణి. వికచపంకజపత్త్రవిలోచనా, విమలకార్తికచంద్రనిభాననా
జనకరాజలలామకుమారికా, జయతిసన్నుతచారుగుణోన్నతా. 198

మ. అనినాస్తోత్రము మంజుభాషిణి త్వదీయస్తోత్రము న్గర్భితం
బును నైమించు రచించె నంచు ననిన భూపుత్రి మోదంబుతోఁ
దనచేహార మొసంగ మారుతియు ముక్తాదామముం దాల్చి చె
ల్వొనసెన్ స్ఫాటికమాలికామహితవాణీశానుచందంబునన్. 199

వ. అంత. 200

తే. వారివారి యథోచితవైఖరులను
బనిచి కృతయుగధర్మంబు ప్రబల సకల
యాగములు చేసి జనులు సౌఖ్యములఁ బొదల
జగములను బ్రోచు శ్రీరామచంద్రవిభుఁడు, 201

క. ఈరామాయణకథ యె, వ్వారు పఠించినను వినిన వ్రాసిన సౌభా
గ్యారోగ్యభాగ్యయుతులై, వారలు వెలయుదురు సుమతి వసుమతిలోనన్.

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెలుప విని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెలుపు మని యడుగుటయున్.

శా. శ్రీరాగోజ్జ్వలగేహ తోయజదళాక్షీమోహనాదానవ
త్యాళీరంగప్రపాళిపార్శ్వనినదద్ఘంటీరవప్రాంగణా
సౌరాష్ట్రప్రియశంకరాభరణరాజత్ప్రజ్ఞ కేదారకా
శ్రీరామేశ్వరధీరమధ్యలలిత శ్రీథాభిరామక్రియా. 204

క. పూర్వోత్తర మీమాంసా, పూర్వోత్తరవినుతసమరభూసాహసితా
పూర్వోత్తరసారథిరథ,పూర్వోత్తరరాజమిత్ర భూరిధనాఢ్యా. 205

స్రగ్విణీ. చంద్రకాంతోన్నమత్సౌధయూథక్రమా
చంద్రకాంతోపలాంచద్యశశ్చక్రమా
చంద్రకాంతోపమానస్ముఖాబ్జక్రమా
చంద్రకాంతోత్తమాశ్వస్ఫురద్విక్రమా. 206

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట
భాషాకవిత్వ సామ్రాజ్యధౌరేయ సకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగ
నామాత్యసుధాసముద్రసమున్నిద్రపూర్ణిమాచంద్ర రామమంత్రీంద్రప్రణీతం
బైన దశావతారచరిత్రం బనుమహా ప్రబంధంబునందు సప్తమాశ్వాసము.

౭. శ్రీరామావతారకథ సమాప్తము.

౮. బలరామావతారకథ.

అష్టమాశ్వాసము.

దసఖశౌర్య యాధుని
కాదిమహారాజదాన హాసనతుమధై
ర్యౌదార్యాదికగుణధు
ర్యాదవనము కృష్ణమార్య యధికైశ్వర్యా. 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, శేఖరున కిట్టులను వ్యాసశిష్యమౌని
ధరణివర బలరామావతార మింకను, దెలియఁజెప్పెద వినుమని తెలుపఁదొణఁగె.

చ. మధురమణీయకేళి వనమంజుళవంజులకుంజమంజరీ
మధురసధారలక్ష రమణమానితమానితమానినీమణీ
మధురవచోవిలాసముల మాసరమై సరమైకవాసమై
మధుర యనంగ నొక్కపురి మండితమై మహిమండనంబుగన్. 3

క. అసదృశవితరణలీలా, వసుదేవుఁ డమిత్రమిత్రవనజాతవిభా
వసుదేవుఁ డనఁగ మధురక్షా, వసుదేవుఁడు దనరు యాదవకులోద్వహుఁడై. 4

క. కల రతనికిఁబదునలువురు, కులభార్యలు వారిలోసగుణలౌ భార్యల్
వెలయుదురు వచోజితకో, కిలలై రోహిణియు దేవకియు ననిరువుర్. 5

క. కమలాక్షుఁడు దేవకిస, ప్తమగర్భముఁజేరి పిదపఁదనయోగముచే
విమలంబౌ రోహిణిగ, ర్భమునఁ బ్రవేశించి పుట్టె బలరామాఖ్యన్. 6

తే. గర్భసంకర్షణమున సంకర్షణాఖ్యఁ, గలిగె బలరామునకు నంతఁ గంసభీతి
రోహిణీకాంత నందుని గేహమున వ, సించి పోషింపఁబెరుఁగుచుసీరపాణి. 7

మ. హరియుం దానును గొల్లగుబ్బెతలగేహంబుల్ ప్రవేశించుచుం
బెరుఁగుం బాలును గొల్లలాడుచును గోపీవృత్తవక్షోజముల్
కరజాగ్రంబులఁ జీరుచుం గదిసినం గౌఁగిళ్లఁజొక్కించుచుం
గరమర్థిఁ విహరించు సీరి సఖసంఘంబుల్ ప్రశంసింపఁగన్. 8

క. బృందావనముల నావుల, మందలు మేఁపుచును గోపమాణవకులతో
నెందును బాలక్రీడా, నందంబునఁబొదలు నందనందనుతోడన్. 9

సీ. ఒకనాఁడు బలభద్రుఁ డుత్సాహమునఁదోడిబాలురఁబిల్చి యోబాలురార
మనలోన నెవ్వ రేమాత్రంబు దాఁటఁగా వలతురో కనుఁగొనవలయు హెచ్చు
దాఁటినవారిని దాఁటఁజాలనివారు వహియించి భాండీరవటముదాఁక
నరిగి రావలెనంచు హరికి శ్రీదాముని దక్కినవారికిఁ దగినవారి
తే. యుద్ధులేర్పాటు సేయుచు నున్నచోఁ బ్ర, లంబదైత్యుండు గోపవేషంబుతోడ
వచ్చి వంచనచే సీరివధ మొనర్తు, ననుచు సంకర్షణుని కుద్ది యయ్యెనపుడు. 10

తే. నేరుపున నిట్టులుద్దులు నేరుపఱిచి, రామకృష్ణాదు లొకటఁ శ్రీదామముఖ్యు
లొకట నెలకొనితమతమయురుబలంబు, వెలయఁలంఘించుచుండిరి వేడ్కమీఱ.

క. చిరుబొజ్జగదల జిగిబం, గరుగజ్జెలు మొరయ మద్దికాయలు మెఱయం
బరువెత్తివచ్చి దాఁటెక్, హరి యిరువదినాల్గుయడ్గు లౌరా యనఁగన్. 12

క. హరిపాటిగదాఁటెద నని, పరవున శ్రీదాముఁ డెగిరిపడె ముప్పదిటక్
సరివారలు ముప్పదిరా, యరయఁగ వేయనుచు గొల్లుమని నవ్వంగన్. 13

సీ. సిగఁజుట్టుకొన్న సంపఁగిమొగ్గతాయెతు చేర చేరువతేఁటిబారుఁగదుమ
నొసపరిమొసలివాయొంట్లు జాళ్వాచెక్కునిద్దంపుచెక్కుల నీడఁజూడ
బిగియించికట్టిన మొగిలువన్నియచేల చెఱగులుకటియందు జిందుద్రొక్క
వనమాలికవిశాలవక్షఃస్థలీశాలి బాలికాడోలికాకేళి దెలుప
తే. దూరమునసిల్చి తొడదట్టి తోవవారిఁ
దొలఁగుమని దృష్టిచక్కఁగానిలిపి పిడికి
లించి కరములు గుదియించి కీవిఁగునుకు
పరువునను దాఁటె బలుఁడు తొంబదియడుగులు. 14

తే. ఒకట కుదయాద్రి కస్తాద్రికొక్కబంగ
దాఁటజాలియు గిరుదుగాదాఁటియోడె
దానవుఁడు మీఁద గెలువఁగాఁదలఁచియోడె
గెలువసులభంబె యోటమిగలుగుగాక. 15

సీ. ఎగిరినల్బదినాల్గడుగులు దాఁటగ నొకం డళికింప దాఁటకనెలమి నొకఁడు
దాఁటినలివనుముందటికిమ్రొగ్గ నొకండు మ్రొగ్గక యట మొరంబున నొకండు
గుటికివ్వ లడుగిడ గుటిలోనఁ బడెనొక్కఁ డివ్వలవ్వలదాఁటె నెలమినొకఁడు
పరువిడుచోజాఱుచెఱగుద్రొక్కె నొకండు లివగాదనుచుమరలిచనెనొకఁడు
తే. నడుమఁబిరివట్టి బొమ్ములఁబొడవుభుజము, పొడవుకుత్తుక పొడవునుబూన్కిదప్ప
కుండగుప్పించి రొండొరులుద్దులగుచు, గెలిచెహాలిచేర్వయవ్వలి బలనులోడె.

శా. అంతంగృష్ణుఁడు గేరినవ్వుచును బావా యింక నీకేనుముక్
బంతంబుల్ పలుకంగవంగుమనిదర్పంబొప్ప శ్రీదాముపై

సంతోషం బలరంగ నెక్కి పదముల్ జాడించుచుఁ బల్లెత్రా
డెంతే గైకొని హోయటంచుఁ గదిమెన్ హేలావినోదంబునన్. 17

క. వేడుక గెలిచిన బాలకు, లోడినబాలకుల నెక్కి యుల్లసములు పె
క్కాడుచుఁ బఱవ బ్రలంబుఁడు, తోడనె బలుఁ డావహించి దులదుల నడిచెన్.

తే. దిటము మీఱంగ భాండీరవటము దాఁక, నరిగి యందఱు మరలంగ మరల కసుర
బలునిఁ గొని సనె గుఱిదాఁటి భారమైన, యంతఁ దనరూపు గైకొనె నద్భుతముగ.

సీ. తగిలి కాలినమోడు చిగిరించినటువలెఁ గఱకుజుంజులు వెండ్రుకలు దనప
నగ్నికుండములంచు నతిగోళంబులు గములుగూడు కపతంగములు వ్రాల
వివృతాస్యపాతాళవివరనిస్సరదచ్ఛదారుణాహు లనాఁగ దంష్ట్ర లమర
గగనంబునను వానకాళ్లు జాఱినరీతి నురుతరదీర్ఘబాహువులు దనరఁ

తే. గుంభతటమున సింగంపుఁ గొదమనుంచి, తనువెలుంగక చనుమత్తదంతిలీల
వరనిశాటవిపాటనబలుని బలుని, యంస మెక్కించుకొనిపోయె నసురవిభుఁడు.

క. అవు డాబలుఁడు నిశాచరు, కపటముఁ గని కృష్ణకృష్ణ గ్రక్కునఁ జెపుమా
యిపుడేమి యుపమ వచ్చెన్, విపరీత మటన్న నగుచు వెన్నుం డనియెన్. 21

సీ. గగనాదిసృష్టిగల్గకముందు వెల్గొందు నిర్మలబ్రహ్మంబు నీవకావె
ప్రభవించు వెనక ప్రపంచస్వరూపమై నెగడు విరాణ్మూర్తి నీవకావె
జన్మాదిరహితుఁడై సత్త్వగుణంబు వహించు నారాయణుం డీవకావె
వేయుఫణంబుల విశ్వంభర భరింప నిపుణుఁడౌ ఫణిరాజు నీవకావె

తే. యేను నీవయకాదె నీవేనుగాదె, యవనిరక్షింప నిరువుర మైతిమింత
తలఁపు నిజమూర్తి మానుషత్వంబు నిలుపు, మఱువ నేటికి యన్న నీమహిమలన్న.

క. కడువడి బలుఁడు నిజస్మృతి, బెడిదం బగు కడిమి దనుజుఁ బిడికిటఁ బోడవన్
బోడబోడ నెత్తురు గ్రక్కుచుఁ, బడియెఁ బ్రలంబుండు గోపబాలురు నెలఁగన్. 23

వ. అంత. 24

క. తొలుతన్ రాముఁడనై ఖరు, బొలియించితి నిటులనుచు భూజనములకుం
దెలిపెడుగతి బలరాముఁడు, పొలియించెన్ ఖరుని తాళముల నవనిబడన్. 25

వ. యివ్విధంబున ననేకబాలక్రీడాలోలుండును బ్రలంబధేనుకాసుర విఘాలుండును
నగుచుం గామపాలుం డంత నృశంసుండగు కంసుండు జిఘాంసాక్రూరబుద్ధియై
యక్రూరుచేత ధనుర్యాగావలోకనవ్యాజంబునఁ బిలిపించినఁ గొంచక కాంచనాం
బర సహాయుండై మధుర పురంబున కరిగి. 26

సీ. తొగఱేనిలీలముద్దులు గుల్కు నెమ్మేను వలుదకాటుకకొండవంటిరూపుఁ
బిడికిటికడఁకువో బెగడు నెన్నడుమును బ్రేవులప్రోవైన పెద్దకడుపు
నట్టహాసంబున నడరెడు తెఱనోరుఁ దళుకుగోఱల పేరిదంతయుగము
వెఱకపై గమకించు విక్రమక్రమమును మైమెఱుంగని మదోన్మత్తవృత్తి

తే. దనర హరియును గరిని మార్కొనినకరణిఁ, గంసనభలోన ముష్టికుఁగఠినకులిశ
నఖముఖంబులఁజీరితన్మస్తదళన, గురుయశోమౌక్తికములఁగైకొని యెబలుఁడు.

తే. కృష్ణుచేఁగంసుఁజంపించి యెలమి నుగ్ర, సేనుతద్రాజ్యమున కభిషిక్తుఁజేసి
తల్లులునుదండ్రియును దాము మొల్ల మిగని, యెల్లసంతోషములఁ జెందియుల్లసిలఁగ.

వ. అంతఁ గంసపత్నులును దనపుత్రికలునగున స్తియుఁబ్రాప్తియునను నాస్తిమధ్యలు
ప్రోత్సాహంబు చేసిన సాహవబాహులేయబాహుబలుం డగుజరాసంధుండు
పదునెనిమిదనమాఱు మాఱులేనికడిమి సిరుపదిమూఁడక్షోహిణులంగూడి మధు
రాపురంబు సుట్టుకొనినం గలఁగఁబాఱు యదువృష్ణిభోజాంధకవీరులం జూచి
పురక్షోభంబు గాకుండ నేర్పున రాజసుతులతో జరాసుతుం బరాజితుం జేసెద
నని మురాహిత సహితుండై ఖరారిపురంబు నిర్గమించి దక్షిణాభిముఖుండై య
నేకజనపదవనంబులు దాఁటి సహ్యనగంబున నసహ్యతేజోభిరాము భార్గవరా
ముదర్శించి తదీయకామధేనుపయఃపానపీనబలుఁ లగుచు భార్గవోక్తదుర్గమార్గం
బున ననర్గళప్రమోదంబునం జనిచని. 29

శా. శ్రీమంతంబు శిరోగ్రధామసుషమాసింధూరితద్యోరమా
సీమంతంబు వధూసమేతవిహరత్సిద్ధాదినానామరు
త్సామంతంబు విలోకిదుష్కృతపయోజస్తోమహేమంతమా
గోమంతంబునకేఁగి యబ్బలుఁ డనుంగుందోడుతో నిట్లనున్. 30

సీ. కాంచనమయమౌటఁగనకాద్రియనవచ్చుఁ గలితైకశృంగంబు గాదుగాని
ఖర్జూరమయమౌటఁగైలాసమనవచ్చుఁ బలలాశిచేఁ బెల్లగిలదు కాని
హిమనిధానంబౌట హిమశైల మనవచ్చుఁబడుచుఁజూలని చెప్పఁబడదుగాని
కలితగంధంబౌట మలయంబనఁగవచ్చు జడమరుద్వ్యాప్తిచొప్పడదు గాని

తే. యదిర యేగిరు లెనయింక నమరమిథున, మందహాసనాతితుహినహేమంతదరికి
హరివిలోకవలాయద భ్రాంబుపాయ్యి, మర్త్యనామంతకరికి గోమంతగిరికి. 31

మ. అనివర్ణించుచు నగ్గిరింగలుగు నాయావింత లీక్షించుచుఁ
ఘనతాపింఛమహావనీతమములోఁగం జేతుఁ బాసి యొం
టినిదానొక్కకదంబభూరుహముక్రీనీడ వసించెన్ బలుం
డనురాగంబున నట్టె యప్పు డుదయంబౌ చంద్రు నీక్షించుచున్. 32

ఉ. అంతట నొక్కమందమలయానిల మెంతయుఁ జల్లనై శ్రమం
బంతయు శాంతిగా మలయునప్పుడు మద్యముతావి రాఁగ వి
భ్రాంతమనస్కుఁడై హరి పిపాసఁగదంబమహీజకోటరా
భ్యంతరసీమ నున్న సురఁ బానముజేసెఁ భ్రమత్తచిత్తుఁడై. 33

తే. అంతవారుణి కాంతియు నబ్జసదన, యనఁగ ముప్వురుపువ్వుబోం డ్లతనుభువన
విజయలక్ష్ములో యన రూపవిభ్రమముల, పొచ్చిమచ్చిక హలిఁజేరవచ్చిరపుడు.

సీ. మదిరారసముగబ్బి మాటలతబ్బిబ్బుఁగోదమగుబ్బల యుబ్బునిదుర మబ్బుఁ
దొలఁగుపయ్యెదకప్పు దూసియాడెడుకొప్పు వెడలీడు నెఱికొప్పువిరులయొప్పు
మొదటిలత్తుకకీవి చెదరినకెమ్మోవి జాఱినచెంగావి చీరనీవి
కమ్మ నెమ్మేనిగ్గుకడకేడు బలుసిగ్గుఁ దడఁబాటు నడజగ్గుఁదగ్గుమొగ్గు
తే. వాలుఁగన్నుల కెంపుపైవ్రాలుమంపు, నేలపాటిలనొక్కకెంగేలిమ్రొక్కు
మురువు నెమ్మేనిబిగువుఁగెమ్మోవినగవు, నలర నిట్లనె హాల మోహాలవాల. 35

క. వరుణునిపంపున వచ్చితి, వరు నిను వరియింపఁ గుముద వల్లభునివిభా
వరి యింపుమీఱ మదిలో, వరియించు క్రమంబు మెఱయ వరియింతు నినున్.

క. అనునంతఁ గాంతి శశిక, న్ననుజక్కనివాఁడవౌట నాయకుఁగా ని
న్ననుమతిఁగోరితి నన్నీ, యనుమతి రతిఁదేల్చుమని పటాంచల మలమన్. 37

క. ఆరామచిలుకలందగు, నారామలఁగూడియున్న యారామునితో
శ్రీరామ యనియెఁగుచతట, హారామలకాంతి నగవునందుఁజిగుర్పన్. 38

మ. వినరామాయభిరామవీరల దయన్ వీక్షించి గైకొన్న రీ
తిని నన్నుం గయికొమ్ము దెచ్చితిఁ బయోధిన్ నీలచేలంబులున్
ఘనకోటీరము వజ్రకుండలము సింగారించుకొమ్మన్న మ
న్నన వానిన్ గ్రహియించి యెచ్చినమతిన్ నారీమణిం జేకొనెన్. 39

మ. బలితంపున్ వలిగుబ్బచన్ను మెఱయం బైవ్రాలుబంగారపుం
గళుకుం జెక్కిలిముద్దుఁ బెట్టుకొను సింగారంపుఁ గెమ్మోవి కెం
దలిరుం దేనెలు గ్రోలు సోలు మొనపంటన్ నొక్కు సొక్కున్ ముదా
కులయై తానరగంటఁ గాంతు నురమెక్కున్ హాల ప్రౌఢక్రియన్. 40

సీ. ఉదుటుచన్దోయి మేనొరయదగ్గఱనిల్చుఁ గౌఁగిలించినప్రేమఁ గౌఁగిలించు
మోహంబుమీఱ నెమ్మొగము చెక్కిలిఁ జేర్చుముద్దుఁగొన్నను వేడ్కముద్దుగొనును
దావిచెంగావికెమ్మోవి మోవిని గూర్చుఁ గంటిచేసినఁ దమిఁగంటిసేయు
బంధోచితంబుగాఁ బవళించుఁ బైకొని బడలినఁ బైకొనిబడలజేయుఁ
తే. జిలుగుఁబయ్యెదసురటిచే సేదదేర్చి, వేడ్క మీఱంగఁ గపురంబువిడె మొసంగు
రమణుఁడిటురమ్మనినఁ బునారతికి నొగ్గుఁ, గాంతిహారి మధ్యమధ్య శృంగారములను.

తే. చన్నుఁగవముట్ట నీయదు చిన్నిమోవి, యానఁగానీదు నివిఁ జెయ్యాడనీయ
దటులనయ్యును మిగుల మోహంబువెనిచె, వనజగేహిని ముగ్ధభావమున పతికి.

సీ. ఒకకొమ్మఁ గౌఁగిలించుక వెన్కమెలిగొన్నఁ గేలనిర్వురగుబ్బక్రేవలంటుఁ
జెలుల లోఁదొడఁబిఱుందుల గోరులుంచుచు మురువుతో నొకతె కుముద్దొసంగు
సకియలజఘననాభికలఁ జేయార్చుచు మొనపంటనొకతె కెమ్మోవి నొక్కుఁ
గేలిచే నొకతె సొక్కించి యిర్వుర నంగవిరతంబునం గళల్ జాఱఁజేయు

తే. మధురగంధోత్తమాపానమత్తులగుచుఁ, జిత్తమునసాన యెఱుఁగక మొత్తముగను
హత్తుకొనుబిత్తులుగూడి చిత్తజన్ము, జన్మసాఫల్యకరుఁడు ప్రసన్న వరుఁడు. 43
ఉ. గంధగజేంద్రలీల యెసఁగంగ హలాయుధుఁడానతాంగవు
ష్పంధయనీలవేణికటి చిక్కబొసంగఁగనిల్చి ధేనుకా
బంధధురీణుఁడౌచు నిరుపక్కఁ గాంతలయందు నొక్కసౌ
గంధికగంధి ముద్దుగొనుఁ గ్రమ్మఱనొక్క తెగుబ్బ లంటుచున్. 44
చ. అలసితివంచుఁ బైకొనులతాంగి మిటారముఁ జూచి నవ్వుచున్
వలపునఁదాళలేక యెదవ్రాలెడుబాలికఁ గౌఁగిలించుచున్
జిలిబిలిచెక్కుముద్దుఁగొను చేడియవాతెఱ తేనెలానుచుం
గళలుగరంచి యేలె హలి కాంతల ముప్పుర నొక్కనేర్పునన్. 45
తే. కంతుకేళిక నీరీతిఁగలసిమెలసి, యంత సురతాంతరంబున నలసిసొలసి
యలయికలు దీర్చి తెమ్మెరల్పొలసిబలసి, చెలులు జెలువుఁడు వేడ్కలవెలసిరొలసి.
తే. అంతఁగృష్ణుడు చనుదెంచి యాదవేంద్ర, యదెజరాసంధుఁడరుదెంచెనఖిలరాజ
సైన్యములతోడ నంచునాశైలశిఖర, మెక్కి కనుఁగొనుచుండిరయ్యిరువురపుడు.
మ. శరధి న్నిద్దురవోవుశ్రీహరి శిరస్స్వర్ణకోటీరమున్
విరసుండై కొనిపో విరోచనుపడిన్ వెన్నాడి దైత్యఘ్నుఁడై
గరుడుం డాత్మకఠోరతుండమున దేఁగా నప్డుశ్రీకృష్ణశే
ఖరభాగంబున వ్రాలెఁదన్మకుటమర్కచ్ఛాయ నందంబుగన్. 48
క. హలికిన్ మకుటము మణికం, డలమేచకనిచయచయము నంపసుతునకుం
గలితసువర్ణకిరీటము, గలిగెన్ గిరినిటు లయత్నగౌరవసిద్ధిన్. 49
వ. నగరంబు వెలువడివచ్చిన యదిమొదలుఁగరంబు చలంబునం బ్రలంబారి యెందుఁ బాఱిపోయెదు నాబారింబడితి వింక బాగిలించక యింగిలించిన విడుతునే యనుచుం బారీంద్రంబు వెంబడిం బడు గంధసింధురంబు తెఱంగున జరాసంధ వసుంధరావరాజరాధిరాజన్యుండు కంటకంబు లాడుచు వెంటంబడి యగ్గట్టు చుట్టుముట్టి నేలమట్టంబుగాఁ గొట్టుచు నని బెట్టిదంపు కట్టల్కపుట్ట నక్కట్టిడి దిట్టయై నెట్టుకొని మద్రకళింగచేకితాన బాహ్లికకాశ్మీరగోనర్ద కరూశకింపురుష మాళవభూపాలురఁ బర్వతాపరభాగంబునందు దుర్యోధన దుశ్శాసన కర్ణ వైదర్భ భోజాధిపరుక్మిద్రుపద విందానువింద దంతవక్త్రశతధన్వ విదూరద భూరి శ్రవత్రిగర్తాదు లుత్తరపార్శ్వంబున నులూకకైతవేయైకలవదృఢాక్షక్షత్రధర్మజ యద్రథోత్తమౌజసాల్వకౌరవేయులు పూర్వభాగంబునఁదరదచేదిరాజసహితుం డై దక్షిణభాగంబున విడిసి దుర్గంబులు లగ్గలుపట్టు నగ్గలిక వెగ్గలంబు గటంకం బులు గిరివిటంకంబులు భుజాటంకమ్ములఁ బొంకంబులుగా భేదించియు గదాదం డంబు వేదండోపమగండంబులఁదుండించియుఁబరిఘులవ్రేసియుఁ బట్టసంబులగ్రు

చ్చియు ఖనిత్రంబుల గ్రొచ్చియు నుద్దవిడి నుద్దామకుద్దాలంబులం ద్రవ్వియు
నగ్గుంటి గంటిసేయంజాలక మందరవసుంధరాధరోత్పాటన పరాయణులై నిరా
కృతులగు సురాసురులచందంబునఁ బరానీకినీనిరాకరణప్రవీణపరాక్రమవిరాజిత
ధరాదిరాజన్యులు దురాపంబిద్ధరాధరంబని పరాక్రాంతులైన సురాళించి జరా
సంధుండు గరాలంబిత కరాళశరాసనవరాముక్తకరాళశరాసారంబున ధరాగ్రం
బుఁగప్పియుంబురాణపురుషులగు ఖరాహితమురాభిరాతుల బరాభూతులంజే
యఁజాలక దురాలోచనంబు చేసిన. 50

మ. సరసాభృచ్ఛిఖరానుజన్వకదిదక్షకోపభూపాగ్రణీ
పరితఃప్రజ్వలితానలోజ్జ్వలశిఖాపర్యాకులత్ఖడ్గకా
సరమత్తేభవరాహసింహచమరీశార్దూలముఖ్యాటవీ
చరదుర్వారభయారవాకులితమా శైలంబు వీక్షించుచున్. 51

శా. గోమంతంబున కీయవస్థ మనలంగూడం గదా కల్గినా
హా మేలే యిటువంటిదుర్యశము బాహాశక్తిమీఱఁ నృప
గ్రామంబుల్ మడియింపలేమొ యనిశృంగం బద్రిశృంగస్థమై
యామత్తద్వీపకోటిలో దుముకుచాయం గుప్పునన్ సేనలోన్. 52

క. దుమికిన హాలితో దుమికెం, గమలాత్ముఁడు ముసలనందకప్రముఖములొ
విమలాయుధములుఁదోడనె, సమకూడన్ మింటనుండి జను లరుదందన్. 53

క. ఈరీతి శౌరిసీరియు, ఘోరాయుధపాణు లగుచుఁగ్రూరారిచమూ
వారణహయదారుణరథ, వారణలీలాపరానివారణభంగిన్. 54

క. చరియించుచు బలుఁడుద్ధతిఁ, గరముసలము చేత సమరకరులన్ ఖరులం
బరులం గరులన్ హరులం, బొరలంగాఁజేసెఁగదనభూభాగమునన్. 55

క. దరదుఁడను ధరణిరమణు, ద్విరదుని ముసలమునఁ గూల్చె విబుధారి చమూ
దరదుఁడు సంస్మితనవకుం, డరదుఁడు హలధారి దేవతలు మేలనఁగన్. 56

క. అంతజరాసంధుఁడు దు, ర్దాంతగదాదండతుండదారుణమదమా
దంతావళంబు శేవం, బంతంబునఁ గదిసి కామపాలుని బలికెన్. 57

మ. హలముం గైకొని దున్నగావలయుఁగా కాయోధనక్రీడకుం
బొలయన్ శక్తుఁడవే హలాయుధ రణంబున్ మాని మాభూమిలో
వలఁబాలెక్కుడు దున్నర మ్మటకు గోపాలుండవై తేని సం
బళమిత్తుం బసిఁగావు కావు ప్రతిభూపాలుండ వీ వాజికిన్. 58

చ. హలమున వచ్చుధాన్యముల కప్పటికప్పుడు దంచుకోఁగ రోఁ
కలిఁగయికొంటి వౌర యిటు గామిని గూలికి ధాన్యమెద్ది ప
ల్లెలఁబసిగాచుచున్నఁబనిలే దిఁకఁజక్రము శూర్పధారిగా
ఫలయును నీదుసోదరుఁడు వారిజనాభుఁడు రోహిణీసుతా. 59

వ. అనిన మాగధునకు హలాయుధుం డిట్లనియె. 60

మ. క్షితినాథత్వము లేదుగావునఁ బరక్షేత్రంబులం దున్నిలో
హితధారం బదనిచ్చి రాజమకుటీహీరావళీబీజసం
తతులం జల్లితిఁ గీర్తిసస్యములకై తద్వేళ యుష్మద్రుశా
కృతిపుల్ మొల్వఁగఁ గల్పుతీయుటకునే నేతెంచితిన్ మాగధా. 61

తే. మాగధాధమ బహుధాన్యమర్దనమున, కేను రోఁకలి నైకొంటి నిదినిజంబె
యింకమీఁలోన గట్టిపా ల్లేరుపఱిచి, చెరఁగఁ జక్రంబె చాలదే శ్రీహరికిని. 62

శా. రారా మాగధ మానరా మదము శూత్రం బేదిరా నీకుఁగై
వారంబుల్ సవరింపరా నృపసభన్ వారింపరా నీచమూ
వారంబు ల్బరిసేర ఘోరతరదుర్వారుండరా నేను గ
ర్వారంభంబులు వీడరా యన మదేర్ష్యామర్షదుర్ధర్షుఁ డై. 63

చ. అటునిటుఁబొంచి పొంచి మగధాధిపుఁ డొయ్యన నేటవాటుగాఁ
దటుకున వ్రేసె వేటు దనుదాఁకఁగ నీయకతట్టివైచియ
క్కుటిలు నురంబువైచె యదుకుంజరుఁడందునఁ గొంతనొచ్చియ
ప్పటుబలశాలి సందుగొని పార్శ్వమువేసెఁ దటాలదప్పఁగన్. 64

వ. ఇవ్విధంబున మాగధహలాయుధులు గదారణప్రవీణులై పెక్కువిన్నాణంబులం
బోరుచెడ డస్సిన మాగధువధింప నుద్యోగింప మాగధవైరి వేతెయున్నాఁడు
నీవు ప్రయాసపడవలవ దనినుడువు నాకాశవాణిపలుకుల కులికిపడు జరాసం
ధుం బ్రథమసంగరంబున దశకంధరు దయదలంచిన సింధుబంధనుం డగు రఘు
రాము చందంబునఁ గృపాభిరాముండై బలరాముండు వెడవక పురంబున కరుగు
మని జరాసంధుం బంచి యన్యరాజన్యులం బరాజితులంజేసి విజయలక్ష్మీవిరాజి
తుండై విజయసఖసమన్వితంబుగా ద్వారకాపురమునకరిగి సుఖంబుండె నంత.

మ. ఎలవంకన్ వలవంకఁ జక్రధరుఁడున్ వృష్ణ్యాదులౌ బాంధవుల్
నలువంకన్ మడిఁజంకచేతులిడి నానాభూపతు ల్గొల్వఁగాఁ
దలపంకం నెలవంకఁ గల్గు దొరచందానన్ బ్రభావాఢ్యుఁడై
కొలువయ్యెన్ నలువైహలాయుధుఁడు దళ్కుం గొల్వు కూటంబునన్. 66

తే. అప్పు డొకద్వారపాలకుఁడరుగుదెంచి, స్వామివిన్నప మొకటి యెవ్వఁడొ కాని
పుడమి జనులకు ముమ్మడిపొడవువాఁడు, నివ్వెఱఁగుతోడ వాకిట నిలిచినాఁడు.

క. దనుజుఁడు గాఁడున్నృపాలక, ఘనలక్షణలక్షితుండు గాఁడ మరుండుం
గనుతెప్పపాటుగలఁడా, తనిఁ గని జను లదరిపాటెదరు పురిలోనన్. 68

చ. అదియునుగాక యొక్కధవళాంబుజలోచన వెంటవచ్చి యు
న్నది భువనైకమోహన మహాద్భుతరూపము కల్మి నిందిరా

సుదతియుఁ దప్ప దీధరణిఁ జూడము తాదృశరూపలక్ష్మి యా
త్రిదివములోన నైనఁ గలదే యిఁక దేవరచిత్తమంచనన్. 69

క. ఎవ్వఁడొకో యని మదిలో, నివ్వటిలఁగ సంశయంబు నృపవరుఁ డన్నం
గవ్వడిచెలికాఁ డని యెఱిఁగ, నవ్వుచుఁ గృతపురుషుఁడౌట నాకుం దోఁచెన్. 70

తే. ఎవ్వఁ డైన నేమి యిటకు రావలె నన్నఁ, దోడితెమ్మటన్న వాఁడు పోయి
తోడితేర నతఁడు దుస్సహతనుదీప్తి, హెచ్చఁ గొలువు సేర వచ్చుటయును. 71

క. ప్రత్యుద్యతుఁడై యతనిం, బ్రత్యేకవరాసనంబు పై నిడి యర్చా
కృత్యములు దీర్చి హలధరుఁ, డత్యుత్తమప్రీతి వినతుఁడై యిట్లనియెన్. 72

ఉ. వింటిరె మిమ్ముఁ జూచినను విస్మయ మయ్యెడు నాకు నన్నఁగ
న్గొంటి మహాద్భుతంబు సమకూరెడు మీకును గాలభేద మీ
రెంటికి హేతు వింక వివరించెద నా కథ విన్ము నాకభి
త్కంటకలుంఠనప్రవణకారణజన్మ ఫలా హలాయుధా. 73

సీ. ధర్మంబు నాల్గుపాదంబులఁ జరియించు నేయుగంబునఁ గుం టొకింత లేక
తోడ మాటాడుచుందురు బంధువులఁ బోలి యేయుగంబున నాకనాయకులును
దనసాత్త్వికము దోఁప ధవళాంగుఁడై మించు నేయుగంబునను లక్ష్మీశ్వరుండు
నేవిఘ్నములు లేక యెల్లవాంఛితములు వేయుగంబున ఫలియించుచుండు

తే. నట్టికృతయుగమున కీర్తిహారి యగుచుఁ, బ్రబలు నానర్తమేదినీభర్తసుతుఁడ
శేరు రైవతుఁ డందు నాయూరు లవణ, జలధిలోపల దగుఁ గుశస్థలి యనంగ.

క. అనఁ గృష్ణుఁడు రైవతకా, ఖ్యనగర మదె నీదు పేరఁ గావించినదే
యల సర్వజ్ఞుఁడ వీవెఱుఁ, గనిది గలదె యటుల నౌను గంజదళాక్షా. 75

క. అదియుండె వినుము నాకథ, హృదయాంబుజమధ్యమునను శ్రీహరిమధ్యం
బదిలముగ నిల్పి సలిపితిఁ, బదివేలేఁడులు మహాతపం బతినిష్ఠన్. 76

తే. అంత నైదేండ్ల బాలిక యైపయోధి, కన్నె నాతోడ నున్న రాకన్నె యనుచు
బ్రేమ ముద్దాడుచుండితి రామ నాఁటి, యద్భుతప్రేమ యింతంత యనఁగరాదు.

తే. కడపట మతేమి యిటువంటికన్నె గలుగ, వలయునంచును నాతపఃఫలము గాఁగ
నడిగితిని వెన్కఁ బ్రత్యక్షమైన లక్ష్మి, నటుల దయజేసె నాయమ్మ హర్షమొదవ.

క. తనయుల నూఱ్వురఁ గంటిం, దనుసంభవ యొకతె లేమిఁ దటినీపరిణీ
తనయఁగ వేఁడితిఁ దనయం, దసియఁగ లేకున్నఁ గోటితనయులనైనన్. 79

తే. ఆఁడుపడుచా యటంచు నత్యల్పముగను, మదినెఱుంగక కొందఱాడుదురు గాని
కన్యసామాన్యమే పుత్త్రుఁ గాంచెనేని, నుభయకులములఁ దరియింపనోపుఁ గాదె.

తే. అదివిని చెలంగె మత్సతి యటులుఁగాదె, యల్లుఁడని యాఁడుబిడ్డని యగవుతగవు
లంపకము శుభశోభనమసి యివెల్ల, సంతసముఁ జేయుఁ గన్యకా జనములకును.

క. కొన్నాళ్లకు గర్భిణియై, కన్నియఁగనె సమద్వితీయ కరములు మొగుపం
గన్నజనుల్ శశిరేఖం, గన్నట్టిద్వితీయపోలెఁ గళఁ జెలువొంపన్. 82

తే. చూచువారెల్ల నమ్మక్క చుక్కరీతిఁ, జొక్కమైయున్న దీకన్య చక్కఁదనము
నిక్క మెక్కడలేదని చొక్కిపడఁగ, రేవతీనామ మిడితిఁ బుత్త్రికి మహాత్మా. 83

తే. ఏటఁ బెంచుదానిఁ బూటఁ బెంచెనటంచు, జనులు పల్కు పలుకు సత్యముగను
గన్నతల్లిమిగుల గారాబమునఁ బెంపఁ, బెరిఁగెఁ జైత్రలతిక పెంపుమీఱ. 84

సీ. అచ్చనగండ్లు దోయాలును డాఁగిలిమూఁతలు నాలుగుమూలలాట
గుజగుజరేకులు గుజ్జనగూళ్లును బొమ్మలపెండ్లిండ్లు నమ్మనములు
నత్తగోడలియాట నాలుమగనియాట తాటిచెట్టాట కోలాటములును
బింపిళ్లఁ జెండుగోరింపులు వామనగుంతలు వెన్నెలకుప్పలాది [లఁగూడి

తే. మఱియుఁ బుడికిళ్లు మొదలుగా మనసువచ్చు, నాటలన్నియుఁ దోడితొయ్యలు
పడుచుఁ దనమున వేడుకపడుచు నాడు, ముద్దరాండ్రకు నల్లారుముద్దుగాను.

సీ. అయ్యయ్యయటంచు నెయ్యంబు మీఱఁగాఁ బలుమాఱుపై పక్కఁబడక యుంటఁ
జెల్లె బొమ్మలపెండ్లి చేసెనిందేటికిఁ జేయవైతివె యన్న సిగ్గుపడుట
దాదుల మనవి యత్నమున నాతోఁ దెల్ప నరుదెంచితివి యన్న మఱలిచనుట
యమ్మ యెవ్వారిఁ బెండ్లి యాడెదవే యన్న ముసిముసి నగవుతో మసలుటయును

తే. గరిగరికగాఁగను మనోమఁగలుగుటయును, బ్రేమమీఱంగ వన్నెలు వెట్టుటయును
గురులు గొప్పనఁగూడెడు కొమరువయసుఁ, దెలిపె నానాఁటఁ గన్యకాతిలకమునకు.

వ. ఇవ్విధంబునఁ గన్యకారత్నంబునకు మెఱుఁగుసానయుంబోలి యనన్యాదృశహావ
భావం బగు యౌవనప్రాదుర్భావం బగుటయు స్వయంవరంబు చాటించిన. 87

శా. సప్తద్వీపమహీపశేఖరసుతు ల్సౌందర్యరేఖాన్వితుల్
సప్తార్చిప్రతిమానతేజులు బిడౌజస్స్ఫర్ధిసంపద్భుజుల్
సప్తాశ్వక్షణదాకరాన్వయభవు ల్శౌర్యక్రియాశాంభవుల్
సప్తాంభోధిమణీవిభూషణధరుల్ చనుదెంతు రశ్రాంతమున్. 88

క. చంద్రానన యిందొకరా, జేంద్రకుమారునిని గోర దింతియ కాదా
యింద్రుని మెచ్చదు మఱియా, చంద్రుని మెచ్చదు విలాససంపదకలిమిన్. 89

ఉ. ఓయిగురాకుఁబోఁడి కనవో వినవో యిదియేమి చెల్ల నీ
ప్రాయపుతోయజాక్షు లెదఁబాయ రొకప్పుడు ప్రాణనాథులం
బ్రాయము రిత్తపుత్తురటె పల్కవె నీమదినున్న యట్టియా
నాయకుఁ దెల్పవే త్రిదశనాయకుఁ గోరినఁ దెచ్చికూర్చెదన్. 90

క. అని కన్నతల్లి వేఁడినఁ, జనవున నే వేఁడికొనిన సకులడిగిన వీఁ
డని వ్రీడనొందువకున్నం, దనయకుఁ బతినిశ్చయించుతలఁపు జనించెన్. 91

శా. సన్న్యాసంబునఁగాని మర్త్యులకుఁగాంచన్ రాక త్రైలోక్యమూ
ర్ధన్యంబై తగు బ్రహ్మలోకమున కేతన్మర్త్యదేహంబుతోఁ
గన్యారత్నముతోడ నేఁగి భవనాగ్రక్షోణి సంప్రాప్తసౌ
జన్యుండై మను ద్వారపాలకుఁడు వంచం బోవుచోఁ గొల్వునన్. 92

చ. మిళితగభీరమర్దళధిమింధిమినాదముఁ గిన్నరాంగనా
కులకలతానమానములు ఘుమ్మని వీనుల విందు సేయసం
కులసురసిద్ధసాధ్యమునికుంజరముఖ్యులఁ బ్రోచికొంచు లో
పలికటువోయి సంపడిని బాలిక యెంతయుఁ దత్తఱింపఁగన్. 93

క. ఒక యోరనిలిచి దివిషన్ముకురాస్యల మంజులాస్యములఁ జూచుచుఁ గొం
డొకదడవుండితి నా నృత్యకళావైభవము లెన్నఁ దరమే మనకున్. 94

క. ఎక్కడఁజూచెనో యప్పుడె, వాక్కాంతుఁడు నూచి పిలువ వడిఁజని భక్తిన్
మ్రొక్కి నిలుచున్నఁ గన్నియ, నిక్కడి కేమిటికి దెచ్చి తీవని యడుగన్. 95

శా. ఈయారాజు లటంచుఁ గొందఱికిఁ జేరేర్పాటు గావించి థా
తా యిందేనృపమాళి కిత్తుఁదనుజాతన్ దెల్పుమా కన్యకుం
బ్రేయుం డెవ్వఁ డటన్న నవ్వుచు వచోబింబాధరావల్లభుం
డేయేరాజులు నీవు దెల్పితివో వారెవ్వారు లే రుర్వరన్. 96

తే. నీవువచ్చినవెనుకను క్షోణితలము, కృతయుగంబాది యిరువదియేడుమాఱ్లు
దిరిగె నాలుగుయుగములు దెలియవింత, వింతగాదిది యిదియొకవింత వినుము.

చ. మును పరమిచ్చుటం గలిమిముద్దియ ముద్దులకూఁతురయ్యె గా
వునఁ బెఱవారినేగతి ధవుండుగఁగోరు మురారి సీరియై
తనరెడు ద్వాపరంబునను ద్వారకలో హరి కిమ్ము పొమ్ము చ
య్యన నన వారిజాసనుని యంఘ్రులకున్ నతిచేసి గ్రక్కునన్. 98

వ. సత్యలోకంబు వెడలి తపోలోకంబుదాఁటి జనర్లోకంబు నిర్గమించి మహర్లోకంబు
గమించి నాకలోకసౌభాగ్యంబులు గనుంగొనుచు భువర్లోకంబు డిగ్గి. 99

సీ. తమతమనిత్యకర్మములు గావించుచు నధిపులఁగొల్చు బ్రాహ్మణులఁజూచి
దాయాదిపాళ్లకై తమలోపలనె పోరు నన్నదమ్ముల కలహంబుఁజూచి
పరులకుఁగలుగు సంపదలు జూడఁగలేక మతినీర్ష్య నొందు దుర్మతులఁ జూచి
పతులనొల్లక యన్యసతులఁగోరెడివారిఁ జేరఁగోరెడుకులసతులఁజూచి

తే. హ్రస్వదేహుల బధిరుల నంధకులను, రోగపీడితులను దరిద్రులను లోభ
వంతులను దుఃఖశీలుర వింతగాఁగ, ధరణిజూచుచు మిగుల ఖేదంబు పొడమి.

తే. వెనుకకాళ్లనె దాఁటులు వ్రేయుపాండు,వృషభ మీక్షించి ముందటిరెండుపదము
లెవ్వియన నొప్పి వట్టిన దిందులోనఁ, గుడిపదంబని యతివల్కి జడిసి యేను.

క. వచ్చితి నీద్వారావతి, కిచ్చటఁ గృత యుగముఁ బోలె నింపైనది నీ
వచ్యుతుఁ డవుటం గన్నియఁ, బుచ్చుకొనుము తపముసేయఁ బోయెదనింకన్.

చ. అని సుత నొప్పగించిన హలాయుధుఁ డెంతయుఁ బ్రేమమీఱఁ ద
ద్వనితగళంబుపై హలముపైచి యొకించుక వంచునంతలో
మునుపొడవైన యమ్ముదిత ముద్దుగ వల్లభు నంతమాత్రయై
తనరె విలాసనంపదలు తద్దయుమించె విచిత్రవైఖరిన్. 106

సీ. జలజాక్షినగుమోము చంద్రుఁడు శారదపూర్ణిమాశశిఁ బోలె పొలుపుగాంచె
ముద్దియకమ్మకెమ్మోవిమాణిక్యంబు సానదీరినరీతిఁ జాయలూనెఁ
బద్మాక్షివలిగుబ్బ బంగారుకుండలు మెఱుఁగుఁ బెట్టినశీవి మెఱుఁగుసూపె
నంగనామణిమోహనాంగ హేమశలాక పటికనార్చినరీతి బాగుమీఱె

తే. మఱియు వాసంతవేళఁ గ్రొమ్మావిలీలఁ, దొలకరినివింంచుకేతకీదళము పోల్కి
వింతచెలువున రేవతీకాంత వెలసె, హలధరునియోగమాయామహత్త్వమునను.

వ. అంత గర్గాదిపురోహితు లారేయి వివాహ శుభముహూర్తం బున్నదని విన్న
వించిన నెంతయు సంతసంబున యాదవసార్వభౌముండు పురంబు గైసేయించిన.

సీ. రాజబింబాననల్ రాజవీథులఁజల్లు మలయజోదకముల జలకమాడి
మేలిమిమీఱంగ మేలుకట్టులుగట్టు రమణీయచీనాంబరములుగట్టి
కేవలరమ్యమౌక్తికరంగవల్లి కాతారహారంబులు దనరఁబూని
కమనీయవిపణికా ఘుమఘుమాయత బహుపరిమళంబులు మేన హరువుపఱచి

తే. మానితవితానకుసుమదామములు దాల్చి, ప్రతిగృహద్వారరత్నదర్పణములందు
గాంచుచున్నెడ నాద్వారకాపురంబు, లక్ష్మియొప్పెఁ జతుర్విధాలంకృతులను.

వ. అంతట బలభద్రుండును మంగళతూర్య ఘోషంబులు మొరయ నభ్యంగన
స్నాతుండును జతుర్విధాలంకార సమేతుఁడును నై సమావర్తనాది వైవాహిక
శుభకృత్యంబులు నిర్వర్తించి కల్యాణవేదికాంతరంబున నున్నయెడ. 107

సీ. శిరసుమజ్జనమయి నెఱిగొప్పసవరించి యరవిరి విరవాది సరులుదుఱిమి
వలిపెచెంగావిపావడనిగ్గు లీనంగ జాళువాసరిగంచు చేలఁగట్టి
తిలకంబుదీర్చి చెక్కుల జవాదియలంది గుబ్బచన్దోయిఁ గుంకుమముఁబూసి
కట్టాణిముత్యాలకమ్మలు మొదలుగా నవరత్నమయభూషణములు దాల్చి

తే. నిలువుటద్దంబులోపల నీడఁజూచి, ప్రీడఁ జెలియిచ్చుకపురంపువీడియంపుఁ
గెంపుకెమ్మోవి కొకవింత సొంపునింప, రేవతీకాంత యభినవ శ్రీఁ జెలంగె. 108

తే. రేవతీకాంతఁ దోడ్తెచ్చి రైవతాఖ్య, భూమిపాలుఁడుమధుపర్కపూర్వముగను
రామునకు ధారవోసిన రామకేలు, పట్టెబలరాముఁ డెంతయుఁబ్రమదమునను.

క. అప్పుడు పువ్వులవానలు, దెప్పలుగాఁగురిసె మ్రోఁగె దివిదుందుభులున్
ముప్పిరిగొనుమోదంబున, నొప్పిరి జనులెల్ల నమ్మహోత్సవవేళన్. 110

వ. ఇవ్విధంబున సకలసంభ్రమంబులు గలిగి వెలయు రేవతీబలరాములవివాహమహోత్సవంబు కన్నులపండువుగాఁ జూచి వైవాహికదినచతుష్టయానంతరంబున రామకృష్ణానుజ్ఞాతుండై రైవతకమహీపతి బదరికాశ్రమంబునకుం దపంబు సేయం జనియె నంత. 111

మ. కళుకున్ముత్యపు గచ్చుసౌధముల సింగారంపుఁబూఁదోఁటలన్
జలధిప్రాంతరకాంతసైకతములన్ సౌవర్ణగేహంబులన్
నెలఱాతిన్నెలఁ దూగుటుయ్యెలల మాణిక్యంపుసౌధంబులన్
బలుఁ డారేవతిఁగూడి క్రీడసలిపెన్ భావంబురంజిల్లఁగన్. 112

సీ. అదివింత యిదివింత యని రిత్తచూపుచు సొలపుఁజూపులసారెఁజూడనేర్పెఁ
జెలిమితోఁబయ్యెదచెఱఁగు దెమల్చుచు విడుమంచు నొయ్యన నుడువనేర్పె
నరవింద మందు కొమ్మని కేలు పొడవెత్తి వలిగుబ్బ లురమున నలమనేర్పె
నధరబింబముఁ జురుక్కన నొక్కి కిన్కతో మినుకుఁ జెక్కిలి గోట మీటనేర్పె
తే. సొంపుమీఱంగఁగళలంటి సొక్కనేర్పెఁ, గూడి రతికేళి వేడ్క నోలాడనేర్పెఁ
గూర్మిఁగొసరుచు నంతఁ బైకొనఁగనేర్పె, నెఱతనంబున రమణుఁ డన్నియునుసతికి.

క. కతిపయదినములలోపలఁ, జతురతఁబ్రౌఢత్వమొంది జవ్వని యొకనాఁ
డతిముదమున రైవతక, క్షితిధరమున మెలఁగుచుండి చెలువున కనియెన్. 114

సీ. మును పిందుఁగదళికావనరాజి చెలువొందుఁ బందిటిద్రాక్షలఁబ్రబలెనిప్పు
డీకానలోపల నేఁగాననీకాన నెంతగాఁబలిసెఁ బ్రాణేశకంటె
యమృతోపమానంబు లాదోనయంబువు లనిశంబు మాతండ్రి కడియప్రియము
పొలుపొందె గొజ్జంగి పూఁదేనెకాలువ నీవు దీర్పించితో సిన్న నేఁడు
తే. మొన్నఁజూచిన యటువలె నున్న దపుడె, యింతలోపలెనే యెంత వింతపుట్టె
ననుచుఁ బలుకంగ బెడబెడలైనగంబు, గదల రేవతి ప్రాణేశుఁ గౌఁగిలించె.

చ. వెఱవకు మంచుఁ దేర్చి యదువీరుఁడు నల్లడఁ జూడగట్టురా
పఱగట నిల్చియున్నగము బాహులఁ నూపుచు మంచుగట్టునా
మెఱయు కపీంద్రుఁజూచి తరమే ధరమెత్తఁగ నెవ్వఁ డీవురా
యెఱుఁగవె రామ నన్ వనచరేశ్వరుఁడన్ ద్వివిదుండ శూరుఁడన్. 116

క. తరమే పెకలింపఁగ నీ, గిరియంటివి మునుపు జానకీపతిపనుపన్
శరనిధిగట్టఁగఁ దెచ్చిన, గిరులశిఖర మాత్ర మింతగిరియే యిదియున్. 117

క. నాసఖుఁడగు నరకాసురు, శాసించెను శౌరి గాన శైలముతోని
న్నాసంరంభమున వైచి ము, రాసురరిపుతోడ ముంతు నట ద్వారకయున్. 118

క. అని మాటలాడుచునె యా, ఘనశైలం బగలఁజేయఁ గని హరికినుకం
దనముసలంబున వ్రేసిన, వనచరపతి శిరమువగిలి వసుమతిఁగూలెన్. 119

వ. ఇవ్విధంబున ద్వివిదు వధియించి యెప్పటిలీల బాలికామణిం గూడి కేళీనీరమణి కేళికాలోలుండై విహరించుచు హలామనోహరుం డొకనాఁడు పూర్వానుభూతగోపికలం దలంచి కృష్ణానుమతంబున నందవ్రజంబున కొక్కరుండ చని వందనప్రతివందనాలింగనమృదుభాషణంబుల నందయశోదాశ్రీదామోపనందాదిబంధువులకు సంతసంబు సేయుచు జరాసంధాదిపలాయనంబు నొడువుచుఁ బ్రొద్దు గడుపుచున్న యెడ. 120

సీ. మధుమదాకులహలాయుధవిలోచనలీల నరుణుఁడై యరుణుఁ డస్తాద్రిఁ జేరె
వరుణుండు వారుణీవరున కీవచ్చు చెంగావినా సాంధ్యరాగంబు మెఱసె
హలిహలాకృష్టయై యమునయాగతి నుండు ననురీతి నిండె గాఢాంధకార
మాతమోయమునపై నలరారు దెలికల్వవిరులునాఁ జుక్కలు విరివిఁ గొనియెఁ
తే. గలితనీలాంబరుండునుఁ గామపాలుఁ, డమలవర్ణుండు రేవతీరమణుఁ డగుట
రాముపోలికలోకాభిరాముఁ డగుచు, సోముఁ డుదయించె సురసార్వభౌమదిశను.

తే. పాంథజనములు గొమ్మలప్రాపుఁ గోర, సొరిది నొండొంటి లతకూన లొరఁగిపడఁగ
ధరణిచక్రంబు మిగుల సంతాపమంద, నడరె రేయెండ లప్పు డత్యద్భుతముగ.

వ. అట్టిపండువెన్నెల నయ్యేకకుండలుండు గోపికాపుండరీకనయనల సంకేతంబులఁ గూడుక యమునాతీరంబునకుం జని. 123

సీ. కలికి యీపాదరింటఁ గాదె నీవూరకె కినిసి నాచేత మ్రొక్కించుకొనుట
తెరవ యీద్రాక్షపందిటఁ గాదె నడికిరే యనివచ్చి నీవు నన్నేలికొనుట
మెలఁత యీగుజ్జుమామిడినీడఁ గాదె చిల్కలుపల్కఁ జెలులంచు నులికిపడుట
వనిత యీకదళికావనిఁ గాదె దళవీజనముచే రతాంతరశ్రమ ముడుపుట
తే. దలఁచుకొందువె యీసైకతమునఁ గాదె, నానఁ బైకొనకున్న నోచాన మంచి
దత్తతోఁ జెప్పి కొట్టింతు ననిన జడిసి, నీవు నాకోర్కి దీర్చుట నీలవేణి. 124

క. అని యిష్టాలాపంబుల, వనిఁ దిరుగుచు మద్యపానవాంఛ జనింపన్
వనితామణులుం దానును, గొని యెక్క మదిరారసంబు గుత్తుక మోవన్. 125

సీ. అలవోక తెప్పవేయక చూచుచును తెల్పె భామయొర్తు సురానుభావపటిమఁ
గాంతు నేరము ద్రోచి కౌఁగిలించుచుఁ దెల్పె నాతి యొక్కతె ప్రసన్నాతిశయముఁ
దలయూఁచి చొక్కుచుఁ దలపించె నొకపంకజానన గంధోత్తమానుభవము
పరిహాసబహుళోక్తి ప్రకటించె నట నొక్కకంబుకంఠి యిరాతికౌకలంబు
తే. హసనకుసుమంబు లందంద నెసఁగఁ జేసి, వనిత యొక్కతె మధువైభవంబు సూపెఁ
గన్నుఁగవయందు సాంధ్యరాగంబు మొనయఁ, గాంత యొక్కతె వారుణీగరిమ నెఱపె.

మ. తళుకుంగుబ్బలపైఁటవ్రేయ మని కాంతల్ దూఱ హాలామదా
కులితస్వాంత యొకర్తు వేగజిలుగుంగుచ్ఛెళ్ల కొం గెత్తి గు

బ్బలపైఁగప్పిన బైలు దెల్పుజఘనవాశ్రితంబు వీక్షించి యో
చెలువా సిగ్గరి వౌదువంచు నగియెం జిత్తేశ్వరుం డింపునన్. 127

తే. కోదమగుబ్బల తావికుంకుమముప్రాఁత,విభుఁడు చెంగావిఱవికంచువిడువఁబోవఁ
గొసరుఁజూపులఁదప్పించుకొనుచునొక్క, కలికివెన్నెలఁబైఁటగాఁగప్పుకొనియె.

సీ. ఓయత్త చిలికితి నూరకె నన్నేల కొట్టెద వనియొడ్డుకొనియె నొకతె
మగఁడు వచ్చెనటంచు మచ్చికఁ గట్టుకొం గెడలించి తమిఁ బడుకిచ్చె నొకతె
యొకసురాఘటి నెత్తినుంచి చల్లోచల్ల యంచును వనవీథి కరిగె నొకతె
యెలనాఁగ బలరాముఁ డేలరాఁడాయెనే యని సారెముచ్చట లాడు నొకతె

తే. తోడికోడ లటంచును దోడిచెలిని, దబ్బఱలెతిట్టె నొక్కతె దానిఁ దనదు
కోడలంచును జెక్కిలిగొట్టె నొకతె, మదిరసొక్కిన గోపికామానవతులు. 129

మ. మదిరాపానవిఘూర్ణమాననయనున్ మత్తద్విరేఫాలకున్
వదనాంభోరుహగంధలుబ్ధమధుపవ్యాఘూతలోలద్భుజాం
గదుఁ గర్ణోజ్జ్వలవజ్రకుండలు వలగ్నప్రస్థనీలాంబరున్
మదధామున్ బలరాముఁ జూచి వ్రజభామారత్నము ల్వేడుకన్. 130

మ. తళుకుం జెక్కిలిముద్దుకెంపుజిగినిద్దాకమ్మకెమ్మోవి తే
నెలు నాలింగన మంగనాజనము లెంతేవేడ్కతో నొంద్వారుల్
పలుమాఱుం దగ మార్చికొంచు సుఖయింపన్ వారితోఁగూడి యా
బలభద్రుండును గ్రీడసల్పుచు ననల్పంబైన దర్పంబునన్. 131

ఉ. వారివిహారముం జలుప వాంఛ జనించెను జేరరాఁగదే
వారిజమిత్రపుత్త్రి యనివాకొనిపిల్చిన ఫేనహాసము
ల్మీఱఁగ నెంతలేదనుచు మించి చనన్ యమునాస్రవంతిక
న్నారఁగఁజూచి యల్కను హలాగ్రమునం బెకలించె నత్తటిన్. 132

వ. ఇవ్విధంబున గోధుగ్వధూసవిధంబున నేధమానసమధికక్రోధధనంజయక్వథితన
యనపథుం డగుచు హలాయుధుండు నిర్ణిరోధపాథఃప్రవాహధామనిధితనూ
భవారోధంబు విశ్లథంబుగావించి శతధాప్రవహింపం జేయుసమయంబున. 133

సీ. కోడెజక్కవగబ్బిగుబ్బచన్నులమీఁద దరగపయ్యెదకొంగు పొరలిపడఁగఁ
దమ్మికన్నుల మరందపుబాష్పములు చింద గరువంపుతేఁటిముంగురులు చెదర
జలపక్షిమేఖలాకలకలధ్వనిమించ సైకతజఘనంబు సంచలింప
నబ్జపాదంబుల హంసకంబులు మ్రోయ బెళుకుజేడిసచూపు బిత్తఱింప

తే. నృపబలాకృష్ట పరమృగీనేత్రఁ బోలి
హాలికరాకృష్టవేణియై జలనినాద
నటన మొరయుచు యమునబృందావనంబు
నందుఁ బ్రవహించె వ్యాకులితాత్మ యగుచు. 134

తే. అంత భయమునఁ గాంతయై యమునచేరి, సీరికి వినమ్రయై కటాక్షింపు నన్నుఁ
దగునె కులసతిమార్గంబు తప్పినడువఁ, బరులు నవ్వరె రేవతీప్రాణనాథ. 135

చ. అలుక శమించి నాపయి హలాయుధ తావకలాంగలాగ్రని
ర్దళితవికీర్ణమత్తతటనితంబములన్ నఖరేఖలట్లు నీ
హలముఖరేఖలం గని వయస్యలు బోలుసపత్ను లెల్లఁ బాం
సులవయిశించు నవ్వెదరు శుద్ధపయోజనిభా చలంబునన్. 136

చ. జలనిధి యేమియంచనునొ చయ్యనఁ బోవలెఁ దోడిచేడియల్
నిలువకపోయి రేపగిది నింద గడింతురొ యంచువేఁడినన్
బలుఁడు దయాళుఁడై భువనపావని యేమిటి కింతమాట నీ
చెలువునిఁ జేరుమంచుఁ బనిచెం గని చెంతలవారు మెచ్చఁగన్. 137

తే. కొదమరాయంచ జవరాండ్రగుంపుతోడ, సరసివిహరించు రాజహంసంబుఁబోలి
గోపికాహంసయానలఁగూడియాము,నాంబువులఁ దేలెయదు రాజహంసమపుడు.

క. ఈరీతిఁ గొన్ని దినములు, నారీతిలకములఁ గూడి నందవ్రజసం
చారముల నలరి యంతట, ద్వారావతిఁ జేరెఁ గృష్ణదర్శన రతుఁడై. 139

వ. అంతట. 140

సీ. వలపుమీఱఁగ స్వయంవరమహోత్సవమున లక్షణకన్య బలంబు మెఱసి
కొనివచ్చుసాంబుని గినిసి పట్టుకచున్న కురుకుమారులఁ గని క్రోధమునను
బదఘట్టనల మహీభాగ మట్టిట్టుగా నలసీరి వడిఁ జేరి హాస్తిపురము
ఘనసాలమూలంబునను లాంగలము గ్రుచ్చి పెకలించఁ బెళపెళఁ బెకలి పురము

తే. యమునకై యొడ్డగిల భీతి సాంబుతోడ, లక్షణాకన్య నర్పించి యాక్షణంబె
చేరిమ్రొక్కుసుయోధను చెలిమి మీఱఁ, గౌఁగిటనుజేర్చె రేవతీకాంతుఁడంత.

తే. అవని యెక్కఁడె సాంబుకల్యాణవేళఁ, బెల్లగిలె నట్టిదేవుని పేరివాని
పెండ్లి కొకపట్టణంబైనఁ బెల్లగిలదె, యనుచు భీష్ముఁడునగి యెఁ దాలాంకుఁజూచి.

వ. అంత హాస్తినాపురప్రవేశంబుచేసి సాంబునకు లక్షణకన్య వివాహంబుచేసికొని దుర్యోధనుం డరణంబుగా నొసంగు శతాంగమాతంగతురంగమణిమయభూషణాంబరకోటులఁ గైకొని ద్వారవతి కరుగుదెంచె నిప్పుడు నాహాస్తినాపురంబు యమునానది కొడ్డగిలినట్లె యున్నది బలదేవు భుజాబలంబు సన్నుతింప నెవ్వరి తరం బదియునుంగాక నింకనొక్క విచిత్రంబు వినుము. 143

సీ. ఆలభోజపురమున ననిరుద్ధునకు రుక్మవతిఁ బెండ్లిచేసి తర్వాత రుక్మి
ద్యూతంబు దలపెట్టి యొడ్డిన యొడ్డెల్ల గెలిచి హలాయుధు గేలిచేయఁ
జేనచ్చినట్టిపాచికలు గావున గెల్చె దవివలనని వేతె యక్షములను
గ్రీడించ హలిగెల్చు గెలుపులన్నియు రుక్మి కావనిపలుక నక్కడిజనంబు

తే. వానినేగూడ నాకాశవాణి యపుడు, బలుఁడు గెల్చె నటంచన నలిగి బలుఁడు
రుక్మునష్టాపదంబున రూపణంచి, పరనృపాలురఁ గెలిచె దోర్బలము మెఱయ. 144

మ. జనకక్షోణివిభుండు భక్తుఁ డగుటన్ సౌహార్ద్ర మింపొందఁగాఁ
జని తత్పట్టణవాసియై యతనిచే సంపూజితుండై సుయో
ధనుఁ డచ్చోటికి వచ్చి శిష్యుఁడయి పాదద్వంద్వ సంవాహనం
బొనరింపం దెలిపె న్గదాకదననానోపాయము ల్మక్కువన్. 145

క. కురుపతి శిష్యుం డయ్యున్, హరిపక్షము పాండుపుత్త్రు లనితలఁపుచుఁ దా
నిరుపురఁ గలయక తీర్థా, చరణంబున కరిగె సీరి సమరము వేళన్. 146

వ. అరిగి యశుభతిమిరవిభాకరప్రభాసముదంచితం బగుప్రభాసతీర్థంబునఁ గృతస్నానుండై నిజవిలాససముదితసరస్వతి యగుసరస్వతీతటిని మునింగి గగనరమాకబరీసుమనఃకోరకాయితబిందుసరం బగుబిందుసరంబున నవగాహనంబు చేసి కలుషభూదరవజ్రధరం బగువజ్రతీర్థంబున మజ్జనం బొనర్చి రామాదిభూగామేశతటస్థాపితమాసరయూపం బగుసరయూనది నాడి దురితలతానివారణాసి యగువారాణసిం జేరి యచ్చట. 147

మ. కనియెన్ రాముఁ డభంగమంగళతరంగన్ రంగదంభోధిలం
ఘనసంప్లావితదేవమానవభుజంగన్ జంగమాఘచ్ఛటా
ఘననైకక్షమదివ్యనామశతసంగన్ సంగరాసింధుబిం
బనభశ్చారితరూప మానసుషమాభాగంగ గంగానదిన్. 148

వ. కని వినయభక్తిపూర్వకంబుగా నమస్కరించి. 149

మ. సవరించెన్ యమునాభమాధవు సరస్వత్యాభపద్మోద్భవున్
భవదీయచ్ఛవిశంభు నైక్యమగుటం బ్రత్యక్షమా బ్రహ్మమీ
వె వివేకాఢ్యుఁడు నీయెడం దనువు వే వీడ్కొన్నచో బ్రహ్మాయో
గవిశిష్టాత్ముఁడవోలె ముక్తిఁ గను గంగా సర్వముక్తిప్రదా. 150

వ. అని నుతియించి స్నానదానంబులు చేసి ముముక్షుజనశరణ్యం బగు నైమిశారణ్యంబున కరిగి తన్నుం గని ప్రత్యుత్థానంబు సేయని ప్రతిలోమజాతు సూతు ముసలాఘాతంబున గతజీవితుం జేసి మునిప్రార్థితుండై పురాణార్థవేది పునర్జీవితుంగాఁ గటాక్షించి సవనాంగణకల్పిత మునిజనరక్తపల్వలుండును నిల్వలతనూభవుండు నగు పల్వలు వధియించి మునిజనసంస్తూయమానుం డగుచుఁ బ్రశంసాపదకౌశిక యగు కౌశికం దీర్థమాడి ప్రతిదినకల్పిత విప్రయాగం బగు ప్రయాగంబున కరిగి కృతమజ్జనుండై సంశ్రితాపాశ యగువిపాశను గోకనదశోభాశోణ యగుశోణంబునం గృతమజ్జనుండై తరువిజితమహేంద్రనగం బగు మహేంద్రనగంబున నిశ్చలసమాధిలీలాసమావృతరేణుకాయుని రైణుకేయుని

దర్శించి కృతమజ్జనాగోదావరితివెలయు గోదావరీతీరంబుచేరి కృతస్నావనుండై
వినతశ్రీశైలబిలపౌతాధిష్ఠితం బగుశ్రీశైలంబుదర్శించి వేంకటాచలంబున కరిగి.

సీ. జాతికిరీటపచ్ఛలకిరీటముడాలు ఖంజరీటంబుల పుంజిదెలుప
మకరకుండలమరీచికగండమండలి మండలీనాట్యసంభ్రమముఁ జూప
గరశంఖచక్రము ల్వారచక్రతిమిరవారణచక్రరిపుహితప్రౌఢి మెఱయ
రమణీయపీతాంబరప్రభాడంబర మంబరంబునకు హేమంబు నెఱప

తే. వక్షమునఁ గౌస్తుభంబు శ్రీవత్సతులసి, దామముల కాంతియును సముద్దామలీలఁ
గలసి కుంకుమకస్తూరికల ఘటింప, మెరసి కొలువుండు వేంకటేశ్వరునిఁగాంచి.

సీ. సదయపీఠూచకచ్ఛకలపీఠూవని గనుపట్టు వీరరాఘవునిఁ గొలిచి
త్మాకాంచి యనమించు కాంచీపురంబులో విలసిల్లు వరదరాజులభజించి
యుభయకావేరీమహోజ్జ్వలాశ్రీరంగధాముని శ్రీరంగధాముఁ బొగడి
దక్షిణద్వారకాస్థలరాజమునను గృపాళుఁడౌ రాజగోపాలుఁ జూచి

తే. దర్శనంబున బ్రహ్మహత్యాసువర్ణ, మోషణాదిమహాదోషములు దొలంగఁ
జేయుటకు హేతువౌ రామసేతువునను, మునిఁగిరామేశ్వరునిపదముఁకుమ్రొక్కి.

తే. ముత్యములు పండునదిలోన మునిఁగివంచి,గందవుంగొండయందునగస్త్యమౌని
భర్గు సేవించి కన్యాఖ్య దుర్గగాంచి, భక్తి గోకర్ణనాథునిఁ బ్రణుతి సేసి. 154

తే. అంత మాహిష్మతీపురి కరుగుదెంచి, భక్తి మను దీర్థమాడి ప్రభాసమార్గ
మునను సీరి కురుక్షేత్రమునను గాంచె, యోధమానుల భీమదుర్యోధనులను.

క. కాంచి దయ న్వాలదనివా, రించుచు వినకున్న శ్రీహరిప్రహితుండై
కాంచనమణిమయభవన, ప్రాంచితమగు ద్వారకాపురంబున కరిగెన్. 156

సీ. బలదేవుఁ డొకనాఁడు పద్మాక్షుతోఁగూడ ధర్మనందను సభాస్థలికివచ్చి
యిష్టగోష్ఠిని వసియింప నారదమౌని యరుదెంచి సత్కృతుఁడై వసించి
బకుని హిడింబుఁ గీచకుని జరాసంధు రారాజు గెల్చి విక్రమము మెఱసె
ఘనుఁడు గదాయుద్ధమునను భీముఁడు బలదేవున కొరునకు దిగుడుగాని

తే. యనిన నటులేల హలిసరి పెనఁగలేసె, యనిన భీముని గనుఁగొని కినుకవొడమి
సీరి గదదిక్కుఁజూచినఁ జిత్తమటుల, నైన నాకొర్కె ఫలియించె ననుచులేచి.

క. భీముఁడు గదఁ గైకొనినన్, రాముఁడు గదఁ బూనెఁ గ్రోధరక్తాక్షుండై
యామేటిమగలఁ గనుఁగొని,భూమీశులుమిగుల వెరఁగుఁబొందుచుఁదమలోన్.

సీ. కలహాశి యిప్పు డెక్కడనుండివచ్చె నీయన్యోన్యరణమున కనియె నొకఁడు
గురుఁడుగాఁడే సీరధరుఁ డధికుండన్నఁ దనకేల యీరోస మనియె నొకఁడు
ఇతనిశిష్యుఁడు కురుపతి గెల్వఁడే సీరికిని సరిపోఁడా యనియె నొకఁడు
నదియేటిమాట తాలాంకులోపల సహస్రాంశంబుఁ బోలలేఁ డనియె నొకఁడు

తే. వలదు బలభద్రుతో నేల కలహ మనుచు, బుద్ధిఁ గొలఁదిని సమవర్తిపుత్త్రముఖులు
దెలిపి వినకున్న నూరకె నిలిచి రంత, నురివి బలభీమసేను లొండొరులఁ దాఁకి.

ఉ. ఆర్పుల నట్టహాసముల నబ్జభవాండము పిక్కటిల్లఁగా
దర్పము మీఱఁ బోరుమదదంతులపోల్కి యుగాంతలోకభి
ద్దర్పకవైరిరోషమున దారుణులై యరుణాయతాక్షులై
నేర్పులుమీఱఁ బోరి రతినిష్ఠురమైనగదారణంబునన్. 160

క. తనశిష్యుండైనసుయో, ధను జంపెనటంచు మిగుల దారుణమగు కి
న్కను గొట్టె బలుఁడు భీముని, ననిలసుతుం డతనిగురుఁ డటంచుం గొట్టెన్.

క. బలుగద వెట్టున భీముఁడు, కులిశాహతిఁ గొండఁ బోలి గులగులలగు న
బ్బలుఁ డనిలజుగద వెట్టున, నలరు సరిఁ వింధ్యమట్టు లలుకఁడు కడిమిన్. 162

ఆ. చేరి మూఁడునాళ్లు చేతులు వెడలిన, యంతలోన నలసి యనిలసుతుఁడు
చెదరి యదరి చాలపెదవులు దడుపుచు, స్రుక్కి నాల్గుదెసలు చూడఁదొణఁగె.

క. అప్పుడు విడువక వ్రేసెం, గుప్పున నడునెత్తిపగులఁ గుదిగొని వెడలెం
గప్పెఱ నెత్తురు భీమున, కప్పాండవలోచనముల నశ్రులుతోడన్. 164

సీ. కన్నీళ్లు వఱదలై కాఱఁగాఁ గుంతియు ద్రౌపతి యొకచోటఁ దల్లడిల్ల
మునుపు నేఁ జెప్పిన వినఁడాయెఁ గార్యంబు దప్పెనంచును ధర్మతనయుఁ డడలఁ
జూచి యుపేక్షచేసుక యున్న నాయమా కృష్ణాయటంచుఁ గిరీటి నుడువ
ధౌమ్యాదు లింతక్రోధం బేలశిష్యుపై నంచు నక్కడనుండి యభినుతింపఁ
తే. గినిసి యెవ్వరు చెప్పిన వినక భీముఁ, జంపఁగడఁగెడు యాదవసార్వభౌము
కేలు గదఁ గూడబట్టి శ్రీకృష్ణుఁ డప్పు, డేల వల దన్న కోపంబు చాలునన్న.

క. హరి వాక్యామృతధారం, బరుషరుషానామదావపావకుఁ డాఱం
గరుణించి విడిచె లాంగల, ధరుఁ డనిలకుమారుఁ బాండుతనయులు చెలఁగన్.

క. కళవట్టిపడిన భీముఁడు, దెలిసెఁ హరికరుణ నంత దేవుఁడ నిన్నుం
దెలియక పోరితి నేరము, గలదనఁగా భీము సీరి గౌఁగిటఁ జేర్చెన్. 167

ఉ. పుణ్యము శౌనకాదిమునిపుంజశరణ్యము నైన నైమిశా
రణ్యమునందు నొక్కమఖరాజ మొనర్చెను రేవతీసతీ
మణ్యభిరాముఁడై బలుఁ డమానుషవైభవముల్ జగత్త్రయీ
గణ్యములై తనర్ప జనకామితము ల్దయసేయఁజాలుచున్. 168

తే. సాంగదక్షిణ లొసఁగి యజ్ఞంబుచేసి, యవభృథస్నాన మొనరించె నతివఁగూడి
సకలబంధుజనములతో సంభ్రమమునఁ, గలుషతిమిరహరుండు లాంగలధరుండు.

సీ. ధగధగద్ధగితరత్నకిరీటకాంతులు పదివేల సూర్యబింబములు దెలుప
ధళధళద్వజ్రకుండలకాంతిమండలి గండమండలమున మెండుకొనఁగఁ

జకచకజ్జలదమేచకకటీరపటాంచలము భుజాగ్రమ్మునఁ గొమరుమిగులఁ
గలకలక్వణితకంకణముఖ్యనవరత్నమయభూషణములు నెమ్మెయిఁ దనర్పఁ
తే. బుష్పవర్షంబు సురదుందుభులరవంబు, బ్రహ్మరుద్రాదినిర్జరప్రణుతు లలర
బ్రహ్మరథ మెక్కి రేవతీప్రాణభర్త, ద్వారవతిచేరి పాలించె వైభవమున. 170
క. ఇది బలరామచరిత్రం, బిది దురితలతాలవిత్ర మిది యతిచిత్రం
బిది భక్తియుక్తివినినం, జదివిన జనుఁ డిందునందు సౌఖ్యముఁ జెందున్. 171
క. మును బలునిచరిత దెలిపిన, వెనుకన్ కృష్ణుకథ నీకు వినిపించెదనం
టి నరేంద్రా యిపుడది విను, మని మునిపతి దెలుపఁ దొణఁగె నధిపతితోడన్.

శ్రీ కృష్ణావతారము.

శా. శ్రీమత్కృష్ణవలాహకంబు సుమనశ్శ్రీదాయియై దేవకీ
శ్యామాభ్రంబునఁ బుట్టె శ్రావణమునన్ సద్యోగళత్తాపథా
త్రీమానుష్యముపైఁ గృపామృతము వర్షింపన్ నిజోరఃస్థల
శ్రీమించుం దులకింప నిచ్చ సురభేరీగర్జన ల్మీఱఁగన్. 1
సీ. కమనీయదేవకీగర్భసంభవుఁ డయ్యు రోహిణీసంభవరూఢిగాంచి
దీప్యమానధరావతీర్ణుఁ డయ్యు నభోవతీర్ణవిఖ్యాతిచేఁ దేజరిల్లి
కృష్ణపక్షమున భ్రాజిష్ణుఁడై కలిగియు శుద్ధపక్షమునఁ బ్రసిద్ధిగాంచి
యిందిరాలింగితహృదయుఁ డయ్యును రేవతీనాథసహజనిస్థితి వహించి
తే. చంద్రదశ దెల్ప ముఖము త్రిస్థానభాను,కరణి గనుపట్టు తేజంబు గురుము ఖేచ్ఛ
హేతువై దివ్యకారుణ్యవృష్టి వెలయ, శౌరి దనరారె సూతికాసదనమునను. 2
తే. ఘనమనోరంజక కరంజకప్రవాళ, మంజురుచిబాలుఁ గనుఁగొని మంత్రసాని
సమ్మదముపూని శూర్పానిల మ్మొనర్ప, బొడ్డు గోయఁగఁ జూడ నద్భుతముగాఁగ.
సీ. మొలిచెఁ బొక్కిలిచక్కిఁ దొలుపల్కుఁ గనుప్రోయునలుమోముతమ్మెదగలుగుతమ్మి
పొలిచె మస్తమ్మున భూరిరత్నప్రభాపాళిలాలితకోటిహేళిమౌళి
నిలిచె హస్తంబుల నిఖిలదైతేయభయంకరోదగ్రపంచాయుధములు
వలచె వక్షంబున వైజయంతీదామశోభితతులసీప్రసూనపటలి
తే. మఱియుఁ గంకణకేయూరమకరకుండ,లాదిమణిభూషణములు హేమాంబరములు
చారుతరమైన మేనితేజంబు మీఱి, శౌరి పురుటింటిలోన సాక్షాత్కరించె. 4

తే. అప్పుడాశ్చర్యమును మోద మతిభయంబు, వెనుకొనఁగ మంత్రసాని వేవేగవచ్చి
యచలికడను నమోనమోయనుచుఁ గాంచి, యున్న వసుదేవుఁ గన్గొనియుల్లమలర.

సీ. వెడఁదకన్నులవాఁడు నెడఁదమానికెపుటా వెడఁదకన్నులమిన్న నిడినవాఁడు
నీలకాయమువాఁడు నిద్దంపుతళుకుల్కు నీలకాయము వెల్లు మేలువాఁడు
కేలిచక్రమువాఁడు కితవులమన్నించు కేళిచక్రముఁ ద్రోవఁ జాలువాఁడు
వన్నెమించినవాఁడు చిన్నంపు పదియారు వన్నెమించిన వల్లెవాటువాఁడు

తే. దేవదేవుఁడు దేవకీదేవిగర్భ, జలధి జనియించె సంపూర్ణచంద్రులీల
నేమి తపమాచరించితో యీవు పూర్వ, మునను వసుదేవపాలితభూమిదేవ.

క. అని తెలిపిన వసుదేవుఁడు, విని రోదవల దనుచు ననుచు వేడుకతోడం
జని లక్ష్మీవిభుఁ గన్గొని, కనుఁగవ నానందబాష్పకణములు దొరుగన్. 7

చతుష్కందము. శ్రీవాసుదేవప్రియసద్భావా వేదాంతవాదఫలితామోదా
సేవింతు నిన్ను మునికృత, సేవా శ్రితసుప్రసాద శ్రితబహుభేదా. 8

క. పటుమతి ననుమానోక్తిఁ, ఘటియింతు "జగత్సకర్తృకం కార్యత్వాత్
ఘటవత్" ని తాదృశునిను, నిటువలెఁ గాంచితిమి చిత్ర మేమనవచ్చున్. 9

తే. అనిపొగడ శౌరిదయమీఱియాదివృత్త, మంతయును దెల్పి భావివృత్తాంతములును
దెలిపి యెప్పటిబాలునిచెలువుగులుక, శయమునను బూనె వటపత్రశాయితండ్రి.

క. విడికెంపుపడగగొడుగులు, కడువేడుక శేషుఁ డూనఁ గాళిందియు గా
ల్నడగాఁగ నరిగి నందుని, పడఁతుకకడ కొడుకునుంచి పడుచును దెచ్చెన్. 11

తే. తెచ్చి కంసునికొసఁగ నుద్వృత్తి నెగుర, వ్రేసి యసిపూన నద్దేవి మింటనిలిచి
వేతెయున్నాఁడునీవైరి వెట్టియనుచుఁ, జనియెనటపల్లెలో మహోత్సవము చెల్లె.

సీ. దళపుష్పఫలసమాకులకోకిలఖిళింపకీరంబు లగుచు శృంగారవనులు
కలహంసికాదత్తకమలనాళమరాళజాలంబు లగుచుఁ గాసారములును
గలశాబ్ధికల్లోలకల్పనోత్కటక్షీరతీరంబులై నైచికీకులములు
నిరతిశయానందనిర్నిద్రమానసాబ్జముల నాబాలగోపాలజనము

తే. ఒలరె వింతగు మాధవోదయమునందు, సప్తకులపర్వతంబులు సౌరధేను
లక్షణోజ్జ్వలధేనుస్వలక్ష నొసఁగె, ధరణిసురులకు నందుఁ డౌదార్యమునను.

తే. అభినవగుణైకసామగ్రి నుభయవలయ, శోదయై మించునట్టియశోద యంత
భువనపోషణుఁబోషించెఁ బుత్త్రమమత, సర్వసముఁడును మాతృవత్సలతఁదనరె.

తే. మేదినీనాథ నెలలు తొమ్మిదియు మోసి, కన్న దేవకి యటులుండ కడకు నంద
భామినికిఁ గల్గె శ్రీకృష్ణబాలలీల, కన్నులారంగఁజూడ భాగ్యంబుగాదె. 15

ఉ. జోలలువాడఁగా మిగుల సొంపగుపున్నమచందమామనుం
జోలినకృష్ణుముద్దుమొగముం బలుమారును ముద్దులాడఁగా

లాలనమించుజిట్టకములం గనుదోయి చెలంగిచూడఁగాఁ
దాలిమి నేమి నోఁచిరొకొ తల్లియుఁ దండ్రియుఁ దొంటిపుట్టునన్. 16

తే. కంసుపంపునఁబూతనకామరూప, యగుచుజనుబాలువిషమీయనమృతమొసఁగె
వైరులందును దయగలవాఁడు కృష్ణుఁ, డాశ్రితులపట్ల నీకవేఱె యడుగనేల.

తే. బండిఁబడఁదన్నెఁ దొడలపైఁ బండి పర్వ, తల్లికి ఘటించె సురగాలి తృళ్లడంచెఁ
జన్నుగుడుచుచుఁ దల్లికి సకలజగము, లాస్యమునఁజూపె శౌరి మహాద్భుతముగ.

తే. అస్తిభాతిప్రియాత్మకమైన బ్రహ్మ, మాకృతివహింపఁజూచి కృష్ణాఖ్యయిడియె
గర్గమౌనీంద్రుఁడాగమక్రమము మెఱయ, నందునకుదన్మహత్త్వమంతయును దెలిపి.

సీ. సిగను జుట్టినతావి చెంగల్వలరవీడఁ గొనరావిరేక ముంగురుల నాడ
నపరంజిమద్దికాయలు చెక్కుల నటింపఁ గమ్మకస్తురితిలకము రహింపఁ
బంచరత్నమ్ముల పంచాయుధమమించఁ దళుకుముంగామురంబులు సలింప
గంటలమొలకట్టు ఘణఘణధ్వనిసేయ నందెలు ఘలుఘల్లు మనుచు మ్రోయ

తే. నబ్బె గాలిడి యొకపాణి యవనినూఁది, యన్యకరమున నవనీత మవధరించి
బాల్యమునఁ గ్రీడసల్పు గోపాలకృష్ణు, చెలువు వర్ణింపఁ దరమె యాశివునికైన.

ఆ. సగమురాత్రివేళ జనియింపఁగానేమొ, జారచోరలీల మీఱె శౌరి
విశ్వవిభునికేల వేళానుసరణంబు, లవియు నొకవినోద మయ్యెఁగాక. 21

క. నందునియింటను రాధ య, నందగునొకకన్య జవ్వనంబునఁ దనరుం
గెందలిరాకుజిరాదొర, పందెము గెలుపింపఁజాలు బాగులుమెఱయన్. 22

గూఢచతుర్థిసీసము.

కలికిచూపును గుచంబులు మోవి మోమును గమలారిబింబవిభ్రమము గాంచి
రమణికొప్పును మధ్యమము దృష్టి నూఁగారు వరుసనీలాభ్రాళి గరిమఁ బూని
మొలనాఁగచెవులుపల్కులు కరంబులు మెడ నవసితాబ్జస్ఫూర్తి నవఘళించి
మగువనాసిక నితంబము నఖంబులు మేను స్వర్ణాచలాభాతిశయము గడచి

తే. రతికిఁ గుచఫలరత్నదర్పణతమోణు, కాండశైవాలశష్కులికాశుకీకి
సలయపాళీతిలకుసుమసైకతాచ్ఛ, కుందకోరకతిలకలఁ గుందుపఱుచు. 23

క. వల్లభునిఁ బ్రోచురతిగతి, నెల్లప్పుడు బొమ్ముడించ కెంతయుఁ దమి న
వ్పల్లవమృదుపదపెనుపఁగఁ, గల్లరికృష్ణుండు దానిఁ గని మదిసొక్కెన్. 24

సీ. తొడలపైనుంచి యుగ్గిడువేళఁ జికిలిపెందొడలసం దొయ్యనఁ బుడికిచూచు
వేడుక విందులు విందు లంచును బిల్వఁ గదిసి పయ్యెదజార్చి కౌఁగిలించు
నునుముద్దుఁ బెట్టుమంచును వేఁడుకొనఁ గొటికొనఁ జెక్కుమీటిచుంబనమొనర్చు
ముదముతో నెత్తుక మోవిముద్దాడినఁ జక్కెరకెమ్మోవి చప్పరించుఁ

తే. బట్టుకొనిలేచుగతి నీడ్చుఁగుట్టుకొంగు, తొలఁగి జఘనంబుగనుపింపఁగెలసినవ్వు
నెన్నిమాయలు నేర్చెనే చిన్నికృష్ణుఁ, డనుచు దనుఁబెంచురాధముద్దాడ శౌరి.

ఉ. ఎవ్వరుపట్టిన న్నిలువఁ డెంతయుఁ గృష్ణుఁడు పోరు పెట్టెడిన్
జవ్వని యెత్తుకొమ్ము పనిచాలు నటంచు యశోద పిల్వఁగా
నవ్వుచు రాధ యెత్తుకొనిన న్నగుఁ గృష్ణుఁడు నొద్దివారలుం
దవ్వులవారు నిద్దఱకు ద్వంద్వ మటందురు వారలుబ్బఁగన్. 26

తే. చిన్నికృష్ణుని దినము నైసేయ వెన్న, ముద్ద పెట్టఁగ నెత్తుక ముద్దులాడఁ
గాని వేఱొక పనిసేయఁ గానరాదు, రాధికాదేవి మిగుల గారాబమునను. 27

తే. అంత నైదేండ్లప్రాయంబునందె శౌరి, తోడిబాలురతోఁ గూడి వేడుకలర
గొల్లయిండ్లను వెన్నలు కొల్లలాడు, గొల్ల లాడుకటూక్తికిఁ గొంకులేక. 28

సీ. వెన్నఁ బెట్టెద మేది విద్దెమన్నను గోపరమణులయొద్ద విద్దెములు సల్పు
నొకయింత నేమఱియున్నఁ గవ్వముదీసి పక్కన భాండము బగులఁగొట్టు
నది యేమిరా కృష్ణ యనిన నేమియులేదు చేతప్పి పడెనంచుఁ జెలఁగినవ్వుఁ
బట్టుకోవచ్చిన బ్రహ్మాదులైనను బట్టనేర్తురె యంచుఁ బరువులెత్తు
తే. భామయొక్కతె వెన్నంటిపట్టుకొనిన, మోముద్రిప్పిచుఱుక్కునమోవినొక్కు
నమ్మనేఁ జెల్ల నెంతకాయకుఁ డటంచు, తరుణి విడిచిన విడువక దాఁ బెనంగు.

క. లోలయగు లోలలోచన, వాలుంజనుదోయిఁ గేల వడిఁ బట్టుక ను
య్యాలో జంపాలో యని, వ్రేలుం గృష్ణుండు సఖులు వికవికనవ్వన్. 30

మ. కినుకన్ వ్రేఁతలువచ్చి కొల్లలిడెయెం గృష్ణుండు పాల్వెన్నలం
చనినం గోపముతో యశోద యది యేరా కృష్ణ వ్రేపల్లెలో
నను బాల్వెన్నలుఁ గొల్లవెట్టితని యన్నం దల్లి లేదే తమిం
డ్ల నెయుండే ననుఁ జూడఁ బంపఁ జెలినట్ల న్నిండియుండు న్వడిన్. 31

చ. పనివడి దొంగిలించుతఱిఁ బట్టుక కృష్ణుని దొంగసిక్కె ర
మ్మని యొకప్రోఢ చేడియల నందఱిఁ గూడుక తల్లియొద్దనుం
చినతఱి దత్తనూభవుని చెల్వముఁ గైకొన నీకుమారు దం
డన మొనరింప మేముచలెనా యన సిగ్గునఁ బోదురందురన్. 32

సీ. జనయిత్రి రోటఁగట్టిన నర్జునంబులఁ బడద్రోసె నర్జునప్రాయముగను
బృందావనంబునఁ బృథుశక్తి దగ ధేనుబృందావనము సేసెఁ బ్రేమదనర
బకునిరోషారుణాంబకుని చంచులు రెండు చించి చెండాడె విచిత్రముగను
వత్సరూపకుఁడైన వత్సదైత్యుని బట్టి వత్సంబుపగులఁగా వైచిచంపె
తే. బాలగోపాలకబళసంప్రాసితాఘు, నఘు విదారించె గహనమధ్యంబునందుఁ
బద్మలోచనుఁ డైదేండ్లప్రాయమునను, భక్తలోకైకరక్షణప్రౌఢి మెఱసి. 33

వ. అంత నొక్కనాఁడు. 34

ఉ. వెన్నునబర్హిబర్హమును వేత్రముఁ గేలఁ గటీతటిం బదా
ర్వన్నెపటంబు దట్టిపొరవాంశికనాళముఁ బైఁడికొమ్ము ద

ధ్యన్న కరంబు గల్గి చెలువొందుచు గోపకబాలయుక్తుఁడై
వెన్నుఁడు ధేనుబృందముల వెంటఁ జరింపఁగఁ జూచి నివ్వెఱన్. 35

తే. జలజగర్భుండు గోపవత్సముల డాఁప, భక్తవత్సలుఁ డట్టిరూపముల నొక్క-
వత్సరంబును మెలఁగ శ్రీవత్సవక్షుఁ, గాంచి వెరగంది మ్రొక్కి నుతించె నిట్లు.

సీ. మహనీయతతపుష్పమాలికాంచితచంచరీకపక్షసపక్షకాకపక్ష
చిత్రేంద్రచాపరోచిస్సాంద్రచంద్రికాంచితకరాదికలాపకృతకలాప
బాలభానుప్రభాజాలకల్పనశీలకటివిలోలవిశాలకనకచేల
వేత్రదండవిషాణవేణుదధ్యన్నప్రశస్తపంకజశస్తచారుహస్త

తే. నందనందన శాశ్వతానందభక్త, నందనద్రుమసనకసనందనాది
ముక్తజననందదాకార యుక్తిదూర, నందకకరాబ్జ నినుఁగొల్తు నన్నుఁబ్రోవు.

తే. ఏను నీమాయఁ దెలియఁగా నెంతవాఁడ
మోహినీరూపమున శంభుమోహితాత్ముఁ
జేయవే మున్ను ననుదయచేయుమయ్య
సంతతాక్షయ్య శేషభుజంగశయ్య. 38

తే. జనకుఁడవునీవు గోపవత్సలుఁడ వౌట, నేను నటువలెనైతి నేఁ డింతెగాక
లేదు నేరంబు నామీఁద లేశమైన, ననుచుఁ జతురోక్తివినుతించియజుఁడుచనియె.

వ. ఇట్లు భక్తవత్సలుండు వత్సగోపాలబాలకుల మరలించి మఱియుఁ బెక్కువినో 40
దంబులఁ జరియించుచుండె నంత.

క. ఏడేనిమిదివత్సరముల, వాఁడై కృష్ణుండు కొన్నివగలఁ జరించె
న్వేడుకతోఁ గాయకపుం, జాడలు విడువకనె గోపసహితుం డగుచున్. 41

సీ. నాబంతి దాఁచుకొన్నను నేను విడుతునే యనియొక్కచెలి గుబ్బలంటిచూచుఁ
జెలువ యేకాంతంబు చెప్పెద రమ్మంచుఁ జెవియొగ్గినను గవకిపలు గొఱుగుఁ
బడఁతియీముడి నేమి ముడిచితేయే దేది విడుమంచుననుపోఁకముడికిఁబెనఁగుఁ
గాల్దాఁకి మ్రొగ్గునంగనకు ముందై పుత్త్రు గనుఁగొమ్మనుచు నెత్తి కౌఁగిలించు

తే. నొడలెఱుంగక నిదురించు సుదితొడలఁ, గుచ్చులదెరల్చియత్తనుదెచ్చిచూపు
నేమిచేసెద రిద్దతే యిం దటంచు, దంపతుల వేఁడు హరి దంటతనము మెరసి.

చ. రమణి యొకర్తె యొంటి మధురాపురికిం బెరుఁగమ్మఁబోవుచో
సమయము గాచి పోఁకముడిజార్చిన జాఱెడుచీరగట్టఁగా
నమరిక లేక కుండ విడ కత్తభయంబున దించుమంచు న
క్కమలదళాక్షి వేఁడుకొనఁ గల్లరిచేష్టలు చేయుచున్న గున్. 43

సీ. క్షోణీశ యంత యశోదతోఁబుట్టిన కుంభకుం డనియెడిఘోషభర్త
మిథిలాపురమ్ము చెంత కోటిసంపదలచేఁ దనరంగ నతనిమందను నికాటు

లేడ్వురు మదమత్తవృషమూర్తులై చొచ్చి యనిశంబు బాధింప నతఁడు వీనిఁ
జంపినవారికిఁ జక్కనినాకన్య భక్తినిచ్చెదనంచుఁ బ్రతినసేయ
తే. శౌరి యటకేగి వృషముల సంహరించి, భువనమోహిని నీలను స్వవశఁజేసి
తత్సహోదరు శ్రీదాముఁ దనకుమిత్త్రుఁ, గాఁగఁగైకొనివచ్చెనుత్కంఠ హెచ్చ.
క. ఆనీలాకన్య యశో, దానందులపట్ల నెల్లఁ దగుభయభక్తు
ల్పూనుచు రాధాచంద్రని, భాననతోఁ జెలిమి సలుపు నప్పయటంచున్. 45
వ. అంతఁ గ్రమక్రమంబున. 46
సీ. మొనలుచూపెడి పినపినమొల్క చనుదోయి యలఁతిపయ్యంటకు నాససేయఁ
గొంకున తెప్పలాఁగుచుఁ జూచుచూపులు మిసిమికన్గొలకుల దుసికిలంగఁ
జిగురాకుపోలిక జిగిఁజూపువాతెఱఁ జిన్నిలేనవ్వులు చెంగలింప
నొక్కింతబటువైన యుదుటుఁ దెల్పెడి శ్రోణితటి పటంబునకు నెత్తగము నెఱపఁ
తే. బొన్నపొక్కిలి లోఁతైన సన్నమైన, నడుము బిగిఁజూపునునుబొఁకముడికిలోఁగ
శాకబీజాలివలె నారు చంద మొంద, నీల నవయౌవనంబున నెగడెఁ జాల. 47
క. మదవృషభంబులఁ గూలిచి, సుదతీమణిఁ దెచ్చునపుడు చూడఁగ వారికిం
బదుమూఁడేడులు గావునఁ, బొదలుం జవ్వనము భువనమోహనలీలన్. 48
సీ. కలికిసింగారంపు మొలకలో యన ముఖాబ్జమున నూనూఁగుమీసములుదనరఁ
గెంపులగెల్చిన కీర్తియోయన గావిమోవిపైఁ జిఱునవ్వు ముద్దుగులుక
సంతతగోపికాస్తనఘట్టనంబున గడుసయ్యెనాఁగ వక్షంబు మెఱయఁ
గలభహస్తోపమోరులఁబోలి యాజానులంబిరైయె బాహుయుగ్మంబు వెలయ
తే. జవ్వనంబున గోపాలచక్రవర్తి, నిండుపున్నమచందురు గండుమిగిలి
కన్నుఁదొగలకు విందయియన్నుఁ దెనుల, మనసు నెలఱాలఁగరగించివమతనించె.
ఆ. పిన్ననాఁటనుండి కన్నులకింపయి, యున్న రాధమీఁదఁ గన్నువేసి
యున్నవాఁడు గాన వెన్నుఁడాప్రాయంపుఁ, గన్నెపొందుఁగోరి సన్నసేయు.
సీ. ఫలపుష్పములు దెచ్చి పట్టుమంచును బైఁట సించుచో గుబ్బఁదాఁకించుఁ గేల
నిక్కట్టుత్రోవల నెదురైన నొదుఁగక యొయ్యారిమేను మే నొరయ నేగుఁ
జీఁకటిలోఁ గన్నఁ జెలియ నాపైదయ లేదటే యని కౌఁగిలింపఁ దివురు
సఖులతో రతిరహస్యములు ప్రసంగించు నెలగాఁగవినఁగఁ దా నెఱుఁగనట్ల
తే. చిలుకసాంబ్రాణి తేజివజీరుఁ గేరు, కమ్మనెమ్మేన వగవగ సొమ్ములూని
యెమ్మెమెరయించు శ్రీకృష్ణుఁ డెల్లవేళ, రాధలంకించుకొనెడి యారాటమునను.
క. శౌరి కడుఁ బ్రేమనిటువలెఁ, జేరికసేయంగ సిగ్గు చిత్తము గరఁగ
మారుఁడు పొడుపొడుమని యొ, య్యారంబున వెడలె నంత ననురాగమునన్.
క. కిలికించితవతి కృష్ణుం, దిలకించఁగసాగె సాగెఁ దీరగుగుబ్బల్
పులకించఁ గళుకుఁ జెక్కుల, గులకించుక చెమటజాఱఁ గోర్కులుమీఱన్. 53

సీ. పనిలేనిపసిఁబూని పైఁడియందియ ఘల్లుఘల్లనఁ గృష్ణుచెంగట నటించుఁ
దనపైఁటయతనిఁ దాఁకిన గిఱుక్కునమొగం బోరయైచూచు సిగ్గొలయు చూడ్కి
నేఁజెల్లనమ్మ వానికి నెట్లుదోఁచునో చెఱఁగుదాఁకె నటంచుఁ జెలికిఁ దెలుపు
నెటులదోఁచిన మంచిదే యన్నఁజాలును పొమ్మంచుఁ గెంగేలఁ దమ్మివైచు
తే. నాననమువంచు బొటవ్రేలనవనివ్రాయు, వేఁడినిట్టూర్పువుచ్చు నావెతయెఱుంగ
వింతెగదెయంచుననఁబోవునంతలోన, గ్రుక్కుమక్కువఁజొక్కియక్కువలయాక్షి.

మ. నునుపయ్యంటచెఱంగు జాఱ హరి కన్నుం గోనలం జూచినం
గినుకన్ వాతెఱ పంట నొక్కుచును జంకించున్ మృగాంకాస్య గ్ర
క్కునలేదంచును శౌరికన్నులను మ్రొక్కున్ రాధ కెమ్మోవిపై
నెనయించుం దరహాసచంద్రికల శ్రీకృష్ణుండు హర్షింపఁగన్. 55

మ. కనుఁగోకృష్ణు నెఱుంగనట్లు సకియం గౌఁగింటికిం దార్చుచుం
బెనగున్నాపయి బత్తిలేదనుచుఁ గోపించున్ బలాయేలనే
యనుచు స్నివ్వెఱపాటుతోడ నది తన్నెట్టోవిలోకింపఁ బ
క్కుననవ్వున్ వలిచన్నుదోయి గులుకం గౌఁదీగెజవ్వాడఁగన్. 56

ఉ. కొప్పునజాజులున్ బిగువుగుబ్బల కుంకుమ తేనె మోవిపైఁ
గప్పురపీడియంబు జిగికస్తురిబొట్టును నిచ్చుచల్వముం
జొప్పడ వారకాంతవలెఁ జూడ్కికి విందొనరించెఁ గాని యొ
క్కప్పుడు మైలదోఁప నడయాడదు రాధ ముకుందు ముందటన్. 57

సీ. దోర్మూలములుగాంచుఁ దొలఁగించుఁబయ్యెద నాభిగన్గొన వితానాఁబూను
మురువుతోఁగెమ్మోవి విఱుచుచుఱుక్కునునుదుటుగుబ్బలు నిక్కనొడలువిఱుచు
మెలఁతమైనొరగు నేమోచూచి పక్కున నగుఁ బాలుముద్దాడు నన్నుఁజూడు
మనునొక్కవ్యాజంబునను జెంతఁజేరు జెక్కులచెమ్మవోమీటుఁ గొప్పునిముఱఁ
తే. గటితటంబంటిసొలయుఁ గ్రేఁగంటఁజూచుఁ, బంతమీఁడేరెనా యని పైని విరులు
వైచుఁ గనుసన్నఁబిలుచు రావాయటంచుఁ, జిలుకపైనిడి కెలయునచ్చిగురుఁబోణి.

క. అలచెలువ వలపుసొలపులు, దిలకించుచుఁ జెలఁగి బళిర తేరకుడక్కన్
వలకారిచిలుక యని చం, కలు దాటించుచును శౌరి కడునిర్భయుఁడై. 59

సీ. మగువ నీవ్రేలికి మట్టాయెనా యని కడవ్రేలుఁబట్టు నుంగరము వెట్టు
నిదిలెస్స యనుచుఁ జాలిండ్లమీఁదికిఁ బాణికష్టముల్సాఁచు హారములువైచుఁ
జెలిచూడవేయని చెంగల్వమొగ్గ యిందని వేఁడియిచ్చు కర్ణమున నుంచుఁ
గుంకుమ యలఁదుచు గోటనితంబంబు కడ విదలించుఁ బక్కునహసించు
తే. గురుజనంబులు నెడగల్గి తిరుగువేళ, శౌరి రాధను జేరి రాజసముమీఱ
సామిటాధిరియునతనిమాయలకులొంగి, యుండెఁ గావునఁ జెలరేఁగుచుండెనపుడు.

క. వనితామణి యిటువలె న, వ్వనజదళాక్షునకుఁ జాల వలచి మనంబా
ఘనవర్ణుచెంతఁ దనువుం, బసిపాటలుమాని మెలఁగు భవనములోనన్. 61

సీ. ఒంటిపాటునఁ గౌఁగిలొసఁగుఁ దత్తఱముతో నంతలోపల మళ్లీ నలుకుఁదైన
నేమైనఁజూచుచు నెఱుఁగనిరీతిని మాఱుమోమునఁ జెంతఁజేరి నిలచుఁ
గట్టుకొం గెడలించి గట్టునల్లల్లన గంభీరనాభి క్రేగంటఁ జూడఁ
జెలియరావే యని చెయివేయుఁ జీఁకటిగాంచి నీవాయంచుఁ గడకుఁబోవు

తే. నెదురెదుర చూచు మందల కేగియున్న, నేలతావైతివని దూఱునాళిఁజూచి
యతనిపల్కులె చెవియొగ్గి యాలకించు, వలపునను రాధ కృష్ణునివలకుఁ దగిలి.

తే. మాధవుఁడు రాధ నీరీతి మరులుకొల్పి, మఱియు గొల్లమిటారుల మరులుకొల్ప
నారజపువన్నెఁ బెట్టుచు ననుదినంబు, వీథిలోపల విహరించు వేడ్కమీఱ. 63

చ. మునిమునిచీఁకటి న్నడువ ముంగిటవాఁకిట నైన నొంటిపా
టున నడయాడు జవ్వనుల డొంకక పయ్యెదజాఱఁ జట్టయై
నను జడమైనఁబట్టు నెఱనవ్వునఁ గృష్ణుఁడులోఁగిరేని గ్ర
క్కననొకచోటుఁ జూచుకొను గాదనినక్క వెడలుక్క హుటాహుటిన్. 64

సీ. జిలుఁగుఁబయ్యెదజాఱఁ జెక్కులచెమరూరఁ గనుఱెప్పయిడక చూడనిమిటారి
చెలియచెక్కనను దోఁచినకృష్ణక్షణంబుఁ గూర్మిమీఱఁగ ముద్దుగొననివనిత
పులకండములుగుల్కు బొమ్మంచుమోవికిఁ గ్రుక్కిళ్లుమ్రింగని కుందరదన
పైఁడికంబంబునఁ బ్రతిఫలించినమూర్తిఁ గౌఁగిటఁజేర్చి చొక్కనిలతాంగి

తే. కలుగనేరదు రేపల్లెచెలులలోన, గురుజనంబుల కళికి పైకొనరు గాని
కరఁగరే చంద్రుగనుచంద్రకాంతమణుల, జోక గోపాలరాయనిఁ జూచునపుడె.

తే. ఉల్లమునఁగృష్ణమూర్తియచ్చొత్తినటులు,సంతతంబును జెలువొందజంద్రముఖులు
తన్నిమగ్నైకచిత్తలై ధ్యానయోగి,వరులవలెఁ జొక్కుదురు పారవశ్యమునను.

సీ. అమ్మనేఁజెల్లె మాయత్తచూచినఁగొట్టుఁ బయ్యెదవిడర గోపాలరాయ
యోరి నాగుబ్బల గోరజీరకు పోర నీకుమ్రొక్కెద యశోదాకుమార
యవులేర మంచివాఁడవు గంటుసేతురా వాతెఱపై నవనీతచోర
చెల్లఁబో నడివీథి నెల్లవారును జూడ ముద్దాడవత్తురా ముద్దుకృష్ణ

తే. యంచు బ్రక్కను బవళించుమించుబోండ్లు,నిదురమబ్బునఁబగలిట్లు జదురులెల్లఁ
గలవరించిన నాసంచు తెలియలేరు, పనులఁగాచిరి కాన తత్ప్రాణవిభులు. 67

ఆ. పనులుసేయువేళఁ బాటఁబాడెడువేళ, నాటలాడువేళ హరినెకాని
యన్యమెఱుఁగ రెందు నలగోపసతు లేమి, నోమినారొ తొల్లిబాములందు. 68

సీ. అదిగొ కృష్ణుఁడు వచ్చెనన నెంతపనియైన వదలివత్తురు తలవాకిళులకు
యముననీళ్ళ కటంచు నరిగి మాధవు వేణునాదంబువిందురు మోద మలరఁ

బనిలేనిపని పెట్టుకొని నందసుతుని గేహమున కేగుదురు నూఱారుమాఱ్లు
తమినిబ్బరమునఁ జెంతలవారి నెఱుఁగక కులుకుదు రాశౌరికెలన నిలిచి
తే. కమ్మవిలుకానిచే కీలుబొమ్మ లనఁగ, సమ్మదంబునఁ బసిగాపుకొమ్మలట్టు
లెమ్మె నడయాడుదురు సంతతమ్ము మాన, సమ్ము వెన్ననియందు మగ్నమ్ముగాఁగ.

క. ఈకైవడిఁ గృష్ణుఁడు వ్రజ, కోకిలవాణులను మరులుకొల్పె మనోజ
వ్యాకులితలైన వారలఁ, జేకొని క్రీడింపఁదలఁచి చిత్తములోనన్. 70

మ. కమలావల్లభసౌఖశాయ నికమాగచ్ఛద్వచోవల్లభా
శ్వ మణీసాన్వగతికంబు నైరవనుహృత్స్వరక్తికంబావగో
ద్యమ మాశబ్ధిక మంగభూవిజయయాత్రావావదూకంబునై
కమనీయంబుగ మించె నంతట శరత్కాలంబు భూపాలకా. 71

తే. ఆశరత్కాలమునఁ బూర్ణిమావసరము, నందురవిజాతఁ జంద్రోదయంబు మీఱఁ
దనరె నిరుదెసఁ గెంజిగి ధవళరుచియుఁ, గీరహయుని ప్రతాపసత్కీర్తులనఁగ. 72

మ. స్మరతేజంబు జనించె నించె వివి సచ్చక్రంబు చక్రంబు దు
స్తరమోహాబ్ధి భ్రమించె మించెఁ దుహినాసారంబు సారంబులౌ
నరవిందంబులు తీరెఁ దీరెనెఁ గల్హారంబు హారంబుడాల్
నెరయన్ వెన్నెలమించె మించె విటసందేశంబు దేశంబులన్. 73

సీ. అట్టివెన్నెలలోన యమునాతటంబున ననిచినశృంగారవనములోనఁ
బారిజాతముక్రింద మారుగెల్చినభంగి నంగుమీఱఁ ద్రిభంగి యగుచునిల్చి
పదముపై వేఱొకపదముంచి జాళువావన్నెదుప్పటి వలెవాటుమించ
సాచీకృతానన జలజాతవేణురంధ్రములయందుఁ గరాంగుళము లమర్చి
తే. ప్రౌఢిమీఱంగ మదనగోపాలమూర్తి, గానమొనరించె నలతానమానములకు
మానములువీడ గోపికామానవతులు, గీతికాదూతికాసమాహూతలగుచు. 74

సీ. కెంగేలజలపాత్ర గిలించి మెలదోఁట త్రోవగా నవ్వలదూఁటెనొకతె
*యత్తయెక్కడి కంచు నడుగ నెక్కడకిలే దిడిగొ వచ్చెదనంచు నేఁగెనొకతె
పొరుగింటనుండు మాపొరుగింటి పడుచును చూచివచ్చెద నంచు లేచెనొకతె
మంచినీళ్ళకుఁబోయి మఱలివచ్చెదనంచు వేడ్కమీఱఁగ నేఁగె వెలఁది యొకతె
తే. త్రోవలో తోడికోడలు పోవఁజూచి, యేడకేయన్న నదియు నీవేడకన్నఁ
గూయకుమటంచు నిద్దఱుఁగూడి తోడి, దొంగలై పోయి రాగోపధూర్తుకడకు.

చ. కడవేఁడు వేఁడినీళ్ళ జలకంబయి కమ్మనిపాలు వంటకం
బిడినభుజించి నాథుఁడు శయించిన పీఁటము వేసికోక య

---

* తోడెలు విడిపించుకొనె నంచు వాకిటి మఱఁదిలోపలికంచి జరగెనొకతె
మగఁడు నిద్దురవోవ మంచమించుకసద్దు గాకుండ దిగజాఱి కదలెనొకతె.

ప్వాడె నిదురా యటంచు నొకబోటి హసించుచుఁ దల్పుమూసి వె
ల్వడియె ముకుందుఁ డున్నెడకుఁ బంచశిలీముఖచంచలాత్మయై. 76

సీ. మొగములోఁ జేటలేనగవుపీడెము కెంపు పెంపునింప సమర్తపెండ్లికూఁతు
లనువొంద నీరువట్టినమేని తళతళల్ దిలకింపఁ దోలుచూలుతలిరుఁబోండ్లు
పసదేరు పసపుదువ్వలువ కాటుకబొట్టు వింతచెల్వూన బాలెంతరాండ్రు
గమకపుగుబ్బ లంగములలో నుదుటునిచ్చలు ప్రేమగల నిండుజవ్వనులును
తే. మఱియు వ్రేపల్లెలోనున్న మందమంద, గామినులు కామినులు కీరకాండకాండ
కుసుమదోదూయమానమానసముతోనఁ, [1]దోనఁదన్నందపుత్త్రుండు తోనగుచు.

తే. ఏలవచ్చితి రీవేళ బాలలార, యనినఁ గొందఱు ప్రౌఢరాకాబ్జముఖులు
కృష్ణ నిన్నేలవచ్చితి మిట్లు మరుర, ణంబునందన నందనందనుఁడు వలికె. 78

క. మగనాండ్రు మీరు మిమ్ముం, దగిలి రమించుటలు నాకు ధర్మవె నేనా
వగకాఁడుగాను బోండో, మగువలు మీకైన నిట్టిమార్గము దగునే. 79

మ. అనినం గన్నెలు చిన్నవోవ నగి ప్రౌఢాంభోజపత్త్రేక్షణ
ల్వన మేమంటివి కృష్ణకృష్ణ యపురా వేసాలు మాతోడనా
యనరా దింతియెకాక కన్నయపుడల్లా తప్పదండాలు వె
ట్టిన మాసామివి నీవకాక వలపంటే వచ్చెనా బింకముల్. 80

శా. కానీ పోదుమె ప్రొద్దుపొద్దునను వేడ్కన్నీవు ప్రార్థింపఁగాఁ
బోనీపో మనవాఁడుగా యనుచు మాపుణ్యానకున్ వచ్చితే
కానంజాలక ధర్మశాస్త్రములు వక్కాణింపఁగాఁ జొచ్చినా
వౌనే కాక మఱేమిప్రోది కడులెస్సాయెన్ యశోదాత్మజా. 81

మ. దినముం జేష్టలచేఁ గరంచఁగను బాతివ్రత్యధర్మంబు మే
మెనయంజాలుదు మెట్లుగా నదియుఁ గాకేనాఁడు కాళిందిలో
నను నీరాడఁగ వస్త్రముల్గొనితొ యానాఁడే జనెన్ లజ్జ య
న్నను గోపాగ్రణి యేమిచేసితిని నానాఁడేల నన్దూఱఁగన్. 82

చ. అనవుడు నవ్వి యవ్వికసితాంబుజనేత్రలు నీవెఱుంగవే
కనికని యుండి బిత్తలియె గట్టుకు రమ్మని చేతులెత్తి మ్రొ
క్కిన ఘనకాళ్ళుఁబోరి తిలకింపవె మర్మములెల్ల నెట్టినీ
మను సతులట్లు సూపుదురె మాయెడఁ గల్గెనుగాక మాధవా. 83

తే. అనిన నింతియకాదె పద్మాక్షులార, దృష్టిదోషంబు పనిలేదు తెలియకేను
జెనకితినెగాక నన్నుఁజూచితిరె చూడ, వల్లవుఁడగాని నేమీకు వల్లభుఁడనె. 84

సీ. అలివేణి నీవెకావా గుబ్బపయిఁ జెయివేసిన జెయిఁ దట్టివేసి చనుట
వనజాక్షి నీవెకావా మోవియాన వచ్చిననెమ్మొగం బోర చేసికొనుట

---

1 తోనఁ దన్నందనందపుత్త్రుండు నగుచు.

యంగన నీవె కావా వేణిపట్టినఁ బెనఁగినాచెయి విడిపించుకొనుట
అబ్జాస్య నీవె కావా వెన్కఁ జేరినే కన్నులు మూసినఁ గసరుకొనుట
తే. వలపులేదేమొ నల్లనివాఁడ నగుట, నటులనేల పతివ్రత లగుదురింతె
యదియె మంచిది సౌఖ్యంబులందు నిందుఁ, జెందుటకు మంచికార్యంబుఁ జేసినారు.

ఉ. చిత్తమెలర్పఁగా మగల సేవలొనర్పక యిట్టివేళలన్
వత్తురె మెత్తురే పరులు వంశమువాసికి గాసిదెత్తురే
చొత్తురె జారవిద్యలకుఁ జూచిన పెద్దలు సాగనిత్తురే
యుత్తమశీలలార [1]ననుదూఱక మీశరణంబు లొందుఁడీ. 86

మ. అనినం గాంతలు దృష్టిదోషములు లేవా ధర్మము ల్పల్కునీ
వనినం జాలును సృష్టిదోషములు లే వట్లైన బల్సిగ్గునన్
నిను సేవింపను గాని యుండు నెపుడున్ నీయందె మాచిత్తము
ల్పెనఁగన్ వల్లవచక్రవర్తి వివహాభేదంబునం జూడఁగన్. 87

తే. రూఢి శృంగారరసమె యీరూప మగుట
శ్యామవర్ణుఁడ వౌదు గాదనఁగనేల
యెఱుఁగుదుము నిన్ను మమ్ము నీవెఱిఁగియుందు
వేలయీవట్టిజోలి యీవేళఁ గృష్ణ. 88

సీ. ధవసేవ ధర్మ మంటివిగదా నీవె మాధవుఁడవుగావె కందర్పజనక
వంశంబునకుహాని వచ్చునే చేపట్టినావు వేడుక వేణునాదలోల
కనిన నిత్యానంద కాముకత్మెచ్చరే తగులుచేసిన నమృతస్వరూప
యాత్మనివేదనం బౌఁగాక మాభక్తి జారత్వమే భక్తపారిజాత
తే. కలరె సర్వనియంతను గాదనంగఁ, దగిన పెద్దలు జగదద్భుతప్రభావ
శరణ మెయ్యది నీపాద జలజయుగమె, శరణ మగుఁగాక గోపాలజనశరణ్య. 90

వ. అని మఱియు నిట్లనిరి.

సీ. నటియింపవా విషానలఘోరఫూత్కార కాళీయాహిస్ఫటాగ్రములయందుఁ
గబళింపవా జ్వలత్కరాళానలజ్వాలికాఖేలలోలదావానలంబు
ధరియింపవా మహీధరవైరిముక్తాశ్మ వర్షదుర్ధర్ష గోవర్ధనంబు
మరలింపవా వార్ధివరభటానీతతల్లోకగామినినందు లోకులెన్న
తే. మఱియు గలవెన్నియైన నీమహిమ లెన్న
సులభమా మాకుఁ బరపురుషుండ వగుదు
ననఁగ నిన్నుఁగొల్చెదము నేఁడు కరుణఁజూడు
మేల మమ్మింత సేయఁ గోపాలరాయ. 91

---

1 చనుఁదూఱక మీశరణంబులొందఁగన్.

క. గాయకునకు మోహింపుదు, రేయెడ స్త్రీలనుచుఁ దెలుపదే శ్రుతిగావో
గాయకుఁడ వేముగామో, తోయజనేత్రలము వట్టి దూఱేమిటికిన్. 92

క. చిక్కులఁ బెట్టినఁ బోమిక, నక్కున గదియించి తారహారావళులం
జిక్కులఁ బెట్టక యనుచుఁ, మక్కువఁ బైఁబడిన యదుకుమారుం డంతన్. 93

సీ. అలమఁబోయినఁ జేతికందని చిన్నిగుబ్బలబాలల వికాసబంధములను
దిమిరంబునిండుప్రాయము మోహనాంగులఁ గెరలించియుపరతిక్రీడనముల
నగవులనఖరదంతక్షతంబులఁ దెల్పు ప్రౌఢల బహుచిత్రబంధములను
జాతిస్వభావ చేష్ట లెఱింగి తత్తత్కాలస్థితు ల్గరఁగించి లలితగతుల
తే. నందఱికి నన్ని రూపంబు లందిపొంద
దక్షుఁడయ్యెను నొకవినోదంబు గాఁగ
నిరువురకు మువ్వురకు మఱి నేవురకును
బడుకయిచ్చుచుఁ బెనఁగె గోపాలుఁడపుడు. 94

ఉ. అలయవొకింతయైనఁ జెమటంటదు చెక్కుల మించి యూర్పులం
బొలయవు చాలుఁజాలు నిఁక బొమ్మనఁ బెందలు వచ్చి వేఁడినం
గలయక నీవుదేవుఁడవు గాక మనుష్యుఁడవే యటంచుఁ బ్రేఁ
మలననిరింతులాహరిని మన్మథకేళికమించు లాహరిన్. 95

తే. పాలుచల్లాఱఁ బెట్టి యావేళయింత, పాలుమాలిక రాఁగ రాధాలతాంగి
పవ్వళించెనో లేదొఁ గోపాలగీతి, చెవినిఁ బడ నుల్కి పడి లేచి శీఘ్రమునను.

క. పాలని మజ్జిగలోపలఁ, బాలునితోడంటువెట్టి భ్రమచే నిదురన్
బోలెడిగృహజన మదియే, వేళయనుచుఁ బడుకయింటఁ బ్రవేశించి తమిన్. 97

సీ. ముంగొంగు బంగారు చెంగావి యటులుండ జిలుఁగుపైఠాణి దువ్వలువ గట్టి
సంపెంగలటులుండ జాజిక్రొవ్విరిదండ మెండుగాఁ గీల్జడనిండఁ జుట్టి
కుంకుమపంకంబు పొంకంబుగానుండ గబ్బిగుబ్బల మంచిగంధమలఁది
కళుకు ప్రాగెంపుచెక్కడపుసొమ్ములటుండఁ దెలిముత్తియంపు సొమ్ములు ధరించి
తే. సొగసుమీఱఁగ వెన్నెల సోగయంచుఁ
గాంచువారలు భ్రమయ శృంగార మెనయఁ
బండువెన్నెల నొకయింత భయములేక
రాధ వెలువడె గోపికానాథుకడకు. 98

ఉ. తోరపుగుబ్బజక్కవలతో వలతోదన నీలజాలముల్
తూఱెడివేణిఁజాక చకితోచకితోరు మృగంబులం బొదల్
దూఱఁగఁజేయుచూపరహితో రహితోర్జితగంధకేతకిన్
దూరము సేయువాసనలతో నలతోయజగంధి వచ్చుచున్. 99

తే. ప్రొద్దుముద్దులకూఁతురి యొద్దితోఁటఁ, గన్నెమావులక్రీనీడఁ గలువరాచ
చలువఱాతిన్నెపై జాజిశయ్యమీఁద, గోపకాంతాసహస్రము ల్గొల్వ సేయ.
ఉ. ఒక్కతె గుబ్బపై నొరగి యొక్కతె యూరుల నంఘ్రి సాచి వే
ఱొక్కతె వీడెమీయ మఱియొక్కతె వీవన వీవ బత్తితో
నొక్కతె పైఁటఁజెఱుఁగు చెమరొత్తఁగ లీలరతాంతతాంతుఁడై
చొక్కెడు కృష్ణు దూరమునఁ జూచి గిఱుక్కున రాథ మర్లుచున్. 101
సీ. నిండారుపండువెన్నెల కాకకోర్వక యెలమావినీడల నిలిచినిలిచి
కలకలపల్కు చిల్కలపల్కు వినలేక చెవులనంగుళములు చేర్చిచేర్చి
చల్లనితెమ్మెరలై న్పఁగాఁ జాలక జిలుఁగుఁబయ్యెదచాఁటు చేసిచేసి
హృదయంబు భేదించు మదనాశుగములకుఁ దప్పించుకొనలేక తలఁకితలఁకి
తే. ధవవియోగదవాగ్నిచేఁ దాళలేమి, సాహసము పద్గుణంబంట సహజముగను
గంజపనలోలయగుచుఁ దత్కుంజలపన, చూతవనమండలాగ్రంబుఁ జూచునపుడు.
క. అమ్మమ్మ తెగువ యేటికి, సమ్మతి నీవిభుఁడువచ్చుఁ జయ్యననుచుం
గొమ్మపయినుండి కొమ్మ క,రమ్మున నొకచిల్క వ్రాలెఁ బ్రమదముమీఱన్. 103
క. చిలుకా పక్షము నాపైఁ, గలిగెనె నీకైన ననుచుఁ గరమునను ఱె
క్కలు దువ్వుచు నొక్కపూఁబొద, జలజాక్షుని దూఱుకొనుచు సతియున్నంతన్.
సీ. అదియెవ్వరే రాథ యోఁగదా యిందేల వచ్చెనో హరిఁబిల్వ వచ్చెనేమొ
యీవేళ నొంటిగా నింతదూరమువచ్చునా యశోదాదేవి యంపఁబోలుఁ
గాదుగాయిదియేమొ కలదుపో దోసమే యటువలె నుందురా యంబుజాక్షి
యెక్కడి దోసమె యెవ్వతె వలవదె వనజనాభుని చక్కఁదనము గనిన
తే. ననుచుఁ జెలులాడఁ జూచి యిట్లాడనేల, పిలువవచ్చుట నిక్కంబు తెలిసివత్తు
మీర లిటునిల్వుఁడని నిల్పి శౌరివెడలి, యల్లపూఁబొద కడఁబొంచి యాలకింప.
తే. చిలుక శ్రీకృష్ణదేవుండు చిన్ననాఁట, నుంచినాపయిఁ గడుఁబ్రేమ నుంచిదినము
చెలఁగి యెన్నైనఁ జేష్టలు సేయునకట, యేలలేదాయె నొక్కొ యాహాళినేఁడు.
సీ. వెనుకపాటునవచ్చి వెడఁదకన్నులు మూయుఁ జెలిపేరు చెప్పిన జెలఁగినవ్వ
చెలులెవ్వరైన వచ్చెదరు పోపొమ్మన్నఁ బడుకయిమ్మనికొంగు పట్టితివియు
నలతోఁటలోన నన్నలయించి కొనిపోయి విడువక నగుచు నీవిక సడల్పు
నెడనైనతావున నెదురైన నన్నాఁగిపోనీక వాతెఱ తేనెలాను
తే. సిగ్గుప్రతిబంధమై యంత సేయనాదు, కోర్కెయీడేఱ దయ్యెనీ కూర్మి యెంత
యరసియుండ్రు యశోదాదు లైనవారు, నెనరుకలిమిని గనిపించుకొనరుగాని.
మ. ఒకనాఁడొంటిగఁ గేళికాగృహములో నుండంగ శ్రీకృష్ణుఁడే
టికిఁ నేఁబోయితిఁ బోయినం జెఱఁగుఁబట్టెం బట్టినం గొంగుదీ

యకు రావచ్చెద రెవ్వరైననని మల్లాడంగ నావేళనే
లకొ మ్మేతెంచి యశోదచూచి చనె నుల్లాసంబు సంధిల్లఁగన్. 108

క. అదిమొదలుగ ముదమున నా, సుదతీమణి నామొగంబు చూచిననఁదుఁదా
నిదియేలనినను నేమో, పెదవిగదలనీక తెలుపుఁ బ్రియసఖితోడన్. 109

సీ. హరిఁ జేరవచ్చుచో నట్టె నేఁజూచినఁ బడఁతులఁగనుగీఁటి కడకుఁబోవు
నందుఁడదేమన్న నవ్వుచు మీకేల పొమ్మంచు నొకవేళఁ బులిమిపుచ్చు
నొంటిగా నున్నచో నొకలేనిపనిచెప్పి కమలలోచనుని చెంగటికిఁ బంపు
వనితనీచేఁగాని వల్లఁడు మాకృష్ణుఁ డనినన్నుఁ బనుపు భోజనమువెట్ట
తే. గంధమైనను విరులైనఁ గానివిడియ, మైనఁబండైననా చేతఁ గానివేత
మొకరిచే నంప దేనెంత యొడ్డికొనినఁ, బ్రేమ వేఁడు యశోదయదేమొయెఱుఁగ.

ఉ. నవ్వుచు మాయశోద యొకనాఁడు విలాసిని యాగృహంబులోఁ
బువ్వులు దెమ్మటన్న నటఁబోయెడిచో హరి గుబ్బలంటరా
నివ్వలికేఁగుదెంచిన నదే విరు లేవియనన్ యశోద నేఁ
బువ్వులుగాన నందనిన బోటులు హాస్యము సేసిరయ్యెడన్. 111

చ. హరి యొకమాపునన్ జలకమై కురులార్పఁగ జీనిజాళువా
సురటి యొసంగి చేతికి యశోద చనెం దమి నేను వీవ బం
గరుసును జెక్కులం జెమట గ్రమ్మట సాత్త్వికమౌ టెఱింగి యో
గురుకుచ నీకిఁకన్విసరికొమ్మనె శౌరి దరస్మితంబుగన్. 112

చ. తిలకము దిద్దుచున్న సుదతిన్నగఁ దిన్నఁగ నీవుదిద్దుమా
తిలకిని యమ్ముకుందునకు దిద్దెడిచో భుజమూలకాంతి క
న్గొలఁకులఁ జూడ నే నెఱిఁగి గొబ్బునఁ గేలటు వంపఁ దోడితో
య్యలు లదియేమటంద్రు వశమా వినుతింపఁగ వ్రీడమున్గుచున్. 113

ఉ. హరితో నేనొకవేళ నొంటిమయి మాటాడంగ నీళాకృశో
దరి తానత్తఱిఁ బొంచిపొంచి కన నంతన్ శౌరిహాస్యమ్మున్నచో
నగురు న్నేనటు చిన్నదానిపయి నేలా యింతకోపంబనన్
దరహాసంబున నెంతలేదను జగన్నాథుండు నాపైఁ దమిన్. 114

ఉ. ప్రేమము నిచ్చ నిట్లు వలపించి ననుంగికురించి యిప్పుడీ
భామలతోడఁ గూడుకొని భావములో నను నెంచఁడీవిధం
బేమనిచూచుదాన నిఁక నెవ్వ రెఱుంగుదు రీ యధర్మమా
కాముఁ డెఱుంగుఁగాని చిలుకా కలకాలము తన్నె నమ్మితిన్. 115

క. అని మంచిది రాఁపలేఁ గద, యనికోపము మీఱఁ నేమొ యనఁబూనినచో
నిను నమ్మినాఁడ రాధా, యని హరి కౌఁగిటనుజేర్చ నది గని యలుకన్. 116

తే. పెనఁగి విడిపించుకొనుచు నబ్బసరుహాక్షి
మంచివాఁడవు పొమ్మంచు మాఱుమొగము
సేసికొనియుండ నేమిచేసితిని నేర
మేలనే యల్క యనుచు గోపాలవిభుఁడు. 117

సీ. బారికిన్నెరకాయ బటువుగుబ్బలుమీఁద గోరుంచనీయవే కీరవాణి
తళుకుబంగారు నిద్దాచెక్కుటద్దాలు ముద్దాడనీయవే ముద్దుగుమ్మ
కండచక్కెర పానకము గుల్కు కెమ్మోవి గంటిసేయఁగనీవె కలువకంటి
తొలుకాఱు మెఱుగుతోఁ దులదూఁగు నెమ్మేను గౌఁగిలింపగనీవె కమలవదన
తే. పైఁటచాటేల చేసెదే పద్మగంధి, మోము ద్రిప్పెదవేలనే మోహనాంగి
సారెజంకించెదేటికే సారసాక్షి, యేల మేనోసరించెదే యిగురుఁబోణి. 118

క. నాళీకశరుఁడు సుమనో, నాళీకము నేయఁ దాళ నవచంద్రకళా
ఫాలా బాలా యీలా, గేలా చాలా నలంచ కిఁక నేలఁగదే. 119

క. అనివేఁడుచు నేరంబిది, యనిమోపక యలుగ నేమి యనియెద నేఁడే
చనియెద నని యిపలికిరా, వనితామణి పిలువ కేలవచ్చితి వనినన్. 120

చ. వనజదళాక్షి యెచ్చటికి వచ్చితి పిల్వక పొద్దువోక యే
వనమునఁ బాటపాడినను వల్లవ కామిను లెల్లవచ్చిరిం
తనుచునుఁ జేర నీవునను దారున గన్గొని వారిఁబాసిక్ర
న్నన నిటువచ్చితిం గలదె నాయెడనేర మొకింత యేనియున్. 121

తే. అనినఁ జిలుకయుఁ గలికి నీవపుడు చూచి
మగుడు సాహసమెఱిఁగి నీమగఁడు వేగ
నన్నుఁగనుగీఁటవచ్చి క్షణంబులోన
నీతెగువ మాన్పనేయనఁ గృష్ణుఁడపుడు. 122

తే. కాక నామీఁద నేరంబు గలిగెనేని, యిదిగొ నామేను నీవేణి యిదిగొవలయుఁ
లీల దండించు మంచు గోపాలవిభుఁడు, గేలుజడఁగేలు కందీయ బాలనగియె.

వ. అంత. 124

ఉ. వెన్నుఁడు సంతసించి మనవేడ్కకు వెన్నెల లెస్సగాఁగఁ గ్రే
గన్నుల చిన్ననవ్వు దొలఁకం దిలకించుచు సిగ్గులాడు న
క్కన్నియ ద్రాక్షచప్పనము కమ్మని శయ్యకుఁదార్చియంక సీ
మన్నెలకొల్పి ముంగురు లమర్చుచుఁ జెక్కిలిముద్దులాడుచున్. 125

తే. మోవి త నిచ్చి కనుఁగవ మూసికొనిన, బాళిమీఱంగఁ దేనియ గ్రోలిబాల
సొగసుక ఁడింత యఱకంటఁజూచెనేని, మానుమరలంగ మోడ్చిన నానఁబూను.

ఉ. చక్కెరమోవి యానినను జన్నులఁ గ్రొన్నెల వంక లుంచినం
జెక్కులు మించ నొల్లమి నటించఁ బెనంగును నింతెకాని యా

చక్కనిసామి లోఁదొడల చక్కిఁ జుఱుక్కన గోటనొక్కి నం
జొక్కిమిటారి సొమ్మసిలుఁ జూపు కరంగుట సాటి చెప్పఁగన్. 127

చ. వలపులు రేచి గోలయని వల్లభుఁ డల్లనఁ గేలిసల్పుచో
మెలఁతుక నిబ్బరంపు తమిమించఁగఁ జేతులుద్రిప్పికొంచు న
చ్చెలువుని మందవేగము హసించుచు వెన్జఱచెం గరాగ్రసం
కలితసువర్ణకంకణము ఘల్లన వల్లవుగుండె జల్లనన్. 128

మ. గళనాదంబులు దత్తఱించుచును సీత్కారంబు రెట్టింపఁ జె
క్కులపై స్వేదము గ్రమ్మ సొమ్మసిలి తళ్కున్మేను వాల్గన్నుద
మ్ములుసోలన్ మృదులోరువు ల్వణఁకుచుం బూఁబోణి దీనోక్తులం
జెలువున్వేఁడ రతాంతమంత సడలెన్ శ్రీకృష్ణుఁడున్ వేడుకన్. 129

ఉ. సురతాంతంబున తాంతయై తరుణి మించు ల్గుల్కుశ్రోణి న్నిజాం
బరమొక్కించుక వైచి యొత్తిగిలఁ బ్రేమంగృష్ణుఁ డొయ్యారిబం
గరుచెక్కుల్దనచేలచేఁ దుడిచి సింగారంబు గావించి క
ప్పురపున్ వీడె మొసంగె నంత నలరెం బూఁబోణి విశ్రాంతయై. 130

వ. అంత. 131

మ. తిలిరున్ మోవిని గద్దులేదనెడు నిద్రాకెంపుచిన్నారి చ
న్నులపై సన్నపుఁగ్రొన్నెలవ్వొలయ వెన్నుండిచ్చు కైదండతోఁ
గలకంఠీతిలకంబు వెల్వెడలి రాఁగాఁ జల్లనై యామునా
నిలముల్ మెల్లనవచ్చెఁ జెంగలువపూనెత్తావి పైఁజల్లుచున్. 132

తే. అంతఁ గృష్ణుఁడు రాధాలతాంగిఁజూచి,కంటె యుత్పలపత్త్రసంక్రాంత మగుచు
నీనితంబంబువలె మించె నీరజాక్షి, యనుచు యామునసైకతంబున వసించి. 133

సీ. ఒప్పుగావిరులతో నొరగొప్పు ఘటియించి బటువుముత్యాలపాపట యమర్చి
తావిపన్నీటిచేఁ దడియొత్తి మోమున సొగసుగాఁ గపురంపు చుక్కదీర్చి
చిరుగోటితాఁకులఁ జిమచిమల్గొనుచెంప సంది కుంకుమగంధ మందపఱిచి
చెక్కులమకరిక ల్చిత్రించి పాలిండ్లఁ జెదరినహారము ల్చిక్కు దీర్చి

తే. కటినిబురుసా చెఱగుచీరఁగట్టనిచ్చి, సొంపుమీఱ నెగాదిగఁ జూచి ప్రేమ
గడలుకొన శౌరి నిలువునఁ గౌఁగిలించి, మోహనాంగిని జెక్కిలిముద్దుగొనుచు.

తే. చిలుకతో నన్నుదూరుచుఁ జెలువ వెనుక, నలిగి యేమని గడఁగితి వనిననేమి
లేదనియె రాధ యెటువలెఁ గాదుతెలుపుమనుచు గృష్ణుఁడు వేఁడసిగ్గునలతాంగి.

ఉ. వచ్చినయప్పు డేనసుచు వాకొని గ్రుక్కగ చాన యేటికొ
మచ్చికదెల్పుమంచు హరి మాటికి వేఁడిన నిన్ను బాహులం
జెచ్చెరఁ బట్టి క్రిందుపడఁ జేసిమదం బణఁగింతు గట్టిగాఁ
దచ్చెననైనఁగంతునకుఁ దప్పదునంచుఁ బ్రతిజ్ఞపూనితిన్. 136

మ. అనినన్ రాధ హసింప యింత యలుకా యారౌర నామీఁదనై
నను నీకోపము తీర్చుకొమ్మటులనైనన్ నీదుకోపంబు దీ
ర్పనె భావింతు నటంచు వేఁడుకొనుచున్ రాధావధూరత్నమో
హనపుంభావకళావిలాసముల నబ్జాక్షుండు హర్షింపఁగన్. 137

క. ఆరాధాధరమధురసు, ధారసధారాతిదర్పితస్వాంతమునన్
గూరిమి రమణుఁడు దమకుఁదిమిఁ, జేరమి నేరమిగ నచటిచెలియలు కలఁగన్.

మ. ఇదిగో వచ్చెద నంచుఁబోయి యిదియేమీ రాఁడు కృష్ణుండు రాఁ
గదరే చూతమటంచు నంగనలు రంగద్రత్నమంజీరము
ల్గదలం గుబ్బల పయ్యెదల్వొదల సింగారంపుఁ గీల్గొప్పులం
బొదలం దుమ్మెదలెల్లఁ బూఁబొదలనెమ్మిం బల్మరుం జూచుచున్. 139

చ. ఒకపొదరింటిలో దలిమ మొక్కటిగాంచి యిదేమి చెల్లనా
యకుఁడు విశేషబంధముల నంగనఁ గూడినపొల్పు దెల్పె రే
వికసితజాతిశయ్య కడువేడుకమీఱఁగ రాధఁగూడియే
డకొచన నోపు నింక నకటా శకటారిని నమ్మవచ్చునే. 140

సీ. గట్టిగాఁగీల్జడఁ గట్టివేయక మున్నె మోసపోతిమి గదా ముగుదలార
గ్రుచ్చి కౌఁగిటఁజేర్చుకొని విడువకయుండ నేరమైతిమి గదా నెలఁతలార
మనచేలచెఱఁగులాతనిచేల ముడిగొల్పఁ దెలియమైతిమి గదా చెలువలార
యొకతెపై నొకతె మానకగూడి యలయింప నేరమైతిమి గదా నెలఁతలార!
తే. యెవ్వ రెఱుఁగుదు రింతలో నిన్నివగలు
సేయుటలు దక్కఁ గాయని చెలఁగియుంటి
మెంత గృష్ణుని వెతకెద మింతననుచు
వెతల మతితల్లడిల్లి యా వ్రేతలెల్ల. 141

సీ. లత పెనంగొను తమాలముఁజేరి యదె రాధికాకృష్ణు లని చేరి కనుచుఁ గనుచు
శారికకృష్ణకృష్ణ యటన్న నదె కాంత శౌరిఁబిల్చె నటంచుఁ జనుచుఁజనుచుఁ
జాటున బర్హిపింఛముఁజూచి చెలికొప్పుహరియూనుపింఛమో యనుచుననుచుఁ
గలరవంబులు వల్కు లలనామనోహర ఘనగళధ్వనియంచు వినుచువినుచుఁ
తే. దరువుఁదరువును బొదఁబొదఁ దెరువుదెరువు
సైకతముసైకతమ్మును సారెసారె
యరసియరసి వ్రజాంగన లందునందు
మఱియుమఱియును వెదుకుచు మమతమెఱయ. 142

సీ. నెమిలిపించెమువాఁడు నెఱెమించుసరిమించుగరమించుకాంచనాంబరమువాఁడు
వేణునాదమువాఁడు వినుగెంపు నునుగెంపు గనుపింపు కౌస్తుభకాంతివాఁడు

మొగులుచాయలవాఁడుమురిపెంపుఁగరిపెంపుమఱపింపుగతివిభ్రమములవాఁడు
వెడఁదకన్నులవాఁడు విరిపువ్వుసరిక్రొవ్వు చిఱునవ్వు కెమ్మోవిఁ జిలుకువాఁడు
తే. సారఘనసారచందనచర్చవాఁడు, కాంతతిలకాంతమౌళిభాగంబువాఁడు
మారసుకుమారసౌందర్యమహిమవాఁడు, మాధవుఁడువచ్చెఁ గానరే మల్లెలార.
వ. అని మఱియు నగంబుల ఖగంబుల మృగంబుల నడుగుచు నడుగుచుఁ జాఱు
క్కను వెన్నెలబయిళ్ల పల్లభాయల్లకభరంబునం దల్లడిల్లుచు హల్లకీభల్లకృపా
ణులకు లోఁగి వల్లవపల్లవపాణు లల్లనల్లనం జనిచని. 144
క. కందళదిందీవరని, ష్యందితమకరందబిందు సందోహపరి
స్పందామందానందా, ళిందమిళిందవ్రజం గళిందజఁ గనుచున్. 145
మ. యమునా నాయము నాకుఁ గాదనక పద్మాక్షుండు మమ్మీవనాం
తమునన్ స్వాంతమునం దొకింత దయయైనన్ లేక యే డించి స
ప్రమదుండై ప్రమదంబుతో నరిగెఁ జూపన్ లేవుగాఁ దద్వియో
గమునన్ భంగమునందె మాధృతు లనంగప్రౌఢి రూఢింగనన్. 146
తే. భూరికాళిన్యమత్కుచంబులను బోలి, యవనిఁబుట్టంగ నట్టి దోషాప్తివలన
నబ్జచక్రాంగకరసంగ మభిలషించి, వగ చెదరు మీరు నిటచక్రవాకులార. 147
క. అనుచున్ వెదకుచుఁ జనుచో, వనజాప్త సుతానితంబ వైఖరి బటువై
నునుఁదెలివెన్నెల చెలువుం, దనరిన యొక విపులపులినతలమధ్యమునన్. 148
సీ. విరవాదిసరులతో వెడఁజాఱుసిగతోడఁ గమ్మకస్తురితిలకంబుతోడ
మోవిపైఁదిలకించు మొలకనవ్వులతోడఁ గలితనాసామౌక్తికంబుతోడఁ
గండమండలచలత్కుండలంబులతోడ రమణీయతారహారములతోడ
ఘనకటీతటబద్ధకనకాంబరముతోడ నవరత్నమయభూషణములతోడ
తే. నిఖిలభువనైకమోహననిరుపమాన, మానితాకారరేఖాసమగ్రగరిమ
నమరు మన్మథమన్మథుఁ డైనకృష్ణుఁ, డంబుజాక్షుల కొప్పాలఁ బ్రత్యక్షమయ్యె.
వ. అప్పుడు. 150
ఉ. చిక్కనివాని బోధనిధిసాధుతపోధనచిత్తవృత్తికిం
జిక్కనివానిఁ బ్రహ్మశశిశేఖరముఖ్యుల కైన దృక్పథం
బెక్కనివాని సంతతసమేధితభక్తికి కాని యేటికిం
జొక్కనివాని మానధనచోరుని శౌరినిఁ జూచి కామినుల్. 151
క. మనమానధనము దొంగిలి, చనుచోఁ ద ద్ద్రోహమునను జరణంబులురా
కనిలిచె విడిగోఁగృష్ణుం, డని యవ్విభుఁ జేర నేఁగి యంగనలెల్లన్. 152
సీ. ఏకుందరదనరా యీకమ్మకెమ్మోవిచిగురాకు నజ్జు నజ్జుగను గఱచె
నేగుబ్బలాఁడిరా యీవెడందయురంబు గ్రుచ్చుచో గుబ్బలగ్రుమ్మికమ్మె

నేపద్మపాణిరా యీతేటముద్దుచెక్కుల నెత్తురులుగ్రమ్మ గోరఁజీరె
నేనీలవేణిరా యీతళ్కుమేనంట ఘనవేణిచే వ్రేసెఁ గండువార
తే. నట్టిజగడంటకే గాని యనఁగి పెనఁగి
యుండుదు వెనీవు మాబోంట్లయొద్దఁ జేరి
యనుచు నెకసక్కియములాడువనజముఖులఁ
గాంచి నవ్వుచు గోపికాకాంతుఁ డనియె. 153

చ. నెలఁతుకలార మిమ్మిచట నిల్పి యటం జనుదేర రాధ చె
య్వ్యలనెలయించి తావకవియోగము తెల్పిన నల్గిపోయె నా
మెలఁతుకఁ గూర్చుకోక మనమేవిహరించిన రట్టువుట్టునా
వెలఁదులుమంచిదంచు హరివెంటను రాధనుజేరి నంటునన్. 154

సీ. ననవిల్తుగరడిసాధనకట్టుకంబంబు శుకవాణి ప్రాణనాయకునిమేను
కమలసాయకుపానకపుఁజలివెందర యిగురుఁబోణిరో జీవితేశుమోవి
మకరకేతనునిధర్మంపుగోటారంబు జలజాక్షి విభునివక్షఃస్థలంబు
వలరాజు పెండ్లిబువ్వపువిందు సంపూర్ణచంద్రాస్య కృష్ణుని జవ్వనంబు
తే. కలికి యటుగాన మనము నాటలకుఁ బెనఁగి, దప్పిదీరంగఁ గ్రోలి ఖేదంబులెల్ల
వదలఁ బనళించి యనుభవింపుదము గాక, యలుగనేటికి ననరాధ చెలఁగెనంత.

మ. హరిమధ్యాద్వయమధ్యవీథి హరిమధ్యా శౌరిమధ్యంబునన్
హరిమధ్యామణి గల్గుమండలము మధ్యంబొంది యానంది యై
మురళీనాద మొనర్చెఁ గృష్ణుఁడు జగన్మోహైకశృంగారభా
స్వరత న్నన్గొని యచ్చర ల్పొగడ రాసక్రీడయం దంతటన్. 156

సీ. అలసటమీఱ నొయ్యారంబుగాఁ గేల దుఱుమునఁ దుఱిమినవిరులురాల
వలసివల్లములుగా వలిగుబ్బచన్నులఁ గదియించు సరిగెపయ్యెదలు జాఱ
నొకవిలాసముగాఁగఁ జికిలి గోరులమీటు చెక్కుల జవ్వాజి చెమటవోరుగ
బడలికపొడమి పైపై నూర్చునూర్పుల కమ్మకస్తురితావి ఘుమ్మనంగ
తే. నల్లనల్లన నిడుపాదపల్లవముల, ఘల్లుఘల్లున కీలందెకవలు మొరయఁ
జెలువుకై దండగైకొని చెలువుమెఱయ, నంబుజాక్షులుయమునాతటంబుదోరయ.

చ. అతివలవక్త్రము ల్వికసితాబ్జములంచును జేర షట్పద
ప్రతతులచేర నిమ్ము మధుపానమునన్ని శియా కెఱుంగ వ
ద్భుతమిది గాదె వారి కుచము ల్దమజోళ్లనుభ్రాంతి నెంతయుఁ
హితమతిఁ జేరు కోకముల కేమి వివేకము లేక పోయెనే. 158

వ. అయ్యవసరంబున. 159

మ. సరిగెమెఱుంగు బంగరపుఁ జందురకావిపటంబు లూడ్చి బి
త్తరముగఁ జల్వపావడలు దాల్చి బయల్పడుగుబ్బజక్కవ

ల్గరములఁ గప్పుకొంచుఁ గతుకంబునఁ దోయముఁ జొచ్చి రయ్యెఁ
దెఱకువతో మిటారు లాఱదీసిన మారుకటారులో యనన్.

తే. మదవతుల మర్లుకొనఁజేయు మదను మెచ్చి
ముదముతో దోఁ బొసంగిన మురుపుదోఁపఁ
దాళిగోణంబుగట్టి గోపాలమౌళి
చెలులతోఁగూడి జలకేళి సలుపునపుడు.

రగడ. అదిగోఁజూచితె కృష్ణ యరవిందకోశంబు
సుదతి యౌనౌను వక్షోజప్రకాశంబు
అవులేర యివిగంటె యలరారె విరిగల్వ
లవియె నీకన్నులకుననుఁగుఁజుట్టలు చెల్వ
పిలుకుబేడిసమీల బిత్తరంబులు గంటె
నెలఁత బెళ్కుఁగలాదె నీదుచూపులకంటె
ఎడలేదు నిదురించె నిది చిన్నరాయంచ
నడికియున్నది నీదు నడకూరకాయంచ
మెండయ్యెనోర తుమ్మెదల ఝుంకారంబు
దండిమన్మథునికోదండఠంకారంబు
కడలేనివెతలచేఁ గందెగాఁ గోకంబు
పడఁతిఁగానకయున్నఁ బాయునేశోకంబు
సుడిలోనఁ గేలేల చొన్పెదవు గోపాల
బెడఁగొల్పులీలలఁ బెంపొందు నోబాల
కలువపూవులప్రేయఁగాఁ గందె నామేను
తలిరాకుఁబోఁడి మెత్తనిదాన వౌనౌను
పూనినను గొంచానఁ బోను పోపో చాలు
కానినామదియేటి కనిపించు నీమేలు
లోతైనవెఱతు లోలోపలికిఁ దీయకుము
నాతోనె యీవగలు ననువింత సేయకుము
తలరోరి నీచోర తనను లేటికిఁగూడుఁ
తొలుపల్కులకుఁ గదా దూఱెదపునను నేఁడు
తలచూప నెందుఁ బోఁదరము నీకేవేళ
కలికి నీచనుగొండకడనుండు నీవేళ
పూనుకొని మోరతోపునఁ బోవ బోనీను
నేను నీకటిభూమి నిల్తు నేడకుఁబోను

క్రొవ్వాఁడి నీచేతి గోరఁ జీరఁగ రాకు
నవ్వేదను నీమేన నాటింతు నా పోకు
వేఁడెదవు కోపంబు విడిచితిని మన్నించి
మూఁడులోకంబు లిమ్ముల నేలనామించి
తావికుంకుమశోణితహ్రదము చేసితివి
కావునను నేఁగట్టుగని మేల దీసితివి
వనములో విహరించు వాంఛపుట్టెనె నీకు
నినసూతిపైఁ బ్రేమ హెచ్చ నట్లనె పోకు
బలశాలి వాఁడు పైపై నీళ్లు చల్లకుము
చెలియ నీయధరమధు సేవవలె మళ్లకుము
మగవాండ్ర నింతగా మరులుకొల్పితివౌర
వగలాఁడి నే జక్కవలువఁ గట్టఁగ నేర
కలికిచెయ్వుల నెన్ని గతుల మించెదో యింక
వెలఁది ధర్మపుత్రోవ విహరింతు నీకింక. 162

వ. అని పెక్కుతెఱంగుల మర్మగర్భితంబులయి శర్మదంబులగు నర్మోక్తులు వెల
యంగఁ గర్మసాక్షికూర్మినందననిర్మలోర్మికలఁ దేలి కుసుమధర్మధర్మసధర్మ 163
భ్రూవిలాసపటుభర్మపటునితోడం దటము సేరి యంతట.

మ. బురుసాసీరలు గట్టి జంటరవికల్పొంకించి సంపంగిక్రొ
వ్విరిదండ ల్మెఱిగొప్పులం దుఱిమి తావిన్మించు గంధంబుఁ గ
స్తురియున్ గోవజవాది కుంకుమము మెచ్చుల్లుల్కఁగాఁ బూసిక
ప్పురపున్ నాభులుదీర్చి సొమ్ములిడి యంభోజాతపత్రేక్షణల్. 164

సీ. చికిలి సేయించిన చిగురుఖండాజోదుకన్నె గేదంగిచేకత్తు లనఁగఁ
కందర్పుఁ డాడించు కుందనాటకమునఁ బొల్చు కుందనపుకీల్బొమ్మ లనఁగఁ
జిలుకతేజీదొర శృంగారవనమున మెలఁగెడికస్తూరిమెకము లనఁగ
రతిరాజుమణిపంజరమువాసి తమయిచ్చఁ జెలఁగెడు ముద్దురాచిలుక లనఁగఁ

తే. గొలను వెలువడు రాయంచకొదమ లనఁగ
మేఘములఁ బాయు క్రొక్కాఱు మెఱుఁగు లనఁగఁ
బూర్ణిమాచంద్రకళలనఁ బువ్వుఁబోండ్లు 165
వెలసి రభినవశృంగారకలనమునను.

ఉ. ఒక్కతె పూలుచుట్ట మఱియొక్కతె గంధమెంద ముందె వే
ఱొక్కతె మిన్న సొమ్ములిడ నొక్కతె బంగరుసాలువ గట్టఁగాఁ
జక్కెరవిల్తుకన్న నెఱచక్కఁదనంబుల జాణరాయఁ డ 166
మ్మక్క యనంగఁ జాలిన యొయారమునం దగె నట్టివేళలన్.

సీ. స్వామి పరాకు హెచ్చరికంచుఁ గొందఱు పంకజాక్షులు బరాబరులు సేయఁ
గీలుకంకణముల కేలెత్తి కొందఱు మోహనాంగులు కొల్వు మ్రొక్కులిడఁగఁ
దంబుఱమీటి కొందఱు కుందరదనలు తనమీఁదిపదములు వినికిసేయ
ఘనగోపికామానధనహారి యనుచుఁ గొందఱు చెలులు బిరుదపద్యములు చదువఁ
తే. గోమలుకొందఱు దగ నూడిగములు సేయ, భవ్యయామునసైకతభద్రపీఠి
రాధనంకంబునుంచి రా రాజసమునఁ, బెద్దకొలువుండె గోపాలభిదురపాణి. 167

మ. తొడపైనుంచిన రాధికామణియు నెంతో వేడ్కతోఁ గప్రపుం
మడుపుల్ప్లొననొక్కి తానొసఁగఁ బల్మాఱున్విలాసంబు గ
న్పడఁగానందుచు మోవినొక్కుచును బైపైఁబొంగు పాలిండ్లఁ గే
లిడుచుం జెక్కిలి ముద్దుగొంచు నలరెం గృష్ణుండు లీలాగతిన్. 168

సీ. తరలాక్షి యొకతె చేసుగటినడ్డము సేసి బోటినొక్కతె కన్ను గీఁటికొనియె
సిగ్గులేదేమి చూచెదవంచు నొకలేమ భామనొక్కతెను జేవట్టిదిగిచె
సుదతియొక్కతె యట్టెచూచిజంకెన బొమ్మముడితోనుచుక్కని మోముత్రిప్పె
నెఱుఁగవా యిందురాయిఁకనంచు నొకకల్కి చిలుకపై నిడియట్టె కెలయసాగె
తే. మఱియుఁ దగునీరసంబున మగువలెల్ల, గుసగుసలఁబోవవారల కోర్కెనెఱఁగి
యందఱకు నన్నిరూపులనతులగతుల, రతులనలయించె గోపికారమణుఁడపుడు.

చ. వలిచనుగుబ్బలూఁతగొని వాతెఱగ్రోలుచు నెత్తి కౌఁగిటన్
మెలఁపుచుఁ గొంతసేపు తమిమించఁగఁ గేళిఘటించి తెచ్చుకో
లలయిక నూరకున్న జలజాక్షునిచిత్త మెఱింగి గోపికల్
చెలఁగుచుఁ దాము పైకొనిరి చెల్వొఁడ చిక్కలి వంచు నవ్వుచున్. 170

సీ. కలగళధ్వనులతో ఖగకులంబులు మ్రోసెఁ గ్రమ్ము నిట్టూర్పుతో గాడ్పువిసరెఁ
దెగుముత్తెసరులతోఁ దెరలెఁ దారావళి చెదరుముంగురులతో మెదలెఁదేంట్లు
కులుకుగుబ్బలతోడఁ జెలరేఁగె జక్కవ లీవ్వదువేనలితోడ వీడెఁదమము
నెమ్మోముచెమటతోఁ గ్రమ్మెఁదమ్మినితేనె సొగయుగన్నులతోడఁ దొగలమునిఁగె
తే. నింకమీమీగృహంబులకేఁగవలదె, యనుచు రత్యంతమున గృష్ణుఁడాదరమునఁ
బలికినను విన్ననై గోపికలముఖాబ్జ, తల్లజంబులతోఁ దూర్పు తెల్లనయ్యె 171

తే. అంత వారల మక్కువ నక్కుఁజేర్చి, యిందుముఖులార యీవేళ నిండ్లకేగుఁ
డటులనయ్యెడు రాత్రులయందుననుచు, నమ్మికలొసంగి హరివంప నలినముఖులు.
తే. వెన్నుఁగనుఁగొని కనుఁగొనివిడిచిపోవ, లేక తమిమీఱఁగాఁ గౌఁగిలించికొనుచు
రేయి రమ్మని వేఁడుచు వేయువగల, మఱలి రొకభంగి గోపికామానవతులు.
సీ. అంఘ్రులు ఘలుఘల్లుమనఁగఁగీలూడ్చి వైచినరత్నఖచితమంజీరములును
హొయలుగాఁ గొప్పుల పయిపయిఁ జరుపుచో జాఱిన కమ్మగొజ్జంగివిరులు

త్వరఁగొన్ని డ్రెవ్విన దగఁగ్రువ్వగాలేక యట్టవేసిన తారహారములును
ఘణిఘణిల్లనమ్రోయఁగా విసర్జించిన చిఱుగంట మొలనూలి సరిపెణలును
తే. మరలి త్రోవలఁగంచు విస్మయముతోడ, నాదునిలు వెళ్ళినంజాలు ననుచు వెడలి
నట్టిరమణులురమణులేమంద్రొయను భ,యముననిజగేహములుసేరి రవనినాథ.

తే. కొమిరె చందురుకావి పెక్కైములలీల
నమరె నరుణోదయద్యుతు ల్కమలనాభు
రథమువలెఁ దోఁచె రవియంత రశ్మిగణము
లలమ ద్విజసంఘములకలకలము లెసఁగ. 175

మ. తళుకుంగన్నుల కెంపు కెంపు జిగినిద్దామోవిబల్ గెంపు చ
న్నులపై గ్రొన్నెల సొంపు సొంపుగనియుఙ్ నోరెత్తఁగాఁజాలక
త్తలుమామ ల్మగలుఙ్ లతాంగుల యశోదాపుత్త్రుఁ డెన్నే నిమా
యలుగావించెనొ కాకి కాక యిటు సేయంబూనునే దాసులన్. 176

వ. అంత శంఖజూట వృషభాసురకేశిహంతకడ కొకనాఁడు నారదుం డరుగుదెంచి
సత్కృతుండై యిట్లని నుతించె. 177

ఉ. శ్రీవసుదేవపుత్త్ర సరసీరుహనేత్ర సువర్ణనేత్ర బృం
దావనమిత్ర పుర్యహవినస్యద మిత్ర.........సం
భావితగోత్ర వేత్రపరిపాలిత గోత్రకరాంత గోత్రతా
రావగగోత్రకృష్ణ యదురాజశిఖామణి నిన్నుఁ గొల్చెదన్. 178

వ. అని ప్రశంసించి భావికార్యవృత్తాంతంబు దెలిపి చనె నంత జిఘాంసాకంసప్ర
హితుండై విప్రహితుండగు నక్రూరుఁడును రేపల్లెకు నరుగుదెంచి వల్లవీవల్లభు
పాదంబులకుఁ బ్రణమిల్లి యిట్లని నుతించె. 179

చ. జయజయకృష్ణకృష్ణ ఘనసన్నిభవిగ్రహ విగ్రహాక్షమా
జయజయ దేవదేవ జలజాతరవిక్రమవిక్రమస్పృహా
జయజయ శౌరిశౌరి వరసంవృత మార్గణ మార్గణప్రియా
జయజయచక్రి చక్రి వరసంభృత గోపకగోపకల్పనా. 180

వ. అని యక్రూరుం డభినందించిన నందనందనుఁ డానందించి నందయశోదాను
మతుండై రాధాదిగోపికల నూఱడించి బలరామాక్రూరసమేతుండై మధురా
పురంబున కేఁగునెడ. 181

క. భువనవ్యాపకుఁ డగుమా, ధవుఁడప్పుడు చూపె భక్తతమునకు యమునా
భువనంబున మృదుతాజిత, భవితాఖిలనీలమూర్తి ప్రత్యక్షమూర్తిన్. 182

క. అక్రూరుని వెంబడిగాఁ, జక్రాయుధుఁ డేఁగుదెంచి సహితాగ్రజుఁడై
చక్రాది దివిజగేహస,మక్రమ మణిధామమధుర మధురకు నంతన్. 183

సీ. రజకునిఁ గొట్టి వస్త్రములు గట్టకయున్న దనకు లేదా యెనే కనకపటము
వెస సుదాముఁడొసంగు విరులు దాల్పకయున్న వక్షఃస్థలిసి లేదె వైజయంతి
కుబ్జ చేకలపంబు గొనకున్న నిందిరాకుచకుంభఘుసృణంబు కొదవె తనకు
సంధకారాతివిల్లపహరింపకయున్న నరయమే మునురాముఁ డనుచుఁ దన్నుఁ
తే. గరివరదుఁడయ్యుఁ జెల్లునే కరి వధింప, భువనపతియయ్యుఁ జెట్లతోఁ బోరవలెనె
హరికి నిదియు వినోదంబు లయ్యెనేమొ, యనుచుఁ దోవచ్చు నక్రూరుఁ డనఁగ శౌరి.
క. చనువున బలిమిం దగఁగై, కొనఁదగుఁ గద మేనమామ కూఁతురి నికఁ గం
సుని జంపి జయరమాక, న్యను వరియించెఁ ముకుందుఁ డందఱు మెచ్చన్. 185
క. ఆశింపఁడయ్యెఁ గంస, శ్రీసర్వంబునకు నుగ్రసేనునిఁ బతిఁగాఁ
జేసెం బరమానందము, చేసెం దలిదండ్రులకును శ్రీహరియంతన్. 186
తే. గొల్లయిల్లాండ్ర మానంబుఁ గొల్లలాడి, నట్టికల్లరి బ్రహ్మచర్యంబుఁ బూనె
వెనుకటికె గాని యిటువంటివిద్య లేదు, వెనుక నొకనాఁడు కుబ్జఁ గూడినదె గాని.
క. గురుసుతునిఁ దెచ్చుకొఱకై, యరిగిన శంఖంబు దొరకె హరికిం దద్దు
ష్కరకార్యకార్యఘటనము, దొరకిన సత్కీర్తిమూర్తితోఁ దగె ననగన్. 188
వ. అంత. 889
సీ. నలువంకఁ దగు కాంచనముల పూమొగ్గలు ప్రజ్వలస్తంభదీపములు గాఁగఁ
పొన్న క్రొన్ననకమ్మపుప్పొడి దిన్నెయడంబు మీఱినదాడిమంబు గాఁగఁ
దళుకెందలిరుటాకుల గుంపు లందందఁ జఱచు హరిద్రహస్తములు గాఁగఁ
గలకలకంఠికాకలకలనంబులల్లో నేరెడి పాట యనువు చాటఁ
తే. జేరిమమీఱంగ లతకూన పేరటాండ్రు, కొమరు క్రొవ్విరి వెండిపళ్లెములఁ దేటి
యలఁతిజిమ్మిలి వాయన మందుకొనఁగఁ, బ్రథమఋతువయ్యె వనలక్ష్మి ప్రాభవమున.
తే. అట్టివాసంతవేళ నుద్యానమునను, మక్కువఁ జరించుచు మురారి యొక్కనాఁడు
చెలిమిమీఱంగ నుద్ధవుఁ జేరఁ బిలిచి, పలికెఁ గెమ్మోవి చిఱునవ్వు మొలకలెత్త.
ఉ. అక్కట నన్నుఁ బాసి క్షణమైన సహింపఁగలేరు గోపిక
లచ్చక్కెరబొమ్మ లేకరణి నైఁచిరొ యిన్నిదినంబు లందు లో
మిక్కిలి రాధ యీయెడను మేను భరించుట దుర్లభంబు నీ
వక్కడి కేఁగి కృష్ణుఁ డిదె వచ్చె నటంచు వచింపు ముద్ధవా. 192
ఉ. అత్తల మామలన్ మగల నన్నలఁ దమ్ములఁ దల్లిదండ్రులం
జిత్తులదుద్దువెట్టుచును జీటికిమాటికి నన్నె చేరఁగా
వత్తురు మేలుకజ్జములు వంతుల కిత్తురు నిండుఁగౌఁగిటం
గ్రుత్తురు మారుకేళికను గూడుచు మెత్తురు మత్తచిత్తలై. 198
శా. ఏ నక్రూరుని వెంట వచ్చునపు డట్టే నన్ను వీక్షించి నేఁ
డైనన్నిల్వ మటంచుఁ గన్నుఁగొనలం బ్రార్థించినం గూడదం

టేనెమ్మోములు వంచి యుస్సురనుచు న్నేత్రాంబువర్షంబులన్
నానంజేసిరి పైఁటలచ్చెలులు మానన్ నేర్చునే యుద్ధవా. 194

ఉ. ఎన్నఁడుగారవింతు నొకొయేనిఁక నిచ్చటనుండివచ్చినం
గన్నెలు గౌఁగిలించి ముఖకంజము లక్కునఁ జేర్చిమక్కువం
గన్నులబాష్పము ల్దొరఁగ గద్గదికోక్తుల నన్నుదూఱినం
దిన్ననిమాటలం గలఁక దేర్చుచు వేడుక నోలలాడుచున్. 195

సీ. చొక్కమైమఱగంటఁ జూడఁగానేర్చిన నప్సరస్త్రీలనీడనఁగవచ్చు
నడకువ తిన్నగా నడుగిడ నేర్చిన నాగకన్యల నీడనంగవచ్చు
నెలవంటిముద్దుమోములు గల్గెనేని గంధర్వసతుల నీడనంగవచ్చు
మెఱుఁగుఁదీఁగెలవంటి మేనులూనినను గిన్నరకామినుల నీడనంగవచ్చు
తే. నితరమానవకాంతల నీడనంగ, రాదు కల్లలుగాదు నీ మీఁదియాన
కంతుప్రతిసృష్టి యేమొ యీకంజముఖులు, బ్రహ్మసృష్టిని గాన మాపాటివారి.

క. చుక్కలలోపల మిక్కిలి, చొక్కంబగుచంద్రరేఖ సోయగమున నా
చక్కెరబొమ్మల మించిన, చక్కఁదనంబునను రాధ సన్నుతికెక్కెన్. 197

సీ. సొలపుమీఱఁగ నోరచూపులుచూచెనా వలరాచజాలరి వలలు వెదకు
మొలకనవ్వులు గుల్క మొగమింత మెత్తెనా ఘనచకోరముల యాఁకండ్లుదీరు
ముద్దుమాటాడి కెమ్మోవి గదల్చెనా కలకలధ్వనులఁ గోయిలలు చేరు
నొయ్యారమునఁ జిల్గు పయ్యెదజార్చెనా కుంభిరాజములు ఢీకొనఁగడంగు
తే. నాచపలమీనలోచన నామృగాంక, వదన నాపల్లవోష్ఠి నామదగజేంద్ర
కుంభజృంభితవక్షోజకుంభ రాధ, నభినుతింపంగ శక్యమే యజునికైన. 198

తే. మగువ నెఱికప్పుగొప్పు నమాసయనుచుఁ
బొలఁతి నెమ్మోముఁ గన్గొని పున్నమనుచు
భ్రమసియుండుట సంతసపర్వమయ్యెఁ
గలదె యిటువంటి వింత లోకంబునందు. 199

తే. ఇంటివార లోకించుక యెఱుఁగనీయ, రాదనుచు సంచరింతుము రాధనేను
నాభయము సంభ్రమముఁ జేయు నవనిపాన, కంబులోపలిమిరియపుకార మట్లు.

సీ. ఒకగుబ్బనాప్రక్క నొరయ మూఁపునఁ గేలి నిడునుత్సవములసందడులయందు
జాతరలోనున్న సన్నసేయుచు లేని పనులఁ బెట్టుకవచ్చు భవనమునకు
సంకేతమొనరించు సంధ్యవేళను దానె వెదకుచో టిదియంచు వేడ్కమీఱ
నడురేయి నిద్రించు నను లేపి కొనిపోవు వేగ యామునతీరవిపినమునకుఁ
తే. బాటఁబాడిన నామీఁదఁ బాటబాడు, మించు పాలిండ్లయందు నేనుంచునట్టి
పచ్చిగోరులు పయ్యెదవిచ్చివిచ్చి, పెరిఁగి లేచిన గనురాధ వింతవగల. 201

మ. కలకంఠు ల్వ్రాలిగుబ్బజంట నెలవంక ల్వ్రేఁడ నేమేనియుం
బలుకన్నేరక రాధ నీళ్లునమలున్ బంతిన్ యశోదాంగనా
తిలకం బేమిటి మాట తాఁకినవి యింతే కేతకీకంటకం
బులు బొమ్మం జదలింప నట్లయను నప్పూఁబోణి లేనవ్వునన్. 202

క. ఆనాఁటి వినోదములె, న్నైననంగలవైననెన్న నాకలుగునొకో
యానారీ పరిరంభం, బేనాఁటికినైననచ్చు నిదె హరి యనుమీ. 203

క. అనిపంపనుద్ధవుఁడుచని, వనితలతో మాటలాడి వచ్చిలతాంగు
ల్వినిపింపుమనినమాటలు, తనతోఁ జెప్పిన మురారి దరహాసమునన్. 204

ఉ. ఏమనిరోయి యుద్ధవ మృగేక్షణ లా మధురాపురంబులోఁ
బ్రేమను వన్నెవెట్టివలపింపఁగ నాయకురాండ్రు గల్గ మా
మోములఁ జూచునే యిఁకను ముచ్చటగా ననిరే బలాబలా
యేమిటిమాట నామనసొకింత యెఱుంగరుగా వ్రజాంగనల్. 205

ఉ ఎప్పుడు వచ్చునంచుఁ దమి హెచ్చఁగ నొక్కెడఁ గాచియున్నచోఁ
గొప్పరపీడ గబ్బిచనుగుబ్బలపయ్యెద జాఱ సంభ్రమం
బుప్పతిలంగఁజేర ముదమొప్పఁగ వచ్చియుఁ గౌఁగిలించుచో
నప్పటిసౌఖ్యమింత గలదా వెలబోటులయందు నెయ్యెడన్. 206

మ. అనినన్నవ్వుచు నుద్ధవుండు కమలాక్షా ముద్ధజారాంగనా
జనసంగం బిది యెంత మన్మథకళాశాస్త్రైకపారీణలై
వినయోక్తు ల్ఘనరక్తులు న్వెలయఁగా వేయాఱుబంధంబులం
బెనఁగంజాలిన ప్రౌఢవారసతులం జేర్కొన్నచో నావుడున్. 207

మ. ఐనం జాతమటంచు నున్నయెడ నబ్జాక్షానుకూలంబుగా
భానుం డస్తనగంబుఁ జేరఁజనుచోఁ బ్రాగద్రికూటంబునన్
శ్రీనాథప్రియకారియై పొడమె రాజీవారి తచ్చంద్రికా
శ్రీనైపుణ్యము మించెఁ జోరజనరాజీవారియై యయ్యెడన్. 208

సీ. తళుకుసంపఁగిమొగ్గతాయెతుల్మెఱయంగ నరవిరివిరజాజి సరులుచుట్టి
తీరుగాఁగస్తూరి తిలకంబుదీరిచి మేలిమి బురుసారుమాలగట్టి
మురువైన హురుమంజిమురువుతోఁ గట్టాణి ఘనమైనగొప్ప చౌకట్లుదాల్చి
తావికుంకుమపు గంధముపట్టె యురమున రాణించు తారహారములువైచి

తే. వలిపెచెంగావి దుప్పటి వల్లెవాటు, నేలజీరాడ గిలుకుపావాలు మెట్టి
చికిలుసానాకరంబునఁ జెలువుగులుక, నగధరుం డొంటిగాఁ దన నగరువెడలె.

తే. వెంట నరుదెంచు నడప వాల్గంటిచేతి, యుదిరియడపంబు గైకొని యుద్ధవుండు
కెలనఁజనుదేర పరిజనంబులను బనిచి, కమలనేత్రుఁడునగరమార్గమునఁజనుచు.

సీ. విటవిటీసల్లాపవికవికహాసము ల్గళనాదసహకారికలరవములుఁ
బురుషాయితాంగనాపరిహాసవచనము ల్చటులకచాకర్ష సంభ్రమములుఁ
దత్తహృత్కళాదిభేదనముష్టిఘాతము ల్మోదకల్పితశుష్కరోదనములుఁ
గోపనానూపురకోలాహలంబులుఁ గఠినరతాసహాక్రందనములుఁ

తే. బ్రథమరత్యంతకామినీప్రార్థ్యమాన, సరసశృంగారపదపద్యసంభ్రమములు
వేణువీణావినోదము ల్వినుచు వేశ్య, వాటిలో వాసుదేవుండు వచ్చునపుడు.

తే. చకితనేత్రలు దమతమ సంభ్రమములు, వదలి కృష్ణునిఁ జూడఁగా వచ్చిరపుడు
ఏమియాశ్చర్య మాతని నెప్పుడెపుడు, గాంతుమని యున్నవారలు గారె వారు.

సీ. విడువిడురా యని విటుని చెక్కిలిగొట్టి తనమోవి విడిపించికొని యొకర్తు
విటుఁడు పయ్యెదఁబట్టి విడమిఁగు చ్చెలలెల్లఁ జనఁబోఁకముడిబట్టుకొని యొకర్తు
వసగాదు వలపురావలెనంచుఁ గినుకతో నధిపుకౌఁగిలివిడనాడె యొకర్తు
రతిమధ్యమున లేచి రమణుదుప్పటి చీర యనుచు నట్టిటుఁజుట్టుకొని యొకర్తు

తే. కేళిసదనంబు నందుండి జాలకముల, గాంచి రితరులు ద్వారభాగములఁగడచి
కొలనఁ జేరియు నేఁడి శ్రీకృష్ణుఁడనుచుఁ, జెలులు వేఁడిరితమకంబు కొలఁదిమిగుల.

చ. కనుఁగొని కృష్ణుఁ గామినులు కంతునిబారికిఁ జిక్కి చొక్కుచుం
గొనకొని యేమినోఁచిరొకొ గోపిక లోపికమీఱ నిట్టి దే
వుని మనసార నిద్దపుగవుంగిటనుంచఁగ నిప్పు డేమిటా
రిని గరుణించి వచ్చెనొకొ ప్రేమ నటంచును జూచుచుండఁగన్. 214

చ. కలికిమిటారికత్తె నయగారిచొకారపు మేలుబంతి క
న్నెలతలమిన్న బంగరపు నిగ్గు మనోభవురాజ్యలక్ష్మి నాఁ
గలయొకకాంత మాధవునిఁగన్గొని మోహరసైకలోలయై
తొలఁకెడు వేడ్కతో హరిని దోడుక రమ్మని తల్లిఁబంపినన్. 215

సీ. కప్పువేసిన వెండ్రుకలగొప్పసవరంబు సవరించి పెట్టినజాఱుకొప్పు
దురుసుగాఁ బైకెగఁద్రోసికట్టినవాలుఁజనుదోయి బిగిచూపుజంటఱవిక
మిసిమిపైపూఁత క్రొమ్మెఱుఁగు నెమ్మోమున సొగసుగా నిడిన కస్తూరిబొట్టు
జిగిదక్కి స్రుక్కిన చెక్కిలికుబ్బుగా దాపిన కపురనెత్తావి విడెము

తే. వడియు నేమ్మేని కొకవింత బెడఁగు నెఱపు, సరిగెచెంగావిపావడ చలువవలువ
చెలువుగులుకంగఁ జెలువు చెంగలువబంతి, హరికిఁగానుక యొసఁగిలోలాంబుజాక్షి.

క. కేలెత్తి మ్రొక్కుతఱి భుజ, మూలనఖక్షతలు చెలఁగు మురువున మోహముం
గీలుకొలుగంటివడువుగ, మేలిమి దెలుపంగ హరికి మెలఁతుక వలికెన్. 217

తే. దేవరకు గంధమొసఁగిన పూవుఁబోఁడి, వక్కలాకులునైకొని వత్తురనుచు
నింటికై తోడితెమ్మనె నిపుడటన్న, నౌనె యాకుబ్జగేహమా యనుచు శౌరి.

క. అనుటయుఁ గుబ్జానామం, బునకుం బని లేదు స్వామిపుణ్యంబునఁ జ
క్కనిదయ్యె నియ్యెడను నే, ననరా దీవాడఁగలరె యీపాటిచెలుల్. 219

తే. అనిన నీకేల సంకోచ మంబుజాక్షి
కంతుసింగాణిమువ్వంక గాదె మెఱుపు
పలుదెఱంగుల మెఱయదే పద్మముఖికి
మునుపు కొదవేమి యనుచు నమ్ముదితఁ గనుచు. 220

సీ. నీరజాననముద్దునెమ్మోము చెలువంబు గనుఁగొన్నఁ బద్మిని యనుచుఁ దోఁచెఁ
గంబుకంధరకంఠకంబుసౌందర్యంబు గనుఁగొన్న శంఖిని యనుచుఁ దోఁచె
హస్తీంద్రనిభయాన యానశృంగారంబు గనుఁగొన్న హస్తిని యనుచుఁ దోఁచె
నీమనస్వినికి నాపైమది గల్గుట గనుఁగొన్నఁ జిత్తిని యనుచుఁ దోఁచె

తే. జాతియెయ్యది యొక్కొ యీనాతికనిన, మాధవున కేల జాతిసంబంధమనుచు
నుద్ధవుఁడు వల్క నవ్వుచు నుద్ధవమున, నద్ధవుఁడు సేరఁగావచ్చు నవసరమున.

చ. పొదిగిట నిల్చి చూచు విరిఁబోఁడి ముదం బెదఁ బిక్కటిల్లఁగా
నెదురుగవచ్చి తోనచెలులిచ్చిన కమ్మనితావినీటఁ ద
త్పదజలజాతము ల్గడిగి పయ్యెదచేఁ దడియొత్తి యింపుసొం
పొదవఁగఁ గేలొసంగి వినయోక్తులఁ దేనియలొల్కఁ బల్కుచున్. 222

సీ. గోపికారమణులఁ గూడుక క్రీడించు శ్రీకృష్ణు వ్రాసిన చిత్తరువులు
సకినెలతలగడ ల్పువ్వుదైనను దోన కివకివల్గొణుగుపావపుజోళ్లు
కమ్మక్రొవ్విరిమేలుకట్లకుఁ దేటులై తిలకించు సాంబ్రాణిధూపములును
బదివన్నె దివ్వెకంబమున మాణిక్యంబు లీల నెంతయుఁ బ్రజ్వలించుదివ్వె

తే. గలిగి విలసిల్లు కేళికాగారమునను, జాళువాకోళ్ళ పట్టెమంచంబునందు
ధవుని వసియింపఁ బంచియుద్ధవుని జెంతఁ, బసిఁడిగద్దియనుండె నప్పద్మగంధి. 223

తే. వక్కలాకులు విరులొక్కవరుససొమ్ము
అవికెపావడ జంట చెఱంగుచీర
యుద్ధవుఁ డొసంగ వింతసేయుదురె యంచుఁ
జెలువజనని ప్రియోక్తులు పలుకుచుండ. 224

తే. సదనమునకేఁగి పన్నీట జలకమాడి, హరువుమీఱంగఁ గైసేసి యారగించి
లలితమన్మథసామ్రాజ్యలక్ష్మివోలి, వచ్చినిలుచున్న చెలిచెలువంబుఁ గాంచి. 225

సీ. శశిసహస్రకళాప్రసన్నుఁడై యుండెనా చెలిమోముతో సాటి సేయవచ్చు
జలజపత్రములు చేరలకెక్కుడుండెనా పొలఁతికన్నుల సరిఁబోల్పవచ్చుఁ
బదియేడువన్నెల బంగారు గల్గెనా కలికిమేనికిఁ బ్రతిఁబలుకవచ్చుఁ
గనకాద్రికింక నొక్కటి జోడుగల్గెనా వనితగుబ్బల కెన యనఁగవచ్చు

తే. ననుచుఁ బొగడుచుఁ దలయూఁచి హరి వయస్య
మోముఁ జూచిన యంతట స్వామికరుణ
యట్టిదే కాదె యాశ్చర్యమా యటన్న
మంచిమాటంటివని వేశ్యమాత యపుడు. 226

తే. కామినీమణి చిన్నది యేమియెఱుఁగ, దెటుల మతి నెప్పి సేవ సేయించుకొనఁగ
వలెనొ మీచిత్తమనుచు నచ్చెలువ చేత, విడియమిప్పింపఁ గైకొని వెన్నుఁడపుడు.

క. గందవొడి వక్కలాకులు, నందుక నుద్ధవుఁడు వారిజాక్షులు సన గో
విందుఁడు గాంభీర్యంబున, ముందుగఁ దను జెనకకున్న మోహము మీఱన్.

సీ. మడుపు పాలుటయును మదిరాక్షిసకినెలు గులుకుమంచముమీదఁ గూరుచుండి
చిఱునవ్వుమోమునఁ జెలువుని పాదపల్లవములు కోమలోరువులనుంచి
తలిరులు పెనఁగొను చెలువున నొత్తుచు గిలిగింతగొనఁగఁ గెంగేలుదొడల
సోఁకించుచును గోటి సుదలంటఁ బిసుకుచుఁ గరకంకణంబులు ఘల్లుఘల్లు

తే. మనఁగఁ జిటపొటగ్రుద్దుచునంగుళంబు, లొయ్య నెటికలుదివుచుచు నెయ్యమునను
గన్నుఁగవనొత్తుచును గబ్బిచన్నుఁగవను, జేర్చుకొంచుఁ బదాబ్జనం సేవచేసి.

చ. పలుకవదేమి సామి యొకపాటివధూటిని నీవు మెత్తువే
చెలువముగుల్కురాధవలెఁ జిత్తమురంజిల సేవ సేయఁగాఁ
గలిగినకాంతఁ జేకుఱిన గాశివు డాపెఁ దలంచుకొంటివో
పులుకలు నిండెనంచు విరిబోణి ముదంబునఁ బక్కఁజేరుచున్. 230

సీ. ఏదేది సామి నామీఁదిప్రేమకు గుఱు తనుచుఁ బుక్కిటివీడియంబుఁ గొనుచు
నవు మంచివగలకాఁడవె నీవు చేనందుకొన వంచు విడెము పల్లొననొసఁగుచు
విడువరా మడుపుసందడి మోవి నేలనొక్కెదవంచుఁ గినిసి జంకించుకొనుచు
మొదటనే నునుబోఁకముడికిఁ బెనంగెదు పసగాదొతమియంచు మసలుకొనుచు

తే. నెంతదడ వూరకుండఁగా నేమియెఱుఁగ
వేమొ యనియుంటి నీవేల యెఱుఁగ వింత
నాఁడె ప్రేపల్లె సతులఘూనములుగొన్న
చతురుఁడవుగావె యన నగి శౌరి పలికె. 231

చ. చెలి యాభీరుల నెన్న నేల యిదె యక్షీణప్రతాపంబుతో
నలరున్నె జవజీరుపోరునను బోరాడంగ నీకే తగుం
దొలుతక్షరాధకుఁ జెల్లు నన్నుఁగినుకక్ష లోలాక్షి దేవాంగనా
తిలకం బేయది యంచు మార్గ్యాగముగా ధీరుండు లేనవ్వునన్. 232

చ. వనితరొ కోపమేమిటికి పల్లవకాంతలలోన జాణయా
నని యలరాధఁ జేర్కొనుట యంతియె నీసరిరైనఁ జేసినం

గినుకను నేర్పుసూపుటలు గేలిగదా యని వేడి నిక్కమౌ
నని మరుఁడెచ్చరింప ఘనమౌ తమి మన్మథయుద్ధలోలరై. 233

సీ. అంగనకనుబొమ సింగాణి యెక్కిడి పొరిఁబొరిఁజూపుఁ దూపులునిగుడ్పఁ
బతివానిలక్షణ ప్రత్యస్త్రములఁ ద్రిప్పి నిఖిలాంగకంబుల నిగుడఁజేయ
నభిమంత్రితంబులై యవి వశీకరములై కుచకుంభమధ్యంబుఁ గ్రుచ్చునపుడు
కుంకుమఘర్మపుఁ గ్రొన్నెత్తురందంద యలరంగఁ గళవట్టినట్టు సొగయ

తే. నలుక బలమేడకోఁజన నటపటాగ్ర, కలితకేతువు వాల్పెలోకట్టుసెదరి
బట్టబయలయ్యె రణమహీభాగ మంతఁ, గాంతలోనయ్యెనని శౌరి కౌతుకమున.

క. స్తనకుంభికుంభయుగము జ, ఘనఘనచక్రంబు నఖముఖక్షతములు గా
నొనరిచి బాహాయుద్ధం, బునఁ బెనఁగుచుఁ గ్రిందుపఱిచి పోరఁగనంతన్. 235

చ. పొలఁతుక క్రిందుమీఁదగుచు భూషణతూర్యనినాద మొప్పఁగా
కొలకనకోళ్ల లావుకలు కోకిలము ల్కలహంసము ల్శిఖా
వళములు బారువాలు నలువంకఁ బ్రతిధ్వను లీయలీయమై
గళరవము ల్ఘటించె రతికాంతరణాంతరశంఖఝంకృతిన్. 236

సీ. అంగంబులపు డేకమయ్యెనో నా గట్టిగా బాహులతలచేఁ గట్టికట్టి
మొనలుఁబొమ్మునాటి వెనుచక్కి వెడలఁగాఁ గోఁడెగుబ్బలఁబొమ్ము గ్రుమ్మిగ్రుమ్మి
యలుకలు కబళించి యధరాధరము పంటఁజిక్కించికొని గంటి చేసిచేసి
మొనగోర నిజబాహుమూలము ల్కంఠంబు చిన్నారిచెక్కులుఁ జించిచించి

తే. యతనుసమరంబు సేయు నయ్యతివక్రిందు
బఱిచె హరి యంత నంతలోఁ బద్మముఖియు
మరలి పైకొనె మొలనూలి చిఱుతగంట
మ్రోఁతచే డిండిమధ్వని బ్రోదిసేయ. 237

ఉ. కుంచితపాదయై తివురుకోపులుమీఱఁగ ధూర్తకృష్ణునిన్
వంచనచేసి క్రిందుపడవైచితి నింకిట నీమదం బడం
గించకపోదునే యనుచుఁ గేరడము ల్పచరించు చెక్కుడా
టించుఁ గురుల్గ్రహించు నెఱతెక్కున వాతెఱ గ్రోలు వ్రాలుచున్. 238

తే. అంతనొక్కింత బడలి పద్మాయతాక్షి, స్వామిచెంగటనే పౌరుషంబు నెఱప
నెంతదాన నటంచు శయించి చిత్ర, రతులఁ దేలించెఁ జోశీతిగతుల శౌరి. 239

వ. అప్పుడు. 240

సీ. ఏదేదినాసామి యిది వింతయౌనంటి వని గళధ్వని మెచ్చుకొనెడి సొలపు
శౌర నాప్రాణనాయక యేలితివి మేలు మేలని రతిశక్తి మెచ్చుమెలఁపు
నయ్యలూ నీదాసి నయ్యెదరా పాయకుర యంచుఁ దమిరేగి కొసరుపలుపు
బడలితివేమొ నా పంచదారలమోవి యిందరాయని తేనెలిచ్చుతలఁపు

తే. వలసినానింక విడవరా యనుచుసాక్షి, మోడ్పుకన్నులఁగెంగేలమ్రొక్కునలపు
బతిని గరఁగించెఁ బతికేళి సతినిగరఁచె, నిరుపురును గేళివిశ్రాంతిఁ బొరసిరంత.

మ. సరసాలాపములన్ వినోదగతులన్ సంగీతసాహిత్యవై
ఖరులన్ ద్యూతకళావిలాసముల శృంగారప్రసంగంబులన్
స్మరశాస్త్రార్థవివేచనంబులను శశ్వద్ద్వంద్వవైచిత్రులన్
హరికిన్ వేడుకసేసె నిద్రపయి నీర్ష్యం గాంత రేయంతటన్. 242

వ. అంత. 243

క. కలకల పక్షులు బలుకఁగ, జలజాక్షుఁడు విస్మయమున సఖియరో యపుడే
తెలవాఱె నేమొ యొక నిమి, షమువలెఁ దోఁచెన్ విలాసవైఖరివలనన్. 244

క. నెఱజాణవు నినుమెచ్చితి, వరమిచ్చితి వేఁడుమనిన వనిత దినము నీ
పరిరంభము గావలెనన, హరి మంచిది యనియె నవిన నతివ చెలఁగుచున్. 245

చ. తలిమము డిగ్గుచో చరణతామరసంబులు పైడిగుళ్కుపా
వలు ధరియించి కేలొసఁగ వల్లభుఁ డల్లన కేళిగేహమున్
వెలువడి కాంతనిల్పి కడువేడుక నుద్ధవుకేలుదండతో
నలరుకటారి కాని నెఱయందము గేలియొనర్చు బాగునన్. 246

ఉ. చెంప కొకింతజాఱుసిగ చెక్కిటి గోరును కన్నుగోనలం
గెంపును గెంపుమోవి బలుకెంపును నెమ్మెయిచిట్లు గంధమున్
సొంపులు మీఱనారజపు సోయగ మారయటంచుఁగోరిలో
చంపకగంధులాడుకొన శౌరి గృహంబునకేగె నీటునన్. 247

క. లోకారాధ్యుఁడుగావున, శ్రీకృష్ణున కిటులనడువఁ జెల్లెం దగునే
యాకైవడి వర్తింపఁగ, లోకమువారలకు రాజలోకవతంసా. 248

వ. అంత. 249

క. హరి యక్రూరుని బంచెన్, ధర పాలిప్పించు పాండుతనయులకంచున్
కురుపతి యంధతనా స, త్పురుషుని శుష్కోపచారముల మరలించెన్. 250

తే. సైన్యములఁ జంపి యల జరాసంధధరణి
పతినిఁ బదియేడు మాఱులు పాఱఁద్రోలి
యవనుముచికుందు నేత్రాగ్ని నణఁగఁజేసి
హరి యుపాయంబుననె యపాయములు దొలఁగ. 251

క. అలభర్గనుతుఁడు జలధిన్, ఖలదుర్గమ్మైన ద్వారకాపురి సేరెన్
బలవర్గముతో హరికిన్, జలదుర్గమువలసె వలదె జనపాలురకున్. 252

శా. శ్రీకాంతాస్పదమై దమైకనిధి ధాత్రీదేవతాసంతత
వ్యాఖ్యాశాస్త్రాధ్వరమై రమైధకసముద్యద్విక్రమక్షత్రియా

నీకషోల్లసమై సమైలబిలవాణిజ్యార్యశూద్రార్జితా
స్తోకార్థాధికమై కమై జనుల కెందుం జెల్వమా ద్వారకన్. 253

తే. అప్పురి కుశస్థలియనంగ నొప్పుమున్ను, ద్వారవతినాఁగరహిమీఁదుద్వారమున
దాని సౌభాగ్యమెన్న నెవ్వాని శక్య, మల్లవైకుంఠమే తప్పదని నరేంద్ర. 254

ఉ. యాదవ వృష్ణిభోజ కుకురాంధకసాత్వతు లాదశార్హులా
మోదదశార్హులై కొలువ ముఖ్యసుధర్మసభానివిష్టుఁడై
శ్రీదయితుండు రంజిలె నశేషసురాశ్రితపార్శ్వభాగుఁడౌ
నాదివిజాధినాయకునియందమునన్ భువనంబుఁ బ్రోచుచున్. 255

సీ. మునురుక్మిణిని విన్న యనురాగ మంతరంగావాలతలమున నంకురించె
వెనుకవిప్రుఁడువచ్చి విచ్చేయు మనిపిల్వఁగొమరుమీఱఁగ ననల్కొనలుసాగెఁ
గుండిననగరంబుదండనిల్చినవేళ మేలుగీలుకొనంగఁ బూలుబూచె
శైలకన్యానివాసంబు వెల్వడఁబోఁగఁ గనుఁగొనగా దొరకాయలయ్యె
తే. నెత్తిరథమున నిడ ఫలియించెనన్య, రాజలోకంబు గెల్చి ద్వారకకువచ్చి
ప్రేమఁగల్యాణమై రతిక్రీడఁదనియ, వనజనాభునకనుభవంబునకు వచ్చె. 256

మ. మొదలం దొంగగు నేమియాడఁజను సొమ్ముల్వాసిపైఁబెట్టి ప
ల్కుదు రెవ్వారిలలో "గ తానుగతికో లోకో" యనన్ సత్యమా
నదిరా మున్నవనీతచోరుఁడని కాదా భక్తనిశ్శ్రేయస
ప్రదుఁగృష్ణు న్మణిచోరుఁ డంచనియె సత్రాజిత్తు విత్రాసియై. 257

చ. వసుమతి నెంతవారలకు వచ్చునొకానొక నింద వచ్చుచో
ననురవిఘూతిరీతిఁ బరిహారముసేయ నొకండు నేర్చునే
బిసబిసనేఁగి జాంబవతిఁ బెండిలియై మణిఁదెచ్చి యిచ్చి యిం
పెసఁగఁగ సత్యభామ వరియించె వినిందకుఁ డార్తిగుందగన్. 258

మ. అటఁగాళిందిని మిత్రవిందనుసుదంతాబ్జాక్షి భద్రామహీ
కటినిన్ లక్షణ బెండ్లియై నరకునిన్ ఖండించి వానింటఁజొ
క్కుటమైమించు పదాఱువేల మహిరాట్కన్యావతంసంబులన్
ఘటియించెం దనకుం గులాంగనలుగాఁ గల్యాణలీలాగతిన్. 259

సీ. కలహాంతరిత భోజకన్యను లాలించు స్వాధీనపతిక సత్యను భజించు
వాసకసజ్జిక యాసుదంతను గూడు విప్రలబ్ధను మిత్రవింద నరయు
ఖండితయైన లక్షణ వేఁడికొనువిరహోత్కంఠితను భద్రనూఱడించుఁ
గాళింది నభిసారికను జేరి కలయుఁ బ్రోషితభర్తృకను జాంబవతినిఁ జేరుఁ
తే. గడమ పదియాఱువేవురుకంజముఖుల, భావహావవిలాసవిభ్రమవిహార
లలితబిబ్బోకచకితలీలాదరస్మి, తాదిశృంగారచేష్టల కలరు శౌరి. 260

క. నీళానీలాలకరా, ళాలలనను దోడితెచ్చి దయమీఱంగా
నేలెం గులకాంతలతో, నాళీకాక్షుండు రతుల నానాగతులన్. 261

తే. చంద్రముఖి కోరఁగను పేంద్రుఁడింద్రుఁగినిసి, పారిజాతంబు గొనెఁదనపాలుగాఁగ
భామినులవల్లఁగాదె సౌభ్రాత్రమునకుఁ, గలుగునొక్కొక్కయెడవిభాగంబుధరను.

క. కనెఁబదుగురిఁ బదుగురిఁ బ్రతి, వనితామణియందు సుతుల వనజాక్షుఁడు ద
త్తనయులకు లెక్కలేదిల, ఘనవర్ణనిభాగ్య మెన్నఁగాఁ దరమగునే. 263

చ. అలరుకటారిజోదు మొదలైనకుమారులు తత్తనూజులుం
జెలువముమీఱఁగాఁ గొదమసింగములంబలెఁ బార్శ్వసీమలన్
గొలువఁగ నిండుకొల్వయి ముకుందుఁడు వేడ్క జగజ్జనంబు మె
చ్చులకయి విశ్వరూపమును జూపినవైఖరి మించె నెంతయున్. 264

క. హరుఁ గొలిచి సాంబుఁ గనియెన్, హరియందురు గాని యెదిరి యనిచేసినయా
హరుఁ గెలిచి బలికుమారుని, కరములు ఖండింపఁడే జగంబులెఱుంగన్. 265

వ. అంత నఘశిక్షకుండు నృగునకు మోక్షంబొసంగి యాదవవేదండంబు గావున
నారదు భ్రమియించి భీమాయుధస్ఫూర్తి రాజమండలగ్రాహక మాగధ తమ
స్ఫురణం బడంచి సుదర్శనంబునం దమఘోషనందనుని తేజంబునంగూల్చి మఱి
యు భూభారకులగు సాల్వదంతవక్త్రవిదూరాది భూవరుల హరించి సకల
దిగ్విజయలక్ష్మీసమేతుండై జగత్కల్యాణకరుండై ద్వారక సామ్రాజ్య మేలు
చుండె నంత నొక్కనాఁడు. 266

తే. తనకు చేలత్వ మట యథార్థంబు గాఁగఁ, జింపిదోవతి కొంగునఁ జేరెఁడంత
ముడిచి తెచ్చినయడుకులుపిడికెఁడంటి, మమతకృష్ణుఁడు మెసవెడిసమయమునను.

సీ. చిన్నిఁగి మాసికలు వేసినకోక బంగారు చెఱగులచెంగావి చీరయయ్యెఁ
జెవులకుఁ జాలని చిఱుతలక్కాకులు కట్టాణిముత్యాల కమ్మలయ్యెఁ
పుస్తెమాత్రమె కాని పోఁడిమెఱుంగని గళమున హారము ల్నెలవుకొనియె
నొకటి రెండో గాజలున్న కరంబుల నవరత్నమయకంకణములు వొదవె

తే. నలకుచేలునిసతికి దున్నలకు మఱియుఁ, జూడఁజూడంగ మైఁగ్రమ్ములకును
గొదవలేదయ్యెఁ బ్రబలుసంపదలవలన, రుక్మిణీనాథుదివ్యకారుణ్యమునను. 268

వ. ఇవ్విధంబున సుగృహీతకుచేలుం డగు కాంచనచేలుండు సుశ్రీలుఁ గావించి
ఖాండవదహనంబుననైన యాఖండలు ఖండనంబున గాండీవకోదండునకు విజ
యసుభద్రావాప్తి ఘటించి మనసు భద్రావాప్తిం జేసినది హెచ్చుగాదు పర
వాసు దేవలోకనివాసులగు భూసురకుమారులం దెచ్చి విప్రుచుం జిచ్చుసార
కుండమాన్పి రక్షించె నదియునుంగాక మీపెద్దలగు పాండునందనులఁ బెక్కు
చందంబులఁ బోషించె నది యెట్లనిన్న. 269

సీ. కృష్ణమానంబు రక్షించె శాకాన్నంబు గొని పాత్ర నక్షయోదనము నించెఁ
గట్టిసారథియయ్యెఁ గాంగేయుపైఁజక్రమెత్తి వివ్వచ్చున కీశుచేతఁ
బరమాస్త్రమిప్పించె భానుగప్పెను భగదత్తాస్త్రమున కురఃస్థలము పూనె
ద్రోణువారించెఁ గర్ణునిశక్తిమరపించె నహిబాణమునకు దేరణఁగఁ ద్రొక్కె
తే. సన్నజేసి సుయోధను సమయఁజేసెఁ, బెనిచె నుత్తరగర్భంబు భీముఁ బ్రోచె
మహికిఁ బట్టముఁగట్టె ధర్మజుని వింటె, పంకజాక్షుని పాండవపక్ష మధిపా. 270

క. తనుఁగొలిచిన తనుఁబొగడినఁ, దనచారిత్రములు విన్న ధన్యులకెల్లన్
వనజాక్షుఁడు కృష్ణుఁడు గో, రినకోరికె లొసఁగుననిన నృపుఁ డలరారెన్. 271

సీ. పెనఁచికట్టినపట్టు పింఛంబు నడిపట్టు చంద్రకాంచితవిలాసములు దనరఁ
బుట్టినవంశంబుఁబట్టినవంశంబు బహుపర్వసంగతిఁ బరిఢవిల్ల
భాసమానగళంబు పదపద్మయుగళంబు నమల ముక్తాశ్రయంబై తనర్ప
నపదానుజాతంబు నాస్యాంబుజాతంబు నానాసుకృజ్శోభనంబు గాఁగ
తే. శ్రీలవిలసిల్లు గోపాలకృష్ణమూర్తి, గంధగజహేమపర్యంకికాతురంగ
చామరభటాది శాశ్వతైశ్వర్య మొసఁగి, సేవకశ్రేణి నెపుడు రక్షించుఁగాత.

క. అని శ్రీవైశంపాయన, మునిముఖ్యుఁడు దెల్పవిని ప్రమోదాన్వితుఁడై
జనమేజయుఁ డవ్వలికథ, యనఘా వినవలతుఁ దెల్పుమని యడుగుటయున్. 273

మ. ఛలనిద్రాననచుంబనావసరదృష్ట శ్రీకపోలస్ఫుర
త్పులకప్రీళిత ముగ్ధగోకకుచసిభ్రూభంగమధ్యాధర
స్థలదంతక్షతకేళికాపరమనోజ్ఞాతప్రగల్భాంగనా
కలనాదోదిత పాహిపాహి ముఖవాః కల్లోలహల్లోహలా. 274

క. అనురాగ సమాకర్షిత, కనకాంశుక నీవిబంధఘటనా క్షమతా
పనమన్మగథీగోపిక, ఘనజఘనా దానవర్షి గజరాజఘనా. 275

ఉత్సాహము. రాధికాదిమహితపర్వరసిరసాన్నదానధీ
రాధికానుమోదరంగదంతరంగసంగతా
రాధికాధినాథభక్తరంజనాననప్రచా
రాధికారసంగసంగరాంగణాదిభంగదా. 276

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట
భాషాకవిత్వసామ్రాజ్యధౌరేయ సకలవిద్వత్కవిజనవిధేయ ధరణిదేవుల నాగ
నామాత్యసుధాసముద్రసముద్భిద్రపూర్ణిమాచంద్ర రామమంత్రీంద్రప్రణీతం
బైన దశావతారచరిత్రం బనుమహా ప్రబంధంబునందు అష్టమాశ్వాసము.

౮. అవతారంబగు బలరామావతారము సమాప్తము.

౯. బౌద్ధావతారకథ.

నవమాశ్వాసము.

లాలిత మగదలవం
శాలంకారాయితోదయ సమగ్రదయా
లీలాలవాల హృదయతు
మాలేఘశరణ్యా కృష్ణమంత్రివరేణ్యా. 1

తే. అవధరింపుము జనమేజయక్షితీశ, శేఖరున కిట్టులను వ్యాసశిష్యమౌని
బుద్ధకల్క్యవతారములుఖ్యాపయింకను, తెలియఁజెప్పెదవినుమని దెలుపఁదొడఁగె,

సీ. శ్రీతారకబ్రహ్మసేవకుండై భవతారకుండగుసర్వతారకాధి
పతిశిఖామణితనూభవునిచేఁ బరవీరతారకాభయదుఁడౌ తారకాసు
రుఁడు గూలఁ దత్కుమారులు తారకాక్షుండుఁ గమలాక్షుఁడును భుజాగర్వశాలి
యైన విద్యున్మాలి యనశనవ్రత మూని వేయేండ్లుతపము గావింప మెచ్చి

తే. ధాత ప్రత్యక్షమై కామితములు వేఁడుఁ, డనిన దైత్యు లమర్త్యత్వ మభిలషింప
వలదు వేఱొకకోరికెఁ దెలుపుఁడనిన, బ్రహ్మఁ గనుఁగొని వారలు పలికి రిట్లు.

తే. అబ్జసంభవ స్వైరవిహారయోగ్య, మమర గంధర్వసిద్ధసాధ్యాదినిఖిల
శాత్రవాసాధ్యమైన పురత్రయంబు, మాకు దయసేయు మనిన నాలోకవిభుఁడు.

క. మయునిం బిలిపించి పుర, త్రయము న్నిర్మింపు మీవు తాదృశమహిమం
దయసేసెదఁ బురములకని, ప్రియమున నజుఁడనియె దనుపుబిడ్డలతోడన్. 5

ఆ. ఎన్నఁడైన నేమి యీపురత్రితయంబు, నొక్కదిక్కుఁజేరు నొద్దికగుచు
నాఁడు బలియుచేత్త నాశమా నందాఁక, సమయ దనుచు నజుఁడు సనియె దివికి.

సీ. శతయోజనాయుతసాలసౌధాగారశృంగారవనికావిచిత్రములుగఁ
జిన్నంబుచే వెండిచే నుక్కుచేతను ద్రిపురము ల్మయుఁడు నిర్మించి యొసఁగె
హేమపురంబున కేలికయై తారకాక్షుండు త్రిదశాలయంబునందు
రాజితమగు నగరంబున కొడయుఁడై కమలాక్షుఁ డంతరిక్షంబునందు

ఆ. నాయసపురికీశుఁ డగుచు విద్యున్మాలి, యుర్వియందు మెలఁగుచుండి రష్ట
దిగధిపాలముఖ్యదేవతాజయ్యులై, సకలభోగభాగ్యసహితు లగుచు. 7

సీ. వ్రాలునింద్రాదిదిక్పాలవల్లభుల పట్టణములు నేలమట్టములుగాఁగఁ
బఱచు హేమనగాదిపర్వతరాజశృంగంబులు ఛిన్నభిన్నంబులుగను
నెగయు భానుశశాంకనిఖిలగ్రహము లూడిపడఁగ బ్రహ్మాండకర్పరముదాఁకఁ
దూఱువారాసులు దుర్వారతరసప్తపాతాళవాసులు పగిలిపాఱఁ
తే. దిరుగు బహుచిత్రగతుల నంబరమునందు, నిజగతాగత మెఱుఁగక నిబ్బరముగ
నొరసి దేవవిమానము లుర్విఁ గూలఁ, బ్రశమితజగత్త్రయంబు పురత్రయంబు.
సీ. అని చేసి పొడిసేతు మని యెందు వెదకుచు పురములు గానక తిరుగుటకును
బరికించి చొరలేక పైవైచి వజ్రాదిబహుశస్త్రములు మొక్కపఱుచుటకును
బాలెంబుడిగి యున్నపట్ల నెందేనొక్కపురి గుప్పుమని కూలఁ బొలియుటకును
కైలాస మందర కనకాద్రి ముఖ్యభూధరకందరములందు దాఁగుటకును
తే. నెందు బెడబెడమనిన మహీధరంబు, విఱిగి పైఁబడునంచును వెఱచుటకును
గాని దైత్యాధిపతులతోఁ గలసిమెలసి, యాహవము సేయఁజాలరింద్రాదిసురులు.
క. పురదైత్యపరాజితులై, హరిహయముఖదివిజు లజునిఁ బ్రార్థింప వచో
వరుఁ డాయమరులతోఁ జని, హరు వేఁడిన నతఁడు శౌరి నడుగు దమనుచున్. 10
మ. నెలపూఁదాలుపు గిబ్బనెక్కి వెడలన్ వెన్వెంట నచ్చంపుత్త
క్కలతేజీ నడిపించెఁ బద్మజుఁడు మున్గాకుండ దట్టించుచున్
వలచే వాగెబిగించి హస్తిడిగి యశ్వంబెక్కి కూడెన్ విశ్రం
ఖలుఁడై వాసవుఁ డన్యనిర్జరులు వెన్కం బోయి రంతంతటన్. 11
క. అప్పుడు గలశాంభోనిధి, చప్పుడు పెద విన్నపములు సాగింపంగా
నప్పలుకుచెలువ చెలువుఁడు, విప్పం గనుదొరలతోడ వేడుక ననియెన్. 12
మ. చెలువారంగఁ దరంగహస్తముల రాటీవాయతాభీలచం
చలవాతాహతధూతశీతల వృషత్సంఘాతముక్తాళిచేఁ
గలశాంభోనిధిసార్వభౌముఁడు వియద్గంగాలతాతన్విపైఁ
దలఁబ్రాలోయు తెఱంగు గంటిరె శుభోదర్కంబుగా నీయెడన్. 13
క. కలశాంభోధి మథింపఁగఁ, గలిగినయమృతంబు మీరు గైకొని వెన్నన్
నలినాక్షునిపాలిడినటు, వలెనున్నది తెల్లదీవి వైఖరి నిచటన్. 14
క. సమ్మదమెసఁగం గంటిరె, తుమ్మెదగల మావిపంటితులదూఁగుచు నీ
క్రొమ్మొగులుడాలు వేలుపు, కమ్మనికుందనపు మేడఁ గడుచోద్యంబై. 15
వ. అని యకుంఠితమహిమాకరంబగు వైకుంఠపురంబు వాణీకలకంఠకంఠికామనోహరుండు వర్ణింప సముత్కంఠ వినుచు నీలకంఠాది విబుధకంఠీరవు లుపకంఠనిరవకుంఠనముక్తాతోరణఘృణిశుంఠిత శతసహస్రగురువరారోహజారం బగు హరిహజారంబుఁ బ్రవేశించి దగద్ధగితమణిమయచతురకక్ష్యాంతరంబులు గడచి

యపల పలమానజనంబులవలన లలనాసమేతుండై శృంగారవనంబున కరుగుట విని యద్దేవుని రాకకై యుద్యానవనవాటికాద్వారంబునఁ గైరవాప్తుం దృణీకరించు నిగనిగని మగటాల వెన్నెలగనియగు తిన్నెలుగని వసియింప నెంచు నవసరంబున. 16

తే. చెలువ యొక్కతె వచ్చె నా చెలువఁ జూచి
కమలయంచును భ్రమసిరి యమరులెల్లఁ
గనకవేత్రంబుఁ గని దాదిగాఁ దలంచి
యుండి రాఖండలాదు లయ్యువిద యంత. 17

క. హరుని వచోయువతిమనో, హరునిఁ బులోమాసురేంద్రహరునిన్ గురునిన్
హరి కమ్మనియె నటన్నన్, హరుసముతో వారు నలువు రతివినయమునన్. 18

మ. చని వీక్షించిరి భూమి నీళ మొదలౌ చంద్రాస్య లంతఃపురం
బున కేఁగం గమలాలతాంగి యెదపైఁ బొల్పొందు మాల్యంబుచా
టుననిల్వన్ ఫణిరాజపీఠమున నీటుల్గుల్కఁ గొల్వై ఖగేం
ద్రునిచేత న్మడుపందు మందరధరున్ లోకైకరత్నామణిన్. 19

క. కని మ్రొక్కినఁ గనికరమునఁ, గని కరమున లేవనెత్తి కఱుకంఠుం డెం
త నుచితపీఠి వసింపం, బనిచెన్ నిలుచుండి రెదుట బ్రహ్మేంద్రగురుల్.

తే. చంక చేతులువెట్టుక సవినయముగఁ, గెలన నిలుచున్నవారి నీక్షించి శౌరి
మీరు గూర్చుండుఁడనిపలుమాఱుఁబలుక, నుచితవైఖరివారుఁ గూర్చుండి రంత.

క. ఏమీ వచ్చినకార్యము, కామారి యటన్న ముకుళకరకమలుండై
స్వామి యెఱుంగనికార్యము, లేమున్నవి త్రిపురదైత్యు లెచ్చి గటన్నన్. 22

శా. స్నానంబుల్ జపముం దపంబు గ్రతువు లస్వాధ్యాయము ల్దేవతా
ధ్యానంబుల్ మొదలౌ ధరిత్రిఁ గలశ్రుత్యాచారము ల్దప్పి రిం
తైనన్ దానవచేసి దానవు లజయ్యత్వంబున న్మించి ర
ట్లైనన్ సత్యము శౌచముల్ దయయు లే వావంతయున్ శంకరా. 23

సీ. చంద్రశాలలయందు సంపూర్ణచంద్రుని గన్నులకింపుగాఁ గాంచుటకును
వైడూర్యమయసౌధవాతాయనంబుల సూర్యకరాళి మైసోఁకుటకును
సురతాంతతాంతలై సురపొన్నవీచిన సురభిమారుతములఁ జొక్కుటకును
శీతకాలంబుల శ్రీచందనహసంతికావహ్నితాశను సెగఁ గాంచుటకును

తే. భయపడుదురన్నఁగలనైనఁబరులఁదలఁప, రనుటసువ్యక్తమగుఁగదా యసురవరుల
కట్టిపరమపతివ్రత లాండ్రుగాఁగ, నెట్లువారల గెలువనౌ నెవరికైన. 24

తే. అధియునుం గాక యలతారకాసుతుఁడు
హరవిరించులగుఱిచి యత్యద్భుతముగ

దపము గావించి స్వపురమధ్యమున నొక్క
యమృతకూపంబు వడసె నీయజునికరుణ. 25

క. అదికారణముగ దైత్యులు, త్రిదశులతో వేఱవ కెదిరి తెగినదనుజులన్
బ్రతుకం జేయుదు రొకనిం, బదుగురిఁగా నజువరప్రభావమువలనన్. 26

తే. అయిన నేమాయె నిప్పుడాయమృతరసము,సంగ్రహింప నిశాచరాచారమడఁపఁ
బురపురంధ్రీపతివ్రతాచరిత ముడుపఁ, గడ నిశాటుల గెడప నేఁ గంటి నుపమ.

క. అని యోజన దెలిపి కపర్దిని బలమర్దిని సురేజ్యు దివిజగణంబుం
బనిచి యజు దూడఁ గమ్మని, వనజాక్షుఁడు ధేనువై యవారితశక్తిన్. 28

తే. ఖచరకిన్నరగంధర్వగరుడసిద్ధ
సాధ్యవిద్యాధరాది నిర్జరవితాన
దుర్గమంబైన దానవేంద్రునిపురం బు
పాయమునఁ జొచ్చి యటమట మాయమొదవు. 29

సీ. రాణించుచును బచ్చుటా చెక్కడపునేల మెఱుఁగుపచ్చికలంచు మేయు సొబగు
నర్భకు ల్దనదూడ నదలింప హుంమ్మని వలుదకొమ్ములఁ గ్రుమ్మవచ్చు కినుక
చేపినపొదుగు వర్షించుదుగ్ధంబులు నించి వెల్లువలు గట్టించువింత
యొద్దికమీఱంగ నొక్కెడ వసియించి యెడనెడ నెమరువెట్టెడివిధంబు

తే. గాంచి యెక్కడనుండి యిక్కడికివచ్చె
నొక్కొ [1]యీయావు దూడయుఁ జక్కననుచు
నసురు లచ్చెరువంద నందంద మెలఁగి
భ్రమయఁజేయుచు నమృతకూపమునఁ దుమికె. 30

వ. అప్పుడు. 31

ఆ. ఆవు బావిఁ బడియె నయ్యయో కాలుఁగీ, లేమియయ్యెనొక్కొ యెట్టులనుచు
వగచి దైత్యులెల్ల డిగి యెత్తఁ జని యందు, ధేను వమృతరసముఁ గానలేక. 32

క. ఆవిటుల నేర్చునే మాయావియయిది యనుచుఁ దారకాక్షాసురుతో
నావింత దెలుప దనుజుల, లావింతట నణఁగె నని ప్రలాపాన్వితుఁడై. 33

క. శోకించు తారకాక్షుని, వ్యాకులభావంబు తత్త్వవైఖరి వెలయన్
లోకోక్తులు దెలుపుచును ని,రాకృతిగావించె మయమహాయోగి యటన్. 34

మ. కరపద్మంబున బర్హిబర్హము వొసంగం జాళికాహీనమై
శిరముల్ బంగరుబొంగరంబువలె రాజిల్లం గటీలోహితాం
బర మొప్పారఁగ నుజ్జ్వలప్రభ దలిర్పన్ వార్ధికన్యామనో
హరుఁ డాదైత్యులఁ జేరఁగాఁ జనియె బౌద్ధాకార మేపాఱఁగన్. 35

---

1 యీయావు చక్కనై యున్నదనుచు.

సీ. మణిమయకోటీరమండితం బగునుత్తమాంగంబు ముండితం బైనదేమి
కనకాంబరంబులు గట్టనర్హంబైన కటి కావికోకలు గట్టనేమి
యాయుధోచితమైన హస్తపద్మంబున బర్హిబర్హంబును బట్టుటేమి
జగమునేలంగ దేజంబుగల్గియు నిట్టి సన్న్యాస మవధరించంగనేమి
తే. యహహ సన్న్యాసిగాఁడు సన్న్యాసియైన
దండముఁ గమండలువునెద్ది ధరణి నెన్నఁ
డిట్టివేషంబు గనుఁగొన మెవ్వఁడొక్కొ
యీమహామహుఁడంచు దైత్యేంద్రు లపుడు. 36
తే. తనకుమ్రొక్కిన కుశలమా దనుజులార, యనిన వేదోచితాచారమున మెలంగు
మాకుఁ గీడేలగల్గు సేమంబెకాక, యనినఁ బకపకనగి బుద్ధుఁ డనియె నపుడు. 37
క. ప్రస్తుతియోగ్యమె శ్రుతివ్యత్యస్తము పునరుక్తవాక్య మనృతోదితవి
ధ్వస్తము మతివ్యాఘాత, గ్రస్తం బదినిజము సేయఁగా నేమిటికిన్. 38
క. "[1]యజమానప్రస్తర" యను, నిజమా యామాట యదియ నిక్కంబైనన్
"యజతే" యనువాక్యంబును, నిజమని నమ్ముదుము శ్రుతికి నిజముం గలదే. 39
క. కనుఁగొన శ్రుతి యేమెఱుఁగును, దనుజాధిపులార "కోహితద్వేద" యటం
చనునే యది యెఱిఁగినచో, మనకేటికి నట్టి శ్రుతిఁ బ్రమాణము సేయన్. 40
క. మనమెఱుఁగమె యేటికిఁ జెప్పెను శ్రుతి "యగ్నిర్హిమస్య భేషజ" మనుచున్
మనమెఱిఁగిన మాత్రమె యది, యునెఱుంగఁగనుండు యుక్తియుక్తముగాఁగన్.
సీ. కర్మంబు ఫలదాత గా దీశ్వరుండంచు ద్వివిధమై మీమాంస విఫలమయ్యె
నొక్కజీవుఁడటంచుఁ బెక్కుజీవులటంచు వేదాంతశాస్త్రంబు వితథమయ్యె
హరి యెక్కుఁడంచును హరుఁ డెక్కుఁడంచును బహుపురాణంబులు పాటిదప్పె
నైకవిధ్యంబు లేదరయఁగా స్మృతుల నేతెఱఁగునఁ దీసినఁ దీయవచ్చు
తే. దానము లొసంగి ద్విజుల నుదగ్రనరక
కూపములఁ ద్రోయుదురె మేలుగోరి తమకు
బుద్ధిహీనులు ప్రతిమలఁ బూజసేతు
రనఁగ నెందును వినరె ప్రజ్ఞాఢ్యులార. 42
సీ. అకలంకులార యింకొకకర్మతుల యవివేకంబు వినుఁ డతివిస్మయంబు
గర్మంబువలన వైకల్యంబు గలదటుఁ గలుగఁ బ్రాయశ్చిత్తకలనమునను
బోనట పాచితంబునను వైకల్యంబు బొరయఁ బోనట హరిస్మరణమునను
అదియె నిశ్చయమైన నాస్మరణము మున్నె సేయరాదే యేమి సెల్లెఁ దమకు
తే. నేర్పుతోఁ గొంగసత్తిని నెయ్యివెట్టి, కరఁగి కన్నులనిండినఁ గానకుండఁ
బట్టికొనవచ్చునను మతిభ్రష్టు గలఁడె, కలఁడె యననేల తాదృశు లకర్మరతులు.

---

[1] "యజమానః ప్రస్తరః"

సీ. స్నానంబువలన మోక్షంబు గల్గిన నీరుకాకికి మోక్షంబు గలుగవలదె
కాక ధ్యానమున మోక్షము గల్గినను దటాకము బకంబులకును గలుగవలదె
ముక్తి ప్రదక్షిణంబులఁ గల్గునన్నను కాకిగ్రద్దలకును గలుగవలదె
పుడమిఁ బక్వాలంబమున స్వర్గమన్నను బలభుక్కులకెల్లఁ గలుగవలదె
తే. కాననస్థితి బోయకుఁ గల్గవలదె, బిలములందున్నఁ గలదె గబ్బిలములకును
గానయందున్న మోక్షంబు గానరాదు, క్షణికవిజ్ఞానముననె మోక్షంబు గలుగు.

సీ. ఎక్కడివేదంబు లేడయాచారంబు లీవట్టిభ్రమలు మీకేలపుట్టె
నవియెల్లఁ గల్ల లెట్లనిన "గ్రావాణః ప్లవంతే" యనవె తాయి వారిఁ దేలు
నేనిర్ణయంబెద్దియిదిగో "ననుదితేజుహోతి" యం "చుదితేజుహోతి" యనుచుఁ
గ్రతుపశువునకు స్వర్గస్థితి గలదఁట యటులైన యజమానుఁ డాత్మజునకుఁ
తే. బశువుఁ గావించి దివినుండఁ బనుపరాదె
చెల్లఁబో నోరెఱుంగని జీవములను
గూయఁగాఁ బట్టుకొని గొంతు కోయవలెనె
తినమరిఁగి సేయుదురుగాక దనుజులార. 45

క. ధరలో వినరె "యహింసా, పరమోధర్మ" యనియంచుఁ బ్రాణివధను జే
తురె యకట యజ్ఞవిధియని, యరయఁగనది యజ్ఞవిధియె యగుఁ జింతింపన్. 46
క. ఏతఱి విధియంచుం బశు, ఘాతమె మంత్రోక్తి నిదియొకటి సత్యమె యా
రీతి "నహింసా త్సర్వా, న్భూతాని" యటంచునుడువుఁ బో శ్రుతి యహాహా.
క. తల పేనైనను జంపక, నలిచి విడువవలయుఁ ద్రోవ నడుచునపుడు చీ
మలనైనఁ ద్రొక్కకయె పోవలయుఁ జెచ్చరకె జంతువధ కొడిగామిన్. 48
క. సమిదాజ్యపశులు శిఖి భస్మములై ఫలమొసఁగనేని మరుధరనిడుబీ
జములు ఫలింపవె యేటికి, భ్రమ క్షణకర్మములు భావిఫలదము లగునే. 49

సీ. అంధున కొదవునే గంధేభగామినీలోకశృంగారావలోకనంబు
బధిరున కబ్బునే మధురాధరాధరాకథితనర్మోదితాకర్ణనంబు
నిర్ధంతునకుఁ జేరునే నీరజాననారదనచ్ఛదాచ్ఛిదారంజనంబు
కడునపుంసకునకుఁ గల్గునే కలకంఠకంఠికారతికేళికాసుఖంబు
తే. కర్మఫలసాధనములు భంగంబు లొందఁ
గర్మఫల మెట్లుసిద్ధించుఁ గనరుగాక
ఘటము ఘటియింపఁ దగు మృత్తికను జలంబు
లోనఁ గలసిన ఘటముగాఁ బూను టెట్లు. 50

శా. రంభాభోగముఁ గోరి యాగముల కర్థంబెల్ల వెచ్చించుటా
యంభోదరబులఁ జూచి చెర్వుజల మాద్యంతంబుఁ జల్లించుట

ల్పంభోగేచ్ఛ జనించెనేని మఱివేశ్యారత్నము ల్లేరొకో
సంభోగింపఁగరాదె కానరు జడుల్ జ్ఞానంబు సామాన్యమే. 51

క. వినుఁ డొకటి భావమఱఁదులు, జనకకుమారకులు మఖముసల్పిన రంభా
వనితం గలయుదు రటులై,నను లేవే పావివర్తనలు యజ్వలకున్. 52

మ. వికటం బింతియెకాక తృప్తియగునే వేఱైన శ్రాద్ధంబుచే
నకటా ప్రేతల కట్టులైన మఱియేలా యూరికిం జద్దిగ
ట్టుకపోఁగాఁ దనపేరు సెప్పికొని యింట్లోవారె బోసేయుమం
చొకమాటాడి చనంగరాదె తనబాహుల్లోన్నవ్వ మోపేటికిన్. 53

తే. కాక పితరులు కూటికిఁ గాతురనినఁ, దెలియదే యందునను పుణ్యకలుషఫలము
లనుభవింపమి మరలి యీయవనియందు, జననమొందమి శేముషీసాంద్రులార.

శా. లోలంబై జలరాశిలోఁ బొడము కల్లోలంబు వేలాహతిం
దూలన్ వేఱొకవీచి వచ్చుగతి జంతుశ్రేణిలో నొక్కఁడా
చాలింగూలినఁ బుట్టునొక్కఁడు పునర్జన్మంబు లేదెన్నఁడుం
జాలుం బుణ్యము దుష్కృతంబనుచు దుశ్శంకం బ్రవర్తిల్లుటల్. 55

సీ. సురఁద్రావుచుండు మీగురుఁడు భార్గవమౌనిపాలుఁ డేనరకకూపమునమునిఁగెఁ
జలపట్టియధ్వరాశ్వముల దొంగిలిపోవు వాసవుం డేరౌరవమునఁ గూలె
నేకర్మములులేక యిచ్ఛగా విహరించు సనకాదు లెట్టియాతనలఁ బడిరి
బలవంతమున గురుకులకాంతఁ బట్టినవనజారి యేదోష మనుభవించె

తే. బళిర వారికిలేనిపాపములు మనకె, గలిగెనే తనయుక్తిని గద యటన్నఁ
గాయమెడలిన మోక్షంబుగాక మఱి శ,రీరమేడది సుకృతదుష్కృతము లేవి.

క. సత్తైనదెల్ల క్షణికము, నిత్యము గాదంచు వాహనివహమువలెనే
చిత్తైన జీవుఁడటువలె, సత్తై క్షణికుండుగాక శాశ్వతుఁ డగునే. 57

క. ఎటువలె నున్నది పటమిది, ఘటమిది యనుచోటఁ బటిని గలజ్ఞానంబా
ఘటిలేదు ఘటజ్ఞానము, పటిలేదటు గానఁ గనుఁడు ప్రత్యేకముగన్. 58

తే. అఖిలభోగానుభవయోగ్య మైనతనువు, వడసియును జపతపములపాలుసేసి
సౌఖ్యమొందక చెడుమూర్ఖజనులఁ దెల్పఁ, బూటయేమాకు వారట్టెపోవనిమ్ము.

క. మొదటికి నిహమే లేదట, పిదపం బరమెటులుగల్గు జెలుఁదనముగా
కిది మతముగాదు నామత, మిది నైకొనుఁ డిహపరంబులిచటనె కల్గున్. 60

తే. అప్పుగొనినైన దొంగిలినైన లెస్స, జిహ్వకింపైనదాని భుజింపవలయుఁ
గంటికింపైనకాంతలఁ గలయవలయు, బ్రదుకుదినముల మోక్షంబు వెదకనేల.

తే. క్షితిని సర్వజ్ఞుఁ డన మారజిత్తనంగ, నేనె తన్నామములు సెల్లె నీశ్వరునకు
నతని కివి చెల్లుననిన మాయామునుండు,నెఱుఁగకేటికి వలచె దైత్యేంద్రులార.

వ. అని ప్రత్యక్షానుమానప్రమాణోత్తరంబు లగు హేతువాదంబుల బుధుండు
బోధించిన సిద్ధం బని నమ్మి వేదంబు లర్థవాదంబు లనువారును యజ్ఞవిధు లక్ష
విధులనువారును శాస్త్రార్థంబు లపార్థంబు లనువారును నై బహుకాలంబు చారు
తరవేదాచారు లగు త్రిపురనిశాచరులు శీఘ్రంబున సత్ప్రచారులు యథేచ్ఛాసం
చారులు నైనవారివిధంబు చారులవలన విని యింద్రాదిగగనచారులు గతవి
చారులై యుండి రంత. 63

శా. శ్రీమద్బుద్ధమునీంద్రుఁ డంతిపురి గౌరీపూజ గావించు సు
త్రామారాతికులాంగనామణులఁ జేరంబోయి తద్రూపురే
ఖామాహాత్మ్యము మానసంబు గలఁపం గందర్పదర్పోదిత
వ్యామోహం బతివేలమై నిగుడఁగా వారి న్నిరీక్షించుచోన్. 64

క. పరపురుషుఁ డెవ్వఁడో యిట, కరుదెంచె నటంచు దానవాంగన లవనీ
ధరకన్యగర్భగృహమున, కరగి రపుడు దాది నిలిచి యమ్ముని కనియెన్. 65

తే. అరసిచూడఁ ద్రిమూర్తులయందు నొకడ, వింతయే కాని యన్యుల కిట్టిదివ్య
తేజ మొడఁగూడ నేరదు దేవదేవ, తెలుపుఁడన బోడిదేవర తెలిపె నపుడు. 66

క. బుద్ధుఁడ నను గొలిచినభవ, బద్ధుల రక్షింతు నిహము పర మొసఁగి చటన్
సిద్ధముగా నావచన మ, బద్ధముగా దనిన దాది పర్వునఁ జనుచున్. 67

క. ఈవేళ మ్రొక్కఁబోయిన, దేవర యెదురయ్యె బుద్ధదేవర మనకున్
గావలసిన వరమీయఁగ, దావచ్చినవాఁడు రండు తామరసాక్షుల్. 68

క. అని దాదిపలుక దేవుం, డనుభక్తిని సతులువచ్చి యంఘ్రుల కెఱఁగం
దనువు పులకింప మునిలె, మ్మని వనితల నెత్తి యిట్టులనియెం బ్రీతిన్. 69

ఉ. హృద్యముగాదు మీర లిట నీశ్వరియంచును ధూపదీపనై
వేద్యము లిచ్చి ఱాప్రతిమ వేయువిధంబులఁ బూజసేయుట
లోపద్యముగాక యేఫలము నూపెడి ఱాళ్ళను నీళ్లుపోసినన్
వేద్యము లాఫలార్థులకు వృక్షములుండఁగ నీవృథాశిలల్. 70

తే. రాజముఖులార శుక్రవారమున బాహ్యా,జలముల మునింగిబత్తిబిత్తలియెరావి
కౌఁగిలించిన మీకెల్లకార్యసిద్ధి, గలుగు నామాట సత్యము కల్లగాదు. 71

మ. అనినన్ మంచిదె యంచు లేనగవుతో నబ్జాక్షు లంతఃపురం
బునకేగంగఁ దదంగసంగతమనోబుద్ధ్యాదియై మారుమో
హనబాణంబులు సోఁకి భ్రాన్తపడియె నాయశ్వత్థమై బుద్ధుఁడా
వనమధ్యంబున నుండె లౌల్యము దళవ్యాజంబునం దెల్పుచున్. 72

తే. చంద్రసూర్యమరుత్తులు సంచరింప, నళికి కడకడత్రోవల నరుగుచున్న
ప్రమదవనమున కొకనాఁడు ప్రమద మమర, నమరపరిపంథివల్లభప్రమద లరిగి.

ఉ. పొన్నలు పోఁకమ్రాఁకులును బూచినసంపెఁగలుఁ మధూకము
ల్తిన్ననినారికేళములు తియ్యనిద్రాక్షలు గుజ్జుమావులుం
గన్నులకోరగించు జిగిగల్గిన మోదుగులుఁ వనంబులో
నన్నియుఁ జూచి కాంచి చెలు లచ్చట నచ్చటఁ బూలుగోయుచున్. 74

క. పదిరెండేడులపాయపు, సుదతీమణి యవయవములు సొబగుదలిర్పఁ
గుదిగొనఁ జిగిర్చి తమకట్టెదుటం గనుపట్టురావు లీక్షించి సతుల్. 75

క. బుద్ధముని చెప్పినటువలె, బద్ధాదరచిత్తవృత్తి పాటించి తమిఁ
సిద్ధంబుగ మనకోరికె, సిద్ధించు నటంచుఁ గొలనుసేరి పురంధ్రుల్. 76

సీ. కురువేరు మొగలిరేకులుపెట్టి యల్లినజడవిప్పి కీల్గొప్పు సవధరించి
బిగిచన్నుఁగవ గుత్తమగుముత్తియపుజంటఱవికె సడల్చి హారములు దివిచి
తళుకులేఁజెక్కుటద్దముల విద్దెముచూపు కట్టాణికమ్మలు కదియ నదిమి
చిలుక బవంతిచీరెలు గట్టుపైనుంచి బెడఁగు చెంగావిపావడలు విడిచి

తే. మారుఁ డొఱఁదీయ మెరయుకటారు లనఁగ
సోఁకుమూఁకమిటారులు సోలిగాఁగఁ
గొదమ రాయంచబారుల యుదుటు దెగడి
కొలనుసొచ్చి విహారము ల్సలుపునపుడు. 77

సీ. వెంటఁ గానఁగలేక బిస్సున వలిగుబ్బచంటవ్రాలెడు చక్రవాకమునకుఁ
దల్లిఁ గానఁగలేక తళుకుబిత్తరి తేఁటివాలుఁగన్నులవ్రాలు వాలుగకును
గొదమలఁగానక గుమికూడి యలకభాగమ్ములఁగ్రమ్ము భృంగంబునకును
దోడియంచలఁబాసి తొగరాకుటడుగులఁ బెనఁగెడురాయంచపిలుకలకును

తే. బెళికి తప్పించుకొనుచు బిట్టులికిపడుచు, కలికి నవ్వుచు రావె యీవలికి నీవు
వలికి వెఱచిన నని కేరి పలికికొనుచు, వెలఁదిమిన్నలు నీరాడి వెడలునపుడు.

తే. వారి వీక్షించి యామునవారి వెడలి, గోపవారిజనేత్రలు కోక లడుగ
వచ్చునాఁటి విలాసంబు మెచ్చుకొనుచు, నుల్లమున నెన్నెఁజెట్టున నున్నశౌరి.

సీ. అపుడె వెన్నాడు దుర్యశమన నంసభాగమునఁ గన్పట్టు కీల్గంటుతోడఁ
బదిలమైయుండుము హృదయమా యనురీతిఁ జనుఁగవగదియు హస్తంబుతోడ
నిది దాఁచుకొన్నఁ దా నేమిసేయునటన్న కరణి నందుంచిన కరముతోడ
నభిమానములు ప్రోవుమని నమస్కృతిసేయు గతిమించు నానతాంగంబుతోడ

తే. బెళుకుఁ జూపులు నునుసిగ్గు మొలకనవ్వు
కదలుపిఱుఁదును మిగులసింగార మొలకఁ
గులుకునడఁ జేరి దిసమొల పొలసుదిండి
లేమ లశ్వత్థములఁ గౌఁగిలించి రపుడు. 80

మ. అసురాబ్జాస్యలు కౌఁగిలించుతఱి నయ్యాశ్వత్థనారాయణుం
డసమాస్త్రోపమరూపరేఖఁ దగి బుద్ధాకారుఁడై తాను ది
గ్వసనుండై దనుజాంగనాకుచతటీగాఢాంకపాళిక్రియా
రసికుండై కళలంటఁజొక్కిరి సతుల్ రాగాబ్ధినిర్మగ్నలై. 81

మ. జను లగ్గింప జలంధరాసురుని వేషంబూని తత్కాంతబృం
దను గామింపఁడొ గొల్లగుబ్బెతల మానంబెల్లఁ గొల్లాడఁడో
దనుజధ్వంసికిఁ గ్రొత్తయే త్రిపురకాంతాసంగధూర్తత్వంబు గ
ల్గినఁజాలుం జెలులేడనైనఁ గలయుల్ లీలావినోదంబులన్. 82

తే. అంత మఱియేమిచేసెనో యసురసతుల, బుద్ధదేవర యిదియేల ప్రొద్దువోయెఁ
గడమకథవిను మాదిత్యగణము గొలువఁ, గమలలోచనుఁ డీశుచెంగటికి నరిగి.

సీ. తనమహీమహిళ శతాంగంబుగాఁ జేసి కన్నుల రెంటిఁ జక్రములు చేసి
బలితంపుటూర్పుగాడ్పుల హయంబులు చేసి యాత్మజాగ్రేసరు యంతఁ జేసి
యగ్రజు బలగ మి ల్లస్త్రాసనముఁ జేసి సెజ్జయా విలువశింజినిగఁ జేసి
బలములయం దర్ధబలము రథింజేసి తనుసముత్తేజితాస్త్రముగఁ జేసి

తే. చటులలయవహ్ని చిటచిటచ్ఛటలు వొదల
దైత్యపురములఁ గూర్చి దగ్ధంబుచేసి
శంకరుఁ బురారి యనిపించె జగములందు
శ్రితజనయశస్కరుండు లక్ష్మీశ్వరుండు. 84

మ. కురిసెం గల్పకపుష్పవర్షములు రక్షోరాజి భీతిల్లఁగా
మొరసెన్ నిర్జరదుందుభుల్ దివి మహాంభోవాహగర్జార్భటిన్
నెరసెం దెల్వి సమస్తదిగ్వలభులన్ నిర్నిద్రహర్షస్థితుల్
దొరసెన్ వేల్పుల నెమ్మనంబులకు నుల్లోలంబుగా నత్తఱిన్. 85

క. శ్రీవిభుఁ డిటువలె బుద్ధుం, డై విహరించినవిధంబు హర్షము మీఱం
గా వినువారలు ప్రబలుదు, రీవసుమతి సుమతిశుభసమృద్ధులతోడన్. 86

గద్య. ఇది శ్రీరామభద్రదయాభిరామభద్రకరుణాకటాక్షవీక్షాపరిప్రాప్తదీప్తతరాష్ట
భాషాకవిత్వసామ్రాజ్యధౌరేయ సకలవిద్వత్కవిజనవిధేయ ధరణీదేవుల నాగ
నామాత్యసుధాసముద్ర సమున్నిద్రపూర్ణిమాచంద్ర రామమంత్రీంద్రప్రణీతం
బైన దశావతారచరిత్రం బనుమహాప్రబంధంబునందు నవమాశ్వాసము.

తొమ్మిదవ యవతారంబగు బౌద్ధావతారము సమాప్తము.

౧౦. కల్క్యవతారకథ.

దశమాశ్వాసము.

క. విను మిఁక హరి కల్యంతం
బునఁ గల్క్యవతారభావమున మ్లేచ్ఛుల నె
ల్లనడంచి ధర్మసంస్థా
పన మొనరింపఁగలఁ డవనిపాలకతిలకా. 1

క. అని శ్రీవైశంపాయన, ముని దెల్పిన మిగుల మోదమున జనపాలుం
డనఘా కల్క్యవతారము, వినుపింపుమటన్న మౌనివిభుఁ డిట్లనియెన్. 2

క. శ్రీకృష్ణుఁడు మహీవీడ్కొని, వైకుంఠము సేరినపుడె వచ్చెం గలిరా
జా కల్లోలిన్యధిప, త్స్వాకోపన నేలఁజాల శతవల్లభుఁడై. 3

సీ. బలినివంచించిన మలినాత్మకుని కాళ్లు గడిగిననీళ్లు గంగాస్రవంతి
యందులోఁ గలసిన యమున వేరైయున్న నదియేమిబ్రాతి నైల్యంబు ధోరసె
చూడసరస్వతి జోత్తువైఖరినుండు గుప్తగామినియది కొఱయె మనకుఁ
బరికింపఁగా సహ్యగిరియూట కావేరి యంబులంటినఁ బడిసెంబువట్టుఁ
తే. బుష్కరిణులందుఁ గడుఁబ్రాచి పాదలియుండుఁ
జెప్పఁగారాదు వారాశి యుప్పునీళ్లు
మంచిగుంటల జలములే మంచివనుచు
జనులు దెచ్చిరి కల్క్యభిషేకమునకు. 4

క. అనృతములు వేదమంత్రము, లని బౌద్ధులు స్వైరవృత్తి నభిషిక్తునిగా
నొనరించిరి కలి నిలకుం, గనుఁగొని పాషండగణము గర మలరారెన్. 5

సీ. పరలోకదృష్టికి మఱుఁగైనకైవడి శ్వేతాతపత్త్రంబు చెన్నుమీఱఁ
బరిహృతాహంకారఫణిరాజు మేనుబ్బఁ జామరానిలములు సందడింప
సుగుణహంసములఁ బోఁ జోపు మెఱుంగుల రహివేత్రి కనకనేత్రములు పొదల
సకలఫాషోపదేశములచందమునఁ [1]జార్వాకవారములకై వార మమర
తే. యవనకీకటశకమలయాళసింధు, పారసీకాదిభూవరు ల్బలిసికొలువ
కలువుమీఱ నధర్మసింహాసనమున, నిండుకొలువుండెఁ గలిన్నపాఖండలుండు. 6

1 చార్వాకకైవారముల్ ప్రోఢిసెఱప.

మ. దయ వర్ణాశ్రమధర్మరక్షణము నౌదార్యంబు దాక్షిణ్యము
న్నయముం గల్గిన క్షత్త్రవంశజుల చెంత న్నిల్వ కీవెందుని
ర్దయులౌ మ్లేచ్ఛులఁ దుచ్ఛజాతుల సముద్యత్ప్రీతి వర్తింపు దు
ర్నయులం జెన్నకు లక్ష్మి వారలెకదా నాప్రాణబంధు ల్మహిన్. 7

క. శిష్టాచారులు లేమిని, కష్టాత్ములఁ జేసి వెనుకఁ గార్పణ్యముచే
భ్రష్టులఁ జేయుము నీవిఁక, జెష్టా పోపొమ్ము నీమసీమలమీఁదన్. 8

సీ. శాబరమంత్రము ల్సఫలంబులుగఁ జేయు వేదమంత్రములెల్ల వృథ యొనర్పు
మెన్నెన్నివిధముల హీనజాతులనుండు ముత్తమద్విజులందు నుండవలవ
దుండిన బ్రతుకనీ కుపయోగముగనుండు సద్ధర్మభక్తులు సాగనీకు
వివిధశాస్త్రార్థము ల్విశ్వసింపఁగనీకు ధర్మశాస్త్రంబులు దలఁపనీకు
తే. కామశాస్త్రంబు ముఖ్యంబుగా ఘటింపు, బౌద్ధచార్వాకజైనకాపాలికాది
మతము లెచ్చింపుము శ్రుతియుతము లుడుపు,తిరుగు మెల్లెడ శారదాదేవి నీవు.

వ. అని మఱియు వారివారిం దగునుద్యోగంబుల నియోగించి శూద్రనృప లక్ష
ణంబుల ముద్రితుండగు కలి మదోద్రేకంబున రౌద్రసమున్నిద్రుం డగుచు
ధర్మపురుషుని కోదవపాదంబు గెంటింప కంటికి నిద్రరాదని వెదకుచు భాగీ
రథీతీరంబున గోరూపధారిణియగు ధారిణింగూడి నడయాడు ధర్మవృషభంబుఁ
బ్రసభంబునం దన్ని తన్నిరాకరణకుపిత భవజ్జనక పరీక్షిత్ప్రతిహతుండై తదను
మతంబున స్త్రీద్యూతపానాదుల వసించియున్నవాఁ డింకం గొంతకాలంబు
భవాదృశులగు రాజులకు వెఱచి యీమేరవర్తించు నంత యథేచ్ఛం బ్రవ
ర్తించుఁ దత్క్రమంబుఁ గొంత వినుపించెద నాకర్ణింపుము. 10

క. జనపతులన్నము భూసుర,జనములు వేదములు సతులు స్మరగేహములం
బనివడియమ్ముదు రింకక్, వినుమీ కలియుగము దుష్టవృత్తి నరేంద్రా. 11

క. ధనమిచ్చు నతఁడె యేలిక, ధనమిచ్చినవాఁడె మగఁడు తరుణులకెల్లక్
ధనవంతు నాశ్రయింతురు,ధనము ప్రధానంబు దుష్టతరకలివేళన్. 12

క. క్రతుదానవ్రతములకుం, బ్రతివిధు లొనరించికొంద్రు బ్రాహ్మణకులులే
శ్రుతులు పఠింపరు గీతా, శ్రుతిచదువుదు రదియుఁబోవు సురనదితోడన్. 13

సీ. క్షితినిధర్మంబు మించినలేదు వాన వానలులేమి క్షామంబు బలియు లెన్న
క్షామంబు ప్రబలినఁ గడిచేసి యన్నంబు భుజియింప దొరకమిఁ బ్రజలు నొగిలి
మడపులఁబడి యాకునలము మెక్కుచు నెవ్వఁడే నపూర్వంబుగా నున్నకాయ
పండుదిన్నను వానిబట్టుక యుదరంబు చించి లోపలిది భక్షించికొనుచు
తే. ప్రాస్వదేహులు హీనాంగు లల్పధనులు
క్రూరు లశక్తైకతత్పరు లుకుటిలమతులుఁ

జోగు లనోష్ట్రసన్యభిక్షు లాచారదూరు
లగుదు రటమీఁద గలియుగాంత్యంబునందు. 14

తే. జగతి ధర్మార్థకామమోక్షంబు లనఁగ, వఱలు నాలుగుగనువుల చెఱుకుఁగోల
ఆది తుది నీరసంబు మధ్యద్వయంబు, సారమండ్రు కుయుక్తి దుర్జనులు గలిని.

తే. కలియుగము దుష్టయుగమంట కల్లమాట
కలియుగముపంటిమంచియుగంబు లేదు
సతికిఁ బతిభక్తివల మోక్షంబుగల్గు
శూద్రులకుఁ గల్గువిప్రశుశ్రూషవలన. 16

చ. కృతయుగవేళ జ్ఞానమునఁ ద్రేతఁ దపంబున ద్వాపరంబునం
గ్రతువుల గల్గుముక్తి కలికాలమునం దవి లేకయున్న సం
తతము హరే ముకుంద రఘునాథ యదూద్వహ యంచు మించు స
న్మతి నుతియించిన గలుగు మర్త్యులకెల్లను ముక్తి భూవరా. 17

సీ. నూటిలో నొక్కఁడే పాటిదానంబు గావింపఁడే యంచును వెదకివెదకి
వెయ్యింట నొకఁడైన వేదంబుచదువఁడే క్షోణీసురుఁ డటంచుఁ జూచిచూచి
పదివేల నొకఁడైనఁ బట్టెఁ డన్నము పరదేశి కిడఁడె యంచుఁ దెలిసితెలిసి
లక్షలోపల నొక్కలలనయైనను సాధ్వియై యుండదే యని యరసియరసి

తే. కోటి నొకపుణ్యుడైన గన్గొనఁగలేక, సంచరించుచు మ్లేచ్ఛదేశములలోన
ధర్మవృషభంబు కొదవపాదంబువిఱిగి, విబుధపురిఁజేరె కలి కేకవేసె ననఁగ. 18

సీ. బాలరండలు గోష్ఠబ్రహ్మవారులు మహావ్రతము లన్వేషింతు రతిశయముగఁ
జక్కనినిజకులసతులకు జారులఁ గూర్తురు సంసారికులు యథేచ్ఛ
శాంతులు గండదోషములుఁ దద్దినములు భూసురు లెంతురు భోజనేచ్ఛఁ
బలుకఁ బోయినఁ గొండెములు పల్కుదురు రాజసంసేవకులు దొరచనువుఁ గోరి

తే. యభ్యసింతురు శ్రుతులు దానార్థులగుచు
నేరుతురు శాస్త్రములును బాండిత్యమునకె
నైష్ఠికత పూనికొండ్రు ప్రతిష్ఠకొఱకు
ధార్మికులు లేరు కలియుగాంత్యంబునందు. 19

సీ. బ్రహ్మసూత్రమె కాని బ్రాహ్మణోత్తములకుఁ గలుగదు షట్కర్మగౌరవంబు
పరదారపరధనహరణవృత్తియె కాని ధరణీశులకు లేదు ధర్మబుద్ధి
కపటమార్గమె కాని క్రయవిక్రయంబుల న్యాయంబు లేదు వైశ్యాన్వయులకు
ధర్మశాస్త్రంబులు తారుసెప్పనె కాని వినరు విప్రులచేత వృషలకులులు

తే. జ్యోతిషము వైద్యసంగీతశాబరములు, నేర్చి చండాలకాదులు నిఖిలపూజ్యు
లౌదు రిల్లాండ్రు త్యజియించి యాత్మపతుల, నర్థవంతులఁ గూడుదు రభిమతముగ.

సీ. [1]అన్నదాతలమంచు యాయజూకులమంచు దొరలచే రికలు దోఁచువారుఁ
గడుపుకక్కుఱితిఁ గావికోకలుగట్టి యతులమంచును భిక్ష లడుగువారుఁ
దల్లిదండ్రులఁజంపి ధనమెత్తుకొనిపోయి చెలఁగి తొత్తులాత్తు గలయువారుఁ
గాసువీసములకై కలహించి యతిరోషవివశులై ప్రాణము ల్విడుచువారు
తే. దూరపరదేశి నని పంచఁజేరి రాత్రి
వేళ యిలుసొచ్చి ధనమెల్ల వెరఁజువారు
నవిరతంబును జూదంబు లాడువారు
నగుచుఁ జెడుదురు కలియుగాంత్యమున జనులు. 21
తే. అవని నొక్కొక్క పుణ్యాత్మురాలు పతినిఁ, జంపకయె జగువెంబడి జరుగఁగాని
పిట్టపిడుగున మగనిఁ జంపింప కిల్లు,వెడల దిల్లాలు కలియుగవిలయవేళ. 22
తే. ఎన్న నైదేండ్లనైన నాఱేండ్లనైన
బిడ్డలనుగంద్రు కన్నెక ల్గొడ్డువీఁగి
పదియు నొకయేఁటఁ బెద్దలుఁ బదియునాలు
నేండ్లు పరమాయువగుఁ గలిపెచ్చుకతన. 23
వ. అట్టి సమయంబున. 24
శా. శ్రీమద్విష్ణుయశోభిధానమున రాజిల్లుఁగ మహీదేవను
త్రాముం డొక్కఁడు సర్వసంపదల విభ్రాజిష్ణువై శంబళ
గ్రామాభిఖ్యపురంబులో నతనిభార్యారత్న మబ్జాలయా
హైమగ్రావసుతాభయై తగు సుశీలాబ్జాక్షి శీలంబునన్ 25
సీ. కలనైన మగవానిఁ దలయెత్తిచూడదు కలకలనవ్వుచుఁ బలుకబోదు
కులటలఁ గూడదు తొలఁగనీయదుపైఁట మీఁగాళ్లపైకొక మెదలనీదు
విభునితోఁ జెప్పక వెడలదు వాఁకిలి పొరుగిండ్ల నిరుగిండ్లఁ బ్రొద్దుగడప
దధిపుఁడు బిల్చినట్లైన దిగ్గునవచ్చు మమత దేవోపచారములు సలుపుఁ
తే. బ్రతిదినము నత్తమామల బత్తిసేయుఁ, దోడికోడండ్రఁ గనుసయిదోడుజాడఁ
బరిజనంబులఁ బోషించుఁ బ్రజలరీతి, సరసభాషణసాధ్వి యప్పరమసాధ్వి. 26
క. ఆపుణ్యసాధ్వి కాత్మజుఁడై పుట్టును గల్కి యనఁగ నంభోనిధిక
న్యాపతి పంచగ్రహములు, దీపితముగ నుచ్చసంస్థితిం బొరయంగన్. 27
క. లౌల్యప్రధానమై తగు,బాల్యము క్రమియించి తరుణభావము దనరం
బాల్యము భూతలమిఁక నని, లౌల్యంబున గల్కి విజయలంపటుఁ డగుచున్. 28
సీ. తళుకుబంగరుచెఱంగులయోర తలపాగ తలకుఁ జౌవంచ మిన్నలతురాయి
మొసలివాయొంటుల మిసిమికస్తురిబొట్టు నంగిపైఁ బొసఁగు వజ్రాంగిజోడు

1 అగ్నులు ధరియించి.

సవరణపత్త్రము.

పాఠకు లీక్రింది సవరణలను గ్రంథమునం దొనర్చికొని పిదపఁ జదువవలయును.

పుట	పంక్తి	ఉన్నది	సవరణ	పుట	పంక్తి	ఉన్నది	సవరణ
1	4	తేఁగృప	తేకృప	72	23	కలికను శ్రీ	కలికసు శ్రీ
6	28	భారతీ	భారతి	73	10	పాలీలవ్రాలెఁ	పాళులవ్రాలెం
16	2	శ్శృంగార	శృంగార	74	31	మంగమును	మంగముసు
17	2	దైుెవ	దైుెన	78	2	గ్నగ్తై	గగ్తై
18	16	గాదవి	గావవి		9	రస్సు	రస్స
22	26	పవడంవు	పవడంపు		32	వల్లవ	పల్లవ
26	30	లసఁగ	లనఁగ	79	22	విందమ్ము	లందమ్ము
33	31	జడసి	జడిసి	81	9	దనరకార్క	దనఢకార్క
34	16	సప్తసప్త	సప్తసప్తి		32	నేఱుపఱచి	నేరుపఱిచి
35	9	సవధరింప	సవదరింవ	82	12	గెంచేల	గెంగేల
	10	దిరువుల	డిరుపుల		15	సుదారసం	సుధారసం
36	8	గట్టిగా	గట్టఁగా		20	....	కాదని పిలిచినఁ గల
	12	దొంగతనమున్న	దొంగతనమన్న				కంఠి వడ్డింప కలిగి
41	12	గల్గుదురు	గల్గుదురె.				పోవునో కడ కను
	19	భృత్తట	భృత్తటి				చు నొక్కఁ
42	32	బెళుకుకన్గ,	బెళుకుకన్గవ,		21	నమృత	డమృత
45	6	బాలింప	బాలింపు	87	3	గతిగ్గన్పింప	గతిం గన్పింప
48	4	వెఱచి వతా	వెఱచి వా		19	జాతియోఁ ప	జాతియు వ
	26	తరల	దరల	90	8	కషాయ	కషాయి
50	21	వానిజోదరు	వారిజోదరు		15	జళింపించి	జళిపించి
51	7	యనుర	యసుర	91	27	దగిన	దెగిన
52	11	నవరసంబుల	నవసరంబుల		32	జిక్కువడి	జిక్కువడి
55	14	కట్టడి	కట్టడ	94		వరహావతార	వరాహావతార
56	18	పైత్వ	పైత్త	95	26	టలుగు	కలుగు
57	2	రాజ్యజీణీకర	రాజ్యజీర్ణీకర	98	15	పూటోపకార	పూజోపకార
58	7	మిాగిరి	యీాగిరి		32	గృహాముచ్చతే	గృహాముచ్యతే
65	20	ద్ద్వేల	ద్వేల	101	32	రమియంచి	రమియించి
	24	వగునామ	వగుకామ	103	24	జంద్రానన	జంద్రాననా
66	2	దామరసాప్తనందనువి	దామరసాప్తనందనుని	104	28	అనిన న్వని య మ్ము	అనిన, న్వనియ, మ్ము
69	25	రససూచకా	రససూచితా			ని యి ట్లనియెన్	నియి, ట్లనియెన్
71	32	యనచెలంగు	యనఁజెలంగు	105	26	డతఁడు	డతని

పుట	పంక్తి	ఉన్నది	సవరణ	పుట	పంక్తి	ఉన్నది	సవరణ
107	17	ముక్తులే	ముక్తిలే	190	17	భిదురాగ్ర	భిదురాగ్ర
	18	ధీవిర	దీవిర	192	5	రజిత	రజత
108	24	నాదిరాజ	నాధిరాజ	194	1	ధరావరోహ	ధరావరారోహ
111	10	బరాదరి	బరాబరి	197	15	హూయమాను	హూయమాను
113	6	కెన	కెన	198	4	లేలు	లేలు
	23	నున్న	నున్న	199	9	శక్త్యాదిత్రుల	శక్త్యాదిపుత్రుల
115	16	ముఖమున	మఖమున	200	14	చల్లాడక్	చల్లడక్
116	12	మహూరణస్థలిc	మహోరణస్థలి	202	14	దగవటంచు	దగనటంచు
129	27	మూcగిc దినిపోవ	మూcగి తినిపోవ	205	11	బలిచి	బిలిచి
130	13	వ్రతమో	వ్రతమా		20	గలిగినిట్లెనం	గలిగినట్లెనం.
134	17	కశిపు	కశిపూ				
	31	జేజేలు	జేజేలు	207	7	గుబ్బిగుబ్బ	గబ్బిగుబ్బ
137	28	చండామార్క్య	చండామార్క	208	15	వచ్చితివె	వచ్చితివె
150	10	చుక్కరరక్తక్తాగరు	చుక్కరక్తరక్తాగరు	209	8	సృక్కి	స్రుక్కి
151	13	స్మర్త్యకంఠీరవ	స్మర్త్యకంఠీరవ	214	14	వడ్డనేయను	సడ్డనేయను
152	15	పారువల్లి	పాపవల్లి	215	7	యలికాముకు	యలికాముకు
	33	భాధించు	బాధించు	216	20	రాఘుపుల	రాఘువుల
153	24	ప్రస్ఫుటా	ప్రస్ఫుటా	219	1	వికృమాను	నికృమాను
155	6	ప్రహ్లాద	ప్రహ్లాద		12	వలిపె	పలిపె
	27	కారులు	కారులు		21	విపుణ	నిపుణ
	31	గోపుగాంచి	గోపుగాంచి		29	జానకీ	జానకి
157	28	జాలాజన్నము	జాలంజన్నము	220	18	రేcజిగురాకు	లేcజిగురాకు
159	7	బోదమిపుడా	పోదమిపుడా	221	5	కురుల్వేcకటు	కురుల్చేcకటు
160	32	కర్తనీయ	కీర్తనీయ		11	బానన్న	బాసన్న
162	10	గదులక్	గదలక్		30	యొసcగి	యొసcగె
167	12	కంఠీకాకంఠ	కంఠికాకంఠ	222	9	పనాగంపు	పన్నాగంపు
	14	మహాస్వర్ణోక	మహాస్వర్ణోక		29	ఇవ్విధంబున	ఇవ్విధంబున
172	5	I పల్లియంc బల్లవపాణి	తల్లజపల్లవపాణి	225	27	లోకైకమోహన	లోకైకరంజన
					30	రాసుతుల	రాసుతల
175	7	భృగురామావతారక	భృగురామావతార	226	26	నొడివెడికడుక	నొడివెడికడcక
176	10	శపించినను	శపియించిన	229	5	నొక్కగురుకుచ	నొక్కగురుకుచ
177	23	కృష్ణనగంగానది	కృష్ణనగంగానది	230	4	స్వకృతరక్తా	స్వకృతరక్త
183	11	నవని	నవిన		20	ధావదరి	ధావదరి
188	5	విప్రుc దేమాత్రము నైన	విప్రుcదేమాత్రమున నైన		26	దానవీహరణయే	దానవీహరణమే
				232	8	నేర్తునే	నేర్చునే
	24	హాయశి	యహశి		11	బట్టముంగురులు	బట్టిముంగురులు
189	13	ప్రోద్యద్రథా	ప్రోద్యద్రథా		22	మంచనగరాప్తి	మంచినగరాప్తి

పేజీ	పంక్తి	ఉన్నది	సవరణ
232	27	జక్కునించి	జెక్కునించి
233	5	వాసనప్రక్క	వాసనపక్క
	11	వరారోహాసం	వరారోహాసం
234	9	కొప్పకించ	కొప్పగించ
	11	తరుణి నియధరా	తరుణి నీయధరా
236	14	బోయిపిల్చినక్	వోయి పిల్చినక్
237	7	సంచిన్నతామ్నగ్ని	సంఛన్నతార్ణాగ్ని
	8	తరుదర్ణానోదగ్ధ	తరుదమునోదగ్ధ
	9	ధ్వనిమట రీణవేణూ	ధ్వనిమణ్ణారీణ వేణూ
		త్కార చిచిచిట ని	త్కార చిటచిట
		ధ్వాణాభ్య స్మ్మ	నిధ్వాన బిభ్యస్మ
		గంబై	గంబై
	24	పుట్టెను	పుట్టెడు
238	7	భద్రకుంభీద్ర	భద్రకుంభీంద్ర
	12	సరసవణితి	సరసఫణితి
	28	వాస్తువోమంబు	వాస్తుహోమంబు
239	9	సత్రిశిరు	సత్రిశిరు
	14	సడలెడు	సడలెడు
240	17	చినస్సెంపదు	వినస్సెంపదు
	22	జింతులుక్	జింతిలక్
	31	హరేన్నపింహ	హరేన్నసింహ
241	4	శృంగారభీతు	శృంగారభితు
	12	కెక్కింబున	కెక్కియంబున
	18	తెలసి	తెలిసి
242	4	నేరయుందు	నేరయుందు
	28	Iనవపుండరీక	నవపుండరీక
243	30	వడింకెద	వడంకెద
	32	దడిసితి	దడిసితి
244	23	మఱువ	మఱవ
245	3	నంభోజినీ	నంభోజినీ
	12	స్వృహాత్సాలముక్	స్పృహాత్సాలముక్
	15	మహా త్తంసూక్ష్మ	మహ త్తరసూక్ష్మ
247	6	దర్భశలయించి	దర్భలశయించి
	15	రింభోళికా	రింఛోళికా
248	20	నమృతనిది	నమృతనిధి
249	26	జిహ్వా	జిహ్మా
250	24	పాశమోద	పాశనోద

పేజీ	పంక్తి	ఉన్నది	సవరణ
251	8	తృటిత	త్రుటిత
	16	డంగదవైరి	డంగదశైరి
252	27	రుపవర్షించె	రుసవర్షించె
253	11	ఊడనిబాఱ	ఊడనిబాడె
	25	బోయెవాడ	బోయెవాడు
254	9	మూటి	మాటి
	11	వికర్ధన	వికర్థన
255	12	ల్చలపు	చ్చలపు
	22	వసతి	వసతి
256	11	నిల్పి	నిల్చి
257	1	మారుతసుతా	మారుతసుతా
258	5	....	వరకృప ధన్యుఁ జే యుం రఘువల్లభ రాఘవభక్తవత్సలా
	9	అష్టదళ	అష్టదళ
	22	చెలువమింపె	చెలువమింటే
259	6	త్యాశీరంగపుపాళి	త్సారంగప్రవరాళి
	8	శ్రీధాభిరామ	శ్రీదాభిరామ
261	10	నాల్గుయడ్డు	నాలుగడ్డు
	21	కొక్కుబంగ	కొక్కుపంగ
262	7	దనప	దనర్ప
	15	సీవకావే	సీవకావె
264	2	వెడలీడు	వెడపీడు
	17	మెఱయం	లోరయం
	27	నివి	సీవి
	32	నంగవిరతంబు	నంగుళీరతంబు
266	23	నవకుం, దరదుండు	నవకుం, దరదుండు
267	4	యంమ్మద్రుశా	యంష్మద్రుశా
	12	నేటవాటు	నేటవాలు
268	7	నిదియర్చా	నిడియర్చాళ్ళ
	14	బంధువులంజోలి	బంధువులంబోలి
	16	వేయుంగంబు	నేయుంగంబు
269	1	సమద్వితీయ	మద్వితీయ
	17	గరగరి	గరగరి
	25	చంద్రానస	చంద్రానన
270	17	వెనుకనుక్షోణితలము	వెనుక క్షోణీతలమున
273	4	చందనప్రతి	పందనప్రతి

పుట	పంక్తి	ఉన్నది	సవరణ
273	31	త్రేయమని	వేయుమని
276	12	భూదర	భూధర
277	2	శ్రీశైలబిలపాతా	శ్రీశైలబిలహితా
	3	జాతికిరీట	జాతికిరీటి
	17	దీర్థమాడి	తీర్థమాడి
281	13	నబ్బెగాలిడి	నందెగాలిడి
	14	యాశిపునికైన	యాశివునికైన
282	24	బోదురందురక్	బోదురందఋక్
283	1	చెలువొందుచు	చెలువందుచు
	21	యన్నుఁదెనుల	యన్నుఁదెగల
286	4	జేరినించు	జేరినిలుచు
	23	అమ్మనేఁజెల్లె	అమ్మనేఁజెల్ల
287	13	నించెవివి	నించెదివి
	20	సాచీకృతానస	సాచీకృతానన
288	24	కాళీయాహి	కాళియాహి
290	20	బడుకయిటఁ	బడుకయిలుఁ
291	16	దువ్వుచునొక్క	దువ్వుచునొక
292	25	నగురు	నగుచు
294	28	కెలుప	జెలువ
295	6	దముఁదిమి	దముఁదమి
	30	వెదుకుచు	వెదకుచు
298	1	గతుకంబున	గుతుకంబున
	4	మురుపు	మురువు
	20	లీలలఁ	లీలలం
	28	దూతెదపు	దూతెదవు
299	25	కస్తూరి	కస్తూరి
300	1	పంకజాక్షలు	పంకజాక్షులు
301	16	పుర్యహ విసస్యద మిత్ర...	ప్రత్యహ విసస్యద మిత్ర హితాబ్జమిత్రసం
302	18	దళకెందలి	దళకుకెందలి
	19	గలకల కంఠికాకలకలనంబు	గలకల కంఠికాకల కంఠకలనంబు
303	9	గంధర్వసతుల	గంధర్వకాంతల
303	19	పల్లవోష్టి	పల్లవోష్ఠి
304	7	పచ్చిలతాంగు	పచ్చిలతాంగు
	17	ముద్ధజారాంగ	ముగ్ధజారాంగ
305	19	నయగారీ	నయగా
	20	మనోభపు	మనోభవు
	29	నఖక్షతలు	నఖక్షతులు
306	19	పావపుజోళ్ల	పారువపుజోళ్ల
307	18	పులుకలు	పులకలు
308	20	బటిచె	పటిచె
309	3	నినోదగతుల్	వినోదగతుల్
	9	తెలవాటెనేమొయొక..... దోఁచెక్ విలాస	తెలవాటెనె యొకనిమిషము, వలెఁదోఁచెక్ నీవిలాస
309	20	లోకారాధ్యుఁడు	లోకారాధ్యుఁడు
310	4	తప్పదని	తప్పదది
	20	బరిహారము	బరిహారము
311	25	గ్రమ్ములకును	గ్రమ్ము సొమ్ములకును
	28	కాండవదహన	ఖాండవదహన
312	4	ద్రోక్కె	ద్రొక్కె
	6	మధిపా	మధిప
	18	కుచసిభ్రూ	కుచసభ్రూ
314	31	ఘృణిశుంఠిత	ఘృణికుంఠిత
318	18	నహింసాత్సర్వ	నహింస్యాత్సర్వ
	20	హెచ్చరకె	హెచ్చరిక
	25	రదనభదాచ్ఛిదా	రదనచ్ఛదాచ్ఛిదా
319	22	శాశ్వితు	శాశ్వతు
320	4	శీఘ్రంబున సత్పాత్రచారులు	శీఘ్రంబున నసత్పాత్రచారులు
	8	తద్రూపురే	తద్రూపరే
	12	కరగిరపుడు	కరిగిరపుడు
321	9	సవధరించి	సవదరించి
323	23	ల్బలిసికొలువ	ల్బలసికొలువ
324	25	క్రతుధాన	క్రతుదాన

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండుసన్స్‌వారి
వావిళ్ల ప్రెస్సున ముద్రితము.—1926.